



జ్ఞాన యోగం


విచారణ

అనుభూతి ప్రకాశము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద



"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

పురాణవాచస్పతీత్యాది

తెలుగు తాత్పర్యము వ్రాయఁబడినది

ఆంధ్రవ్యాసనిపుణేత్యాది

పరిష్కరింపఁబడి.

బ్రహ్మవిద్యాప్రవీణులైన

ప్రకటింపఁబడినది.

ప్రథమ ముద్రణము 1000 ప్రతులు.

గంజ్ బజారు, శికింద్రాబాదు.

రు. -0-0

విషయసూచిక.

నాయన్ను [illegible] [illegible]
చెంచుల [illegible] [illegible]
[illegible]
[illegible]

విషయసూచిక.

కరించుట సాధ్యము కాదని

మైన నాంధ్రభాష

హృదయవీధినుండి

అన్నె వీరభద్రయ్య

సుప్రసిద్ధ

స్పటీత్యాది

బ్రహ్మశ్రీ బం. పల్లి

వెంటనే యీ

యుత్తరములను వ్రాసిరి.

గోరక యీయాంధ్రాను

చూడఁగనే సంకల్పము

శ్రీశాస్త్రిగారు చెప్పిన

రించియిచ్చిరి. ఆ

తలంచుచున్నాము.

గాని లేని

నాంధ్రానువాదము

దీనివలన

నందు వెలుఁగగలదు.

తపంచదశి మొదలగు

వ్యాఖ్యానముల

వ్రాసియుండు

యనొల్లజాలక

యినట్లు తోఁచుచున్నది.

శ్లోకములతోఁగూడిన

1485 శ్లోకములతో

1320 శ్లోకము

యొక్కయుఁ

కాదు

యిది ముద్రించబడ

అనుభవాతి ప్రకాశము.

ఇయ్యది ఒకానొక పెద్ద గ్రంథము. దీనియందు యిరువది యధ్యాయములు కలవు. ప్రధానముగ వేదాంతతత్త్వమును పరిబోధించునట్టిది. పూర్వాచార్య సిద్ధాంతమని స్వతంత్రముగ రచించినదికాదు. దశోపనిషత్తులుగాఁ గలవానిని ముందిడుకొని వ్రాసినట్టుల నీక్రింది వివరణమువలనఁ దెలియఁగలదు. చూడుఁడు.

అధ్యాయము.	శ్లోకసంఖ్య.	గ్రంథవివరణము
1	108	ఐతరేయోపనిషత్తు.
2	150	తైత్తిరీయోపనిషత్తు.
3	140	ఛాందోగ్యోపనిషత్తులోని శ్వేతకేతు విద్యాప్రకాశము.
4	90	ఛాందోగ్యమందలి సనత్కుమార విద్యాప్రకాశము.
5	100	ఛాందోగ్యమందలి ప్రజాపతి విద్యాప్రకాశము.
6	100	ముండకోపనిషత్తు.
7	100	ప్రశ్నోపనిషత్తు.
8	100	కౌషీతకీశాఖోపనిషత్తులోని ఇంద్రప్రతర్దన సంవాదము.
9	75	కౌషీతకీశాఖోపనిషత్తు
10	150	మైత్రాయణీయశాఖ
11	120	కఠవల్లీయుపనిషత్తు.
12	120	శ్వేతాశ్వతరోపనిషత్తు.
13	289	బృహదారణ్యకమందలి కణ్వ విద్యాప్రకాశము.

14	120	అజాతశత్రు విద్యాప్రకాశము.
15	103	బృహదారణ్యకమందలి మైత్రేయీ విద్యాప్రకాశము
16	50	బృహదారణ్యకమందలి మధువిద్యా ప్రకాశము.
17	310	ఆశ్వలాయనాది మునిబోధ
18	324	జనకవిద్యా ప్రకాశము
19	100	తలవకారుల విద్యాప్రకాశము
20	156	నృసింహతాపి న్యుపనిషత్తు

గ్రంథమంతయు 2805 శ్లోకములతోఁ గలదు. పంచదశి పదు నేను ప్రకరణములతో 1485 శ్లోకములతో నున్నయది. పంచదశికన్న నిందు 1320 శ్లోకములధికములు. గ్రంథమెంత విస్తారమో, విషయము నంతవిస్తారమై యద్వైత తత్వమును కరతలామలకముగఁ బోధించు చున్నయది.

అద్వైతమనఁగాఁ ద్వైతములేనిదని యర్థము. అనఁగా నద్వైతి భేదములేక సర్వతావుల, సర్వవస్తువుల నేకమగు బ్రహ్మముగాఁ జూచుచు, నన్నిజీవులఁ దనయాత్మయేయని భావించి నిరంతరము నాత్మానందమున మునిఁగియుండును. ఇట్టియభేద దృష్టికలయద్వైతి యన్నిమతములందు నన్నికులములందు, నన్నిదేశములందును గలడు. ద్వైతియన్ననో జీవేశ్వరులు వేఱని రెండుగాఁ భావించుచు విగ్రహారాధనయే శరణ్యమని, నదియే వ త్తినిచ్చునని, సర్వవస్తువులు, సర్వమతములు తనకన్న భిన్నములని తలంచుచుఁ దనమతమే సర్వోత్కృష్టమైనదని భావించును ఇట్టివాఁడన్ని మతములందు, నన్నికులములందు, నన్నిదేశములందును కలడు. భేదరాహిత్యమే యద్వైతము. అద్వైత వాసనలుకల జీవుఁడే "అహంబ్రహ్మాస్మి" యనుట కర్హుఁడగును. ఆనాఁడే యాతఁడు "ఆనందో బ్రహ్మేతివ్యజానాత్, ఆనందాద్ధ్యేవఖల్విమాని భూతానిజాయంతే"

యును శృతులను గానముఁజేయుచు, సమస్తభూత ప్రపంచమును తన యాత్మ సృష్టించుచున్నదని, తన యాత్మయేసాక్షిగానుండి చూచుచు బ్రహ్మముగానున్నదని, యట్టి బ్రహ్మమును చూచియే

"భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతిసూర్యః భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ, మృత్యుర్ధావతి పంచమఇతి" యను శృతి ననుసరించి దేవతలు వర్తించుచున్నారనియుఁ దలంచును. ఇట్టి భావనపరిపూర్ణత్వసిద్ధికిప్రధానమార్గము. ఈమార్గములు మోక్షసామ్రాజ్య నగరమునకు రాజబాటలు ఈరాజబాటలు ముక్తికాంతా మందిరమునకుఁ దారిచూపుజ్యోతులు. ఈజ్యోతులు బ్రహ్మమునందు వెలిగెడితేజః పుంజములు. ఇట్టిభావన యేనాఁడు కలుగునో యానాటినుండియే యావ్యక్తివంశము పావనత్వమొంద ప్రారంభించును. అతని ప్రతిరక్తనాళము శుద్ధముగా మారుచుండును. బ్రహ్మమునుకనుగొన నుబలాటపడును. సంసారమును సాగరముతోను, దారుణ కాననములుగాను వర్ణించును. జిలోస్మియనును. మార్గముపట్టును. గమ్యస్థానముంజేరును.

అజ్ఞానియగుద్వైతియో నీలోకమునే శరణ్యముగానమ్మి, దార, పుత్ర, ధనాదికములే తనకుముక్తి నిలయములుగాఁ బూజించుచు సహార్నిశము మిత్రభేదనములఁజేసి భేదముగాఁజూచుచు, చచ్చుచుఁబుట్టుచు మరలఁ జచ్చుచునుండును. కోటానకోటుల జన్మములెత్తినను జన్మరాహిత్యము పూర్ణానుస్వారము తొలుతనే ద్వైతిగదా! భేదమాపాదించుట, భేదముఁగా జూచుటలాతని ప్రధానసొమ్ములు. ఇఁకఁజన్మరాహిత్యమునకుఁ దావెచ్చటనుండి వచ్చును? ఇందులకే శంకరులు.

'సత్సంగత్వే నిస్సంగత్వంనిస్సంగత్వే నిర్మోహత్వమ్,
నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తిః ॥

అని భజగోవిందముల నాదేశించినాఁడు. తొలుతనే సత్సాంగత్యము లేనివానిగతి.

"పునరపిజననం పునరపిమరణంపునరపిజననీ జఠరేశయనమ్॥
ఇంతియో ఏతల్లిగర్భమునఁ జనింపవలసి యుండునో, వాసనలెట్లు

20. యధ్యాయము విగ్రహారాధనను నాత్మను సమన్వయించి వర్ణించి తుదను నోంకారప్రశంస చేసినది.

ఇట్టి విశేషణములతో నీగ్రంథ మొప్పుచున్నయది. ఆంధ్ర భాషయం దింతవఱకు నియ్యది ప్రచురణము కాకుండుట యాంధ్రుల దౌర్భాగ్యమనక తప్పదు. మూలమునుమాత్రము బొంబాయి నిర్ణయ సాగరముద్రాక్షరశాలవారు ప్రచురించిరి. అదియే యన్నిదేశములవారి కని మాతృక. కీ. శే. మన్మిత్రులు కనుపర్తి మార్కండేయశర్మగా రీగ్రంథములోని యధ్యాయములను కఠోపనిషత్తు, ముండకోపనిషత్తు, గాఁగలగ్రంథములందు పరిచరించువఱకు నీగ్రంథమున్నదని యాంధ్ర దేశీయు లెఱుంగరు. నవీనకాలమున యిట్టి మహోన్నత గ్రంథావలోకనము చేయువా రుందురాయని సందేహింపఁ బనిలేదు.

ప్రాచీన సదాచారములకు బద్ధులైన మహాపురుషు లింకను మన యార్యావర్తమునఁ గలరు. వారిపవిత్ర పాదధూళిచే దిక్తటములు పవిత్రములగుచునే యున్నవి. ఏనాఁడు మనదేశమున మహాపురుషుల పాదధూళి నమసిపోవునో, యానాఁడీదేశము కాలవాహినియందుఁ గలసియేతీరును. అట్టిదుర్దశ భారతదేశమునకు సంభవింపకనుండును గాక! మహాపురుషులు జన్మించి పవిత్రపాదధూళిని పుష్పాదులవలె నాలుగుచెరువుల నింపుదురు గాక!

నేఁటిమహాపురుషులలో నొక్కరైన శ్రీ శ్రీశ్రీమలయాళస్వామివా రాంధ్ర భాషాభిమానులగుటంజేసి యాంధ్రభాషకుఁ బ్రథమతాంబూల సత్కార మందింపవలయునను సత్సంకల్పమున నీ యనుభూతిప్రకాశ మునకు బంకుపల్లి మల్లయ్యశాస్త్రిగారిచేత

అనువాదము

నువ్రాయించిరి. అనువాదకులు సుప్రసిద్ధులగు పండితులు. సంస్కర్తలు. వారీగ్రంథమునకు స్వయముగాఁ దాత్పర్యము నేగ్రంథము నపేక్షింపకయే వ్రాయుట వారి వేదాంతపారీణత ద్యోతకమగుచున్నయది. గ్రంథములోని భావములువమ్ముగాకుండ సంగ్రహముగాఁ దాత్పర్యమును

20. యధ్యాయము విగ్రహారాధనకు నాత్మకు సమన్వయించి వర్ణించి తుదకు నోంకారప్రశంసచేసినది.

ఇట్టి విశేషణములతో నీగ్రంథ మొప్పుచున్నయది. ఆంధ్రభాషయం దింతవఱకు నియ్యది ప్రచురణము కాకుండుట యాంధ్రుల దౌర్భాగ్యమనక తప్పదు. మూలమునుమాత్రము బొంబాయి నిర్ణయసాగరముద్రాక్షరశాలవారు ప్రచురించిరి. అదియే యన్నిదేశములవారికని మాతృక. కీ. శే. మన్మిత్రులు కనుపర్తి మార్కండేయశర్మగారీగ్రంథములోని యధ్యాయములను కఠోపనిషత్తు, ముండకోపనిషత్తు, గాఁగలగ్రంథములందు ప్రచురించువఱకు నీగ్రంథమున్నదని యాంధ్రదేశీయు లెఱుంగరు. నవీనకాలమున యిట్టి మహోన్నత గ్రంథావలోకనముచేయువా రుందురాయని సందేహింపఁ బనిలేదు.

ప్రాచీన సదాచారములకు బద్ధులైన మహాపురుషు లింకను మన యార్యావర్తమునఁ గలరు. వారిపవిత్ర పాదధూళిచే దిక్తటములు పవిత్రములగుచునే యున్నవి. ఏనాఁడు మనదేశమున మహాపురుషుల పాదధూళి నమసిపోవునో, యానాఁడీదేశము కాలవాహినియందుఁ గలసియేతీరును. అట్టిదుర్దశ భారతదేశమునకు సంభవింపకనుండును గాక! మహాపురుషులు జన్మించి పవిత్రపాదధూళిని పుష్పాదులవలె నాలుగుచెరువుల నింపుదురుగాక!

నేఁటిమహాపురుషులలో నొక్కరైన శ్రీ శ్రీశ్రీమలయాళస్వామివారాంధ్ర భాషాభిమానులగుటంజేసి యాంధ్రభాషకుఁ బ్రథమతాంబూల సత్కార మందింపవలయునను సత్సంకల్పమున నీ యనుభూతిప్రకాశమునను బంకుపల్లి మల్లయ్యశాస్త్రిగారిచేత

అనువాదము

నువాయించిరి. అనువాదకులు సుప్రసిద్ధులగు పండితులు. సంస్కర్తలు. వారీగ్రంథమునకు స్వచ్ఛముగాఁ దాత్పర్యము నీగ్రంథము నపేక్షింపనిదో వ్రాయుట వారి వేదాంతపాండిత్య ద్యోతకమగుచున్నయది. గ్రంథములోని భావములువమ్ముగాకుండ సంగ్రహముగాఁ దాత్పర్యమును

యథామతి వ్రాయుట ముదావహము. దీనికితర భాషలందు టీకలుగాని, వ్యాఖ్యానములుగాని లేవు; ఏవిధమైన యాధారములుగాని లేని మూలమున ననువదించుట దొడ్డకార్యము. వీరు వేదముల నాంధ్రీకరించిరని వినికిడి. అయ్యవి మాకన్నులకుఁ దృశ్యములుకాలేదు, అట్టిభాగ్యమును ముందు కలుగునేమో! —శ్రీవిద్యారణ్య గురువర్యుని యాశీర్వాదముండుటంజేసియే యీమహత్కార్యమును నిర్వర్తించిరని తలంచుచున్నాను. ఇట్టి మహోత్కృష్టగ్రంథమును తెనుగుభాషయందు వ్రాయించి —ప్రచురణము— చేయుటకుఁ బూనుకొనిన శ్రీమలయాళస్వామివారు సంస్తవనీయులు. శ్రీస్వామివా రాంధ్రదేశమందు బ్రహ్మవిద్య యందగ్రగణ్యులని బేరొందిన మహాపురుషులు. ఆంధ్రభాషయందనేక గ్రంథములు వ్రాసిన సిద్ధహస్తులు. మహాతపస్వియగు వీరి యమృతవాక్యముల బోధలచేఁ బునీతులైన సోదరీసోదరులు వేనవేలుగలరు. మునికులతిలకుఁడగు నీసాధుమూర్తి యిదివఱకు యోగవాసిష్ఠ రామాయణమును ప్రచురించి యుండిరి. వీరియాశ్రమము, నవలోకించినను, కార్యదీక్షఁ జూచినను, ప్రాచీనఋషుల యాశ్రమములును వారిసమానశక్తులును గోచరింపకపోవు. ఈమహనీయుని యాశీర్వాద బలమున నార్యావర్తము కలకలలాడుచు బ్రహ్మవిద్యయందగ్రగణ్యస్థానదని పేరొందుగాకయని యాశించుచున్నాను.

—అగ్రతాంబూలము—

ఈమహత్తర గ్రంథరాజమును బ్రోత్సహించి వ్రాయించుటయందును, ప్రకటించుటయందును, శ్రీమలయాళస్వామివారిపని, ప్రోత్సాహభాగ్యముల ముందిడుకొని యనువాదముఁ గావించిన శ్రీ[illegible] శాస్త్రిగారికిని, యేభాషయందును ననువాదములు [illegible]కుఁ బూర్వమే యాంధ్రభాషయం దనువాదము గావింపఁబడి [illegible]యని యందు ప్రకటింపఁబడుటయం దాంధ్రభాషకు సగ్రతాంబూలమీయకతప్పదు. ఈవిషయమునందు శ్రీస్వాములవారు, [illegible]శాస్త్రిగారు, [illegible]

వాణి గర్వింపతగియేయున్నారు. వారికట్టి గౌరవమును తగియేయున్నది.

ఇంకను నిట్టియమూల్య గ్రంధరత్నములను సేకరించి ప్రచురింపుటకు శ్రీస్వామివారినిఁగోరుచు శ్రీయఃపతి సర్వదా ఋషికులతిలకుఁడగు నీయతివర్యునకండయై నిలచి కాపాడుగావుత యని ప్రార్థించుచు నింతటితో విరమించుచున్నాను.

— : —

శుభం భూయాత్.

వంగిపురము
25-5-1943

అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ
శ్రీ శ్రీ శ్రీ

ఓమ్ తత్ సత్

శ్రీవిద్యారణ్య స్వామికృత

అనుభూతిప్రకాశము

ప్రథమోఽధ్యాయము

శ్రీగణేశాయ నమః

అథ శ్రీవిద్యారణ్యవిరచితఉపనిషత్తాత్పర్యరూపానుభూతిప్రకాశః ప్రారభ్యతే.

శ్రీవిద్యారణ్యవిరచితమైన యుపనిషత్తాత్పర్యరూపమగునట్టి యనుభూతిప్రకాశమునకాంధ్రానువాదము ప్రారంభింపఁబడుచున్నది.

హరిః ఓం.

శ్లో॥ ఐతరేయేణ సంప్రోక్తా ద్వితీయారణ్యకాంతగా।
బ్రహ్మవిద్యా సువిస్పష్టం బాలబోధాయ తన్యతే.॥ ౧

తా॥ ఐతరేయుఁడను మునిచేతఁ జెప్పఁబడినది రెండవ యారణ్యకములోనిదియగు బ్రహ్మవిద్య సువిస్పష్టముగా బాలురకుఁ బోధించుటకై వివరింపఁబడుచున్నది.

శ్లో॥ ఆత్మైవ సృష్టేః ప్రాగాసీన్నామరూపవివర్జితః।
సోఽప్యేక ఏవ నాన్యోఽస్తి జడం చాన్యన్న విద్యతే.॥ ॥౨॥

తా॥ సృష్టికిఁ బూర్వము పేరులేక రూపములేక ఆత్మయొక్కటే కలదు. అదియొక్కటే కలదు. ఇతరము లేదు. జడమునయితరవస్తువు లేదు.

శ్లో॥ మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం।
ఇతి శ్రుత్యంతరే ప్రోక్తా మాయా నాస్యత్ర తత్త్వతః॥ 3

తా॥ మాయను ప్రకృతియని తెలియవలెను. ఆమాయ తనస్వాధీనములోఁ గలవాఁడు మహేశ్వరుఁడనఁబడునని యొక శ్రుతిలోఁ జెప్పఁబడిన మాయయనెడు వస్తువాయాత్మలో నేకలదు. మఱి వేఱుచోట నిజముగా లేదు

శ్లో॥ నిస్తత్వం వ్యవహారార్హ్యమనృతం బాల యక్షవత్,
బాలో యక్షం పరికల్ప్యాస్మాద్బిభేతి వ్యాఘ్రతో యథా. ౪

తా॥ ఆమాయ నిజమయిన వస్తువుకాదు. అయినను లోకమున లేనిదేయున్నట్టు వ్యవహరింపఁబడుచున్నది. ఎట్టులనిన, చిన్నపిల్లవాఁడు చీకటిలో నేమియునులేకున్నను 'బూచి బూచి'యని లేనిపిశాచమును గల్పించి నిజమైన పెద్దపులినిజూచి మనము భయపడినట్లు భయపడును గదా! అట్లే.

శ్లో॥వస్తుతత్త్వం జడం కించిన్నాన్య దస్త్యాత్మవస్తునః।
అద్వయానందరూపాత్మా తదా సుప్తావివ స్థితః.॥ ౫

తా॥ నిజమైన జడవస్తువొకటి యాత్మవస్తువుకంటె వేఱుగాలేదు. అద్వయానంద రూపమైన యాత్మవస్తువు సుషుప్తి కాలమందు వలెనే, అద్వయానందరూపమైఁ సృష్టికిఁబూర్వమందును గలదు. అనఁగాసుషుప్తికాలమందెట్లు యద్వయానందరూపమో యట్లే సృష్టికిఁబూర్వకాలమందుఁగూడ నాత్మయద్వయానంద రూపముగనే కలదని తాత్పర్యము.

శ్లో॥ నిస్తత్త్వాపి జగద్భ్రాంతిం మాయానిద్రేవ కల్పయేత్।
నిర్వికారోఽప్యసావాత్మా మాయావృత్త్యావ్యచారయత్॥ ౬

తా॥ నిజముగా వస్తువేకానిది మాయయగుచో వస్తువులుగాఁ గనంబడుచున్నయీ జగత్తునెట్లు రచించుననిన? నిద్రాకాలమందు నిజముగానే మీలేనికాలమందనేక వస్తువులను కలలో మనస్సేకల్పించుచున్నదికగా? అట్లేయని తాత్పర్యము. నిర్వికారమయిన ఆత్మయే సృష్టికిఁబూర్వము మాయయనెడు వృత్తితో జగత్తును కల్పించుచున్నది. నిజముగా వస్తువుకానినిద్ర యెట్లుకలలోని వస్తువుల కల్పించెనో యట్లేయని తాత్పర్యము.

శ్లో॥సవిచార్యాఖిలాన్ లోకాన్ సృష్ట్వా పాలకసృష్టయే।
కృత్వా విరాట్తనుం భిదేర్విష్వథ తద్దేవతా వ్యధాత్॥ ౭

తా॥ ఆయాత్మమొదట సంకల్పించుకొని లోకములనన్నిఁటిని సృజించి, యాలోకములను బాలించువారిని సృజించుటకుఁ దనవిరాట్ఛరీర

మును గల్పించుకొని (తనయంశచేతనే) దిక్కులందు దిక్పతులను నిలిపెను.

శ్లో॥ సముద్రతుల్యే దేహేఽస్మిన్ దేవతాః పతితాస్తథా।
తం దేహం క్షుత్పిపాసాభ్యాం యోజయామాస స ప్రభుః॥ ౮

తా॥ సముద్రముతో సమానమైన యీవిరాడ్దేహమందే యీదేవతలందరు నిమిడియున్నారు. ఈదేహమునందు ఆకలి, దప్పియను రెండు గుణముల నాప్రభువు కూర్చినాఁడు.

శ్లో॥ అన్నభోగాయాత్మదేహాత్ గవాశ్వపురుషాదికాన్।
సృష్ట్వా ప్రావేశయత్తత్ర దేవతాస్తాయథాయథమ్॥ ౯

తా॥ అన్నమును యనుభవించుటకై తనలోనుండియే గోవులు, అశ్వము మొదలగు పశువులను పురుషులను సృజించి యాదేహములందాయాదేవతులనా(అనగానింద్రియములను)యాచోటులప్రవేశపెట్టెను.

శ్లో॥ ఈశోఽసాధారణం స్థానమపశ్యన్ క్షుత్పిపాసయోః,
ప్రావేశయద్దేవతాసు తద్భోగాత్తే చ తృప్యతః॥ ౧౦

తా॥ ఆకలి దప్పులకుఁ ప్రత్యేకముగా నొకచోటయే దగునని యాలోచించి యిద్రియములందులకుఁ దగినచోటులనియెంచి యందారెంటిని ప్రవేశపెట్టెను. ఆభోగమువలన నారెండును తృప్తినొందుచున్నవి.

శ్లో॥ అన్నే సృష్టే భోక్తృవర్గో హ్యాజిఘృక్షుస్తదింద్రియైః,
తత్ర వాగాదయోఽశక్తాస్తదపానో గృహీతవాన్॥ ౧౧

తా॥ అన్నమును సృజింపఁగానే దానిననుభవించు వర్గము యింద్రియములతో దానిని దీసికొనఁదలచెను. ఆపనిలోవాగాది కర్మేంద్రియములు సమర్థములు కాకపోయెను. దానినపానము గ్రహించెను.

శ్లో॥ జీవాభావే వృథా సర్వమిత్యాలోచ్య పరేశ్వరః।
శిరోమధ్యం విదార్యాత్ర ప్రావిశజ్జీవరూపతః॥ ౧౨

తా॥ జీవుఁడు లేనపుడింతయు వృథాయని పరమేశ్వరుఁడాలోచించి శిరస్సు మధ్యభాగమును జీల్చి జీవరూపముగ నాశరీరమందుఁ బ్రవేశించెను.

శ్లో॥ ప్రాణానాం ధారకః కర్తా చేతనో జీవ ఉచ్యతే।

ఆ సభాగ్రమహంకారశ్చిద్వ్యాప్తస్తేన చేతనోఽభవత్. ౧౩

ప్రాణములను ధరించువాఁడు కర్తయునగు నితఁడు జీవుఁడనంబడును. శిరస్సు మొదలుకొని కాలిగోరు చివరవరకుఁ గల యహంకారము (అనఁగా శరీరమంతయుఁ దానేయని భావించు నహంకారమని పేరు) చేతనముచేత నావరింపఁబడి తానును జేతన మయ్యెను. అహంకారమచేతనమయ్యును చేతనమైన వస్తువుతోఁగూడి చేతన మయ్యెనని తాత్పర్యము.

శ్లో॥ అంతఃకరణభాగౌ ద్వౌ అహంకారో మనః స్మృతౌ।
వృక్షస్య మూలమగ్రంచ యథాభాగౌ తథేష్యతామ్॥ ౧౪

తా॥ అహంకారమని, మనస్సని రెండుభాగము లంతఃకరణములో గలవు. వృక్షమునకు మూలమును, అగ్రము (చివర)ను యెట్లో, యట్లే యని తెలియవలెను.

శ్లో॥ చిద్బింబప్రతిబింబాభ్యాం యుక్తోఽహంకార ఏవతు.
చేతనా ప్రాణభృత్తస్య హృన్నిష్ఠం కరణం మనః। ౧౫

తా॥ చేతనమగుజీవుని బింబ ప్రతిబింబములతోఁ గూడిన యహంకారమే చైతన్యము. అదే ప్రాణమును ధరించునది. దానిహృదయమందు మనస్సున్నది. "ఆమనస్సు [సర్వవ్యవహార] సాధనము."

శ్లో॥ తస్య హృత్కంఠ నేత్రేషు ప్రచారవశతోఽభవత్।
సుప్తిః స్వప్నో జాగరశ్చ సోయం సంసార ఈరితః॥ ౧౬

తా॥ ఆ మనస్సు హృదయమందున్నప్పుఁడు లేక చరించునప్పుఁడు సుషుప్త్యవస్థ కంఠమందుఁ జరించునప్పుడుస్వప్నము, నేత్రమందు సంచరించునపుడు, జాగ్రతవస్థయుఁగలుగుచున్నది. ఇదేసంసారమనఁబడును

శ్లో॥ స్వప్నస్సకాల ఏవాస్తి నాన్యదా స్వప్నజాగరౌ
తత్రైవేతి స్వప్నసామ్యాత్త్రయః స్వప్నా ఉదీరితాః॥ ౧౭

తా॥ స్వప్న సకాలమందేకలదు. ఇంకొకప్పుడుండదు. అట్లేస్వప్న జాగరములు కలవు. అని స్వప్నసామ్యమువలన మూఁడును స్వప్నము లేయనబడుచున్నవి. (అనఁగా స్వప్నము, ఆస్వప్నకాలమందేతప్ప జా

గ్రదాది యితరావస్థలలో లేదు. అటులే జాగ్రత్తుకూడ స్వప్నకాలములో లేదు. సుషుప్తికాలములో నీరెంటను లేవు. ఒకదాని యవస్థలో నింకొకటి లేనందున నన్నియు నొకవిధమైన వేయని తాత్పర్యము.

శ్లో॥ అధ్యారోపో మాయికోఽయముక్తోఽథాసావపోహ్యతే।
అధ్యారోపాపవాదాభ్యాంనిష్ప్రపంచం ప్రపంచ్యతే॥ ౧౮

తా॥ అధ్యారోపమనిన లేనిగుణములనారోపించుట. ఆట్టి యారోపమును తొలఁగించుట కపవాదమని పేరు. మాయవలన నీయధ్యారోపము (లేనిసంసారము భావించుట) కలుగించుచున్నది. అది తొలగింపఁబడుచున్నది. (జాగ్రదాద్యవస్థలు వచ్చుచుఁబోవుచుండును. గాన నవి లేవని భావము) అందువలన ప్రపంచమనున దేమియు లేనిదై విస్తరింపఁ జేయఁబడుచున్నది.

శ్లో॥ స సంసారీశ్వరో జాత ఈశ్వరానుగ్రహాత్పునః।
పృథివ్యాదీనిభూతాని యథా శాస్త్రం వ్యచారయత్॥ ౧౯

తా॥ ఆ యీశ్వరుఁడు సంసారియయ్యెను. ఈశ్వరానుగ్రహము వలన మరల శాస్త్రమునననుసరించి పృథివ్యాది భూతములను విచారముచేసెను.

శ్లో॥ పరమాత్మన ఉత్పన్నం జగదాత్మైన నేతరత్।
మృదో జాతో ఘటో యద్వన్మృద్వస్త్వేవ తథేక్ష్యతామ్॥ ౨౦

తా॥ జగత్తుపరమాత్మనుండి పుట్టునది గనుకజగత్తు ఆత్మస్వరూపమేయగును. ఇతరముకానేరదు. మన్నువలన బుట్టినకుండ మంటివస్తువే కానియింకొకటి కాదుగదా! అటులనే తెలియవలయును.

శ్లో॥ ఘటశ్శరావ ఇత్యాది వికారాణాం మృదః పృథక్।
తత్త్వం నాస్తి ప్రతీతేతు నామరూపే ప్రకల్పితే॥ ౨౧

తా॥ కుండ, మూకుడు అనుమొదలగు వస్తువులకు మంటికంటె వేఱుగాఁ దత్త్వము (నిజమైన వస్తురూపము) లేదు. వ్యవహారము సందున్న నామము రూపమును [వాటికి] గల్పితములే.

శ్లో॥ ప్రతిబింబభ్రమో నీరాద్యుపాధివశతో యథా।
సన్నివేశోపాధితోఽయం తథా కుంభాదివిభ్రమః॥ ౨౨

తా॥ నీరు మొదలగునట్టి యుపాధులవల్ల బ్రతిబింబభ్రమయెట్లు కలుగుచున్నదో, యట్లే ఆకారవిశేషము నెడు యుపాధివలననే యీకుండ మూకుడుచును భ్రమకలుగుచున్నది. [కాని మన్నేతప్ప నిజముగాఁ గుండ మూకుడు; అనువస్తువులు లేనేలేవని తాత్పర్యము. ఉపాధి- కారణము. నీటిలోవస్తువుయొక్క ప్రతిబింబముగా నొకచెట్టో, పశువో, మనుష్యుడో, కనుపించునుగదా! అదినిజమైన చెట్టు, పశువు మనుష్యుఁడు అగునా? కాదుగదా! అట్లుకనుపడుటకుఁగారణముస్వచ్ఛమైనయుదకమే

శ్లో॥ భ్రాంతిస్సోపాధికోపాధినివృత్త్యైవ నివర్తతే।
న బోధాత్తేన భాసంతే జానతోఽపి ఘటాదయః॥ ౨౩

తా॥ భ్రాంతియన్నదియుపాధివశమునఁగలిగినదియె. ఉపాధిపోయిన భ్రాంతినశించును. దానినిజము తెలిసినంతమాత్రమున భ్రాంతినివర్తింపదు. కనుక నంతయు మన్నే యని తెలిసిన వానికింగూడ ఘటరూపము మూకుడు రూపము కనబడుచునే యుండును.

శ్లో॥ పృథగ్ద్రవ్యస్వరూపః సన్నమవేతో ఘటోమృది।
ఇత్యాహుస్తార్కికాస్తత్తు నద్వైగుణ్యప్రసంగతః॥ ౨౪

తా॥ ఘటము-కుండమన్నుయనునదొకవస్తువు. కుండవేఱువస్తువు;అయిన తూకమునందు మంటితూకము, కుండతూకముకలిసి రెండింతలు కావలసియుండును. అట్లగుటలేదు. మన్నెంతయెత్తోయంతే యెత్తుకుండతూఁగుచున్నది. కనుక మన్ను, కుండయొకటే వస్తువుకాని రెండు వస్తువులుకావు.

శ్లో॥ మృద్భారాద్ఘటభారాచ్చ గురుత్వంద్విగుణంభవేత్ ।
తథాలంకారకర్తా స్యాత్కృతీహేమాదివృద్ధతః॥ ౨౫

తా॥ మంటిభారమువల్లను, కుండభారమువల్లను, ద్విగుణభారముకుండలోఁగనఁబడవలెను. అట్లుఅయినచో యలంకారముచేసిన పనివానికి బంగారముయెత్తు, అలంకారము యెత్తుకలిసి రెండింతలు తూకము

వచ్చినప్పుడు పనివానికెంతలాభముండును? అట్లుకనుపట్టలేదు. అలంకారము చేయకముందు బంగారమెంతయెత్తో, ఆయలంకారముకూడ నంతే యెత్తుతూగుచున్నది.

శ్లో॥ న సన్నివేశమాత్రేణ పృథగ్ద్రవ్యత్వసంభవః।
శయనోత్థానగమనైర్న పుత్రే బహుపుత్రతా॥ ౨౬

తా॥ ఆకారముమారినంతమాత్రమున వస్తువువేఱుకానేరదు. పడుకొనుటవల్లను, లేచుటవల్లను, నడిచినందువల్లను, (మనుష్యుడు మారిపోడు. వాడువీడునొక్కడే.) ఒకకొడుకుయనేకకొడుకులుగమారునా

శ్లో॥ తస్మాత్కార్యం న వస్తుస్యాత్కారణవ్యతిరేకతః
కింతు కారణ ఏవైతదనృతం భాసతే మృషా॥ ౨౭

తా॥ (కారణము మన్ను. కార్యముకుండ) కార్యము కారణమునకు వేఱుగానుండదు. కారణరూపమేయది. లేనిదేయున్నట్లుభాసించుచున్నది

శ్లో॥అర్థక్రియాన్నతేఽప్యస్తి స్థాణౌ చోరభయేక్షణాత్
తతోఽనృతాఘటాద్యాః స్యుర్భ్రాంతుఽపర్వంతువాక్ర [illegible] ౨౮

తా॥ (అనృతము-లేనిదున్నట్లు కనబడునది.) అనృతవస్తువందు గూడప్రయోజనమునకుపయోగము నుపనియున్నది. (చీకటిలోనున్న మోడుచూచి భయపడుచున్నారుకదా! కనుక నన్ఋతములైన వస్తువుల భాసించుగాక. కార్యమునుసాధించుంగాక. (అవి యనృతములేయనితా. అర్థక్రియాకారిత్వమనగా; మన్నుగానున్నప్పుడు నీరు [illegible] లేదు. కుండగానయినపుడు నీరుపోసికొనను పయోగించును. అ[illegible] గానున్నపుడొకవస్తువు నందు మూటకట్టలేము. అదే [illegible] యొకవస్తువును మూటకట్టవీలగును. అదే యర్థక్రియాకారిత్వము.

శ్లో॥ సన్నివేశోపాధిహానే గచ్ఛత్యేవ ఘటాదిధీః।
వివేకినాం తు వస్తుత్వం ఘటాదీనాం నివర్తతే॥ ౨౯

తా॥ భ్రాంతినికలిగించినయుపాధి [illegible] ఘటాదిజ్ఞానమునశించును. కనుక సన్నివేశో [illegible] వస్తుత్వము నివర్తించుచున్నది.

శ్లో॥ఘట శ్శరావ ఇత్యేవం వాచైవారభ్యతే పృథా।
మృత్తికేత్యేవ సత్యం స్యాన్నతు సత్యంఘటాదికమ్॥ ౩౦

తా॥ కుండ; మూకుడు; అనువ్యవహారము మాటలచేతనే వ్యర్థముగాఁజెప్పఁబడుచున్నది. మన్నుయనునదే సత్యము. ఘటాదివస్తువులు సత్యములుకావు.

శ్లో॥ఏవమాత్మన ఉత్పన్నం పృథివ్యాద్యపి నాత్మనః
పృథగ్వస్త్వస్తి కింత్వాత్మన్యారోపాత్ప్రతిభాసతే॥ ౩౧

తా॥ఇటులనే యాత్మనుండిపుట్టిన పృథివ్యాది భూతములుకూడ నాత్మకంటే వేఱువస్తువులుకావు. ఆత్మయందారోపించుటచేతనట్లు భాసించుచున్నవి.

శ్లో॥సద్వస్తు హ్యాత్మనస్తత్వం తస్మిన్ భూమ్యాదికల్పనాత్।
పృథివ్యాదీని సంతీతి భాసతే తత్తదింద్రియైః॥ ౩౨

తా॥ (సత్-నిజమైనవస్తువు.) ఆత్మతత్వము సద్వస్తువు. ఆయాత్మవస్తువునందుఁగల్పించుటచేతను బృథివ్యాదిభూతములు సద్రూపములుగా నాయాయింద్రియములచేఁ జూడబడుచున్నవి. (అనఁగా నిజముగాఁ బృథివ్యాదులువస్తువులుకావని,ఆత్మసద్రూపమైనటులుభాసించి సద్రూపముగాఁ గనబడుచున్నవని తాత్పర్యము.)

శ్లో॥ఇంద్రియోపాధికా భ్రాంతిరక్షరోధాన్న భాసతే।
ఇత్యేతద్విశదీకర్తుం యోగో వేదేషు వర్ణ్యతే॥ ౩౩

తా॥ ఇంద్రియము లుపాధిగాఁ [కారణము]గల భ్రాంతి యింద్రియములను నిరోధించుటచేత భాసించదు. ఈసంగతి తెలియబరచుటకు వేదములందు యోగము వర్ణింపఁబడును

శ్లో॥ సదాత్మనః పృథగ్భూతమసద్భూమ్యాది తేన తత్।
భాత్వక్షైః కార్యకృద్వస్తు మిథ్యైవస్యాద్ఘటాదివత్॥ ౩౪

తా॥ సదాత్మకంటె వేరుగానున్నందున భూమ్యాదికము యసత్పదార్థము. (అసత్-లేనిది) కనుక నది యింద్రియములచేత కార్యమును చేయువస్తువుగా భాసించుఁగాక. ఘటాదివస్తువులు మృత్తుకకంటే భిన్న

ములుకానట్లు పృథివ్యాదులును మిథ్యలే. (మిథ్య-అనృతము.)

శ్లో॥ ఈదృగ్వివేకదృష్ట్యేదం జగదాత్మైవ నేతరత్।
ఏవం సత్యాత్మనోఽన్యత్కిం వస్తుమస్తీతి శంక్యతే॥ 3

తా॥ ఈ వివేకదృష్టితో నాలోచించిన నీజగత్తంతయు నాత్మయే ఇతరముకానేరదు, ఇట్లు సత్యస్వరూపమైన యాత్మకువేఱుగానేమిఁ న్నదని శంకింపఁబడుచున్నది?

శ్లో॥అద్వయానందరూపాత్మా సృష్టేః పూర్వమభూద్యథా।
తథైవాద్యాపి సంపన్నో బుధ్యా సమ్యగ్వివేచితః॥ 3

తా॥ (అద్వయము – రెండవవస్తువులేనిది) ఆనందరూపము అ యమునగునాత్మ సృష్టికిఁ బూర్వమెట్లున్నదో యట్లే యిప్పటికిని బు తోఁగలిసి యున్నది. బుద్ధినివేఱుగాను. ఆత్మనువేఱుగాను వివేకిం చూచిన తెలియును.

శ్లో॥ఇత్థం సర్వాత్మకం బ్రహ్మ వివిచ్య పునరప్యసౌ।
ఏతమేవ స్వమాత్మానం బ్రహ్మత్వేన వ్యలోకయత్॥ 3

తా॥ ఈ విధముగా సర్వస్వరూపమైన బ్రహ్మమును వివేకించినతఁ వాత మరలనిట్లే తనజీవాత్మను వివేకముతో బ్రహ్మముగాఁ దెలియవ ను. లేక వైతరేయఋషి తెలిసెను. అనివాని తాత్పర్యము.

శ్లో॥అహంకారశ్చ చిచ్ఛాయా మిథ్యా భూమ్యాదివత్తతః।
చిదాత్మకోఽవశిష్టోఽయం జీవో బ్రహ్మైవ నేతరః॥ 3

తా॥ అహంకారముకూడ చిత్స్వరూపమయిన యాత్మయొక్క ఛ యయగును. కనుక భూమ్యాదులవలెమిథ్య అందువలన నీజీవుఁడుచిత్స రూపుఁడై మిగిలెను. కనుక జీవుఁడే బ్రహ్మ. బ్రహ్మకుభిన్నుఁడు కాఁడు.

శ్లో॥ యథాశాస్త్రం వివిచ్యేత్థం ప్రత్యగ్దృష్ట్యా చిదాత్మనః,
సాక్షాచ్చకార బ్రహ్మత్వంజీవః శాంత్యాది సంయుతః॥ 3

తా॥ ఇట్లు శాస్త్రప్రకారము చిదాత్మనుఁడి ప్రత్యగ్దృష్టితో వివేకించి జీవుఁడు శాంతిమొదలగు గుణములతోఁగూడి బ్రహ్మత్వముని ప్రత్యక్షముచేసికొనెను. "ప్రత్యగ్దృష్టి-లోకదృష్టినిమరల్చి యాత్మ

యుండుదృష్టివలుప్రజ; శాంతి—ఇంద్రియనిగ్రహము." ఇంద్రియనిగ్రహ
ముకల వెప్పనకే బ్రహ్మసాక్షాత్కారముకలుగును. శాస్త్రము తెలిసి
నంతమాత్రము చేత గాలేదని తాత్పర్యము.

శ్లో॥ ఇదమిత్థమితి జ్ఞేయం సదా ద్రష్టేతి విపశ్చితా।
ఇంద్రనామాభిధానానాం వైయాకరణదృష్టితః ౨౦

తా॥ ఇదియని ప్రత్యక్షముగాఁ గనుగొన్న పురుష జ్ఞానవంతుండు
ఇంద్రుండనుపేరుఁబొందెనని వ్యాకరణశాస్త్రదృష్టితో నూహింపఁ
బడెను.

శ్లో॥ తమింద్ర ఇత్యాహురస్య నామ్నః పారోక్ష్యసిద్ధయే।
పూజ్యస్య దేవపిత్రాదేః పరోక్షం నామ హి ప్రియం॥ ౨౧

తా॥ అతనిని ఇంద్రుండని యితరులా పేరునకుఁ బరోక్షత్వము
సిద్ధించుటకుఁ బలుకుదురు. పూజ్యులైన దేవతలు, పితృదేవతలు మొద
లగువారికిఁ బరోక్షనామము మేయిష్టము. (పరోక్షము—తనకన్నులయెదుట
లేనిది. దీనికి వ్యతిరేకపదము ప్రత్యక్షము.

శ్లో॥ పరమేశ్వరరూపత్వాదపీంద్రత్వమిహోచితం।
సమాప్తా బ్రహ్మవిద్యేయం ఉత్తమస్యాధికారిణః॥ ౨౨

తా॥ ఇందుఁడు పరమేశ్వర స్వరూపుఁడగుటచేతఁగూడ నీపేరు
తగియున్నది. (ఇంద్రుఁడనుపేరు) ఉత్తమాధికారికిఁజెప్పవలసిన బ్రహ్మ
విద్యయింతతో సంపూర్ణమయ్యెను. (బ్రహ్మవిద్య తెలియఁదగిన సాధన
ములన్నియుఁ బూర్ణముగాఁగలవాడు త్తమాధికారియగును. కొన్నిసాధ
నలుతగ్గియుండినచో మధ్యమాధికారియనంబడును.)

విరక్తస్యోక్తబోధః స్యాద్వైరాగ్యం దోషదర్శనాత్।
జన్మైవ ప్రథమో దోషస్తద్విభత్సా నిరూప్యతే॥ ౨౩

తా॥ వెనుకఁజెప్పినబోధ (ఉపదేశము) జగత్తులోదోషమునుదెలి
సినందునలన వైరాగ్యముకలిగినవానికిఁ గలుగుచున్నది. జన్మకలుగుటే
మొదటిదోషము. ఆ జన్మవిషయమైనచీకాకుఁ జెప్పెదను.

స్వర్గాద్వా నరకాద్వాయం వృష్టిద్వారాన్నసంస్థితః,
ప్రవిశ్య పితరం తత్ర గర్భో భవతి రేతసి ౨౪

తా॥ ఈ జీవుడు మొదట స్వర్గమునుండియో నరకమునుండియో బయలుదేరి వర్షముద్వారా [సస్యరూపమైన] యన్నములలోఁ జేరును. ఆయన్నమునుతినిన తండ్రియొక్క రేతస్సునందుఁ జేరి గర్భములో [శిశురూపమునఁ] జేరును.

శ్లో॥ తద్రేతః పితృదేహస్థం సర్వాంగేభ్యః సముత్థితం,
పితుః స్వదేహో గర్భాఖ్యదేహశ్చేతి వపుర్ద్వయం॥ ౨౫

తా॥ తండ్రిదేహమందున్న యీ రేతస్సు, అతని యన్నియవయవములలోనుండివచ్చినదే. తండ్రికిఁ దనదేహమొకటి, (తనభార్యయందుఁ దానుగర్భిగించిన) గర్భమనెడు దేహమొకటి [అగుచు] రెండుదేహములు గలవు.

శ్లో॥ స్త్రియాం సించతి తద్రేతః తత్పుత్రోత్పాదనంపి తుః।
పుత్రరూపేణ తజ్జన్మ పితురాద్యం స్వయం కృతమ్॥ ౨౬

తా॥ [రతిరూపమున] స్త్రీయందా రేతస్సునుంచును. (సించతి—స్రవింపఁజేయును) అదే తండ్రి సంతానమును బుట్టించుటయగును. పుత్రునిరూపముగా నాజన్మతండ్రిదే. అది తానుస్వయముగా మొదటఁజేసికొన్న జన్మము.

శ్లో॥ యోషిద్యోనిం ప్రవిశ్యాయం యోషిద్గర్భే స్ఫుటీభవేత్।
యోషిద్వీర్యేణ పుష్టోఽసౌ తద్దేహేనైకతాం వ్రజేత్॥ ౨౭

తా॥ ఆతఁడు స్త్రీయోనిలోఁ బ్రవేశించి స్త్రీగర్భమునందుఁజేరి రూపవంతుఁడగును. (ఆకారమేర్పడిన తరువాత) స్త్రీవీర్యముచేతఁబోషింపఁబడును. అట్లు పోషింపఁబడుచు స్త్రీదేహముతోఁగలిసి యేకత్వముచెందును. (అనఁగా స్త్రీపురుష వీర్యములు రెండునుంగలసి యొక్కశరీరమగునని తాత్పర్యము.

* శ్లో॥ అన్యస్థానాం స్త్రియం హన్యాద్గుల్మవ్యాధివదాంతరః।
స్వాంగవన్న హినస్త్యేనాం గర్భం రక్షతి సా తతః॥ ౨౮

తా॥ అన్యేకశరీరముకాని పక్షమున లోపలనుండు యీగర్భము గుల్మవ్యాధివలె నాస్త్రీనిఁ జంపివేయును. తన శరీరమునువలెనే యీ

మెను హింసింపలేదు. తనశరీరములోనిభాగమే యీ ... ...
టచేతనే యీమెదానిని బోషించుచున్నది.

[వి]* 45, 46,47,48, శ్లోకములు, తానే తన ... ...
పమున జనియించు చున్నవాఁడని తెలుపుచున్నవి. ఇందులో ...
యునటులనే చెప్పుచున్నది. "అంగాదంగాత్సంభవసి. హృదయాదధిజా
యసే, ఆత్మావై పుత్రనామాసి —" అనునది ప్రమాణము. ఇదియ్ ...
ర్మసిద్ధాంతము.

ఇట్లు అవ్వార్ సు ... ...

శ్లో॥ గర్భరూపం భర్తృదేహం యత స్సాపాలయత్యతః।
సాఽపి భర్త్రా పాలనీయా తదిష్టాన్నాదివస్తుభిః॥ ౪౯

తా॥ గర్భస్వరూపమే భర్తృదేహముకనుక నామె గర్భమును సంర
క్షించుచున్నది. ఆమెకిష్టమైన యన్నాదులతో భర్త నామెను బోషిం
పవలెను.

శ్లో॥ గర్భోవిణ్మూత్రయోః స్థిత్వా దశమే మాసి జాయతే।
పితా స్వాత్మధియా పుత్రం సంస్కరోతియథావిధి॥ ౫౦

తా॥ మూత్రపురీషములలో నాగర్భముండి పదియవమాసమున జని
యించును. ఆపుట్టినపుత్రుని (కూతురును) శాస్త్రవిధిప్రకారము తండ్రి
సంస్కరించును.

శ్లో॥ పితుర్ద్వితీయం తజ్జన్మ పుత్రరూపేణ సంస్థితం।
స్వోదరాద్దార జఠరాదపి జన్మద్వయం క్రమాత్॥ ౫౧

తా॥ అది తండ్రికిరెండవ జన్మపుత్రరూపముగానున్నది. తన యు
దరమునుండి యొకమారు, భార్యగర్భమునుండి మరొకమారు బుట్టుట
చేతఁగూడవటున రెండుజన్మములగుచున్నవి.

శ్లో॥ పతిర్జాయాం విశత్యాదౌ గర్భో భూత్వా స్వమాతరం।
* జాయైవ మాతా సంపన్నేత్యహో సంసారకష్టతామ్॥ ౫౨

తా॥ మొదటఁదల్లియగుదుపతెఁ భర్త గర్భమున ... ...
ప్రవేశించుచున్నాఁడు. (కనుక) భార్యయేతల్లియైయున్నది

(వి)* జాయైవమాతా. యనుటన్యాయము. భార్యయందుఁదాను పుత్రరూపమున జన్మించి, తానేతనభార్యను 'అమ్మా'యని పిలుచుచున్నాఁడు. కావున, ఋతుకాలములనరసి, రతినాచరించి, పుత్రునిఁ గనుటతోఁడనే సంసారమును రోయవలయునని భావము. మఱియుఁ బై శ్లోకమునందు "జాయైవమాతా సంపన్నేత్యహో సంసారకష్టతాం" అని కలదు. దీనినిగట్టిగ విచారించుచో, సంసారమెంతకష్టము! భరింపరానిదనుచుఁజ్ఞాన సంపన్నుఁడైనవానికి భార్యమాతృరూపమునఁ గోచరించుననియర్థము. సంపన్న, శబ్దము, జ్ఞానసంపన్నత్వముఁ దెలుపును. కాబట్టిజ్ఞానసంపన్నుని దృష్టిలోఁ గళత్రము మాతగాఁ గోచరించుననుటలో నాశ్చర్యమేమి? సర్వప్రపంచమును యాతఁడు మాతృరూపమునేఁజూచును. మాతృభావము జ్ఞానసంపన్నత్వమునకు లక్ష్యము. జాయభావము యజ్ఞానసంపన్నత్వమునకు లక్ష్యము. "జాయైవమాతా" యనుటలోనింకొకరహస్యమును కలదు. ప్రాచీనాచారములకు బద్ధులైన వారలు భార్యను "వశి వశి" యనిపిలిచెదరు. ఇయ్యదివర్ణవ్యతిరేక క్రమమున "శివశివ"యగును. వాల్మీకిరామమంత్రమును "మరా మరా"యనిజపించినటుల బురుషుఁడు,తనభార్యను యజ్ఞానదశలో యన్యాపదేశముగా "వశి వశి" యనిపిలుచుచున్నాఁడు. జ్ఞానదశలో "శివశివ"యనుచున్నాఁడు. కావున భార్యతల్లియేయగును. అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ లౌకికం వైదికం సర్వం పుత్రేవస్థాప్య తత్పితా।
మృతో దేహాంతరే పిత్రోరన్యయోర్విశతి స్వయమ్॥ ౨౩

తా॥ వానితండ్రి లౌకిక, వైదిక కార్యములన్నియుఁ గొడుకునందుంచి, చచ్చిపోయి, యితరదేహమందు నింకొక తల్లిదండ్రులలోఁ దాను ప్రవేశించును.

శ్లో॥ పుత్రరూపేణ యజ్జన్మద్వయం పూర్వముదీరితం।
తదపేక్షం తృతీయంతజ్జన్మస్యాద్దేహధారిణః॥ ౨౪

తా॥ పూర్వమందుఁ బుత్రరూపమైన యీరెండు జన్మలు చెప్పఁబడెనో వానినపేక్షించిన దేహధారికిని (అనఁగా మఱియొక తల్లిదండ్రులకుఁ బుట్టుట) మూఁడవ జన్మమగును.

తా॥ ప్రతిబంధముగా నదివఱకున్న యాకర్మగర్భములోఁ బ్రవేశిం
చు వఱకునుండి నశించినది. తొమ్మిదవనెలలో మఱలజ్ఞాపకమునకుఁదె
చ్చుకొని తత్త్వమును శ్రవణముచేసి జ్ఞానియయ్యెను.

శ్లో॥ విద్యాస్యాత్వా సముత్పన్నో జీవన్ముక్తోభవేత్తదా ।
శరీరమాత్మనో భిన్నం మిథ్యావేత్య వగచ్ఛతి॥ ౬౧

తా॥ జ్ఞానముకలవాఁడై పుట్టినపుడు జీవన్ముక్తుఁడయ్యెను. శరీర
మాత్మకంటె వేఱని, మిథ్యయని తెలిసికొనుచున్నాఁడు.

శ్లో॥ ఇయంతం కాలమేతస్మిన్ భ్రాన్త్యా దేహే నిమగ్నవాన్ ।
బోధేన దేహాదుత్క్రమ్యాత్యుత్కృష్టోఽభూజ్జీవతాం త్యజన్ ॥౬౨

తా॥ ఈదేహమందింత కాలము భ్రాంతితో మునిఁగినవాఁడై జ్ఞానము
తో దేహమునుండి వెడలి జీవత్వమును వదలి యుత్తముఁడయినాఁడు.

శ్లో॥ జీవత్వేఽపగతే తస్య శిష్యతే పరమాత్మతా ।
స ఏవ స్వర్గతుల్యోఽభూదింద్రియావిషయత్వతః॥ ౬౩

తా॥ అతనికి జీవత్వము తొలఁగిపోవఁగనే పరమాత్మభావము మిగిలి
పోయినది. అది యింద్రియములకుఁ గోచరింపనిదగుటవలన నదిస్వర్గతు
ల్యమయ్యెను.

శ్లో॥ పరోక్షోపి విమూఢానాం విద్వద్భిరవలోక్యతే ।
సర్వేఽపి విషయానందాః ప్రాప్తా దృష్టే నిజాత్మని॥ ౬౪

తా॥ మూఢులకుఁ గోచరింపనిదయ్యును విద్వాంసులచేతఁ జూడఁబడు
చున్నది. తనయాత్మతనకుఁ గనంబడఁగానే విషయానందము లన్నియు
ను సంప్రాప్తములయినవి.

శ్లో॥ ఆత్మానంద సముద్రస్య విప్రుషో విషయోత్థితాః ।
ఆత్మన్యంతర్భవంత్యంతే సముద్రే బిందవో యథా॥ ౬౫

తా॥ విషయములవలనఁ బుట్టినయానందము లాత్మానందమొక్క యానంద
సముద్రముయొక్క బిందువులగును. (చాలస్వల్పములని తా॥) నను
క్రమమునను బిందువులంతర్భావము పొందినట్లు యివియును తుద
ర్భావమును పొందుచున్నవి.

శ్లో॥ ఆత్మన్యానందమజ్ఞాత్వా విషయేషు స్వవిభ్రమాత్ ।
బాహ్యమిచ్ఛతి తల్లాభాద్ధీరాత్మన్యుపశామ్యతి॥ ౧౬

తా॥ విషయములందుఁ దనమోహమువలన నాత్మయందున్నయానందము నెఱుఁగక బయటనున్నవిషయములనుగోరుచున్నాఁడు. ఆత్మానందలాభమువలనను ధీరాత్మయందుపశమించును. [ధీరుఁడైవిషయానందమును గోరఁడనితాత్పర్యము.]

శ్లో॥ ఆత్మానందం క్షణం భుక్త్వా పునర్భ్రాంత్యా బహిర్వ్రజేత్
వివేకిధీర్నిజానందం భుంక్తే తత్‌స్థైవ సర్వదా॥ ౧౭

తా॥ ఆత్మానందమును క్షణకాలము తాననుభవించి మఱలభ్రాంతితో బయటికివచ్చును. వివేకమైనబుద్ధికలవాఁడాత్మానందము నచ్చటనేసర్వదాయుండి యనుభవించును. (మఱివిషయానందమును గోరఁడనితాత్పర్యము)

శ్లో॥ విషయే దుఃఖజాతం యత్తద్వీక్ష్యాపక్షపాతతః,
శక్యో బోద్ధుం నిజానందో బుధ్యంతే హి వివేకినః॥ ౧౮

తా॥ పక్షపాతములేకుండగానే విషయములందున్నదుఃఖసముదాయమునుజూచి (తెలిసి) యాత్మానందముఁదెలిసికొన శక్యమైయున్నది. వివేకవంతులు తెలియుదురు.

శ్లో॥ వామదేవోఽఖిలానందానాప్యాత్మన్యమృతోఽభవత్,
దేహప్రాణవియోగాఖ్యా మృతిశ్చిద్వస్తునో నహి॥ ౧౯

తా॥ ఆత్మయందు సకలానందములనుబొంది వామదేవుఁడు అమృతుఁడై (మరణములేనివాఁడై)నాఁడు. దేహము ప్రాణమువిడిచిపెట్టుటయనెడుమరణము చిద్వస్తువునకులేదు.

శ్లో॥ ఇత్థం సంసారదుష్టత్వం పురుషార్థం చ బోధతః।
శ్రుత్వా విరక్తా బోధార్థం మీమాంసంతే ముముక్షవః॥ ౨౦

తా॥ ఈలాగున సంసారమందుదోషమును, జ్ఞానమువలనఁ బురుషార్థమును విని విరక్తులై, మోక్షముకోరినవారు జ్ఞానముకొఱకు చర్చించుచున్నారు.

శ్లో॥ అహం పశ్యామ్యహం వచ్మీత్యాత్మానం సర్వదా వయం।
ఉపాస్మహే యోగివంద్యం కోఽసౌ మూర్ధ్ని ప్రవిష్టవాన్॥ ౨౧

తా॥ నేనుచూచుచున్నాను, మాట్లాడుచున్నాను. అని నేము యోగులచేతవందనీయమైన యాత్మను నేము సర్వకాలములందునుపాసింతుము. (అనఁగాఁ ధ్యానింతుము.) ఎవఁడీశిరస్సునందుఁ బ్రవేశించినాఁడు?

శ్లో॥ మాయావీ శుద్ధచిద్వాత్మా కతరః సృష్టితః పురా।
బుభుత్సంతే ద్వయోస్తత్త్వం జీవాత్మపరమాత్మనోః॥ ౨౨

తా॥మాయావంతుఁడా?శుద్ధచైతన్యస్వరూపుఁడా? సృష్టికిఁబూర్వమందాత్మయనువాఁడు; జీవాత్మపరమాత్మల నిద్దఱిలో నెవఁడని, ఆయిద్దఱి నిజమును దెలియఁదలఁచుచున్నారు.

శ్లో॥ జీవస్య చేతనత్వేన చైతన్యం చిన్త్యతామిదం।
చక్షురాదివిశిష్టం తచ్ఛుద్ధం వాతత్త్వమస్య కిమ్॥ 23

తా॥ జీవుఁడు చేతనుఁడుగనుక చక్షురాదీంద్రియములతోఁగూడిన యీచైతన్యము. అనఁగా జీవుఁడుచైతన్యస్వరూపమని యాలోచింపవలెను. లేక శుద్ధచైతన్యమేనా? దీనితత్త్వమేమి?

శ్లో॥ చక్షుఃశ్రోత్రేఘ్రాణజిహ్వా త్వక్చ ధీంద్రియపంచకం।
రూపశబ్దా గంధరసౌ స్పర్శశ్చ విషయాఃక్రమాత్॥ ౨౪

తా॥ చూపులు, చెవులు, ముక్కు, నాలుక, చర్మము యీ యయిదును జ్ఞానేంద్రియములు. రూపము, శబ్దము, గంధము, రసము, స్పర్శ (తాఁకుట) యీ యయిదును వరుసగా నాయింద్రియములవిషయములు.

శ్లో॥ వాక్పాణిపాదపాయూపస్థాః కర్మేంద్రియపంచకం।
భాషణాదానగమనవిసర్గానందకాః క్రియాః॥ ౨౫

తా॥ నోరు, చేతులు, పాదములు, మలమువిడుచునది, మూత్రము విడుచునది, అనునైదుకర్మేంద్రియములు. మాటలాడుట, చేయుట,నడచుట, విడుచుట, ఆనందించుట, యివి యీ కర్మేంద్రియములపనులు.

శ్లో॥ గోళకాని దశైతేషామక్ష్యాదీని స్ఫుటాని హి।
జ్ఞానక్రియాశక్తిరూపమింద్రియం గోళకస్థితం॥ ౨౬

తా॥ ఈపదింటికిని కన్ను మొదలగు జ్ఞానకర్మేంద్రియములకుఁ గోళకములు (అనఁగాఁ గ్రహించునవయవములు) అందఱకుం దెలిసినవే. జ్ఞానశక్తిరూపమగునింద్రియము; క్రియాశక్తిరూపమయిన నింద్రియంబును యాగోళకములోఁగలదు. (కంటిగ్రుడ్డుచూపునకుఁ గోళకము చెవిగూబ వినుటకుఁ గోళకము. ఇవ్విధమున నన్నిఁటినెఱుంగునది.)

శ్లో॥ ప్రాణోపాన సమానశ్చోదానవ్యానౌ చ వాయవః।
హృద్గుదే నాభికంఠౌ చ దేహశ్చైషు వసంతి తే॥ ౨౨

తా॥ ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము,అని వాయువులయిదు. హృదయము, గుదము, నాభి. కంఠము, దేహము, వీటియందీవాయువులుండును.

శ్లో॥ శ్వాసాధోగతివృత్తీ ద్వే వపుష్యన్నసమీకృతిః।
ఉద్గారాదిర్దేహబలం పంచ వాయుక్రియా ఇమాః॥ ౨౩

తా॥ శ్వాసలువదలుట, క్రిందికిఁబోవుట, శరీరమందన్నమును సమానముచేయుట, విడుచుట, దేహమునకుఁబలము, ఇవివరుసగా నావాయువులపనులు

శ్లో॥ అహం కర్తా వపుర్వ్యాప్య జడం చేతనతాం నయేత్।
మనోంతర్ హృద్యవస్థాయ వృత్తీః కామాదికాః సృజేత్। ౨౪

తా॥ అహంకారమునకుఁ గర్తయయి. శరీరమునువ్యాపించిజడము, చేతనత్వమునుబొందించును. హృదయమందు మనస్సులోపలనుండి కామాదివ్యాపారములఁబుట్టించును. (అహంకారముకర్త)

శ్లో॥ జ్ఞానేంద్రియాణి పంచాత్ర తథా కర్మేంద్రియాణ్యపి।
వాయవః పంచకర్తా చ మన సప్తదశం స్మృతమ్॥ ౩౦

శ్లో॥ సోయం సప్తదశస్తోమో లింగదేహః స్వయోనిషు।
సర్వాసు సంసరత్యస్య వినాశో మోక్ష ఉచ్యతే॥ ౩౧

తా॥ జ్ఞానేంద్రియములయిదును, కర్మేంద్రియములయిదును, వాయువులయిదును, మనస్సు, కర్త (అహంకారము) యీపదియేడును గలిసిన సమొత్తము లింగదేహమనంబడును. ఈలింగదేహము తానుజన్మించె

డి సర్వదేహానులందు ననుసరించి యుండును. లింగదేహము నశించుటయే మోక్షము. స్థూలదేహమునశించినను మరణకాలమున లింగదేహము నశింపదు. ఇంకొక (స్థూలదేహమందే లింగదేహము చేరుచుండును)

శ్లో॥ అజ్ఞాన కల్పితో దేహ స్తత్వజ్ఞానేన నశ్యతి ।
జ్ఞానోత్పత్తి ర్విచారేణ తస్మాదాత్మా విచార్యతే॥ ౨౨

తా॥ అజ్ఞానముచేతఁ గల్పింపఁబడిన దేహము తత్వజ్ఞానము వలన నశించును. విచారము సేయుట చేత జ్ఞానము కలుగును. కనుక నే యాత్మ విచారింపఁబడుచున్నది.

శ్లో॥ యేన పశ్యత్యసావాత్మా యః పశ్యతి స వా భవేత్।
దృష్టా పశ్యతి బోధేన చాక్షుషేణ తయోస్తు కః॥ ౨౩

తా॥ వీఁడు దేనితోఁ జూచునో అదియాత్మ లేక, యెవఁడు చూచునో వాఁడుయాత్మ చక్షుస్సంబంధముగల బోధతోఁ జూచును. కనుకచాక్షుషబోధ ఆత్మయగునా? ఆబోధతోఁ జూచినవాఁ డాత్మయగునా? ఈ రెంటిలో నేదియాత్మయని ప్రశ్న.

శ్లో॥ శృణోతి యేన యః శ్రోతా తయోరిత్యాది యోజ్యతాం
చైతన్యమస్తి కరణే కర్తరీత్యత్ర చిన్త్యతే॥ ౨౪

తా॥ వినెడువాఁడు, దేనితో వినునో యారెంటిలో నేదియని ప్రశ్న అనుకొనుఁడు. సాధనమందుఁ జైతన్యమున్నదా? కర్తయందుఁ జైతన్యమున్నదా? అని విచారింతము.

శ్లో॥ బహూనికరణాన్యేషు బోధా దృష్ట్యాదినామకాః ।
బహవః కర్తృబాహుళ్యమపి ద్రష్ట్రాదిభేదతః॥ ౨౫

తా॥ ఇంద్రియము లనేకములు వాటిలోనిబోధలును, దృష్టి, శ్రవణము యిత్యాదు లనేకములుగలవు ద్రష్టల నేకులగుటచేత దర్శనశ్రవణాదికర్తలుగూడ ననేకులగుదురు.

శ్లో॥ కరణానాంచకర్తౄణాంభేదస్స్యాచ్చక్షురాదికే
బాహ్యే యథా తథైవాంతః శరీరేఽప్యవగమ్యతామ్॥ ౨౬

తా॥ సాధనములు, అనఁగానింద్రియములు కర్తలు. అని చక్షురాదులందు భేదముకలిగేని బాహ్యముందనేక కార్యములు, అనేకకర్తలుం

డినటుల శరీరములోపలనుగూడ ననేక కార్యముల సాధనములు, యనేక కర్తలుగలరని చెప్పవలసియున్నది.

శ్లో॥ కర్త్రుపాధిరహంకారో వాచ్యో హృపయశ్చతః ।
కరణం స్యాన్మన స్తస్య సంజ్ఞానాద్యాస్తు వృత్తయః॥ ౨౭

తా॥ కర్తకనుపాధియహంకారమని చెప్పవలెను. (ఉపాధి— ఆధారము, లేక ఉండుచోటు హృదయమందుండుట వలన. మనస్సాకర్తకు సాధనమన వలసియున్నది. ఆమనస్సుయొక్క అవృత్తులు సంజ్ఞానము మొదలగునవి.

శ్లో॥ తత్ర తత్ర సర్వత్ర చైతన్యం లక్ష్యతే వా పృథక్పృథక్ ।
ఏవం సతి బహుష్వేషు కస్స్యాదాత్మేతి సంశయః॥ ౨౮

తా॥ వేఱువేఱుగాఁగర్తయందును సాధనములందును చైతన్యముక నఁబడుచున్నది. ఈలాగయి యుండఁగా నిందేదియాత్మయని సంశయము కలదు.

శ్లో॥ ప్రజ్ఞానమేకం సర్వేషు యత్స ఆత్మేతి నిర్ణయః ।
ప్రకృష్టం నిరుపాధిత్వాచ్చైతన్యం యత్తదీక్ష్యతామ్॥ ౨౯

తా॥ దానికి సమాధానము చెప్పుచున్నాఁడు. ఈయన్నిఁటి యందును ప్రజ్ఞానమొక్కటే కనఁబడుచున్నది. కనుకనదే యాత్మయని నిర్ణయము ఏదైతే యుపాధిలేనిదగుటచేత నుత్కృష్టమైయున్నదో, చైతన్యమెయ్యదియో యదియేయాత్మయని తెలియఁదగును.

శ్లో॥ అహంకారో మనో బాహ్యం కరణంచాప్యుపాధయః ।
తేషు సర్వేషు చిచ్ఛాయా సంక్రాంతా చేతనాస్యతః॥ ౩౦

తా॥ అహంకారము, మనము, బాహ్యేంద్రియములు, ఆయింద్రియగోళకములు యనునీయన్నిఁటియందు చిచ్ఛాయ సంక్రమించి యున్నది. అవియచేతనము లగుటవలన చైతన్యచ్ఛాయ లేని దేహని జీవము.

శ్లో॥ న ముఖ్యం తేషు చైతన్యమాత్మత్వే న్యాయ్యముచ్యతామ్ ।
సుషుప్తౌ నాపి ముఖ్యం తే సత్త్వాత్తాన్న తత్ర విలయస్య తే॥ ౩౧

తా॥ వాటిలోనిది ముఖ్యచైతన్యముగాదు. ఆత్మత్వమునకుఁ డ ముఖ్య

ముకాదు. ఆయహంకారాదులు సుషుప్తిలో లోపించును. అప్పుడాత్మ లోపింపదు.

శ్లో॥ ప్రజ్ఞానం నిరుపాధిత్వాన్నిత్యం తల్లోపభాసకం ।
ప్రజ్ఞానస్యాత్మతా తస్మాన్ముఖ్యా నాన్యస్య కస్యచిత్॥ 2

తా॥ ఉపాధిలేనిది; నిత్యమైనదియగు ప్రజ్ఞానము వాటిలోపము నుభాసింపఁజేయుచున్నది. కనుక ప్రజ్ఞానమేఆత్మ. ఇంకొకటిముఖ్యాత్మకాదు

శ్లో॥ ద్రష్ట్రాద్యా అపి దృష్ట్యాద్యాః శబ్దాముఖ్యాత్మవస్తునః।
నామాన్యుపాధిమాలంబ్య తస్మాదాత్మోపలక్షకాః ॥ 3

తా॥ ఉపాధినియవలంబించి ద్రష్టయని దృష్టియనియనెడు పదములు యాత్మవస్తువునకుఁబేరులు. కనుకనవియాత్మను బోధించునవి.

శ్లో॥ యథైకస్యైవ సంబంధవిశేషోపాధినాఖిలాః ।
పుత్రభ్రాత్రాదయః శబ్దాఃనామత్వేనోపలక్షకాః 4

తా॥ ఆత్మయొక్క సంబంధవిశేషమువలన పుత్రుఁడని, భార్తయని యనెడు సర్వశబ్దములును నామములుగాఁ జెప్పఁబడెను.

శ్లో॥ ఉపలక్షం తు హస్తాదిముక్తమేకం వపుస్తథా ।
చేతనైః కర్తృకరణైః ప్రజ్ఞానముపలక్ష్యతే ॥ 5

తా॥ హస్తము మొదలగు నవయవములు (చైతన్యమునకు) ఉపలక్షములు (గురుతులు) చేతనములైన కర్తృకరణములచేతఁ బ్రజ్ఞానమును తెలియఁజేయుచున్నవి.

శ్లో॥ ప్రజ్ఞానం కర్తృదేహాదిసాక్షిభూతం యదస్తితత్ ।
జీవస్య వాస్తవం రూపమిత్యేవం నిర్ణయో భవేత్॥ 6

తా॥ కర్తదేహము మొదలైనవాటికి సాక్షిభూతమై యేదికలదో యది జీవునకు వాస్తవమగు రూపము. అని యీవిధముగ నిర్ణయముకలదు

శ్లో॥ ప్రజ్ఞానం స్వశరీరేఽస్తితథా దేహాంతరేష్వపి ।
బ్రహ్మాదిస్థావరాంతేషు తస్య స్యాత్పరమాత్మతా॥ 7

తా॥ తనశరీరమందుఁ బ్రజ్ఞానముకలదు. ఇతరుల దేహములందనగా బ్రహ్మాది స్థావరాంత దేహములందు గలదు. అదియేపరమాత్మ.

శ్లో॥ ప్రజ్ఞానస్యాస్య జీవత్వం ప్రాణధారణతో యథా ।
జగత్సృష్ట్యాదిహేతుత్వా ద్బ్రహ్మత్వం చ తథేష్యతాం ॥ 98

తా॥ ప్రాణమును ధరించుటచేత బ్రజ్ఞానమునకు జీవత్వమెటులక లదో? యటుల జగత్తుయొక్క సృష్ట్యాదికముచేయుటచేత బ్రహ్మత్వమ టులని తెలియవలయును.

శ్లో॥ స్థావరం జంగమం సర్వం జగదిత్యభిధీయతే ।
తస్య ప్రజ్ఞైవ నేత్రిం స్యాత్ సృష్ట్యాదినయనాదసౌ ॥ 99

తా॥ స్థిరచరరూపమయిన యీసర్వము జగత్తనఁబడును. దానికిఁ బ్రిజ్ఞయేనేత్రము. ఏమనిన, సృష్టిమొదలగు సర్వము దానివలననే చే యఁబడుచున్నది. కనుక(ప్రిజ్ఞయేసృజించుచున్నదని ॥తా)

శ్లో॥ ప్రజ్ఞానం శుద్ధ చిద్రూపం ఆసీద్యః సృష్టితః పురా ।
తస్మిన్ ప్రతిష్ఠితం సర్వం మాయయోత్పాది తత్త్వతః॥ 100

తా॥ సృష్టికిఁబూర్వము ప్రిజ్ఞానము శుద్ధచిత్స్వరూపముగానున్నది దానియందీ సర్వమును నిలిచియుఁడెను. ఇదంతయు మాయచేతఁబుట్టిం పఁబడినందున, లేక మాయచేత నిజముగాఁబుట్టింపఁబడిన యీసర్వము ను ఆప్రజ్ఞానమందుఁ బ్రితిష్ఠింపఁబడెను.

శ్లో॥ ఉత్పత్తిస్థితికాలేఽసౌ లోకః ప్రజ్ఞానేత్రకః ।
నేత్రిత్వం వ్యవహారస్య సుఖాదేర్న యనాద్భవేత్॥ 101

తా॥ ఉత్పత్తికాలమందును, స్థితికాలమందును యీలోకము ప్రజ్ఞా నము నేత్రముగాఁగలది. సుఖాదులను బొందించుట వలన వ్యవహార మునకు నీప్రజ్ఞ నేత్రమైయున్నది.

శ్లో॥ లయే ప్రజ్ఞా ప్రతిష్ఠా స్యాత్ తత్ర సర్వస్య సంహృతేః ।
సృష్టిస్థితిలయా ఇత్థం శ్రుతాః ప్రజ్ఞానహేతుకాః॥ 102

తా॥ ప్రళయకాలమందుఁ బ్రిజ్ఞయందు సర్వముసంహారింపఁబడియు న్నందునఁ బ్రజ్ఞయేప్రతిష్ఠయై యుండును. (అనఁగాఁ బ్రజ్ఞయొక్కటే ని లిచియున్నదని తాత్పర్యము.)

శ్లో॥ స్వప్నసృష్టిస్థితిలయా జీవచైతన్య సాక్షికాః ।
నిర్జీవ స్తంభకుడ్యాదౌ స్వప్నసృష్ట్యాదయో నహి॥ 103

తా॥ స్వప్నమునందున్న సృష్టిస్థితిలయములు జీవచైతన్యము సాక్షిగాఁ గలవి. (అనఁగా జీవునికే కలుగుచున్నవి) జీవములేని స్తంభము గోడ మొదలయిన వాటియందు స్వప్నసృష్ట్యాదులులేవు.

శ్లో॥ జగత్సృష్టిస్థితిలయాః బ్రహ్మచైతన్య సాక్షికాః ।
బ్రహ్మచైతన్యరహితే వంధ్యాపుత్రే న సంతి తే॥ 104

తా॥ జగత్తుయొక్క సృష్టిస్థితి ప్రళయములు బ్రహ్మచైతన్యము సాక్షిగాఁగలవి. ఆసృష్టిస్థితి సంహారములు బ్రహ్మచైతన్యములేని వంధ్యాపుత్రునందు (గొడ్రాలికొడుకు)లేవు. [గొడ్డురాలికికొడుకే యుండడు. శూన్యమని తాత్పర్యము. శూన్య వస్తువునందు బ్రహ్మచైత్య ముండదని యర్థము.]

శ్లో॥ జగత్సృష్ట్యాద్యధిష్ఠానం శుద్ధచైతన్య మద్వయం ।
పరమాత్మస్వరూపం స్యాదితి తస్యాత్ర నిర్ణయః॥ 105

తా॥ ఒక్కటియైయున్న శుద్ధచైతన్యమే జగత్తుయొక్క సృష్టిస్థితిసంహారములకు అధిష్ఠానము. అదిపరమాత్మస్వరూపమగును. ఇది దాని నిర్ణయము.

శ్లో॥ యత్ప్రజ్ఞానం స్వాత్మరూపం తద్బ్రహ్మేతి విబుధ్యతాం ।
ప్రజ్ఞానం బ్రహ్మవిజ్ఞాయ తిష్ఠేత్ప్రజ్ఞాత్మనా సదా॥ 106

తా॥ స్వాత్మస్వరూపమైన యేప్రజ్ఞానముకలదో యది బ్రహ్మయని యెఱుంగనగును. ప్రజ్ఞానమును బ్రహ్మగాఁ దెలిసికొని యెల్లపుడు ప్రజ్ఞానస్వరూపముగా నుండవలెను.

శ్లో॥ జీవన్నేవ స్థితప్రజ్ఞో ముక్తఃస్యా ద్వామదేవవత్ ।
మ్రియతాం యత్ర తత్రాస్య వపుః సోయం నజాయతే 107

తా॥ బ్రతుకుచునే స్థితప్రజ్ఞుఁడై వామదేవునివలెను ముక్తుఁడగును. అతని శరీరమెక్కడనో యొకచోటఁజచ్చునుగాక! అతఁడుమాత్రముమఱిపుట్టడు. (ముక్తినిబొందినయాత్మ మఱిపుట్టదని తాత్పర్యము.)

శ్లో॥ ఐతరేయ బ్రహ్మవిద్యాం వ్యాఖ్యాతాం సంగ్రహాదిమామ్ ।
సుస్థిరామనుగృహ్ణాతు విద్యాతీర్థమహేశ్వరః ॥ 108

ఇతిశ్రీవిద్యారణ్యమునికృతే అనుభూతిప్రకాశే ఐతరేయోపని
షద్వివరణోనామ ప్రథమోధ్యాయః.

తా॥ ఇట్లు సంగ్రహముగా వ్యాఖ్యానించఁబడిన ఐతరేయోపనిషత్తు లోని బ్రహ్మవిద్యను స్థిరమైనదానిగా విద్యాతీర్థమహేశ్వరుఁడనుగ్రహించుగాత.

ఇట్లు విద్యారణ్యముని రచియించిన అనుభూతి ప్రకాశమందైతరేయోపనిషద్వివరణమునకు బంకుపల్లి మల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదము.

ప్రథమ ప్రకరణము. శ్రీవ్యాసాశ్రమప్రీతి యగుగాక.
శ్రీ శ్రీ శ్రీ.

అనుభూతి ప్రకాశము

ద్వితీయోధ్యాయము

శ్లో॥ బ్రహ్మవల్ల్యాం బ్రహ్మవిద్యాం తిత్తిరిః ప్రాహ యామిమాం ।
వక్ష్యే సుఖావబోధాయ క్రీడంత్వత్ర ముముక్షవః ॥ 1

తా॥ తిత్తిరిముని బ్రహ్మవల్లిలో బ్రహ్మవిద్యను జెప్పినాడు. దానిని జెప్పెదను, మోక్షముకోరినవారు దానియందు విహరింతురుగాక.

* "తిత్తిరిఃప్రాహయామిమాం" యనుదానికి బాఠాంతరము యజుశ్శాఖాప్రవర్తకః యని బొంబాయి, నిర్ణయసాగర ముద్రాక్షరశాలవారు, ప్రకటించిన గ్రంథమునఁగలదు. యజుశ్శాఖీయులే తైత్తిరీయులు, తైత్తిరీయ భాగమే యుపనిషద్భాగము ఉపనిషత్తులోనిది బ్రహ్మవల్లి, దీనికి శంకరులు భాష్యమును వ్రాసిరి.

* విద్యలు 32 కలవు, అయ్యవి ఛాందోగ్యమునందు వర్ణింపఁబడినవి,
అ. సు. శర్మ.

శ్లో॥ దర్శాదిపితృమేధాంతైః కర్మభిర్బహుజన్మసు ।
అనుష్ఠితైర్వివిది షా జాయతేం తిమజన్మని ॥ 2

తా॥ అమావాస్యాది పితృమేధాంత కర్మలనేక జన్మలలోఁ జేయు చుండినచోఁ జివరజన్మలో వివిదిష (బ్రహ్మమును తెలిసికొను కోరిక) పుట్టును.

శ్లో॥ తతో యోగం సమభ్యస్య సంహితోపాసనాదిభిః ।
* ఏకాగ్రే సాధితేఽథాస్య విద్యాం సూత్రయతి శ్రుతిః ॥ 3

తా॥ తరువాత యోగమునభ్యసించి సంహితల (వేదమంత్రములు) యుపాసనమువలన మనస్సునకేకాగ్రత సాధింపఁబడినతరువాత, నితనికి శ్రుతి విద్యను సూచించుచున్నది. (మనస్సు యేకాగ్రమయిన జ్ఞానముక లుగునని శ్రుతిచెప్పుచున్నది.

శ్లో॥ సూత్రాత్పూర్వం శాంతిమంత్రో జపా యాతోప్రపవర్ణితః ।
జపేన విఘ్నా ద్వేషాద్యా శామ్యంతి మనసి స్థితాః॥ 4

తా॥ ఈయుపనిషత్తునకు ముందు శాంతిమంత్రము చెప్పంబడినది. దానింజపించి నట్లయినచో మనస్సులోనున్న దోషములు, యోగము నకు విఘ్నములు శమించును.

* శ్లో॥ బ్రహ్మవిత్పరమేతీతి సూత్రం సర్వార్థ సూచనాత్ ।
జ్ఞేయం జ్ఞానం ఫలంచేతి సర్వేఽర్థాః సూచితా ఇహ। 5

తా॥ బ్రహ్మవేత్త పరమునుబొందునని చెప్పిన యుపనిషద్వాక్యము నకు సూత్రమని పేరు. ఈవాక్యమునందు సర్వవిషయములును జెప్పఁ బడినవి. కనుక నీవాక్యమునకు సూత్రమని పేరు. తెలియఁదగినది, తెలి వి. దానిఫలము. ఈయన్నిఁటిని నిచట సూచించెను.

వి॥ ఇచ్చట మూలగ్రంథమునందీ క్రిందివాక్యములు జూపఁబడి నవి. "బ్రహ్మవి దాప్నోతిపరం" తదేషాభ్యుక్తా సత్యంజ్ఞాన మనంతం

బ్రహ్మ యో వేదనిహితం గుహాయాం పరమేవ్యోమన్ సోశ్నుతే స ర్వాన్కామాన్ త్సహబ్రహ్మణావిపశ్చితేతి” అనునవి. ఈవాక్యములే యీయధ్యాయమునకు సూత్రప్రాయములు బ్రహ్మసూత్రములకుఁదొలుత “అథాతో బ్రహ్మజిజ్ఞాసా”యనిప్రారంభించినటుల నీగ్రంథకారుఁడు, “బ్రహ్మవిదా ప్నోతిపరం” యనిప్రారంభించెను. ఈవాక్యములకు వ్యాఖ్యానమీ యధ్యాయమని గ్రహించుటతగు.

అ. సు. శర్మ.

శ్లో॥ జ్ఞేయం బ్రహ్మ తదీయా ధీర్జ్ఞానం స్యాబ్రహ్మతా ఫలం।
సూత్రవ్యాఖ్యానరూపాయాం బుచ్యేతద్విశదీ కృతమ్॥ 6

తా॥ తెలియఁదగినది బ్రహ్మ. బ్రహ్మవిషయకబుద్ధి జ్ఞానము. బ్రహ్మత్వమును బొందుటఫలము. మొదట సూత్రమునకు (బ్రహ్మవేత్త బ్రహ్మమును బొందును. అన్నది) మిగిలినబుక్కునందు వ్యాఖ్యానము చేయఁబడెను.

శ్లో॥ జ్ఞాతవ్యం బ్రహ్మ యత్తత్కిమితి చేత్తస్య లక్షణం ।
సత్యం జ్ఞానమనంతం యత్తద్బ్రహ్మేత్యవ గమ్యతామ్. 7

తా॥ తెలియవలసిన బ్రహ్మయేదో అదియేది? దానిలక్షణమెద్ది? అనగా? సత్యము, జ్ఞానము, అనంతము, బ్రహ్మయని యెఱుంగుము.

శ్లో॥ ఆకాశాది జగత్సర్వ మనృతం మాయికత్వతః ।
నానృతం బ్రహ్మతేనైత త్సత్యమిత్యభి ధీయతే ॥ 8

తా॥ ఆకాశము మొదలగు జగత్తులోని వస్తువులన్నియు మాయవలనఁగలిగినందున నన్నియు న నృతములు. బ్రహ్మ యనృతముకాదు. కనుక నిది సత్యమని చెప్పఁబడినది.

శ్లో॥ జగజ్జడం స్వతఃస్ఫూర్తి రాహిత్యాద్బ్రహ్మ తు స్వయం ।
స్ఫురతీత్యజడం తేన జ్ఞానమిత్య భిధీయతే॥ 9

తా॥ తనంతటతాను ప్రకాశము లేనిదగుటచేత జగత్తు జడము. బ్రహ్మయన్ననో స్వయముగప్రకాశించునది. కనుకజడముకాదు. కనుకనది జ్ఞానమనఁబడును.

శ్లో॥ జడంఘటాద్యం తవత్స్యాద్దేశ కాలాది వస్తుభిః।
నదేశాదికృతోంతోస్య బ్రహ్మనంతం తతస్స్మృతమ్॥ 10

తా॥ జడమైన ఘటాదులంతము కలవి. ఏమనిన దేశముచేతనో, కాలాదులవల్లనో కొలువఁబడుచున్నవి. బ్రహ్మ దేశముచేతగాని, కాలముచేతఁగాని కొలువఁబడదు. అందుచేత దానికంతములేదు. కావునఁ బ్రహ్మయనంతమని చెప్పఁబడెను.

శ్లో॥ దేశకాలాద్యన్య వస్తుత్రయం మాయావిజృంభితం।
బ్రహ్మ సత్యం మాయికై స్తైః పరిచ్ఛిన్నం కథం భవేత్॥ 11

తా॥ దేశము, కాలము. తదితరము, యీమూఁడును మాయచేతఁ గలిగినవే, సత్యమైన బ్రహ్మమాయకములయిన యీవస్తువులచేత నెట్లు కొలువంబడును.

శ్లో॥ జడానృతపరిచ్ఛిన్న వ్యావృత్త్యైవ పదత్రయం।
లక్షకం స్యాదఖండస్య య త్తద్బ్రహ్మేతి బుధ్యతామ్॥ 12

తా॥ జడము, అనృతము, పరిచ్ఛిన్నము, (కొలుఁవబడినది.) కానందున నీమూఁడు పదములును లక్షకములు (లక్షకము-లక్షణా వృత్తిచేత బోధించుపదమునకుఁబేరు) ఏది యఖండమై యేదియున్నదోయదిబ్రహ్మయని తెలియ వలెను.

శ్లో॥ తాదృగ్బ్రహ్మ కథం విద్యాదితి చేదభిధీయతే।
గుహాయాం పరమే వ్యోమ్ని స్థితం బ్రహ్మతు వేదయః॥ 13

తా॥ అట్టి బ్రహ్మనెట్లు తెలియనగుననిన, చెప్పెదను, హృదయ గుహయందు పరమాకాశమందున్నదని బ్రహ్మనెవఁ డెఱుఁగునో.

శ్లో॥ దేహాదభ్యంతరం ప్రాణః ప్రాణాదభ్యంతరం మనః।
తతః కర్తా తతోభోక్తా గుహాసేయం పరంపరా॥ 14

తా॥ దేహములోపల ప్రాణముకలదు. దానిలోపల మనస్సుకలదు. దానిలోపలఁగర్త, ఆలోపలభోక్తకలఁడు. ఈపరంపరగుహాయనంబడును

శ్లో॥ పంచకోశగుహాయాం యదజ్ఞానం కారణం స్థితం।
తద్వ్యోమ పరమం తస్మిన్నిగూఢం బ్రహ్మతిష్ఠతి॥ 15

తా॥ పంచకోశముల గుహయందు అజ్ఞానము కారణ (శరీర] మన్న ది కలదు. పరమాకాశ మన్నదది. దానియందు బ్రహ్మము నిగూఢమ యియున్నది.

శ్లో॥ జీవేచైతన్యమేవాత్ర నిగూఢమితి చేత్తదా ,
తస్యైవ బ్రహ్మతాం విద్యాత్ జీవత్వభ్రాంతిహానయే ॥ 16

తా॥ జీవునందున్న చైతన్యమే యిక్కడ గూఢముగా నున్నదనిన, యాజీవుఁడే బ్రహ్మయని తెలియుము. దానివలన ఆజీవత్వభ్రాంతి నీకుఁ బోవును.

శ్లో॥ స్వతో బ్రహ్మైవ చైతన్యం జీవత్వం ప్రాణధారణాత్।
కోశతాదాత్మ్య విభ్రాంత్యా భాత్యస్య ప్రాణధారణమ్॥ 17

తా॥ చైతన్యముస్వయముగా బ్రహ్మయే ప్రాణముల ధరించుటచేత [ఆబ్రహ్మయే] జీవుఁడనంబడుచున్నాడు. పంచకోశములతోఁదాదాత్మ్య ముతనకుఁగలదను భ్రమవలన నాబ్రహ్మకుఁ బ్రాణధారణము [కనంబడు చున్నది. నిజముగా లేదని తాత్పర్యము.

శ్లో॥ వక్ష్యమాణవివేకేన తత్తాదాత్మ్య మపోహతే ,
బ్రహ్మసాక్షాత్కృతిస్త్వి దృగ్బోధేనైవ నచాన్యథా॥ 18

తా॥ పంచకోశములతో బ్రహ్మకుఁదాదాత్మ్యము ముందుచెప్పంబ డు వివేకముచేతఁ దీసివేయఁబడుచున్నది, బ్రహ్మసాక్షాత్కార మిట్టిబో ధవలననే కలుగును. ఇంకొకలాగునఁ గలుగదు.

శ్లో॥ బాహ్యం జగత్పంచకోశాంశ్చాపో హ్యంతర్ముఖాస్య ధీః ।
బ్రహ్మ సాక్షాత్కరోత్యేవ సర్వోపాధివివర్జితమ్ ॥ 19

తా॥ బాహ్యమైన జగత్తును (తనశరీరములో) పంచకోశములను త్రోసివేసి యతని బుద్ధియంతర్ముఖముగానుండి సర్వోపాధులను విడచి న బ్రహ్మనుప్రత్యక్షముచేసికొనును.

శ్లో॥ సోపాధ్యేవ బహిర్దృష్ట్యా భాతి బ్రహ్మన తావతా ।
అపైతి జీవతా తస్మాదంతర్దృష్ట్యైవ బుధ్యతామ్ ॥ 20

తా॥ బాహ్యదృష్టితోఁజూచిన యుపాధితోఁగూడియే బ్రహ్మము

కనంబడును. అంతతోఁజీవత్వముపో నేరదు. కనుక నంర్దృష్టితోనే బ్రిహ్మమును తెలియవలయును.

శ్లో॥ బహిర్దృష్టిర్జగద్భానం తస్య సత్యత్వధీరపి ।
వివేకాత్సత్యతాపైతి జగద్భానం తు యోగతః ॥ 21

తా॥ బహిర్దృష్టి, జగద్భానము, దానికిసత్యత్వబుద్ధియు; వివేకమువలన నసత్యత్వబుద్ధికలుగును. యోగమువలనఁజగద్భానముతొలఁగును.

శ్లో॥ బహిర్దృష్ట్యావపేతాయా మంతర్దృష్ట్యా యదీక్ష్యతే ।
నిగూఢం జీవచైతన్యం తద్బ్రహ్మేతి పశ్యతి॥ 22

తా॥ బాహ్యదృష్టితొలగగనే నంతర్దృష్టితో నెయ్యది చూడఁబడుచున్నదో యాగూఢమైనజీవచైతన్యమేబ్రహ్మమనిచూచును. [సాధకుఁడుకర్త

శ్లో॥ దృష్టే తస్మిన్పరప్రాప్త్యా విదుషోఽతిశయోఽత్రికః ।
ఇతి చేద్యుగపత్సర్వకామాప్తి రధికా భవేత్॥ 23

తా॥ ఆబ్రహ్మనుచూచి పరుని(బొందినందున విద్వాంసునకు గొప్పయేమి? అని యందువేమో! బ్రిహ్మనుచూచినంతనే సర్వకామములునొక్కమారుగా నతనికిఁబ్రాప్తించును. (ఇదియే తక్కినవారికంటె బ్రహ్మవేత్తకు) ఆధిక్యము.

శ్లో॥ కామ్యంతే విషయానందా నిఖిలైః ప్రాణిభిః సదా
బ్రహ్మానందస్య తే సర్వే లేశా ఇత్యపరా శ్రుతిః॥ 24

తా॥ అన్నిప్రాణులచేతను,విషయానందములుగోరఁబడుచున్నవి. అవన్నియుబ్రహ్మానందములోలేశములు(ఎంతయోఁజిన్నిభాగములు)అని యింకొకశ్రుతిచెప్పుచున్నది. (ఎన్నివిషయానందములైనను యొకబ్రహ్మానందమునకు సాటిరావనితాత్పర్యము.)

శ్లో॥ ఆనందహేతవో బాహ్యా విషయా ఇతి విభ్రమాత్ ।
కామయంతే బహిర్దృష్ట్యా విషయాన్ప్రాణినోఽఖిలాః ॥ 25

తా॥ ఆనందమునకు గారణములయినవి బాహ్యావిషయములను భ్రాంతివలన సకలప్రాణులు బహిర్దృష్టితో విషయములను గోరుచున్నవి.

శ్లో॥ అభీష్టవిషయే లబ్ధేధీఃప్రత్యాహృత్య హృద్గతా।
బ్రహ్మానందం క్షణం భుక్త్వా బాహ్యం కామయతే పునః 26

తా॥ తానుగోరిన యానందము ననుభవించిన తరువాత బుద్ధిమఱలించుకొని క్షణకాలము హృదయమందున్న బ్రహ్మానందమనుభవించి మఱల బాహ్యమును గోరుచుండును.

శ్లో॥ క్షణికత్వాల్లేశతాస్య పూర్ణస్యాప్యుపచర్యతే ।
విషయానందతా భ్రాన్త్యా బ్రహ్మానందో హి వస్తుతః॥ 27

తా॥ మొదట ననుభవించిన బ్రహ్మానందముకూడ క్షణికమగుటచేత నల్పమే యగును. భ్రాంతిచేత విషయానందమయ్యెను. వస్తుతః అది బ్రహ్మానందమే (అనఁగా విషయానందముకూడ బ్రహ్మానందజాతిలోనిదే. అయినను భ్రాంతిదృష్టితో ననుభవించినందున విషయానంద మయ్యెనని యర్థము)

శ్లో॥ అంతర్దృష్ట్యా వివేకీ తు బ్రహ్మానందం సదేక్షతే ।
అంతర్భవంతి క్షణికాః సర్వే తస్మిన్నిరంతరే॥ 28

తా॥ వివేకముకలవాఁడుయంతర్దృష్టితో నెల్లపుఁడును బ్రహ్మానందమునుజూచుచుండును. క్షణికానందములన్నియునాబ్రహ్మానందమందంతర్భావమును బొందును. (అంతర్భావము – ఇమిడియుండుట.)

శ్లో॥ తత్త్వవిద్బ్రహ్మరూపేణ సర్వాన్కామాన్సహాశ్నుతే ।
ఇత్యేషోఽతిశయో బ్రహ్మప్రాప్తిరూపం ఫలం శ్రుతమ్॥ 29

తా॥ తత్త్వవేత్తయన్నికాలములను బ్రహ్మరూపములనియే యనుభవించును. ఇదిగొప్పది. బ్రహ్మప్రాప్తికి ఫలముచెప్పఁబడినది.

శ్లో॥ సూత్రవ్యాఖ్యానరూపాయా మృచ్యనంతమితీరితం ।
తదానంత్య ప్రసిద్ధ్యర్థం జగత్కారణతోచ్యతే॥ 30

తా॥ మీఁదవివరించిన సూత్రమునకు వ్యాఖ్యాన రూపమయిన ఋగ్వేదమంత్రమందు యనంతమని బ్రహ్మముచెప్పఁబడినది. ఆయనంతత్వము సిద్ధించుటకు బ్రహ్మకుజగత్కారణత్వము చెప్పఁబడెను.

శ్లో॥ తత్సత్యం బ్రహ్మ కోశాఖ్య గుహాయాం వ్యోమనామకే ।
అజ్ఞానే కారణే గూఢం తస్మాదాకాశ ఉద్గతః 31

తా॥ సత్యమయిన ఆబ్రహ్మము బ్రహ్మకోశమనెడు గుహలో వ్యోమ [ఆకసము] మనెడుపేరుగల కారణమయిన యజ్ఞానమందు గూఢముగానున్నది. ఆగూఢమయిన నాబ్రహ్మమునుండి యాకాశము పుట్టెను.

శ్లో॥ ఖం వాయ్వగ్నిజలోర్వ్యోషధ్యన్న దేహేషు కారణం ।
పూర్వం పూర్వం భవేత్కార్యం పరం పరమితీష్యతామ్॥ 32

తా॥ ఆకాశము, వాయువు, అగ్ని, జలము, ఓషధులు, (సస్యము, ఫలవృక్షము మొదలగునవి) అన్నము, దేహము, నీటిలో మొదటిదానినుండి రెండవది, రెండవదానినుండి మూఁడవదిగాఁబుట్టెనవి. కనుక పూర్వములు కారణములు తరువాతివి కార్యములయి యున్నవని తెలియఁదగును, అనఁగా నాకాశమునుండి వాయువు, వాయువునుండి యగ్ని యిత్యాదిగా దేహాంతములగు కార్యములుపుట్టినవని తాత్పర్యము.

శ్లో॥ ఇంద్రో మాయాభిరభవద్బహురూప ఇతి శ్రుతేః ।
ఆసన్మాయికరూపాణి ఖాదీని బ్రహ్మగాని హి॥ 33

తా॥ ఈశ్వరుఁడు మాయలచేత బహురూపములు కలవాఁడనుశ్రుతివలన బ్రహ్మయందది వఱకున్న యాకాశాదులు మాయవలనఁగలిగిన రూపములే యయినవి.

శ్లో॥ పరాస్య శక్తిర్వివిధేత్యేవం శ్రుత్యంతరేరణాత్ ।
వివిధా బ్రహ్మణః శక్తిః సా చ మాయానృతత్వతః॥ 34

తా॥ ఈబ్రహ్మయొక్క శక్తివివిధమై యున్నఁదికంటె నెక్కువ్వకలదు. అనుమఱియొక శ్రుతివలన బ్రహ్మశక్తి వివిధము. ఆశక్తియనృతమగుటవలన మాయ యనఁబడుచున్నది.

శ్లో॥ సత్యస్య బ్రహ్మరూపత్వాత్ శక్తేరనృతతోచితా।
నిస్సత్వా భాసతే యాసౌ మాయా స్యాదింద్రజాలవత్ ॥ 35

తా॥ సత్యము బ్రహ్మరూపముకనుక, శక్తియనృతమనఁదగియున్నది. తత్వములేనిదిగనే యీశక్తికనఁబడుచున్నది. కనుక నింద్రజాలమువలె మాయ యగును. (ఇంద్రజాలమందుఁగూడ తత్వము [నిజము) లేదు. కానిరూపములు, పరివర్తనలు కనిపించుచున్నవి. అందుచేత నదిమాయ

యనుచున్నాము. అట్టిదేయీశక్తి కనుకమాయ.)

శ్లో॥ మాయాయా వివిధత్వేన తస్యాః కార్యేషు ఖాదిషు,
నామరూపేష్వనేకత్వంభాత్యన్యోన్యవిలక్షణమ్ 36

తా॥ మాయవివిధము గనుక దానికార్యములయినయాకాశాదులందు నొకదానికొకటి భిన్నముగానున్న నామరూపము లనేకరూపము లైనవి.

శ్లో॥ భాతిసర్వేషు సత్యత్వమేకం యద్బ్రహ్మగం హితత్ ।
సర్వాధిష్ఠాన ధర్మత్వాత్తత్సర్వత్రానుగచ్ఛతి. 37

తా॥ సర్వమందే సత్యత్వము భాసించుచున్నదియో యదియొకటి బ్రహ్మమందేకలదు. అది సర్వాధిష్ఠాన ధర్మముగనుక సర్వవస్తువులందుఁగలదు. (సత్యత్వమనునది మాఱుచు సర్వప్రపంచ వస్తువులకు నాధారమైన వస్తుధర్మము)

శ్లో॥ సర్పధారాదండమాలా రజ్వాం యాః పరికల్పితాః ।
ఏతాసు రజ్జుగం దైర్ఘ్యం సర్వాస్వనుగతం యథా॥ 38

తా॥ త్రాడునందు, వరుసగా, సర్పము, నీటిధార, మాలయు, గఱ్ఱ యనెడు తలంపుల మాలికయుఁగల్పింపఁ బడుచున్నవి. ఈకల్పింపఁబడిన తలంపులందు త్రాటియందున్న పొడవుకూడ ననుసరించియే యున్నది. అన్నితలంపులందును త్రాటిపొడవు స్ఫురించుచునేయున్నది.

శ్లో॥ వ్యోమాద్యా దేహపర్యంతా సత్యే బ్రహ్మణి కల్పితాః ।
సర్వేష్వనుగతం బ్రహ్మ సత్యత్వం తస్య సుస్థితమ్.॥ 39

తా॥ ఆకాశముమొదలు దేహపర్యంతము అగువస్తువులు సత్యమైన బ్రహ్మయందుఁగల్పింపఁబడినవి. అన్నివస్తువులలోను బ్రహ్మఅనుగతము (వదలకుండ నంటియున్నది.) అయియున్నది. ఆబ్రహ్మకు సత్యత్వము స్థిరముగానున్నది.

శ్లో॥ అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచం ప్రపంచ్యతే ।
ఇతిన్యాయేన దేహాంత ఆరోపః ఖాదిరీరితః 40

తా॥ అధ్యారోపము అపవాదము, యీరెంటివలన నిష్ప్రపంచము విస్తరింపఁజేయఁబడినది అనెడున్యాయముచేత నాకాశముమొదలు దేహాపర్యంతము ఆరోపముచెప్పఁబడెను. (అధ్యారోపము – లేనియంశము ఉన్నదని చెప్పుట, అపవాదము – ఉన్నయంశమును గాదనినిరసించుటయగును.)

శ్లో॥ అథాపవాదో జగతః కథ్యతే బ్రహ్మబుద్ధయే ।
తత్రాదౌ పుత్రమిత్రాదినుత్యై దేహాత్మతోచ్యతే. 41

తా॥ బ్రహ్మము తెలియుట కొఱకునిఁకమీఁదఁజగత్తుయొక్క యపవాదము చెప్పఁబడుచున్నది. అందుమొదట పుత్రుఁడుమిత్రుఁడుయిత్యాదిభేదము నశించుటకు దేహస్వరూపత్వము తగియున్నది. (అనఁగాఁబుత్రునిదీ దేహమే. మిత్రునిదీ దేహమే. పశువుదీ దేహమే. పక్షిదీ దేహమే. అన్నియును దేహములే కనుక సర్వము దేహరూపమే. విశేషమేమియుని తాత్పర్యము.

* శ్లో॥ ఆత్మా వై పుత్రనామాసీత్యేవ మాత్మత్వవిభ్రమః ।
లౌకికో నుద్యతే పుత్రే శ్రుత్యా యుక్తిశ్చవిద్యతే॥ 42

తా॥ "తానేకొడుకుగాఁ బుట్టినాఁడ" నేశ్రుతిచేతఁ గలిగినదియగు, తానేపుత్రుఁడై నాఁడు' అనిలోకములో పుత్రునియందున్న భ్రమతొలగింపఁబడుచున్నది. యుక్తియునుగలదు. (ఈభ్రమకునని)

* ప్రథమాధ్యాయములోని 45,46,47,48, శ్లోకభావముల కియ్యది విరుద్ధార్థముకాని తత్త్వమునకిదియే లక్ష్యము.

అ. సు. శర్మ.

శ్లో॥ సాకల్యం పుత్రభార్యాదేర్వైకల్యం చాత్మనీష్యతే ।
ఇత్యాహ భాష్యకృత్త్యేన పుత్రేఽస్తి స్వాత్మతాభ్రమః 43

తా॥ పుత్రులు, భార్య, మొదలగువారుండగానే తానునశించుట కనంబడుచున్నదే! లేకపుత్రభార్యాదులు సంపూర్ణులైయుండగానే తాను క్షీణించుట యుఁగనంబడుచున్నది. కనుక కొడుకు తానెట్లగును? అది

భ్రమ. (పుత్రునందాత్మత్వముభ్రమ.) అనిభాష్యకారుఁడు చెప్పినాఁడు

శ్లో॥ సోఽస్యాయమాత్మా పుణ్యేభ్యః ప్రతిధీయత ఇత్యదః
వచో వక్త్యైతరేయోఽతఃస్యాత్మతాభ్రమ ఏవ హి॥ 44

తా॥ ఇతనియొక్కయాభ్రమ“ ఆత్మపుణ్యములవలన స్వర్గముగాఁజే యఁబడుచున్నది“ యనెడు మాటను యైతరేయశ్రుతి చెప్పుచున్నది. కనుక స్వాత్మత్వము భ్రమయేయగును.

శ్లో॥ ఏవం వ్యుదసితుం దేహస్యైవాత్మత్వమిహోచ్యతే।
యో దేహోన్నమయః సోఽయమేవాత్మాన్యో నకశ్చన॥45

తా॥ భ్రమను యిట్లుతొలిఁగింపుచ్చుటకు దేహమేయాత్మయని యిచ టఁజెప్పఁబడుచున్నది. ఏదేహమన్న మయమయి యున్నదో యాదేహ మేయాత్మ. ఇతర మింకొకటిలేదు,

శ్లో॥ మదీయః పుత్రభార్యాదిరితి భేదావభాసనాత్ ।
గౌణీ స్యాదాత్మతా పుత్రే భృత్యాదౌ సింహతా యథా ॥ 46

తా॥ నాయొక్కపుత్రులు, భార్యయిత్యాది భేదముకనఁబడుట వలనఁ బుత్రునందాత్మత్వము గౌణము. అనఁగా ముఖ్యముకాదని తాత్పర్య ము. ఎట్లనిన “ఈభృత్యుఁడు సింహమండీ!” యనుచోట సింహత్వము వలెనే [అనఁగాసింహమే శౌర్యముకలదో యంతశూరుఁడనవలసి సింహ ముయినౌకరు. అనువిధమున తానుపుత్రుఁడను భావమని తా)

శ్లో॥ పూర్వవాసనయా పుత్రే స్వాత్మతా భాతిచేత్పునః ।
తద్వాసనాపనుత్యర్థం దేహాత్మత్వము పాస్యతామ్ ॥ 47

తా॥ పూర్వసంస్కారమువలన (అలవాటు] మఱలఁపుత్రునందుస్వా త్మభావము కలిగినట్లులైన యావాసననశించుటకుఁగాఁ దేహమే యాత్మ యని నుపాసించుము. (ధ్యానింపుము.]

శ్లో॥ శిరఃపక్షౌ మధ్యపుచ్ఛే ఇతి దేహస్య పక్షితాం ।
ధ్యాత్వా తన్నిష్ఠతాం ప్రాప్య త్యజేత్పుత్రాత్మతాశ్రుతిమ్॥ 48

తా॥ శిరస్సు, ఱెక్కలు, నడుము, తోక, అనిదేహమును బక్షిరూప ముగా ధ్యానించితదేక నిష్ఠనుబొందిపుత్రాత్మత్వ శ్రుతినివిడువవలయును

*శ్లో॥ ధీర్మనుష్యోఽహమిత్యస్తి పుత్రోహమితి నాస్తిధీః।
వికారోఽస్తి పరివ్రాజో న పుత్రసుఖ దుఃఖయోః॥ 49

తా॥ నేను మనుష్యుఁడననుబుద్ధి కలదుగాని, నేను పుత్రుఁడనని బుద్ధిలేదు. సన్యాసికి పుత్రునిసుఖ దుఃఖములలో వికారము కలుగదు.

*. వి॥ ఈశ్లోకభావమును విచారించిన, పరివ్రాజకత్వము సులువుగ సిద్ధింపఁగలదు. తాను మనుష్యుఁడననియుండి, పుత్రుఁడను గాననుటలో, "అహంబ్రహ్మాస్మి" యనుటయే కర్తవ్యము. అనగాఁగర్మ బాధనము లన్నియుఁడెగి తురీయావస్థలోఁజరమదశ నొందునని యిందలిగూఢార్థము

శ్లో॥ అన్నజో దేహ ఏవాత్మా తదన్నం బ్రహ్మబుద్ధితః ।
ఉపాస్య సర్వమప్యన్నం స్వాభీష్టం లభతే పుమాన్॥ 50

తా॥ అన్నమువలనఁ గలిగినదేహమేయాత్మ, ఆయన్నమును బ్రహ్మబుద్ధితో నుపాసనచేసి తనకిష్టమైన సమస్తాన్నమును బురుషుఁడుపొందును

శ్లో॥ వివేకాద్వా ధ్యానతోవాపుత్రాద్యాత్మత్వనిహ్నుతౌ।
తథా దేహాత్మతాం త్యక్త్వా ప్రాణాత్మత్వం విచింత్యతామ్ ॥ 51

తా॥ విచారణవలనఁగాని,ధ్యానమువలనఁగాని పుత్రాదులందాత్మత్వమునిరసించినతరువాత నట్లే దేహాత్మత్వ భ్రాంతినిగూడవిడిచి ప్రాణాత్మత్వమును విచారింపవలయును.

శ్లో॥ న దేహస్యాత్మతాయుక్తా పూర్వజన్మన్యభావతః ।
పురాత్మా దేహదం కర్మ కృత్వా ప్రాప్నోత్యదో వపుః ॥ 52

తా॥ దేహమునకాత్మత్వము యుక్తముకాదు. పూర్వజన్మమునందీదేహము లేదుకనుక, పూర్వజన్మలోనియాత్మ యీజన్మమందలిదేహమును గలిగించుకర్మనుజేసి యీదేహమునుబొందుచున్నది. (కనుక దేహము వేరు, ఆత్మవేరు. అనియెఱుంగవలెను.)

శ్లో॥ ఆయుర్మరణయోర్హేతౌ ప్రాణే జీవాత్మతోచితా ।
స్థితే ప్రాణే భవత్యాయుః ప్రాణాపాయే తు హీయతే ॥ 53

తా॥ ఆయుర్దాయమునకును. మరణమునకును గారణమైనప్రాణమం

దు జీవాత్మత్వముతగియున్నది. ఏమనిన, ప్రాణమున్న నేయాయువున్నది ప్రాణముపోయినమరణమొందును. (కనుక)

శ్లో॥ దేహాత్మవాసనానుత్త్యై ప్రాణాత్మత్వముపాస్యతాం ।
ప్రాణో బ్రహ్మేత్యుపాసీనః సర్వమాయుః సమశ్నుతే ॥ 54

తా॥ దేహమాత్మయనువాసన నశింపఁజేయుటకుఁబ్రాణమాత్మయని యుపాసింపవలెను. ప్రాణముబ్రహ్మయని యుపాసించువాఁడుపూర్ణముగనాయుర్దాయమునుబొందును.

శ్లో॥ ప్రాణోఽపానః సమానశ్చోదానవ్యానౌ చ వృత్తయః।
ఏతాసు పూర్వవత్పక్షపుచ్ఛాదీన్పరికల్పయేత్ ॥ 55

తా॥ ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము, ననియైదుప్రాణవృత్తులు. ఈవృత్తులందుఁబూర్వముచెప్పినటుల ప్రాణమునొకపక్షిరూపముగాభావించి, దానికిరెక్కలు తలమొదలగువాటిని కల్పించవలయును.

శ్లో॥ శ్వాసోధోగమనం కృత్స్నదేహాన్నస్య సమీకృతిః ।
ఉద్గారాదిబలం దేహే క్రియాస్తాసాం క్రమాదిమాః ॥ 56

తా॥ ఆయైదు వృత్తులయొక్క పనులివి. — వరుసగాశ్వాసము, అధోగమనము, అన్నమును సమానముగాఁ జేయుట, బయటికిఁ ద్రోసివేయుట, దేహమందుబలము, [ఇవియైదుపనులు. అయిదు వాయువులపనులు.

శ్లో॥ వృత్తిసంఘం ప్రాణమయంధ్యాత్వా దేహాత్మవాసనాం ।
సంత్యజ్యాథ ప్రాణమయే త్యజేద్దేహవదాత్మతామ్ ॥ 57

తా॥ ప్రాణమయమైన యీవృత్తులసముదాయమును ధ్యానించిదేహమాత్మయనెడు వాసనను విడిచి దేహమునందాత్మబుద్ధివిడిచినట్లే ప్రాణమందుఁగూడ నాత్మత్వ భ్రమనువిడువవలయును.

శ్లో॥ ప్రాణో నాత్మా జడత్వేన చేతనస్యాత్మతోచితా ।
మనస్తు చేతనత్వేన సర్వస్య ప్రతిభాసనాత్ ॥ 58

తా॥ ప్రాణము జడముకనుక నాత్మయదికానేరదు. చేతనము ఆత్మ

కావలయును. సర్వమును బ్రకాశింపఁజేయుటవలన, మనస్సు చేతనముక నుక, [మనస్సు ఆత్మయనియభిప్రాయము.]

శ్లో॥ చక్షూరాద్యక్షసాపేక్షం మనోబాహ్యార్థభాసకం।
నిరపేక్షేణ మనసా సుఖాద్యాంతరభాసనమ్ ॥ 59

తా॥ చక్షురింద్రియాది యపేక్షకలిగినమనస్సు బాహ్యార్థమును బ్రకాశింపఁజేయును[అనఁగాఁజక్షురాదీంద్రియములతోఁ గలసియే బాహ్యవస్తువులను జూచునుగాని, స్వతంత్రముగాఁ జూడలేదని తాత్పర్యము) చక్షురింద్రియాదుల యపేక్షలేకుండగనే మనసు సుఖాదులను బ్రకాశింపఁజేయును. (అనఁగాసుఖాదులం దెలియజేయునని తాత్పర్యము)

శ్లో॥ ఆత్మత్వం మనసోబుద్ధ్వా త్యక్తుం ప్రాణాత్మవాసనాం,
ఉపాసీత మనస్తచ్ఛ వృత్త్యాఖ్యావయవైర్యుతమ్. 60

తా॥ మనస్సుకు ఆత్మత్వమునుదెలిసికొని ప్రాణాత్మవాసనను విడుచుటకు వృత్తులనెడు నవయవములతోఁగూడిన మనస్సును యుపాసించవలెను.

శ్లో॥ యజురాద్యాశ్చతుర్వేదా ఆదేశస్తద్గతో విధిః,
తద్భాసకే మనోవృత్తిపంచకే పక్షికల్పనా. 61

తా॥ యజుర్వేదము మొదలైనవి నాలుగువేదములు. వానిలోని విధికాదేశమని పేరు. దానిని బ్రకాశింపఁజేయుమనోవృత్తులయిదింటియందుఁ బక్షిరూపమును భావింపవలయును.

శ్లో॥ అవాఙ్మనసగమ్యస్య బ్రహ్మణోప్యవబోధనే ।
శక్తం భవేన్మనస్తచ్ఛ మనో బ్రహ్మేతి కల్పనా ॥ 62

తా॥ వాక్కులకు, మనస్సునకుఁగోచరింపని బ్రహ్మమును దెలిసికొనుటకు మనస్సుసమర్థమగును, ఆమనస్సు బ్రహ్మమని కల్పింపవలెను

శ్లో॥ న బ్రహ్మణి మనోజన్యా స్ఫూర్తిస్తస్మా దగమ్యతా ।
మనస్యంతర్ముఖే నశ్యేత్ అవిద్యా తేన శక్తతా ॥ 63

తా॥ మనస్సువలనఁగలిగిన స్ఫురణము బ్రహ్మమందు లేదు. కను బ్రహ్మమగమ్యము. మనస్సు అంతర్ముఖమైన సాద్యనశించును. కను

నేయుది శక్తియని చెప్పబడుచున్నది.

శ్లో॥ ప్రాణాత్మవాసనానాశే మనసోఽప్యాత్మతాం త్యజేత్ ।
కర్తురాత్మత్వముచితం మనోంతఃకరణం ఖలు ॥ 64

తా॥ ప్రాణమాత్మ యనెడు వాసన నశించిన తరువాత మనస్సునకుఁ గూడ నాత్మత్వము విడువవలెను. మనస్సు యంతఃకరణము గనుకఁ గర్త యాత్మయనుట తగును.

శ్లో॥ అహంకర్తేత్యదోఽజ్ఞానం విశిష్టం యస్య భాసకం ।
తత్కర్తృరూపం విజ్ఞానమాత్మత్వే నావగమ్యతామ్ ॥ 65

తా॥ నేనుకర్తనను జ్ఞానము విశేషించి దేనికిఁ బ్రకాశముగలిగించునో యట్టి కర్తరూపమైన విజ్ఞానకోశ మాత్మయని తెలిసికొన వలయును.

శ్లో॥ అహంక్రియత ఇత్యేషోఽహంకారాఖ్య స్స్వవిగ్రహే।
ఆనఖాగ్రమభివ్యాప్య స్థితో జాగరణే స్ఫుటః॥ 66

తా॥ జాగ్రదవస్థలో "నేను చేయఁబడుచున్నాను" అను కొనుచున్నది. శరీరమందు గోళ్ళచివరలవఱకు వ్యాపించి యహంకారమనునది స్ఫుటముగానున్నది.

శ్లో॥ తేన చేతనవద్దేహో భాతి సుప్తౌతు తల్లయాత్ ।
భవేత్స్వాప్నసమో దేహ స్తే నాహంకార ఆత్మతా॥ 67

తా॥ కనుక చేతనమైన (విజ్ఞాన) దేహము ప్రకాశించు చున్నది. నిద్రిలోనది లయమగుటవలన (స్థూల) దేహము కట్టైవలెనుండును. కనుక నహంకారమందు ఆత్మత్వము తగియున్నది.

శ్లో॥ మదీయం మన ఇత్యుక్తేరాత్మనః కరణం మనః ।
ఇత్యాత్మానం వివిచ్యాథ తముపాసీత పక్షివత్॥ 68

తా॥ నామనస్సుయనుటవలనఁ దనకుమనస్సు సాధనమైనదని యాత్మను మనస్సునుండి వేరుపఱచిదానిని బక్షివలెఁభావించియుపాసించవలెను

శ్లో॥ శ్రద్ధాద్యాః పంచతత్రస్థాః కల్ప్యా మూర్ధాదిరూపతః ,
శ్రద్ధాస్తిక్య మృతంబుద్ధౌ యథావస్త్వను చింతనమ్॥ 69

తా॥ అందుఁగల శ్రిద్ధమొదలైన యయిదిఁటిని, యాపక్షికి శిరస్సు

అక్కలు, తోఁకగాఁగా కల్పించి ధ్యానింపవలెను. శ్రద్ధ, దేవుఁడుగల ఁడను ఆస్తిక్యబుద్ధి బుద్ధిలోనున్నదున్నటుల తలంచుట ఋతము.

శ్లో॥ యథార్థభాషణం సత్యంయోగ ఏకాగ్రతా ధియః ।
మహస్తు యోగిజం జ్ఞానం చింత్యాః శ్రిద్ధాదయోఽఖిలాః 70

తా॥ యథార్థముగా మాటలాడుటసత్యము. (ఋత సత్యముల యర్థభేదముజ్ఞాపకముంచుకొనుఁడు.) బుద్ధియొక్క యేకాగ్రితయోగము ఇవి, శ్రద్ధాదులైదు. యోగమువలనఁబుట్టిన జ్ఞానముమహస్సనఁబడును.

శ్లో॥ లౌకికే వైదికేకర్తృవిజ్ఞానం బ్రహ్మ వేత్తిచేత్ ।
త్యజేదామరణం నోచేద్బ్రహ్మలోకే సుఖం వ్రిజేత్ ॥ 71

తా॥ లౌకిక, వైదికకర్తృత్వముగలవిజ్ఞానము బ్రిహ్మమని తెలిసికొని మరణపర్యంతము (కర్మలుచేయుచు)నిడువకుండినట్లైన ఆజన్మాంతమందు ముక్తిరాకున్నను బ్రహ్మలోకమునసుఖముగా నుండును. అసఁగాఁబ్రహ్మతోఁగూడముక్తుఁడగునని తాత్పర్యము.

శ్లో॥ విజ్ఞానధ్యానతో నశ్యేన్మ నస్యాత్మత్వవాసనా । 72
విజ్ఞానాత్మత్వమప్యేష త్యజేచ్ఛోకయుతత్వతః ॥

తా॥ విజ్ఞానమునుధ్యానించుటవలన మనస్సునందాత్మత్వ వాసననశించును. విజ్ఞానమందు శోకము కూడ నున్నందున నదియాత్మకాదని విడువవలెను

శ్లో॥ శోకం తరత్యాత్మబోధాదితి శ్రుత్యంతరే జగౌ।
శోకసాగరమగ్నోఽయం కర్తా తస్యాత్మతా నహి ॥ 73

తా॥ ఆత్మజ్ఞానముకలవాఁడు శోకమునుదరించునని యొకశ్రుతిలో జెప్పంఁబడెను. అందువలనఁగర్తయగువాఁడు శోకసముద్రమందుమునిఁగి యుండును. గనుకఁగర్తయగు విజ్ఞానమునంగూడనాత్మత్వము లేదు.

శ్లో॥ ఆనందస్యాత్మతా యుక్తా సోత్రాస్తి ప్రీతిదర్శనాత్ ।
సదా భూయాసమేవేతి నిత్యంప్రేమాత్మనీక్ష్యతే ॥ 74

తా॥ ఆనందమునాత్మయనుటతగును, ఆనందమాత్మ యందున్నది.

ప్రేమయాత్మయందుఁగనంబడుచున్నది. కనుక ఎట్లన; — నేనెల్లప్పుడు నుండుదునుగాక యనుప్రేమయాత్మయందుఁగనబడుచున్నదికదా?

శ్లో॥ ఆనందైకస్వభావోఽపి కర్తృవిజ్ఞానసంగమాత్ ॥
నిజానందం తిరస్కృత్య కదాచిచ్ఛోకమాప్నుయాత్ ॥ 75

తా॥ ఆనందమే ముఖ్యస్వభావముగాఁగలదయ్యు నాత్మకర్తయగువిజ్ఞానసంపర్కమువలన తనయానందమును దిరస్కరించి యొకానొకపుడు శోకమునుబొందుచుండును.

శ్లో॥ సమాధిసుప్తిమూర్ఛాసు విజ్ఞానస్య లయే సతి ।
నిత్యానందస్వరూపేఽస్మిన్ఛోకోఽల్పోపి నవీక్ష్యతే॥ 76

తా॥ సమాధి, సుషుప్తి, మూర్ఛ యీమూఁడవస్థలలో విజ్ఞానము లయ (నాశము) మగుటవలన నిత్యానందస్వరూపమైన యీయాత్మయందుశ్శోకముకొంచెముకూడ గనఁబడదు.

శ్లో॥ మూర్ఛాసుప్త్యోర్యదజ్ఞానం భాతి తత్కారణం ధియః
కారణే బుద్ధివృత్తౌ చ స్వానందః ప్రతిబింబతి॥ 76

తా॥ మూర్ఛలోను, సుషుప్తిలోను నేయజ్ఞానముకలదో యదిబుద్ధికిఁగరణమైయున్నది. (కరణము - వ్యాపారముకల యసాధారణకారణము.) కారణమైనబుద్ధి వృత్తియందు స్వానందము ప్రతిబింబించుచున్నది

శ్లో॥ దుఃఖం రాజసధీవృత్తౌ సాత్వికాం తత్సుఖం భవేత్ ।
ప్రియం మోదః ప్రమోదశ్చే త్యుచ్యతేధీ సుఖం త్రిధా॥ 78

తా॥ రజోగుణసంబంధమైన,బుద్ధి వృత్తియందు దుఃఖముగాయున్నది. సాత్వికబుద్ధివృత్తియందది సుఖమైయుండును. ప్రియమని, మోదమని, ప్రమోదమని బుద్ధి సుఖము మూఁడువిధములు.

శ్లో॥ ఇష్టస్య దర్శనాల్లాభాద్భోగాచ్చ స్యుః ప్రియాదయః ।
తే త్రయః కారణానంద ఆత్మానందశ్చ పంచ తే ॥ 79

తా॥ ఇష్టవస్తువునుచూచుట వలనఁగలిగిన సుఖము ప్రియము. ఆవస్తులాభమువలనఁగలిగినదానికి మోదమనిపేరు. అద్దానిననుభవించుటవలనఁగలిగినసుఖముప్రమోదమనంబడును. ఈప్రియమోద ప్రమోదములును కారణానందము, ఆత్మానందములను నీదైదునుగలవు.

శ్లో॥ పక్షిణోవయవాః పంచ మూర్ధాద్యాస్తేషు కల్పితాః ।
ఆనందమయకోశోఽయముపాస్యః పూర్వకోశవత్ ॥ 80

తా॥ పూర్వమువలెను పక్షియొక్కయవయవములు అయిదు గలవు. శిరస్సుమొదలగునవి వాటియందుఁగల్పింపఁబడెను. పూర్వకోశములను వలె నీయానందమయకోశమునుగూడ నుపాసింపనగును.

శ్లో॥ అన్నప్రాణమనోభిజ్ఞానానందైర్జని తాఇమే ।
కోశాస్తేషు క్రమేణ స్యురుత్తరోత్తర మాంతరాః ॥ 81

తా॥ అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశములొకదానిలో నొకటిగానున్నవి. ఇవి యాయాకోశముల యానందములచేతను బుట్టినవనియెఱుంగనగును. (అనఁగా నాయాయానందముల వలన నాయాకోశములు పుట్టినవని తా॥)

శ్లో॥ విజ్ఞానకోశన్యాయేన ఫలమున్నీయతామిహ ।
తదుపాస్తిఫలం చార్థాత్తత్త్వబోధఫలం భవేత్ ॥ 82

తా॥ విజ్ఞానకోశమునకుఁ జెప్పినవిధముననే ఫలమూహింపవలెను. దానియుపాసనకు నర్థాత్తు తత్వబోధమేఫలము. (అర్థాత్తు అనుటయెందుకనఁగాఁగ్రంథతఃఅచటఫలము చెప్పలేదు. కనుక నూహింపవలయుననితాత్పర్యము.

శ్లో॥ ఆనందం బ్రహ్మ విజ్ఞాయ త్యజేదామరణం న చేత్ ।
శరీరే పాప్మనో హిత్వా సర్వాన్కామానవాప్నుయాత్ ॥ 83

తా॥ ఆనందరూపమైన బ్రహ్మమునుదెలిసి మరణపర్యంతము విడువకుండినట్లులైన శరీరమందుఁగల పాపమును విడిచి సర్వకామములును బొందును.

శ్లో॥ ఆనందమయకోశేఽస్మిన్ పంచమావయవః శ్రుతః।
బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ స్వాత్మానంద ఇతీక్ష్యతామ్॥ 84

తా॥ ఈయానంద మయకోశమందుఁ బంచమావయవముగాఁ బ్రసిద్ధము. బ్రహ్మశబ్దముతో నాబ్రహ్మముస్వాత్మానందమని తెలియవలెను.

శ్లో॥ ఉపాసనాచ్చిత్తశుద్ధా బ్రహ్మతత్వ మవేక్ష్యతే ।
గుహాహితబ్రహ్మబోధా త్సర్వకామాప్తిరీరితా ॥ 85

తా॥ ఉపాసనవలనఁ జిత్తశుద్ధి కలిగియుండగాఁ బ్రహ్మతత్వముకనంబడును. గుహాలోనున్న బ్రహ్మమునుఁ దెలియుటవలన నన్నిగోర్కెలు సిద్ధించునని చెప్పఁబడెను. [గుహ-హృదయమందున్న యాకాశము)

శ్లో॥ గుహాహితం బ్రహ్మ యత్తత్సత్యం జ్ఞానమితి శ్రుతం ।
తస్య జ్ఞానస్య దృశ్యాస్తే కోశాః సర్వంజగత్తథా 86

తా॥ ఏబ్రహ్మము గుహాలోనున్నదియో నయ్యది సత్యమని, జ్ఞానరూపమని శ్రుతిలోఁజెప్పఁబడెను. ఆబ్రహ్మజ్ఞానమువలన నీకోశములు తెలియంబడుచున్నవి. జగత్తంతయుఁజూడఁదగును.

శ్లో॥ జగత్కోశాశ్చ దృశ్యత్వాత్సంతి బ్రహ్మన దృశ్యతే
అతో నాస్తీత్యాహ మూఢ స్తత్సత్తాం వక్తి బుద్ధిమాన్॥ 87

తా॥ జగత్తును కోశములును గనంబడుచున్నవి. కనుకనున్నవి. బ్రహ్మము కనఁబడలేదు గనుకలేదు. అని మూఢుఁడుపలుకును. బ్రహ్మమున్నదని బుద్ధిమంతుఁడు పలుకును.

శ్లో॥ బ్రహ్మ నాస్తీతి చేద్వేద స్వయమేవ భవేదసత్
కోశాత్మతా దూషితా చేన్నాన్య ఆత్మాస్తి తన్మతే॥ 88

తా॥ బ్రహ్మములేదని తెలిసికొనినతానే లేనివాఁడగును. కోశములాత్మకావని దూషింపఁ బడినపుఁడు వానిమతమందు మఱియొక యాత్మలేనేలేదు,

శ్లో॥ ఆనందమయకోశేఽపి ప్రియాద్యా నశ్వరాస్త్రయః
అజ్ఞానంచ జ్ఞాననాశ్యం న బ్రహ్మాంగీకరోత్యసౌ ॥ 89

తా॥ ఆనందమయ కోశమందుఁగూడను ప్రియ మోద ప్రమోదములు మూఁడును నశించిపోవు నవియె. జ్ఞానముచేత నజ్ఞానము నశింపఁజేయదగినదే. వీఁడు బ్రహ్మము నంగీకరింపఁడు.

శ్లో॥ అస్తి బ్రహ్మేతి చేద్వేద స్వయమేవాత్ర సంభవేత్,
అదృశ్యస్యాపి సత్తా స్యాత్ స్వప్రకాశత్వ సంభవాత్ ॥ 90

తా॥ బ్రహ్మమున్నదని తెలిసికొన్నట్లయితే తాను యున్నాఁడన్న దియిందు సంభవించును. కనఁబడనిదైనను బ్రహ్మమున్నదనుట స్పష్టము ఏమనిన ఆత్మకు(తనకు) స్వప్రకాశత్వము సంభవించుచున్నది. కనుక

శ్లో॥ గౌణాత్మా పుత్రభార్యాదిర్మిథ్యాత్మాన్నమయాదికః
బ్రహ్మానందో ముఖ్య ఆత్మా క్రమేణైతే వివేచితాః॥ 91

తా॥ పుత్రభార్యాదులందున్న యాత్మభావము గౌణము. అనఁగా అముఖ్యమనియర్థము. అన్నమయాది కోశములందున్న యాత్మభావము మిథ్యయగును. (మిథ్యయనఁగా లేనిది యున్నటుల భావింపఁబడు చున్నదని) బ్రహ్మానందముముఖ్యాత్మ. ఇవి క్రమముగా నేర్పరుపఁబడినవి.

శ్లో॥ ఉత్తరాత్మవివేకేఽస్య పూర్వాత్మా దేహతాం వ్రజేత్
తేనోత్తరేణ పూర్వస్య పూర్ణత్వాద్దేహి దేహతా ॥ 92

తా॥ ఇదివఱకుఁ జెప్పిన వాటిలో, ఉత్తరాత్మ తెలిసినచో నుత్తరాత్మకుఁబూర్వాత్మ దేహమగుచున్నది. కనుక నుత్తరాత్మచేత పూర్వాత్మనిండియున్నందున దేహిభావము దేహభావముయుభయముసిద్ధించును

శ్లో॥ సత్యేవం నిఖిలం పూర్వం శరీరం హ్యంతిమాత్మనః ।
బ్రహ్మానందస్తు శారీరః పూర్వస్యాత్మేతి నిర్ణయః ॥ 93

తా॥ ఇది యిట్లుకాఁగాఁ బూర్వములన్నియుఁ జివరఁజెప్పబడినయాత్మకు శరీరములు శరీరమందుఁగల బ్రహ్మానందము పూర్వమున కాత్మయని నిర్ణయము.

శ్లో॥ శ్రవణం మననం చోక్తే తత్త్వజ్ఞానస్య సాధనే
ఉక్తనిర్ణయపర్యంతం విజ్ఞానం శ్రవణాద్భవేత్॥ 94

తా॥ శ్రవణము (అనఁగా నాత్మయిట్టిది. ప్రపంచమిట్టిదియను నుప షదర్థమును దఱచుగాఁదెలిసిన వారివలన వినుట) మననము, (ఆవినిస గానిని మనస్సునకుఁ బట్టించుకొనుట) యీ రెండునుతత్త్వముఁ దెలిసికొ డు సాధనములు వెనుకఁజెప్పఁబడిన నిర్ణయపర్యంతమగు విజ్ఞానము శ్ర ణము వలనఁగలుగును.

శ్లో॥ అథ స్వబుద్ధిదోషేణ యతః సందేహసంభవః
ఆతోఽసౌ మననం కుర్యాత్ సందేహస్యైః త్రయోఽస్యహి॥ 95

తా॥ ఏమ్మెటందన బుద్ధిదోషముచేత సందేహము పుట్టుచున్నందున మననముచేయుట అవసరము. (ఆవశ్యకము) సందేహములు మూఁడు

శ్లో॥ బ్రహ్మాస్తి నో వేత్త్యేకః స్యాదజ్ఞానీ ముచ్యతే నవా
తత్త్వవిన్ముచ్యతేనో వేత్త్యపరౌ సంశయావుభౌ॥ 96

తా॥ బ్రహ్మమున్నదా? లేదా? యనునదొకటి, అజ్ఞానికి మోక్షము కలుగునా? లేదా? అనునదిరెండవది. తత్త్వవేత్తకు ముక్తి కలుగునా? కలగదా? యనునది మూఁడవది.

శ్లో॥ యదస్తి నామరూపాభ్యాం వ్యాప్తం తద్వియదాదికం
బ్రహ్మ నిర్నామరూపత్వాన్నాస్తీత్యాహ విమూఢధీః 97

తా॥ నామరూపములతో వ్యాపించియేదికలదో, యదియాకాశాదిపంచభూతమయమగునదికలదు. నామరూపములులేనిదగుటచేత బ్రహ్మము లేదనిమూఢబుద్ధియనుచున్నాడు.

శ్లో॥ వివేకీ బ్రహ్మణః సత్తాం సృష్టికామాదిహేతుభిః ।
సాధయన్ బహుధా మూఢం బోధయేన్మోహనుత్తయే ॥ 98

తా॥ బ్రహ్మ సృష్టిచేయవలయుననికోరినట్లు యుపనిషత్తులలోఁజెప్పబడినది. కనుక వేదవాక్యముసత్యముకాన. అనుమొదలగు హేతువులు చెప్పిబ్రహ్మమున్నదని సాధించుచు వివేకిమూఢునియజ్ఞానము పోవుటకై బోధింపవలయును.

శ్లో॥ అకామయత సష్ట్వాదౌ పరమాత్మా స్వమాయయా
బహుస్యామహమేవాతః ప్రజాయేయేతి కామనా ॥ 99

తా॥ "సోకామయత ప్రజాస్సృజేయేతి" యనియు "బహుస్యాంప్రజాయేయేతి" యనియుశ్రుతులలో సృష్టిజేసెదనన్నకోరిక బ్రహ్మకుఁజెప్పబడినది. అస్సృష్టితనమాయతోనే పరమాత్మచేసెనని యందుఁగలదు. కావున బ్రహ్మముకలదనితాత్పర్యము.

శ్లో॥ స్వస్యైవ బహుధాచోక్తేరుపాదానం మృదాదివత్

తథా కామయితృత్వేన నిమిత్తత్వం కులాలవత్ ॥ 100

తా॥ జగత్తునకంతకును దానేయుపాదానమని యనేకవిధములఁజె ప్పుటవలన మన్నుకుండకు నుపాదానమయినటుల బ్రహ్మమేజగత్తునకు పాదానము. జగత్సృష్టినిగోరినదగుటచేబ్రహ్మ; కుండసృష్టినిగోరిన కు మ్మరివలెను నిమిత్తముకూడనగును. (ఉపాదానకారణము నిమిత్తకార ణముకూడ బ్రహ్మమే యనితాత్పర్యము. దీనినేయభిన్ననిమిత్తోపాదాన త్వమనిశాస్త్రమునఁబరిభాష.)

శ్లో॥ నిర్ధర్మకేఽప్యాత్మతత్త్వే నిమిత్తత్వంస్వమాయయా
ఉపాదానత్వసహితం మాయా దుర్ఘటకారిణీ ॥

తా॥ ఆత్మతత్త్వమునందు ధర్మములేవియు లేకున్ననుఁదనమాయచేత నేయుపాదానత్వమునిమిత్తత్వముకూడఁగలవు.ఏమనిన,మాయదుర్ఘటకా ర్యములను జేయుసామర్థ్యముకలది.

శ్లో॥ అసంభావ్యం న మాయాయా ముపాలంభం నసాఽర్హతి
తతో వేదో యథాబ్రూతే సృష్టిరేషా తథేష్యతామ్. 102

తా॥ మాయయందు సంభవించని విషయముండనే యుండదు. మా యకునిందయుండఁ దగదు. కనుక వేదమెటుల సృష్టిక్రమమును జెప్పుచు న్నదియో యటులే సృష్టినంగీకరించుఁడు.

శ్లో॥ సృజ్యమాలోచయన్ సర్వమసృజత్పరమేశ్వరః
సృష్ట్వాథ జీవరూపేణ ప్రవివేశ వపుష్యయమ్॥ 103

తా॥ పరమేశ్వరుఁడు తాను సృష్టిజేయఁదలఁచిన సర్వమును దనలో నాలోచించుకొనియే సృజించినాఁడు. పరమేశ్వరుఁడట్లు సృజింపఁబడిన శరీరమందు జీవరూపమునఁ బ్రవేశించెను.

శ్లో॥ యో విజ్ఞానమయ స్తస్మిన్ చైతన్యం ప్రతిబింబితం।
తచ్చ ధారయతి ప్రాణాన్ జీవాఖ్యాం లభతే తతః॥ 104

తా॥ విజ్ఞానమయుఁడెవఁడు కలఁడో వానియందుఁ జైతన్యము ప్రతి బింబించియున్నది. ఆచైతన్యమేప్రాణములను ధరించుచున్నది. అదియే జీవుఁడను పేరునుతరువాతను పొందుచున్నయది.

శ్లో॥ పరివేష్టృత్వాత్సర్వవత్సక్ భోగ్యత్వాచ్చోదనాదివత్,
* నానుమానైరేవ, కింతు విద్వత్ప్రత్యక్షతో ఽపి సన్॥ 109

తా॥ పుట్టలోపాము పరివేశించినటుల సృజ్యమాన వస్తువులలోఁదా నుజీవరూపమున పరివేశించుటచేతను సత్పదార్థమే బ్రహ్మము. అన్నము మొదలగు వాటివలె భోగ్యరూప మగుటచేతఁ గూడసత్పదార్థమే. అనియిట్లుయను మానప్రమాణములచేతనే బ్రహ్మమున్నదని సాధించుట కాదు. మఱేమనినవిద్వాంసులకు బ్రహ్మము ప్రత్యక్షముఁగాఁ గోచరించుటచేతఁగూడ సత్పదార్థము బ్రహ్మమే. (అనఁగాఁ బ్రహ్మమున్నదని విద్వాంసులుచూచి చెప్పుచున్నారని తాత్పర్యము.)

వి॥ దీనిలోనిభావము;- విద్వాంసుఁడు బ్రహ్మమును చూచినవాఁడనుటలో, విద్వాంసుఁడు, దురీయావస్థలోని వాఁడనియేయర్థము.పండితుఁడు విద్వాంసుడు జ్ఞాని, ఋషి, సాధువు, పరమహంస, ఇవన్నియు సమానార్థక ములతో వీతరాగార్థములను బోధించును. అనగాఁ భవపాశములనుండి విడివడినవాఁడని యర్థము. ఈభావమునే "నానుశోచంతిపండితాః"యని గీతప్రతిపాదించు చున్నయది.

శ్లో॥ యత్సత్యం బ్రహ్మ పూర్వోక్తం తదేవజగ దాత్మనా,
భాతి భ్రాంత్యా తతః సర్వం బ్రహ్మేత్యాచక్షతే బుధాః॥ 110

తా॥ పూర్వమందు సత్యమనిచెప్పఁబడినయేబ్రహ్మముకలదో. అదియే జగద్రూపముగా భ్రాంతిచేతఁగనఁ బడుచున్నది. కనుకపండితులు సర్వమును బ్రహ్మమేయను చున్నారు.

శ్లో॥ సర్పధారాదికా భ్రాంత్యా కల్పితా తత్వదర్శనే,
రజ్జురేవ యథా తద్వద్రిస్మైవ సకలం జగత్॥ 111

తా॥ నిజము తెలియువఱకునున్న సర్పజ్ఞానమునీటిధారలునిజమైనత్రాడు తెలియగానేయెట్లునశించునో? అట్లుజగద్రూపజ్ఞానమునిజమైనబ్రహ్మముగోచరింపఁగానేజగద్రూపమునశించి,సర్వజగత్తుబ్రహ్మరూపమైగోచరించును

శ్లో॥ నామరూపయుతత్వేన జగత్సద్బ్రహ్మ నేతి యత్.
పూర్వపక్షమతం తన్న బ్రహ్మసత్త్వం తదీక్ష్యతామ్. 112

తా॥ నామరూపములతోఁగూడియున్నందున జగత్తు సత్తు. (అదిలే

నందున) బ్రహ్మము సత్తుగాదు, అనుయా క్షేపమేదికలదో యదితప్పు బ్రహ్మసత్వమును జూడుము.

శ్లో॥ రజ్జుద్వైర్ఘ్యం యథా సర్పధారాదిష్వనుగచ్ఛతి,
బ్రహ్మసత్వం తథా వ్యోమ వాయ్వాదిష్వనుగచ్ఛతి. 113

తా॥ త్రాటియొక్క పొడవు సర్పజ్ఞానధారయున్నపుడుకూడ ననుసరించియుండుచున్నదో, యట్లే బ్రహ్మమందున్న సత్వముఆకాశమువాయువు మొదలైన పదార్థములందు యనుసరించియేయుండును. అనఁగావాయ్వాకాశాదులలోను నీకుఁ గనబడుచున్నసత్వము వాయ్వాకాశాదులదికాదు. మఱేమనిన వాయ్వాది భ్రమకాధారమైన బ్రహ్మముయొక్కసత్వమే నీకచటగోచరించుచున్నదని తాత్పర్యము.

శ్లో॥ అసదేవేదమగ్రేఽభూన్నామరూపాత్మకంజగత్,
పశ్చాత్తు బ్రహ్మణా సృష్టం సదభూద్బ్రహ్మసత్వతః. 114

తా॥ ఈనామరూపములతోఁ గనంబడుచున్నజగత్తు సృష్టికిఁబూర్వము లేనేలేదు. తరువాత బ్రహ్మచేత సృజింపఁబడిసత్తైనది. బ్రహ్మమందున్న సత్వమువలననే జగత్తుసత్తుగాఁగనంబడుచున్నది.

శ్లో॥ తద్బ్రహ్మాత్మానమేవేమం సచ్చిదానందలక్షణం,
అకార్షీజ్జగదాకారం స్వయమేవ స్వమాయయా. 115

తా॥ సచ్చిదానందరూపమైన తనరూపమునే జగద్రూపముగాఁ జేసెను. ఆ చేత స్వయముగాఁదనమాయచేతనే చేసెను.

శ్లో॥ అస్తి భాతి ప్రియం చేతి ప్రతివస్త్వవభాసతే
త ఏతే సచ్చిదానందా బ్రహ్మగా భాంతివస్తుషు 116

తా॥ ఉన్నది ప్రకాశించుచున్నది ప్రియమైనది యనిప్రతివస్తువునందు మూఁడుస్వభావములుకలవు అవివరుసగాసత్తు (ఉన్నది) చిత్తు (ప్రకాశించు) ఆనందము (ఇష్టమైనది) అనుస్వభావములు బ్రహ్మమందున్నవే వస్తువులన్నిఁటిలోఁగనంబడుచున్నవి అనగా బ్రతివస్తువులలోను యీగుణములుండుటంబట్టి యందు బ్రహ్మ మిమిడియున్నదనియే యూహింపవచ్చును.

శ్లో॥ నామరూపే ఘటాదీనాం ప్రాగభావయుతే తతః,
అభావత్వం చ భావత్వం పర్యాయేణేష్యతే తయోః॥ 107

తా॥ ఘటపటాదులయొక్క నామమున్ను, రూపమున్ను ప్రాగభావము కలవై యున్నవి. అనఁగా మొదటనొకప్పుఁడు లేక తరువాతవచ్చిన వనితాత్పర్యము. ఆనామ రూపములుండుట, లేకపోవుట నొకదాని తర్వాత నొకటిగాఁ గనుపడును. అనఁగామంటిముద్దగా నున్నపుఁడు ఘటమింకను లేదు. తర్వాతకుండయైనది. ఘటమునకుఁ దొలుతయభావము తర్వాతభావము కలిగినది. కొన్నిదినములుండి కుండనశించి పెంకులు గానగును. అపుఁడును ఘటాభావము కనఁబడును. ఇదియే ఘటాదుల భావాభావములని యెఱుంగనగును.

శ్లో॥ ఆగమాపాయధర్మో యా న తయోర్ధర్మిరూపతా,
శయనోత్థానయోర్నాస్తి దేహవస్తు స్వరూపతా॥ 118

తా॥ ఒకపుడుండి యింకొకప్పుడు పోవునట్టి ధర్మములు మాత్రము యావస్తువులకు నిజమైన ధర్మములుకావు. [ఆగమ-వచ్చునట్టి, అపాయము-పోవునట్టి) పరుండుట లేచుటయను ధర్మములు దేహములకుఁగాని వస్తువులకుఁగాని స్వరూపములుకావు. అవి యవస్థలనంబడుఁగాని వస్తుధర్మములుకావు. అని తా॥ అనఁగా నామరూపములొకపుడుండియింకొకపుడుండకపోవుటచేత నవి వస్తుధర్మములు కావని తా.॥

శ్లో॥ సత్వాసత్వే అన్యదీయే భాసేతే నామరూపయోః,
మాయారూపమసత్వం స్యాత్సత్తాయా బ్రహ్మరూపతా॥ 119

తా॥ నామ రూపములందుఁగల సత్వమున్ను, అసత్వమున్ను యితరముల ధర్మములు.(అనఁగాసత్వము యీశ్వరధర్మము. అసత్వముమాయాధర్మము. అనితా) అసత్వము మాయాస్వరూపము, సత్త్వముబ్రహ్మస్వరూపము.

శ్లో॥ జాడ్యదుఃఖే మాయికే స్తోభానానందౌ పరాత్మగౌ,
లౌకికాః సచ్చిదానందా బ్రహ్మగాశ్చే దసత్కథమ్ ॥ 120

తా॥ జడత్వము, దుఃఖము మాయాసంబంధములై యున్నవి. ప్రకాశించుట, ఆనందము బ్రహ్మమందున్న ధర్మములు లోకవస్తువులందున్న సచ్చిదానందములు బ్రహ్మమందున్న సచ్చిదానందములుకావు. బ్రహ్మమందలివిమైతేఅసత్త్వముండదు. అనఁగానశించుచుఁబుట్టుచున్న వాటిలోని సచ్చిదానందధర్మములు లౌకికములేయనఁబడును. బ్రహ్మమందున్న సచ్చిదానందములు నశ్వరములుకావు. నిత్యములే

శ్లో॥ భవేత్తు బ్రహ్మసత్తాస్మిన్నానందోఽస్తి కథం శృణు,
ఆనందోఽత్రాభ్యు పేతవ్యో రసవాన్మధురాదివత్ ॥ 121

తా॥ ఈ ప్రపంచవస్తువులందు బ్రహ్మసత్తయుండిన నుండవచ్చును. గాని యానందమెట్లున్నయది? [అని ప్రశ్న) అయిన వినుము. [జవాబు ఇచటనానందము తెలిసికొనఁదగియున్నది. మధురాదిరసముల వలెరసముకలది యానందము. (రసము-రుచి]

శ్లో॥ మూఢస్య మధురాదిఃస్యా ద్రసో బ్రహ్మవివేకినః,
మధురాదిభుగానందీ బ్రహ్మవిచ్చ తథా సుఖీ॥ 122

తా॥ మధురాదులు మూఢునకురుచికలవగును. వివేకవంతునకు బ్రహ్మమురుచిగలదగును. మధురాదులుతినువాఁడు యెట్లానందించునో బ్రహ్మమును తెలిసినవాఁడుకూడ నట్లేయానందించును.

శ్లో॥ బ్రహ్మానందో న చేదత్ర దేహం కో నామ చేష్టయేత్ ।
ప్రాణాపానాం చేష్టకత్వం న తత్ర కరణత్వతః ॥ 123

తా॥ దేహమందు బ్రహ్మానందమే లేదనిన, దేహము నెవరుకదలించుచున్నారు? ప్రాణము, యింద్రియములు కదలించుచున్నవందు రేమో! అట్లు కాదు. ప్రాణము, యింద్రియములు సాధనములు. (సాధకునకుఁబనిముట్లు. సాధకుఁడు వేఱేయుండవలెను.

శ్లో॥ న కేవలం చేష్టకత్వం విషయానందహేతుతా ।
అప్యల్పవిషయాన్ లబ్ధ్వా స్వానందే మజ్జతి క్షణమ్ ॥ 124

తా॥ ఆకదలించుటకు విషయానందము హేతువుకాదు. అల్పవిషయములనుబొంది కూడ తనయానందమందే యనఁగా బ్రహ్మానంద మందేక్షణ

కాలమునునిఁగియుండును.(అనఁగా విషయానంద మనుకొన్నది బ్రహ్మానందమేక్షణికము)

శ్లో॥ విషయానందపర్యంతైః కామసృష్ట్యాది హేతుభిః,
బ్రహ్మసత్వే స్థితే ముక్తిశ్చిన్త్యతే విద్వదజ్ఞయోః॥ 125

తా॥ సృజింతుననుకోరిక సంకల్పము మొదలైనట్టి విషయానందము చివరగాఁగల సర్వావస్థలయందు బ్రహ్మమేయున్నిట నుండినదనిన, జ్ఞానికిని, యజ్ఞానికినిగూడ ముక్తిగలదనియే యూహింపనగును. [అని పూర్వపక్షము.)

శ్లో॥ విద్వాన్ బ్రహ్మేతి ముక్తశ్చేత్ ముచ్యేతాజ్ఞోప్య భిజ్ఞవత్,
బ్రహ్మరూపోఽపి బద్ధశ్చేదజ్ఞో భిజ్ఞోపిబధ్యతే॥ 126

తా॥ ఆనందము బ్రహ్మానందమేయయ్యును విషయములద్వారావచ్చినందున యజ్ఞానికి విషయదృష్టితప్ప బ్రహ్మదృష్టిలేదు. కనుక ముక్తిలేదు. బ్రహ్మమును దెలిసికొనువానికి ముక్తివచ్చునా? యనిననజ్ఞానికికూడఁజ్ఞానివలె ముక్తినొందును. బ్రహ్మరూపుఁడైనను బద్ధుఁడగునా? అనినజ్ఞానికూడ బద్ధుఁడు కావలసియుండును. (అనిపూర్వపక్షము)

శ్లో॥ నైవం బ్రహ్మాత్మైక్యబోధ ఏవైకో మోక్షకారణం,
ఐక్యదర్శీ ముచ్యతేఽతో భేదదర్శీ న ముచ్యతే॥ 127

తా॥ అట్లుకాదు. బ్రహ్మము, తానునొకటేయను నైక్యజ్ఞానమేమోక్షకారణము. ఐక్యమును జూచువాఁడు ముక్తినొందును. భేదమునుజూచువాఁడు ముక్తినొందదు.

శ్లో॥ ఊర్ధ్వాకారే సమేప్యస్మిన్ చోరదర్శీబిభేతి హి,
స్థాణుదర్శీ నిర్భయోఽతస్తత్వబోధః ప్రయోజకః ॥ 128

తా॥ పొడవైనయాకారము స్థాణువునకుఁదొంగకును సమానముగానున్నను, స్థాణువు (మ్రోడు) ను జూచిదొంగయని భ్రమించినవాఁడు భయపడును. అదిమ్రోడేయనుకొన్నవాఁడు భయపడడు. కనుకఁదత్వజ్ఞానమే మోక్షకారణము.

శ్లో॥ జ్ఞాతేఽపి కర్మకాండార్థే వేదాంతార్థమజానతః ।
జన్మాదిభీర్భవత్యేవ వాయ్వాదీనాం యథా తథా ॥ 129

తా॥ వేదమందున్న కర్మకాండార్థముఁదెలిసినను, వేదాంతములయి నయుపనిషత్తుల యర్థము దెలియనివానికిఁజన్మజరామరణాదిభయములుం డనేయుండును. వాయువు, యగ్ని మొదలగు వానిభయము లెట్లుండునో నటులనుండును.

*శ్లో॥ వాయుఃసూర్యో వహ్ని రింద్రోమృత్యుశ్చాతీతజన్మని।
ధర్మజ్ఞా అప్యతత్వజ్ఞా ఇదానీం బిభ్యతీశ్వరాత్ ॥ 130

తా॥ వాయువు, సూర్యుండు, అగ్ని, యింద్రుఁడు, మృత్యువు, వీరు కూడ గతజన్మమునందుఁధర్మము నెఱిఁగినవారయ్యును (అనఁగాఁగర్మ కాండార్థము ధర్మమేయని తా.) వేదాంతార్థమైన తత్వజ్ఞానములేనివారు కనుక యీజన్మములో నీశ్వరునివలన భయపడుచున్నారు.

* భీషాస్మాద్వాతఃపవతే భీషోదేతిసూర్యః ।
భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ మృత్యుర్ధావతిపంచమఇతి ॥

యనుశ్రుతియిందులకుఁబ్రామాణ్యము. పరమపవిత్రమైన వేదాంతార్థ మును మననముచేయనివానికంతట, నెల్లతావులనన్నింటి తోఁడనుభ యమేననిదీనిసారము. అవ్వారి — సుబ్రహ్మణ్య శర్మ.

శ్లో॥ జ్ఞానీ కామానేతి సర్వాన్ రసో వై స ఇతి శ్రుతం ।
బ్రహ్మానందం స్ఫుటీకర్తుం మీమాంసానందగోచ్యతే ॥ 131

తా॥ జ్ఞానవంతుఁడు సర్వకామములనుబొందుచున్నాడు. రసోవైసః" (అదియేయానందము)అనిశ్రుతిలోఁజెప్పఁబడినబ్రహ్మానందమునుదెలియఁ జేయుటకై యానందవల్లియను నుపనిషత్తులోనిచర్చ చెప్పఁబడుచున్నది

*శ్లో॥ సంపూర్ణో మానుషానందః సార్వభౌమే గుణైర్యుతే ।
హిరణ్యగర్భే సంపూర్ణో దేవానందోఽవధీహి తౌ ॥ 132

తా॥ సమస్తగుణములుగల చక్రవర్తియందు మనుష్యానందము సం పూర్ణముగానున్నది. దేవానందము హిరణ్యగర్భునందుసంపూర్ణము. ఈ మనుష్యానంద దేవతానందములకుఁతుదిహద్దులివి. అంత కెక్కువ లేదని తాత్పర్యము

* ఈశ్లోకమునందును, ముందువచ్చెడి శ్లోకములందును జెప్పఁబడిన యానందములు కలుగుటజ్ఞానికేయని తెల్లముగాఁ గ్రహింపనగును. ఆనంవల్లి [బ్రహ్మావల్లి] "తేయేశతం మానుషాఆనందాః సఏకోమనుష్యగంధర్వాణామానందః శ్రోత్రియస్య చాకామహతస్య — అని ప్రారంభించి ఏతంప్రాణమయమాత్మానముపసంక్రామతి, ఏతంమనోమయ మాత్మానముపసంక్రామతి ఏతంవిజ్ఞానమయ మాత్మానముప సంక్రామతి ఏతమానందమయమాత్మానముప సంక్రామతి తదప్యేషశ్లోకోభవతి॥ అనియుత్తరగ్రంథముతోఁ బూర్తిచేసినది. ఇందు 1 మానుషానందము 2 దేవానందము 3 ఇంద్రానందము 4 ఆత్మానందములు వర్ణింపఁబడినవి. అన్నిటను యానందమే ప్రతిబింబితమైనను దుదకాత్మానందము ముఖ్యమని దీనియభిప్రాయము. అ. సు. శర్మ.

శ్లో॥ మధ్యస్థే పూర్వపుణ్యానాముత్కర్షాద్వర్ధతే సుఖం ।
సర్వేషాం యత్సుఖం తత్తు నిష్కామే జ్ఞానినీష్యతే ॥ 133

తా॥ సార్వభౌమహిరణ్యగర్భులకు మధ్యనున్నవారి యానందము వారివారిపూర్వపుణ్యముల యాధిక్యముచేత వృద్ధినొందుచున్నది. అందఱకునే సుఖముగలదో యాసుఖమంతయు నిష్కాముఁడైన జ్ఞానియందుఁగలదు.

శ్లో॥ సర్వకామాప్తిరేషాథ రసాఖ్యానందఉచ్యతే ।
అధ్యాత్మమధిభూతం చాధిదైవం చైక ఏవ సః 134

తా॥ సర్వకామములు పూర్ణముగానుండుటకే (ఉపనిషత్తులలో "రసోవైసః") రసమనుయానందము చెప్పఁబడినది. అధ్యాత్మము, అధిభూతము, అధిదైవము, ఇవన్నియునొకటేరసము.

శ్లో॥ సర్వే స్వస్వపదే తృప్తాః కామయంతే న తత్పదం ।
జ్ఞానీ తు దోషదృష్ట్యాఽత్ర నిష్కామస్తైః సమస్తతః 135

తా॥ అందఱును తమతమపదవులతోఁ దృప్తినొంది యాపరమపదమునుగోరరు. జ్ఞానియైననో? వాటియందుదోషము నెఱిఁగి కోరికలన్నియు విడిచినిష్కాముఁడై యుండును.

శ్లో॥ బుభుత్సో పురుషేన్యేషు మనుష్యేషు చయోఽస్తియః ।
ఆదిత్యే చాన్యదేవేషు స ఆనందో న భిద్యతే ॥ 136

తా॥ ఆత్మబోధను గోరినపురుషునందు నితరమనుష్యులందును నే యేయానందముకలదో సూర్యునందు నితరదేవతలందు నేయేయానంద ముకలదో యదంతయునొకటే. అందుభేదము లేదు.

శ్లో॥ పరప్రేమాస్పదత్వస్య లక్షణస్యైకరూపతః ।
లక్ష్యానందో సభిన్న స్యాదఖండైకరసో హ్యతః ॥ 137

తా॥ అత్యంతప్రేమకుఁజోటయినదనియెడు లక్షణములన్ని యానంద ములందుఁగలదగుటచేత నానందములన్నియు నొకటియేయగును. భేదిం చవు. అదియఖండైకరసమేకనుక.

శ్లో॥ ఏవం విద్వాన్ స్వపుత్రాదేః కోశషట్కాత్ప్రకల్పితాత్ ।
వ్యుత్థాయాఖండైకరసే స్వానందే ప్రతితిష్ఠతి ॥ 128

తా॥ ఆరుకోశములతోఁ గల్పింపఁబడిన పుత్రాదికము (నిజమైన యాత్మకాదనిన్ని, మాంసపిండమేయని తెలిసికొని) నుండివైరాగ్యము నొంది (వ్యుత్థాయ – విడిచివచ్చి. అనియక్షరార్థము.) యఖండైకరస మైనతనయానందమందు జ్ఞానికదలకనిలుచును.

శ్లో॥ సార్వభౌమాదికానందాః పూర్వేభ్యః శతసంఖ్యయా ।
పరేధికాస్తే తు లేశా బ్రహ్మానందస్య బిందువత్ ॥ 139

తా॥ చక్రవర్తి మొదలైనవారికిఁ బూర్వముచెప్పిన యానందములు నూర్లకధికమైయొకమొత్తమయినపుడు యామొత్తమంతయుబ్రహ్మానంద ములో నొకలేశమగును. (బిందు, రవ్వ, లేశము, ఇవిసమానార్థములు)

శ్లో॥ తస్మాదియత్తా నైవాస్యవక్తుం ధ్యాతుంచ శక్యతే।
న బిభేత్యేవ తం విద్వాన్ జన్మహేతోః కుతశ్చన ॥ 140

తా॥ కనుక బ్రహ్మానందము యింతపరిమితికలదని చెప్పుటకుఁగాని యూహించుటకుఁగాని శక్యముగాదు. ఆయానందము నెఱిఁగినవాఁడు జన్మహేతువుల వేటినుంచిగానిభయపడడు.

శ్లో॥ పుణ్యం నాకరవం కస్మాత్పాపం తు కృతవాన్కుతః ।

ఇతి చింతా తపత్యజ్ఞం జ్ఞానినం స తపత్యసౌ ॥ 14

తా॥ పుణ్యముచేయకపోతిని, ఎందుచేత? పాపములను చేసితిని. ... వాచేత? అనుచింత యజ్ఞానిని దహింపజేయును. జ్ఞానిని ...

శ్లో॥ తాపకత్వం తయోర్విద్వాను పేక్ష్య ... ।
ఆత్మానం ప్రీణయన్నోభ్రధాత్మన్యధ్యక్షీయతే ... ॥ 1

తా॥ ఆపుణ్యపాపముల బాధనువిద్వాంసుడు ... విగావని యుపేక్షతో(జేయుట(దన్ను తోషించుకొనును ... బుద్ధినిదృఢపరచుకొనును. (అనగా దేహము, ... పుణ్య పాపములకు(గర్తలుకాని, తానుకర్తగాదను ... బుద్ధిని దృఢపఱచుకొనునని తాత్పర్యము.)

శ్లో॥ దేహేంద్రియకృతే పుణ్యే పాపే ... ।
పశ్యన్ సర్వాత్మతాం స్వస్య గాయన్ ... ॥ 1

తా॥ అట్లు దేహేంద్రియములచేత(జేయబడు ... మందునుగూడ ఆత్మస్వరూపమును ... భావించుచు జ్ఞానిసామగానము చేయుచుండును.

ఆగానమెట్లనిన:—

* అహమన్నం తథాన్నాదః శ్లోకస్య ...
ఇతి సర్వాత్మతాం గాయన్ ... ।

తా॥ తినబడుచున్న వస్తువును నేనే. ... నేనే. (అనగా ననుభవింప(బడు ... వించువాని స్వరూపమును నాదేయని భావన.) ... నేనే. పాపముచేసినవాడను నేనే, పుణ్యమును ... సర్వాత్మస్వరూపమును గానముచేయుచున్నవాడు ... బడును.

* అన్నంబ్రహ్మ, అహంచబ్రహ్మ, ... బ్రహ్మ, యనునార్యవచనములననుసరించి సర్వము ... భావనము "అహంబ్రహ్మాఽస్మి" యనువాక్యభా... ।

త్రి బ్రహ్మపదార్థమునే చూచుచు, బ్రహ్మమేయై వెలుఁగొందుననియు, నట్టివానికి వేఱువస్తువులన్యములుగాఁ గోచరింపవనియు నిందలి ముఖ్యభావము. అ. సు. శర్మ.

* జీవన్ముక్త్యవసానాయా విద్యాయా ముఖ్యసాధనం
విచారో బ్రహ్మణస్తేన భృగుర్బ్రహ్మావబుద్ధవాన్ ॥ 145

తా॥ జీవన్ముక్తియే చిట్టచివర ఫలముగాఁగల జ్ఞానమునకు ముఖ్యసాధనము బ్రహ్మవిచారమే. ఆబ్రహ్మవిచారముచేతనే భృగుమహాముని బ్రహ్మమును దెలిసికొనినాఁడు.

* ఇందుజీవన్ముక్తికివిద్యముఖ్యసాధనమని సూచింపఁబడినది. ఇందులకేఁగాబోలు శీక్షావల్లి యధ్యాత్మ విచారశిష్యుని శిక్షించురీతిగ "శీక్షాం వ్యాఖ్యాస్యామః,వర్ణస్వరః,మాత్రాబలమ్,సామసంతానః," యనిశాసించుటకు దొడంగి, మరల "స్వాధ్యాయ ప్రవచనాభ్యాంనప్రమదితవ్యమ్" అనిశాసించినది. స్వాధ్యాయమును విడువకమనియు, ప్రవచనముచేసి, తన్మూలమున యాత్మానందమొందుమనియు నీతిపాఠమునుబోధించినది.

శ్లో॥ సత్యం తపో దమః శాంతిర్దానం ధర్మః ప్రజాగ్నయః ,
అగ్నిహోత్రం యాగయోగౌ న్యాసశ్చైతైర్బుభుత్సతామ్॥ 146

తా॥ సత్యము, తపస్సు, — కృఛ్రచాంద్రాయణాదులు, యనోనిగ్రహము, బాహ్యేంద్రియనిగ్రహము,దానము, ధర్మము, సంతానము, అగ్నులు, నిత్యాగ్నిహోత్రహోమము, విశేషయాగములు, యోగాభ్యాసము,సంన్యాసము,వీటివలనపరమాత్మను తెలిసికొనవలెను.

శ్లో॥ న్యాసోధికం తపో న్యాసీ యుంజీతాత్మానమోమితి ,
యోగినస్తస్య దేహాంశా యాగాంగై రఖిలైః సమాః 147

తా॥ సంన్యాసమన్నిఁటిలోను నధికతపస్సు "ఓం"అని యోగమును సంన్యాసియభ్యసింపవలయును. అట్టియోగియొక్క దేహభాగములు సకలయాగముల యంగములతోసమానములు. (యాగాంతములెంత పవిత్రములో యంతపవిత్రములనితాత్పర్యము.)

శ్లో॥ అహోరాత్రాదికాలాస్తు సమాదర్శాదియోగకైః .
జీవనం సత్రితుల్యం స్యాత్ ముచ్యతే యోగిసేవకః ॥ 148

తా॥ యోగినిదర్శించు రాత్రింబవళ్ళు, అమావాస్యయాగాదులతోసమానములు. అతనిజీవనము సత్రయాగతుల్యము. యోగినిసేవించినవానికి ముక్తి కలుగును.

శ్లో॥ స చోత్తరాయణే ప్రేత ఆదిత్యం ప్రాప్య ముచ్యతే .
అయనే దక్షిణే ప్రేతశ్చంద్రం ప్రాప్య న ముచ్యతే ॥ 149

తా॥ యోగిసేవకుండుత్తరాయణములో మరణించిన సూర్యునిఁబొందిముక్తుఁడగును. దక్షిణాయనములోమరణించిన చంద్రునిఁబొంది ముక్తినిఁబొందడు.

శ్లో॥ తైత్తిరీయకవిద్యాయాః ప్రకాశేనోపసేవినః ,
బుభుత్సూననుగృహ్ణాతు విద్యాతీర్థమహేశ్వరః ॥ 150

తా॥ ఇతి శ్రీవిద్యారణ్య మునికృతే అనుభూతిప్రకాశే తైత్తిరీయకవిద్యాప్రకాశోనామ ద్వితీయోఽధ్యాయః.

ఈతైత్తిరీయ విద్యాప్రకాశమనెడు నీవ్యాఖ్యానశ్లోకములను బోధించుకొనిన బుభుత్సువులను (బోధనుగోరినవారిని) విద్యాతీర్థమహేశ్వరుండను గ్రహించుఁగాక!

ఇట్లు విద్యారణ్యముని రచియించిన యనుభూతి ప్రకాశమందు
దైత్తిరీయ విద్యా ప్రకాశము నకుఁ బంకుపల్లి
మల్లయ్య శాస్త్రి కృతాంధ్రాను వాదము
రెండవ ప్రకరణము.

శ్రీ శ్రీ శ్రీ

* ఓమ్ *

అనుభూతి ప్రకాశము.

తృతీయో ధ్యాయము.

శ్లో॥ ఛాందోగ్యే శ్వేతకేతుర్యా మారుణేర్లబ్ధ వానిమాం,
బ్రహ్మవిద్యాం సంగ్రహేణ వక్ష్యేహం సుఖబుద్ధయే ॥ 1

తా॥ శ్వేతకేతువనువాఁడు యారుణియను మునివలన నేవిద్యనుసంపాదించెనో యాబ్రహ్మవిద్యను ఛాందోగ్యోపనిషత్తులో చెప్పిన దానిని సులభముగాఁ దెలిసికొనుటకై సంక్షేపించి చెప్పుచున్నాను.

శ్లో॥ వేదానధీత్య గర్వేణ శ్వేతకేతుః పరాఙ్ముఖః,
ఆసీత్తత్పరాఙ్ముఖీకర్తుం గురురాహేతి విస్మయమ్ ॥ 2

తా॥ వేదములను జదివి శ్వేతకేతుఁడు గర్వముతో మెలఁగుచు నజ్ఞానియై యుండ నతనికిఁ గురువు జ్ఞానము కలుగుటకు యత్యాశ్చర్య విషయమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఏకతత్త్వే శ్రుతే సర్వ మశ్రుతం చ శ్రుతం భవేత్,
అమతం చ మతం తద్వదవిజ్ఞాతం చ బుధ్యతే॥ 3

తా॥ ఒక్కతత్త్వము వినినట్లయితే విననట్టి సర్వమును వినంబడును మనసు కిష్టముగానిది సర్వమునిష్టమగును. తెలియఁబడని సర్వమును తెలియఁబడును.

శ్లో॥ నర్గ్వేదజ్ఞానమాత్రేణ యజుర్వేదాది బుధ్యతే,
తస్మాదేకధియా సర్వజ్ఞానం స్యాదిత్య లౌకికమ్ ॥ 4

తా॥ ఋగ్వేదము మాత్రము తెలిసిన యజుర్వేదాదులు తెలియవు. కనుక నొకటి తెలిసిననంతయుఁ దెలియునన్నదానికి లోకము లోనేదియు నుదాహరణములేదు. (కనుకనది యలౌకికము)

శ్లో॥ మైవం మృద్ధేమలోహేషు లౌకికేష్వస్య దర్శనాత్,
మృదాదిజ్ఞానతః సర్వం మృన్మయం జ్ఞాయతే స్ఫుటమ్ ॥ 5

తా॥ (అనిశిష్యుఁడు మీఁదిశ్లోకములలో విషయము పలుకఁగాఁ గురువ

నుచున్నాఁడు.] అట్లుకాదు. లోకప్రసిద్ధములైనమన్ను, బంగారము, యిత రలోహములలోనుఁ గొంత తెలిసిన మిగిలినదంతయును తెలియుటకలదు (కనకకనీవనినటుల యలౌకికముకాదని తాత్పర్యము.)

శ్లో॥ మృదోఘట శరావాద్యా వికారాస్తత్తదాకృతిః,
మృదోభేదాద్బుధ్యతే నేతి యదుచ్యేత న బుధ్యతామ్ ॥ 6

తా॥ కుండయు, మూఁకుడు మొదలగువికారములగు వాటియాకార ములు మన్నుదెలిసినందున బోధపడవుగదా! అంటే తెలయకపోనిమ్ము. (అనఁగా మూఁకుడు మంటిదని తెలిసినందున కడవమంటిదని తెలియవ చ్చునుగాని, మన్నుఅని తెలిసినంతమాత్రమున నదిమంటికడవయో, మూఁకుడోయనునట్టి యాకారవిశేషము తెలియరాదుగదా! యని యాక్షేపము.]

శ్లో॥ ఆకృత్యాధారభాగో యో ఘటస్యాసౌ తు బుధ్యతే,
ఆధారో మృత్తికాఽధేయ ఆకారశ్చోభయం ఘటః ॥ 7

తా॥ (లోకములోని వస్తువును వివరించుచున్నాఁడు.) ఆకారమున కాధారమైనభాగము ఘటములో నేదిగలదో నది తెలియంబడుచున్నది. ఆధారముమన్ను. ఆధేయముయాకారము. ఆధారాధేయములు రెండు నుంగలసి కుండయనంబడును. (ఆధారము — ఒకవస్తువుదేనిమీఁద నిలచి యున్నదో, అదియాధారము. మీఁదనిలచిన వస్తువాధేయమని లోకము లోసంజ్ఞ. అటులేకంకణాకృతి యాధేయము. బంగారమాధారము.]

శ్లో॥ ఆధారభాగమాత్రేఽపి జ్ఞాతే జ్ఞాతో ఘటో భవేత్,
గోపుచ్ఛమాత్ర సంస్పర్శాద్గో స్పర్శ వ్రతపూర్తివత్ ॥ 8

తా॥ ఆధారమైనమృత్తుయొక్క జ్ఞానమాత్రముకలిగినను ఘటము తెలియఁబడవచ్చును. — ఎట్లనిన; ఆవుతోఁకమాత్రము పట్టి గోదాన ముచేసిన, గోవునంతను ముట్టిదానముచేసినవ్రతము పూర్తియగునటుల

శ్లో॥ ఆకృతేర్వ్యవదజ్ఞానే ఘటాజ్ఞానం త్వయోచ్యతే,
తద్వదాధారబోధేన ఘటో బుద్ధః కుతో నహి. 9

తా॥ ఆకారముమాత్రము యొక్కయజ్ఞానము వలనఘట మంతయు దెలియఁబడదని నీవన్నావుకదా! అట్లే యాధారమాత్ర జ్ఞానమువలన ఘటమంతయు నేల తెలియఁబడరాదు? అనఁగా నేక భాగాజ్ఞానము వలన సర్వభాగాజ్ఞానము నంగీకరించినట్లు, యేకభాగజ్ఞానము వలనసర్వభాగ జ్ఞానమేల యంగీకరింప రాదని తాత్పర్యము.

శ్లో॥ ఆకృత్యాధారయోస్తుల్యం భాగత్వం న మృదం వినా,
కేవలాకృతిమాత్రః సన్ ఘటః క్వాఽపి సమీక్ష్యతే॥ 10

తా॥ ఆకారము, ఆధారము, రెండును సమానభాగములే ఏమనిన మృత్తును వినాఁగా గేవ లాకారమైన ఘటముయెక్కడను గనంబడదు. కనుక,

శ్లో॥ మృద్రూపాత్కారణద్రవ్యాత్కార్యద్రవ్యం ఘటాదికం,
అన్యత్తత్సమవేతం హి మృదీతి ప్రాహ తార్కికః॥ 11

తా॥ కారణమైన మృత్తనెడు ద్రవ్యమునుండి కార్యద్రవ్యమైన ఘటము పుట్టినదని తక్కిన యాకారము మొదలైన యితరభాగములు దాని యందు సమవాయ సంబంధముతోనున్నవని తార్కికుఁడనును.

శ్లో॥ స్వయుక్త్యాసౌ తథా బ్రూతే న త్వేతల్లోక సమ్మతం,
ఘటే మృదః పృథగ్భూతే కీదృక్తత్త్వము దీర్యతామ్॥ 12

తా॥ తనయుక్తితో నతఁడట్లనియెనుకాని, అదిలోక సమ్మతమైనమాటకాదు. మృత్తువేరు. ఘటమువేఱు. అయినట్టి కార్యకారణ విభాగము చెప్పిన తత్త్వమేదో చెప్పుము. అనఁగా మృత్తత్త్వమే ఘటమనిలోక సిద్ధము. దానికి విరుద్ధముగాఁ దార్కికుఁడు మృద్ఘటములు వేర్వేఱు ద్రవ్యములనుట నసందర్భమని తాత్పర్యము.

శ్లో॥ వాచైవారభ్యతే కింవా పృథగానీయతే వద,
వాచైవారభ్యతే తత్త్వం కించిన్న స్యాత్ఖపుష్పవత్॥ 13

తా॥ మాటమాత్రముచేతనే మృత్తువేఱు. ఘటమువేరందువా? లేక ఘటము మృత్తుకంటె వేరుగాఁ దీయఁబడునా? మాటమాత్రము చేతనే వేఱనిన ఘటమనువస్తువు నిజమగువస్తువు కాదుకదా! (అదిమృత్తేయని

తా॥ కావున నప్పుడు నీమతమున ఘటమనునది యాకాశపుష్పమువంటి శూన్యపదార్థమే కావలసియున్నది.

శ్లో॥ మృగతృష్ణాంభసి స్నాతః ఖపుష్పకృత శేఖరః,
వంధ్యాపుత్ర ఇతిప్రోక్తో నిస్సత్వ మఖిలం ఖలు॥ 14

తా॥ ఎండమావులలోని నీటస్నానముచేసి యాకాశపుష్పమును తలలోముడుచుకొని గొడ్రురాలి కొడుకున్నాడన్నట్లు వచ్చును. అప్పుడు సమస్త కార్యజాతమును నిస్తత్వమే యగును.

శ్లో॥ పృథగానయనం కర్తుం ధీమతాపి న శక్యతే,
అతోఽనృతో ఘటో నైవ సత్య ఇత్యభ్యుపేయతామ్॥ 15

తా॥ మృత్తునుండి ఘటము వేఱుగాఁదీయుట యెంతబుద్ధిమంతునకు నుశక్యముకాదు. కనుక ఘటమనునది యనృత పదార్థమే యగును. సత్యమైనదికాదు. అని యంగీకరించుము.

శ్లో॥ సమవాయస్త్వయా ప్రోక్త ఆరోపం బ్రూమహేవయం,
స్థాణావారోపితశ్చోరః యథా మృది ఘటస్తథా॥ 16

తా॥ మృత్తునందుఘటము సమవేతమని సమవాయమనునొక పదార్థమును నీవంగీకరించినావు. మేముదానినే యారోపమనుచున్నాము. స్థాణువు (మోడు) నందుచోరుని యారోపించినటుల ఘటముమృత్తునందారోపించితిమి. అట్లుమేమారోపమన్నదానిని నీవుసమవాయమంటివి మాటబేధమేయని తాత్పర్యము.

శ్లో॥ ఆరోపాత్పూర్వమూర్ధ్వం చ తదభావాదసత్యతా ,
ఆదావంతే చ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా॥ 17

తా॥ ఆరోపమునకు ముందును వెనుకను గూడనదిలేవందున (ఆరోపము) నసత్యము. ఆదియందును, అంతమందును యేదిలేదో యది వర్తమానమందునులేనిదే.

శ్లో॥ కాలత్రియానుగః స్థాణుః సత్యో మృచ్చ తథేష్యతాం ,
సత్యానృతే చ మిథునీకృత్య కుంభ ఇతీర్యతే ॥ 18

తా॥ స్థాణువు మోడు మూఁడకాలములందును గలదు. కావుననది

సత్యము. అటులేసత్యమైనమృత్తును, యనృతమైనయాకారమును గలిసి ఘటమనఁబడుచున్నది. అనఁగా మృత్తుమూఁడుకాలము లందున్నందున సత్యమని, ఆకారము పూర్వోత్తర కాలములందు లేనందుననన్నృత మని మిథ్యయనియర్థము.

శ్లో॥ శబ్దప్రత్యయకార్యాణి సంతిమృద్ఘటయోః పృథక్,
స్థాణౌ చోరే చ దృష్టాని పృథక్త్వాని తథాత్రచ॥ 19

తా॥ పదము, దానియర్థము, కార్యము, అనిమూఁడు మృత్తునందు ఘటమందు వేఱ్వేఱఁగలవు. అవేస్థాణువునందును, చోరునియందును, వేఱువేరు నట్లేయిచ్చటనుగలవు.

శ్లో॥ ద్వివిధ వ్యవహారస్య సద్భావేపి వివేకినః,
సత్యాయాం మృది తాత్పర్యం నానృతేఽస్తి ఘటాదికే ॥ 20

తా॥ రెండువిధముల వ్యవహారముండినను వివేకముకలవానికి సత్యమైనమృత్తునందు తాత్పర్యముకలదు. అనృతమైనఘటమందు తాత్పర్యములేదు,

శ్లో॥ ఇక్షౌ రసోఽస్త్యృజీషం చ రసం గృహ్ణాతి బుద్ధిమాన్,
నర్జీషమేవం కుంభేఽపి మృద్భాగే యుక్త ఆదరః॥ 21

తా॥ చెఱకునందురసముకలదు. (రసములేని) చెఱకుపెనముకలదు. బుద్ధిమంతుఁడు రసమునుతీసికొనును. పెనముతీసికొనలేదు. ఇట్లే ఘటమందుఁగూడ మృద్భావమందే యాదరముయుక్తము.

శ్లో॥ యే ఘటాదిషు మృద్భాగా జ్ఞాతవ్యా ఆదరేణ తే,
సర్వేఽపి రాశివిజ్ఞానాదేవ జ్ఞాతా భవంతి హి ॥ 22

తా॥ ఘటమందు నేమృత్తుభాగములుగలవో యవియాదరముతోఁ దెలియఁదగినవి. రాశివిజ్ఞానమువల్లనే దానియందున్నవన్నియు దెలియంబడుచున్నవికదా!

శ్లో॥ మృద ఐక్యేఽపి సర్వత్వమాకారైస్తదుపాధిభిః,
నిరుపాధిక విజ్ఞానాత్సర్వో పహితధీర్భవేత్ ॥ 23

తా॥ మృత్తుయుపాధిగాఁ గలయాకారములచేత మృత్తుయొక్కటే యైనప్పటికిని, యుపాధినివిడిచిన విజ్ఞానమువలన సర్వము నుపాధికల

డను బుద్ధికలుగును.

శ్లో॥ కటకాద్యా సత్యభాగాః బుద్ధా హేమధియా తథా,
కుణ్డలాద్యా సర్వభాగా బుధ్యంతే లోహబుద్ధితః॥ 24

తా॥ కంకణములోని సత్యభాగములు బంగారమనుబుద్ధితోనే తెలియబడుచున్నవి. గొడ్డలియందున్న సర్వభాగములును లోహమనేబుద్ధితోనే తెలియఁబడుచున్నవి.

శ్లో॥ యద్యత్కార్యం తస్య తస్యధీః సోపాదానబుద్ధితః,
ఇతి వ్యాప్తిం వివక్షిత్వా దృష్టాంతా బహవః శ్రుతాః॥ 25

తా॥ ఏదేది కార్యమగుచున్నదియో, యాయాకార్య జ్ఞానముదాని యుపాదానకారణ జ్ఞానమువలననే కలుగుచున్నది. అనువ్యాప్తిని (సాహచర్యమును) విచారించి యనేక దృష్టాంతములు వినఁబడుచున్నవి.

శ్లో॥ సర్వే జగదుపాదానే శ్రుతే సతి భవేచ్ఛ్రుతం,
మతే జ్ఞాతే మతం జ్ఞాతమిత్యలౌకికతా కుతః ॥ 26

తా॥ జగత్తున కుపాదానకారణము వినంబడఁగానే యంతయు వినంబడినదే ఉపాదాన మాలోచింపఁబడినపుడు సర్వముయాలోచింపఁబడినదే. ఉపాదానము తెలియఁబడినపుడుసర్వము తెలియఁబడినదేయగును

శ్లో॥ శ్రవణం గురుశాస్త్రాభ్యాం మననంతు స్వయుక్తిభిః,
విజ్ఞానం స్వానుభూత్యేతి శ్రవణాదేరసంకరః ॥ 27

తా॥ గురువువలనను, శాస్త్రములవలనను వినుట శ్రవణము. విన్నదానినిఁదనయుక్తులతో నాలోచించుట మననము. తన యనుభవమువలన విజ్ఞానము కలుగును. మూఁడింటికినివియే మూఁడును సంకరములులేని లక్షణములగును.

శ్లో॥ శ్వేతకేతుః సర్వబోధ మేకబోధేన విశ్వసన్,
ప్రత్యఙ్ముఖోఽభవత్తస్మై సర్వోపాదాన మీరితమ్॥ 28

తా॥ ఒకటి తెలిసినందువలన నంతయుఁదెలిసి నమ్మికొని శ్వేతకేతు ప్రత్యగాత్మ కభిముఖుఁడయ్యెను. సర్వమున కుపాదాన మెయ్యదియో యదెయతనికిఁ జెప్పంబడియెను.

శ్లో॥ ఇదం జగన్నామరూపయుక్త మద్య సదీక్ష్యతే,
సృష్టేః పురాసదేవాసీ న్నామరూప వివర్జితమ్ ॥ 29

తా॥ నామరూపములతోఁగూఁడిన యీప్రపంచము సద్రూపముగాఁ జూడఁబడుచున్నది. సృష్టికిముందీ జగత్తు నామ రూపములేక సద్రూపమయ్యే యుండెను.

శ్లో॥ మృద్ధేమలోహవస్తూని వికారోత్పత్తితః పురా,
నిర్వికారాణ్యుపాదానమాత్రాణ్యాసన్ యథా తథా॥ 30

తా॥ మృత్తు, బంగారము, లోహముతోనైన వస్తువు లాయావికారములు వానికింబుట్టక పూర్వము వికారములులేక తమయుపాదాన స్వరూపములేయై, యెట్లుండెనో; యట్లే, (జగత్తుసృష్టికిఁ బూర్వము పాదానమాత్రముగా నుండెనని తా॥

శ్లో॥ స్వసజాతి విజాత్యుత్థభేదత్రయ వివర్జనాత్,
ఏకమేవాద్వితీయం తత్ సద్వస్త్విత్య వగమ్యతామ్ ॥ 31

తా॥ స్వగతభేదము, సజాతీయభేదము, విజాతీయభేదము, అనుమూఁడుభేదములు లేనందున నదియొకటియే రెండవదిలేదు. అది సద్వస్తువు. అని తెలిసికొనుడు.

శ్లో॥ వృక్షస్య స్వగతో భేదః శాఖాద్యవయవైస్తథా,
వృక్షాంతరాత్సజాతీయో విజాతీయ శిలాదితః॥ 32

తా॥ (మూఁడుభేదములకు నుదాహరణములు చెప్పుచున్నారు,) వృక్షమునకు స్వగతభేదము తన శాఖాదులతోగలదు. (అనఁగా శాఖాదులువేరు. వృక్షము వేరని తా॥) ఇతర వృక్షములతోఁ భేదము. వృక్షమునకు సజాతీయ భేదమనఁబడును. రాళ్ళు మొదలగువాటితో వృక్షమునకు భేదము విజాతీయ భేదమనఁబడును.

శ్లో॥ న సత్యవయవాః సంతి తేనైకం స్యాదఖండకం,
జాత్యభావాత్సజాతీయం విజాతీయం చ దుర్ఘటమ్ ॥ 33

తా॥ సత్పదార్థమందవయవములులేవు. కనుకనది యఖండమగును దానికిఁ జాతిలేనందున సజాతీయ మనేదికాని, విజాతీయ మనేదికాని చెప్పరాదు.

శ్లో॥ ఏకాదిభిః పదైర్భేదత్రయమత్ర నివార్యతే,
సర్వభేదవిహీనం యదఖండం తత్సదీక్ష్యతామ్॥ 34

తా॥ ఏకం-ఏవ-అద్వితీయం- అనెడు మూఁడుపదములతో మూఁడు భేదములులేవని యిచట చెప్పఁబడెను. సర్వభేదములులేనిది యేదో యది. అఖండము. సత్తుఅని తెలియఁదగును.

శ్లో॥ అస్తీతి శబ్దబుద్ధీ ద్వే దృశ్యేతే నామరూపయోః,
తదభావాత్పురా సృష్టేః శూన్యమాహురవైదికాః ॥ 35

తా॥ అస్తి (- కలదు) యనుమాట దానియర్థము. వరుసగానామ మందొకటి, యర్థమందొకటిగా (పదము, పదజ్ఞానము) రెండుకలవు. సృష్టికిముందా రెండును లేనందున వేదమునునమ్మనివారు సృష్టికిముందు యేమియులేదు ; శూన్యమందురు.

శ్లో॥ నామరూపాత్మకం శూన్యాత్కిలైతదుపపద్యతే ,
తదయుక్తం న వంధ్యాయాః పుత్రాత్పుత్రాంతరోద్భవః॥ 36

తా॥ శూన్యమువలన నామరూపాది జగత్తుపుట్టినదందురు. అదియ యుక్తము. గొడ్డురాలికొడుకువలన నింకొకడు పుట్టినట్లగును.

శ్లో॥ శూన్యజత్వే నామ శూన్యం రూపం శూన్యమితీదృశః ,
శూన్యానువేధో భాసేత సద్వేధస్త్వవభాసతే ॥ 37

తా॥ శూన్యమునుండియే జగత్తుపుట్టిననామము, రూపము, శూన్యములుకావలసివచ్చును. ఇట్టిశూన్యానువేధభాసించక సద్వేధభాసించుచున్నది. [అనువేధ - అనుసరించి లోనుజొచ్చుట]

శ్లో॥ తతః సత్కారణం సత్తు సర్వసృష్ట్యర్థమైక్షత ,
బహుస్యామహమేవాతః ప్రజాయేయేతి మాయయా ॥ 38

తా॥ కనుక జగత్కారణముసత్తు [శూన్యముకాదు] సర్వము సృజించుటకు ఆసత్తు యీక్షించెను. (చూచెను) మాయచేత నేనేపలువిధములుగానగుదును. దీనినుండియేపుట్టుదునుగాక! [అని బ్రహ్మసృష్టికాలమునఁదనలో నాలోచించెనని శ్రుత్యర్థము.)

శ్లో॥ వస్తుతో బహుభావశ్చేదద్వైతం సద్వినశ్యతి ,
మాభూన్నాశ ఇతి శ్రుత్యా ప్రకర్షేణ జనిః శ్రుతా ॥ 39

తా॥ నిజముగా నొకవస్తువు పలువిధములైనదన్నపుడు సద్రూపమ ద్వితీయ మనునదినశించును. అట్టినాశనముకలుగకుండ శ్రుతియూజన్మ ప్రకర్షనుజెప్పుచున్నది.

శ్లో॥ ప్రకర్షో నామ పూర్వస్మాదాధిక్యమధికా తు యా ,
సా మా యా న సతీ నాపి శూన్యా స్యాద్దూషితత్వతః ॥ 40

తా॥ జన్మయొక్కప్రకర్షమనఁగా మొదటికంటెయాధిక్యము. ఏదియ ధికమంటిమోనయ్యదిమా య. ఆమాయసత్పదార్థముకాదు. శూన్యము నుగాదు. ఉభయవాదములకు దోషముచెప్పిఖండింపఁబడెను.

శ్లో॥ మాయయా బహురూపత్వే సదద్వైతం న నశ్యతి ,
మాయికానాం హి రూపాణాం ద్వితీయత్వమసంభవి ॥ 41

తా॥ మాయచేత బహురూపముకలిగిన వనునపుడు సద్రూపాద్వితీ యవస్తువుకు నాశములేదు మాయవలనఁగలిగిన రూపములచేత ద్వితీయ ముకలదనుటసంభవింపదు.

శ్లో॥ అచింత్యశక్తిర్మాయాతో దుర్ఘటం ఘటయత్యసౌ ,
ఉపాదాననిమిత్తత్వే కల్పితే సతి మాయయా ॥ 42

తా॥ మాయఅచింత్యశక్తికలది. కనుక దుర్ఘటమైనకార్యము నది ఘటింపఁజేయును. సత్పదార్థమందు నుపాదానకారణత్వము, నిమిత్త కారణత్వమును, ఆమాయయేకల్పించుచున్నది.

శ్లో॥ బహు స్యామిత్యుపాదానభావః ప్రోక్తోమృదాదివత్ ,
ఐక్ష్యతేతి నిమిత్తత్వమితి ప్రోక్తం కులాలవత్ ॥ 43

తా॥ బ్రహ్మముతాననేకరూపములగును; అనుశ్రుతివలన బ్రహ్మము పాదానకారణమగును. మన్నుఘటమున కుపాదానకారణమైనట్లు యీా క్షణము చేసెననుటవలస నిమిత్తకారణమగుచున్నది. కుమ్మరివాఁడు కుండకు నిమిత్తకారణమైనట్లుగ.

శ్లో॥ మాయావృత్తివిశేషే యా చిచ్ఛాయాసా సదీక్షణం ,
ఈక్షిత్వా ససృజే తేజస్తాదృక్సంకల్పలీలయా ॥ 44

తా॥ మాయయొక్కవృత్తివిశేషమందు నేచిచ్ఛాయకలదో నయ్యది సత్తునీక్షించుట యనఁబడెను. ఈక్షించి ఆసంకల్పలీలచేత తేజస్సును సృజించెను.

శ్లో॥ ఆకాశవాయూ ప్రాక్సృష్టావితి ప్రోవాచ తిత్తిరిః ,
దిఙ్మాత్ర మారుణిః సృష్టేర్వక్తుం తేజఉదైరయత్ ॥ 45

తా॥ తైత్తిరీయశ్రుతిలో నాకాశవాయువులు పూర్వముసృజించెనని చెప్పెను. ఆరుణిశ్రుతిలో సృష్టిలో దిఙ్మాత్రముపదేశింపుచు తేజస్సును మాత్రము సృజించెనని చెప్పఁబడెను. (ఆకాశాదులుకూడఁ జెప్పినటులే యనితాత్పర్యము.

శ్లో॥ బ్రహ్మోపలక్షణాయైవ సృష్టిః సర్వత్ర కథ్యతే,
జగతా కియతాఽప్యేతచ్ఛక్యం లక్షయితుం ఖలు॥ 46

తా॥ బ్రహ్మమును బోధించుటకే సృష్టియన్నిచోటులఁ జెప్పఁబడుచున్నయది. అల్పమయ్యును జగత్తుచేత బ్రహ్మమును గుర్తింపఁజేయవచ్చునుగదా!

శ్లో॥ తేజసోఽచేతనత్వేఽపి తేజః కంచుక సంయుతం,
సద్బ్రహ్మ పూర్వవద్వీక్ష్య సంకల్పాత్యసృజే హ్యపః॥ 47

తా॥ తేజస్సుయ చేతనమయ్యును, తేజస్సనెడు కంచుకమును ధరించినసద్రూప బ్రహ్మము పూర్వమువలె నీక్షించి సంకల్పమువలన, నుదకము ను సృజించెను.

శ్లో॥ అప్కంచుకం బ్రహ్మ పృథ్వీం అన్నహేతుమకల్పయత్,
తేజోఽబన్నేభ్య ఏతేభ్యో దేహబీజాని జజ్ఞిరే॥ 48

తా॥ ఉదకమను, కంచుకమును ధరించి బ్రహ్మము యన్నమునకుఁ గారణమైన పృథ్వీని గల్పించెను. ఈతేజస్సు, ఉదకము, అన్నము, వీటివలన దేహబీజములు పుట్టినవి.

శ్లో॥ జరాయుజాండజోద్భిజ్జాసీతి బీజత్రియం ఖలు,
జీవరూపప్రవేశార్థమై క్షత బ్రహ్మ దేవతాః॥ 49

తా॥ జరాయుజములు, అండజములు, ఉద్భిజ్జములు యనునవిమూఁడుబీజములు, ఇఁక జీవరూపమందుఁ బ్రవేశించుటకుఁ బ్రహ్మ దేవతలనీక్షించెను. (మనసుబోఁగనిపెట్టెను. లేకయాలోచించెను. సంకల్పించెను అనికాని)

శ్లో॥ దృష్ట్వా భూయ ఇహోత్పన్నా స్తేజో౽బన్నాఖ్య దేవతాః,
ఏకైకాం త్రివృతం తాసు కుర్వే దేహాది సృష్టయే॥ 50

తా॥ మరలజూచి యిందు తేజోదేవత యుదక దేవతలను దేవతలు పుట్టినవి. దేహాది సృష్టికొఱకు నొక్కొక్కదాని మూఁడుమూఁడుగాఁ జేర్చి (త్రివృతం) వాటియందుఁ జేతును.

శ్లో॥ తేజస్య బన్నయోరంశావల్పౌ ప్రక్షిప్య మిశ్రణాత్,
తేజస్త్రివృత్కృతం తద్వదన్యయోరపి యోజ్యతాం॥ 51

తా॥ తేజస్సునందుదకాన్నముల భాగములు కొద్దికొద్దిగానుంచి కలిపి తేజస్సును త్రివృతము గాఁజేసెను. అటులేయుదకమును, అన్నమును త్రివృతములఁ జేసెను.

శ్లో॥ తేజో౽బన్నైస్త్రివృద్భూతై రండ జాదివపుష్యయం,
నిర్మాయ జీవరూపేణ ప్రావిశత్తేషు సర్వతః॥ 52

తా॥ త్రివృతములైన తేజో బన్నములచేత నండజాది శరీరములందుఁ జీవరూపమున నతఁడు నిర్మించి, యన్నిఁటిలోను బ్రవేశించెను.

శ్లో॥ అహంకారస్తు చైతన్యసంయుక్తః ప్రాణ ధారణాత్,
జీవఃస్యాత్సర్వ దేహేషు వ్యాప్నోత్యాపాద మస్తకమ్॥ 53

తా॥ చైతన్యముతోఁగూడిన యహంకారము ప్రాణము ధరించుట వలన జీవమై సర్వదేహములందా పాదమస్తకము వ్యాపించెను.

శ్లో॥ సద్వస్తున్యేవమారోప్య సంసారో మాయయాకృతః,
అవిచార కృతారోప నివృత్యర్థం విచార్యతామ్॥ 54

తా॥ ఇట్లు సద్వస్తువునందారోపించి మాయచేత సంసారము చేయఁబడెను. విచారము లేనందువలన చేయఁబడిన యారోపము నివర్తించుటకు విచారముచేయవలెను.

శ్లో॥ త్రివృత్కరణమగ్న్యాదౌ స్పష్టం తావద్విచారిణః.
పరిసిద్ధే తైజసేఽప్యగ్నౌ అబన్నాంశావవస్థితౌ.

తా॥ అగ్ని మొదలగువాటియందు (త్రివృత్కరణము విచారదృష్టికలవానికి స్పష్టమగును. ఎట్లనిన:- తేజస్సంబంధియగు నగ్నియం దుదకాంశము, యన్నాంశమునుగలవు.

శ్లో॥ జ్వాలాయాం రోహితం రూపం బహుళం తత్తు తేజసః,
కించిచ్ఛుక్లమపామేతత్కించిత్కృష్ణం తు భూమిగమ్॥ 56

తా॥ మంటిలో నెఱ్ఱరంగు తేజోరూపము యెక్కువగా నుండును. కొద్దిగాఁదెల్లఁదన ముదకమురూపము కొద్దిగానలుపు భూమిభాగము. (ఇట్లే యన్నిఁటిలో మూఁడుభాగములెఱుంగనగును.

శ్లో॥ రూపత్రయే భూతగతే వివిక్తే భాతికోఽనలః,
కారణవ్యతిరేకేణ వాచైవారభ్యతే వృథా ॥ 57

తా॥ ఈమూఁడురూపములు భూతములందునుండి వేరుగానుండిన నదిభాతికాగ్ని. అదికారణమైనదానికి వేరుగామాటమాత్రము చేతనే వృథాగా నారంభింపఁబడుచున్నది.

శ్లో॥ జగతశ్చాక్షుషస్యేత్థం మిథ్యాత్వం వక్తుమాదితః,
తేజోఽబన్నత్రియస్యాత్రి చాక్షుషస్యోదితా జనిః ॥ 58

తా॥ చాక్షుషమైనజగత్తున కిట్లుగానే మిథ్యాత్వముచెప్పుటకై మొదట తేజోబన్నములమూఁటికిని, చాక్షుషములకు జన్మముచెప్పంబడెను. (చాక్షుషము - కంటికిఁగనఁబడునది.)

శ్లో॥ ఆదిత్యచంద్రవిద్యుత్సు మిథ్యాత్వం వహ్నివన్నయేత్,
గృహీత్వైతావతా వ్యాప్తిం కార్యమిథ్యాత్వమావ్యాతామ్ ॥

తా॥ సూర్యచంద్రులందు, మెరుపునందుమిథ్యాత్వమగ్నియందువలెనే తెలియునది. ఈమాత్రమువ్యాప్తిని (సాహచర్య నియమము) గ్రహిం

చికార్యమిథ్యాత్వమూహించవలెను. [ఏదేదికార్యమో అదియదిమిథ్య. ఎట్లన? - మృత్తుకార్యమైనఘటముపలెనని)

శ్లో॥ తేజోఽబన్నాఖ్యకార్యాణాం మిథ్యాత్వే స్యాత్సదద్వయం,
కారణం సత్యమేషాం తు పూర్వేషాం జ్ఞానినాం మతిః ॥ 60

తా॥ తేజస్సు. అప్పు, అన్నము, రూపమైనకార్యములకు మిథ్యాత్వముకాఁగానే, యద్వయసద్వస్తువగు కారణముసత్యము. అనిపూర్వజ్ఞానులబుద్ధి. అభిప్రాయము.

శ్లో॥ దృశ్యే బాహ్యే భౌతికత్వమస్తు దేహే తు నో తథా ,
ఇతి మూఢమతేర్బుద్ధ్యై దేహే భౌతికతోచ్యతే ॥ 61

తా॥ బాహ్యమైనదృశ్యమందు భౌతికత్వముండుగాక! దేహమందు భౌతికత్వమట్లులేదు; అనెడుమూఢుని బుద్ధినినివారించుటకు దేహమందు భౌతికత్వముచెప్పంబడుచున్నది.

శ్లో॥ యదన్నం పార్థివం భుక్తం తద్ధీమాంసపురీషకైః ,
సూక్ష్మమధ్య స్థూలభాగైర్దేహేఽస్మిన్పరిణమ్యతే ॥ 62

తా॥ పృథివీసంబంధమైన యేయన్నము తినంబడెనో నది, బుద్ధి, మాంసము, మలమురూపమై; సూక్ష్మ, మధ్య స్థూలభాగములుగా నీదేహమందు, బరిణామముపొందుచున్నది. [అన్నమేయాయారూపముల మార్పుచెందెనని భావము.)

శ్లో॥ ప్రాణలోహిత మూత్రాంశైరపాం పరిణతిస్త్రిధా,
వాఙ్మజ్జాస్థివిభేదః స్యాద్ఘృతతైలాది తేజసః ॥ 63

తా॥ ప్రాణము, రక్తము, మూత్రముయీభాగములుగానుదకము మారుచున్నది. వాక్కు, మజ్జ, యెముకయీమూఁడును తేజోరూపములు. నేయి, నూనెకూడ తేజస్సంబంధములే.

శ్లో॥ స్థూలే చమధ్యమే భాగే కారణానుగతిః స్ఫుటా ,
ధీప్రాణవాక్షు సందేహే దధిదృష్టాంతతోఽసుదత్ ॥ 64

తా॥ స్థూలమందును, మధ్యమమందును కారణము ననుసరించియుండుట స్పష్టమగుచున్నది, బుద్ధిప్రాణ వాక్కులు సూక్ష్మము లగుటచేత

నచట సందేహముగలుగవచ్చును. ఆసందేహమునకు (బరిహారము దధి దృష్టాంతము చేపోవుచున్నది.

శ్లో॥ ఘృతే విలీనో దధ్యంశోఽనుగతో భాతి న స్ఫుటః,
తథాపి దధికార్యత్వం విద్యతే సర్వసమ్మతమ్ ॥ 65

తా॥ పెరుగులోనిభాగము నేతిలోనున్నదను విషయము నెవరికిని గనఁబడదు. కాని, పెరుగులోనుండి నేయిపుట్టినందున దధికారణము, నేయికార్యమనునది యందఱు నంగీకరించినదేకదా!

శ్లో॥ తథా మనః ప్రాణవాచాం భవత్వన్నాదికార్యతా,
అతీంద్రియత్వా త్ప్రత్యక్షా కారణానుగతిర్న హి ॥ 66

తా॥ అట్లే కార్యములగు మనస్సునందు, ప్రాణమందు. వాక్కునందును యన్నము మొదలగుకారణముల యనుసరణముకలదు.ఆయనుసరణమింద్రియ గోచరముకానందునఁ బ్రత్యక్షముకాలేదు.

శ్లో॥ నిత్యద్రవ్యంమనోనాన్నకార్యమిత్యాహ తార్కికః,
స ఏషోంగారదృష్టాంతద్వారేణ ప్రతిబోధ్యతే. 67

తా॥ మనస్సునిత్యద్రవ్యముకనుక, నన్నకార్యముకాదని తార్కికుఁడనియెను, అతఁడంగార - నిప్పు] దృష్టాంతమువలన నట్లుకాదని బోధింపఁబడుచున్నాఁడు.

శ్లో॥ యథా ఖద్యోత మాత్రః స్యాదంగారః కాష్ఠసంక్షయే,
కాష్ఠవృత్త్యోజ్వలత్యగ్ని స్తథా విద్యాన్మనోన్నయోః। 68

తా॥ కట్టెలన్నియుఁగాలిపోయిన తరువాత మెరుగుఁడు పురువంతనిప్పున్నపుడు నురలఁగట్టెలుదానికిఁ దోడుచేసిన నగ్నిమండుచున్నదిగదా అట్లే మనస్సునకు అన్నమునకును కార్యకారణభావమున్నది. ఎట్లనిన?

శ్లో॥ త్యక్తేఽన్నే పంచదశసు దినేషు క్షీయతే మనః,
తేన స్మర్తుం న శక్తోభూచ్ఛ్వేతకేతుర్న కించన 69

తా॥ అన్నముతినకుండిన పదిహేనుదినములలోమనస్సు క్షీణించును. అందుచేత శ్వేతకేతువు జ్ఞాపకశక్తిలేనివాఁడయ్యెను,

శ్లో॥ అన్నేన పుష్టే మనసి వేదాన్ సస్మార తత్క్షణాత్,

అన్వయవ్యతిరేకాభ్యాం మనోన్నమయమిష్యతామ్॥ 70

తా॥ మనస్సుయన్నముతోఁ బోషించగానే శ్వేతకేతువు తత్క్షణమందే వేదములను జ్ఞాపకమునకుఁ దెచ్చుకొనెను. అన్వయవ్యతిరేకవ్యాప్తుల వలన మనస్సుయన్నమని యెఱుంగనగును. [అన్నమున్నపుడు మనస్సు వృద్ధినొందెను. అన్వయవ్యాప్తి, అన్నములేనప్పుడు మనస్సుక్షీణించుచున్నది. ఇది వ్యతిరేకవ్యాప్తి)

శ్లో॥ భౌతికత్వేఽఖిలస్యైవం స్థితే భూతాదిరేకతః,
తన్నాస్తి తద్వద్భూతాని నైవ సద్వ్యతిరేకతః॥ 71

తా॥ సమస్తమునిట్లు భౌతికములైయుండగాఁ భూతములకు వ్యతిరేకమైనది. ప్రపంచమునలేదు. అట్లేభూతములుసత్తునువిడిచిలేవు.

శ్లో॥ జగతః కారణం యత్సదద్వైతం తద్విజజ్ఞివాన్,
శ్వేతకేతుస్తావతాస్య జీవత్వం న నివర్తతే. 72

తా॥ సత్తుయద్వైతము జగత్తునకుఁ గారణమని శ్వేతకేతువు తెలిసికొనెను, అంతమాత్రముచేత నతనికి జీవత్వముపోలేదు,

శ్లో॥ స్వస్య బ్రహ్మత్వబోధేన జీవత్వమపగచ్ఛతి,
ఇత్యభిప్రేత్య తం శిష్యం పునః ప్రోత్సాహయత్యసౌ. 73

తా॥ తానుబ్రహ్మమను బోధకలిగిన జీవత్వముపోవును. అనియుద్దేశించి యాశిష్యునిగురువుతిరిగి ప్రోత్సహించుచున్నాఁడు.

శ్లో॥ స్వప్నావసానం జానీహి మమ వ్యాకుర్వతోముఖాత్,
స్వస్య స్వరూపం సత్తత్వం ఇతి సుప్తౌ స్ఫుటం ఖలు॥ 74

తా॥ స్వప్నముయొక్క యంతమును తెలిసికొనుము. నేనుబోధపరచుచున్నాను. తనస్వరూపము సత్తత్వమనిస్ఫుటముగా సుషుప్తిలోఁ దెలియఁబడుచున్నది.

శ్లో॥ యదాసుషుప్తిమాప్నోతి పుమానేతం తదా జనాః,
స్వపితీత్యాహురేతస్య తాత్పర్యం ప్రవిచింత్యతామ్ 75

తా॥ ఎప్పుఁడునరుఁడుసుషుప్తినిబొందునో యతని నపుడుజనులుస్వపితి [నిద్రించుచున్నాఁడు.) అనుచున్నారు దానితాత్పర్యమునువిచారించుఁడు.

శ్లో॥ తిఙ్ఙన్తం పదమజ్ఞానాం సుబంతం తు వివేకినాం ,
స్వాన్నిద్రాణస్య నామైతద్వస్తుతత్త్వావభాసకమ్, 76

తా॥ అజ్ఞానులు "స్వపితి" యనుపదముక్రియ యనుకొందురు, వివేకవంతులు నామవాచకమందురు. "స్వపితి" యనునది నిద్రపోవుచున్నవానినామము. అదివస్తుతత్త్వమును బోధించును.

శ్లో॥ స్వప్నజాగరయోర్జీవః సత్తత్వాద్భిన్నవద్భవేత్,
సుషుప్తౌ సమ్యగేకత్వంయాతి సద్వస్తునా సహ. 77

తా॥ స్వప్నమందు జాగ్రత్తునందు జీవుఁడుసత్తత్వముకంటె వేఱుగా గనంబడును. సుషుప్తిలోనైన సద్వస్తువుతో చక్కఁగానేక మగుచున్నాఁడు.

శ్లో॥ జీవత్వమాత్మనః ప్రాణధారణాన్న స్వభావతః ,
సద్రూపత్వం స్వతస్తత్తు స్ఫుటం స్వపితినామతః ॥ 78

తా॥ ఆత్మకు ప్రాణధారణమువలన జీవత్వమువచ్చినది. కాని, స్వభావమువలనలేదు. స్వయముగాసద్రూపుఁడేతానని"స్వపితి" యనునామముబోధించుచున్నది.

శ్లో॥ స్వమపీతీతి నామ్నోఽస్య నిరుక్తిరవగమ్యతామ్ ,
స్వరూపం వాస్తవం సుప్తౌ ప్రాప్యమిత్యుదితంభవేత్ 79

తా॥ ఈ "స్వపితి" యనుపదమునకు వ్యుత్పత్తిఏమనిన:- "తననుదానుజేరినది" అని. వాస్తవమైన స్వరూపము సుషుప్తియందుఁబొందఁదగినదనుయర్థమును జెప్పుచున్నది.

శ్లో॥ ఉపాధేర్మనసో జాగ్రత్స్వప్నావస్థే హి నాత్మనః,
ఇత్యభిప్రేత్య శకునిదృష్టాంతః ప్రోచ్యతే ధియః. 80

తా॥ జాగ్రత్తు, స్వప్నము యీరెండవస్థలు నుపాధియైనమనస్సునవి కాని, యాత్మవికావు. అనుయభిప్రాయముతోఁ బుద్ధికిపక్షిదృష్టాంతముగాఁ జెప్పఁబడినది,

శ్లో॥ శకునిః సూత్రబద్ధో యఃస గచ్ఛన్వివిధా దిశః,
అలబ్ధ్వాధారమాకాశే బంధనస్థానమావ్రజేత్ ॥ 81

తా॥ త్రాడుతోఁగట్టినపక్షి సర్వదిక్కులనెగిరి యాకాశమందెగురుటకు నాధారములేక మరలబంధనస్థానము జేరును.

శ్లో॥ సత్త్వే మాయయా బద్ధం మనో జాగరణం వ్రజేత్ ,
అలబ్ధ్వా తత్ర విశ్రాంతిం సత్త్వే లీయతే పునః ॥ 82

తా॥ సదూపతత్త్వమందు మాయతోఁగట్టఁబడిన మనస్సుజాగరణమునుబొందును. ఆజాగరణమందు విశ్రాంతిని బొందక మరల సత్తత్వమందు లయించుచున్నది.

శ్లో॥ ఆత్మచ్ఛాయాపి మనసా సదాఽగచ్ఛతి గచ్ఛతి,
గత్యాగతీ తు సంసారః స చ స్వాత్మని కల్పితః॥ 83

తా॥ ఆత్మయొక్క ఛాయకూడ మనస్సుతోఁ గలిసిపోవుచు వచ్చుచుండును. ఆరాకపోకలే యాత్మకు సంసారము. సంసారమాత్మయందు కల్పింపఁబడినది.

శ్లో॥ మనోలయేఽనుపాధిఃస నాత్మా సంసారవర్జితః,
స్వేన వాస్తవరూపేణ సుషుప్తావ వతిష్ఠతే॥ 84

తా॥ మనస్సులయమగుచుండఁగా నుపాధిలేనిదై యాత్మసంసారములేనిదగును. వాస్తవస్వరూపముతో సుషుప్తియందుండును.

శ్లో॥ చిచ్ఛాయా చ వపుః స్థూలమింద్రియాణ్యాత్మబోధనే,
ద్వారాణీత్యాహ మంత్రోయం రూపంరూపమితి స్ఫుటమ్ ॥ 85

తా॥ చిత్తుయొక్కఛాయయు, స్థూలశరీరమును, యింద్రియములును యాత్మబోధకమార్గములని "రూపంరూపంప్రతిరూపం" అనెడుమంత్రము చెప్పుచున్నది. ఈశ్లోకమందు రాఁబడినమంత్రము:- "రూపగ్ంరూపం ప్రతిరూపో బభూవ తదస్యరూపం ప్రతిచక్షణాయ ఇంద్రోమాయాభిః పురురూప ఈయతేయుక్తాహ్యస్య హరయశ్శతాదశ" అనునది. ఈమంత్రార్థమే పైశ్లోకదిగువశ్లోకముయొక్కయుభావము.

శ్లో॥ దేహే దేహేప్రతిచ్ఛాయారూపోఽభూత్స్వాత్మబుద్ధయే ,
మాయాభిరింద్రో బహుధా దేహాఽభూత్స్వాత్మబుద్ధయే ॥

తా॥ స్వాత్మయనెడు బుద్ధికలుగుటకొఱకుఁ బ్రతిదేహమందును ప్రతి

బింబరూపమయ్యెను. మాయలతో నింద్రుఁడు, యనఁగా నిచట బ్రహ్మ మేబహువిధములయి స్వాత్మబుద్ధికొఱకు దేహరూపమునుబొందెను.

శ్లో॥ ఇంద్రియాశ్వాస్తేనయుక్తాః తచ్చ స్వాత్మావబుద్ధయే ,
ఛాయామాశ్రిత్య తత్రాత్మా బోధితః సుప్తివర్ణనాత్ ॥ 87

తా॥ ఆదేహముతో నింద్రియములనెడు గుఱ్ఱములు కూడియున్నవి. అది స్వాత్మజ్ఞానముకొఱకు ఛాయనాశ్రయించి యచట నాత్మస్వప్న వర్ణనమువలన బోధింపఁబడినది.

శ్లో॥ అశనాయాపిపాసోక్త్యా దేహమాశ్రిత్య బోధ్యతే ,
అశనాయాపిపాసాఖ్యా ద్వయంస్వపితినామవత్ ॥ 88

తా॥ అశనాయా - ఆకలి, పిపాస - దాహము అనుమాటలుచేత దేహమునాశ్రయించి బోధింపఁబడుచున్నది. "అశనాయ, పిపాస," అను రెండును "స్వపితి" పదమువలెనే తెలియనగును.

శ్లో॥ అశనాయా జనైః ప్రోక్తా క్షుధా వస్తువివేకిభిః ,
నయత్యశితమిత్యేవమప్సు నిర్వచనం భవేత్ ॥ 89

తా॥ సామాన్యజనులు "అశనాయ" యందురు. వస్తువివేకముకల వారు క్షుధయందురు. అశనాయ, పదమునకునిర్వచనము:- వ్యుత్పత్త్య మిట్లుగలదు. "అశితము - తినఁబడినదానిని, అప్సు - ఉదకములందు, యతి - కూర్చుచున్నది." అని నిర్వచనము.

శ్లో॥ పీతా ఆపోఽశనం భుక్తం ద్రవీకృత్యనయన్త్యతః ,
అశనాయేతిశబ్దోక్తా విణ్మాంసోత్పత్తిరన్నతః ॥ 90

తా॥ తినఁబడినయన్నమును దాగినయుదకములు ద్రవముగాఁజేసి కొనిపోవుచున్నవి. అందుచేత అశనాయ యనుపదముతోఁజెప్పఁబడె . అన్నమునుండియే మలము మాంసము పుట్టుచున్నవి.

శ్లో॥ విణ్మాంసహేతురన్నం య దేతస్యోత్పాదకం జలం ,
జలస్యోత్పాదకం తేజః తస్య చోత్పాదకం చ సత్ ॥ 91

తా ॥ఏయన్నము మలమును మాంసమును బుట్టించుచున్నదియో దానినిజలముపుట్టించినది. ఆజలమును తేజస్సుపుట్టించెను. ఆతేజస్సు సత్తునుండిపుట్టినది.

శ్లో॥ అనుమాయాత్ర కార్యేణ జ్ఞేయం తత్కారణం పరం,
సన్మూల కారణం జ్ఞేయం స్యాద్విశ్వాసోఽనుమానతః ॥ 92

తా॥ కార్యముచేత నిట్లుకారణమును యూహించిపరమైన యాకారణమును దెలియవలెను. (ఇన్నిటికి) మూలకారణము తెలియవలెను. అనుమానప్రమాణమువలన విశ్వాసముకలుగును. (ఆయాహేతువులం బట్టి యిదియిట్లయ్యెనని సరిగాయోజించుట యనుమానప్రమాణమనఁబడుచున్నది.)

శ్లో॥ పురీషాద్యన్నకార్యం స్యాత్ సత్యేవాన్నస్య సత్వతః,
సత్యామేవ యథాకుంభోమృది దృష్టోనచాన్యథా 93

సత్పదార్థమఁదేయన్నమున్నది. ఆయన్నముకార్యముపురీషాదులైయున్నవి. మృత్తుయుండగనే ఘటముకనబడుచున్నది. మృత్తులేకుండ ఘటము కనుబడుటలేదు. కనుకసర్వకారణమైన సత్తుతోనే యన్నికార్యములుండును. సత్తునువిడచిలేవని యెఱుంగనగును.

శ్లో॥ వ్రీహ్యాద్యన్నం సతీష్వేవ దృష్టమప్సున చాన్యథా,
ఆపశ్చ స్వేదరూపాః స్యుః సత్యేవోష్ణేహి తేజసి॥ 94

తా॥ ధాన్యాదిరూపమైన యన్నము సద్రూపములైన యుదకములందేకనఁబడుచున్నది. సద్రూపమై యుష్ణమైనతేజస్సునందే స్వేద(చెమట రూపముగా నుదకములుకలవు.

శ్లో॥ తేజశ్చ భావరూపత్వాత్సంభవేన్న సతా వినా,
సతస్తూత్పత్తిరాహిత్యాన్నాన్వేష్యం కారణాంతరమ్ ॥ 65

తా॥ తేజస్సుభావ పదార్థమగుటచేత సత్తునువినాగానుండదు. సత్తునకుత్పత్తిలేనందున దానికిఁగారణమింకొకటి వెదుక నవసరములేదు.

శ్లో॥ సన్మూలాః సకలా దేహా ఇదానీం చ సతి స్థితాః,
అంతే సత్యేవ లీయంతే విద్యాత్సత్తత్వ మద్వయమ్ ॥ 96

తా॥ సకలదేహములు సత్తునుండి కలిగినవి. ఇపుడును సత్తునందే కలవు. అంతమందు సత్తునందే లయమగుచున్నవి. కనుకసత్తుతత్వమద్వయమని యెఱుంగనగును.

శ్లో॥ యథా భూతాతిరేకేణ భౌతికం నైవ విద్యతే,
భూతాని చ సతోఽన్యాని తథా నేత్యుపపాదితమ్॥ 97

తా॥ భూతములు వినాగాభౌతిక వస్తువులులేనట్లు సత్తువినాగాభూతములునులేవు. అని యివిధముగాఁ జెప్పియుండెను.

శ్లో॥ అశనాయాముఖేనేత్థం సత్త్వే ధీః ప్రవేశితా,
పిపాసాముఖతోఽప్యస్మిన్సతి ధీర వతార్యతే॥ 98

తా॥ ఇట్లు, అశనాయా-ఆకలిద్వారా సత్త్వమందుఁబుద్ధి ప్రవేశపెట్టఁబడెను. ఇఁక, పిపాసా-దాహము (లేకదప్పి) ద్వారాసత్తునందుబుద్ధి ప్రవేశపెట్టఁబడుచున్నయది.

శ్లో॥ ఉదన్యేతి పిపాసాయాః పర్యాయ స్తం వివేకినః,
ఉదకం నయతీత్యేవం తేజస్యేవం ప్రయుంజతే॥ 99

తా॥ ఉదన్యా, యనుపదమునకు పిపాసయనుపదము పర్యాయపదము (ఒకేయర్థమును జెప్పుపదములు పర్యాయపదములనఁ బడును) వివేకము కలవారు ఉదన్యా, పదమునకు ఉదకమునుగూర్చును, అని నిర్వచనము చెప్పుచుఁ తేజస్సుదాని కర్థమందురు. (తేజస్సునందున్న యుష్ణత యుదకమును గూర్చునని తాత్పర్యము.

శ్లో॥ పీతం జలం శరీరస్థం తేజసా జీర్యతే తతః,
మూత్రం రక్తం చ నిష్పన్నం ద్రవత్వాజ్జలజే ఉభే॥ 100

తా॥ త్రాగిననీరు శరీరముననుండి తేజస్సుచేతనే జీర్ణమగును. దానివలన మూత్రమురక్తము పుట్టుచున్నవి. ఈరెండునుద్రవపదార్థములై నందున జలమువలననే పుట్టినవగును.

శ్లో॥ తాభ్యామాపోఽనుమీయంతే తాభిస్తేజస్తతస్తు సత్,
వ్యాప్తిం గృహీత్వా సర్వత్ర యోజనా యోదితం పునః॥ 101

తా॥ మూత్రరక్తములవలన నుదకము యనుమేయింపఁబడుచున్నది. ఆయుదకములవలన సత్తునూహించవలెను. (కార్యములు రక్తమూత్రములు, దానికారణముదకము. ఉదకముకార్యము. దానికారణము తేజస్సు. తేజస్సుకార్యము; దానికారణముసత్తు.) ఇట్లు కార్యకారణసాహచర్యములవలన సర్వత్ర యోజనఁజేయుటకుమరలఁప్రక్రియ చెప్పఁబడినది

శ్లో॥ దేహే యేఽవయవాః సంతి పదార్థాః సంతి తే బహిః,
తేషు సర్వేషు సన్మాత్ర రూపత్వ మవ ధార్యతామ్ ॥ 102

తా॥ దేహమందే యవయవములు కలవో యేపదార్థము లోకమందు బయటనుగలవు. వాటియన్నిఁటి యందును సద్రూపమున్నదని తెలియనగును.

శ్లో॥ భౌతికత్వం పురా ప్రోక్తం తదుక్తం దేహబాహ్యయోః
ఇంద్రియ ద్వారతో బోద్ధుం ప్రోచ్యతే మరణక్రమః॥ 103

తా॥ పూర్వమందుఁ జెప్పిన భౌతికత్వమే మరల దేహమందును బాహ్యమందును జెప్పంబడెను. ఆభౌతికత్వ మింద్రియములద్వారా తెలియుటకై మరణక్రమము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ మ్రియమాణస్య వాగాది వృత్తిర్మనసి లీయతే,
మనోవృత్తేర్లయః ప్రాణే ప్రాణవృత్తేస్తు తేజసి॥ 104

తా॥ చచ్చిపోవుచున్నవానివాగాదివృత్తులు మనస్సున లయమగును మనోవృత్తి ప్రాణమందు, ప్రాణము తేజస్సునందును లయమగుచున్నది.

శ్లో॥ శ్వాసస్యోపరతావుష్ణం స్పృష్ట్వా జీవననిశ్చయం,
కుర్వంత్యుష్ణం తు తత్తేజః సద్వస్తుని విలీయతే॥ 105

తా॥ శ్వాసక్షీణించినపుడు శరీరమందు వేఁడినిచూచి బ్రతికియున్నాడని నిశ్చయింతురు. ఆవేడియే తేజస్సు ఆతేజస్సు సద్వస్తువునందు లయమగుచున్నది.

శ్లో॥ ఛాయాదేహేంద్రియద్వారైః పదార్థో యోఽత్ర బోధితః,
స ఏవ సర్వజగతోఽణిమా వస్త్వంతరం న తు॥ 106

తా॥ ఆత్మఛాయ, దేహము, యింద్రియములు, వీటిద్వారా యేపదార్థము బోధింపఁబడెనో యాపదార్థము సర్వజగత్తునకును సూక్ష్మము. ఇంకొకటిలేదు.

శ్లో॥ స్థూలత్వాణుత్వరూపాభ్యాం వస్త్వేకం భాసతే ద్విధా,
స్థూలమింద్రియ గమ్యత్వాన్నామరూపాత్మకం జగత్ ॥ 107

తా॥ స్థూలమని, అణువని, ఒకవస్తువే రెండువిధములు గనంబడుచు

స్నది ఇంద్రియములకుఁ గోచరించినవెల్ల స్థూలము. స్థూలము నామ రూపములతోఁగూడిన జగత్తు.

శ్లో॥ సదద్వైతం భవేత్సూక్ష్మం ఇంద్రియాపిపయత్వగః,
ఏతదాత్మకతైవాస్య స్థూలస్యేతిహ యుజ్యతే॥ 108

తా॥ సద్రూపమైన యద్వైతము సూక్ష్మము. ఇంద్రియములకు గోచరముగాదు. కనుక నీస్థూలమంతయు నాసూక్ష్మసత్స్వరూపముతోఁ గూడినదె యని యూహింప నగును.

శ్లో॥ అణుత్వం వస్తునః ప్రోక్తం యత్తత్సత్యమనాదినా,
స్థూలత్వం మాయయా క్లప్తం జ్ఞానేనైతస్య బాధనాత్॥ 109

తా॥ ఏవస్తువు యణువని చెప్పంబడునో యదిసత్యము. అనాదియైనది గనుక మాయచేత స్థూలత్వము కల్పింపఁబడెను. అదిజ్ఞానము వలనఁ బాధింపఁబడినందున.

శ్లో॥ అబాధ్యో యఃస ఏవాత్మా సర్వస్య స తు కల్పితః,
శ్వేతకేతో యదద్వైతం తదసి త్వం సనాతనం 110

తా॥ బాధింపఁబడనిదేదో యదేయాత్మ. సర్వముననున్న కల్పితమైనది యాత్మకానేరదు. ఓ శ్వేతకేతూ! ఏదియద్వైతము అది నీవు యనున్నావు. మానవుఁడవుకావు. (బుద్ధి, మనస్సు, ఇంద్రియములు, శరీరము, ఇత్యాది సర్వము బాధ్యము. అదే మానవుఁడు. అబాధ్యమైన యాత్మయే నీవని తాత్పర్యము)

శ్లో॥ చిచ్ఛాయావానహంకారో జీవ ఏవేహ సర్వదా,
త్వం తు సాక్ష్యేవ తస్యాతః సదసిత్వం సచేతనః॥ 111

తా॥ చిచ్ఛాయను గలిసిన యహంకారము నాలుగువిధములను జీవుచున్నది. నీవుదానికి సాక్షివే. కనుక నీవుసత్తువు. తదితరముగావు.

శ్లో॥ భిన్నో౽భూద్ధృదయగ్రంథిః శ్వేతకేతో త్వవేదనాత్,
ధీదోషం సంశయం మాం ష్టం ఛిన్నాభూద్విద్యయా తవ॥ 112

తా॥ శ్వేతకేతువుయొక్క హృదయగ్రంథి ... ...

శో) భేదించినను, బుద్ధిదోషమగు సంశయమును దుడిచివేయుటకు మరలఁజెప్పుమని పల్కెను.

శ్లో॥ సతా సంపద్యతే జీవః సుషుప్తా విత్యుదీరితం,
తథా చేత్సతి సంపన్నోఽహమిత్యస్య కుతో నధీః॥ 113

తా॥ సత్పదార్థముతో జీవుఁడు సుషుప్తిలోఁ గలిసిపోవునని చెప్పఁబడెను. అట్లైనచో, నేనుసత్తుతోఁగలిసితిని, అనిదానికిబుద్ధియేలకలుగ లేదు?

శ్లో॥ నానావృక్షరసైక్యేన సంపన్నే మధుని స్థితః,
న బుధ్యతే రసోఽస్మీతి తథా సర్వలయాన్నధీః॥ 114

తా॥ అనేకజాతుల వృక్షములలోనుండి తేనెను దెచ్చిపెట్టిన పట్టులో నిరసము ఫలానాదీ ఈరసమని విభజనగాఁదెలియ శక్యముకాదు. (ఎట్టులనిన, సర్వరసములేక రసమై యేక రూపమునలయమై యున్నందుననని తా॥) అట్లే సర్వమును యాత్మయందు లయమై యేకరూప మైనందున బుద్ధికిదినాది యనిగోచరించ లేదు.

శ్లో॥ జీవోపాధిలయేఽప్యత్ర తద్బీజస్యా వశేషతః,
తదుపాధిక ఏవాస్మిన్ దేహేఽన్యేద్యుః ప్రబుధ్యతే॥ 115

తా॥ జీవోపాధిలయమైనప్పటికిని దేహమందుపాధిబీజములుండి పోయినందున నాయుపాధితోఁగూడిన దేహమందు మరునాఁడు తెలియఁబడుచున్నది.

శ్లో॥ చిత్తైకాగ్ర్యాయ తచ్ఛంకా పరిహార్యా తు వస్తుషు,
పూర్వోక్తమేవ తద్బోద్ధుం తదేవాహ పునర్గురుః॥ 116

తా॥ మనస్సుయొక్క యేకాగ్రత కలుగుటకై వస్తువులయందాసంశయము పరిహరింపఁదగినది. పూర్వముచెప్పిన "తత్త్వమసి" యనునది బోధపడుటకుఁ గురువుమరల చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ప్రాజ్ఞంమన్యతయా తత్త్వమవిశ్వస్య స్వశంకయా,
పునః పునరపృచ్ఛత్తం ప్రత్యాహాసౌ పునఃపునః॥ 117

తా॥ నేను తెలిసినవాఁడనను గర్వముతోఁ దత్త్వమును విశ్వసింపక సంశయముతో మరలమరల నడిగెను. గురువుమరలమరలఁజెప్పెను.

శ్లో॥ సుషుప్తౌ బుద్ధ్యభావేఽపి పునర్జాగరణేఽస్తి ధీః,
ఆగచ్ఛం సత ఇత్యేవం తదా కస్మాన్న వేత్త్యసౌ॥ 118

తా॥ సుషుప్తిలోఁబుద్ధిలేకున్నను జాగరణ మందుగలదు. నేను సత్తు నుండి వచ్చినాను. అని జాగ్రదవస్థలోనేల యీబుద్ధి తెలిసికో లేకున్నది?

శ్లో॥ సుప్తౌ సద్రూపమజ్ఞాత్వా సదైక్యం ప్రాప్తవాంస్తతః,
సతో నాగమనం స్మార్య మహో మస్మరణం యథా॥ 119

తా॥ సుషుప్తిలో సద్రూపము నెఱుంగక సత్తుతోనీజీవుఁడైక్యమును బొందెను. (బుద్ధియపుడులేనందున యెఱుకలేదని తా॥) అందువలన సత్తు నుండితానువచ్చినట్లుస్మరణలేదు. (ఇందుకుదృష్టాంతము) ఉదకములకుస్మరణములేనట్లు.

శ్లో॥ గంగాజలం ప్రవిశ్యాబ్ధౌ మేఘేనాకృష్య సిచ్యతే,
నాజ్ఞాతత్వాత్స్మృతి స్తత్ర తద్వదత్ర స్మృతిర్నహి॥ 120

తా॥ మేఘుఁడు గంగాజలము నాకర్షించి సముద్రములో వర్షించును. అపుఁడా జలమునకాసంగతి తెలియనందున "నేను గంగానదిలోని దానిని సముద్రములోపడినాను" అను స్మృతిదానికిలేదు. (అచేతనమునకు బుద్ధిలేనందున సనితా॥) అట్లేయిచట జీవునకును బుద్ధిలేనందున స్మృతి కలుగలేదు.

శ్లో॥ వ్యాఘ్రాదిః సుప్త ఏవాత్ర బుధ్యతే వాసనావశాత్,
న నష్టా వాసనేత్యేవం వివక్షితో్యచ్యతే పునః॥ 121

తా॥ వ్యాఘ్రాది క్రూరజంతువులు నిద్రపోవుచు, నిద్రలోనే వాసనలవలననే బహిర్విషయములను దెలిసికొనుచున్నవి. కనుక సుషుప్తిలో వాసన నశించలేదని యిటులనాలోచించి మరలఁజెప్పఁబడుచున్నది.

శ్లో॥ జీవస్య నశ్వరస్యైక్యం ననిత్యేన సతేతి చేత్,
జీవో ననశ్యతి క్వాపీత్యేవం వృక్షపదీక్ష్యతామ్॥ 122

తా॥ నాశముకలజీవునకు నిత్యమగు సత్పదార్థముతో నైక్యమెట్లుసంభవించునను యాక్షేపమునకు సమాధానమెట్లనఁగా— జీవుఁడు నశించడనునది వృక్షము (నశింపదన్న) వంటి దని తెలియవలెను. [ఈముందు

శ్లోకమునఁ దెలియవచ్చును.)

శ్లో॥ శాఖాం వృక్షే జీనపూర్ణే జీవ స్త్యజతి యాచు సా,
శుష్యేన్నాన్యా తథా జీవేఽపగతే మ్రియతే వపుః॥ 123

తా॥ జీవునితో నిండియున్న వృక్షమందుఁ జీవుఁడేకొమ్మను విడచునో యాకొమ్మయే యెండిపోవును. మఱొకకొమ్మ యెండదు. అట్లేజీవుఁడు తొలఁగిన శరీరము మరణ మొందును.

శ్లో॥ నామరూపయుతం స్థూలం తద్ధీనాత్సదణోః కథం.
ఉత్పన్నమితి చేద్బీజాద్వటవృక్ష వదీక్ష్యతామ్ ॥ 124

తా॥ నామరూపములుగల స్థూలపదార్థము నామరూపములు లేని సూక్ష్మపదార్థమునుండి యెట్లుపుట్టెననిన, (సూక్ష్మ) వటబీజమునుండి (స్థూల) వటవృక్షముపుట్టె నటులని యెఱుంగవలెను.

శ్లో॥ న్యాయాగమాభ్యాం సిద్ధం చ శ్రద్ధాహీనః పరాఙ్ముఖః.
నబుధ్యతే శ్వేతకేతో శ్రద్ధస్వాంతర్ముఖో భవ॥ 125

తా॥ అంతర్ముఖుఁడుఁగాని వానికి న్యాయమువలనను, ఆగమము వలననుసిద్ధించిన వస్తువు తెలియఁబడదు. కనుకనో శ్వేతకేతూ! శ్రద్ధకలిగి యుండుము. అంతర్ముఖుఁడవు కమ్ము.

శ్లో॥ తత్సర్వత్ర స్థితం కస్మాన్న సర్వే విదురీదృశం,
ముముక్షుస్తు కథం వేత్తీత్యత్ర దృష్టాంత ఉచ్యతే॥ 126

తా॥ అంతటనున్నదైనదాని నందఱును యెఱుంగరేల? అట్టియెవ్వరు నెఱుంగని దానినిమోక్షము కోరువారు మాత్రమెట్లెఱుంగుదురు? అను యాక్షేపమునకుఁ దృష్టాంతముతో సమాధానము చెప్పఁబడు చున్నది.

శ్లో॥ లవణస్య ఘనంనీరే విలీనం నైతి నత్వచా,
జిహ్వాయా వేత్తి తద్వత్సదుపాయో నైవ బుధ్యతే॥ 127

తా॥ ఉప్పుగడ్డనీటిలోఁగలిసిపోయిన దానిని చర్మముతోఁ దెలిసికొనలేరు. నాలుకతోఁ దెలిసికొందురు. అట్లేసద్వస్తువు యుపాయముతోనే తెలియనగును.

శ్లో॥ సతి సర్వేంద్రియాగమ్యే క ఉపాయః సఉచ్యతే,

ఉపాయ ఉపదేశోఽత్ర భవేద్గంధారమార్గవత్॥ 128

తా॥ సకలేంద్రియములకుఁ దెలియఁబడని సద్వస్తువు విషయమైనదే యుపాయముకలవో చెప్పఁబడుచున్నది. ఉపదేశమే యీవిషయమునను పాయము. గంధారదేశము దారినలెనే (ఇదిముందు శ్లోకమునవివరింపఁబడును.)

*శ్లో॥ గంధారాద్వ్యనే నీతస్తస్కరైర్బద్ధనేత్రకః,
తస్య బంధం విముచ్యాత్రి కృపాలుర్మార్గమాదిశత్॥ 129.

తా॥ కన్నులుకట్టి దొంగలొక గంధారదేశస్థుని యడవిలోనికిఁగొనిపోయి (దోచుకొని)విడిచెనఁట! (తనదేశమునకుఁబోవుదారి తెలియకపరితపించునతనికి) దయాళుఁడైన యింకొకబాటసారి యతనికన్నులబంధమువిప్పి గంధారదేశమునకిది దారియనియుపదేశించెనఁట,

* ఇందలి దొంగలు కామాదివికారములగు శత్రువులనియుఁ గంధారదేశము గృహస్థధర్మమనియు, నడవి సంసారమనియు, బాటసారి గురువనియుఁ గమనింపవలయును, అనఁగాఁగంధారదేశమను గృహస్థధర్మమునందుండిన నొకని కామాదివికారములను దొంగలు జ్ఞాననేత్రమును మూయునటులఁబంధించి, సంసారమను చిట్టడవియందుఁ బడవైవగా ముక్తి సోపానమధిరోహింపఁ గుతూహలుఁడై త్రోవ తెలియక దిక్కులు చూచుచునల్లాడుచున్ననాతనికిగురువుయను బాటసారి"అహంబ్రహ్మాస్మి" తత్వమసి, యను వేదాంతప్రవచనముల ద్వారామార్గమును జూపెను సాధురీతియైన నిష్కామమార్గముద్వారా గమ్యస్థానమునునాతఁడు బొందె, ననియిందలి గంభీరార్థము.

శ్లో॥ తేనాదిష్టమవిస్మృత్య ధీమాన్గంధార మాప్తవాన్,
అవిద్యయావృతం తత్త్వం వేత్త్యేవముపదేశతః॥ 130

తా॥ అతఁడు చెప్పినదారిని మరువకబుద్ధిమంతుఁడు గంధారదేశమునుబొందెను. అజ్ఞేయవిద్యచేత నావరింపఁబడిన తత్త్వమును యుపదేశమువలనఁముముక్షువు దెలిసికొనుచున్నాఁడు.

శ్లో॥ అశ్లేషనాశౌ విదుషః సంచితాగామికర్మణోః,
ప్రారబ్ధే భోగసంక్షీణే ముచ్యతే సతు జాయతే॥ 131

శ్లో॥ అతస్కరః సత్యసంధో నదగ్ధో ముచ్యతే చ తైః,
అజ్ఞాన్యనృతసంధో౽త్ర సత్యా సంధస్తు తత్వవిత్॥ 136

తా॥ దొంగకానివాఁడు నిజముచెప్పినందున కాలడు. భటులువానిని వదలివేయుదు. ప్రకృతమునజ్ఞాని యనసత్యము నాశ్రయించువాఁడు జ్ఞాని సత్యము నవలంబించినవాఁడు.

శ్లో॥ మర్త్యోఽహమితి సంధాయ మ్రియతే జాయతే చసః,
బ్రహ్మాహమితి సంధాయ ముచ్యతే నచ జాయతే॥ 137

తా॥ నేను మర్త్యుఁడనని భావించియజ్ఞాని చచ్చును. పుట్టును నేనుబ్రహ్మమును యని తెలిసిజ్ఞాని ముక్తినొందును. మరలపుట్టడు.

శ్లో॥ బుద్ధిదోషం సమాధాతుం దృష్టాంతాస్సైన్త్వనాత్రి కిం,
త్వం స దేవేత్యభిప్రేత్య నవకృత్వ ఉపాదిశత్॥ 138

తా॥ బుద్ధిదోషమును తొలగించుటకు దృష్టాంతములు కలవు. వాటితో నీకేమిప్రయోజనము? నీవు సద్వస్తువవు. అని యుద్దేశించి తొమ్మిది మారులు యుపదేశించెను.

శ్లో॥ భిన్నగ్రంధిః శ్వేతకేతుః మననాచ్ఛిన్నసంశయః,
సదద్వైతం స్వమాత్మానం విశేషేణావ బుద్ధవాన్॥ 149

తా॥ సంశయములు విడిచినవాఁడై శ్వేతకేతు బంధము విడినవాఁడగుచుఁదాను యద్వితీయమైన సద్వస్తువని విశేషముగాఁ దెలిసికొనెను.

శ్లో॥ శ్వేతకేతోర్బ్రహ్మవిద్యావ్యాఖ్యాతా స్ఫుటమేతయా,
తుష్టోస్మాననుగృహ్ణాతు విద్యాతీర్థమహేశ్వరః॥ 140

ఇతి శ్రీవిద్యారణ్యమునికృతే అనుభూతిప్రకాశే ఛాందోగ్యోపనిషది శ్వేతకేతు విద్యాప్రకాశో నామతృతీయోధ్యాయః.

ఈయుపనిషత్తుచేత శ్వేతకేతువునకు బ్రహ్మవిద్యవ్యాఖ్యానింపఁబడెను.

శ్రీవిద్యాతీర్థమహేశ్వరు సంతుష్టుఁడై మమ్మనుగ్రహించుఁగాక

ఇట్లు శ్రీవిద్యారణ్యముని రచియించిన యనుభూతిప్రకాశమందు ఛాందోగ్యోపనిషత్తునందు శ్వేతకేతువిద్యాప్రకాశముననుఁ బంకుపల్లెము ల్లయ్యశాస్త్రి కృతాంధ్రాను వాదము.

—* తృతీయప్రకరణము సమాప్తము. *—

* ఓమ్ *

అనుభూతి ప్రకాశము.

చతుర్థోధ్యాయము.

శ్లో॥ సనత్కుమారశ్ఛాందోగ్యే నారదాయోపదిష్టవాన్ ।
విద్యామేతాం ప్రవక్ష్యేఽత్ర సర్వశోకనివృత్తయే॥

తా॥ ఛాందోగ్యోపనిషత్తునందు సనత్కుమారుఁడు నారదునకునీవిద్యనుపదేశించెను. సర్వదుఃఖశాంతికై ఆయీవిద్యను నేనుచెప్పెదను.

శ్లో॥ పురాణపంచమాన్వేదాన్ శాస్త్రాణి వివిధాని చ ।
జ్ఞాత్వాప్యనాత్మవిత్త్వేన నారదః శోకమాప్తవాన్.

తా॥ నాలుగువేదములు, పురాణములు, సకలశాస్త్రములును తెలిసికూడ నారదుఁడు యాత్మజ్ఞానము తనకుగలుగలేదని దుఃఖమును బొందెను.

శ్లో॥ వేదాభ్యాసాత్పురా తాపత్రయమాత్రేణ శోకితా ।
పశ్చాత్త్వభ్యాసవిస్మారభంగగర్వైశ్చ శోకితా 3

తా॥ వేదములు నేర్వకముందుయధ్యాత్మికాదిమూఁడుదుఃఖములేయుండెను. నేర్చినతర్వాతనో వాటినభ్యసించు దుఃఖము, మరచిపోవుదుఃఖము తనకన్ననధికునిచే భంగముకలుగునని దుఃఖము బాగుగవచ్చునన్న గర్వముకలిగిన దుఃఖమును అధికములైనవి.

శ్లో॥శోకం తరత్యాత్మవేదీత్య భిజ్ఞేభ్యః శ్రుతం వచః ।
శోకపారం నయేత్యుక్త్వా నారదో గురుమాప్తవాన్ ౪

తా॥ ఆత్మజ్ఞాని దుఃఖమును బొందఁడను పెద్దలమాటనువిని దుఃఖమునుండి దాటింపుము. అని నారదుఁడు గురువైన సనత్కుమారుని యాశ్రయించెను.

శ్లో॥ బహుగ్రంథాభ్యాసతస్తే మహతీ శబ్దవాసనా ।
నామబ్రహ్మేత్యుపాస్స్వేత ఇతి ప్రోవాచ తం గురుః॥ ౫

తా॥ అనేకగ్రంథములభ్యసించినందున నీకుశబ్దవాసన యెక్కువగాఁగలదు కనుకనామము బ్రహ్మమని యుపాసనచేయుము అని సనత్కుమారుఁడు నారదునకుఁజెప్పెను.

శ్లో॥ స్వశబ్దవాసనాం త్యక్త్వా ప్రాప్స్యసి బ్రహ్మవాసనాం।
పశ్చాద్బ్రహ్మణ ఆత్మత్వం వక్ష్యామీతి గురోస్మృతిః ౬

తా॥ (అదివరకు) తనకున్నశబ్దవాసనను విడిచి బ్రహ్మవాసనను పొందెదవు తరువాత బ్రహ్మమాత్మయను విషయము చెప్పెదనని గురునియుద్దేశము.

శ్లో॥ బ్రహ్మదృష్ట్యా నామమాత్రధ్యానాన్నాస్తిశోకితా॥
ఇత్యభిప్రేత్య నామ్నోఽస్మాదధికం పృష్టవానసౌ ౭

తా॥ నామమాత్రమును బ్రహ్మముగా ధ్యానించి దుఃఖముబోలేదని నారదుఁడు తెలిసికొని యీనామముకంటె నధికమేదో చెప్పుఁడని గురువునడిగెను.

శ్లో॥ వాఙ్నామ్నః కారణత్వేనాధికేతి బ్రహ్మదర్శనం
వాచి ప్రాహ గురుః శిష్యః పూర్వవత్పృష్టవాన్పునః ౮

తా॥ నామమునకు వాక్కు కారణమగుటచేత వాక్కునందు బ్రహ్మదృష్టినుంచి యుపాసించుమని గురువుచెప్పెను. శిష్యుఁడట్లుయుపాసించి పూర్వమువలెనే తనదుఃఖమును గురువునకుఁజెప్పెను.

శ్లో॥ ఆప్రాణమిత ఆరభ్య పూర్వస్మాదుత్తరాధికే
ప్రవర్తతే శిష్యగుర్వోః ప్రశ్నోత్తరపరంపరా ౯

తా॥ ఇట్లు వాక్కు మొదలు ప్రాణము వరకును మొదటిదానికంటె తరువాతిది యధికమనుచు, ప్రశ్నము యుత్తరమును మరలమరల గురుశిష్యులకుఁ బ్రవర్తించెను.

శ్లో॥ ఇచ్ఛాత్మకం మనో వాచోఽధికం తత్కారణత్వతః
సత్యామేవ వివక్షాయాం వక్తుమారభతే పుమాన్ ౧౦

తా॥ ఇచ్ఛారూపమైనమనస్సు వాక్కుకంటెనధికము ఏమనిన వాక్కునకు మనస్సు కారణముగనుక (కారణమెట్లనిన) మాటలాడెదనన్న యిచ్ఛకలిగినతరువాతనే యెవరైనమాటలాడఁబ్రారంభింతురు,

శ్లో॥ సంకల్ప్యేదం సమ్యగితి తదిచ్ఛతి పుమాంస్తతః
సంకల్పో హేతురిచ్ఛాయాశ్చిత్తం సంకల్పకారణమ్ ౧౧

తా॥ ఇదిమంచిదని సంకల్పించుకొనియే దానినిచ్ఛయించును పురుషుఁడు. కనుక నిచ్ఛకు సంకల్పము కారణము. సంకల్పమునకు చిత్తము కారణము.

శ్లో॥ విక్షిప్తచిత్తాదైకాగ్ర్యం ధ్యానమభ్యధికం తతః
ధ్యేయవిజ్ఞానమధికం జ్ఞానాదభ్యధికం బలమ్ ౧౨

తా॥ చలనముగలచిత్తమునకు నేకాగ్రతకలిగించుట ధ్యానమనంబడును. ధ్యానము చిత్తముకంటె నధికము ధ్యేయముయొక్క విజ్ఞానమధికము. ఆజ్ఞానముకంటెను బలమధికము.

శ్లో॥ జ్ఞానహేతుర్దేహబలం బలం స్యాదన్నకారణం
ఆపోఽన్నహేతవోఽపాంతు తేజః కారణమీరితమ్ ౧౩

తా॥ దేహబలము జ్ఞానమునకుఁగారణము. బలమునకన్నముఁకారణము అన్నమునకు నుదకములు కారణము. ఉదకములకు తేజస్సు కారణము

శ్లో॥ హేతుఃసవాయురాకాశస్తేజసో వియతః పునః
స్రష్టవ్యస్మృతిరీశస్య సృష్ట్యాశా స్మృతికారణమ్ ౧౪

తా॥ వాయువుతోఁగూడిన యాకాశము తేజస్సునకుఁగారణము. ఆకాశమునకు నీశ్వరునియొక్క యిఁకముందు సృజింపవలసిన వస్తువుల స్మరణకారణము. ఆస్మృతికి సృష్టింతుననునాశకారణము.

శ్లో॥ నామాద్యాశాంతతత్త్వేషు బ్రహ్మదృష్టిం కరోతి యః
స పుమాన్ లభతే సర్వం తత్రతత్రోచితం ఫలమ్ ౧౫

తా॥ పూర్వోక్తమైన నామము మొదలు సృష్ట్యాశవఱకుఁజెప్పినతత్త్వములలో దేనిదేనియందు బ్రహ్మదృష్టితోనుపాసింతురో దానిదానికిఁదగిన ఫలమును పురుషుఁడుపొందును.

శ్లో॥ ప్రతీకోపాసనైరేతైర్బహ్వాయాసైః పరిశోచతి
న శోకం తరతీత్యుక్త్వా హ్యాపృచ్ఛత్సోఽధికంపునః ౧౬

తా॥ [ఈయుపాసనములకుఁ బ్రతీకోపాసనములని పేరు.]ఈ ప్రతీకోపాసనలవలన నతిపరియాసములగుటంబట్టి శోకమునుదరించను యనుతలం

పుత్రో మరల సనత్కుమారుని నారదుఁడు ప్రశ్నించుచున్నాఁడు.

శ్లో॥ పరాక్పదార్థధ్యానేషు ఫలేషు చ విరక్తితః
దృఢాం ప్రత్యగ్వివిదిషాం దృష్ట్వా ప్రాణముపాదిశత్ ౧౭

తా॥ దూరవస్తువులను ధ్యానించుటందును యాఫలములందును విరక్తికలిగి ప్రత్యక్షముగా నాత్మనుదెలియుటయందుఁ దృఢమైన యిచ్ఛనుజూచి గురువరుండుశిష్యునకు ప్రాణమందు బ్రహ్మభావన చేయవలెనని యుపదేశించెను,

శ్లో॥ నముఖ్యం ప్రత్యగాత్మత్వం యద్యపి ప్రాణవస్తునః
తథాప్యాత్మప్రతినిధిః సంభవేదాత్మలక్షకః ౧౮

తా॥ నిజముగాఁ బ్రాణమందు ముఖ్యమైన ప్రత్యగాత్మత్వములేదు. అట్లయ్యును యాత్మకు ప్రతినిధియైనందున ప్రాణము యాత్మను గనపఱచునదికావచ్చును. (ప్రతినిధి—మాఱుగానుండదగినది.) అనఁగా రాజునకు మాఱుగాఁబనిసేయు మంత్రివంటిదని తా॥

శ్లో॥ కస్మిన్నుత్క్రాంతఉత్క్రాంతో భవిష్యామి స్థితేస్థితః
ఇతి వీక్ష్యాసృజత్ప్రాణం పరమాత్మేతి హిశ్రుతిః ౧౯

తా॥ ఏదిదాటిపోయిన నేనును (శరీరమును) విడిచిపోదును? అని యాలోచించి పరమాత్మప్రాణమును సృజించెనని శ్రుతిచెప్పుచున్నది. (అనఁగాఁ బ్రాణముశరీరమును విడవగానే జీవాత్మకూడ దానిని విడుచునని తా॥

శ్లో॥ చక్రస్యారా యథా నాభావాశ్రితాశ్చక్షురాదికం
ఆశ్రితం నిఖిలం ప్రాణే తతస్తస్యాత్మతా భవేత్ ౨౦

తా॥ రథచక్రముయొక్క ఆకులు దానితూము (రంధ్రము) నాశ్రయించి యెట్లుండునో, యట్లే చక్షురాదీంద్రియములన్నియుఁ బ్రాణము నాశ్రయించియుండును. కనుక నదియాత్మధర్మము కలిగియుండవచ్చును

శ్లో॥ అశ్వేన యాతి పురుషో దత్తే విప్రాయ గాం పుమాన్
ప్రాణఏవా శ్వాదిశబ్దైరుక్తో న తు శవః క్వచిత్ ౨౧

తా॥అశ్వముతోనడుచుచున్నాఁడు.విప్రునకుఁగోవునిచ్చుచున్నాడను

నపుఁడు! యశ్వము, గోవుమొదలగువాని యర్థము ప్రాణమేకాని శవ
ముకానేరదు.

శ్లో॥ పితృమాతాదిశబ్దైశ్చ ప్రాణః ప్రోక్తశ్శవో న తు।
తస్మాత్సర్వాత్మకః ప్రాణః పరమాత్మేతి నిశ్చయః॥ ౨౨

తా॥ తండ్రి, తల్లి, యనుపదములకర్థము ప్రాణమేకాని శవముకానే
రదు. కనుక ప్రాణము సర్వాత్మకము, అదియే పరమాత్మ.

శ్లో॥ యోబుభుత్సురసౌ ప్రాణమేవం పశ్యన్గురూక్తితః
యుక్త్యా ధియా చ వై చిన్వన్నతివాదీతి కథ్యతే ౨౩

తా॥ తెలియఁదలచినవాఁడు గురువుమాటలవలన ప్రాణమును యీ
విధగాఁ భావించుచు యుక్తిచేతను, బుద్ధిచేతను, విచారించుచుండినవాఁ
డతివాదియనంబడును. (ఏమనిన:-)

శ్లో॥ నామాద్యాశాంతతత్వాని యః ప్రాణోతీత్య వర్తతే
తమాత్మానం వక్తి యస్మాదతివాదీ భవేత్తతః ౨౪

తా॥ నామము మొదలాశవఱకునుఁగల తత్త్వములను ప్రాణమతిక్ర
మించియున్నది. కనుకదానిని యాత్మనుగాఁ జెప్పును. కనుక వాఁడతివా
ది యనంబడును.

శ్లో॥ తర్కాద్విప్లావకేభ్యోఽయం నిర్భీః సన్స్వాతివాదితాం
అంగీకుర్యాదేవ యస్మాత్సందేహో నాత్ర విద్యతే ౨౫

తా॥ తర్కమువలన నుపద్రవము కలిగించువారికి భయపడక తన
యతివాదిత్వమును తప్పకయంగీకరించును. కనుకనే యతనికిప్రాణమా
త్మయనుటలో సందేహము లేదు.

శ్లో॥ నామాదీనామనాత్మత్వం స్పష్టమిత్యత్ర నారదః
అసంతుష్టోఽధికం తత్త్వం పప్రచ్ఛైవ పునః పునః ౨౬

తా॥ నామాదులాత్మకావని నారదుఁడు తెలిసి, యతృప్తుఁడై యధిక
తత్త్వమింకేదని మాటిమాటికిని ప్రశ్నించెను,

శ్లో॥ ప్రాణాత్మత్వం తు సంభావ్యం సమ్యక్తస్యోపపాదనాత్
శోకశ్చ సుప్తౌ ప్రాణస్య న దృష్టోఽతస్తుతోష సః ౨౭

తా॥ ప్రాణమాత్మయనుయుపదేశమువలన నదియట్లుభావింపఁదగియే యున్నది, బాగుగానాసంగతి బోధపఱచినందువలన సుషుప్తిలో శోకమునుఁడఁ బ్రాణమునకులేదు. అందుచేత నారదుఁడే యాత్మయనితృప్తి నొందెను. (మఱిప్రశ్నించలేదు.)

శ్లో॥ శ్రద్ధాళుం యోగ్యశిష్యం తముద్ధరామీత్యసౌ గురుః
అపృష్టోఽప్యధికం తత్త్వం స్వయమేవోపదిష్టవాన్ ౨౮

తా॥ శ్రద్ధకలవాఁడును యోగ్యుఁడైనయాశిష్యుని(నారదుని) యుద్ధరించెదనని గురువు (సనత్కుమారుఁడు) శిష్యుఁడడుగకున్నను ప్రాణముకంటెనధిక తత్త్వమును స్వయముగానే యుపదేశించెను.

శ్లో॥ ఆత్మోపలక్షకః ప్రాణో నత్వాత్మైషోఽనృతత్వతః
నామరూపాత్మకః ప్రాణో మాయయోత్పాదితో హ్యసౌ ౨౯

తా॥ ప్రాణము యాత్మకుపలక్షకము (దగ్గిరనుండి యిదిగోయని చూపించునది)కాని నిజముగానది యాత్మకాదు, ప్రాణమనృతము కనుక ప్రాణము నామరూపమునుగలది, ప్రాణము మాయచేతఁ బుట్టింపఁబడినది.

శ్లో॥ అనృతోఽప్యేష సత్యస్య లక్షకః ప్రతిబింబవత్
ముఖస్యప్రతిబింబేన ముఖంస్వస్యోపలక్ష్యతే॥ ౩౦

తా॥ ప్రతిబింబము యసలువస్తువును బోధించునట్లు, యీప్రాణమనృతమయ్యును సత్యమగునాత్మనుబోధించును. ముఖముయొక్క ప్రతిబింబముచేతఁదన ముఖము తెలుపఁబడుచున్నదిగదా!

శ్లో॥ ఆత్మేదంబుద్ధిగమ్యైస్తైరాశాంతైర్నోపలక్ష్యతే।
ప్రాణోహంబుద్ధిగమ్యేషు స్థితత్వాదాత్మలక్షకః॥ ౩౧

తా॥ ఇదియనుబుద్ధికిగోచరములైన సృష్ట్యాశయంతముగలతత్వములన్నిఁటిచేతను యాత్మకనఁబఱచఁబడదు. ప్రాణమగుచో నేనను బుద్ధికిగమ్యములైనవాటిలో నుండుటవలన నాత్మకులక్షకమగు (చూపించునది; బోధించునది; గుర్తించునది) చున్నది.

శ్లో॥ అతఏవాదివాదిత్వమస్తి ప్రాణాత్మవేదనాత్ ।
అముఖ్యం తచ్చ ముఖ్యం తు భవేత్సత్యాత్మవేదనాత్॥ ౩౨

తా॥ అందులకే ప్రాణమాత్మయని తెలిసికొనుటవలన నతివాదిత్వముకలదు. అముఖ్యమైన యాప్రాణము ముఖ్యమైనయాత్మనుఁదెలిపినందున ముఖ్యమగుచున్నది.

శ్లో॥ కారుణ్యాతిశయం దృష్ట్వా సంతుష్టో నారదోఽబ్రవీత్।
సత్యేనైవాత్మవాదీ స్యామనృతస్యాత్మతాం త్యజన్॥ ౩౩

తా॥ గురువుయొక్క కరుణాధిక్యమును చూచిసంతుష్టుఁడై నారదుఁడుపలికెను. అనృతము యాత్మగాదని విడుచుచు సత్యమునే యాత్మయనువాడనగుచున్నాను. (అని.)

శ్లో॥ విచారణీయం తత్సత్యం విజ్ఞానమననాదిభిః।
ధ్యానవాన్వక్తిమాత్రేణ బుధ్యేతేత్యబ్రవీద్గురుః ॥ ౩౪

తా॥ ఆసత్యమును విజ్ఞానమువలనను, మననమువలనను విమర్శింపవలయును. ధ్యానముకలవాఁడే దానిందెలియును. చెప్పినంతమాత్రమచేతఁదెలియలేఁడు.

శ్లో॥ సంశయం చ విపర్యాసం నిరాకృత్య విశేషతః ।
యదా జానాతి విజ్ఞానాత్సత్యవాదీభవేత్తదా॥ ౩౫

తా॥ సంశయమును, విపర్యాసము (కానిదగునని కొనుట) నిరసించి విజ్ఞానమువలన విశేషముగా నెపుడు తెలిసికొనునో యపుడే సత్యవాదియగును.

శ్లో॥ విజ్ఞానహేతుర్మననం అన్వయవ్యతిరేకభాక్ ।
శ్రద్ధా మననహేతుఃస్యాత్ ఆగమాచార్యవాక్యయోః ॥ ౩౬

తా॥ మననమువిజ్ఞానమునుగలిగించును. అదియున్నచోటనిదియుండును అదిలేని తావునని దయుండదు, కనుక వేదమందు గురువువాక్యమునందు శ్రద్ధమననమును గలిగించును.

శ్లో॥ శ్రద్ధాయాః కారణం నిష్ఠా సదా శుశ్రూషణం హి సా।
చిత్తైకాగ్ర్యగతిర్యాసా నిష్ఠాయాః కారణం భవేత్ ॥ ౩౭

తా॥ శ్రద్ధను నిష్ఠకలిగించును. శ్రద్ధయన సర్వదాగురుశుశ్రూష

చిత్తమునేకాగ్రము చేయుట యేదికలదో యదినిష్ఠను గలిగించును.

శ్లో॥ సుఖమస్తీతి ధీర్ముక్తా కృతిస్తస్యాః ప్రయోజికా
తద్విహీనోఽయమాద్యోర్న్న చిత్తైకాగ్ర్యం కరోతి హి॥ 38

తా॥ నిష్ఠకు హేతువు కృతి. (కృతి—ఇంద్రియసంయమము) కృతికి హేతువు సుఖముకలదనుబుద్ధి, అది ముక్తికి హేతువు,

శ్లో॥ సుఖం కిమితి చేద్భూమా సుఖమల్పే తు తన్న హి ।
క్లిశ్యత్యల్పధనోఽన్యస్మిన్ ధనబాహుళ్యదర్శనాత్ ॥ 39

తా॥ సుఖమేమిటి?అనిన, యధికము లేక బాహుళ్యముసుఖము. అల్పమందు సుఖము లేదు. లోకములో నింకొకనివద్ద ధనమెక్కువగానున్నపుడు యల్పధనుఁడు దుఃఖముపొందుచున్నాఁడు. (కనుక బాహుళ్యమందు సుఖము, అల్పమందుదుఃఖమని తా॥

శ్లో॥ భూమ్నః సుఖత్వే భూమా కః కిమల్పమితి చేచ్ఛృణు ।
జ్ఞాతృజ్ఞేయజ్ఞానహీనో భూమాఽవిచ్ఛేదదర్శనాత్॥ 40

తా॥ (భూమ—బాహుళ్యము లేక కొఱఁత లేకుండుట) భూమయే సుఖస్వరూపమనిన భూమయన్నదేది? అల్పమనునదేది? అనియందువా? వినుము తెలియువాఁడు; తెలియఁదగినది; తెలివియను విభేదము లేనిస్థితి భూమయనబడును, ఏమనిన ఆస్థితిలో విచ్ఛేదము (తెంపు) లేనందున,

శ్లో॥ జ్ఞాతృజ్ఞానజ్ఞేయరూపం మాయాకార్యమిదం జగత్ ।
బహువిచ్ఛేదయుక్తత్వాదల్పమిత్యభిధీయతే॥ 41

తా॥ జ్ఞాతృ, తెలిసికొనువాఁడు. జ్ఞాన, తెలివి. జ్ఞేయ, తెలియవలసినవస్తువు. అనురూపముగలది జగత్తు. ఆజగత్తుమాయవలనఁ జేయఁబడినది. ఇది అనేకవిచ్ఛేదము. (తెంపు) లు కలదగుటవలన నల్పంబనఁబడును.

శ్లో॥ అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ,
భూమాఽతస్స్యాదమర్త్యోఽయమల్పం మర్త్యమతద్విధమ్. ॥ 42

తా॥ ఈయాత్మ ఛేదింప వీలుగానిది. దహింపశక్యముఁగానిది. తడుపశక్యముగానిది. ఎండింపశక్యముగానిది. కనుక భూమ—సంపూర్ణము. కనుక నది చావులేనిది. అల్పము చావుకలది, కనుక నట్టిదికాదు. (అన

గానల్పము భూమవంటి యమర్త్యముకాదని తా॥ ఇట్టి శ్లోకమే స్వల్పభేదముతోఁ గీతయందుఁగానవచ్చెడిని.

“ అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ ।

నిత్యస్సర్వగతస్థాణురచలోఽయంసనాతనః ॥ గీ॥ అ॥ ౨ శ్లో॥ ౨౪

తా॥ భావములు పైదానికిఁ దీనికి రెంటికి నొకటియే. కాని కించిత్తు భేదము ఇదే యర్థమును బోధించునది గీతయందింకొకటికలదు.

“ నైనంఛిందంతి శస్త్రాణి నైనందహతిపావకః ।

నచైనంక్లేదయంత్యాపోనశోషయతిమారుతః॥ గీ॥ అ॥ ౨ శ్లో॥ ౨౩

శ్లో॥ సంసారకాల ఏవాస్తి న ముక్తావల్పతా తతః ।

ముక్తాజ్ఞాననివర్త్యత్వాన్మర్త్యం జగదితీర్యతే ॥ 43

తా॥ అల్పత్వము సంసారమందే కలదు. ముక్తియందులేదు. కనుక ముక్తిలోజ్ఞానమువలన నడఁపఁబడినందున జగత్తు మర్త్యము, మరణముకలదియనఁబడును.

శ్లో॥ సంసారమోక్షయోర్భూమా విద్యతే సోఽమృతత్వతః,

అఖండైకరసానందః సోఽయమాత్మా స్వయంప్రభః ॥ 44

తా॥ సంసారమందు, మోక్షమందునుగూడ భూమకలదు. అద్దానికిఁ జావులేదుకనుక నదియేయఖండము. తెంపులేనిది. అదియేయాత్మ స్వప్రకాశము, ఇంకొకటి దానినిప్రకాశింపఁజేయ నవసరములేక ప్రకాశించునది.

శ్లో॥ మూర్ఛాసుప్త్యోస్తాదృశోఽయంఅజ్ఞానేన తిరోహితః,

సమాధిసుప్తిమూర్ఛాసు భాసతే సాధనం వినా॥ 45

తా॥ మూర్ఛయందును, సుషుప్తిలోను స్వప్రకాశమైన,యీయాత్మయజ్ఞానముతోఁగప్పఁబడియున్నది. సమాధి సుషుప్తిమూర్ఛలలో సాధనమేదియులేకనే ప్రకాశించుచున్నది.

శ్లో॥ మేఘేనాచ్ఛాదితః సూర్యో యథా తద్వత్స్వయంప్రభః,

అజ్ఞానేనావృతోఽసో భూమా ప్రాణిభిర్న విభావ్యతే॥ 46

తా॥ మేఘముచేత సూర్యుడావరింపబడి స్వయంప్రకాశుఁడైయుండి నను ప్రాణులకుఁదెలియంబడలేదో, యటులే నజ్ఞానముచేనావరింపఁబడిన భూమ, ఆత్మ ప్రాణులచేతఁ దెలియంబడలేదు.

శ్లో॥ స్వప్రకాశాత్మచైతన్యమజ్ఞానస్య న బాధకం.
భాసకం ప్రత్యుతైతస్య స్వానందస్య యథా తథా॥ 47

తా॥ స్వప్రకాశమైన యాత్మచైతన్యము యజ్ఞానమును బాధింపదు దానిని ప్రకాసింపఁజేయును, స్వానందము నెట్లుభాసింపఁజేయునో యట్లే యజ్ఞానమునుగూడఁ భాసింపఁ జేయును.

శ్లో॥ ఆనందాజ్ఞానయోః సుప్తౌ చైతన్యేనావ భాసనాత్,
ఉత్థితఃసుఖమస్వాప్సం న జానేఽన్యదితి స్మరేత్॥ 48

తా॥ సుషుప్తియందానందము, యజ్ఞానము రెండును చైతన్యముచేతను భాసించుచున్నవికనుక;- ఏమనిన, నిద్రలేచినవాఁడు “నేనుసుఖముగా నిద్రించితిని; ఏమినాకు తెలియలేదు” అనిస్మృతిని దెచ్చుకొనుచున్నాడు

శ్లో॥ అరణిస్థో యథా వహ్నిఃన దహేదరణిం తథా,
పశ్చాన్మథనజాతోఽసౌ సాకల్యేనారణిం దహేత్॥ 49

తా॥ అరణి, అగ్ని మథించుసాధనములైనరెండు కఱ్ఱకోయ్యలు, అది వఱకరణిలోనున్నయగ్ని యాయరణిని దహించలేదు. తరువాత మథ నము (రాపిడి) చేసినందునఁబుట్టిన యగ్నిపూర్తిగా నరణినిదహించుచు న్నది.

శ్లో॥ తథా వేదాంతవాక్యోత్థ ధీవృత్తౌ ప్రతిబింబితం,
స్వప్రకాశాత్మ చైతన్యం కృత్స్నాజ్ఞానస్య బాధకమ్॥ 50

తా॥ అట్లే యుపనిషద్వాక్యముల చేతఁగలిగినబుద్ధి వృత్తియందుఁ బ్రతిబింబించిన స్వప్రకాశాత్మచైతన్యము యజ్ఞానమునంతటిని నశింపఁ జేయును.

శ్లో॥ తస్మాద్విజ్ఞాన సహితః సమాధావనుభూయ హి,
భూమానందం యథాశాస్త్రం స్మృత్వా కృతార్థాయ న క్తిచ॥ 51

తా॥ కనుక (అజ్ఞానము సమాధిలో నాశమైనందున) విజ్ఞానముతోస

మాధిలో సంపూర్ణానందమును శాస్త్రములోఁజెప్పినదాని ననుభవించి, సమాధినుండి లేచి యాయానందమును స్మరించి బైటకుఁజెప్పుచున్నాఁడు (సమాధిలోనజ్ఞానములేనందు కిదిరుజువు)

శ్లో॥ జ్ఞాతృజ్ఞానజ్ఞేయరూపా త్రిపుటీ స్వప్నజాగ్రతోః,
భూమానందం తిరోధత్తే విద్వాంస్త్వభిభవత్యముమ్॥ 52

తా॥ జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయముయనుత్రిపుటి స్వప్నమందును, జాగ్రదవస్థయందునుయుండి యాసంపూర్ణానందమును మఱుఁగు పఱచుచున్నది. ఈత్రిపుటిని విద్వాంసుఁడడఁగించును. (అణఁగించును)

శ్లో॥ చిచ్ఛాయావానహంకారో జ్ఞాతా స్యాచ్చక్షురాదిజా,
బుద్ధివృత్తిర్భవేజ్జ్ఞానం జ్ఞేయా రూపరసాదయః ॥ 53

తా॥ చైతన్య ప్రతిబింబముకల యహంకారము జ్ఞాతయనంబడును. చక్షురాదీంద్రియములవలన గలిగినబుద్ధి వృత్తి జ్ఞానమనఁబడును. రూపరసాదివిషయము జ్ఞేయములనఁబడును.

శ్లో॥ త్రిపుటీ మాయికీ మిథ్యేత్యేవం విజ్ఞాయ తత్త్వవిత్,
తాముపేక్ష్య కరోత్యేవ భూమానందే భరం సదా॥ 54

తా॥ త్రిపుటిమాయ వలనఁగలిగినది. అదిమిథ్యయని తత్త్వవేత్త(జ్ఞాని) యాత్రిపుటినిలక్ష్యముసేయక సదాసంపూర్ణానందమునే యనుభవించుచుండును. (అప్రయత్నములోనే యుండుననుట)

శ్లో॥ అఖండైకరసం భూమానందం శ్రుత్వా స నారదః,
భూమ్న్యసంభావనాం మత్వా పప్రచ్ఛాధారమస్యహి ॥ 55

తా॥ అఖండైకరసమైన సంపూర్ణానందమునువిని నారదుఁడు, సంపూర్ణతకలదో లేదోయని సంశయించియా సంపూర్ణానందమున కాధారమేమని ప్రశ్నించెను.

శ్లో॥ సత్యాధారే పరిచ్ఛేదో నిరాధారే న బుధ్యతే,
యద్ఘటాదికం లోకే తత్సర్వం క్వచిదాశ్రితమ్॥ 56

తా॥ ఆధారమున్నదనుచో నొకకొలవచ్చినది. ఆధారములేని దనుచోనదెట్టిదోఁ దెలియనిదగును. లోకములోఁ దెలియఁబడుచున్న ఘటప

టాదులన్నియు జేనినో యొకదాని నాశ్రయించియే యున్నవి.

శ్లో॥ వ్యవహారదశాయాం కిమాధారః పృచ్ఛ్యతేఽథవా,
వస్తుతో వ్యవహారే తు మహిమ్న్యేవాయ మాశ్రితః॥ 57

తా॥ (దాన్నిపైగురువు శిష్యునడుగుచున్నాఁడు) నీవు యాధారమేదియ నియడిగితివికదా! లోకవ్యవహారదశలో నాధారమేమనియెదవు? వాస్త వవ్యవహారములో నాధారమేదనియెదవా? అని వాస్తవవ్యవహారములోమ హిమయే దానికాధారము. (అనియుత్తరము చెప్పెను)

శ్లో॥ పరాస్య శక్తిర్వివిధేత్యేవం శ్రుత్యంత రేరితా,
భూమ్నః శక్తిర్భవేన్మాయా తదర్థో మహిమాఖిలః॥ 58

తా॥ ఒకశ్రుతియందు యీయాత్మశక్తి వివిధముగానున్నటుల చెప్ప బడినది. ఆభూమయొక్క - ఆత్మయొక్కశక్తికి మాయయనిపేరు. మా యయనఁగా సంపూర్ణమహిమయని యర్థము.

శ్లో॥ మహిమాఖ్యే జగత్యస్మిన్య ఆనందోఽవభాసతే,
స భూమాస్య పరిచ్ఛేదో వ్యవహారే న దుష్యతి॥ 59

తా॥ మహిమయనునదియే జగత్తు దానియందుఁగల యానందమేది భాసించుచున్నదియో యదియే భూమ-పూర్ణానందరూపమైన యాత్మ వ్యవహారములో దానికాధారముండినను దోషములేదు.

శ్లో॥ వస్తుతత్వవిచారే తు నమహిమ్ని ప్రతిష్ఠితః,
మహిమాస్యాద్గవాశ్వాదిర్భూమ్నో నాధార ఏవహి॥ 60

తా॥ వాస్తవమైన తత్వవిచారములో మహిమ యాధారముకాదు. గోవులు, యశ్వములు మొదలగు (అల్పపదార్థములు)నవి మహిమ యు నంబడును. ఆమహిమభూమ కాధారముకాదు.

శ్లో॥ అన్యస్మిన్నిమహిమ్న్యన్యో రాజాదిః ప్రతితిష్ఠతి,
భూమ్నో నాన్యద్వస్తు తస్మాత్క్వాసౌ ప్రతితిష్ఠతి॥ 61

తా॥ ఒకరిమహిమయందింకొకరు రాజులుమొదలగు వారాధారపడి యుందురు. భూమకంటెనితర వస్తువేలేదు. కనుక నేది యాధారమగును?

శ్లో॥ తథాలోకే నిరాధార ఆకాశోఽస్తి తథా కుతః,
భూమా నస్యాదతో యుక్త్యా నిరాధారోఽపి బుధ్యతామ్॥ 62

తా॥ లోకమందాకాశమును, యట్లే నిరాధారమైయున్నది. ఆకాశమువలెనే భూమకూడ నిరాధారమై యేలయుండరాదు? కనుక నిరాధారమయ్యు నాకాశము తెలియఁబడుచున్నటుల భూమయు (ఆత్మ) తెలియఁబడవచ్చును.

శ్లో॥ వ్యావహారిక ఆనందే వ్యుత్పత్తేః శూన్యతా నహి,
వ్యుత్పన్నో యౌక్తికశ్చైష ఏకాగ్రే భాసతే స్వయమ్। 63

తా॥ వ్యావహారికమైన యానందము గోచరించుచున్నందున శూన్యమనరాదు. ఈభూమానందము యుక్తిచే సిద్ధమును గోచరమైయున్నది. చిత్తైకాగ్రతకలుగునపుడు స్వయముగాఁ బ్రకాశించు చున్నది.

శ్లో॥ బోధక్రమో బుభుత్సూనాం విస్పష్టమభిధీయతే,
చతుర్దిక్ష్వథ ఊర్ధ్వంచ భూమా బోద్ధవ్య ఆదితః॥ 64

తా॥ తెలియఁదలఁచినవారికి బోధక్రమము స్పష్టముగాఁ జెలియఁబడుచున్నది. నాలుగుదిక్కులందు, క్రిందమీఁదను గూడఁభూమ మొదటినుండియు తెలియఁ దగియున్నది.

శ్లో॥ సత్తాభానప్రీతయోఽత్ర వీక్ష్యంతే సర్వవస్తుషు,
సచ్చిదానందరూపోఽతో భూమా సర్వత్ర తిష్ఠతి॥ 65

తా॥ సత్తు—ఉన్నదను వ్యవహారముండుట: భానము—కనిపించుచున్నదను వ్యవహారముండుట; ప్రీతి—ప్రేమయున్నివస్తువులందు; యీమూఁడు గుణములుకలవు. ఈమూఁడును వరుసగాసత్తు, చిత్తు, ఆనందము” యనబడును. ఈమూఁడును భూమయగును. ఆభూమయన్నిఁటిలోనుగలదు.

శ్లో॥ భూమ్నో వియోగే వస్తూని నైవ సంతి నభాంతి చ,
ప్రియత్వం దూరతస్తేషాం భూమా సర్వాత్మకస్తతః॥ 66

తా॥ భూమయనునస్తువే లేనపుడు వస్తువులేవియును లేవు. భాసించవు ప్రియత్వమునులేదు. అందుచేత భూమ—ఆత్మ సర్వత్రకలదు.

శ్లో॥ జగద్భ్రాంతిం నివార్యాస్య తాటస్థ్య వినివృత్తయే,

అహంకారేణ భూమానుసంధేయః సర్వదిక్ష్వసౌ॥ 67

తా॥ ఆభూమయొక్క జగద్భ్రాంతిని నివారించి తటస్థముగా నున్న దనుభావముం బోద్రోలి, యహంభావముతో నన్నిదిక్కులందును భూమను యనుసంధానము చేయవలయును.

[అనఁగాఁభూమయే సర్వత్రనిండి యుండగాఁదానిని జగత్తనుకొను చున్నారు. ఆభావమువిడిచి; సర్వత్రఁ బరోక్షముగానున్న దాత్మయను భావమును పోఁద్రోఁచి కనఁబడిన దంతయుఁ భూమయే యని ప్రత్యక్షముగా భావించవలెనని తా॥]

శ్లో॥ సంత్యేవ సచ్చిదానందా దేహాదిష్వపి బాహ్యవత్,
భూమాహంకార యోగ్యోఽతోఽహం సర్వమితివాశ్రియేత్ 68

తా॥ సచ్చిదానందములు దేహాదులందును బాహ్యములవలెనే కలవు. కనుకభూమ యహంకార యోగ్యము-అహంవృత్తిలో గోచరించునదియగును. సర్వముఁదానేయనికొని, భావించవలెను.

శ్లో॥ గృహైకదేశేఽవస్థాయ సార్వభౌమోఽహమిత్యసౌ,
రాజాభిమన్యతే తద్వద్భూమాహమితి నో కుతః॥ 69

తా॥ ఇంటిలో నొకమూలనున్నరాజు నేను సర్వభూమి కీశ్వరుఁడనని భావించు చున్నాఁడుగదా! అట్లే జీవుఁడు నేను సర్వమునని యేలభావింపరాదు.

శ్లో॥ ఆభిమానికమేవేదం భూమ్నఃహ్యాత్మత్వ మితిభ్రమం,
నిరాకర్తుం సర్వదిక్షు భూమా జ్ఞేయా చిదాత్మతా॥ 70

తా॥ భూమ. తానను కొనుట కేవలము యాభిమానికమే (కానివాస్తవముకాదు) అనేఁడు, వారించుటకు సర్వదిక్కులందు భూమ చిత్స్వరూపమని భావించుట (భ్రమకానేరదు)

శ్లో॥ అహంశబ్దశ్చిదాత్మానం సాహంకారం బ్రవీతిహి,
అహంకారే బోధలీనే చిదాత్మైవా వశిష్యతే॥ 71

తా॥ "అహం" యనుపదము యహంకారముతోఁగూడిన చిదాత్మను జెప్పునుగదా! (అదిభ్రమకాదాయనిన) బోధలోనహంకారము లయ

మగుచుండఁ జిదాత్మయే శేషించును. (నేను చిదాత్మను; అనుభావనలో ప్రారంభమందు నేనుభాసించినను తదేకనిష్ఠతోఁ జిద్భావన కలపుఁడా నేనుస్ఫురించ నందు. బోధలో లయమైపోవునని తా॥)

శ్లో॥ క్రమేణానేన యస్తత్త్వం పశ్యన్ శాస్త్రవిచారతః,
యుక్త్యా మత్యాధియా వేత్తి జీవన్ముక్తో భవేదసౌ॥ 72

తా॥ ఈక్రమముగా శాస్త్రవిచారము చేసి తత్త్వమును కనుగొనుచు యుక్తిచేత సరిచూనుకొని బుద్ధితోఁ దెలియవలెను. అట్టివాఁడు జీవన్ముక్తుఁడగును.

శ్లో॥ జీవన్ముక్తో రతిక్రీడా మిథునానంద లక్షణాన్,
వ్యవహారాన్క్రమేణైతి ప్రారబ్ధస్యాను సారతః॥ 73

తా॥ జీవన్ముక్తుఁడైన వాఁడురతి, క్రీడ, మిథున, ఆనందములను మొదలగు వ్యవహారములు (సంసారివలెనే) యనుభవించును, అవి వాని ప్రారబ్ధాను సారమను వర్తించును.

శ్లో॥ సుఖదుఃఖ ప్రదారబ్ధకర్మ వేగశ్చతుర్విధః,
తీవ్రో మధ్యో మందసుప్తౌ చేతి తస్య విధామతాః॥ 74

తా॥ సుఖదుఃఖములను గలిగించు ప్రారబ్ధ కర్మముయొక్క వేగము నాలుగువిధములు తీవ్రము, మధ్యమము, మందము, సుప్తము అని.

శ్లో॥ తీవ్రవేగే సపశ్వాదితుల్యో నాత్మానమీక్షతే,
ఆత్మని ప్రీతిరస్తీతి భవేదాత్మ రతిస్తదా॥ 75

తా॥ తీవ్రవేగము కలవాఁడు పశ్వాదులతో సముఁడు. ఆత్మనుఁ జూడడు ఆత్మయందు ప్రీతిమాత్రము కలిగియాత్మరతి కలవాఁడగును.

శ్లో॥ మధ్యవేగేతు భోగానాం ప్రాధాన్యం సయదా తదా,
కృత్వావకాశ మాత్మానం వదన్ క్రీడతి బాలవత్॥ 76

తా॥ ప్రారబ్ధకర్మ మధ్యమవేగము కలవాఁడు భోగములు ప్రధానముగా వ్యవహరించును. కాని యవకాశముఁ గలిగించుకొని పిల్లవానివలె, విహరించును. (ఆఁటలాఁడుకొనునని తా॥]

మందవేగే తిరస్కృత్య భోగాన్ ప్రాయేణచింతయన్

ధియాత్మానం ద్వంద్వసుఖం ప్రాప్నోపి మిషనేమభా॥ 77

తా॥ కర్మవేగము మందమైనవాఁడు భోగములనిరసించి యప్పుడప్పుడు వాటిననుభవించుచు శీతోష్ణసుఖములను మైథునసుఖమును యేవోయొక లాగున యనుమతించుచు నాత్మను బుద్ధితో ధ్యానించును.

శ్లో॥ సుప్తవేగేఽతినిర్విఘ్నో నిర్వికల్ప సమాధిభాక్
ఆత్మానందావశేషః సన్నాస్తే ముక్తవదద్వయః 78

తా॥ సుప్త—నిద్రబోవుచున్న కర్మవేగముకలవాఁడు నిర్వికల్పసమాధినిఁబొంది యాత్మానందమే మిగులుగలిగి ముక్తినొందినవానివలెనే యద్వితీయభావనఁ గలవాడగును.

శ్లో॥ స్వరాట్స్యాత్పతితే దేహే నాన్యాధీనో విమూఢవత్
తస్య సర్వేషు లోకేషు కామచారో భవేత్ఖలు. 79

తా॥ చనిపోయిన తరువాతనతఁడితరులకు లోఁబడకుండును. సర్వలోకములందును మూఢునివలనే యిష్టమువచ్చిన గమనము కలవాఁడై యుండును.

శ్లో॥ మాయయా కల్పితా లోకాస్తే సర్వే భూమరూపతాం,
ముక్తస్య ప్రాప్నువంత్యేవం సర్వలోకాత్మకస్తతః. 80

తా॥ మాయచేత కల్పితమైన లోకములన్నియు ముక్తినొందిన వానికి భూమ-ఆత్మరూపములైయుండును. కనుకనతఁడు సర్వలోకస్వరూపుఁడు

శ్లో॥ కామచారోఽతివిశ్రంభః ప్రతిబంధవివర్జితః,
సర్వస్య స్వస్వరూపేఽస్తి ప్రతిబంధో న కోఽపి హి. 81

తా॥ ఇష్టము వచ్చినట్లు తిరుగుచు, హాయిగా నష్టములేకయుండును. సర్వమును తనరూపమైనపుడు ప్రతిబంధమేదియు నుండదుకదా!

శ్లో॥ భూమాత్మానం న జానాతి మూఢః కింత్వన్యథేక్షతే,
జీవోహమీశ్వరాధీనః ధర్మాధర్మయుతస్త్వితి. 82

తా॥ మూఢుఁడు సర్వాత్మను దెలియఁడు—వేఱువిధముగాఁ జూచును (అదేమన?] నేనుజీవుఁడను; ఈశ్వరుఁడొల్లబ్రతిప్పిన నట్లాతిరుగుదును. ధర్మము నధర్మముకలవాఁడను; అనితలంచును. [ఇట్లాతలఁచుట భ్రమ

మయనియు, నేనేసర్వాత్మనఁట జ్ఞానమనియు తా॥]

శ్లో॥ తస్యైశ్వరో భవేద్రాజా లోకః కర్మజితః క్షయీ,
కామచారస్తు లోకేషు సర్వథాస్య న సంభవేత్. 83

తా॥ అతనికీశ్వరుఁడు ప్రభువు. కర్మచేలోకము జయింపఁబడును; నశించును. అతనికిలోకములందు స్వేచ్ఛాప్రవర్తనలేదు.

శ్లో॥ జీవన్ముక్తస్తత్త్వవిద్యః శాస్త్రయుక్త్యనుభూతిభిః.
తస్య ప్రాణాదినామాంతం జగత్స్వాత్మన ఉద్గతమ్. 84

తా॥ జీవన్ముక్తుఁడు తత్త్వమును దెలిసినవాఁడు. శాస్త్రమువలన, యుక్తివలన యనుభవమువలన నతఁడు తత్త్వముఁదెలిసెను. ప్రాణము మొదలు నామమువఱకుఁగల ప్రపంచమంతయుఁ దనయాత్మనుండియే వెలువడెను. (అనుభావన)

శ్లో॥ తస్మాత్ప్రాణాదివస్తూనాం ధ్యానేనాస్య ఫలేనవా,
జీవన్ముక్తస్య నార్థోఽస్తి కృతకృత్యః సుఖీ హ్యసౌ॥ 85

తా॥ కనుక ప్రాణాదివస్తువుల ధ్యానముగాని దానిఫలముగాని యతనికవసరములేదు. జీవన్ముక్తుఁడు కృతకృత్యుఁడు. అనఁగా నన్నియు సిద్ధించినవాఁడు. సుఖవంతుఁడు.

శ్లో॥ న మృత్యుం పశ్యతి జ్ఞానీ నరోగం నాపి దుఃఖతాం,
సర్వస్వాత్మతయా బుద్ధ్వా సర్వమాప్నోతి సర్వథా॥ 86

తా॥ జ్ఞానవంతుఁడు మృత్యువునుజూడడు. రోగముండదు. దుఃఖముండదు. అంతయుఁ దనయాత్మగాఁదలఁచి యన్నివిధముల నన్నిఁటిని బొందును.

శ్లో॥ విదేహముక్తో బ్రహ్మత్వాత్ సర్వం సృజతిమాయయా,
యేన యద్వీక్షతే తస్మై తద్రూపం స్వంప్రదర్శయేత్॥ 87

తా॥ (ఇదివఱకు జీవన్ముక్తుని యవస్థచెప్పినారు) ఇఁక విదేహముక్తుఁడు—దేహమునువదలి ముక్తినొందినవాఁడు బ్రహ్మమగుటవలన మాయతో సర్వమును సృజించును. ఏసాధనముతో దేనినెవఁడు చూచునో (రూ)పతనరూపమును గనఁబఱచును.

శ్లో॥ విషయాహారణం శుద్ధేరాగ ద్వేషాది వర్జనాత్,
తతః శుద్ధధియాత్మానం భూమానం సర్వదా స్మరేత్॥ 88

తా॥ రాగద్వేషాదులు లేకుండ విషయములను శుద్ధముగఁ జేర్చుచుండును. కనుక శుద్ధబుద్ధితో నాత్మను సర్వవ్యాపియగు దానినే యెల్లప్పుడు స్మరించుచుండును.

శ్లో॥ శోకాది సర్వ గ్రంథీనాం, భూమ్నః స్మృత్యా, విమోచనాత్,
శుద్ధధీర్నారదస్తస్మై, తమసః, పారమదర్శయత్॥ 89

తా॥ భూమను స్మరించుటవలన శోకము మొదలైన గ్రంథములు విడి సందువలన శుద్ధ బుద్ధికలవాఁడై నారదుఁడజ్ఞానమును యతిక్రమించితి నని చెప్పెను.

శ్లో॥ సనత్కుమార విద్యాయాస్తాత్పర్యం స్పష్టమీరితం,
తేన, తుర్యాన్మయి కృపాం విద్యాతీర్థ మహేశ్వరః. 90

తా॥ ఇతి శ్రీ విద్యారణ్యమునికృతే, అనుభూతిప్రకాశే, ఛాందోగ్య సనత్కుమార విద్యాప్రకాశో, నామ, చతుర్థోఽధ్యాయః,

ఇట్లు సనత్కుమారవిద్యయొక్క తాత్పర్యము చెప్పఁబడెను. దాని వలన నాయందుఁ బరమేశ్వరుఁడు సర్వవిద్యలకుఁ గురుఁడైనవాఁడు దయఁ జూపునుగాక !

ఇట్లు శ్రీ విద్యారణ్యముని రచియించిన యనుభూతిప్రకాశమందు ఛాందోగ్యమందలి సనత్కుమార విద్యాప్రకాశమునకు బంగుపల్లె మల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదము.

నాలుగవ ప్రకరణము,

శ్రీ శ్రీ శ్రీ

ఓమ్ తత్ సత్.

* ఓం *

శ్రీ పంచదశీ ప్రకరణం

పంచమహావాక్యము.

శ్లో॥ ప్రజాపతి, స్స్వాత్మవిద్యాం, ఛాందోగ్యే, బహుధాబ్రవీత్,
విరోచనాయ, చేంద్రాయ. తాం వక్ష్యే సుఖబుద్ధయే. 1

తా॥ ప్రజాపతి యాత్మవిద్యను ఛాందోగ్యమందు పలువిధముల విరోచనునకును. యింద్రునకును జెప్పెను. అద్దానిని సుఖముగా దెలియుటకుఁ జెప్పెదను.

శ్లో॥ అసంసార్యయమాత్మాఽసావన్వేష్టవ్యో ముముక్షుణా,
ప్రజాపతిరితి ప్రాహ ప్రసంగేన స్వసంసది. 2

తా॥ ఈ యాత్మ సంసారికాదు. ఆ యాత్మను మోక్షేచ్ఛగలవాఁడు వెదుకవలెను. అని ప్రజాపతి ప్రసంగవశమునఁ దన సభలోఁ జెప్పెను.

శ్లో॥ యోనిష్పాపోఽజరో మృత్యుశోకక్షుత్తృడ్వివర్జితః,
సత్యోఽస్య కామస్సంకల్పశ్చాసంసారీ స ఈశ్వరః. 3

తా॥ ఆ యాత్మకుఁ బాపములేదు. ముదిమిలేదు. శోకము, ఆకలి, దప్పి లేవు. సత్యము అతని (కామము) సంకల్పము సిద్ధము అసంసారి ఈశ్వరుఁడును,

శ్లో॥ పాపం కర్తురకర్తాత్మా చిన్మాత్రః పాపవాన్కథం,
జరామృత్యూ దేహధర్మౌ విద్యేతే న చితస్తతః. 4

తా॥ పాపమును జేసినవానికి యాత్మ కర్తగాఁడు కేవలము చిత్స్వరూపము కనుక పాప మతని కెట్లు? ముదిమియు మృత్యువు, దేహధర్మములు. అవి చిత్స్వరూపునకును లేవు.

శ్లో॥ శోకః స్యాన్మనసో ధర్మః క్షుత్తృష్ణే ప్రాణగే ఉభే,
చిద్రూపస్యాత్మనో నైవ సంతి శోకాదయస్త్రయః. 5

తా॥ శోకము మనస్సుయొక్క ధర్మము ఆకలి దప్పులు ప్రాణధ
ములు ఈ మూఁడును చిద్రూపమైన యాత్మకు లేనే లేవు.

శ్లో॥ చిన్మాత్రస్యాప్యస్తి మాయా కామ సంకల్పకారిణీ.
ప్రక్ష్యామి జగదిత్యాదికామో మాయావినోఽస్తి హి.

తా॥ కామము సంకల్పమునుబుట్టించునట్టి మాయమాత్రముచిద్ర
పునకునుగలదు. మాయావంతునకు "జగత్తునుసృజించెదను" యిత్యా
కామము కలదుగదా!

శ్లో॥ ఆకాశాది పదార్థాస్తు యథాపూర్వం భవంత్వహా.
సంకల్పోఽస్తి తతో జ్ఞేయా వ్యావహారికసత్యతా.

తా॥ ఆకాశాదిపదార్థములు పూర్వసృష్టియందువలెనే యీ సృ
లోను గలుగుఁగాక యనెడు సంకల్పము కలదు. కనుక నాకాశా
లందు వ్యావహారికసత్యత్వము కలదని యెఱుంగునది.

శ్లో॥ అన్వేష్య పరమాత్మాఽయం మాయాతత్కార్యలక్షితః,॥
గురుశాస్త్రకృతో బోధస్తస్యాన్వేషణముచ్యతే.

తా॥ మాయవలన మాయాకార్యమువలన గురుతింపఁబడిన యీ
పరమాత్మ వెదుకఁదగియున్నది. వెదకుట;- అనఁగాఁ గురువు
శాస్త్రము, యీరెంటివలనఁ గలిగిన బోధయే,

శ్లో॥ తతోఽనుభూత్యా విజ్ఞాతుమేష్టవ్యో ధీనిరోధతః,
ధ్యాయన్యుక్త్యా చ మన్వానః స్వాత్మానుభవమాప్నుయాత్.

తా॥ ఆతరువాత ననుభవమువలన దెలియఁ బ్రియత్నింపవలయును
బుద్ధిని నిరోధించి ధ్యానించుచుయుక్తితో విమర్శించుచుస్వాత్మానుభవ
మును బొందుము.

శ్లో॥ య ఏవం వేత్త్యసౌ సర్వాన్ లోకాన్కామాంశ్చ విందతే,
లోకాధిష్ఠానరూపత్వాత్సర్వలోకాత్మతాం భవేత్. 10

తా॥ ఎవఁడిట్లు తెలియునో వాఁడు సర్వలోకములను. సమస్తకోరిక
లను బొందును. లోకము లన్నిఁటికి నాధారమైన యాత్మస్వరూపుఁ
డగుటవలన సర్వలోక స్వరూపుఁడగును.

శ్లో॥ కామాస్తు విషయానందాః స్వాత్మానందస్య తేఽఖిలాః,

లేశా స్తతః సర్వకామప్రాప్తిరాత్మవిదోఽ స్తిహి, 11

తా॥ కోరికలు విషయానందములు, అవన్నియు స్వాత్మానందములోని చిన్న భాగములు. కనుక సర్వకామసిద్ధి యాత్మవేత్తకుఁగలదు.

శ్లో॥ ఏతత్ప్రజాపతేర్వాక్యం శ్రుత్వా దేవాసురా స్తదా,
ఉభయేఽప్యబుభుత్సంతః పరమాత్మానమాదరాత్. 12

తా॥ ప్రజాపతియొక్క యీ వాక్యమును విని దేవతలును, యసురులు, నుభయులును, యాదరముతోఁ బరమాత్మను బోధపరచుకొనన నిచ్ఛ లేనివారైరి.

శ్లో॥ దేవరాజోఽసురేశశ్చ తౌ ద్వావింద్రవిరోచనౌ,
సత్యలోకం ప్రావిశ్య తస్మిన్నసేవేతాం ప్రజాపతిమ్. 13

తా॥ దేవరాజగు యింద్రుఁడు, నసురరాజగు విరోచనుఁడును యిద్దరు సత్యలోకమునకుఁ బోయి ప్రజాపతిని-బ్రహ్మదేవుని సేవించిరి.

శ్లో॥ ద్వాత్రింశద్వర్షసేవాతః ప్రసన్నోఽసౌ ప్రజాపతిః,
అక్షిలక్షితమాత్మానం తాభ్యాం ద్వాభ్యామవోచత. 14

తా॥ ముప్పదిరెండు సంవత్సరము లట్లు వారు సేవించగా బ్రఁజాపతి ప్రసన్నుఁడై నేత్రముతో లక్షింపఁబడిన యాత్మను జెప్పెను.

శ్లో॥ పూర్ణత్వాత్పురుషో యోఽ స్తిపరమాత్మాయమక్షిణి,
జాగ్రత్సాక్షితయా స్థిత్వా విద్వద్భి స్సువిభావ్యతే. 15

తా॥ కంటియందున్న యేపురుషుఁడు పూర్ణుఁడో యాతఁడే పరమాత్మ జాగ్రదవస్థ కతఁడుసాక్షియయి, విద్వాంసులచేత నతఁడు సేవింపఁబడుచున్నాఁడు. [సర్వత్రానిండిన పరిపూర్ణుఁడు కనుకఁగంటి యందును కలఁడు. మఱియుఁజాగ్రదవస్థలోఁ గంటిలోనేజీవుఁడు నిలచునని తా॥)

శ్లో॥ చిచ్ఛాయావానహంకారో మూఢైరాత్మేతి భావ్యతే,
కర్తా భోక్తా సజీవస్యాత్పరబ్రహ్మైవ సాక్ష్యసౌ॥ 16

తా॥ చిత్ప్రతిబింబముతోఁగూడిన యహంకారము, నాత్మయని మూఢులు తలంతురు. అతఁడుజీవుఁడు కర్తయునగును. దానిసాక్షియే పరబ్రహ్మము.

శ్లో॥ బ్రహ్మణో మరణాభావాదమృతత్వం తదీర్యతే,
అద్వితీయతయా భీతిహేత్వభావాచ్చ నిర్భయమ్॥ 17

తా॥ బ్రహ్మమునకు మరణములేనందున యమృత మనఁబడుచున్నది. తనకంటే నితరములేనందున భయకారణమేలేదు గనుక నిర్భయమై యున్నది.

శ్లో॥ ప్రజాపత్యుక్తితాత్పర్యం నానుబుద్ధము భావపి,
రాజ్యవాసనయా చిత్తం తదీయం రాజసంఖలు॥ 18

తా॥ రాజ్యవాసన కలిగియుండినందున వారిమనస్సు రాజసమై యున్నది. కనుకనే ప్రజాపతిచెప్పిన తాత్పర్యము వారిద్దఱికిని బోధపడలేదు

శ్లో॥ అన్యదేహస్య యాఛాయా సా చక్షుష్యుపలభ్యతే,
తామేవాత్మతయా ప్రాహేత్యేషా బుద్ధిరభూత్తయోః॥ 19

తా॥ ఇతరులదేహము యొక్క ప్రతిబింబ మేదికలదో యదితనకంటి యందుఁబడును గావుననదియే యాత్మయని ప్రజాపతిచెప్పినాఁడనుకొని వారు (భ్రమపడినారు)

శ్లో॥ ఛాయాత్మానం దృఢీకర్తుంపునః పప్రచ్ఛతుర్గురుం,
అప్స్వాదర్శేచ యో దృష్టశ్ఛాయాత్మా సోయమేవకిమ్॥ 20

తా॥ తామనుకొనిన ఛాయారూపమునే దృఢపరచుకొనుటకు వారు గురువును మరలఁబ్రశ్నించుచున్నారు. నీటియందు నద్దమందుఁ గనంబడునట్టిదే ఛాయయో నట్టి ఛాయ నేనా మీరుచెప్పినయాత్మ? (అని)

శ్లో॥ తదీయమన్యథా జ్ఞానం బుద్ధ్వాపి ననిరాకరోత్,
సభామధ్యే మానభంగే బుద్ధిభ్రంశో భవేదితి॥ 21

తా॥ వారియొక్క తప్పుటాలోచనను దెలిసియును, గురువుసభలోవారికి మానభంగమగునని వారిమాటఁ ద్రోసిపుచ్చలేదు. మానభంగమైనచో వారిబుద్ధిచెడునను భావమున.

శ్లో॥ స్వేనాక్షిణ్యుపవిష్టోయః స సర్వత్రాపి తిష్ఠతి,
ఇత్యుక్తోపాయతస్తౌ ద్వౌ బోధయామీత్యమన్యత॥ 22

తా॥ కంటియందున్నవాఁడే సర్వత్రాకలఁడని తానుచెప్పినదాని నుపాయముతో వారిద్దరికిని బోధించుటకుఁ బ్రజాపతితలంచెను.

శ్లో॥ శరావే జలయుక్తే వా కేవలా వీక్ష్య తౌ వునః
సాలంకారావవేక్ష్యాథ ఛాయాం నాత్మేతి బుధ్యతామ్॥ 23

తా॥ మొదట నలంకారములు లేకుండఁగుండలోని నీటిలో వారిసనీడ చూచుకొమ్మని, తరువాత నలంకారములు ధరియించిచూచు మనెను. (ఆనీడలో నలంకారములునుఁ గనుపడెను) నీడ తానుకాదని తెలిసికొనుఁడు, (అలంకారములనీడ తానుకాదని తా॥)

శ్లో॥ ఛాయాయా అన్యథాత్వం స్యాత్సాక్షీ చైకవిధః స్థితః,
ఆత్మత్వం నిర్వికారస్య శక్యతే బోద్ధుమంజసా॥ 24

తా॥ నీడతనకన్న వేఱువిధముగా మారవచ్చును. (నీడలోనొకమారుయలంకారములులేవు. రెండవమారు యలంకారములు కలవు. ఇందులోనేది తాను? అలంకారములుకాక మిగిలిననీడ రెండుపర్యాయములను సమానమే రెండవమా రలంకారములధికము) మార్పులేని దాత్మయనిదానింబట్టి తెలిసికొనుఁడు.

శ్లో॥ తథాపి పాపబాహుళ్య ప్రతిబద్ధధియావుభౌ:
ఛాయాత్మతాం శరావోక్త్యా దృష్టాంకృత్వాప్యతుష్యతామ్॥25

తా॥ అయినను విశేషపాప ముండుటవలనఁ బుద్ధిప్రతిబంధము కలవారై వారిద్దఱుఁ గుండనీటిఁ ఛాయా దృష్టాంతము చూచినను తృప్తిని బొందరైరి.

శ్లో॥ కాలేన ప్రతిబంధస్య క్షయే సత్యథ తత్పునః,
ఉపదేశం శరావాఖ్యోపాయం చాలోచ్య మోక్ష్యతే॥ 26

తా॥ కొన్నిదినములకుఁ బాపప్రబంధము క్షీణించిన మరల కుండనీటి దృష్టాంతము మనస్సున కెక్కఁగలదు.

శ్లో॥ ఇత్యుపేక్ష్య గురుస్తస్థౌ తౌ రాజ్యత్యాగతశ్చిరం,
పరియాసం ప్రాప్య సహసా జగతుఃస్వస్వలోకయోః॥ 27

తా॥ ఈలాగునఁ గురువుపేక్షించి యూరకొనెను. వారిద్దఱుఁ జాలదినములనుండి రాజ్యమువదలివేసి తినేమని చింతిల్లుచుఁ దమ తమలోకములకు వేగముగపోయిరి.

శ్లో॥ ఏతౌ ప్రజాపతేః శిష్యావితి భ్రాంత్యా నిషద్యయుః,

తదీయం ప్రాప్య నశ్యేయురితి సోఽఘోషయద్గురుః॥ 28

తా॥ "వీరు ప్రజా పతిశిష్యులు" యని పొరపాటుఁబడి జనులు తప్పు ధారిని బడిచెడెదరు కదాయనిగురువు "వారిదిసరియైన బోధకాదు సుమంఢీ యనిలోకములోఁజాటించెను.

శ్లో॥ విరోచనస్తాను సత్వాచ్ఛీఘ్రం తానసురాన్ప్రతి,
గత్వా దేహాత్మతాం తేభ్య ఉపాదిక్షన్నిజేచ్ఛయా॥ 29

తా॥ విరోచనుఁడా యసురులవద్దకు శీఘ్రముగాఁబోయి దేహమేయాత్మయని వారలకు స్వతంత్రబుద్ధితోఁబోధించెను.

శ్లో॥ అక్షిచ్ఛాయా దేహజన్యా తయా దేహోపలక్షణాత్,
దేహ ఆత్మా స్వస్వదేహం సదా పూజయతాసురాః॥ 30

తా॥ కంటిలోనినీడ శరీరమునుండి పుట్టినది దానినిబట్టి గుర్తింపఁబడినదిదేహము. కనుకఁదేహమాత్మా మీరందఱు మీమీదేహములను బూజించుకొనుఁడు.

శ్లో॥ దేహేదృఢేఽత్రభోగోఽస్తి ముక్తిఃస్యాచ్ఛవపూజయా,
ఇత్యాసురః సంప్రదాయః ప్రాయేణాద్యాపి దృశ్యతే॥ 31

తా॥ ప్రతిదేహమందును భోగముకలదు. శవమును పూజించుటచేతఁ ముక్తిరూపమైన మోక్షముకలుగును, అను సంప్రదాయ మసురులలో నిప్పటికినిగాన వచ్చుచున్నది.

శ్లో॥ ఇంద్రస్తు సాత్వికత్వేన మననం కురుతేఽధ్వని,
అంధ్యాదయోపి ఛాయాయా మలంకారాదయో యథా॥ 32

తా॥ సత్వగుణము కలవాఁడగు యింద్రుఁడు దారిలోఁబాగుగా నాలోచించుకొనుచు నీడలోని యలంకారాదులెట్టివో గ్రుడ్డితనము మొదలగునవియు నట్టివియే.

శ్లో॥ ఏవం సత్యభయం బ్రహ్మ దేహచ్ఛాయా కథం భవేత్,
ఏవం మత్వాసమాగత్య గురోరగ్రే తథాఽవదత్॥ 33

తా॥ ఇట్లుండఁగాఁ దేహచ్ఛాయ యభయమైన బ్రహ్మమెట్లగును? [అనఁగాఁఛాయకు నాశముకలదు, బ్రహ్మమునకు నాశనములేదని తా॥) అని యాలోచించిగురువు దగ్గఱకువచ్చి తానాలోచించిన సంగతిపలికెను

శ్లో॥ పాపక్షయాయ ద్వాత్రింశద్వర్షాణి తపసేవసత్,
పూర్వోపదిష్టం భూయోఽపి బ్రవీమీత్యాహ తంగురుః॥ 34

తా॥ ముప్పదిరెండేండ్లు పాపనాశమునకై తపస్సుచేయు చునుండెను. అపుడు పూర్వముచెప్పినట్లు మరలఁజెప్పెద ననెను.

శ్లో॥ జాగ్రతి స్థూలదేహేన సాంకర్యం శక్యతే తతః,
స్వప్నే యశ్చరతీ వాసా సాక్ష్యాత్మేత్యవగమ్యతామ్॥ 35

తా॥ జాగ్రదవస్థలో స్థూలదేహముతో సాంకర్యము—కూడికకలదు. స్వప్నమందుఁ నేది. చరించుచున్నటులఁ దేహముకనంబడుచున్న దోనది సాక్షియగు నాత్మయని యెఱుంగుము. (స్వప్నమందు స్థూలదేహము లేదని స్పష్టము. జాగ్రదవస్థయందగుచో స్థూలసంబంధము యాత్మకుఁ గలదు. లేదనుట సంకరము,

శ్లో॥ ఆంధ్యరోగాదయో దోషాశ్ఛాయాయాం దేహబింబగాః,
భ్రాంతి స్వప్నేతునైవేతి తుష్టో వవ్రాజ పూర్వవత్॥ 36

తా॥ ప్రతిబింబించినట్టి దేహమందలి గుడ్డిమొదలైనదోషములునీడ యందు గనంబడుచున్నవి. స్వప్నములోనవి యన్నియులేవు. అనుమాట తోఁ దృప్తిపొందినవాఁడై యింద్రుఁడు పూర్వమువలెఁదన చోటికిం బోయెను. (అనఁగాస్వప్నమందు స్థూలదేహములేదు. ఆరోగములులేవు కనుకనాదోషములన్నియు దేహమునవేకాని యాత్మవికావని తా॥

శ్లో॥ మన్వాన స్సన్నన్యదోషా నపశ్యత్స్వప్నమాత్మని,
చోరవ్యాఘ్రాదయో ఘ్నంతీత్యాదీనాగత్య చాబ్రవీత్॥ 37

తా॥ బాగుగ నాలోచించి స్వప్నములో మఱికొన్ని దోషములుకని పెట్టినాఁడు, దొంగలు, పులులు మొదలగునవి తననుబాధించు నట్టిదోషములు స్వప్నములోఁగనిపెట్టి మరలప్రజాపతి వద్దకువచ్చి చెప్పినాఁడు

శ్లో॥ స్వప్నేపి వాసనాదేహ శ్శంక్యేతేతి సుషుప్తిగం,
సాక్షిణం ప్రోక్తవాంస్త స్మైద్వాత్రింశద్వర్ష సేవినే॥ 38

తా॥ స్వప్నమందుఁగూడ వాసనాదేహముకలదు; అనిశంకించిపలి

కెను. (శిమ్మట) ముప్పదిరెండువత్సరములు తపస్సుచేయించి, సాక్షియైన యాత్మసుషుప్తిలో నున్నాఁడని గురువుబోధించెను.

శ్లో॥ తుష్టోఽగచ్ఛత్సుషుప్తిస్థే జాడ్యం దోషమవైక్షత ,
వినష్టసదృశః సుప్తావాత్మేత్యాగత్య చాబ్రవీత్ ॥ 3

తా॥ సంతృప్తినిఁబొంది తనచోటికిఁబోయెను. ఆలోచించి సుషుప్తిలోనున్నవానికి జ్ఞానములేకుండుటయను దోషమునుకనిపెట్టెను. సుషుప్తి యందువినష్టసదృశః – ఏజ్ఞానము లేనిది యాత్మకలదని యింద్రుఁడు గురువువద్దకువచ్చి చెప్పెను.

శ్లో॥ అమూర్తం కారణం దేహం బోద్ధుం పాపక్షయాదసౌ ,
శక్తోఽభూదితి సంతుష్టః పునః ప్రోవాచ తం గురుః ॥ 4

తా. పాపమునశించినందున మూర్తముకాని కారణ శరీరమున దెలిసికొనుటకు నితఁడు సమర్థుడయ్యెనని సంతోషించి గురువు మరల నతనితోఁ బలికెను.

శ్లో॥ పంచవర్షాణి సేవస్వ పాపశేషక్షయాయ తే ,
ఇత్యుక్త్వా సేవతే తస్మై గురుః స్పష్టముపాదిశత్ ॥ 41

తా॥ అయిదువత్సరములు సేవించుము. మిగిలిన పాపమంతయునశించును. అని పలికి యిట్లుసేవించుచున్న యింద్రునికొఱకు స్పష్టముగా గురువుపదేశించెను.

శ్లో॥ మఘవన్యత్త్వయా బుద్ధం శరీరం తత్త్రిధా స్థితం ,
స్థూలం సూక్ష్మం కారణం చ తత్తు సర్వం వినశ్వరమ్ ॥ 42

తా॥ ఇంద్రుఁడా! నీవు తెలిసికొనిన శరీరము మూఁడువిధములు. స్థూలము, సూక్ష్మము, కారణము, అని ఇవన్నియునశించిపోవును.

శ్లో॥ అనశ్వరాత్మతత్త్వస్య ప్రవేష్టుర్జీవరూపతః ,
భోగాధిష్ఠానమేవైతద్వపుర్నాస్యాత్మతాఽస్తి హి ॥ 43

తా॥ జీవరూపమునఁ బ్రవేశించునట్టి యాపరమాత్మకు భోగముల కధిష్ఠానమగును. గానియీశరీరముపరమాత్మకానేరదు.

శ్లో॥ జాగ్రత్స్వప్నసుషుప్తేషు భాసయేద్యో వపుస్త్రయం ,

స సాక్ష్యాత్మాబ్రహ్మతాస్య సుఖదుఃఖాదివర్జనాత్॥ 44

తా॥ జాగ్రత్స్వప్న సుషుప్తులయందీ మూఁడు దేహములనుభాసింప జేఁయునదిసాక్ష్యాత్మ, సుఖదుఃఖాదులుదానికిలేనందుననదియే బ్రహ్మము.

శ్లో॥ ఆత్మనః ప్రతిబింబో యః సోఽయం దేహే ప్రవిష్టవాన్ ,
ప్రతిరూపో బభూ వేతి శ్రుత్యంతరసమీరణాత్ ॥ 45

తా॥ ఆత్మయొక్కప్రతిబింబమే దేహమందు ప్రవేశించినది. "రూపం రూపం ప్రతిరూపోబభూవ" యనుశ్రుతి యీవిషయమునుజెప్పుచున్నది

* ఈభావమే మూఁడవఅధ్యాయములో 85, 86, శ్లోకములందు. వివరింపఁబడినది. దానికిఁబాత్రిపదికక్రింద వ్యాఖ్యానముసేయంబడినది అందుఁజూఁడుడు. అ. సు. శర్మ.

శ్లో॥ సభోక్తా త్రిషు దేహేషు తాదాత్మ్యమభిమన్యతే ।
సశరీరఃస్వకర్మోత్థే భుంక్తేవశ్యం ప్రియాప్రియే . 46

తా॥ మూఁడు దేహములందు ననుభవించువాఁడగు నఁతడు దేహమే నేనను తాదాత్మ్యమును దలఁచును, తనపూర్వకర్మమువలన సంభవించిన శరీరముతోఁగూడి యిష్టానిష్టకములను తప్పకయనుభవించును.

శ్లో॥ అశరీరం సాక్షిణం తు స్పృశేతే న ప్రియాప్రియే,
సంసారతదభావౌ ద్వౌ సుస్థితౌ కర్తృసాక్షిణోః. 47

తా॥ శరీరములేనట్టి సాక్షిని పుణ్యాపాపములంటవు, సంసారము కర్తయగుజీవునిది. అదిలేకుండుట సాక్షిది. ఈరెండునుయిట్లున్నవి.

శ్లో॥ ఏవం వ్యవస్థితేఽప్యజ్ఞః కర్తృదేహేషు సాక్షిణం,
అశరీరం ప్రవేశ్యాశు సుఖం దుఃఖంచ మన్యతే. 48

తా॥ ఇట్టి యేర్పాటుయుండగానజ్ఞానికర్తయొక్క శరీరములందు (నిజముగా) శరీరమేలేని సాక్షిని ప్రవేశపెట్టి సుఖదుఃఖములు (తనవని) తలఁచును, (దేహముసవేగాని, యాత్మవికావనితా॥)

శ్లో॥ వివేకే సతి సాక్ష్యేవ శరీరేభ్య స్సముత్థితః,
స్వాభావికేన బ్రహ్మాత్మరూపేణ వ్యవతిష్ఠతే 49

తా॥ వివేకముగలిగి యోచించినట్లన సాక్షి యేశరీరములనుండి, విడి స్వభావసిద్ధమైన బ్రహ్మరూపుడు తానైయున్నాడు.

శ్లో॥ అస్మిన్నర్థే సాక్షితుల్యా దృష్టాంతా దేహవర్జితాః,
వాయ్వభ్రవిద్యుతాం నాస్తి హస్తపాదాదిమద్వపుః, 50

తా॥ ఈవిషయమున దేహములేని సాక్షితోసాటియైనదృష్టాంతముల (ఈముందుఁ జెప్పఁబడును.) వాయువునకు మేఘమునకు మెఱుపునకుఁగాళ్ళు చేతులు మొదలగునవయవములతోఁగూడిన శరీరము లేదు. (దీనికిముంద శ్లోకమునకును సంబంధముకలిపి వాక్యముబోధించుకొననగును,)

శ్లో॥ అదేహా వృష్టిసిద్ధ్యర్థం ఆకారాన్ కాంశ్చిదాప్నువన్,
వృష్టినిష్పాదకస్తత్రదాకారో వ్యోమ్ని దృశ్యతే. 51

తా॥ దేహములేనివైవాయ్వాదులువర్షముకురియుటకుఁగొన్నిరూపమున బొందినవి. ఆయాయాకారమువర్షము కురిపించునట్టిది యాకాశమందుఁ గనఁబడుచున్నది.

శ్లో॥ ఆకారా వృష్టికాలాత్ప్రాగ్వ్యోమ్ని గూఢా నతు స్ఫుటాః,
తతో వ్యోమ్నః సముత్థాయ నిదాఘే జ్యోతిరాప్నువన్, 52

తా॥ వర్షకాలమునకుముందు యాకాశమునగూఢముగా వాయ్వాదు లయాకారములుండును, అందఱికిఁదెలియునట్లుండవు. పిమ్మటనాకాశము నుండి లేచి గ్రీష్మఋతువులోఁ దేజస్సునుబొందుచున్నవి. [ఆకారములు]

శ్లో॥ సంతాపాఖ్యం పరంజ్యోతిః ప్రాప్య తేన దృఢీకృతాః,
వృష్టికాలే స్వస్వరూపం స్ఫోరయంతీతి దృశ్యతే. 53

తా॥ సంతాపమనెడు గొప్పజ్యోతిని-తేజస్సునుబొంది యాతేజస్సు చేతఁగట్టుపడి వర్షముకురియునపుడు దమదమరూపములను స్ఫురింపఁజే యుచున్నవి. [పూర్వశ్లోకములోనియాకారములుకర్త]

శ్లో॥ తథా యమశరీరః సన్ సాక్ష్యజ్ఞానతిరోహితః,
దేహేంతర్యాయ వపుషో వివేకేన సముత్థితః. 54

తా॥ అట్లే యీసాక్షిశరీరము లేనిదయ్యును దేహమందులోపలనుం డి యజ్ఞానముచేత మూతవేయబడెను. శరీరమునుండి వివేకముతోబయ

లు వెడలినదై, [ముందుశ్లోకముతో సంబంధము]

శ్లో॥ పరం జ్యోతిర్బ్రహ్మరూపం ప్రాప్య వాక్యోత్థబోధతః
స్వేన వాస్తవరూపేణనిర్ద్వైతే నావభాసతే. 55

తా॥ (శరీరమునుండి బయటకువచ్చి] గురువుయొక్కగాని, శ్రుతియొక్కగాని యుపదేశమువలన బ్రహ్మరూపమైనపరమజ్యోతినికలిసి, రెండవది లేనివాస్తవరూపముతోఁ బ్రకాశించును. వాక్యబోధవలన శరీరము నాదికాదను బుద్ధిగలుగగానే స్వస్వరూపప్రాప్తి కలుగునని తా॥)

శ్లో॥ స్వతఃసాక్షీ సంప్రసాదః కాలుష్యేణ వివర్జనాత్,
అవిద్యయా స్యాత్కాలుష్యం దేహతాదాత్మ్యవిభ్రమాత్. 56

తా॥ కలుషత్వములేనందువలన సాక్షిసహజముగనే పరిశుద్ధము, అజ్ఞానమువలన కలుషత్వముకలిగెను. (అదెందుచేతననిన] దేహము నేనను భ్రమను బొందుటవలన.

శ్లో॥ జాగరేస్థూలసూక్ష్మాభ్యాం తాదాత్మ్యాద్వ్యాధయోఽఖిలాః,
ఆధయశ్చాస్య సంతీదం మహాకాలుష్యమిష్యతే. 57

తా॥ జాగ్రదవస్థయందు స్థూలదేహము నేననెడు తాదాత్మ్యమువలన రోగములున్ను, సూక్ష్మదేహము నేననెడు తాదాత్మ్యమువలన మనో వ్యాధులున్ను గలుగుచున్నవి ఇదియేగొప్పకాలుష్యము కుళ్ళు-మాలిన్యము.)

శ్లో॥ ఈషత్కలుషతా స్వప్నే సూక్ష్మమాత్రాభిమానతః,
సుప్తౌ తేనాపి హీనత్వాదయమాత్మా ప్రసీదతి ॥ 58

తా॥ స్వప్నమందు సూక్ష్మదేహముతో మాత్రము యభిమానము కలిగినందువలనఁ గొద్దికాలుష్యముకలదు. సుషుప్తిలోనదియు లేనందున నీయాత్మ నిర్మలమైయున్నది.

శ్లో॥ కాలుష్యబీజమజ్ఞాన మస్త్యతాత్రవివేచినః,
బీజేనాపి విహీనత్వాత్సమ్యగేవ ప్రసీదతి ॥ 59

తా॥ విషయమును బాగుగాయోచించిన వానికి సమస్తమాలిన్యమునకుఁ బీజమైన యజ్ఞానము సుషుప్తిలోఁగలదు. ఆబీజముకూడ లేనందు

వలన (నాత్మ) శుద్ధమైయుండును.

శ్లో॥ స్వతః సాక్షి సంప్రసాదః తత్స్వరూపానుభూతయే
సముత్థానం భవేదస్య దేహాదిభ్యో వివేచనే ॥ 60

తా॥ సాక్షి సహజముగాఁ బరిశుద్ధమే ఆస్వరూపమును యనుభవము తెచ్చుకొనుటలో వివేకముకలిగిన దేహాదులనుండి విడుదలఁదనకుఁ గలుగును.

శ్లో॥ సముత్థితస్య జీవత్వనివృత్త్యై బ్రహ్మరూపతాం,
మహావాక్యాని సర్వాణి బోధయంత్యతియత్నతః ॥ 61

తా॥ జీవత్వము మరలించుటకు [శరీరమునుండి] విడుదలఁగలవాఁడు బ్రహ్మస్వరూపుండని యతిప్రయత్నపూర్వకముగ మహావాక్యములన్నియు బోధించుచున్నవి. మహావాక్యములు – ఉపనిషద్వాక్యములు

శ్లో॥ పరం జ్యోతిర్బ్రహ్మరూపం ప్రాప్య వాక్యార్థబోధతః,
ఉత్తమః పురుషః సస్యాద్యః పురాక్షిణి వర్ణితః ॥ 62

తా॥ మహావాక్యములలో బోధవలన పరంజ్యోతియగు బ్రహ్మరూపమునుబొంది యాజీవుఁడు త్తమపురుషుఁడగును. అతఁడెవ్వఁడనిన – కంటియందేపురుషుఁడు పూర్వమువర్ణింపఁబడెనో యాపురుషుఁడని యన్వయము.

శ్లో॥ దేహాదజ్ఞానతః కార్యాత్కారణాచ్చాప్యయముత్తమః,
జీవత్వహానాద్బ్రహ్మత్వ భావాచ్చోత్తమతోచితా ॥ 63

తా॥ దేహముకంటెను, యజ్ఞానముకంటెను, యజ్ఞానకార్యముకంటెను, కారణముకంటెను, గూడనితఁడుత్తముఁడు. జీవత్వముపోయినం మనఁ బ్రహ్మత్వము కలిగినందున నుత్తముఁడనఁదగియున్నది.

*॥ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ,
క్షరః సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥ 64

తా॥ లోకములోఁబురుషులిద్దరు. క్షరుఁడని యక్షరుఁడని క్షరుఁడు సర్వభూతముల మొత్తము. కూటస్థుఁడు మార్పులేకయుండువాఁడు యక్షరుఁడనంబడును. (క్షర – నాశముచెందునది. అక్షర – నాశములేనిది

*శ్లోకమునకుసరియైనశ్లోకముగీతయందుఁగానవచ్చుచున్నది.జూడుడు.

శ్లో॥ ద్వావిమౌ పురుషౌలోకే క్షరశ్చాక్షరఏవచ,
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షరఉచ్యతే॥గీ. అ. 15. శ్లో. 16
ఇతరగ్రంథములలోని శ్లోకములీ మహాగ్రంథమున నెన్నికలవో యూహింపనశక్యము. అ. సు. శర్మ.

శ్లో॥ ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః,
ఇత్యాహ భగవాన్కార్యకారణాభ్యాం తముత్తమం ॥ 65

తా॥ "వీరిద్దఱికంటె వేరుగానుండువాఁడుత్తమపురుషుఁడు. అతఁడు పరమాత్మయనంబడును." అని కార్యకారణముల రెంటికంటె నితని నుత్తమునిగాఁజెప్పెను. (కూటస్థుఁడుప్రతిశరీరమందును ప్రతిబింబమైన జీవునకుఁబింబమై బహుధాకలఁడు. కూటస్థచైతన్యములు యొకేపరమాత్మలోనిమిడియున్నవి. కనుకఁబరమాత్మయే యుత్తమపురుషుఁడు. అని మూఁడవపురుషుని కృష్ణభగవానుఁడు చెప్పినాఁడనితాత్పర్యము.

శ్లో॥ ఉత్తమోఽయం పుమాన్మూఢప్రాణినామపి విద్యతే,
తత్ర తత్త్వవిదః కోఽతిశయః స్యాదితి చేచ్ఛృణు ॥ 66

తా॥ ఈయుత్తమపురుషుఁడు మూఢప్రాణులయందును [చెట్లు, పురుగులు మొదలగునవి) కలఁడుకదా! అతనివిషయమున తత్త్వవేత్త – జ్ఞానికి గొప్పతనమేమి? (అతనిని దెలియుటవలన నతిశయమేమని తా॥)

శ్లో॥ స తూత్తమబ్రహ్మరూపం తత్త్వవిత్స్వాత్మవస్తుని,
పర్యేతి స్వాత్మబుద్ధ్యైతం సర్వదేహస్థమీక్షతే ॥ 67

తా॥ ఆజ్ఞానిస్వాత్మ, బ్రహ్మమను బుద్ధితోనుత్తమబ్రహ్మరూపమును బొందును. దానిని యన్నిదేహములందునున్న దానింగాఁజూచును.

శ్లో॥ ఇంద్రరాజాదిదేహేషు నానాఖాద్యాని భక్షయన్,
బాలైః సాకం హసన్‌స్త్రీభిః కదాచిద్రమతేసహ ॥ 68

తా॥ఇంద్రుడు, రాజు యిత్యాదిదేహములందు నానాఖాద్యములను – [1[భక్ష్యముఁ నుదినుచు బాలురతోఁగూడినవ్వుచు, నొకపుడుస్త్రీలతోఁగూడ విహరించుచు (ముందుకన్వయము]

శ్లో॥ యానైః క్వాఽపి జ్ఞాతిభిశ్చ సహితో మోదతేఖలు
నకదాచిత్స్మరత్యే తద్వపుర్జన సమీపగమ్ ॥ 69

తా॥ కొన్ని యెడలన శ్వాదివాహనములతోను, తన జ్ఞాతిబంధువుల తోను గూడి యానందించును. ఎపుడుగాని తన దేహమీ జనులసమీప మునందున్నదని తలంపఁడు.

శ్లో॥ ఏతద్దేహేన తాదాత్మ్యభ్రాంత్యా దుఃఖమభూత్పురా,
వివేకేన భ్రమేఽపేతే తద్దుఃఖం నాద్య వీక్షతే॥ 70

తా॥ ఈదేహముతోఁదాదాత్మ్యమును బొందినభ్రాంతి- అనఁగా నేను దేహమనుభ్రాంతివలనఁ గలిగిన దుఃఖమేదియో, నదివివేకమువలన న శింపఁగా నాదుఃఖమిపుడు యాలోచింపనే యాలోచించడు.

శ్లో॥ ఇంద్రరాజాదిదేహేషు నతాదాత్మ్యం పురాపిచ,
అతోన తద్దేహదుఃఖశంకాఽప్యస్య నవిద్యతే॥ 71

తా॥ ఇంద్రుఁడు, రాజుమొదలగు వారిదేహములందుఁ బూర్వముఁ గూడ తాదాత్మ్యము- ఏకత్వములేనందున వారిదేహములందున్న దుః ఖముయితనికిఁగలదా లేదాయను సంశయమేలేదు.

శ్లో॥ సుఖాని తద్దేహగాని సాక్షీ సర్వాణ్యవేక్షతే,
సాక్ష్యాత్మత్వాభిమానీ సన్ జ్ఞానీ తాన్యభిమన్యతే॥ 7[illegible]

ఆదేహములందున్న సుఖములన్నిఁటిని సాక్షి తెలుసుకొనుచున్నాఁడ సాక్ష్యాత్మ లందభిమానముగలిగి జ్ఞానియాసుఖముల నభిమానించును

శ్లో॥ దుఃఖాన్యవీక్ష్యతే సాక్షీ తథాప్యేతేషు తత్త్వవిత్,
నాభిమానముపాదత్తే దుఃఖానాం మాయికత్వతః॥ 7[illegible]

తా॥ సాక్షియఁగునయాత్మజ్ఞానిదుఃఖములనుగూడఁదెలియుచున్నాఁడు[illegible] ని, వాటియందభిమానముబొందడు.ఏమనదుఃఖములన్నియుమాయవలన గలిగినవని యతఁడెఱుఁగును, (దీనివలనఁదెలియునదేమన [illegible] సుఖము, దుఃఖముజగత్తులోఁగలవు. అందుసుఖము [illegible]న్మదని, దుః ము మాయదని జ్ఞానితలఁచునని తాత్పర్యము.

* అనువాదకులు శ్రీశాస్త్రిగారు 'ఖాద్య' 'శబ్దమునకు' [illegible] యర్థముఁవ్రాసినారు. 'నానాఖాద్యాదిభక్ష్యయన్' యనిమూలము. [illegible] భక్ష్యమనియేయర్థము జెప్పికొనిన యేనుఁగులు, గుఱ్ఱములు భక్షించు భక్ష్యములేయగునా? అనిశంక. అట్లుగాక 'ఖాద్యము' [illegible]

అని చెప్పుకొన్నచో నన్నిజీవుల యాహారములకును వర్తించును.
ఖాద్యము - భుజించునట్టియాహారము వస్తువుయనియర్థము.

శ్లో॥ బ్రహ్మానందస్య లేశాః స్యురానందా విషయోత్థితాః
అత స్తత్వవిదః పక్షపాతో హ్యేతేషు విద్యతే. 74

తా॥ విషయములవలనఁ గలిగిన యానందములన్నియుఁ బ్రహ్మా
నందములోని లేశములగును. కనుకఁ దత్వమెఱింగినవానికి వాటియందు
బక్షపాతము కలదు.

శ్లో॥ పుణ్యమేవా ముమాప్నోతి న దైవాత్పాపమాప్నుయాత్,
ఇతి శ్రుత్యంతరం బ్రూతే సుఖం సర్వాత్మదర్శినః, 75

తా॥ పుణ్యమే యతనిం జెందును, దైవాత్తు-అనఁగాఁ దన ప్రయ
త్నములేక వచ్చిన పాపమతని నంటదు; అని యొకశ్రుతి చెప్పుచున్నది.
సర్వము తన యాత్మయని తలంచిన వానికి సుఖము కలదు.

శ్లో॥ ప్రజాశ్శోచంతి యత్కించిత్తాసామేవ భవేదిదం
న సర్వాత్మదృశోఽస్తీతి ప్రాహైతదపి సా శ్రుతిః. 76

తా॥ ఏయొకదానింగూర్చి ప్రజలు దుఃఖింతురో వారికే, దాని
దుఃఖము కలుగును. సర్వమాత్మయని చూచువాని కాదుఃఖముండదని
యా శ్రుతి చెప్పుచున్నది.

శ్లో॥ సర్వాత్మత్వేఽపి దేహాదిదోషలేపో న మేఽస్తిహి,
అదుష్టా సూర్యభా యద్వచ్చండాలాదిస్పృగప్యసౌ. 77

తా॥సర్వమాత్మ మనుదృష్టియుండినను నాకుదోషముర వ్వంతయునంటదు
ఎట్లనిన:—దోషము లంటని సూర్యకాంతి చండాలునిపైఁ బడియు
మైలపడలేదుకదా!

శ్లో॥ బ్రహ్మాద్యాః స్థావరాంతా యే ప్రాణినో మే వపుః స్మృతాః
కామక్రోధాదయో దోషా జాయేరన్మే కుతోఽన్యతః. 78

తా॥ బ్రహ్మము మొదలు చెట్లవఱకుంగల ప్రాణులేవిగలవో య
వన్నియు నా దేహములై యున్నవి. కామక్రోధాదిదోషములు. యితర
వస్తువింకొకటి లేనందున దేనివలన నాకుఁ గలుగును? (కలుగవనితా॥)

శ్లో॥ ఇత్యాచార్యా బ్రహ్మబోధకుశలా అభవన్పురా,

శ్లో॥ ఈశ్వరేణాస్య దేహస్య ప్రేరణాయ నియోజితః,
ప్రాణ స్తద్భోగదేశేఽసుం దేహం నయతి కర్మణా. 85

తా॥ ఈ దేహము నడిపించుటకుఁ బ్రాణమీశ్వరునిచే నియమింపఁ బడివాని భోగముగల చోటికి; యీ దేహమును దానిపనితో నడి పించును.

శ్లో॥ గర్భస్థానాం చ బాలానాం నిర్వాహో వపుషో యథా
జీవన్ముక్తస్య దేహేఽపి నిర్వాహస్స్యాత్తథా నకిమ్. 86

తా॥ కడుపులోనున్నబిడ్డకుఁ దేహయాత్ర యెటుల నిర్వాహము పొందుచున్నదియో, నటులే జీవన్ముక్తునకు దేహయాత్రానిర్వాహమేల కలుగదు? (కలుగునని తా॥)

శ్లో॥ సమాధావాత్మరూపేణ వ్యుత్థానే భోగ్యరూపతః,
సర్వానందాన్సదా భుంక్తే ముక్తస్యాతిశయోహ్యయమ్. 87

తా॥ సమాధిలోనాత్మస్వరూపముగాను, సమాధినుండి లేచిన తరు వాత భోగ్య వస్తురూపముగను, యానందములన్నియునుముక్తుఁ డను భవించును. అదియే యితరులకన్న వాని కాధిక్యము.

శ్లో॥ ముక్తేన బుద్ధసాక్ష్యేవ సర్వాక్షేషు విభావ్యతాం,
తత్తదింద్రియ సంయుక్త త్రిపుటీం భాసయత్యసౌ. 88

తా॥ ముక్తునిచేత తెలియంబడిన యీ సాక్షి యందఱికనుల యం దును (ఉన్నటుల) యూహింపనగును. ఆయా యింద్రియములకుఁ గోచ రించిన త్రిపుటిని యా సాక్షియే ప్రకాశింపఁజేయును. (తెలియువాఁడు తెలివి, తెలియఁబడునది త్రిపుటి యనంబడును)

శ్లో॥ భాసమానే సాక్షితత్త్వే తద్భాసా భాస్యమింద్రియం,
చక్షుర్వ్యాప్యత్యభివ్యాప్య రూపం సర్వం ప్రకాశయేత్. 89

తా॥ సాక్షితత్త్వము భాసించునపుడు, యతని ప్రకాశమువలన దృష్టి ప్రకాశించి యాకాశమందు వ్యాపించినదై రూపమును బ్రకాశింపఁ జేయును,

శ్లో॥ ద్రష్టాఽహంకృత్యవిచ్ఛిన్నో దర్శనం చక్షుషః క్రియా,

సుఖమాత్రగ్రాహిణో ఽత్ర దృష్టాంతాః సంత్యనేకశః 7

తా॥ అని బ్రహ్మజ్ఞానవంతులగు గురువులు సుఖముమాత్రము గ్రహించినవారైరి. ఈ విషయమున ననేకదృష్టాంతములుకలవు.

శ్లో॥ వృక్షే మధుకరః పుష్పరసం గృహ్ణాతి నేతరత్,
యతిర్భిక్షాముపాదత్తే నాశౌచం కస్య చిద్గృహే.

తా॥ చెట్టున పుష్పరసమును తుమ్మెద తీసుకొనును. మఱి దేని దీయదు. సన్యాసి భిక్షనే గ్రహించునుగాని, (భిక్షయిచ్చిన యింటివా యింటఁగల) యాశౌచమును-మయిలను బొందఁడు.

శ్లో॥ మూర్ఖస్యాపి సుఖే పక్షపాతోఽస్తీత్యుచ్యతే యది,
తర్హి తస్య ప్రసిద్ధ్యర్థం తత్త్వం సోఽప్యధిగచ్ఛతు

తా॥ (జ్ఞానికే సుఖపక్షపాతమంటివేల? మూర్ఖునకుఁ గూడను మందుఁ బక్షపాతమున్నదికదా! అని యందువేమో! అట్లైన ప్రసిద్ధికొఱకు వాఁడు కూడఁ దత్త్వము తెలియుఁగాక. (బాధకమేమని తా

శ్లో॥ తత్త్వే బుద్ధే స్వదేహే న తాదాత్మ్యం న స్మరత్యసౌ,
తేన దుఃఖే వినష్టేఽథ సుఖమేవ స దేక్షతే.

తా॥ తత్త్వమతనికి బోధపడిన దేహముతోఁ దాదాత్మ్యమును దఁ చనే తలఁపడు. దానిచేత దుఃఖము నశింపఁగాఁ బిమ్మట సుఖము యనుభవించును. (లేక సుఖమే గోచరించును.)

శ్లో॥ తాదాత్మ్యస్యాఽస్మృతౌ దేహనిర్వాహో నేతి చేచ్ఛృణు,
అశ్వాదినేవ ప్రాణేన ప్రేరితం రక్ష్యతే వపుః.

తా॥ తాదాత్మ్యమును స్మరించకపోయిన దేహయాత్రయే జరు నేరదనెదవా? అట్లైన వినుము. అశ్వాదులు రథము నీడ్చుకొనిపో నట్లు ప్రాణమే శరీరమును నడిపించుకొనును.

శ్లో॥ రథే ప్రయోగయోగ్యోఽశ్వః శిక్షితస్సారథిం వినా,
స్వయమేవ సదాభ్యాసాద్గంతవ్యం ప్రాపయేత్స్థలు.

తా॥ రథమును లాగుట బాగుగ నేర్చినగుఱ్ఱము సారథి లేకున్న నిత్యాభ్యాసమువలన స్వయముగానే చేరవలసిన చోటికి చేర్చునుగదా

దృశ్యం రూపమియం సర్వా త్రిపుటీ భాతి సాక్షిణి. 9

తా॥ అహంకారమం దెడ తెగకఁ బ్రతిఫలించిన చైతన్యము ద్రష్ట-చూచువాఁడు, కంటిపనిచూచుట, చూడంబడునది రూపము. ఈత్రిపుటి యంతయు సాక్షియందు భాసించుచున్నది.

శ్లో॥ సాక్షిణో భాసకత్వేఽపి రూపగంధాదిభిత్తయే,
చక్షుర్ఘ్రాణాద్యక్షజాతం సర్వసాధారణం మనః. 91

తా॥ సాక్షిసర్వభాసకుఁడైనను రూపము, గంధము మొదలగు విషయములను వేరువేరుగాఁ గ్రహించుటకు గన్ను, ముక్కు యిత్యాదిఁ దింద్రియములు కలవు మనస్సు యన్నియింద్రియములను సమానముగా సంబంధించియుండును.

శ్లో॥ జిఘ్రాణీయమహం గంధ మిత్యాది త్రిపుటీమిమాం,
సదా భాసయతే సాక్షీ స ఏవాత్మోత్తమః పుమాన్, 92

తా॥ నేను గంధమును, వాసనచూచెదను అనునీ త్రిపుటిని యెల్లప్పుడు సాక్షి ప్రకాశింపఁజేయును. ఆసాక్ష్యాత్మయేయుత్తమపురుషుడు.

శ్లో॥ మనోఽస్య దైవం చక్షుఃస్యాత్ కాలత్రయవిభాసనాత్
తేన భుంక్తే బ్రహ్మలోకస్థితాన్కామాన్నిజాత్మని॥ 93

తా॥ ఈ సాక్షికి మనస్సు దైవచక్షుస్సు (అనఁగా నన్ని యింద్రియములకుఁ బదులు మనస్సుతోనే విషయములన్నియుఁ దెలిసికొనును,) మూఁడుకాలములను బ్రకాశింపజేయును గనుకనామనస్సుతోనే బ్రహ్మలోకములోని కోరికలనుగూఁడఁదనయాత్మయందనుభవించును (జీవులవలె నాయాకాలములం దాయాయింద్రియములతో నాయా విషయములుదెలియనక్కఱలేదు.సర్వకాలములందుసర్వవిషయములనుదెలియునని తా)

శ్లో॥ దేవాః సర్వే తమాత్మానముపాస్య ప్రాప్నువంత్యమూన్
కామాన్ లోకాంశ్చాత్మతత్వం బుద్ధ్వా సర్వాత్మతాం జగుః. 94

తా॥ దేవతలందఱును ఆయాత్మనుఁ గొలిచి యీ కోరికలను, యీ లోకములను బొందుచున్నారు. ఆత్మతత్వమెఱింగి సర్వాత్మత్వము చాటుచున్నారు.

శ్లో॥ అన్యోఽపి య స్తమాత్మానమన్విష్య గురుశాస్త్రతః,
సానుభూత్యా విజానాతి స తానాప్నోతిదేవవత్. 9!

తా॥ ఇతరుఁడు కూడ నాయాత్మను గురూపదేశమువలన, శాస్త్రము వలనఁ దన యనుభవమువలనఁ దెలిసికొనును. ఆకామాదులను దేవతల వలెనె పొందును. (ఇందు 'ఁడే'కాక యితరుఁడు కూడనని యన్య శబ్దార్థము.)

శ్లో॥ ప్రజాపతిరువాచైవమింద్రాయేత్థం పునః పునః,
ఏకాధికం వర్షశతం సేవిత్వాఽసౌ చ లబ్ధవాన్, 96

తా॥ ఇట్లు, యింద్రునికొఱకు మాటిమాటికిఁ జెప్పెను. నూట యొక్క (101) సంవత్సరము ప్రజాపతిని సేవించి యింద్రుఁడు జ్ఞానమును బొందెను.

శ్లో॥ గురుశుశ్రూషయా పాపం విద్యాయాః ప్రతిబంధకం,
అపైతి విద్యా లబ్ధా స్యాదిత్య త్రేంద్రో నిదర్శనమ్ 97

తా॥ విద్యకుఁ బ్రతిబంధకమైన పాపము గురుసేవవలన నశించును. ఇట్లు గురుసేవచేసి యింద్రుఁడు విద్యను బొందుటయే దీనికి నిదర్శనము.

శ్లో॥ సర్వజ్ఞేనోపదిష్టాపి ప్రతిబంధక్షయం వినా,
న లభ్యతేఽత్ర దృష్టాంతో విరోచన ఉదీరితః, 98

తా॥ సర్వజ్ఞుఁడైన ప్రజాపతి యుపదేశించినప్పటికిని పాపమునశింప నందున (విద్య–జ్ఞానము) లభించలేదు, దీనికి విరోచనుఁడే దృష్టాంతము

శ్లో॥ గురుః కారుణికో భూత్వా సోఢ్వాయాసం పునః పునః,
ప్రజాపతిరివ ప్రాప్తాననుగృహ్ణాత సర్వథా. 99

తా॥ గురువు దయాళువై శ్రమకునోర్చి మాటిమాటికిఁ దనవద్దకు వచ్చిన శిష్యులకుఁ బ్రజాపతి యనుగ్రహించినట్లనుగ్రహించుఁగాక!

శ్లో॥ ప్రజాపతేరియం విద్యా కథితానుగ్రహాద్గురోః,
సచ్ఛిష్యాననుగృహ్ణాతు విద్యాతీర్థమహేశ్వరః. 100

ఇతిశ్రీ విద్యారణ్యమునికృతే అనుభూతిప్రకాశే ఛాందోగ్యప్రజాపతి విద్యాప్రకాశో నామ ప్రంచమోఽధ్యాయః.

తా॥ గురువనుగ్రహామువలన నీవిద్య ప్రజాపతిచేతఁ జెప్పంబడెను. విద్యాతీర్థమహేశ్వరుఁడు యోగ్యశిష్యులననుగ్రహించుఁగాక!

ఇట్లు శ్రీ విద్యారణ్యముని రచించిన యనుభూతి ప్రకాశమందు ఛాందోగ్యమందలి బ్రిజాపతివిద్యాప్రకాశమునకుఁ బంకుపల్లిమల్లయ్యశాస్త్రికృతాంధ్రానువాదమైదవప్రకరణము.

శ్రీ శ్రీ శ్రీ

* ఓం *

అనుభూతిప్రకాశము.

షష్ఠోధ్యాయము.

శ్లో॥ బ్రహ్మవిద్యాం శౌనకాయ యామువాచాంగిరా మునిః,
అధర్వణే ముండకేఽసౌ విశదీకృత్య వక్ష్యతే॥ 1

తా॥ శౌనకఋషికి యే బ్రహ్మవిద్యను యంగిరసముని చెప్పినాఁడో యధర్వణవేదమందలి ముండకోపనిషత్తులోఁ జెప్పంబడిన యావిద్యను నేను స్పష్టపరతును.

శ్లో॥ చతుర్ముఖాదికే సంప్రదాయే యో మునిరంగిరాః,
ఉపసద్య యథాశాస్త్రమేతం పప్రిచ్ఛ శౌనకః. 2

తా॥ బ్రహ్మమొదలుకొనిన సంప్రిదాయములోని వాఁడంగిరుఁడు శాస్త్రిప్రికారము గురువును సేవించి యీ శాస్త్రిమును శౌనకుఁ డడిగెను.

శ్లో॥ ఏకస్మిన్విదితే సర్వం విజ్ఞాతమితి వైదికీ,
ప్రిసిద్ధిరస్తి తద్వస్తు కిం స్యాన్నిశ్చిత్య మే వద. 3

తా॥ ఒక్కటి తెలిసిన సర్వముఁ దెలియునని శ్రుతియందుఁ బ్రిసి

ద్ధము కలదు. ఆ వస్తువేదో నిశ్చయించి నాకుం జెప్పుము.

శ్లో॥ శృణు విద్యే ఉభే తావద్వేదితవ్యే పరాపరే,
పృష్టం వస్తు తయోర్మధ్యే గమ్యతే పరవిద్యయా. 4

తా॥ వినుము రెండువిద్యలు తెలియఁదగినవి. పరవిద్య, యపర విద్య యని నీ వడిగిన వస్తు వారెంటిలోఁ బరవిద్య చేతఁ దెలియును.

శ్లో॥ షడంగసహితా వేదా విజ్ఞాయంతే యయా ధియా,
సా ధీరపరవిద్యా స్యాద్బ్రహ్మధీస్తు పరా మతా. 5

తా॥ ఆఱు యంగములతోఁగూడిన నాలుగువేదములు దేనిచేఁ దెలియఁబడునో యది యపరవిద్య యగును. బ్రహ్మజ్ఞానమగుచోఁ బర విద్య యనఁబడును.

శ్లో॥ ఉపనీతేన విజ్ఞేయా వేదా స్సర్వే న తావతా.
బ్రహ్మధీః కింతు వైరాగ్యే స్యాదాచార్యోపదేశతః. 6

తా॥ ఉపనయనము చేయఁబడిన వాఁడన్ని వేదములు చదుః నర్హుఁడు. అంతమాత్రముకాదు. ఇంకేమనిన బ్రహ్మజ్ఞానము, వైరా గ్యమున్నపుడు కలుగును. అయ్యది గురూపదేశమువలన సంపా ప్తించును.

శ్లో॥ వైదిక్యేఽప్యధికారస్య భేదాదుక్తా పృథక్పరా,
విప్రాః పరివ్రాజకాశ్చ తిష్ఠంతీతి యథా తథా.

తా॥ వేద మొక్కటే యయ్యును, యర్హతనుబట్టి పరవిద్య వేఱుగా జెప్పంబడెను. బ్రాహ్మణులు, సన్యాసులుఁ గలరు. వారివారికి వేఱ వేఱు (అర్హత యని తా॥ విప్రులు-కర్మాధికారులె, బ్రాహ్మణులనః విప్రులనుటవలన నిచట విశేషముండునని తాత్పర్యము.]

శ్లో॥ యస్యామపరవిద్యాయాం కర్మాణ్యుక్తాని సాధకాః,
కుర్వంతి కర్మభి శ్శుద్ధిం పరవిద్యా కరోతి హి.

తా॥ అపరవిద్యయందుఁ జెప్పఁబడిన కర్మలను సాధకులు చేతుర కర్మలతో శుద్ధిని పరవిద్య చేయును.

శ్లో॥ పరయా చాక్షరం జ్ఞేయమేతస్మిన్విదితే సతి,
సర్వంజగద్భవేద్బుద్ధం తస్య సర్వాత్మకత్వతః,

తా॥ పరవిద్యచేత నక్షరవస్తువు తెలియంబడును, ఇయ్యది తెలసిన సర్వజగత్తు తెలియఁబడును. ఆవస్తువు సర్వవస్తురూపమైయుండునది కనుక,—

శ్లో॥ సవినానుష్ఠితం కర్మ వేదనం పర్యవస్యతి,
బ్రహ్మ ధీస్త్వవతైవ స్యాత్ఫలదేతి పరా మతా. 10

తా॥ జ్ఞానము వినాగాఁజేసిన కర్మ పూర్తికానేరదు. బ్రహ్మజ్ఞానమామాత్రముచేతనే ఫలించును. కనుక నది పరవిద్యయనఁబడును.

శ్లో॥ తద్వేద్యమక్షరం కీదృగితి చేదభిధీయతే,
జ్ఞానేంద్రియైర్న విజ్ఞేయం గ్రాహ్యం కర్మేంద్రియైర్నవా. 11

తా॥ ఆ తెలియఁదగిన యక్షరవస్తువెట్టిదనిన, జ్ఞానేంద్రియములచేతఁగాని. కర్మేంద్రియములచేతఁగాని నది తెలియఁబడదని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ న గోత్రం కాశ్యపాద్యస్తి వర్ణః శుక్లాదికశ్చ న
న జ్ఞానేంద్రియమస్త్యస్య నాపి కర్మేంద్రియం తథా. 1

తా॥ కాశ్యపాదిగోత్రములా వస్తువునకు లేవు. శుక్లాదివర్ణములు లేవు. జ్ఞానేంద్రియములుఁ గర్మేంద్రియములు లేవు.

శ్లో॥ నిత్యోఽక్షరపదార్థోఽయం తద్వినాశానిరూపణాత్,
విభుర్వివిధభావిత్వాత్తచ్చ సర్వాత్మకత్వతః.

తా॥ దానికి నాశము చెప్పఁబడనందున యక్షరవస్తువు నిత్యవ అది సర్వవస్తురూపమైనందున సర్వవ్యాపి, కనుక విభువు.

శ్లో॥ ఆకాశవత్సర్వగోఽతః పరిచ్ఛేదో న దేశతః,
న కాలతోఽపి నిత్యత్వాద్విభుత్వాన్నాపి వస్తుతః

తా॥ ఆకాశమువలె సర్వవ్యాపి. ఇంతమేరయున్నదని దేశముచే గొలువలేదు. ఇన్నిరోజులుండునని కాలముతోఁ [illegible]. సర్వవ్యాపికనుక నింతయున్నదని దస్తువుతోను గొలుచుటకు వీలులేదు [మూరెడు, గజము, యిత్యాది వస్తుమానమును జేసిని [illegible])

శ్లో॥ సర్వగస్యాఽపి సూక్ష్మత్వాదతాఽగోచర[illegible],
పరిమాణాల్పతా నాత్ర సౌక్ష్మ్యం మిర్లక్ష్యతా [illegible].

తా॥ సర్వత్రా యుండినను సూక్ష్మరూపము కనుకఁ గనులకు గనపడ దని చెప్పఁబడెను. పరిమాణమల్పమగుటయే సూక్ష్మత్వము చూడ శక్యము కానిదని తాత్పర్యము.

శ్లో॥ ఏం స్తగ్రాహ్యో ఘటః స్థూలో ధ్వనిః సూక్ష్మ స్తదగ్రహాత్
స్వరూపసౌక్ష్మ్యమేతస్యాదక్షరేఽపి భవేదిదం. 16

తా॥ చేతికిఁ బట్టుకొనఁదగుటచే ఘటము స్థూలమనఁబడును. వినుటకు శక్యము అయినందున ధ్వని సూక్ష్మమనఁబడును. ఇదియే స్వరూపమునకు సూక్ష్మత్వము. (అనఁగా నేయింద్రియములకుఁ గోచరము కానిది సూక్ష్మమని తా॥) ఈ సూక్ష్మత్వము యక్షరవస్తువందును గలదు.

శ్లో॥ ధనస్యేవ వ్యయో నాస్య విక్రియా దేరసంభవాత్,
స్థిరజంగమభూతానాం హేతుం తం మన్వతే బుధాః. 17

తా॥ విత్తము (డబ్బు) వ్యయమైనట్లు దీనికిఁ గర్చులేదు, వికారము మొదలగు గుణములు లేనందున యీ వస్తువే స్థిరచరరూపమైన జగత్తునకుఁ గారణమని జ్ఞానులు తలఁతురు.

శ్లో॥ యదుక్తం లక్షణం తత్తు కౌటస్థ్యాదక్షరం భవేత్,
తద్యయా వేద్యతే సేయం పరా విద్యేతి కీర్తితా. 18

తా॥ కూటస్థుఁడగుటవలన యక్షరమని, యేలక్షణము చెప్పఁబడినదో, యది, యేవిద్యచేతఁ దెలియఁబడునో యావిద్యపరాయనఁబడును. (కూటస్థుఁడు–వికారము లేనివాఁడు. కూటమనినఁ దాగలి. దానిమీఁదఁబడిన బంగారము మొదలగునవికంకణాదులుగా మార్పుచెందును గాని, దాని క్రిందనున్న దాగలి యెన్నఁడు మార్పుచెందదని తా॥)

శ్లో॥ న యుక్తం భూతయోనిత్వం సాధనాంతరవర్జనాత్,
ఏకస్మాచ్చేతనాద్భూరిజడానామప్యసంభవాత్. 19

తా॥ ఆయక్షరపరబ్రహ్మము భూతములను బుట్టించెననుట యుక్తముగాలేదు. అతనికి సాధనమేదియు లేదు కనుక మఱియు నొక్క చేతన వస్తువులనుండి యనేక జడపదార్థములు పుట్టుటకూడ యసంభవము. (అని పూర్వ పక్షము.)

శ్లో॥ బహ్వ్యౌషధ్యో యథైకస్యా భూమేర్జాతా యథా జడాః,
కేశాశ్చేతనతో జాతా స్తథా త్వక్షరతో జగత్. 20

తా॥ అనేక యోషధులు (—చెట్లు, సస్యాదులు యొకేభూమినుండి యెట్లు జడములు పుట్టుచున్నవో, చేతనునినుండి వెండ్రుకలు పుట్టుచున్నవియో, యక్షరునినుండి జగత్తట్లే పుట్టవచ్చును, (అనిసమాధానము)

శ్లో॥ ఊర్ణనాభిర్యథా తంతూన్ సృజతే సంహరత్యపి,
అన్యానపేక్ష స్తద్వత్స్యాదక్షరస్యాఽపి హేతుతా 21

తా॥ సాలెపురుగు తనలోనుండి దారములనెట్లు సృజించుచున్నదో, యెట్లు వాటిని సంహరించుచున్నదో యట్లు యక్షరునిలోనుండి జగత్తుయొక్క సృష్టిసంహారములు జరుగును. సాలెపురుగునకుం గూడ నితర సాధనములులేవు. అట్లె యితర సాధనములు యక్షరున కక్కఱలేదు.

శ్లో॥ బ్రహ్మణో జగదుత్పత్తేః క్రమోఽయమవగమ్యతాం,
వక్ష్యమాణేన తపసా బ్రహ్మాదా వుపచీయతే. 22

తా॥ బ్రహ్మమునుండి జగత్తుయొక్క యుత్పత్తిక్రమ మీవిధమని యెఱుంగనగును. ముందుఁ జెప్పఁబోవు తపస్సుచేత బ్రహ్మ సృష్టికి ముందు వృద్ధినొందుచున్నది.

శ్లో॥ అంకురోత్పాదకం బీజముచ్ఛూనం స్యాద్యథా జలాత్,
సృజ్యస్య బుధ్యా సంయుక్తం స్యాద్బ్రహ్మోపచితం తథా. 23

తా॥ అంకురమును బుట్టించు బీజము నీటివలన నెట్లు పొంగునో సృష్టి చేయఁబడుబుద్ధితోఁ గూడిన బ్రహ్మమట్లు వృద్ధిపొందెను.

శ్లో॥ భోగ్యవర్గాంకురాఖ్యం యదన్నం తజ్జాయతే తతః.
అవ్యాకృతం వ్యాచికీర్షావస్థమన్నమిహోచ్యతే. 24

తా॥ భోగింపవలసిన వస్తువులయొక్క యంకురమనెఁడు వస్తువే యన్నముకలవో, యదేదానినుండి పుట్టుచున్నది. సృష్టిచేయు నిచ్ఛతోఁ గూడిన యవస్థను బొందియున్న అవ్యాకృతము యన్న మనఁబడును. (అవ్యాకృతము—నామరూపములులేనిది వ్యాకృతము—నామరూపములు కలది.)

శ్లో॥ తస్మాదన్నాత్ క్రియాశక్తిః ప్రాణో జ్ఞానస్య సాధనం,
మనశ్చాజాయత స్థూలం సత్యాఖ్యం భూతపంచకమ్. 25

తా॥ దానినుండి యన్నమును గలిగించుశక్తియు, జ్ఞానమునకు సాధనమగునట్టి ప్రాణముపుట్టెను. మనస్సును, స్థూలములు, సత్యములనంబడు పంచభూతములు పుట్టెను.

శ్లో॥ తతో భూమ్యాదయో లోకా జ్యోతిష్టోమాదికర్మసు,
అమృతాఖ్యం స్వర్గఫలం ఇత్థం సర్వమజాయత॥ 26

తా॥ పిమ్మట భూమ్యాదిలోకములు, జ్యోతిష్టోమాది కర్మలందు యమృతమను పేరుగల స్వర్గఫలమున్ను, యిట్లుసర్వముపుట్టెను.

శ్లో॥ బ్రహ్మైవ జగదాకారం స్యాచ్చేత్తద్వికృతం భవేత్,
నో చేజ్జగన్న జాయేతేత్యత్ర ప్రతివిధీయతే॥ 27

తా॥ (దానిపై యాక్షేపము) బ్రహ్మమే జగదాకారమయిన యీ బ్రహ్మము వికారముకలదగును. అట్లుకాదనిన జగత్తుపుట్టకయే యుండును. అనుదానికిముందు (శ్లోకమున) సమాధానము చెప్పఁబడును.

శ్లో॥ నిరుపాధి బ్రహ్మతత్వం జగదాకార భాఙ్న హి,
మాయోపాధిక ఏవాయం సర్వజ్ఞః సృజతేజగత్॥ 28

తా॥ ఉపాధిలేని బ్రహ్మతత్వముజగదాకారముకాలేదు.మాయయుపాధిగాఁగలదే సర్వజ్ఞమగునది జగత్తును సృజించును.

శ్లో॥ సామాన్యవృత్త్యా సర్వజ్ఞో విశేషేణ చసర్వవిత్,
జ్ఞానమేవ తపోఽస్యాస్మాజ్జగద్వేదాద్య జాయత॥ 29

తా॥ సామాన్య వ్యాపారముతో సర్వజ్ఞుడు,విశేషజ్ఞానముతో సర్వవేత్త ఈతనికిజ్ఞానమేతపస్సుఅందువలనజగత్తు, వేదము మొదలగునవి పుట్టెను.

శ్లో॥ జగత్కారణమద్వైతం జ్ఞాతవ్యం పరవిద్యయా,
జ్ఞాతేఽస్మిన్సర్వజగతః తత్వం యత్తద్విబుధ్యతే॥ 30

తా॥ జగత్తునకుఁ గారణమైన యద్వితీయబ్రహ్మము పరవిద్యచేతం దెలియఁబడియుండఁగా సర్వజగత్తుయొక్క తత్వముంగూడ బోధపడును

శ్లో॥ అపరా వేదవిద్యాతు కర్మానుష్ఠాన మార్గతః,

సాధనం పరవిద్యాయాఃసత్యం సత్కర్మణః ఫలమ్॥ 31
తా॥ అధ్యయనంబను చతుర్వేదవిద్య కర్మానుష్ఠానము ద్వారాప రవిద్య తెలియుటకు సాధనము. సత్కర్మలఫలము. సత్యమగును.

శ్లో॥ కామ్యకర్మఫలం స్వర్గో నిత్యకర్మఫలం ధియః,
శుద్ధిస్తచ్చోభయం కర్మకృత్వావశ్యమ వాప్నుయాత్ ॥ 32
తా॥ కామ్యకర్మఫలము స్వర్గము (కామ్య-కోరికగలది) నిత్యకర్మ యన నానసంధ్యావందనాదికము;దీనిఫలముబుద్ధిశుద్ధి;యీరెండు కర్మలను నాచరించి తప్పక పొందును.

శ్లో॥ హే సత్యకామాః కర్మాణి మంత్రబ్రాహ్మణ దర్శినః,
కురుధ్వమేషవః పంథా భోగమోక్ష ప్రసిద్ధయే॥ 33
తా॥ ఓ సత్యమును కోరినవారలారా! వేదమంత్రములు, బ్రాహ్మణము లు తెలిసినవారలారా! కర్మలనుజేయుండు. భోగమోక్షములు సిద్ధించు టకు మీకిదిమార్గము.

శ్లో॥ అగ్నిహోత్రం జుహోత్యాదా కుర్యాద్దర్శాది కానథ,
తదభావే జన్మసు స్యాత్సప్తస్వేతస్య దుర్గతిః॥ 34
తా॥ ముందుగా నగ్నిహోత్రము (హోమము) చేయవలెను. తరు వాత దర్శాది శ్రాద్ధములను చేయవలెను. అట్లుచేయనపుడు యేడుజ న్మలలోఁ దుర్గతిపాలగును.

శ్లో॥ కాల్యాదివహ్నిజిహ్వాసు హోతారంతం యథావిధి,
ఆహుత్యాఖ్యా దేవతాస్తా ఇంద్రలోకే నయంతిహి॥ 35
తా॥ కాళీ మొదలైనయగ్ని జిహ్వాదులందు యథావిధిగా హోమ ముచేసిన వానినియాహుతులనెడుదేవతలు యింద్రలోకమునకుఁజేర్చును

శ్లో॥ ప్రియం వదంత్య ఏహీతి వహంత్యః సూర్యరశ్మిభిః,
పుణ్యార్జితో లోక ఏష ఇత్యుక్త్వా ప్రాపయంతితమ్॥ 36
తా॥ రారమ్మని ప్రియమును బలుకుచు సూర్యకిరణముల ద్వారా మోసికొనిపోవుచు, నీకుఁబుణ్యముచేత నార్జింపఁబడిన దీలోకమనియచ టికిఁజేర్తురు. (ఆదేవతలుఅని]

శ్లో॥ కామ్యకర్మఫలం ప్రోక్తమీశ్వ రార్పితకర్మణః,

ఫలం సంసారహేయత్వబుద్ధిః సాధ వివిచ్యతే॥ 37

తా॥ ఈశ్వరప్రీతిగాఁగర్మల నాచరించినవాని కామ్యకర్మ(యజ్ఞాదుల]యొక్క ఫలము సంసారమందు వైరాగ్యముపుట్టుట; అది వివరింపఁబడుచున్నది.

శ్లో॥ క్షుద్రాయా స్తరణం నద్యాః ప్రసిధ్య త్యదృఢైః ప్లవైః,
న సముద్రస్య యజ్ఞశ్చ తద్వచ్ఛిథిల సాధనమ్॥ 38

తా॥ చిన్ననదిని దాటుటకుఁ దృఢములు కానట్టి యోడలనుపయోగింపవచ్చును. కాని, సముద్రమునుదాటుటకవిపనికిరావు (దృఢమైనవి కావలెనని తా॥] యజ్ఞముకూడ నోడవంటిదే (అనఁగా శిథిలమైనయోడ సముద్రమును దాటుట కుపయోగింపనట్లు సంసారముఁ దాటుటకు యాగము పనికిరాదు.

శ్లో॥ తేనాప్నోతి స్వర్గమాత్రం నతు మోక్షం తథా సతి,
కర్మనిష్ఠా జరామృత్యూ ప్రాప్నువంతి పునః పునః॥ 39

తా॥ యాగముతో స్వర్గఫలమును మాత్రమేపొందును. మోక్షమును మాత్రముపొందడు. కర్మనిష్ఠులు ముదిమిని, మృత్యువును మాటిమాటికిం బొందుదురు.

శ్లో॥ జ్ఞానవద్వైదికత్వేన కర్మణో ముక్తిహేతుతా,
అస్తీతి చేన్న సంసారమూలహేత్వ నిరాకృతేః॥ 40

తా॥ జ్ఞానమెట్లు వేదమువల్లఁదెలుపఁబడినదో యట్లేకర్మకూడఁజెప్పబడినదికదా! ముక్తికది యేలకారణముకానేరదని ప్రశ్నింతురా?ముక్తిహేతువదికాదు.సంసారమునకుమూలకారణమును(అహంకారమును]అది తొలగింపలేదుకనుక.

శ్లో॥ అవిద్యా సంసృతేర్మూలం ఏతస్యామేవ కర్మిణః,
వర్తంతే నతుజానంతి బ్రహ్మాత్మానం సదద్వయమ్ ॥ 41

తా॥ సంసారమునకు మూలము అవిద్య కర్మచేయువారు యవిద్యలోనేయుందురు. బ్రహ్మరూపాత్మను యెఱుంగరు. అదిసత్తు, అద్వయమని యెఱుంగరు.

* పండితంమన్యతాం ప్రాప్తాః కర్మకాండార్థ వేదనాత్,

గురుశ్చతాదృశేవాత్ర హ్యంధనీతాంధవత్స్థితాః॥ 42

తా॥ కర్మకాండ మాత్రము తెలిసి మేమేపండితులమని గర్వముకల వారైయున్నారు. వారిగురువును యట్టివాఁడే గ్రుడ్డివానిచేయి పట్టుకొని పోవుగ్రుడ్డివాని వంటివారు.

*ఈ శ్లోకార్థమునకుసరియగునది కఠోపనిషత్తులో,

" అవిద్యాయామంతరేవర్తమానాః స్వయంధీరాఃపండితంమన్యమానాః దంద్రమ్యమాణాఃపరియంతిమూఢాః అంధేనైవనీయమానాయథాంధాః అనివర్ణింపఁబడినది కేవలముఁగర్మలను చేయుచు, వేదశాస్త్రములనుఁ జదివినంతమాత్రమునఁ బండితశబ్దార్థమునకుఁ గురియగుచోఁ బండితశబ్దము నేతిబీరకాయ వంటిదేయగును. గీతాదిమహాగ్రంథములందు ''నానుశోచంతి పండితాః'' అనివ్రాయఁబడినదివ్యార్థములు బూడిదపాలేయగును. పండితుఁడనఁగా జ్ఞానియను నర్థమును గ్రహించిన వేదవిద్యాధికారులు యసూయాగ్రస్తులై, భ్రష్టులై, నేటి పిశాచ బ్రాహ్మణ స్వరూపములుగా నుండరు. అట్లుకాక, కేవలము చదివిన విద్యలను బట్టియే పండితులైన వేదాంతవిద్యలు, ఆస్తికత యర్థము లేని వ్యర్థప్రచారము లేగదా!" బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణాః" యనునదియుఁ గమనింపవలసినదియె. అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ అహం యజ్వా వాజపేయరాజసూయాదిభిర్మఖైః,
కృతార్థ ఇతి రాగేణ మత్వా భోగేక్షయే పతేత్ ॥ 43

తా॥ నేను యాగకర్తను. వాజపేయ రాజసూయాదులుచేసికృతార్థుఁడనయితిని; అనిరాగముతోఁ దలఁచి కర్మఫలభోగము క్షీణించిన తరువాత మరల జన్మించును.

శ్లో॥ వరిష్ఠంకర్మ మత్వాస్మాచ్ఛ్రేయోఽన్యన్నైవవేత్యసౌ,
స్వర్గాదాగత్య విప్రత్వం ప్రాప్నోతి శ్వాదిజన్మ వా, 44

తా॥ కర్మయే శ్రేష్ఠమని తలఁచి యంతకంటె శ్రేయస్సు మఱి లేదనుకొనును. స్వర్గమునుండి వచ్చి బ్రాహ్మణుఁడు కావచ్చును. కుక్క మొదలయిన నీచజన్మమునైనఁ బొందును.

శ్లో॥ కర్మాంతరం చేద్రమ్యం స్యాద్విపరీత్వం శ్వాదితాన్యథా,
అసారతామిమాం వేత్తి శుద్ధధీర్నిత్యకర్మభిః. 45

తా॥ శుభమైన యితరకర్మ వానికుండెనేని విప్రుడగును. నిత్యకర్మలతోఁ బవిత్రమైన బుద్ధిగలవాఁడీ కామ్యకర్మలో సారము లేదని తెలిసికొనును.

శ్లో॥ ఉపాసకో బ్రహ్మలోకం ప్రాప్నోత్యావృత్తివర్జితం,
తథాపి భూయానాయాసో ముక్తిశ్చాస్య విలంబతే 46

తా॥ ఉపాసనలుచేయువాఁడు బ్రహ్మలోకమును జెందును. అక్కడనుండి మఱి జన్మమునకు రాఁడు. అతనికి ముక్తి యాలస్యమగుటచేత నాయాసము చాలఁగలదు.(బ్రహ్మముక్తి నొందినపుడతనికిని ముక్తి గలుగును. అంతవఱకు లేదు.

శ్లో॥ పరీక్ష్య కర్మజాన్ లోకాన్కర్మణా ముక్త్యసంభవాత్,
విరక్తో బ్రహ్మబోధార్థం గురుమేతి యథావిధి. 47

తా॥ కర్మవలనఁ దనకుఁ గలిగిన లోకములను బరీక్షించి, కర్మలవలన ముక్తి కలుగదని విరక్తినొంది జ్ఞానమునకై గురువును యథావిధిగా నాశ్రయించును.

శ్లో॥ వేదాంతానామనేకత్వాత్సంశయానాం బహుత్వతః,
వేద్యస్యాప్యతిసూక్ష్మత్వాన్న జానాతిగురుంవినా. 48

తా॥ వేదాంతములనేకవిధములనుంటను,సంశయములు పలువిధములగలుఁగుటచేతను, దెలియవలసినది యతిసూక్ష్మమగుటవలనను గురువు లేనిది(బ్రహ్మమును) తెలియలేఁడు.

శ్లో॥ శ్రవణాన్మననాద్ధ్యానాదప్యుపాయాద్గురూదితాత్,
అజ్ఞానసంశయా జహ్యాద్విపరీతాం చ భావనామ్. 49

తా॥ శ్రవణము, మననము, ధ్యానమువలనను,గురువుచెప్పిన యుపాయమువలన, నజ్ఞానమును, సంశయమును, విపరీతభావనను విడుచును.

శ్లో॥ గురుశ్చయోగ్యశిష్యాయ విద్యామక్షరబోధినీం,
బ్రూయాత్స్వకీయవిద్యాయాః సంప్రదాయప్రవృత్తయే. 50

తా॥ గురువుకూడ యోగ్యశిష్యునకు యక్షరమును బోధించునట్లు, విద్యను దన సంప్రదాయము చెడకుండ నడచుటకు బోధించును.

శ్లో॥ తదేతదక్షరంసత్యం మాయాశక్తిసమన్వితం,
తస్మాత్సర్వే సముత్పన్నాః విస్ఫులింగా యథాగ్నితః. 51

తా॥ ఆయక్షరము సత్యమైనది. మాయాశక్తితోఁగూడినది. దానివల్లనే సర్వజగత్తు యగ్నినుండి మిణుఁగురులు పుట్టినట్లు పుట్టినది.

శ్లో॥ అక్షరాత్మా స్వయంజ్యోతిర్మాయారూపాక్షరాత్పరః,
అచింత్యశక్తిరనృతా మాయాస్మిన్కల్పయేజ్జగత్. 52

తా॥ స్వయంజ్యోతిస్స్వరూపమైన యీయక్షరము మాయారూపమైన యక్షరమునకంటె పరమైనది. ఈ యక్షరమందు అచింత్యశక్తిగలది యనృతమైనమాయ జగత్తును గల్పించుచున్నది.

శ్లో॥ మాయావినోఽస్మాత్ప్రాణాది వియదాది చ జాయతే,
తతో విరాడభూత్తస్మిన్నవశిష్టమభూజ్జగత్. 53

తా॥ మాయకల యీయక్షరమునుండి ప్రాణాదులు, యాకాశాదులును బుట్టినవి. తరువాత విరాట్టుయందేపుట్టినది. తక్కినజగత్తంతయు దానియందే పుట్టినది.

శ్లో॥ పురుషో మాయయా సర్వజగద్రూపేణ భాసతే,
సర్వం పురుష ఏవాతో వస్తుతత్త్వావలోకనే ॥ 54

తా॥ పురుషుఁడు మాయచేత జగద్రూపమునఁబ్రకాశించుచున్నాడు. వస్తుతత్త్వము నెఱింగినవానికి యీసర్వము పురుషుఁడేయగును,

శ్లో॥ దేహత్రయగుహాయాం యచ్చైతన్యం సాక్షి విద్యతే,
ఏతత్సర్వాత్మకం బ్రహ్మేత్యేవం బుద్ధ్వా తమో నుదేత్॥ 55

తా॥ మూఁడుదేహములనెడు గుహయందు యేచైతన్యముకలదో, యద్యది సర్వస్వరూపమగు బ్రహ్మమని తెలిసికొనిన యజ్ఞానమును తొలఁగును.

శ్లో॥ అజ్ఞోఽహమితి తాదాత్మ్యమజ్ఞానస్యాత్మనాస్తి యత్,
అవిద్యాగ్రంథిరేవ స్యాత్స చ బోధాద్వికీర్యతే ॥ 56

తా॥ 'నేనుజ్ఞానములేనివాఁడను' అనెడు తాదాత్మ్యమేదో (దానివలన

యజ్ఞానమున కాత్మత్వమున్నదనుకొందురేమో! అదియవిద్యయొక్క బంధమేయగును, ఆబంధము బోధవలనవిడిపోవును.

శ్లో॥ ఆవిర్భూతం స్వయం భానాత్సత్వాత్సన్నిహితం చ తత్,
బ్రహ్మాస్మిన్కల్పితం సర్వమితి ధీర్బోధ ఉచ్యతే ॥ 57

తా॥ బ్రహ్మస్వయముగ భాసించుటచేతఁబ్రత్యక్షము; తానేకనుక దగ్గఱనేయున్నది, ఈబ్రహ్మమందు సర్వముకల్పించఁబడినదనునది బోధయనఁబడును.

శ్లో॥ సా ధీశ్చేన్న స్థిరా తస్మిన్ ప్రణవేన విచింతయేత్,
బాణేన విధ్యతే లక్ష్యం విధ్యేద్బ్రహ్మ తథా ధియా 58

తా॥ ఆసర్వాత్మబుద్ధి స్థిరముగానుండకపోయినపుడు యోంకారముతో ధ్యానించవలెను. బాణముతో లక్ష్యమును భేదింతురుగదా! అట్లు బుద్ధితో బ్రహ్మను వేధించవలెను. (వేధించుట=గ్రుచ్చుట)

శ్లో॥ ధీర్బాణో ధనురోంకారో బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే,
అప్రమత్తేన వేద్ధవ్యం లగ్నా బ్రహ్మణి ధీర్భవేత్ ॥ 59

తా॥ బుద్ధిబాణము; ధనుస్సు, యోంకారమ ; దానిలక్ష్యము బ్రహ్మమగుచున్నది. జాగ్రత్తగాఁ గుఱిచూచికొట్టవలెను. అప్పుడు బుద్ధి బ్రహ్మమునంటుకొనును.

శ్లో॥ దృఢం లగ్నం వాలశల్యమాకృష్టమపి నాఽవ్రజేత్,
ముక్తశల్యః సమాగచ్ఛేద్బాణ ఏవ వృథా యథా॥ 60

తా॥ దృఢముగాగ్రుచ్చుకొన్న బాణమునులాగినను రానేరదు. దానియలుఁగు గ్రుచ్చుకొననపుడు బాణము వృథయగును. అట్లు (బుద్ధి యాత్మయందు నిలువకున్న నోంకారమువ్యర్థము)

శ్లో॥ బ్రహ్మసంలగ్నధీరేవం స్వయం నాయాతి కుత్రచిత్,,
కింత్వకించిత్కరం చక్షురాద్యేవాయాతి బాహ్యతః॥ 61

తా॥ ఇట్లు బ్రహ్మమందుఁదవిలినబుద్ధి స్వయముగాఁ బయటికి నెక్కడకును రానేరదు. మఱేమనఁగాఁ బనియేమియులేనిదై చక్షురాదీంద్రియములుమాత్రమే బయటికి వెడలవచ్చును.

శ్లో॥ దర్శనాదిక్రియాః కుర్వన్ యథాపూర్వం చ ఇంద్రియైః,
సిద్ధ్యసిద్ధీ న జానాతి జీవన్ముక్తః స ఉచ్యతే॥ 62

తా॥ చూపు మొదలైన పనులు చేయుచుఁ బూర్వము నలెనె యెవఁడు, యింద్రియములతోఁ బనులైనవో, లేవో, యనుగుర్తు లేక వర్తించువాఁడు జీవన్ముక్తుఁడనఁబడును.

శ్లో॥ పంచీకృతోక్తమార్గేణ ప్రణవధ్యానమాచరేత్,
తతో జగదధిష్ఠానమేకమేవ స దృశ్యతే॥ 63

తా॥ పంచీకరణమునఁ జెప్పఁబడినరీతిని ప్రణవధ్యానము చేయవలెను. పిమ్మట జగత్తున కాధారమైన యొక్కవస్తువునే యెల్లప్పుడుచూచును.

శ్లో॥ లౌకికీర్వైదికీశ్చాన్యాః సర్వావాచః పరిత్యజేత్,
ధ్యాయేచ్చేద్బ్రహ్మ తస్యాత్రి ధీగ్రంధ్యాది వినశ్యతి॥ 64

తా॥ లౌకికములు వైదికములయిన యన్ని వాక్యములను వదలివేయవలెను. బ్రహ్మమునుధ్యానించినట్లయిన వానికందుఁగలబుద్ధియొక్క బంధము నశించిపోవును.

శ్లో॥ భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః,
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే॥ 65

తా॥ హృదయబంధము విడిపోవును, సర్వసంశయములు తెగిపోవును వానికర్మలు నశించును. ఎవఁడు పరాత్పరునిఁజూచునో, వానికి (ఈవిధి విషయములు సిద్ధించును)

శ్లో॥ పరమం వ్యాకృతం యస్మాదవరం స్యాచ్చిదాత్మనః,
దృష్టే తస్మిన్నహంకారచితోర్గ్రంధిర్విభిద్యతే॥ 66

తా॥ దేనివలనఁబరమముక్తి విస్తరింపఁజేయబడెనో, చిదాత్మకంటె నవరమునగును. అదికనఁబడగానే యహంకార చిదాత్మల బంధము విడిపోవును.

శ్లో॥ అహంకారస్య కర్తృత్వం చిత్యధ్యస్య తథా చితః,
స్ఫూర్తిం చాహంకృతౌ గ్రంథిం కుర్యాన్మాయా తయోస్త్రిధమ్॥

తా॥ అహంకారమునకుఁగర్తృత్వమును చిదాత్మయందారోపించి, యట్లేచిదాత్మయొక్క ప్రకాశమును యహంకారమందారోపించి యా

రెంటికిని దృఢముగా మాయముడివేయుచున్నది.

శ్లో॥ భిన్నే గ్రంథౌ వివేకేన సంశయా బ్రహ్మతత్త్వగాః,
ఛిద్యంతే స్యాద్భావిజన్మహేతు కర్మక్షయస్తథా. 68

తా॥ వివేకమువల్లనాముడివిడిపోవఁగానే బ్రహ్మతత్త్వము ననుసరించిన సంశయములన్నియుఁ దెగిపోవుచున్నవి. ముందుజన్మనుగలిగించు కర్మకూడనశించును.

శ్లో॥ ఆనందరూపం హృత్కోశే యద్భాతి ప్రాణినాం సదా,
తచ్ఛుభ్రం జ్యోతిషాం జ్యోతిర్ద్రష్టవ్యం తన్ముముక్షుభిః. 69

తా॥ హృదయ కోశపద్మమందుఁ బ్రాణులకెల్లప్పుడు. యేదిప్రకాశించునో, ఆ స్వచ్ఛమైనట్టి తేజస్సులకుఁ దేజమిచ్చునట్టియా తేజస్సును ముముక్షులు జూడదగును,

శ్లో॥ భాసకా అపి సూర్యాద్యాస్తద్భాసయితుమక్షమాః,
తస్మిన్సదా భాసమానే తద్భాసా భాసతేఽఖిలాః. 70

తా॥ సూర్యుఁడు మొదలైన తేజస్సులు దానిం బ్రకాశింపఁ జేయలేవు. మొదట నదిభాసించుటం జేసియే, యద్దానిప్రకాశమువలనఁ దేజస్సులన్నియుభాసించును.

శ్లో॥ సర్వాసు దిక్షు తద్భాతి తస్మిన్నంతర్భవత్యదః,
జగత్తతః పృథఙ్నాస్తి తరంగాదిర్జలాద్యథా. 71

తా॥ అన్నిదిక్కులందును యదిప్రకాశించును. ఈజగమంతయుఁ దానియందణఁగియున్నది. జలముకంటె వేఱుగాఁ దరంగములులేనట్లు జగత్తు దానినివిడిచిలేదు. (దానియందేయున్నదని తా॥)

శ్లో॥ జలతత్త్వం తరంగాదౌ బ్రహ్మతత్త్వం తథాఖిలే.
తతో బ్రహ్మణి విజ్ఞాతే విజ్ఞాతం సకలం భవేత్. 72

తా॥ తరంగములయందుఁ జలతత్త్వముకలదు. బ్రహ్మతత్త్వము సర్వప్రపంచమందునుగలదు. గాన బ్రహ్మము తెలిసెనేని సర్వము తెలియును,

శ్లో॥ అఖండైకరసం బ్రహ్మ సమాధావేవ భాసతే.
వ్యుత్థానే భోక్తృభోక్తారౌ భాసతేపక్షివత్పృథక్. 73

తా॥ అఖండమైయేకరసమైన బ్రహ్మము సమాధియందే ప్రకాశించు

ను. సమాధినుండి లేవఁగానే యిద్దరుభోక్తలు వేరువేరుగాఁబత్తులవలెఁ గనబడుదురు. (జీవుడు జీవసాక్షియని తా॥)

శ్లో॥ వృక్షే పక్షీ ఫలం భుక్తేత్తుధితోఽన్యస్తు వీక్షతే,
చిచ్ఛాయావానహంకారో భుంక్తే చిద్వీక్షతే తథా. 74

తా॥ ఆకలిగలపక్షి యాచెట్టుపండునుదినును. (సంసారవృక్షమని తా॥) ఆకలిలేనిపక్షి యూరకచూచుచుండును. అట్లేచిచ్ఛాయగల యహంకారము [జీవుఁడు) అనుభవించును. చిదాత్మఁసాక్షిచూచుచుండును.

శ్లో॥ బోధాత్పురా తు చిద్భ్రాంత్యా మగ్నా భోక్తరి శోచతి.
సా భ్రాంతిర్భోక్తనిష్ఠైవ తద్వివేకోఽపి భోక్తృగః. 75

తా॥ బోధ (జ్ఞానము) కుముందుభ్రాంతిలోమునిఁగినభోక్తయందలి చిదాత్మ శోకించును. ఆభ్రాంతిభోక్తయందుఁగలిగినదే. ఆభ్రాంతియొక్క వివేకముకూడ భోక్తయందేకలుగును.

శ్లో॥ భోగావాంతరభేదా హి భ్రాంతితద్బాధకావుభౌ,
ఇతరారోపవత్తౌ చ చిత్యధ్యస్తౌ న వాస్తవౌ. 76

తా॥ భ్రాంతియు, భ్రాంతినిబాధించు వివేకమునను రెండుయారోపములను తదితరారోపములవలె చిదాత్మయందారోపింపఁబడినవే. కాని, వాస్తవములుకానేరవు. (ఈరెండుశ్లోకముల యర్థమునుసూక్ష్మదృష్టితో నెఱుంగనగును.]

శ్లో॥ వివినక్తి యదా భోక్తాపుణ్యాపాపే దదాస్య నో,
క్రీడత్యాత్మన్యసౌ ధ్యానాద్ధ్యాతాదా మూఢవత్సదా॥ 77

తా॥ ఎపుడుభోక్త వివేకముకలవాఁడగునో యపుడతనికిఁ బుణ్యాపాపములుండవు. ఆత్మధ్యానమెల్లప్పుడుగలిగి యతఁడుమూఢునింబోలి జూదముమొదలైన క్రీడలలో విహరించును.

శ్లో॥ ఆత్మన్యేవ రతిం కుర్యాత్సర్వదా నిత్యకర్మవత్,
వరిష్ఠో బ్రహ్మవిత్స్వేష వ్యర్థక్షణవివర్జనాత్॥ 78

తా॥ నిత్యకర్మగానెంచి యాత్మధ్యానమునే యెల్లప్పుడుచేయును. బ్రహ్మవేత్తలలో నితడు శ్రేష్ఠుఁడు వ్యర్థముగా నొక్కక్షణమైనను గడపడు (సదా బ్రహ్మనిష్ఠతో నుండునని తా॥)

శ్లో॥ సత్యం తపో బ్రహ్మచర్యం విద్యాధికృతికారణం,
ముఖ్యాధికారీ విద్యాయాం వరిష్ఠో బ్రహ్మవిద్భవేత్॥ 79

తా॥ సత్యము, తపస్సు, బ్రహ్మచర్యము, విద్యయందధికారము క
ంచును. విద్యయందు బ్రహ్మవిద్వరిష్ఠుఁడు ముఖ్యాధికారియగును.
హ్మ వేత్త, బ్రహ్మ విద్వరుడు, బ్రహ్మ విద్వరీయుఁడు, బ్రహ్మవిద్వ
డని 4 భేదములు. ఒకరికంటె నొకరధిఁకులు.)

శ్లో॥ న చక్షుషా నాపి వాచా నాన్యైరక్షైశ్చ గృహ్యతే,
న కర్మణా న తపసా వినాంతర్ముఖతాం క్వచిత్॥ 80

తా॥ కన్ను, వాక్కులతోఁగాని యితరేంద్రియములతోఁగాని దే
గ్రహించడు. కర్మతోఁకాని, తపస్సుతోఁగాని యంతర్ముఖత్వము
ండనుండడు. (అంతర్ముఖుఁడయి యేకర్మగాని, తపస్సుగాని చేయు
తా॥)

శ్లో॥ ధ్యానేనాంతర్ముఖో వాక్యాద్బ్రహ్మాత్మానను వేక్షతే,
విశుద్ధబుద్ధిరాత్మజ్ఞో యథావక్తి తథా భవేత్॥ 81

తా॥ ధ్యానముతో నంతర్ముఖుఁడగుచు వేదాంతవాక్యమువలన బ్ర
మునుదన్నుగాఁదలంచును. శుద్ధమైనబుద్ధిగలిగి, యాత్మజ్ఞానముకలిగి
ట్లుచెప్పునో యట్లుండును. (బ్రహ్మవిద్వరీయుఁడు.)

శ్లో॥ భూతికామో విభూత్యర్థమాత్మజ్ఞం సర్వదార్చయేత్,
నిష్కామస్తముపాసీనో వేత్తి బ్రహ్మత్వమాత్మనః॥ 82

తా॥ ఐశ్వర్యమునుఁగోరినవాఁడు నైశ్వర్యముకొఱకు నాత్మవేత్తను
ప్పుడును బూజింపవలెను. నిష్కాముఁడై యతనిని సేవించువాఁ
నబ్రహ్మత్వమును దెలిసికొనును.

శ్లో॥ కామశ్రేష్ఠ్యపరః కామైస్తత్రతత్ర ప్రజాయతే,
జీవన్నేవాత్మవిత్సర్వకామానాం లయమాప్నుయాత్॥ 83

తా॥ కామములే శ్రేష్ఠములని తలంచువాఁడు యచ్చటచ్చట కామ
తోఁజన్మించును. జీవించుచునే బ్రహ్మవేత్త యన్నికామముల ల
యను=నాశనమునుబొందును. (అతనికిఁగోరికలుండవని తా॥)

శ్లో॥ స వేదపారభాహుళ్యాన్న బహుశ్రుతితస్తథా.

ఆత్మా లభ్యోఽథ దేవోఽయం వృణుతే తేన లభ్యతే॥ 84

తా॥ మిక్కిలిగా వేదముచదివినను, శాస్త్రములనేకములునేర్చినను నాత్మజ్ఞానముకలుగదు. ఏజిజ్ఞాసువు పరమాత్మను పొందుట కిచ్ఛగ గియున్నదో దేవుఁడతనియందనుగ్రహించును. అందుచేత నాత్మజ్ఞాన ములభించును.

శ్లో॥ ఈశ్వరానుగ్రహాదేవ భవేదద్వైతవాసనా,
తస్మాద్బ్రహ్మార్పితం కర్మ కుర్యాదీశ్వరతుష్టయే॥ 85

తా॥ ఈశ్వరునియనుగ్రహమువలన నద్వైతవాసనకలుగును. కనుక బ్రహ్మ ప్రీతిగా గర్మలుచేయవలెను.

శ్లో॥ ఈశానుగ్రహయుక్తస్య సచ్చిదానందలక్షణాం,
తనుం వివృణుతే స్వీయాం పరమాత్మా హ్యశేషతః॥ 86

తా॥ ఈశ్వరుని యనుగ్రహముకలవానికి సచ్చిదానందరూపమైన త శరీరమును బ్రకాశింపఁజేయును. అంతయుఁబరమాత్మయేకదా!

శ్లో॥ శ్రవణం మననం ధ్యానం యస్య న ప్రబలం భవేత్,
ప్రమాదో వాస్తి విషయాసక్త్యాత్మా న స బుధ్యతే॥ 87

తా॥ శ్రవణము, విచారణము, ధ్యానమును బ్రబలముగా నెవనికిఁ ుగవో, యెవనికిఁ బ్రమాదముగాని యుండునో; విషయాసక్తి యెవ ఁగలదో వానికిఁబరమాత్మ దెలియదు.

శ్లో॥ తపో నాస్త్యాశ్రమోపేతం యస్య శుద్ధా న తస్య ధీః,
సంపత్త్యా శ్రవణాదీనామసౌ జ్ఞానేన తృప్యతి॥ 88

తా॥ ఆశ్రమమునకుఁదగినతపస్సు యెవనికిఁగలుగదో వానిబుద్ధి శుద్ధ గానుండదు. శ్రవణమననధ్యానములవలన జ్ఞానముకలిగి యితఁడు ప్తిఁబొందవలయు

శ్లో॥ వేదాంతధీనిశ్చితార్థాః సన్న్యాసాచ్ఛుద్ధబుద్ధయః,
బ్రహ్మదృష్టౌ స్థిరాశ్చాంతే ముచ్యతే మూలకారణాత్. 89

తా॥ ఉపనిషదర్థజ్ఞానమువలన నిశ్చితమైన తాత్పర్యముకలవారు, ుమైనబుద్ధికలవారును, బ్రహ్మమందుస్థిరబుద్ధిఁగలవారును యంతమం మజ్ఞానమునుండి విముక్తులగుదురు.

శ్లో॥ సంసారిణాం దేహపాతోఽపరాంతః పునరుద్భవాత్,
పరాంతో విదుషాం దేహపాతః పునరనుద్భవాత్. 90

తా॥ సంసారులకు మరణము పునర్జన్మమునిచ్చుటచేత నపరాంతము. విద్వాంసునిమరణము మరలజన్మములేనందున పరాంతమగుచున్నది. (అపరాంతము-జీవత్వమంతముగలది, పరాంతము-బ్రహ్మత్వమంతము కలది.)

శ్లో॥ పరాంతకాలే ముక్తా యే బ్రహ్మత్మత్వాత్పరామృతాః,
కలాః పంచదశ తేషాం లీయంతే స్వస్వకారణే. 91

తా॥ పరాంతకాలమందు ముక్తులైనవారు యెవరోవారికి బ్రహ్మత్వమును బొందుటచేత నీముందురీతిని పదియేనుకళలు తమతమకారణములందులయముకలుగును. (లయము-కలిసియణఁగుట.]

శ్లో॥ప్రాణః శ్రద్ధా ఖాదిభూతపంచకం చేంద్రియం మనః,
అన్నవీర్యతపోమంత్రాః కర్మ లోకాశ్చ తాః కలాః. 92

తా॥ ప్రాణము శ్రద్ధ, ఆకాశాదిపంచభూతములు, ఇంద్రియము, మనస్సు, అన్నము, వీర్యము, తపస్సు; మంత్రములు, కర్మలోకములు, ఇవిపదియేను కళలు.

శ్లో॥ వాగాదీననుగృహ్ణాంతి వహ్న్యాదేః శక్తయఃపురా.
తాశ్చ దేవానేవ యాంతి స్వానుగ్రాహ్యావిలేపనాత్. 93

తా॥ వాక్కుమొదలగువానిని వహ్న్యాదిశక్తులు పూర్వమందుచెప్పఁబడిన యవియాయాదేవతలనే పొందును. ఏమనిన:-ఆదేవతలేతమ ప్రవృత్తులననుగ్రహించినారు గనుక.

శ్లో॥ అనారబ్ధాని కర్మాణి విజ్ఞానమయ నామకః,
కర్తా చ విద్యయా లీనః స్వస్మిన్నాఽఽత్మన్యవధృతే. 94

తా॥ ఫలమునారభించనికర్మలు విజ్ఞానమయుఁడనియెడుకర్తయు విద్యచేత లయమును బొందిగట్టుబడిన తనయందునణఁగును.

శ్లో॥ అబ్ధావస్తం యాంతి నద్యో నామరూపే విహాయ హి,
తథా విద్వాన్నామరూపాన్ముక్తో యాతి పరం పదమ్. 95

తా॥ నదులు సముద్రమందు నామరూపములనువిడిచి యస్తమించిన

విధమున జ్ఞాని నామరూపములనువిడిచి పరమాత్మస్థానమును పొందును

శ్లో॥ యః కోఽపి బ్రహ్మ వేత్త్యేవ బ్రహ్మైవ భవతి స్వయం,
అబ్రహ్మవిత్తస్య కులే న స్యాదేతద్విబోధతః. 9

తా॥ ఎవఁడో యొకఁడు బ్రహ్మవేత్తగువాఁడు బ్రహ్మమే తానగును బ్రహ్మవేత్త కానివాఁడు తనవంశమందు బ్రహ్మబోధలేక యెప్పట్టడు,

శ్లో॥ శోకంతరతి పాప్మానమపి ధీగ్రంథితోఽఖిలాత్,
ముక్తోబ్రహ్మాత్మబోధేన భవత్యేవామృతోఽఖిలః. 9

తా॥ బ్రహ్మజ్ఞానమువలన శోకమునుతరించును. పాపమునుగూడఁ డుచును. బుద్ధిబంధములన్నియువిడిపోవును. అందఱునమృతులగుదురు.

శ్లో॥ క్రియావంతఃశ్రోత్రియా యే సగుణబ్రహ్మచింతకాః,
తేషామేవబ్రహ్మతత్త్వవిద్యామేతాంవదేద్బుధః. 9

తా॥ శాస్త్రవేత్తలు, కర్మనిష్ఠులు, అయియెవరు సగుణబ్రహ్మమున పాసించుచున్నారో, వారికే యీ (నిర్గుణ) బ్రహ్మతత్త్వమును విద్వాంసఁడుబోధింపవలయును.

శ్లో॥ అంగిరాః శౌనకాయైతత్సత్యం బ్రహ్మోపదిష్టవాన్,
నమస్కృత్య బ్రహ్మవిదో బ్రహ్మవిద్యామపాఠ్యన్. 9

తా॥ అంగిరుఁడనుముని శౌనకునికొఱకు సత్యస్వరూప బ్రహ్మము నుప దేశించెను. బ్రహ్మవేత్తలకునమస్కరించి బ్రహ్మవిద్యను చదువును.

శ్లో॥ శౌనకస్య బ్రహ్మవిద్యా విస్పష్టమః పవర్ణితా,
తుష్టోఽస్మాననుగృహ్ణాతు విద్యాతీర్థమహేశ్వరః. 10

తా॥ ఇతి శ్రీవిద్యారణ్య విరచితే అనుభూతి ప్రకాశే ముండకోపనిషద్వివరణో నామషష్ఠోఽధ్యాయః.

ఈశౌనకబ్రహ్మవిద్య స్పష్టముగా (నాచేత) వ్యాఖ్యానింపఁబడెను. ఇందువలన విద్యాతీర్థమహేశ్వరుఁడు సంతుష్టుఁ డనుగ్రహించుఁగాక !

తా॥ ఇట్లు శ్రీవిద్యారణ్య విరచితమగు అనుభూతిప్రకాశమునందు ముండకోపనిషద్వివరణమునకు బంకుపల్లి–మల్లయ్యశాస్త్రి కృత ఆంధ్రానువాదమాఱవప్రకరణము.

శ్రీ శ్రీ శ్రీ

అనుభూతిప్రకాశము.

సప్తమోధ్యాయము.

శ్లో॥ అథర్వణే పిప్పలాదః షణ్మునిభ్యో యదబ్రవీత్.
తత్సర్వం పరివివిచ్యాత్ర ప్రవక్ష్యామి పృథక్పృథక్॥ 1

తా॥ పిప్పలాదర్షి యథర్వణమందారు ఋషులకేదానిని బోధించెనో దానినంతటిని వేఱువేఱు స్పష్టపఱతును. (1 కాత్యాయన, 2 భార్గవ, 3 కౌశల్య, 4 గార్గ్య, 5 సత్యకామ, 6 భారద్వాజ.)

శ్లో॥ మునయో వేదతాత్పర్యాత్సగుణబ్రహ్మచింతకాః,
పరం బ్రహ్మాపేక్షమాణాః సమిద్ధస్తా గురుం యయుః. 2

తా॥ సగుణబ్రహ్మమును చింతించునట్టి మునులు పరబ్రహ్మమును దెలియఁగోరినవారై సమిధలు చేతంబట్టుకొని గురువువద్దకుఁబోయిరఁట.

శ్లో॥ గురూపసత్తిసంపూర్త్యై వర్షం గుర్వంతికేఽవసన్,
సమ్యక్ఫలతి విద్యైషా వార్షిక్యా గురుసేవయా. 3

తా॥ గురుసేవ పూర్తియగుటకుఁగురువు సమీపమున సంవత్సరము నివసించిరి. (ఆ ఋషులని కర్తృపదము) ఈవిద్య సంవత్సరము సేవ చేయుటచేతను బూర్తిగా ఫలించును.

శ్లో॥ కాత్యాయనోఽపృచ్ఛదాదౌ స్థూలదేహజనిక్రమం,
ఫలం త్వపరవిద్యాయాస్తత్ర స్పష్టీభవిష్యతి. 4

తా॥ కాత్యాయనమహర్షి స్థూలదేహముయొక్క జన్మక్రమమెట్లని మొదటఁ బ్రశ్నించెను. అపరవిద్యయొక్క ఫలముదానిలో స్పష్టమగును.

శ్లో॥ కర్మోపాస్తిశ్చాపరస్యాం విద్యాయాం శ్రూయతే ద్వయం,
తత్ఫలం జన్మకష్టం తదిత్యభిప్రేత్య వర్ణ్యతే. 5

అపరవిద్యయందుఁగర్మయు, యుపాసనయు నీరెండునుకలవు. ఈరెంటివల్లను జన్మము నెడు కష్టముకలదని యిందులోఁ జెప్పఁబడెను. (కర్మవలన

[illegible]జన్మరాహిత్యము కలముక్తి దొరుకదు. మరలజన్మవే

[illegible]

[illegible] ప్రజాకామో విరాట్సృష్టేరనంతరం,
[illegible] చనాఖ్యం [illegible]తపః కృత్వాఽసృజత్ప్రజాః.

తా॥ ప్రజలనుసృష్టింపఁగోరి ప్రజాపతి—బ్రహ్మవిరాట్టును సృజించి తరువాతనిఁకమీఁదసృజింపవలసిన దానినాలోచించుటయను తపస్సుఁ జేసిపిమ్మటఁబ్రజలనుసృజించెను.)

శ్లో॥ భోగ్యభోక్త్రాత్మకం ద్వంద్వం రయిప్రాణాఖ్యమాదితః,
సృష్ట్వాభిమానినౌ దేవౌ చంద్రాదిత్యౌ చ సృష్టవాన్.

తా॥ అన్నరూపమైన భోగ్యమును, ప్రాణరూపమైనభోక్తను యీ యందారెంటికి నభిమానదేవతలనుగాఁజంద్రుని, సూర్యుని సృజించెఁ (అన్నమునకుఁజంద్రుఁడు, ప్రాణమునకు సూర్యుఁడు. అని]

శ్లో॥ మూర్తమోషధ్యాది భోగ్యం శబ్దగంధరసాదికం,
అమూర్తమనయోర్వృద్ధిం దేవశ్చంద్రః కరోతి హి.

తా॥ ఆకారముగల యోషదులు మొదలగునవి భోగ్యము ఆకారములేని శబ్దగంధరసాదులు యొకవిధమైనభోగ్యము. ఈరెండువిధముయొక్క భోగ్యములవృద్ధిని దేవతయగు చంద్రుడు వృద్ధిచేయును.

శ్లో॥ ఆదిత్య ఉద్యన్భోక్తౄణాం తత్తద్దిగ్వర్తినామిమాన్,
ప్రాణాన్ప్రవర్తయేద్భోక్తౄనేతేఽన్నం భుంజతేతతః.

తా॥ ఆదిత్యుండుదయించుచు నాయాదిక్కులందున్న భోక్తలకు ప్రాణములనెడు భోక్తలను బ్రవర్తింపఁజేయును. ఈభోక్తలగు ప్రాణములు యన్నమును భుజించుచున్నారు.

శ్లో॥ చంద్రస్థితిమహోరాత్రిం సూర్యః సంపాదయత్యతః,
తత్సమూహస్వరూపోఽసౌ కాలః సంవత్సరోఽభవత్.

తా॥ రాత్రింబవళ్ళు చంద్రునిస్థితిని సూర్యుఁడుసంపాదించును. [illegible]
[illegible]చంద్రులమొత్తము యొక్కరూపమే సంవత్సరము కాలముగ

శ్లో॥ యద్యదుత్పద్యతే తత్తత్స్యాదుపాధిః ప్రజాపతేః,
ప్రజాపతిర్వత్సరాత్మా స పునర్ద్వివిధోఽభవత్. 11

తా॥ ఏదేదిపుట్టుచున్నదో నదదిప్రజాపతియొక్కయుపాధి, ప్రజాపతిసంవత్సర స్వరూపుడు. అదిరెండువిధములు. (ఉపాధి-ఆధారమైనచోట; అనియిచటియర్థము.]

శ్లో॥ అభూతాం వత్సరాంశౌ ద్వావయనే దక్షిణోత్తరే,
చంద్రాదిత్యౌ తత్రదేవౌ దక్షిణోత్తరమార్గయోః. 12

తా॥ సంవత్సరములో రెండుభాగములు; దక్షిణాయనము, ఉత్తరాయణము. వాటికధిపతులు చంద్రుఁడు, సూర్యుఁడు, దక్షిణమార్గమందు నుత్తరమార్గమందు (సూర్యసంచారమువలనఁగలుగును.)

శ్లో॥ ఇష్టాపూర్తకృతశ్చంద్రం యాంతి దక్షిణమార్గతః,
* ఆవర్తంతే పునస్తత్ర క్రమముక్తిర్న విద్యతే. 13

తా॥ ఇష్టము, పూర్తము, లనుకర్మములాచరించువారు దక్షిణమార్గముద్వారా చంద్రలోకమునుఁబొందుదురు. అక్కడనుండి ముక్తిఁబొందరు, మరలజన్మమునకువత్తురు.

* ఈ 13-వ శ్లోకమునందు"ఇష్టము, పూర్తము. లనుకర్[illegible]-చింపఁబడినది. వానివివరములియ్యవి.

1. ఇష్టకర్మలు:-

అగ్నిహోత్రంతపస్సత్యం వేదానాంచానుపాలనం,
అతిథిర్వైశ్వదేవశ్చఇష్టమిత్యభిధీయతే.

అగ్నిహోత్రములాచరించుట, తపముఁసేయుట, సత్యముపలుకుట. వేదములనువల్లించుట; వేదములుసెప్పినట్లు నడచుట, అతిథిసత్కారము, వైశ్వదేవముసేయుట, దేవతలనర్చించుటఁగాగలవియిష్టకర్మములనఁబడును.

2. పూర్తకర్మలు:-

వాపీ కూపతటాకాది దేవతాయతనానిచ,
అన్నప్రదానమిత్యే తత్పూర్తమిత్య భిధీయతే,

సరస్సులు, భావులు, చెఱువులుఁగాగల జలాశయములను త్రవ్వించుట; గుడులనుకట్టించుట, దేవతావిగ్రహములను స్థాపించుట, అన్నప్రదానము సేయుటఁగాఁగలవి పూర్తకర్మములనంబడును, ఇవియన్నియుఁగామ్యము లేయగును. దానం జేసియేమూలమునందుఁదక్షిణోత్తరమార్గములు సూచింపబడినవి ఈమార్గములు పునరావృత్తికి హేతువులు. —అవ్వారి. సుబ్రహ్మణ్యశర్మ

శ్లో॥ యోగినః సగుణధ్యానా ద్రవిముత్తరమార్గతః,
గత్వా తన్మండలం భిత్త్వా బ్రహ్మలోకం వ్రజంతి హి. 14

తా॥ సగుణ బ్రహ్మోపాసనచేసిన యోగులుత్తరమార్గముద్వారా సూర్యమండలమును జేరి యామండలముఁ భేదించుకొని బ్రహ్మలోకమును బొందుదురు.

శ్లో॥ ఆసీత్ప్రజాతిర్మాసః పక్షౌ శుక్లేతరావిహ,
యౌ తయోశ్చ రవిశ్చంద్రోఽభిమంతారావుభౌ స్మృతౌ. 15

తా॥ ప్రజాపతి మాసరూపుఁడయియున్నాఁడు, శుక్లము కృష్ణమునను రెండుపక్షములు. శుక్లమునకురవి చంద్రుఁడుకృష్ణమునకును యభిమానదేవతలు.

శ్లో॥ రవిధ్యాయీ తు కృష్ణేఽపి కుర్వన్ శుక్లఫలం వ్రజే[illegible],
శుక్లపక్షే ఫలాధిక్యం శాస్త్రోక్తం కామ్యకర్మణామ్. 16

తా॥ సూర్యునిధ్యానించువాఁడు కృష్ణపక్షమందుఁగూడఁగర్మలుచేసినచో శుక్లపక్షమునఁజేసినఫలమునొందును. శుక్లపక్షమందుచేసినచో శాస్త్రోక్తఫలమధికముగాఁగామ్యకర్మలకుఁగలుగును.

శ్లో॥ ప్రజాపతిరహోరాత్రరూపోఽభూదహ్ని దేవతా,
రవిశ్చంద్రో రాత్రిదేవో రాత్రావేవ రవిస్తతః. 17

తా॥ రాత్రింబవళ్ళ స్వరూపము ప్రజాపతియైయున్నాఁడు, పగటియందురవి దేవత, రాత్రికి దేవతచంద్రుఁడు, రాత్రియందు చేసినవి దేవత, అటుతరువాత:

శ్లో॥ భోక్తృభోగ్యాత్మకం ద్వంద్వం సృష్ట్వా స్యేషప్రజాపతిః,
అన్నరూపోఽభవత్తస్మాదన్నాద్రేతస్సముద్భవః. 18

తా॥ భోక్తృ, భోగ్యములను రెంటిని సృజించి ప్రజాపతియున్న స్వరూపుఁడయ్యెను. అన్నమున రేతస్సుపుట్టెను.

శ్లో॥ రేతసోఽమూః ప్రజా జాతా రేతస్సేకం ప్రజాపతేః,
వ్రతం చరంతి చేత్పుత్రం పుత్రీం చోత్పాదయంతి హి. 19

తా॥ రేతస్సునుండి యీప్రజలుపుట్టిరి. రేతస్సేకమను ప్రజాపతివ్రతము నాచరించినవారు కొడుకులును, కుమార్తెలనుగనుదురు.

శ్లో॥ బ్రహ్మచర్యరతా ఊర్ధ్వరేతసో బ్రహ్మచింతకాః,
బ్రహ్మలోకం వ్రజంత్యన్యే నిస్తపస్కా నయాంతి తమ్. 20

తా॥ బ్రహ్మచర్యనిష్ఠులగు యూర్ధ్వరేతస్కులైనవారు బ్రహ్మధ్యానముకలిగి బ్రహ్మలోకమును బొందుదురు. ఇతరులు తపస్సులేనివారా లోకమును చెందలేరు.

శ్లో॥ కాత్యాయనేన యత్పృష్టం హేయం జన్మ తదీరితం,
భార్గవః సూక్ష్మదేహస్య స్థూలేఽప్రాక్షీద్వివేచనమ్. 21

తా॥ హేయమైనజన్మను గుఱించికాత్యాయనుఁడడిగిన విషయము చెప్పంబడెను, ఇఁకమీఁదఁభార్గవుడు సూక్ష్మదేహము స్థూలదేహము కంటె వేఱనువిషయమును బ్రశ్నించెను.

శ్లో॥ తస్మిన్వివేచితే స్థూలస్యానాత్మత్వం స్ఫుటంభవేత్,
ధారకో ద్యోతకః శ్రేష్ఠ ఇత్యప్రాక్షీదసౌ త్రయమ్. 22

తా॥ అద్దానిని వివేకించిన స్థూలదేహమ నాత్మయని స్పష్టమగును. ధారకము, ద్యోతకము, శ్రేష్ఠమునను నీమూఁడుయేవి? యనిభార్గవుడు ప్రశ్నించెను.

శ్లో॥ దేవాః కతి స్థూలదేహం ధారయంత్యత్ర ధారణాం,
ద్వివిధం జననం తస్య ప్రేరణం చేతి తద్ద్వయమ్. 23

తా॥ ఎంతమంది దేవతలు స్థూలదేహమును ధరించుచున్నారు? ఇచటధారణమేది? జన్మమెట్లు? దానిప్రేరణమెట్లు? అనియడిగెను.

శ్లో॥ జ్ఞానశక్తేః క్రియాశక్తేః స్థితాః కేఽభాసయంతి తం,
ప్రేరణాఖ్యే ధారణేఽస్మిన్ శ్రేష్ఠో దేవేషు కో భవేత్. 24

తా॥ జ్ఞానవర్గమునందును, క్రియావర్గమందును యెవరుకలరు? దానినెవరు ప్రకాశింపఁజేతురు? ప్రేరణమనునట్టి ధారణమందు దేవతలలో శ్రేష్ఠుఁడెవఁడు?

శ్లో॥ కాఠిన్యం చ ద్రవోష్ణత్వే చలనం ఛిద్రమిత్యమీ,
దృశ్యం తేంऽశాః పంచభూతజన్యోऽతో దేహ ఇష్యతే. 25

తా॥ కాఠిన్యము, ద్రవము, ఉష్ణత్వము, చలనము, ఛిద్రము,—(కర్ణము లోపల.) యివన్నియుఁభాగములు. కనుక దేహము పంచభూతములనుండి పుట్టినదని తెలియవలెను. (అయిదుగుణములు, అయిదుభూతములవి శరీరమందుఁగనబడుచున్నవి, కనుక అని తా॥

శ్లో॥ వాక్పాణ్యాదిః క్రియావర్గః క్రియాం కుర్వన్న భాసయేత్,
జ్ఞానవర్గో మనశ్చక్షురాదికో భాసయేద్వపుః. 26

తా॥ వాక్కు, చేతులు, మొదలగుకర్మేంద్రియములు క్రియావర్గమనఁబడును. పనులనుజేయునవి ప్రకాశింపఁజేయవు. (క్రియకు ప్రకాశగుణములేదు.] కన్ను, చెవి, మొదలైనజ్ఞానేంద్రియములు జ్ఞానవర్గమనబడును. ఇవిశరీరమును బ్రకాశింపఁజేయును

శ్లో॥ ప్రేరణాఖ్యాం ధారణాం తుప్రాణ ఏవ కరోతి హి,
భూతేంద్రియాభిమానిన్యో దేవతా గర్వమాప్నువన్॥ 27

తా॥ ప్రేరణమనెఁడు ధారణను ప్రాణమే చేయుచున్నది. భూతములను, యింద్రియములను యభిమానించుచున్న దేవతలు గర్వించుచున్నారు.

శ్లో॥ వయం దేహమవష్టభ్య ప్రేరయామో గృహాదిషు,
ప్రాణదేవోऽన్య దేవానామేతం గర్వం న్యవారయత్॥ 28

తా॥ (వారిగర్వమేమనిన) మే మీదేహము నవలంబించి గృహాదులందుఁబ్రేరేపించుచున్నాము; అని. ఈయితరదేవతల గర్వమును బ్రాణదేవుఁడ నివారించెను. (మీరుకాదు; నేను బ్రేరేపించుచున్నానని)

శ్లో॥ యూయం మా ప్రాప్నుత భ్రాంతిమహమేవాత్ర పంచధా,
ప్రాణాపానాదిభిర్నామైర్ధారయామి హ్యదో వపుః 29

తా॥ మీరు భ్రమను పొందకుఁడు, నేనే యీదేహమందు నయిదు విధముల ప్రాణాపానాదిమార్గములద్వారా యీశరీరమును ధరించుచున్నాను. అనిచెప్పెను.

శ్లో॥ తానవిశ్వసతో దేవాన్విశ్వాసయితుమేషతు,
దేహాన్నిర్గంతుముద్యుక్తో హ్యాసన్ దేవాశ్చ విహ్వలాః॥ 30

తా॥ ఈవిషయమునునమ్మనట్టి యాదేవతలను యీప్రాణదేవుఁడు వారిని నమ్మించుటకై శరీరమునుండి వెలువడుటకు బ్రయత్నించెను. (అంతతో) ఆదేవతలందరును భయపడిరి.

శ్లో॥ స్థితే స్వరాజ్ఞి తిష్ఠంతి నిర్గచ్ఛంతిచ నిర్గతే.
మధుకృన్మక్షికా దేవాశ్చాసన్ ప్రాణవశాస్తథా॥ 31

తా॥ తమరాజుయుండిననుండురు. అతఁడుఁదొలగిన, తేనెటీఁగలన్నియునుదొలఁగును. అట్లే ప్రాణముతోలఁగుసరికి దేవతలందఱును దొలఁగవలసివచ్చెను.

శ్లో॥ ప్రాణస్సూత్రం తేన బద్ధాః సర్వే తత్త్వదృశా ఇమే,
ఉత్క్రాంతిం వారయంతస్తే ప్రాణం తుష్టువురాదరాత్॥ 32

తా॥ ప్రాణమనెడునది (ఇంద్రియాదులన్నిఁటికి) సూత్రమువంటిది. దానిచేతఁగట్టఁబడినవన్నియు నీయింద్రియాది దేవతలా ప్రాణమునకు వశములై, ప్రాణమునుఁబోవలదనివారించుచు బ్రాణదేవుని యాదరముతోస్తుతించిరి.

శ్లో॥ దేహాఽకించిత్కరః ప్రాణ ఏవ సంసారకారణం,
భార్గవో నిశ్చికాయేత్థం పిప్పలాదేన బోధితః॥ 33

తా॥ దేహమేపనియుఁజేయలేదు. ప్రాణమేదేహయాత్రను గడుపుచున్నది. అనిపిప్పలాదుని బోధవలనఁ భార్గవుఁడునిశ్చయించెను.

శ్లో॥ క్రమముక్తేర్హేతురస్య ప్రాణస్య ధ్యానమిత్యసౌ,
కౌశల్యః ప్రాణవిషయాన్ షట్ప్రశ్నానకరోత్స్ఫుటమ్॥ 34

తా॥ ఈప్రాణమును ధ్యానించుట క్రమముక్తికిఁగారణమగును. ఈ ప్రాణమునుగూర్చి విషయములనన్నిఁటిని యారుప్రశ్నలను కౌశల్యమహర్షి ప్రశ్నించెను.

శ్లో॥ ప్రాణోయం కుత ఉత్పన్నః కథమేష
స్వరూపం ప్రవిభజ్యైష కథం దేహేఽవతిష్ఠతే॥ ౩౫

తా॥ ప్రాణము దేనినుండి బుట్టినది? ఈ శరీరము
ప్రాణము తన రూపమును (ప్రాణాపానాదిరూపము
ట్లు శరీరమందున్నది?

శ్లో॥ కేన వృత్తి విశేషేణ దేహాదుత్క్రాంతిము
బాహ్యం జగత్కథం ధత్తే తస్యాధ్యాత్మ ౩౬

తా॥ ఏవృత్తితోఁ బ్రాణము దేహమును
న్న జగత్తును ప్రాణ మెట్లు ధరించుచున్నది?

శ్లో॥ ఉపాస్తిశ్రద్ధయా సర్వం విశేషం పృష్టవా
తుష్టో గురురువాచైషాం ప్రశ్నానాం స్పష్ట ౩౭

తా॥ ఉపాసనయందుండు (శ్రద్ధతో విశేషము
యడిగినారని సంతసించి గురువు యీప్రశ్నము
గాఁ జెప్పెను.

శ్లో॥ పరమాత్మన ఉత్పన్నః ప్రాణ ఆత్మ
అవికృత్యైవ దేహం స్వం ౩౮

తా॥ బరమాత్మనుండి ప్రాణముపు
ర్పులు) లేవు. దేహమును వికారము
హచ్ఛాయకలదు.

శ్లో॥ ఛాయానృతైవదృష్టా చేత్
యథా దర్పణదీప్త్యాదిర్మో ౩౯

తా॥ ఛాయయనృతమైకనంబు
గల్పితమేయగును. అద్దము యొక్క
పాధియగుచున్నది.

శ్లో॥ పూర్వకల్పే కృతం కర్మ మనసా
ప్రాణస్య స్థూలదేహేషు ౪౦

తా॥ పూర్వకల్పమందుఁ జేయు
రరూపమున) కలిసియుండెనో,

సమాగమనము (—కూడికఁ)నకుఁగారణము. [మనస్సంస్కార మదివఱ
కేలాఁటిదో యట్టి దేహమునఁ బ్రాణముసమావేశమును బొందును]

శ్లో॥ గ్రామేష్వధికృతాన్సమ్రాడ్వినియుంక్తే యథా పృథక్,
ప్రాణో వృత్తీః స్వకీయాస్తా వినియుంక్తే యథాయథమ్॥ 41

తా॥ రాజు, యధికారులను గ్రామములందు వేరువేరుగా నెట్టుల నియమించునో, యట్లుప్రాణముఁదనవృత్తులను వేర్వేఱనియమించును.

శ్లో॥ మలమూత్రవిసర్గార్థమపానం స్థాపయేదధః,
ముఖనాసికయోః కుర్వన్ స్వయం శ్వాసమవస్థితః॥ 42

తా॥ మలమూత్రములను విడుచుటకై క్రింద నపానవాయువును స్థాపించెను. ముఖమందు, నాసికయందు స్వయముగా నుచ్ఛ్వాసనిశ్వాసలు చేయుచునుండును.

శ్లో॥ సమానః స్థాపితో మధ్యే భుక్తమన్నం సమం నయేత్,
అన్నాప్యాయనతో మూర్ధచ్ఛిద్రైః సప్తవిధోఽభవత్॥ 43

తా॥ మధ్యభాగమందు (—నాభి) సమానవాయువును స్థాపించెను. తినినయన్నమును సరిగానాయాచోట్లకుఁ బంపును. అన్నతృప్తివలనఁ దలలోనున్న యేడురంధ్రములలో సంచరించుచు నేఁడువిధములయినది. (ఆ సమానవాయువు)

శ్లో॥ హృత్పుండరీకే జీవాత్మా స్థితస్తద్బహుభిర్వృతం,
నాడీభేదైర్మూలనాడీ సంఖ్యా చైకాధికం శతమ్॥ 44

తా॥ హృదయపద్మమందుఁ జీవాత్మయుండును. ఆ పద్మమనేక నాడులతోఁ జుట్టఁబడియున్నది. ఆ నాడులసంఖ్య నూటయొక్కటి.

శ్లో॥ ప్రత్యేకం శతసంఖ్యాః స్యుః శాఖా నాడ్యస్తథా పునః,
ద్వాసప్తతిసహస్రాణి ప్రతిశాఖాః ప్రకీర్తితాః॥ 45

తా॥ అందులో నొక్కొక్కనాడికిఁ గొమ్మలవలె శాఖలు నూరేసి కలవు. ఆ శాఖానాడులకున్న ప్రతిశాఖలసంఖ్య డెబ్బదిరెండువేలు.

శ్లో॥ తాసు సర్వాస్వవస్థాయ వ్యానోఽయం కురుతే బలం
కణ్ఠోత్పాదాన ఉత్క్రాంతిం కంఠస్థో హ్యన్యజన్మనే॥ 46

తా॥ ఆ ప్రతిశాఖలలోను నాడులలోనుంగూడ వ్యానవాయువు వ్యా
పించుచుఁ బలమునుగలిగించును. ఉదానవాయువు కంఠమందుండి మర
ణకాలమునఁ బయటికి ఇతర జన్మమును బొందఁబోవును.

శ్లో॥ విభజ్య పంచధాత్మానమేవం దేహే వ్యవస్థితః.
ఉదానవాయునోత్క్రాంతిరుక్తా బహిరథోచ్యతే॥ 4

తా॥ ప్రాణమైదువిధములుగా వేఱుపడి యీవిధముగఁగలదు
ఉదానవాయువు కుత్క్రాంతిచెప్పఁబడెను. (ఇదిశరీరవిషయము) ఇఁ
కఁబయటి విషయము చెప్పఁబడును.

శ్లో॥ ఆపో భూమి వియద్వాయు తేజసాం యేఽభిమానినః,
దేవాస్తద్రూపతః ప్రాణో ధత్తే బాహ్యమిదం జగత్॥ 4

తా॥ ఉదకము, భూమి, ఆకాశము, వాయువు, తేజస్సు వీటియభి
మాన దేవతలెవరుకలరో వారిరూపమునఁ బ్రాణముయీబాహ్యజగము
ను ధరించుచున్నది.

శ్లో॥ పునస్తద్దేవతారూపః శారీరాంశ్చక్షురాదికాన్,
ప్రాణాదీననుగృహ్ణాతీత్యధ్యాత్మం ధారణం భవేత్॥

తా॥ మరల నా ప్రాణదేవత శరీరములోనున్న చక్షురాదీంద్రియము
లను, శరీరములోనున్న ప్రాణాపానాదివాయువులంగూడ ధరించుచున్న
ది. అదియే యధ్యాత్మధారణమగును.

శ్లో॥ రవేరనుగ్రహశ్చక్షుష్యస్తి తద్వత్పృథివ్యపి,
అపానాదిషు భూవ్యాదే రుపకారోఽస్తి శాస్త్రతః.

తా॥ చక్షురింద్రియమందు సూర్యుని యనుగ్రహము కలదు. ఇత
రేంద్రియములందు యపానాది పంచవాయువులందును, భూమ్యాది పం
భూతముల యనుగ్రహము శాస్త్రములోఁ గలదు.

శ్లో॥ తేజోదేవతయోదానోఽనుగృహీతో యదాభవేత్,
శారీరోష్మా ప్రశాంతేఽస్మాద్దేహాదుత్క్రాంతి సంభవః.

తా॥ ఉదానవాయువు తేజోదేవతచేత ననుగ్రహింపబడినపుడు
శరీరములోని వేడి శాంతింపఁగానే యీదేహమునుండి బయటికి [illegible]
నక్కఁబోవును.

శ్లో॥ మనస్యేకీభవంత్యాదావింద్రియాణి తదాత్మనః,
యం దేహం భావయేత్తత్ర యాతి ప్రాణః సజీవకః. 52

తా॥ జన్మమునకుముందు యింద్రియము లాయాత్మయొక్క మనస్సును గూడుకొనును. ఏ దేహమును యిచ్ఛయించునో యా దేహమును జీవునితోఁగలిసి ప్రాణము ప్రవేశించును.

శ్లో॥ షట్సు ప్రశ్నేషు నిర్ణీతం ప్రాణం ధ్యాయతి యః పుమాన్,
సోపాధికబ్రహ్మవేదీ స క్రమేణ విముచ్యతే. 53

తా॥ ఆరు ప్రశ్నలలో నే పురుషుఁడు ప్రాణమును ధ్యానించునో, యట్టి సోపాధిక బ్రహ్మజ్ఞాని యనఁగా సగుణోపాసకుఁడు క్రమముగా ముక్తినొందును. (నిర్గుణ బ్రహ్మవేదికి సద్యోముక్తి. సగుణ బ్రహ్మవేదికి క్రమముక్తియని భేదము.)

శ్లో॥ బ్రహ్మలోకాంతసంసారోఽపరవిద్యాఫలం తతః,
గార్గ్యస్తు పరవిద్యార్థం పంచ ప్రశ్నానవోచత. 54

తా॥ బ్రహ్మలోకప్రాప్తివఱకే సంసారముకలవాఁడయి యపరవిద్యాఫలముపొందును. పిమ్మటఁగార్గ్యుఁడు పరవిద్యకొఱకై యైదు ప్రశ్నల నడిగెను.

శ్లో॥ కాని స్వపంతి కాన్యత్ర జాగ్రతి స్వప్నదృక్చ కః,
సుప్తౌ సుఖం భవేత్కస్య జగత్కస్మిన్విలీయతే. 55

తా॥ ఏవి నిద్రించును ? ఏవి తెలిసియుండును? ఎవఁడు స్వప్నముఁ జూచును? ఎవనికి సుషుప్తియందు సుఖముకలదు? జగత్తు యెందు లయముపొందును ? (అని).

శ్లో॥ దశేంద్రియాణి బాహ్యాని స్వపంత్యంతర్ధియా సహ,
రశ్మయోస్తం యథా యాంతి సంధ్యాయాం రవిణా సహ. 56

తా॥ బాహ్యేంద్రియములు పదియు లోపలనున్న బుద్ధితోఁగూడ నిద్రించును. అదియెట్లనిన—సంధ్యాకాలమందు సూర్యునితోఁగూడఁ గిరణములు యస్తమించువిధమున. (అని దృష్టాంతము.)

శ్లో॥ శ్రవణాదిక్రియా నైవ సుప్తత్వాదితి గమ్యతే,
తదాపి జాగ్రతి ప్రాణాః శ్వాసాదేరవిలోపనాత్. 57

తా॥ శ్రవణము, దర్శనము మొదలగు పనులన్నియు నిద్రించుట చేతనే లేవని తోఁచుచున్నది. అపుడునుఁగూడఁ శ్వాస మొదలగునవి లోపింపకుండుటవలనఁబ్రాణములు తెలిసియుండును.

శ్లో॥ జాఠరాగ్నిః పటుర్భూత్వా భుంక్తేజరయతే తదా,
* ప్రాణాన్యాగాగ్నిరూపేణ ధ్యాత్వా యాగఫలం వ్రజేత్. 58

తా॥ జఠరమందుఁగల యగ్నియపుడే యుద్రేకించి తినుపదార్థముల నారగించును. యాగాగ్నిరూపమున బ్రాణములను ధ్యానించిన యాగముచేసిన ఫలముకలుగును.

* "యాగాగ్ని రూపమునఁబ్రాణములను ధ్యానించిన యాగముచేసిన ఫలముకలుగును. అనుదానికి యోగవాసిష్ఠరామాయణమునందు త్పత్తిప్రకరణమున నింద్రజాలోపాఖ్యాన మొండుకలదు. దానిఁదిలకించిన కర్మతత్వమెఱుంగవచ్చును. ఆరాజురాజసూయయాగము మానసికముగనొనర్చి స్వప్నమునందిడుమలఁబడుట, వానినేప్రత్యక్షముగఁగాంచుటలందు, గానసయ్యోడిని, చూడుడు. —అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ బాహ్యేంద్రియాణాముపరమే మనోఽనుపరతం యదా,
జీవాత్మా తదుపాధిః సన్ సదా స్వప్నమవేక్షతే. 59

తా॥ బాహ్యేంద్రియములు విరమించి మనసుమాత్రము నెపుడు విరమించునో (అనగాఁబనిచేయక యూరుకొనునో యని తా॥) జీవాత్మ యా మనస్సుయుపాధిగాఁగలవాఁడై స్వప్నమునుఁజూచును.

శ్లో॥ నాడీషు సంచరన్ జీవో నానాజన్మభిరర్జితాః,
వాసనా వీక్షతే సోఽయం స్వప్న ఇత్యభిధీయతే. 60

తా॥ జీవుఁడునాడులలో సంచరించుచు నానాజన్మలనుండి సంపాదించిన వాసనలనన్నిటినిఁజూచును. అదిస్వప్నమనఁబడుచున్నది.

శ్లో॥ హృచ్ఛిద్రాణ్యావృతాని స్యుః సుషుప్తౌ పిత్తాశ్లేష్మణా,
చిత్తోపాధికజీవోఽపి పిత్తేనాక్రాభిభూయతే. 61

తా॥ హృదయముననున్న రంధ్రములన్నియుఁ పిత్తమని యెడి శ్లేష్మముతో సుషుప్తిలో మూతవడియుండును. చిత్తముపాధిగాఁగల జీవుఁడుఁ గూడ పిత్తముచేతఁదిరస్కరింపఁబడును. [మూతపడునని తా॥

శ్లో॥ దుఃఖమృత్యుదయశ్చిత్తే నాస్తి ఛిద్రనిరోధతః,
ఆత్మానందః స్వప్రకాశస్తదా జీవస్య తిష్ఠతి, 62

తా॥ కన్నములు చిత్తముచేత మూతవడినందున దుఃఖముల వ్యాపారము తెలియరాదు. అందువలన నాత్మానందము, స్వప్రకాశము జీవునకు నిలిచియున్నవి.

శ్లో॥ సుప్తౌ చ ప్రళయే ముక్తౌ జగదాత్మని లీయతే,
నివాసవృక్షే లీయంతే సంధ్యాయాం పక్షిణో యథా. 63

తా॥ సంధ్యాకాలమందుఁ బక్షులన్నియుఁదమనివాస వృక్షములందు నణగియున్నవిధమున సుషుప్తికాలమందును, ముక్తావస్థయందును జగత్తు యాత్మయందణఁగియుండును.

శ్లో॥ తన్మాత్రాణి చ భూతాని జ్ఞానకర్మేంద్రియాణ్యపి.
అంతఃకరణభేదాశ్చ శక్తీ జ్ఞానక్రియాత్మకే. 64

తా॥ శబ్దస్పర్శాది తన్మాత్రలు, పంచభూతములు, జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు, యంతఃకరణభేదములు, జ్ఞానశక్తిక్రియాశక్తులు.

శ్లో॥ ఏతేషాం విషయాః సర్వే ద్రష్టృశ్రోత్రాదినామకాః
జీవోంతఃకరణస్థోఽపి జగత్సర్వమిదం భవేత్. 65

తా॥ క్రిందవివరించిన వాటివిషయములన్నియును ద్రష్టయు, శ్రోతయు, మొదలగునవియు నంతఃకరణములోనున్న జీవుఁడుకూడ, నిదియంతయుఁజగత్తగుచున్నది.

శ్లో॥ న కించిద్భాతి నిద్రాయాం లీనం స్యాత్తదవేక్షయా,
సర్వేషాం ప్రళయే యద్వన్ముక్తౌ తత్వవిదస్తథా. 66

తా॥ నిద్రలో నేదియును ప్రకాశింపదు. దానింజూచునిచ్ఛతోఁగూడ లయమగుచున్నవి. అన్నియులయమైనపుడు ముక్తికాలమునఁదత్వవేత్తకు నున్నట్లేయుండును.

శ్లో॥ పరమాత్మా లయాధారో యథా తద్వత్తేరపి,
ఆధారస్తేన జగతః తరమాత్మోపలక్ష్యతామ్. 67

తా॥ లయమునకుఁబరమాత్మ యెట్లుయాధారమో యట్లేస్థితికింగూడ

నాధారము. అందుచేత జగత్తునకుఁబరమాత్మ యాధారమని యెఱుంగ వలయును.

శ్లో॥ ఉపలక్షయితా జీవో బుద్ధౌ చిత్ప్రతిబింబకః,
ఉపలక్ష్యం బ్రహ్మ తత్తు స్యాదచ్ఛాయాదిరూపకమ్. 68

తా॥ బుద్ధియందుఁబ్రతిబింబమైన జీవుఁడుపలక్షించు-చూచువాఁడు ఉపలక్షింపఁబడునది-చూడఁబడినది బ్రహ్మము. ఆబ్రహ్మము ఛాయ మొదలగు (వికారములు] లేనిది.

శ్లో॥ ఛాయా తమస్తేన హీనం శరీరత్రయవర్జితం,
లోహిత్యాదిగుణైర్హీనం శుభ్రం క్రోధాద్యభావతః 69

తా॥ ఛాయ తమస్సు-అనగాఁనీడ. అజ్ఞానము-బ్రహ్మ ఛాయాదులులేనిది. స్థూలసూక్ష్మ కారణములను మూఁడు శరీరములు లేనిది. క్రోధాది గుణములు లేనందున స్వచ్ఛమైనది. ఎఱుపు మొదలగు రంగులు లేనిది.

శ్లో॥ అక్షరం నాశహేతూనామభావాద్బ్రహ్మ తాదృశం,
యో జానాతి స సర్వజ్ఞః సర్వాత్మా చ భవేత్ఖలు. 70

తా॥ నాశహేతువులు లేనందున బ్రహ్మము నాశనములేనిది; అని యెవఁడు తెలియునోవాఁడు సర్వజ్ఞుఁడు; సర్వాత్మకుఁడగునుకదా!

శ్లో॥ సత్యకామస్తు పూర్వోక్తబ్రహ్మానుభవసాధనం,
ప్రణవధ్యానమప్రాక్షీత్ఫలభేదేన సంయుతమ్. 71

తా॥ సత్యమునుఁగోరినవాఁడు పూర్వోక్తమగు బ్రహ్మానుభవమునకు సాధనమైన ప్రణవముయొక్క ధ్యానమును, దాని ఫలమునుఁగూడ ప్రశ్నించెను.

శ్లో॥ లోకేషు జ్ఞానకర్మభ్యాం సాధ్యేషు కతమం వ్రజేత్,
ఆమృతి ప్రణవధ్యాయీ సవిశేషమిదం వద! 72

తా॥ జ్ఞానముచేతఁ బొందఁదగినట్టి, కర్మలచేతఁ బొందఁదగినట్టి ఫలములలో నే ఫలమును మరణమువఱకును ప్రణవధ్యానము చేయువాఁడు పొందునో పూర్తిగాఁజెప్పుము.

శ్లో॥ శృణు హ్యోంకారః ప్రతీకం స్యాదపరస్య పరస్య చ,
బ్రహ్మణోఽన్యతరద్బ్రహ్మ ప్రణవేన విచింతయేత్. 73

తా॥ వినుము. అపరబ్రహ్మమును, పరబ్రహ్మమునకును ప్రతీకము యోంకారమగును. ఓంకారము చేత రెండువిధముల బ్రహ్మములను ధ్యానించవలయును.

శ్లో॥ విరాడాద్యపరం తద్వత్సత్యజ్ఞానాత్మకం పరం,
మాత్రాత్రయవిభక్తం తదపరం బ్రహ్మ చింతయేత్. 74

తా॥ విరాట్టు మొదలయినది యపరబ్రహ్మము. అట్లే సత్యజ్ఞాన స్వరూపమైనది పరబ్రహ్మము. ఓంకారములోని మూఁడు మాత్రలతో విభజింపఁబడినట్లు యపరబ్రహ్మమును ధ్యానించవలెను.

శ్లో॥ విరాడకారః సూత్రాత్మోకారో హ్యవ్యాకృతం పునః,
మకార ఇతి విజ్ఞేయో విభాగోఽపరచింతనే, 75

తా॥ విరాట్టు 'అ' కారము. సూత్రాత్మ 'ఉ' కారము. అవ్యాకృతము 'మ' కారము. అని యపరబ్రహ్మచింతనములో నీవిభాగ మెఱుఁగవలెను.

శ్లో॥ సూత్రావ్యాకృతవిజ్ఞాతహీనో యది విచింతయేత్,
విరాణ్మాత్రం తమోంకారం తదాపి వ్యర్థతా న హి. 76

తా॥ సూత్రాత్మను, యవ్యాకృతమును విడిచి, విరాణ్మాత్రమును ధ్యానించినను యోంకార ధ్యానము వ్యర్థముకానేరదు.

శ్లో॥ ఋగాఖ్యదేవాః సహసా భూర్లోకం ప్రాపయంతి తం,
పూర్వవాసనయా యోగమభ్యస్యత్యధికం పునః, 77

తా॥ ఋగాఖ్యులైన దేవతలు శీఘ్రముగా భూర్లోకముల నతనిని బొందింతురు. పూర్వవాసనతోఁబుట్టి మరల యోగమభ్యసించును,

శ్లో॥ విరాట్సూత్రాత్మకం మాత్రాద్వయం ధ్యాత్వా తు నీయతే,
యజుర్వేదైః సోమలోకం పునరావృత్తిసంయుతమ్. 78

తా॥ విరాట్టు, సూత్రాత్మ, యీరెండు మాత్రలను మాత్రము ధ్యానించినవారిని యజుర్వేద దేవతలు సోమలోకమును బొందింతురు. వారికిఁబునర్జన్మ మాత్రము కలుగును.

శ్లో॥ విరాట్సూత్రావ్యాకృతాఖ్యం త్రిమాత్రం ప్రణవం స్మరేత్,
సామవేదైర్బ్రహ్మలోకం నీయతే ముక్తికారణమ్. 79

తా॥ విరాట్టు, సూత్రి, అవ్యాకృతి, యను మూఁడు మాత్రల ప్రణవము ధ్యానించినవారలను సామవేద దేవతలు బ్రహ్మలోకమునకుఁ జేర్తురు. ఆలోకముఁ జేరినవారు బ్రహ్మముతో కలిసి ముక్తిఁ బొందుదురు. (పునరావృత్తి లేదని తా॥)

శ్లో॥ సమస్తజీవసంఘాఖ్యః సూత్రాత్మా యః పరోఽస్త్యసౌ,
తస్మాదపి పరం బ్రహ్మతత్త్వం యత్తదవేక్షతే. 80

తా॥ సమస్త జీవులరూపుఁడైన జీవాత్మయే సూత్రాత్మయనఁబడును. ఇతరములకంటె నతఁడు పరుఁడు. అంతకన్నఁబరమైనది పరబ్రహ్మ తత్త్వము, అద్దానిని ధ్యానించవలెను.

శ్లో॥ క్రమముక్తిర్భవేదిత్థమపరబ్రహ్మచింతనాత్,
ఓంకారేణ పరం బ్రహ్మధ్యాత్వేక్షిత్వా చ ముచ్యతే. 81

తా॥ ఈ పూర్వము చెప్పిన విధమున, పరబ్రహ్మ ధ్యానమువలనఁ గ్రమముక్తి కలుగును. ఓంకారముతోఁ బరబ్రహ్మ ధ్యానముఁ జేసినవారును, దానితోఁ బరబ్రహ్మమును జూచినవారును ముక్తినే పొందుదురు.

శ్లో॥ శాంతం జరామృత్యుహీనమభయం బ్రహ్మ యత్పరమ్,
తచ్చోంకారేణ విద్వాన్యః సోఽస్నోతీతి ప్రశ్నశ్రుతౌ. 82

తా॥ శాంతమును, జరామృత్యువులు లేనిది, భయము లేనిదియగు నే పరబ్రహ్మముకలదో; దానిని యోంకారముతో నెవఁడు తెలిసికొనునో, వాఁడు దానిం బొందునని వేరుగా శాస్త్రమునఁ జెప్పఁబడెను.

శ్లో॥ ముక్త్వా ప్రాప్యం పరం బ్రహ్మ యత్తస్య ప్రత్యగాత్మతామ్,
బుభుత్సుః సన్ భరద్వాజః పురుషం ప్రష్టుముద్యతః. 83

తా॥ ముక్తియందుఁబొందఁదగిన పరబ్రహ్మమేదికలదో యదియే ప్రత్యగాత్మ. (జీవుడు) యెట్లయ్యెనో తెలియఁదలఁచినవాఁడై భరద్వాజుఁడు పురుషుని బ్రశ్నించుటకు నిశ్చయించుచున్నాఁడు.

శ్లో॥ రాజపుత్రః షోడశభిః కలాభిః పురుషం యుతం,
అపృచ్ఛన్మాం న వేదాహం వద తం పురుషం మునే. 84

తా॥ పదునారు కళలతోఁగూడిన పురుషుని రాజపుత్రుఁడు "నన్ను నేనెరుంగను.'' అని మునిని యడిగెను.

శ్లో॥ శృణ్వసౌ పురుషో దేహే హృన్మధ్యే భాసతే సదా,
తస్మిన్ ప్రాణాదినామాంతాః మాయయోత్పాదితాః కళాః, 85

తా॥ వినుము. ఆ పురుషుఁడు దేహమందు హృదయమందు భాసించుచున్నాడు. ఆ పురుషునందుఁ బ్రాణాదినామాంతమగు కళలు మాయ చేతఁ గల్పింపఁబడెను.

శ్లో॥ ప్రాణః శ్రద్ధా ఖాదిభూతపంచకం చేంద్రియం మనః,
అన్నం వీర్యం తపో మంత్రాః కర్మలోకాశ్చ నామ చ॥ 86

తా॥ ప్రాణము. శ్రద్ధ, ఆకాశము, మొదలు భూతములైదు, ఇంద్రియములు మనస్సు. అన్నము, వీర్యము, తపస్సు, మంత్రములు, కర్మ, లోకములు, నామము.

శ్లో॥ ఆరోపితాః కళాయస్మిన్ పూర్ణోఽసౌ పురుష స్తతః,
ఉపలబ్ధి స్తథాప్యస్య దేహమధ్యే ప్రశస్యతే॥ 87

తా॥ ఎవనియందు నీకళలు గలవో యతఁడు బూర్ణమైన పురుషుఁడు, దేహమందతఁడు లభించుట చెప్పఁబడుచున్నది.

శ్లో॥ చిద్రూపతాత్ర విస్పష్టా దర్శన శ్రవణాదిభిః,
అపైతి జీవతా దేహే స్థితే పూర్ణత్వ బోధనాత్॥ 88

తా॥ దర్శన శ్రవణ మనన నిధి ధ్యాస ములవలన నతని చిద్రూపము స్పష్టపడును. దేహముండఁగానే యతని పూర్ణత్వము వినంబడుట వలన జీవత్వము పోవును.

శ్లో॥ జీవత్వాపాదకోపాధిః ప్రాణ స్తస్మాజ్జనైః సదా,
ప్రాణోత్క్రాంతిస్థితీ స్వాత్మన్యారోప్యేతే ముముక్షుభిః॥ 89

తా॥ జీవత్వమునుఁ గలిగించు నుపాధి ప్రాణము. దానివలనఁ బ్రాణముయొక్క యుత్క్రాంతియు, స్థితియుఁదనయందు ముముక్షువులచే నారోపింపఁబడుచున్నవి.

శ్లో॥ కస్మిన్నుత్క్రాంత ఉత్క్రాంతి మాపన్స్యామీతి విచారయన్,
పరమాత్మాఽస్య జత్ప్రాణాన్ జనారోపో భవేత్తతః॥ 90

తా॥ ఎవఁడు ఉత్క్రాంతినొందిన నేనుత్క్రాంతినొందెదనో యనివిచారించుచుఁ బరమాత్మ ప్రాణములను సృజించెను. అందువలనఁ జీవారోపము కలుగును.

శ్లో॥ జీవత్వస్యారోపితస్య నివృత్త్యర్థం చిదాత్మని,
దేహస్థే పూర్ణరూపేణ పురుషత్వం విబుధ్యతామ్॥ 91

తా॥ ఆరోపించిన జీవత్వము నివృత్తి యగుటకు దేహమందున్న చిదాత్మయందుఁ బూర్ణరూపముగాఁ బురుషత్వము తెలియవలసియున్నది

శ్లో॥ జగత్ప్రాణాదినామాంతం సర్వమస్మిన్ ప్రకల్పితం,
సర్వాధిష్ఠానరూపత్వాత్పూర్ణత్వ ముపపద్యతే॥ 92

తా॥ ప్రాణము మొదలు నామము వఱకు నున్న జగత్తంతయు నీచిదాత్మయందుఁ గల్పింపఁబడినది. సర్వమున కధిష్ఠానరూపముగానున్నందునఁ బూర్ణత్వము తగియున్నది.

శ్లో॥ నదీష్వబ్ధిప్రవిష్టాసు లీయతే రూపనామనీ,
కళాస్వాత్మని బోధేన లీనాస్వాత్మాఽబ్ధివత్స్థితః॥ 93

తా॥ సముద్రమందుఁ బ్రవేశించినవై యుండఁగా నదుల యొక్క నామరూపములు నశించినట్లు కళలన్నియు నాత్మయందు బోధచేతలయము యియుండఁగా నాత్మసముద్రమువలె నున్నది.

శ్లో॥ ఏషోఽకాలోఽమృతః పూర్ణశ్చిదాత్మా ముక్త ఉచ్యతే,
ఏవం బోధయితుం సర్వే వేదాంతాః సంప్రవర్తితాః॥ 94

తా॥ ఈయాత్మ కాలములేనిది, మృతిలేనిది, పూర్ణము, చిదాత్మ ముక్తమనఁబడుచున్నదని బోధించుటకు నన్ని వేదాంతములనఁగా నుపనిషత్తులు ప్రవర్తించినవి.

శ్లో॥ కళాః ప్రతిష్ఠితా యస్మిన్ రథనాభావరా ఇవ,
తం వేద్యం పురుషంసర్వే జానీధ్వం మృత్యుహానయే॥ 95

తా॥ రథనాభియందు ఆకులుండఁ బడినట్లుఁ గళలన్నియు నే నిసను

సరించియున్నవో యాపురుషుని తెలియఁదగిన వానినిగాఁ దెలిసికొనుఁడు మృత్యువును దాటఁగలరు.

శ్లో॥ కాత్యాయనాదయఃసర్వే శృణుధ్వం మునిపుంగవాః,
ఏతావదేవ బ్రహ్మాహం వేద్మినాతోఽధికం క్వచిత్॥ 96

తా॥ కాత్యాయనుఁడు మొదలగు నో ఋషులారా! మీరందఱువినుఁడు. ఇంతేనాకు తెలియును. నేను బ్రహ్మమును ఇంతకంటె నధికము తెలియదు,

శ్లో॥ మునయోఽప్యర్చయంతస్తం పిప్పలాదం పచోఽబ్రువన్,
సంసారభయతోఽస్మాకం పాలనాత్వం హి నః పితా॥ 97

తా॥ ఆ పిప్పలమహర్షినిఁ బూజించుచు నీమాటలు పలికిరి. సంసార భయమునుండి మమ్మపాలించినావు కనుక నీవుమాకుఁదండ్రివి.

శ్లో॥ అవిద్యాయాః పరం పారం యస్తారయతి తస్యతే,
శుశ్రూషాముచితాం కర్తుం నశక్తాః ప్రణతిం వినా॥ 98

తా॥ అవిద్యయొగ్క చిట్టచివరకు నెవఁడు దాటించెనో యట్టినీకుఁదగిన సేవనుజేయుటకు సమర్థులము కానందున నమస్కారమును మాత్రమే చేయుచున్నాము.

శ్లో॥ గురుభ్యః పరమర్షిభ్యో భూయో భూయో నమో నమః,
ఇత్యేవం పిప్పలాదస్తాన్ మునీననుగృహీతవాన్॥ 99

తా॥ పరమర్షులైన గురువులకొఱకు మాటిమాటికి నా నమస్కారములు. అని పిప్పలాదర్షి శిష్యులైనమునుల నిట్లనుగ్రహించెను.

శ్లో॥ వేదైశ్చతుర్భిరుత్పన్నా విద్యేయం బ్రహ్మగోచరా,
ప్రకాశితాతః సంతుష్యాద్విద్యా తీర్థమహేశ్వరః॥ 100

ఇతి శ్రీ విద్యారణ్య విరచితే అనుభూతిప్రకాశే ప్రశ్నోపనిషద్వివరణం నామ సప్తమోధ్యాయః.

నాలుగు వేదములచేతను బుట్టిన యీవిద్యబ్రహ్మమును గనఁబఱచును. అదియిట్లు తెలుపంబడినది.
దీనివలన విద్యాతీర్థమహేశ్వరుఁడు
తృప్తినొందుఁగాక!

ఇట్లు శ్రీవిద్యారణ్యవిరచితానుభూతి ప్రకాశమునఁ బ్ర
హ్మోపనిషద్వివరణమునకుఁ బంపపల్లిమల్లయ్య
శాస్త్రి కృతాంధ్రానువాదము,
యేడవ ప్రకరణము.
ఓం తత్సత్.

ఓమ్ తత్ సత్.

అనుభూతిప్రకాశము.

అష్టమోధ్యాయము.

శ్లో॥ ఐతరేయే తైత్తిరీయే ఛాందోగ్యేఽథర్వణే చ యత్,
తత్త్వం చతుర్వేద విద్యాప్రకాశే తత్సమీరితమ్ ॥ 1

తా॥ ఐతరేయ, తైత్తిరీయ, ఛాందోగ్యములయందు, నథర్వణమందు నేతత్త్వము కలదో యాతత్త్వము చతుర్వేదవిద్యా ప్రకాశమందుఁ జెప్పఁబడెను.

శ్లో॥ అనుభూతిప్రకాశేఽథ కౌషీతక్యాది నామసు ,
చతుర్వేదాంగ శాఖాసు, యత్తత్త్వం తదుదీరితమ్॥ 2

తా॥ అనుభూతి ప్రకాశమునందుఁ గౌషీతక్యాది పేర్లుగల చతుర్వేదాంగశాఖలందుఁ జెప్పఁబడిన తత్త్వము చెప్పఁబడెను.

శ్లో॥ ఋగ్వేదస్థిత శాఖా యా కౌషీతక్యభిదాంకితా
తస్యాం ప్రతర్దనాయేంద్రః ప్రాహాత్మానుభవం స్ఫుటమ్॥ 3

తా॥ ఋగ్వేదశాఖలలో శాఖయేదికలదో దానిలోఁగౌషీతకీయని చెప్పఁబడెను. దానియందుఁ బ్రతర్దనునికొఱకు నింద్రుఁడాత్మానుభవము ను స్పష్టముగాఁ జెప్పెను.

శ్లో॥ మనుష్యేభ్యో హితతమం వరం వవ్రే ప్రతర్దనః.
హితం హితతరం చేంద్రో మేనే హితతమం ధియా॥ 4

తా॥ మనుష్యుల కత్యంతహితమైనట్టి వరమును ప్రతర్దనుఁ డడిగెను. ఇంద్రుఁడదది హితతరమని, హితతమమనిబుద్ధితోఁ దలఁచెను.

శ్లో॥ హితం స్వర్గసుఖం మర్త్యసుఖాప్యధికత్వతః,
తద్వైరాగ్యం హితతరం యాగాద్యాయాసవర్జనాత్॥ 5

తా॥ స్వర్గసుఖము మర్త్యసుఖముకన్న నధికము. ఏమనఁగా యాగాదులకంటెనధికము కనుక ఆకర్మలందు వైరాగ్యమంతకంటెను హితతరము; యాగాద్యాయాసములేదుగనుక.

శ్లో॥ స్వాత్మబోధో హితతమో నిత్యానందానుభూతిదః,
ఇతి మత్వేంద్ర ఆహైతం శిష్యం జానీహి మామితి॥ 6

తా॥ అన్నిటికంటె హితమైనది యాత్మజ్ఞానము. ఏమనిన నిత్యానందానుభవమును కలిగించునది కనుక; అనితలఁచి యింద్రుఁడు శిష్యునిఁగూర్చి నన్నుఁ దెలిసికొమ్మ; అనిపలికెను.

శ్లో॥ సహస్రాక్షోఽహమిత్యుక్తేర్మద్దేహ ఇతి చేరణాత్,
అస్మచ్ఛబ్దో వపుస్తస్య స్వామినం చ బ్రవీత్యయమ్॥ 7

తా॥ వేయికన్నులుఁగలవాఁడను నేనని చెప్పుచుండఁగా నాదేహమని కూడననుటచేతను, నేనుయన్నమాట శరీరమగుచున్నది, శరీరమునకు స్వామియైనవానినిఁగూడఁ జెప్పుచున్నది.

శ్లో॥ సహస్రాక్షవపుస్తేన దృష్టం స్వామీ తు తద్దృశా,
న ద్రష్టుం శక్యతే లింగాత్పూర్వైర్వానుమతః ఖలు 8

తా॥ వేయికన్నులుఁగల శరీరమువానిచేతఁ జూడఁబడెనుగాని దాని స్వామిచూచుటకు శక్యముకాలేదు. హేతువులనుబట్టి పూర్వులందు బోధపఱచఁబడినదిగదా!

శ్లో॥ సహస్రాక్షవపుః స్వామియుక్తం స్యాద్వ్యవహార్తృతః,
మచ్ఛరీరమిత్యేవం బాలేనాప్యవబుధ్యతే॥ 9

తా॥ వ్యవహరించుచున్న జీవునితోఁగూడినదై యుండెను. నాశరీరమువలెనే యని చిన్నపిల్లవానికిఁగూడ తెలియును.

శ్లో॥ అత్రో బుద్ధిమత్రో బోద్ధుం శక్యోఽస్మచ్ఛద్దలక్షితః,
విసష్టః త్రః కశ్చిదర్థ ఇతి శిష్యేణ నిశ్చితమ్॥ 10

తా॥ కనుక బుద్ధిమంతుడు తెలియదగియున్నది. ఏమనిన; నేను పనుపదమునకు దేహముకాక యింకొకయర్థమున్నదని శిష్యుడట్లు నిశ్చయించవలెను.

శ్లో॥ అశౌకికాత్మా జ్ఞేయోఽస్తు తద్విజ్ఞానేన కిం ఫలం,
ఇతి చేద్దుఃఖసంబంధరాహిత్యం తత్త్వధీఫలమ్॥ 11

తా॥ అలౌకికమైన యాత్మ తెలియదగినదైనచో గానిమ్ము. అది తెలియుటవలన బ్రయోజనమేమి? అనియందువా? అద్దానిని తెలిసితే దుఃఖము లేకపోవుటయే ఫలము. ఇదియే తత్వబుద్ధికిఫలము.

శ్లో॥ తస్మాద్ధితతమం జ్ఞానం దుఃఖాభావోఽత్రవర్ణ్యతే,
సహసాత్రిషే స్థూలదేహే దుఃఖం రోగాదిజం భవేత్॥ 12

తా॥ కనుకజ్ఞానమత్యంతహితము. దుఃఖము లేకపోవుటయందు వర్ణింపబడినది, వేయికన్నుల స్థూలదేహమందు దుఃఖభయము రోగభయముగలదు.

శ్లో॥ స్వామిన్యస్మిన్సూక్ష్మదేహే పుణ్యాపాపకృతం భయం,
త్వాష్ట్రాదీనాం వధేఽప్యాసీద్భయం నైవ చిదాత్మనః 13

తా॥ సూక్ష్మదేహమందు పుణ్యాపాపముల భయముకలదు. త్వష్టసుదలగు శత్రువులను జంపునపుడు భయముకలిగెను. ఈ రోగభయము, దుఃఖమును చిదాత్మకులేవు. (ఇవి స్థూలసూక్ష్మదేహములవే)

శ్లో॥ త్వష్టుః పుత్రో విశ్వరూప ఆసీద్దేవపురోహితః,
స్వామిద్రోహం చకారాసౌ తం త్వాష్ట్రం హతవానహమ్॥ 14

తా॥ విశ్వరూపుడని త్వష్టకుమారుడుగలడు. అతడు దేవతలకుపురోహితుడు. (కనుకద్వష్ట బ్రాహ్మణుడని తెలియవలెను) అతడు స్వామిద్రోహముచేసెను. ఆత్వాష్ట్రను నేనుజంపితిని. (ఈమాటలింద్రుడనుకొనుచున్నాడు)

శ్లో॥ కర్తుర్యభూద్బ్రహ్మహత్యా నత్వసంగే చిదాత్మని,
వేదాంతజ్ఞానహీనానాం యతీనాం హసనే తథా॥ 15

తా॥ కర్తయైనజీవునందు బ్రహ్మహత్యకలిగినది. అసంగచిదాత్మ యందదిలేదు. వేదాంతజ్ఞానములేని యతులను జంపినను యట్టి బ్రహ్మ హత్యలేదు.

శ్లో॥ లోకత్రయే బహువిధానసురాన్ హతవానహం,
చిదాత్మనోఽపి మే తత్ర నైవ లోమాపి హింస్యతే॥ 16

తా॥ ముల్లోకములందుఁగల ననేకమంది యసురులను జంపితిని. చి దాత్మరూపుడనైన నాకుయొక వెండ్రుకయును చెడలేదు.

శ్లో॥ మాహాత్మ్యం మమ నైతత్స్యాత్కింతు జ్ఞానస్య తద్భవేత్,
అన్యోఽపి మాం చిదాత్మానం వేత్తి చేత్తత్ఫలం భవేత్ ॥ 17

తా॥ పాపమంటక పోవుటకు నామాహాత్మ్యమేమియులేదు. మఱేమన గా నదిజ్ఞానముయొక్క మహిమ. ఇతరుఁడుగూడనన్ను జిదాత్మనుగాఁ దెలిసికొనినచో నాఫలముగలదు.

శ్లో॥ వాచా వా మనసా మాతృవధాదీన్కురుతే యది,
తథాపి జ్ఞానినో మోక్షో న హ్యాప్తైర్వినివార్యతే. 18

తా॥ వాక్కుతోఁగాని మనస్సుతోఁగాని మాతృవధ మొదలైనపాప ములు చేసినప్పటికి జ్ఞానికి మోక్షమును యీపాపములు వారింపలేవు.

శ్లో॥ పాపం కృతవతోఽప్యస్య ముఖే హర్షక్షయో న హి,
నముక్తిర్నశ్యతీత్యేవం శాస్త్రైరస్య వినిశ్చయాత్. 19

తా॥ పాపముచేసిన వానికింగూడ ముఖమందు సంతోషమునశింపదో వానికి (జ్ఞానికి) విముక్తికిఁగూడనశింపులేదు. అనిశాస్త్రముల నిర్ణయమ కలదు.

శ్లో॥ నను మూఢస్యాపి నాస్తి చిన్మాత్రే పాపలేపనం,
తతః కోఽతిశయస్తత్త్వవిదః స్యాదితి చేచ్ఛృణు, 20

తా॥ అట్లయిన మూఢునిచిదాత్మకునుఁగూడఁబాపము రవంతయు నంటదుగదా! వానికంటె తత్త్వవేత్తకుఁబాపమంట కుండుటలో విశేష మేమి; (అనియాక్షేపము.) ఈయిద్దఱయందును లేదని తా॥]

శ్లో॥ అహంకర్తృగతం పాపమజ్ఞాత్వారోప్యతే చితి,
తేన క్లిశ్యేన్న శాస్త్రీ జన్మాపి నరకే భవేత్. 21

తా॥ అహంకారము పాపకర్తయని తెలియక(జిదాత్మయందుఁ బాపకర్తృత్వ మారోపించుకొన్నందున మూఢునకు మొగమువాడియుండును. నరకము గూడ సంభవించును.

శ్లో॥ జ్ఞానేన కర్మణస్తస్య బీజభావో వినశ్యతి,
జన్మప్రరోహో నైవాస్తీత్యేవం నిశ్చిత్య హృష్యతి. 22

తా॥ జ్ఞానముచేత కర్మకుఁగల బీజభావము నశించును. కనుక మరల జన్మము నెడు మొలక యెత్తదు. అని నిశ్చయించి సంతసించును [జ్ఞానియనుపదముకర్త]

శ్లో॥ దగ్ధబీజం యథా లోకే న ప్రరోహక్షమం తథా.
జ్ఞానాగ్నిదగ్ధం యత్కర్మ న తజ్జన్మప్రదం భవేత్. 23

కాలిపోయిన విత్తనము లోకమందెట్లు మొలుచుటకు శక్తిలేనిదగుచున్నదియో యట్లే జ్ఞానాగ్నివలనఁ దహింపఁబడిన కర్మ జన్మమును కలుగఁజేయదు,

శ్లో॥ తర్హి తత్త్వవిదః శ్రేష్ఠా మూఢవన్నియమేన తత్.
కుతః పాపం త్యజంతీతి చేద్రహస్యమిదం శృణు. 24

తా॥ [మఱియొక యాక్షేపము(శ్రేష్ఠులైన తత్త్వవేత్తలు మూఢుల వలెఁదప్పక యాపాపము నేల విడుచుచున్నారందు వేమో! ఆరహస్యము వినుము.

శ్లో॥ యద్యప్యాముష్మికీ హానిర్నాస్త్యథాప్యైహికీ తు సా,
మహతీ విద్యతే తేనపాపం యత్నేన వర్జయేత్. 25

తా॥ [మూఢునివలె జ్ఞాని పాపము లేలచేయఁడనిన) పాపము చేసినందువలన నిజముగాఁ బరలోకహాని లేదుగాని యైహికమునందు మాత్రము హానికలదు. కనుక ప్రయత్నపూర్వకముగా పాపమును విడువవలసినది.

శ్లో॥ శిష్టాస్త్యజంతి పాపిష్ఠం పరిత్యక్తో నరకః స హి,
తన్నిందకస్తస్య పాపం గృహీత్వా నరకం వ్రజేత్. 26

తా॥ పాపముచేసినవానిని శిష్టులువిడిచిపెట్టుదురు. (పరిత్యజింతురు.) అది పరిత్యక్తు నరకము. (అవమానము నరకతుల్యము] ఆ పాపినినిందించినవాఁడుకూడ వానిపాపమును గైకొని నరకముఁబొందును.

శ్లో॥ స్తోతా కర్మి తు సంసర్గాస్వయమప్యాచరేత్తథా,
ఇత్థం దోషత్రయం దృష్ట్వా శిష్టాః పాపం త్యజంతి హి, 27

తా॥ కర్మలుచేయువాఁడైనవాని పాపమును మెచ్చుకొనుచు స్వయముగా నాచరించును. ఈలాగున పాపాచరణములో ముందుదోషము లుండుటచేత శిష్టులు పాపమును చేయకవిడుతురు.

శ్లో॥ కించ పుణ్యరతః పూర్వం జ్ఞానమాప్నోతి నాన్యథా,
పశ్చాచ్చ తద్వాసనయా పుణ్యమేవ కరోత్యసౌ. 28

తా॥ మఱియు, మొదటపుణ్యముచేసినవాఁడు జ్ఞానమునుబొందును, అదివృథకానేరదు. పిమ్మటజన్మములోఁబుణ్యవాసనతోనే పుట్టి పుణ్యమేచేయును.

శ్లో॥ కిం బహూక్త్యా తత్త్వవిదో న భయంపారలౌకికం,
ఉపదేశసహస్ర్యాం చ తథాచార్యైరుదీరితమ్ 29

తా॥ పలుమాటలేల? తత్త్వవేత్తకుఁబరలోక భయములేదు. ఉపదేశసాహస్రియం (ఇదియొకగ్రంథము) దాచార్యులవారట్లుచెప్పిరి.

శ్లో॥ పరలోకభయం యస్య నాస్తి మృత్యుభయం తథా,
తస్యాత్మజ్ఞస్య శోచ్యాఃస్యుః స బ్రహ్మేంద్రా అపీశ్వరాః, 30

తా॥ ఎవనికిఁబరలోక భయములేదో వానికి మృత్యుభయములేదు. ఆత్మజ్ఞానముకలవానికన్న బ్రహ్మ, యింద్రుఁడు మొదలగులోకపాలురు కూడఁదక్కువవారే.

శ్లో॥ మాం జానీహీత్యేవమింద్రః స్వాత్మజ్ఞానే ప్రవర్త్యతం,
ప్రాణోఽస్మీత్యాదివాక్యేన తస్మై తత్త్వముపాచత. 31

తా॥ నన్నుఁదెలిసికొనుమని యింద్రుఁడతనిని యాత్మజ్ఞానవిషయమున హెచ్చరించి "ప్రాణమునేను, అనువాక్యముతోఁదత్త్వముపదేశించెను.

శ్లో॥ ప్రాణప్రజ్ఞే క్రియాజ్ఞాన. శక్తీ ద్వే లింగదేహగే,
తదధిష్ఠానరూపత్వాత్తాభ్యామాత్మోపలక్షితః. 32

తా॥ ప్రాణము క్రియాశక్తి ప్రజ్ఞ జ్ఞానశక్తి. ఈరెండును లింగదేహము ననుసరించినవి. ఆరెంటికిని యాధారమగుటవలన నారెంటిచేత నా

త్త్వ తెలుపఁబడుచున్నది. (అనఁగా రెండును యున్నచోటే యాత్మయని యెఱుంగవలెనని తా॥)

శ్లో॥ ప్రజ్ఞాత్మా ప్రాణరూపోఽస్మీత్యేవం తస్మై అవోచత,
ఆనందోఽక్షర ఇత్యాది నిర్ణయస్తస్య ఉచ్యతే. 33

తా॥ ప్రజ్ఞాత్మ ప్రాణరూపుఁడనియిట్లు యతనికొఱకుఁజెప్పెను, ఆనందము, అక్షరము, యనిదానిలక్షణము. (ఆనందస్వరూపలక్షణము. అక్షరము తటస్థలక్షణము.)

శ్లో॥ అత్రోపాధిం వినా నాస్తి కశ్చిదుపాధిముపలక్షకం,
నాత్మవాచకః శబ్దో యస్మాన్న క్వాపి వీక్ష్యతే. 34

తా॥ ఉపలక్షకమైన యుపాధిని వినా యాత్మను జెప్పుమాట యెచ్చటను లేదు గనుకః నాత్మవిషయమైన యుపాయమేదియును లేదు,

శ్లో॥ లోకే గుణక్రియాజాతిరూఢయః శబ్దహేతవః,
నాత్మన్యన్యతమోఽమీషాం తేనాత్మానాభిధీయతే. 35

తా॥లోకములోనొక మాటవాడుకఁజేయుటకు జాతిగాని గుణముగాని క్రియగాని రూఢిగాని యుండవలెను అవిలేనిమాటయే యుండదని భావము. ఈనాలుగును యాత్మయందొకటియులేదు కనుక నాత్మ చెప్పవీలులేనిది.

శ్లో॥ ఉపాధిష్వపి సర్వేషు సామీప్యాత్ప్రత్యగాత్మనః,
ప్రాణప్రజ్ఞాద్వయం యోగ్యమత్యంతం తేన లక్ష్యతే. 36

తా॥ అన్నియుపాధులయందును ప్రత్యగాత్మకుఁదగ్గఱ నుండుట వలనఁబ్రాణము, ప్రజ్ఞ, యీరెండునుఁదగియున్నవి. ఆరెంటివలన నాత్మ చూడశక్యమగును. [ఉపాధి-ఏదైనానొక తెలియనివస్తువును దెలియఁజేయుటకు దానిదగ్గఱనున్నట్టి యంతెఱింగినట్టివస్తువునుజూపి, దానిదగ్గరనున్నదిఫలానాయని చూపించునప్పటిగుర్తు. ఉదాహరణ—దేవదత్తుని యిల్లు తెలియనివానికి, నదిగో యాకాకివాలియున్నది దేవదత్తునిల్లని చెప్పినపుడుఁడాకాకి, యుపాధి, ఉపలక్షణమగును.)

శ్లో॥ ప్రాణశబ్దోఽభిధావృత్త్యా వాయుం చేష్టకమాహ హ,
ప్రజ్ఞాశబ్దో జ్ఞానహేతుం బుద్ధిం వక్తి స్వశక్తితః. 37

తా॥ అభిధావృత్తి—పదముయొక్కముఖ్యవృత్తి దానిచేతఁబ్రాణమను

పదమునకర్థము కదలుచున్న వాయువు, ప్రజ్ఞా యనుపదమునకర్థము జ్ఞానమునకు హేతువైన బుద్ధియని తనశక్తినిబట్టి చెప్పను.

శ్లో॥ తద్భ్రాంత్యధిష్ఠానతయా తద్ధేతుత్వోపచారతః,
తాభ్యామాత్మా లక్ష్యమాణో జ్ఞేయః శాఖాగ్రచంద్రవత్. 38

తా॥ ప్రాణప్రజ్ఞలభ్రాంతికి యధిష్ఠానము యాధారముగుటచేత, దానికి హేతువుగా నంగీకరించుటవలనఁ బ్రాణప్రజ్ఞలచేతను దెలుపఁబడిన యాత్మ తెలియఁదగును. ఎట్లనినఁ గొమ్మచివరనున్న చంద్రునిఁ దెలియునట్లు. (విదియ చంద్రుఁడు సూక్ష్మరూపుఁడగుటచే జాడ లేనివారికిఁ జూచినవాఁడదిగో; యాచెట్టుకొమ్మమీఁదఁ జంద్రుఁడున్నాఁడనును. అప్పుడా కొమ్మనుబట్టి చంద్రుని చూచును. చంద్రజ్ఞానమునకుఁ గొమ్మ హేతువైనది. నిజముగాఁ జంద్రుఁడు కొమ్మమీఁద లేనందునఁ గొమ్మమీఁదఁ జంద్రుఁడన్నది భ్రమయేయగును లక్ష్యము చంద్రుఁడు ఉపలక్షణము కొమ్మ

శ్లో॥ దేహేంద్రియాదయో భావా జ్ఞానాదివ్యాపృతిక్షమాః,
యస్య సన్నిధిమాత్రేణ సోఽహమిత్యవధారయ. 39

తా॥ దేహము, యింద్రియములు మొదలగు భావపదార్థములు దేని సన్నిధివలన జ్ఞానము మొదలైన వ్యాపారములుచేయ సమర్థములగుచున్నవియో (అనఁగా నాత్మసాన్నిధ్యమున్నపుడే యింద్రియములన్నియు బనిచేయుచుండును. అది లేకుండిన పనిచేయవని తా॥) అది నేనని తెలిసికొనుము.

శ్లో॥ అజడాత్మవదాభాంతి యత్సాన్నిధ్యాజ్జడా అపి,
దేహేంద్రియమనఃప్రాణాః సోఽహమిత్యవధారయ॥ 40

తా॥ జడములైనను దేహేంద్రియమనఃప్రాణములు దేనిసాన్నిధ్యము వలన యజడమగునాత్మవలెఁ బ్రకాశించుచున్నవో యావస్తువు నేనని తెలియుము.

శ్లో॥ ఉపాధిలక్షితం తత్త్వం యది బోద్ధుం నశక్నుయాః,
తస్యోపాధిద్వయోపేతం ఉపాస్వ గుణసంయుతమ్॥ 41

తా॥ ఉపాధచేతఁ దెలిసికొనఁదగిన తత్త్వము దెలియశక్తుఁడవుకాకుండిన నుపాధులు రెంటితోఁగూడిన సగుణాత్మను నుపాసించుము.

శ్లో॥ ఆయుష్యమమృతత్వం చ గుణౌ ప్రాణస్య సమ్మతౌ,
ఇహాయుః ప్రాణతః స్వర్గే చామృతత్వ మితి స్ఫుటమ్॥ 42

తా॥ ప్రాణమునకాయుష్యము, యమృతత్వమను రెండుగుణములు కలవు. ప్రాణమువలన నీలోకమందాయుష్యమున్ను, స్వర్గమందమృతత్వమున్ను కలవు.

శ్లో॥ సత్యసంకల్పతా ప్రాజ్ఞ గుణో ధ్యానానురూపతః,
ఫలమాప్నోతి కామీ చేన్నిష్కామస్తత్త్వమీక్షతే॥ 43

తా॥ సత్యసంకల్పత్వము ప్రాజ్ఞగుణము. ధ్యానమునకుఁ దగినఫలమును కోరికలు కలవాఁడుపొందును. కోరికలులేనివాఁడు తత్త్వము నెఱుఁగును.

శ్లో॥ ఉపాస్యైకాగ్ర్యమాప్త్వాథ తత్త్వం వీక్షితుమాదితః,
ప్రజ్ఞాప్రాణావుపాధీ తౌ వివిచ్యేతాం యథా తథమ్॥ 44

తా॥ ఉపాసింపఁబడువస్తువు నిశ్చలముగానుండినట్లయితే తత్త్వమును చూచుటకు మొదట ప్రజ్ఞయు, ప్రాణమును యుపాధులు. ఆరెంటిని బాగుగ వేఱువేఱు తెలియవలెను.

శ్లో॥ శ్రోత్రం త్వక్చక్షుషీ జిహ్వా ఘ్రాణం ధీంద్రియపంచకం,
వాక్పాణిపాదపాయూపస్థాః కర్మేంద్రియపంచకమ్॥ 45

తా॥ శ్రోత్ర-చెవి, త్వక్-చర్మము, చక్షు-కన్ను, జిహ్వా-నాలుక ఘ్రాణ-ముక్కు, యివిజ్ఞానేంద్రియములు. వాక్కు-మాటలాడునవయవము, చేతులు, పాదములు, పాయు-మలవిసర్జనస్థానము, ఉపస్థ-మూత్రస్థానము, ఇవి కర్మేంద్రియములనఁబడును.

శ్లో॥ ఇంద్రియాణాం ప్రవృత్తిః స్యాత్ప్రజ్ఞాలోచనపూర్వికా,
ప్రాణవాయుప్రేరితా చేత్యేవం లోకే వ్యవస్థితిః॥ 46

తా॥ ఇంద్రియములు పనిచేయుట ప్రజ్ఞయొక్క యాలోచనమున్నపుడేకలుగును. అనియుఁ బ్రాణవాయువు ప్రేరణమువలననే కలుగునని లోకమందు యేర్పఱుపఁబడెను.

శ్లో॥ తత్ర మూఢాః కేచిదాహుర్వాగపచ్చక్షురాదయః,
సర్వేఽపి స్వస్వవిషయే ప్రవర్తంత ఇతీదృశమ్॥ 47

తా॥ అందులోఁ గొందఱు మూఢులు కన్ను మొదలైన యింద్రియము లన్నియు నొక్కమాఱె తమతమ విషయములందుఁ బ్రవర్తించుచున్న వందురు.

శ్లో॥ తదసన్నిపుణోఽప్యత్ర న శక్తః సూక్ష్మమీక్షితుం,
కాలాల్పత్వేన సంఛాద్య క్రమం ధూర్తో విడంబయేత్॥ 48

తా॥ అదితప్పు. ఈవిధమునఁ జూచుట కెంత నేర్పరియు సమర్థుఁడు కాఁడు. (అన్ని యింద్రియములచే నొకేమారుపని చేయించుట శక్యముకాదని తా॥) మోసగాఁడొక యింద్రియముపనికి నింకొకయింద్రియము పనికినిమధ్య కాలవిరామముతక్కువచేసికొని యదియితరులకుఁ దెలియకుండ మాతవేసి యొకదానిపనితరువాత నింకొకదానిపని జరుగువరుస నుఁదెలియనీక మోసగించుచున్నాఁడు.

శ్లో॥ ప్రజ్ఞాప్రాణసహాయేన వినా నైవేంద్రియం క్వచిత్ ,
ప్రవర్తతే సహాయస్తు క్రమభావీతి నిశ్చితః ॥ 49

తా॥ ప్రజ్ఞాప్రాణముల సాహాయములేనిదే యింద్రియ మొక్కఁడను పనిచేయదు. ప్రాణప్రజ్ఞలుకూడ నొకదానితర్వాత నొకటిగా సాహాయము చేయునని నిశ్చయింపఁబడెను.

శ్లో॥ అన్యథా నిఖిలం వేదం ధూర్తో హ్యేకక్షణే పఠేత్ ,
యా ప్రజ్ఞాప్రాణయోర్వృత్తిః సా స్యాద్వాగ్వృత్తివత్క్రమాత్॥

తా॥ అట్లుకాదనుచో నాధూర్తుఁడు వేదమంతటిని యొక్కక్షణము లోఁబఠింపవలెను. (అట్లుపఠింపలేదుకదా!) ప్రాణప్రజ్ఞల వ్యాపారము కూడ వాక్కుయొక్క వ్యాపారమువలెనే యొకదానితరువాత నొకటిగాఁ జరుగును.

శ్లో॥ ప్రజ్ఞాప్రాణానుగ్రహేణ వాగ్వదాహ తదేతరే,
చక్షురాద్యా ఉపరతాస్తా మనుబ్రువతే ఖలు. 51

తా॥ ప్రజ్ఞయొక్కయు బ్రాణముయొక్కయు ననుగ్రహముచేత వాక్కు దేనినిపలికెనో, చక్షురాదీంద్రియము లూరుకొని దానినేననుసరించి పలుకుచున్నవికదా! [ఒకయింద్రియము తనపనిని జేయునపుడు యితరేంద్రియములుతమపనులు వేఱుగాఁ జేయక నద్దానిపనినే చేయును)

శ్లో॥ స్వవ్యాపారే పరివృత్తాశ్చేత్ప్రజ్ఞాప్రాణానుకర్షణాత్,
వాచో విఘ్నో భవేన్నైఘ్నాచరణం హ్యనువాదితా. 52

తా॥ ఇతరేంద్రియములు తమతమవ్యాపారములలోనికి ప్రజ్ఞాప్రాణములను లాగుకొనుటచేత వాక్కుయొక్కవ్యాపారము విఘ్నమగును. వాక్కును యితరము లనుసరించిన విఘ్నముండదు.

శ్లో॥ ఏవమన్యత్రాపి యోజ్యమతః సర్వేఽపి సంహతాః,
ఏకైకవిషయో హ్యుక్తో వ్యవహారః క్రమాద్భవేత్. 53

తా॥ ఇట్లే యితరేంద్రియముల విషయమునఁగూడ యోజించుకొనదగును. కనుక నన్నియింద్రియములు కలసియే యొకవిషయమునకు వచ్చునని చెప్పబడెను. కనుక వ్యవహారము యొకదానితరువాత నొకటిగా చేయగును.

శ్లో॥ క్రమభావీ విచిత్రోఽయం వ్యవహారశ్చిదాత్మనా.
యేనైకేనేక్ష్యతే సోఽయమన్యైః సర్వైర్భ ఈక్ష్యతామ్. 54

తా॥ ఇట్లుయొకదానితరువాత నొకటిగానయ్యెవ్యవహారము చిదాత్మచేతను చిత్రమైయున్నది. ఏయొక్కనిచేత నితరుఁడుచూడఁబడునో వాఁడె యందఱిచేతనుఁజూడంబడునని తెలిసికొనుఁడు.

శ్లో॥ ప్రాణా వాగాదయఃసర్వే కిం సమా ఉత విద్యతే,
శ్రేష్ఠస్తేష్వితి చేత్ప్రాణః శ్రేష్ఠో జీవనకృత్త్వతః. 55

తా॥ ప్రాణములు, వాగాదీంద్రయములన్నియు సమానులేనా? లేకయందులో శ్రేష్ఠమొకటికలదా?-అనగా, ప్రాణముశ్రేష్ఠము, ఏమనినఁ జీవనమును గలిగించును గనుక.

శ్లో॥ తస్మాదుపేక్ష్య వాగాదీన్ప్రాణోపాధిః సమాశ్రితః,
ఆత్మబోధాయ కించాయం ప్రాణ ఉత్థాపయేద్వపుః. 56

తా॥ కనుక వాగాదులను వదలిపెట్టి ప్రాణమనెడు (ఆత్మ)యుపాధి నాశ్రయించినవాఁడు యాత్మజ్ఞానమునొందును మఱియునీప్రాణము శరీరమును లేపును.

శ్లో॥ నను సుప్తావయం ప్రాణో దేహం నోత్థాపయత్యముం,
కింతు జాగరణే తస్మాత్ప్రజ్ఞైవాత్ర ప్రయోజికా. 57

తా॥ నిద్రయందు నీప్రాణ మీదేహమును లేపలేదుకదా! జాగ్రదవస్థయందేకదా లేపుచున్నది? కనుక నీవిషయమునఁ బ్రజ్ఞయేపని చేయునది.

శ్లో। చతుర్భిరుహ్యతే యత్తు సర్వశక్త్యా శరీరకం,
తూలాయతే తదేవాహంధియాఘూర్ణితమితీక్ష్యతే. 58

తా॥ నలువురిచేత నెత్తఁదగిన శరీరము సర్వశక్తిగల రవ్వంతయహంబుద్ధిచేతఁ జులకనగా నెత్తఁబడుచున్నదని యూహింపవలెను.

శ్లో॥ సత్యమేవ తతః ప్రజ్ఞోపాధిః ప్రాణపదాశ్రితః,
ప్రజ్ఞాత్మా ప్రాణ ఏవైకో మిళితోవ్యోపాధిరిష్యతే. 59

తా॥ కనుక నిజముగానే ప్రజ్ఞోపాధి ప్రాణమునలె నాశ్రయింపఁబడినది. ప్రజ్ఞాస్వరూపమైన ప్రాణమొక్కటే, ఈరెండును గలిసియొకటే యాత్మకుపాధియని తెలియబడినది.

శ్లో॥ ద్వయోర్మృతౌ జీవనేచ సహభావాత్తదేకతా,
ఉక్థాపకత్వాదుక్థం తదిత్యైకాగ్ర్యాయ చింతయేత్. 60

తా॥ చనిపోవునపుడును, బ్రతికియుండునపుడును ప్రాణప్రజ్ఞలు రెంటికిని మిత్రత్వముకలదు. కనుక రెండును యొక్కటియే శరీరమును లేపును కనుక నీరెంటికిని మొత్తముపేరు "ఉక్థము" అని. ఏకాగ్రత్వము కొఱకు నీరెంటిని యొకటిగాఁజింతింప వలయును.

శ్లో॥ తత్రైకాగ్ర్యే కుమాబుద్ధిర్బోద్ధుం తత్సాక్షిణం భవేత్,
జగద్ధేతుతయాఽప్యేష ప్రాణః స్వాత్మోపలక్షకః. 61

తా॥ అందులో నేకాగ్రతగలిగినపుడు సాక్షినిఁ దెలియుటకు బుద్ధిసమర్థమగును. జగత్తునకు హేతువగుటచేతఁగూడ నీప్రాణము స్వాత్మను జూపించునది.

శ్లో॥ ఏకాదశేంద్రియాణ్యేషాం విషయాశ్చ జగత్త్విలు,
సుప్తౌ సర్వం జగల్లీనం ప్రాణోఽపాధిక ఆత్మని. 62

తా॥ పదునొకండింద్రియములు. వీటివిషయములు కలసియే జగత్తుకదా! అదికాక మఱిజగములేదని తా॥ ప్రాణముపాధిగాఁగల యాత్మయందు సుషుప్తిలోజగత్తు లయమయియున్నది.

శ్లో॥ ఇంద్రియాణ్యేవ లీయంతే విషయా నేతి చేన్న తత్,
ప్రాతీతికస్య జగతో మానాభావో లయో మతః॥ 63

తా॥ ఇంద్రియములుమాత్రము లయమగునుగాని, విషయములు లయము కావనియందువేమో! అదికాదు కనఁబడుచున్నజగత్తు కనఁబడకపోవుటకే లయమనిపేరు.

శ్లో॥ ప్రాతీతికత్వం వేదాంతసిద్ధాంతే జగతః స్ఫుటం,
అత స్సుప్తౌ జగల్లీనం ప్రబోధే జాయతే పునః॥ 64

తా॥ వేదాంతసిద్ధాంతములో జగత్తునకు ప్రాతీతికత్వము (అవిధముగా కనఁబడునుగాని సత్యముగాదని) స్పష్టపరుపఁబడినది. కనుక సుషుప్తిలో జగత్తులయమగును. జాగరణమందు మరలఁబుట్టును.

శ్లో॥ ప్రాణప్రతీతిరప్యస్య సుప్తౌ నాస్తీతి చేత్తదా,
ప్రాణోక్తి రస్యదృష్ట్యైవ ప్రాణేనాత్మోపలక్ష్యతే॥ 65

తా॥ ప్రాణముయొక్క ప్రతీతికూడ సుషుప్తిలో లేదనుచో నట్లుకాదు. అప్పటిప్రాణమనునది యితరదృష్టితోఁడనే ప్రాణముచేత నాత్మయుపలక్షించును. (చూపబడును)

శ్లో॥ ప్రబోధే స్వాత్మనోఽక్షాణి జాయంతే విస్ఫులింగవత్,
తేభ్యోఽభిమాని దేవాః స్యుర్దేవేభ్యో విషయా ఇమే॥ 66

తా॥ అగ్నినుండి మిణుగురులుపుట్టినట్లు స్వాత్మనుండి యింద్రియములు పుట్టుచున్నవి. వాటినుండి యింద్రియాభిమానదేవతలు పుట్టుదురు. దేవతలనుండి యీవిషయములుపుట్టును.

శ్లో॥ దృష్టిసృష్టిమిమాం బ్రహ్మానుభవీ బహు మన్యతే,
స్వప్నబోధాత్స్వసంసారో లీయతే స్వప్నవద్యతః॥ 67

తా॥ బ్రహ్మానుభవముకలవాఁడు దీనిని దృష్టి సృష్టియని బహూకరించును? స్వప్నమందువలెనే స్వప్నమునుండి లేచినతరువాతకూడ బ్రహ్మానుభవముకలవానికి స్వ సంసారము లయమగును; కనుక.

శ్లో॥ న్యాయేనానేన మరణే మూర్ఛాదౌ చోహ్యతాం లయః,
లీనస్య పునరుత్పత్తౌ వ్యవహారక్రమం శృణు॥ 68

తా॥ ఈవిధముగానే మరణమందును, మూర్ఛయందును లయమూహించవలెను. లయమైనది తిరుగా నుత్పత్తియగుటలో వ్యవహార క్రమమువినుము.

శ్లో॥ ప్రాణోపాధికజీవాత్మా యదా వ్యవజిహీర్షతి,
తదా వాక్సృజతే శబ్దం జీవో వాచా బ్రవీతి తమ్॥ 69

తా॥ ప్రాణముపాధిగాఁగల జీవాత్మయెపుడు వ్యవహరించదలఁచునో యపుడు వాక్కుశబ్దమును సృజించును. జీవుడు వాక్కుతో శబ్దమును మాట్లాడును.

శ్లో॥ ఏవం సర్వత్ర విజ్ఞేయం ప్రాణే సర్వాప్తిరీరితా
ప్రజ్ఞా ప్రాణాదభిన్నాతః తస్యాం సర్వాప్తిరుచ్యతే, 70

తా॥ ఈలాగున సర్వత్ర తెలియవలెను. సర్వప్రాప్తిప్రాణమందుఁ జెప్పఁబడును. ప్రజ్ఞప్రాణముకంటె వేరుకాదు. కనుక నాప్రాణమందు సర్వముచేరుట చెప్పఁబడుచున్నది.

శ్లో॥ వాక్ప్రజ్ఞాయా ఏకమంశమభిమానాఖ్యమాశ్రితా.
ప్రజ్ఞాభిమాన వశతః శబ్దోచ్చారణ శక్తియుక్, 71

తా॥ వాక్కుప్రజ్ఞలో నొకభాగము. దానిపేరభిమానమని పేరు. ప్రజ్ఞాభిమానమువలన శబ్దముచ్చరించుశక్తికలదు.

శ్లో॥ శరీరగా త్వగప్యేవం శక్తాభూత్ స్పర్శజే సుఖే,
రతౌ ప్రజాతావానందే చోపస్థః శక్తిమానభూత్, 72

తా॥ శరీరమందున్న త్వగింద్రియముకూడనిట్లు శక్తికలదగును. స్పర్శసుఖమందు, రతియందు, జననమందు. యానందమందు నుపస్థశక్తి కలదగును.

శ్లో॥ క్రీడా చోత్పాదనం వీర్యమోక్షశ్చోక్తమిదం త్రయం,
ధ్యేయే జ్ఞేయే చ కామాదౌ చిత్తం శక్తమభూత్ఖలు, 73

తా॥ క్రీడ, కనుట, వీర్యమువిడుచుట, యీమూఁడుచెప్పఁబడెను. ధ్యానింపదగుటయందుఁ దెలియఁదగిన దానియందుఁగామాదులయందు మనస్సుశక్తికలదయ్యెనుకదా!

శ్లో॥ సర్వేంద్రియేషుప్రజ్ఞాయా అభిమానోఽవధార్యతాం,
అన్వయ వ్యతిరేకాభ్యాం ఉదాహార్యోఽఖిలేష్వ సా, 74

తా॥ అన్నియింద్రియములందును బ్రజ్ఞయొక్క యభిమానము తెలియఁబడెను. అన్వయ వ్యతిరేక దృష్టాంతములతో నన్నిచోటులనిదియు దాహరింపఁబడెను.

శ్లో॥ ప్రజ్ఞయా వాచమారుహ్య జీవో నామాభివక్తి చ,
అన్యచిత్తోఽభవం తేన నాహోచమితి చోచ్యతే, 75

తా॥ బ్రజ్ఞతో వాక్కుమీఁదనెక్కి జీవుఁడనువాఁడు మాట్లాడుచున్నాఁడు. అన్యచిత్తుఁడనైతిని, కనుకమాటలాడకపోయితినని చెప్పఁబడుచుండెను.

శ్లో॥ వక్ష్యామీత్యభిమానోఽయం వాగారోహ ఇతీర్యతే,
కాస్యామిత్యభిమానాత్తు చిత్తారోహస్తథా భవేత్, 76

తా॥ పలికెదనను యభిమానమిది వాగారోహమనఁబడెను. ఇచ్చెదనను యభిమానమువలన చిత్తారోహమట్లు అగును.

శ్లో॥ అభిమానోఽపి ధీవృత్తిః సాఽపి పూర్వం భవేదథ,
ధియా ధ్యానాదిరిత్యేకా ధీః క్రమాత్కురుతే ద్వయమ్, 77

తా॥ అభిమానము; యనఁగాఁబుద్ధివృత్తి అదిముందుకలుగును. తరువాత బుద్ధివలనఁధ్యానాదులు నొకవిధమైనబుద్ధియే. క్రమముగా నీ రెంటిని యొక్కబుద్ధియేచేయును. (అభిమానము, ధ్యానము రెండును బుద్ధివృత్తులేయని తా॥)

శ్లో॥ యథా ప్రాణే జగత్సర్వం లయోత్పత్త్యోరవస్థితం,
ప్రజ్ఞాయాం చ తథా సర్వం స్థితికాలే వ్యవస్థితమ్, 78

తా॥ లయమందు, నుత్పత్తియందు నీజగత్తంతయుఁ బ్రాణమందు నిలచియున్నదో, యట్లు స్థితికాలమందుఁ బ్రజ్ఞయందు జగత్తునిలచియుండును.

శ్లో॥ ప్రజ్ఞాప్రాణౌ తతో ముఖ్యావుపాధీ స్వాత్మవబోధనే,
తద్ద్వారేణావబోద్ధవ్యో జీవాత్మాగాఽవివేకినా, 79

తా॥ స్వాత్మ తెలియుటకుఁ బ్రజ్ఞాప్రాణములు [illegible]

యుపాధులు. తద్వారా జీవాత్మ వివేకిచేత మొదట తెలియఁదగినది.

శ్లో॥ వాచా నామాభివదనం యత్తత్స్యాత్కర్తృపూర్వకం,
క్రియాత్వాత్కృషివత్కర్తా చాహ మిత్యనుభూయతే, 80

తా॥ వాక్కుచేత నామము నుచ్చరించుటయేదో యనేకర్తృ పూర్వకమైయున్నది. క్రియకనుక (కర్తయుండవలెనని తా॥) వ్యవసాయ వృత్తికినివలె నేను చేయుచున్నానన్న అభిమానము యనుభవింపఁబడు చున్నది. (పాలికాపులు మొదలగువారు చేయుచున్నను సేద్యము నేను చేయుచున్నానని యజమాని చెప్పుకొనును.)

శ్లో॥ శబ్దాదివిషయేఽహంధీః కేనాఽపి న హి శక్యతే,
దేహేంద్రియేష్వపి తథా మదీయత్వావభాసనాత్, 81

తా॥ నాదియని మదీయత్వము కనఁబడుచున్నందున శబ్దాదుల విషయమున "నేను శబ్దము" యనెడుయహంబుద్ధియెవరికిని కలుగదో? అట్లే దేహమందును, యింద్రియములందును, కలుగదు. [ఆనియాక్షేపము.)

శ్లో॥ ఆ సస్వాప్నమహంకారో వపుర్వ్యాప్యావ తిష్ఠతే,
చిద్బింబప్రతిబింబాభ్యాం వ్యాప్తోసౌ కర్తృతాం వ్రజేత్, 82

శ్లో॥ నిద్రిపోవువఱకును యహంకారము శరీరమును వ్యాపించియుండును. చిత్తునొక్కబింబమునుబట్టి, ప్రతిబింబమునుబట్టి. యహంకారము కర్తృత్వమునుబొందును. (ప్రతిబింబమున్నపుడు, కర్తృత్వము లేనపుడు లేదని తా॥)

శ్లో॥ క్రియావాంశ్చేతనః కర్తాఽహంకారస్తాదృశస్తతః,
కర్తా భూత్వాఽఖిలైరక్షైః వ్యాపారాన్కురుతేఽఖిలాన్, 83

తా॥ (లోకములో పనిచేయునట్టి చేతనుఁడుకర్త(కదా!) అహంకారముకూడనట్టిదే. కర్తయై యన్నియింద్రియములతో నన్ని వ్యాపారములను జేయును.

శ్లో॥ జీవాత్మానం వివిచ్యేత్థం చేతనం ప్రాణధారిణం,
వివిచ్యాత్పరమాత్మానం ఆనందం శుద్ధచేతనమ్, 84

తా॥ ఈలాగున జీవాత్మను. ప్రాణమునుధరించును. చేతనుఁడని తెలిసికొని పరమాత్మను యానందమని చేతనమని తెలియవలెను.

శ్లో॥ ప్రతిబింబాహంకృతిభ్యాం బింబనిష్కృష్యసాక్షిణం,
బ్రహ్మేతి విద్యాత్సర్వస్య తస్మిన్నారోపితత్వతః, 85

తా॥ ప్రతిబింబముపల్లను, యహంకారమువల్లను సాక్షియైన బింబమును వేఱుగాఁదెలిసికొని, యది సర్వమునకుఁ బ్రహ్మమని తెలియవలయును. ఏమనిన—దానియందు సర్వము యారోపింపఁబడినందున?

శ్లో॥ ప్రజ్ఞామాత్రా భూతమాత్రా గ్రాహ్యగ్రాహకరూపతః,
సంసారం నిర్వహంత్యస్మిన్నాత్మతత్వే ప్రకల్పితాః, 86

తా॥ ప్రజ్ఞయొక్క లేశములు. (భాగములు) భూతములమాత్రలు, (వరుసగా) గ్రాహకములు (-గ్రహించునవి) గ్రాహ్యములు(-గ్రహింపఁబడునవి) యగుచు నీయాత్మతత్వమందుఁ గల్పింపఁబడి సంసారమును నిర్వహించును.

శ్లో॥ చక్రస్యారాస్వాశ్రితా స్యాన్నేమిర్నాభావరాస్తథా,
అక్షేషు విషయాస్తాని చాత్మని ప్రాణలక్షితే, 87

తా॥ నేమి, చక్రములయొక్క యరములు—రేకులందుయాశ్రయించియుండును. (నేమి—చక్రముచుట్టునున్న యినుపపట్ట) అట్లే రేకులన్నియా నాభి (తూము) యందాశ్రయించియున్నవి. ఇంద్రియములందు విషయములు; ఆ ఇంద్రియములు ప్రాణలక్షితమైన యాత్మయందు నాశ్రయించియున్నవి, ప్రాణముద్వారాయాత్మనుయింద్రియములాశ్రయించినవికాని, ప్రత్యక్షముగా నాత్మనాశ్రయించలేదు.

శ్లో॥ చేష్టాకల్పనహేతుత్వాత్ప్రాణో ధీకల్పనస్య చ,
హేతుత్వే నభవేత్ప్రజ్ఞా తతస్యానంద ఏవ హి, 88

తా॥ కదలికను కల్పించుటకు హేతువైనప్రాణము బుద్ధికల్పనకు హేతువు ప్రజ్ఞయైయున్నది. ఆవెనుక యానందమేయున్నది.

శ్లో॥ పరప్రేమాస్పదతయా సర్వేషాం యో విభాత్యసౌ,
నిత్యానందపరాత్మా స్యాజ్జరామరణ వర్జితః 89

తా॥ పూర్ణమైన ప్రేమకు స్థానమగుచుసందఱికినేది ప్రకాశించుచున్నదో, యది నిత్యానందము జరామరణములులేని పరమాత్మయైయున్నది.

శ్లో॥ న పుణ్యేన భవేద్దేవో న పాపేన పశుర్భవేత్,
చిచ్ఛాయయాఽవాసహంకార ఏవ స్యాత్పుణ్యపాపవాన్, 90

తా॥ పుణ్యముచేతఁ దేవుఁడుకాఁడు. పాపముచేత పశువునుగాఁడు. చిచ్ఛాయతోఁగూడిన యహంకారమే పుణ్యపాపముకలది.

శ్లో॥ తదీయే పుణ్యపాపే ద్వే దేహస్థే చ జరామృతీ,
స్వాత్మన్యారోపయేన్మూఢస్తతో దేవాదిజన్మభాక్, 91

తా॥ దాని పుణ్యపాపములరెంటిని దేహమునందలి జరామృత్యువులను మూఢుఁడు తనయాత్మయందారోపించుకొనును. దానివలనఁ దేవాదిజన్మములు వచ్చుచున్నవి.

శ్లో॥ ఆరోపే బాధితే బోధాత్కర్మ స్యాద్దగ్ధబీజవత్,
తతో జన్మాంకురో నాస్తి నిర్లేపే పరమాత్మని, 92

తా॥ జ్ఞానమువలన నీయారోపము (భ్రమ) పోవఁగానే యదివఱకుఁ జేసినకర్మ కాలిన విత్తనమువంటిదగును కనుకఁ జననమను యంకురము దానినుండిరాదు. ఆత్మ నిర్లేపుఁడుకనుక (జన్మాంకురము లేదనియు సహంకారమునకే జన్మాదులనియుఁ దా॥

శ్లో॥ కార్యోపాధేరభావేఽపి కారణోపాధిమత్వతః,
కర్మాస్యాస్త్వితి చేదీశః కర్మాధ్యక్షో న కర్మకృత్, 93

తా॥ ఈశ్వరునకుఁ గార్యోపాధిలేనప్పటికిని కారణోపాధియున్నది కదా! కనుక నతనికిఁ గర్మముండవచ్చునందువేమో! ఈశ్వరుఁడు కర్మమునకధ్యక్షుఁడు; కాని కర్మజేయు వాఁడుకాఁడు.

శ్లో॥ కారయిత్వా పుణ్యమేష కర్తారం స్వర్గమాపయేత్,
పాపం తు కారయిత్వాతం నరకం ప్రాపయేదసౌ, 94

తా॥ ఈశ్వరుఁడు పుణ్యముచేయించి పుణ్యముచేసినవానిని స్వర్గమునకుఁబంపును. పాపముచేయించివానిని నరకమునకుఁబంపునుగదా! అది న్యాయముకాదని తా॥ యాక్షేపము

శ్లో॥ పర్జన్యవత్ప్రేరకత్వాన్నాస్య వైషమ్యమాపతేత్,
శాల్యాదీన్బహుధా వృష్టిర్వర్ధయేద్విషమాఽపి నో, 95

తా॥ మేఘునివలెఁ బ్రేరకుఁడేగాని యీశ్వరుఁడు చేయువాఁడుకాఁ కనుక నీతనికిఁబక్షపాతముసంభవింపదు. వర్షము సస్యాదులను వృద్ధిఁబొందించుచున్నది. పక్షపాతములేనిదియును (మేఘముగును)

శ్లో॥ ఉత్తమాధమభావోఽతః తత్తద్బీజేన కారితః,
తారతమ్యం చ జీవేషు స్వస్వవాసనయా కృతమ్, 96

తా॥ ఇందులో నుత్తమాధమభావ మాయా బీజములవలన నగుచున్నది. అట్లేజగత్తులోఁ దారతమ్య మాయాజీవుల వాసనవలన నగుచుండును. (ఈశ్వరుఁడుచేసినదికాదు.)

శ్లో॥ మాతృవత్పాలయేల్లోకం శిక్షయేత్పితృవత్ప్రభుః,
స్వామిస్యాద్రాజవత్సోఽయం మమాత్మేత్యవగమ్యతామ్, 97

తా॥ తల్లివలెను లోకమునుపాలించును. తండ్రివలెఁబుద్ధినేర్పును. రాజువలెనధికారియగును. [అట్టిది) ఈ నాయాత్మయని తెలియవలెను.

శ్లో॥ మాయోపాధౌ స్థితే తస్య మిథ్యాత్వం బుధ్యతే తతః,
సంసారీ జీవవన్నేశః స్వానందైకరసో హ్యయమ్, 98

తా॥ మాయోపాధియున్నపుడే యతనిమిథ్యాత్వము తెలియఁబడుచున్నది. ఈశ్వరుఁడు జీవునివలె సంసారికాఁడు. స్వానందమొకటే రసముగాఁగలవాఁడతఁడు.

శ్లో॥ అఖండైకరసానందో ముక్తోఽయం స్వాత్మదృష్టితః,
సంసారిదృష్ట్యా సర్వేశ ఇతి విద్ధి ప్రతర్దన, 99

తా॥ అఖండము; ఏకరసము; ఆనందము, ముక్తము, స్వాత్మదృష్టినాత్మయగుచున్నది. సంసారిదృష్టితో సర్వేశుఁడగును. అని యో ప్రతర్దనుఁడా! తెలియుము.

శ్లో॥ ఇంద్రానుగ్రహతః సోఽభూత్కృతకృత్యః ప్రతర్దనః,
ఏతద్వ్యాఖ్యానత స్తుష్యేద్విద్యాతీర్థమహేశ్వరః, 100

ఇతి శ్రీవిద్యారణ్య విరచితే అనుభూతిప్రకాశే కౌషీతకీశాఖావివరణే ఇంద్రప్రతర్దనసంవాదో నామ అష్టమోధ్యాయః

తా॥ ఇంద్రుని యనుగ్రహమువలన నా ప్రతర్దనుఁడు కృతార్థుఁడయ్యెను. ఈవ్యాఖ్యానమువలన విద్యాతీర్థమహేశ్వరుఁడు సంతసించుఁగాక!

ఇట్లు శ్రీవిద్యారణ్య విరచితానుభూతిప్రకాశమునందు కౌషీతకీ
శాఖావివరణమున నింద్రప్రతర్దనసంవాదమునకుఁ
బంకుపల్లి-మల్లయ్యశాస్త్రి కృతాంధ్రాను
వాదము యెనిమిదవ ప్రకరణము.

ఓమ్ తత్ సత్.

అనుభూతిప్రకాశము.

నవమోధ్యాయము.

శ్లో॥ రాజా బాలాకయే ప్రాహ విప్రాయ బ్రహ్మవేదనం,
కౌషీతక్యాఖ్యశాఖాయామత్ర స్పష్టీకరోమి తత్. 1

తా॥ బాలాకియనెడు బ్రాహ్మణునికొఱకు బ్రహ్మజ్ఞానమును రాజుబోధించెను. కౌషీతకీశాఖలోని బ్రహ్మవిద్యను యిందులో నేను స్పష్టపఱచెదను.

శ్లో॥ దృప్తో బాలాకిరపరబ్రహ్మవిత్సకదాచన,
అజాతశత్రుం కాశీశం బుబోధయిషురాగతః 2

తా॥ అపరబ్రహ్మమునుఁ దెలిసి గర్వించిన బాలాకియనువాఁడుఁ యొకప్పుడు కాశీరాజైన యజాతశత్రువను వానివద్దకు బ్రహ్మమునుబోధించుటకు వచ్చెను.

శ్లో॥ అజాతశత్రుర్బ్రహ్మాత్మవేదనాచ్ఛౌర్యతోఽపి చ,
అతస్సప్రథితస్సర్వత్ర కాశ్యాం రాజా బభూవ సః.

తా॥ అజాతశత్రువు బ్రహ్మజ్ఞానమువలన నంతశ్శత్రువులను, శౌర్య
ఁవలన బహిశ్శత్రువులను జయించి శత్రువులులేనివాఁడై కాశీపట్టణ
ఁనకు రాజై యతఁడుండెను.

శ్లో॥ గర్గగోత్రజవిప్రోఽయం బాలాకిర్నైవ తత్త్వవిత్.
కింతు ప్రాణోపాసకోఽయం దర్పేణ మహతావృతః. 4

తా॥ గర్గ గోత్రమందుఁబుట్టిన యీబ్రాహ్మణుఁడు బాలాకి తత్త్వ
త్త కాఁడు కాని, యతఁడు ప్రాణోపాసకుఁడు. గొప్పగర్వముతో
ఁడియున్న వాఁడు.

శ్లో॥ రాజన్బుభుత్సవే తుభ్యం పరం బ్రహ్మ బ్రవాణ్యహం,
ఇత్యుక్త్వాదిత్యపురుషం బ్రహ్మోపాస్స్వేత్యవోచత, 5

తా॥ ఓరాజా! తెలియఁదలచిన నీకు పరబ్రహ్మమును బోధించెద
ఁ; యాదిత్యపురుషుని బ్రహ్మముగా నుపాసించుమని చెప్పెను.

శ్లో॥ రాజా నివార్య తం ప్రాహ ఫలం ధ్యేయగుణానపి,
ఏవం పంచదశ బ్రహ్మాణ్యప్యత్రాసావ వోచత. 6

తా॥ అతనిని వారించి ఫలమును, ధ్యేయవస్తువుయుక్తగుణములను
ప్పెను. ఇట్లుపదియేను (15) విధముల (ఉపాస్య) బ్రహ్మముల నత
యుపనిషత్తులలోఁజెప్పెను.

శ్లో॥ చంద్రే విద్యుతి మేఘే ఖే వాయా వగ్నౌ జలేఽపి చ,
ఆదర్శే శ్రవణే గంతృశబ్దే ఛాయాకృతావపి. 7

తా॥ చంద్రునందు, మెరుపునందు, మేఘమందు. ఆకసమందు, వా
యువునందు, అగ్నియందు, జలమందు, అద్దమందు చెవియందు, నడ
ఁశబ్దమందు, ఛాయాకారమందు.

శ్లో॥ దేహే స్వప్నే దక్షిణేఽక్షిణ్యపి వామేఽబ్రవీత్క్రమాత్,
సర్వత్ర రాజ్ఞా ప్రత్యుక్తో విప్రస్తూష్ణీమ వస్థితః. 8

తా॥ దేహమందు, స్వప్నమందు, కుడికంటిలోను, యెడమకంటి
ంను, (ఇట్లుపదియేనుచోట్లుల) నుపాసనలు వరుసగాఁజెప్పెను. ఇట్లు
ఁతివిషయమున రాజుచేత ఖండింపఁబడి బ్రాహ్మణుఁడు నిరుత్తరుఁడై
[illegible]

శ్లో॥ అజాతశత్రు రాజా తం పరబ్రహ్మవిదుక్తవాక్,
పరబ్రహ్మ వదిష్యామీత్యుక్తిస్తవ మృషా భవేత్. 9

తా॥ అజాతశత్రురాజు పరబ్రహ్మవేత్త, ఆబ్రాహ్మణునితోఁబలికెను ఓయీ! నీవుపరబ్రహ్మమును చెప్పెదనంటివి, ఆమాటయబద్ధము, (నీవు చెప్పలేవని తా॥)

శ్లో॥ జగతః పురుషాణాం చ కర్తృ బ్రహ్మేతి బుధ్యతాం,
బాలాకిః పరవిద్యార్థం రాజానముపసన్నవాన్. 10

తా॥ జగత్తునకు, జీవులకును కర్తబ్రహ్మమని తెలిసికొనవలెను. (అనఁగనే) బాలాకియను బ్రాహ్మణుఁడు పరవిద్యను నేర్పుమని రాజును ప్రార్థించెను.

శ్లో॥ రాజా నాంగీచకారైతత్స్వజాతే రధమత్వతః,
గురుత్వం నాస్తి మే తుభ్యం బ్రహ్మ విజ్ఞాపయామ్యహమ్. 11

తా॥ బ్రాహ్మణ జాతికంటెఁదనజాతి తక్కువయగుటచేత రాజుశిష్యునిగాఁబాలాకినంగీకరించి సేవనుయొప్పలేదు. అనఁగా నీకు నేను గురుత్వమునంగీకరించను. బ్రహ్మమును మనవిచేయుదుననెను.

శ్లో॥ ఇత్యుక్త్వా పాణినా విప్రమాదాయాంతః పురం గతః,
సూత్రాత్మైవ పరం బ్రహ్మ ప్రాణో జీవ ఇతీదృశః. 12

తా॥ అట్లుచెప్పి, చేతితోఁబ్రాహ్మణుని బట్టుకొని యంతఃపురమున కుఁజనెను, సూత్రాత్మయే పరబ్రహ్మము. ప్రాణముజీవుఁడనఁబడును, ఈలాటి.

శ్లో॥ బాలాకేర్నిశ్చయస్తస్య వ్యావృత్త్యై స్పష్టమాహ తం,
సుషుప్తే పురుషే ప్రాణో న లీనశ్చక్షురాదివత్. 13

తా॥ నిశ్చయము బాలాకికిఁగలదు, దానినికాదనుటకు రాజతనితో నిట్లుపలికెను. జీవుఁడు నిద్రించినపుఁడు ప్రాణము, యింద్రియములు లయమైనట్లు లయముకాలేదు. (సుషుప్తిలోఁబుషుఁడు లయమై ప్రాణము లయమొందలేదు గనుకప్రాణము జీవుఁడుకాదని తా॥)

శ్లో॥ జీవశ్చేత్ప్రతిబుధ్యేత సమాహూతః స్వనామభిః,
ఇతి మత్వాఽఽహ్వయత్ప్రాణం శాస్త్రీయైస్తస్య నామభిః. 14

తా॥ జీవుఁడే; కాని తెలిసియున్న చోఁదన పేరులతోఁ బిలువఁబడును అనితలఁచి శాస్త్రీయమైన పేరులతోఁ బ్రాణమును పిలిచెను.

శ్లో॥ నోత్తస్థౌ స పుమాన్ కింతు శిష్య ఏవాత్ర పూర్వవత్,
యష్ట్యాఽసౌ తాడితః సుప్తఃసము త్తస్థౌ త్వరాన్వితః 15

తా॥ (పిలువగ) ఆపురుషుఁడు లేవలేదు, ఇక నేమనిన-శిష్యుడు మాత్రమే పూర్వమువలె నచటనుండెను, బెత్తముతోఁ గొట్టఁగా నిద్ర నుండి త్వరతో లేచెను.

శ్లో॥ యధా భస్మావృతో వహ్నిర్వాయునా జ్వాల్యతే తధా,
ప్రాణో ాత్మా బోధహీనో ఘటవద్యస్తు బుధ్యతే. 16

తా॥ బూడిదతోఁ గప్పఁబడిన యగ్నిగాలిచేత నెట్లుమండునో [అట్లు సత్వరముగ లేచును. కనుక) బోధలేనట్టిప్రాణము ఘటమువంటిదె. (జడిమనితా॥) ఏది తెలివి నొందినదో.

శ్లో॥ ఇంద్రియైః సహితో భోక్తా జీవోఽసౌ చేతనత్వతః,
ద్వా సుపర్ణేతి మంత్రేణ చేతనౌ ద్వావుదీరితౌ. 17

తా॥ అదియింద్రియములతోఁగూడిన భోక్త. చేతనమగుటచేత న దిజీవుఁడు. "ద్వాసుపర్ణా" యను మంత్రములో నిద్దరుచేత నులునా్న రని చెప్పబడెను.

* ద్వాసుపర్ణాసయుజా సఖాయాసమానం వృక్ష్యం పరిషస్వజాతే
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్ అన్యోఅభిచాకశీతి.

ఇదిపైచరణమందలి మంత్రము. దీనిభావమేమనఁగా,-నిరంతరముఁ గూడుకొనియుండునవియు మిత్రములునగు జీవేశ్వరులనెడి రెండుపక్షు లు సమానమైనట్టి శరీరమను వృక్షమును మాశ్రయించియున్నవి. వానియందు అవిద్యాకర్మవాసనాశ్రయమైన లింగశరీరోపాధిక మైనట్టి జీవరూపమైనపక్షి సుఖదుఃఖముల రూపమగుకర్మఫలము ననుభవించుచు న్నది. ఇఁక రెండవపక్షియగు నీశ్వరరూపమైన పక్షి వివేకమువలననిత్య ముక్తస్వభావముగలదియై, కర్మలను గుడువనిదియై సర్వమునుచూచు చున్నది. అనిదీనిభావము, అనఁగా శరీరమను వృక్షమునందు రెండుప క్షులు కలవు. అవిజీవేశ్వరులనంబడునవి. జీవుఁడనుపక్షి కర్మఫలముల

ననుభవించుననియు నీశ్వరుండనుపక్షికర్మ ఫలముల ననుభవించక, నన్నిం టనుండి స్వాత్మానందము ననుభవించునని యిందలిసారము.

శ్లో॥ తయోరన్యతరో భోక్తా౽నశ్నన్నన్యః ప్రకాశతే,
చిచ్ఛాయావానహంకారో వ్యాప్తో జాగరణే పుమాన్. 18

తా॥ వారిద్దరిలో నొకడు భోక్త. తినకుండగనే రెండవవాఁడు ప్రకాశించుచున్నాఁడు చిచ్ఛాయగల యహంకారము జాగ్రదవస్థలో వ్యాపించిన పురుషుఁడు.

శ్లో॥ ఇంద్రియైర్విషయాన్ భుంక్తే తం బోద్ధారమబుధ్యత,
ప్రాణాత్మవాద్యసౌ భోక్తృబోధేనైవాతివిస్మితః. 19

తా॥ ఇంద్రియములతో విషయముల నతడనుభవించును. అతఁడు బోద్ధ (—తెలియువాఁడని యెఱింగెను. ప్రాణమాత్మయని వాదించు బాలాకి భోక్తను డెలిసికొని యత్యాశ్చర్యముపొందెను.

శ్లో॥ బుద్ధం బ్రహ్మేతి సంతుష్టో నాన్యత్ప్రష్టుమపైక్షత,
జ్ఞాపయిష్యే౽హమిత్యేనం రాజ్ఞా తస్మై ప్రతిశ్రుతమ్. 20

తా॥ బ్రహ్మము తెలిసినదని సంతోషించి మఱేమియు నడుగఁదలఁపలేదు. కాని 'నేను దెలిపెదనని రాజుయిట్లతనికి మాటయిచ్చెను.

శ్లో॥ శిష్టం బోధయితుం తస్మాత్స్వయం ప్రశ్నాంశ్చకార సః,
మందధీరపి యః శ్రోతా శ్రద్ధాళుర్వినయాన్వితః. 21

తా॥మిగిలినవిషయమును బోధించుటకు నతని కంటెముందు తానే ప్రశ్నలడిగెను, వినువాఁడెట్టి మందమతి వాఁడయ్యును శ్రద్ధగలిగిన వినయవంతుఁడైనచో—

శ్లో॥ అపృష్టేనాపి వక్తవ్యా తస్మై విద్యేతి శాస్త్రధీః,
* యోభోక్తాత్రోత్థితః సో౽యం క్వాశయిష్ట పురాక్వ వా. 22

తా॥ అడుగకపోయినను శ్రద్ధవినయము కలవానికి శాస్త్రజ్ఞానము బోధించవలసినదే. (ప్రశ్నలడిగి బోధించుచున్నాడు.) ఇచట మేల్కొనిన భోక్త యెవ్వఁడో యతఁడు మొదట నెచ్చట నిద్రించెను? ఎచ్చట.

*ఈసందర్భమునందుశ్రీరామచంద్రునకు, లక్ష్మణునకు విశ్వామిత్ర మహర్షి యాగసంరక్షమునకుఁగొనిపోవు సందర్భమున, మార్గమధ్యము

నంబలాతిబలవిద్యల, నుపదేశించిన కథస్మృతి పథమునందగిలెడిని. అష్టాదైన జిజ్ఞాసువులభించిన విద్యల నుపదేశింపనివాఁడు శ్వపచునితో సమానుఁడని న్యాయవాక్యము లుద్ఘోషించుచుండుట గమనింపఁదగిన విషయము. అవ్వారి-సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ అభూద్ధిరహితా సుప్తిః కుతో వాఽగాదయం పుమాన్,
బాలాకినా అవిజ్ఞాతమిదం సర్వమితి స్వయమ్. 23

తా॥ జ్ఞానము లేనినిద్రకలిగెను? ఈపురుషుఁడెక్కడనుండి వచ్చెను? ఈసర్వము తానేయనిబాలాకికిఁదెలియలేదు.

శ్లో॥ నిశ్చిత్య త్రితయస్యాస్య నిర్ణయం స్పష్టమబ్రవీత్,
హృదయం కమలాకారం దేహమధ్యేఽస్త్యధోముఖమ్. 24

తా॥ ఈమూఁడు ప్రశ్నలకు నుత్తరము నిశ్చయించి నిర్ణయమును స్పష్టముగాఁజెప్పెను. హృదయము పద్మమువలె శరీరమధ్యమందు తల క్రిందుగా నున్నది.

శ్లో॥ నాడ్యస్తస్మాద్వినిర్గత్య వ్యాప్నువంత్యఖిలం వపుః,
అహంకారోపాధిరాత్మా జీవో భూత్వా హృది స్థితః. 25

నాడులక్కడనుండిబయలుదేరి శరీరమంతటను వ్యాపించి యున్నవి. అహంకారముపాధిగాఁగల యాత్మ జీవుఁడై హృదయమందున్నాడు.

శ్లో॥ నాడీభిః ప్రసృతః సోఽక్షైర్జానన్ జాగరణే స్థితః,
బాహ్యభోగప్రదం కర్మ యదా క్షీణం తదా పునః. 26

తా॥ నాడులలో వ్యాపించి యతఁడు యింద్రియములతోఁదెలిసికొనుచుఁజాగ్రదవస్థలో నున్నాఁడు. బాహ్యవస్తువుల ననుభవించునట్టి పని యెపుడుక్షీణించినదో యపుడు మరల-(ముందుకన్వయము)

శ్లో॥ వాసనాభోగదే కర్మణ్యాబుద్ధే స్వప్నభాగ్భవేత్,
స్వప్ననాడీష్వవేశ్యాథ కర్మణోఽస్యాపి సంక్షయాత్. 27

తా॥ భోగమునిచ్చు కర్మ తెలియఁబడకున్నపుడు స్వప్ననాడుల యందుఁ జెలిసికొని స్వప్నమును బొందుచున్నాఁడు. ఆకర్మకూడ క్షీణించుటవలనఁదరువాత

శ్లో॥ హృది సంకోచమాప్నోతి సా సుషుప్తిరితీర్యతే,
నాడీమూలాని హృత్పద్మే పురీతద్వేష్టితేపసక. 28

తా॥ హృదయమందు ముడుచుకొని పోవును, అదిసుషుప్తి (-నిద్ర) యని చెప్పఁబడును. పురీతత్తుతోఁజుట్టఁబడిన హృదయపద్మమందు సకల నాడుల మొదళ్ళు నివసించియుండును.

శ్లో॥ యాని తేషు ప్రవిశ్యాంతర్లీయతే పరమాత్మని,
పరమాత్మా స్వతః పూర్ణః సచ్చిదానందలక్షణః 29

తా॥ఆనాఁడుఁలోపలఁబ్రవేశించి పరమాత్మయందు (జీవుఁడు)లయమగు చున్నాడు. పరమాత్మస్వయముగాపూర్ణము,సచ్చిదానందస్వరూపము.

శ్లో॥ సోఽహంకారపరిచ్ఛిన్నో జీవత్వారోపవాన్భవేత్,
అజ్ఞానకార్యోఽహంకారోఽవస్థితః ఫలభుక్తయే. 30

తా॥ ఆ పరమాత్మ యహంకారముచేత పరిమితుఁడయి పోయి జీవుఁడనుటకుఁదగినవాఁడయ్యెను. యహంకారము యజ్ఞానముయొక్క-కార్యము. అది ఫలభోగము కొరకునున్నది.

శ్లో॥ ఫలదే కర్మణి క్షీణే లీయతేఽసౌ స్వకారణే,
పూర్ణేనైక్యమవాప్నోతి పరిచ్ఛిన్నో యథా ఘటే, 31

తా॥ ఫలమునిచ్చుకర్మ క్షీణించియున్నపుఁడు జీవుఁడు తనకారణమందు లయముపొందును. పూర్ణునితో నైక్యముపొందును. [ఎట్లనిన] కుండలోపరిమితమైన- [ముందుశ్లోకముననన్వయము)

శ్లో॥ నష్టే ఘటాకాశ ఐక్యం వియతా మహతా వ్రజేత్,
యదా న కంచన స్వప్నం పశ్యేత్సుప్తస్తదాఖిలమ్, 32

తా॥ ఘటాకాశము కుండబ్రద్దలుకాఁగానే మహాకాశముతో నైక్యముపొందును. ఎపుడుస్వల్పముగానైనను స్వప్నమును జూడకుండునోయపుడు సుషుప్తినొందువాఁడగును. అపుడుసమస్తమైన -(ముందు శ్లోకముసయన్వయము)

శ్లో॥ విషయేంద్రియజాతం యత్తత్ప్రాణే ప్రవిలీయతే,
ప్రాణశబ్దో వాయుమాహ పరమాత్మానమప్యసౌ, 33

తా॥ విషయములును, యింద్రియములును ప్రాణమందు లయమగుచున్నవి. ప్రాణశబ్దమునకు వాయువొకర్థము. పరమాత్మయింకొకయర్థము.

శ్లో॥ ప్రవిష్టచేష్టాహేతుత్వముభయత్రాపి విద్యతే,
వాయౌ శ్వాసక్రియాః సర్వాః సృష్టిస్తు పరమాత్మని. 34

తా॥ ప్రవేశించిచేయుచున్న పనులకుఁగారణమగుట వాయువునందుఁబరమాత్మయందునుగలదు. శ్వాసక్రియలన్నియు వాయువునందుకలవు సృష్టిక్రియ పరమాత్మయందుఁగలదు. (ఇదియారెంటిభేదము)

శ్లో॥ దృష్టిభేదాద్ద్వయోశ్చాక్షలయో వక్తుం హి శక్యతే,
సుప్తస్యాక్షలయః ప్రాణవాయావితి తటస్థధీః, 35

తా॥ వేరువేరుదృష్టులతో (ఆలోచనలతో) జూచినపుడు ప్రాణమందును పరమాత్మయందునుఁగూడ నింద్రియముల లయముచెప్ప వీలగును. నిద్రించినవానికింద్రియలయము ప్రాణవాయువులోఁగలుగును. అనితటస్థబుద్ధి (-మధ్యవర్తిగానుండి యాలోచించువాఁడు) కలవాఁడు-(ముందు శ్లోకములో నన్వయము)

శ్లో॥ అద్వైతే ద్వైతవిలయం మన్యతే సుప్త ఉత్థితః,
సుప్తాభిప్రాయమాశ్రిత్య పరాత్మని జగల్లయః. 36

నిద్రనుండి లేచినవాఁడై యద్వైత వస్తువునందుద్వైతవస్తువుల లయముతలఁచుచున్నాఁడునిద్రించినవానియభిప్రాయమునుబట్టి యూహించిన పరమాత్మయందు జగత్తుయొక్కలయము. (కనుక నుభయమందున యక్షలయము కనఁబడుచున్నందున బ్రాణశబ్దార్థమున రెంటను సమన్వయములయ్యెనని తా॥

శ్లో॥ శ్రుత్యుక్తస్తేన పూర్వోక్తప్రశ్నయోరుత్తరం భవేత్,
క్వైషోఽశయిష్ట కుత్రేయం సుప్తిస్తత్రోత్తరం క్రమాత్, 37

తా॥ శ్రుతియందుఁ జెప్పఁబడెను. కనుకఁబూర్వోక్త ప్రశ్నములకు నుత్తరమదియగును. ఇతఁడెక్కడనిద్రించెను? ఎక్కడసుషుప్తికలిగెను? (అనురెండుప్రశ్నలకు) ఉత్తరము వరుసగానగును,

శ్లో॥ పరమాత్మన్యవి యిష్టాఽభూదజ్ఞానే సుప్తిరిత్యదః,
పరిచ్ఛిన్నస్య పూర్ణాత్మ తాదాత్మ్యం శయనం భవేత్, 38

తా॥ జీవుఁడుతన సుషుప్తిలోఁబరమాత్మయందు లయమైనాఁడు. ఆ సుషుప్తియజ్ఞానములోఁ గలిగినదనియుత్తరము. నిద్రయనంగాఁ బరిమితుఁడైన జీవునకుఁబూర్ణాత్మతోఁదాదాత్మ్యమునకుఁ బేరు. (తాదాత్మ్యము—ఏకత్వము)

శ్లో॥ సాహంకారస్య జగతో విలయః సుప్తిరుచ్యతే,
కుత ఆగాదితి ప్రశ్నస్యోత్తరం దృశ్యతామిదమ్, 39

తా॥ అహంకారముతోఁగూడిన జగత్తునకులయమే సుషుప్తియనంబడును. ఎక్కడనుండివచ్చినాఁడను ప్రశ్నమున కుత్తరమిదియని తెలియవలెను.

శ్లో॥ అజ్ఞానేనావృతాత్పూర్ణాదాగచ్ఛతి పరాత్మనః,
యదా ప్రబుధ్యతే సుప్తస్తదాగ్నేర్విస్ఫులింగవత్, 40

తా॥ నిద్రించియెపుడు లేచినాఁడో యపుఁడతఁడు యగ్నినుండి మిణుగురుఁలు వచ్చినట్లు యజ్ఞానముతో నావరింపబడియున్న పరమాత్మనుండియేవచ్చినాఁడు.

శ్లో॥ ప్రాణా యథాయథం తస్మాజ్జాయంతే పరమాత్మనః,
ప్రాణాభిమాని దేవానామగ్న్యాదీనాం జనిస్తతః, 41

తా॥ దేనికదిగా నాపరమాత్మనుండియే ప్రాణములు పుట్టుచున్నవి. ప్రాణాభిమాన దేవతలైన యగ్ని మొదలగు వానిజననమక్కడనుండియే.

శ్లో॥ లోక్యంతే విషయా అక్షైస్తే దేవేభ్యః సముద్గతాః,
సర్వసాధారణః సర్గ ఏకః ప్రాతిస్వికోఽపరః, 42

తా॥ ఇంద్రియములచేత విషయములు చూడఁబడుచున్నవి. ఆయింద్రియములు యగ్న్యాది దేవతలవలనఁ బయలుదేరినవి. సర్వసాధారణ సృష్టియొకటి యిది. ప్రత్యేకసృష్టి వేఱొకటికలదు.

శ్లో॥ ఆకాశాది క్రమాదాద్యః ప్రాణాదిక్రమతోఽపరః,
సర్వేషాం ప్రాణినాం కర్మక్షయే స్యాత్ప్రళయో మహాన్॥ 43

తా॥ ఆకాశాదుల వరుసను మొదటిసృష్టి ప్రాణాదులవరుసను మఱియొకసృష్టి, అన్నిప్రాణులయొక్క కర్మక్షీణించినపుడు మహాప్రళయము కలుగును.

శ్లో॥ పునః కర్మోద్భవే తేషాం స్యాన్మహాసృష్టిరీశ్వరాత్,
ఏకస్య కర్మణి క్షీణే ప్రళయః సుప్తినామభృత్ ॥ 44

తా॥ ఆప్రాణులకు మరల కర్మగలిగినపుడ యీశ్వరునివలన మహాసృష్టియగును. ఒకనికర్మ క్షీణించినపుడు కలిగిన ప్రళయమునకు సుషుప్తియని పేరు.

శ్లో॥ పునః కర్మోద్భవే తస్య సృష్టిః స్యాజ్జాగరాభిధా,
అద్వైతతత్త్వబోధాయ.సృష్టిః సర్వత్ర కథ్యతే ॥ 45

తా॥ మరలనతనికిఁ గర్మగలుఁగానే జాగరణమనెడు సృష్టికలుగుచున్నది. ఇట్లు (ఉపనిషత్తులంతలను] సృష్టియద్వైత తత్త్వము నుపదేశించుటకు చెప్పఁబడినది, [ఒక్కొక్కదానిలో నొక్కొక్కవిధమున సృష్టి చెప్పఁబడినను యన్నివిధముల సృష్టియునద్వైతతత్త్వమునే బోధించును.

శ్లో॥ అల్పా సా మహతీ వాస్తు సదద్వైతం విబుధ్యతే,
ప్రౌఢస్య రాజగేహస్య ద్వారం స్యాత్పురతో మహత్॥ 46

తా॥ ఆసృష్టి యధికమైనదికానీ, యల్పమైనదికాని దానివలన సదద్వైతము బోధపడును. గొప్పరాజ గృహమునకుముందు గొప్ప ద్వారముండును.

శ్లో॥ పృష్ఠతోఽంతః పురద్వారం చోరద్వారాఖ్య మల్పకం,
మహాద్వారేణ సహసా దుర్లభం రాజదర్శనమ్। 47

తా॥ వెనుకను యంతః పురద్వారముండును. చోరద్వారమని మఱియొకటి చిన్నదియుండును. వేగముగా రాజదర్శనము మహాద్వారము నుండి కాదు.

శ్లో॥ జనసంమర్ద బాహుళ్యాద్ద్వారాణాం చ బహుత్వతః,
అల్పద్వారే స్వామిభక్తో హఠాద్రాజానమీక్షతే॥ 48

తా॥ జనసమ్మర్ద ముండుటవలనను, ద్వారము లనేకములుండుట వలనను [రాజదర్శనము కానేరదు) స్వామియందుఁభక్తికలవాఁడు

మహాత్ముగా నల్పవ్యాపారము ద్వారా రాజదర్శనము చేయును.

శ్లో॥ దృష్టిసృష్ట్యాను భూత్యాప్తే వేత్త్యాత్మానం తథా మహాన్,
మహాసృష్ట్యా తత్పదార్థమాహాత్మ్యా జ్ఞాత్వా త్రిథా ప్సునః॥ 49

తా॥ అనుభవజ్ఞానము కోరినపురుషుఁడు దృష్టిసృష్టిద్వారా శీఘ్రముగా నాత్మనుఁ దెలిసికొనును. మహాసృష్టిద్వారా తత్పదార్థజ్ఞానము మొదట తెలిసికొని, యగ్లుమరల-

శ్లో॥ త్వంపదార్థం శోధయిత్వా వాక్యాద్బోధో విలంబతే,
తస్మాదిహాజాతశత్రుర్బాలాకేరవిలంబతః. 50

తా॥ త్వంపదార్థమును శోధించి శ్రుతివాక్యమునుండి బోధించుకొనుట యాలస్యమగును. కనుక నిచట నజాతశత్రువు బాలాకికి వేగముగా-
(ముందన్వయము)

శ్లో॥ ప్రత్యగ్బ్రహ్మత్వబోధార్థం దృష్టిసృష్టి మవోచత,
సుప్తావాసీద్య దజ్ఞానం అహంకారల యోఽత్ర హి॥ 52

తా॥ ప్రత్యగ్బ్రహ్మత్వముఁ బోధించుటకు దృష్టిసృష్టినిఁ జెప్పెను. సుషుప్తికాలములోనే యజ్ఞానముకలదో యక్కడనే యహంకారము యొక్క లయము కదా!

శ్లో॥ సోఽహంకారః కర్మభోగకాలే స్యాత్పునరుద్గతః.
తేనావచ్ఛిన్న ఆత్మాపి కర్తా భోక్తాపి పూర్వవత్॥ 52

తా॥ కర్మభోగకాల మందాయహంకారముమరల బయలు వడును. దానితోఁగప్పఁబడినయాత్మకర్తయు, భోక్తయు మొదటివలెనేయగును

శ్లో॥ భోక్తురాత్మన ఉత్పన్నం భోగసాధన మింద్రియం,
ఇంద్రియప్రేరకో దేవానుగ్రహస్తత ఉద్గతః॥ 53

తా॥ భోగసాధనమైన యింద్రియము భోక్తయగునాత్మ వలనఁబుట్టినది. ఇంద్రియములను ప్రేరేపణసేయునట్టి దేవతల యనుగ్రహ మాయాత్మవలననే కలిగినది.

శ్లో॥ అక్ష్యేభ్యోఽను గృహీతేభ్యో లోకా భ్రాంతి సముద్గతాః,
సేయం ప్రాతీతికీ సృష్టి స్తస్మా జ్జాతాతతః స్వపన్॥ 54

తా॥ అట్లు దేవానుగ్రహమును బొందిన యింద్రియములవలన లోకకములు బయలువడినవై ప్రకాశించుచున్నవి. ఇదియే ప్రాతీతిక సృష్టియగును. ఇది యాత్మవలననే పుట్టినది. ఈచెప్పుటవలన స్వాయముగా (ముందన్వయము)

శ్లో॥ జగత్కర్తా పరాత్మేతి క్షణాద్బాలోఽపి బుధ్యతే,
ఈశ్వరో మహిమోపేతః సోఽప్యన్న ఇతి వాసనా॥ 55

తా॥ బాలుడుఁకూడ జకత్కర్త పరమాత్ముఁడని క్షణములోఁదెలిసికొనును. ఈశ్వరుఁడు మహిమకలవాఁడు. అతఁడుకూడ నన్నుమను వాసన—

శ్లో॥ ధీమతాం చిరమారూఢా వియదాదిక్రమస్తతః,
కిం బహూక్త్యాస్తు యా కాచిత్సృష్టిః సామాయికీ తతః. 56

తా॥ (అన్నమనువాసన) బుద్ధిమంతులకుఁజిరకాలమునుండి మనసుకెక్కియున్నది. ఆకాశాదిసృష్టి వాసన వలనఁగలిగినది. పలుమాటలేల ఏవిధమైన సృష్టియును మాయామయమే. ఈశ్వరుని వలనఁగలిగెను.

శ్లో॥ అద్వితీయానంద ఆత్మా సుషుప్తా వనుభూయతే
అహంకారో మాయికో యస్తదవచ్ఛిన్నచేతనః. 57

తా॥ ద్వితీయరహితమై యానందరూపమైనయాత్మ సుషుప్తిలో ననుభవసిద్ధము. మాయవలనఁగలిగిన యహంకార మేదియో, దానిచే నిండియున్న చేతనము:-(ముందుకన్వయము)

శ్లో॥ ఆత్మా జాగరణే కృత్స్నమానఖం వ్యాప్నుయాద్వపుః,
గూఢోఽగ్నిరరణౌ వ్యాపీ తథా సుప్తౌ చితిర్వపుః. 58

తా॥ జాగ్రదవస్థలో నాత్మగోళ్ళవఱకు శరీరమంతటను వ్యాపించుచున్నది. అరణియందు వ్యాపించి యగ్నిగూఢముగా (—బయటికిఁగనబడక) నున్నట్లు, సుషుప్తిలోఁజితి శరీరమును[వ్యాపించినది)

శ్లో॥ వ్యాప్నోత్యవిద్యయా గూఢా జాగరే క్షురవత్స్థితా,
నాపితస్య క్షురాః పాత్రే స్వప్తా భాంతి పృథక్స్థితాః. 59

తా॥ అవిద్యచేత మూతవేయఁబడి (చితి శరీరమును) వ్యాపించియు

స్నది. జాగ్రదవస్థలోఁగత్తివలెనున్నది. మంగలివాని పొదిలోఁగత్తులు స్పష్టముగా వేర్వేఱుగనున్నవై కనఁబడుచున్నవి.

శ్లో॥ చక్షురాదిషు చిల్లేఖాః స్పష్టా భాంతి పృథక్పృథా,
సర్వేఽపి కరణాత్మానః కర్త్రాత్మానమిమం సదా, 60

తా॥ చిదాత్మయొక్క కిరణములు చక్షురాదీంద్రియముల వేర్వేఱుగాఁ పొదిలోని కత్తులవలె గనంబడుచున్నవి. కరణాత్మలన్నియుఁగర్త యగు నీయాత్మను యెల్లప్పుడు-(ముందుకన్వయము, కరణము=ఇంద్రియము)

శ్లో॥ అనుసృత్యైవ తిష్ఠంతి శ్రేష్ఠినం స్వజనా ఇవ,
పుత్రమిత్రాదిభిః స్వీయైః సార్థం శ్రేష్ఠీ ధనీ సదా. 61

తా॥ తనవారు శ్రేష్ఠుఁడైన పురుషుని యనుసరించి యున్నట్లున్నవి. తనపుత్రమిత్రాదులతో శ్రేష్ఠుఁడుధనవంతుఁడై—

శ్లో॥ భుంక్తే తేఽపి తదిష్టార్థం కుర్వంతో భోజయంతి తం,
ఏవం జీవః స్వకీయాత్మైః సార్థం శబ్దాదికాన్సదా. 62

తా॥ ఇష్టములనుభవించును. వారుకూడ వానికోరికలను సాధించుచు ననుభవింపఁజేతురు. ఇట్లుజీవుఁడు తనయింద్రియములతోఁగూడ శబ్దాదివిషయములను—

శ్లో॥ భుంక్తేఽక్షాణి చ శబ్దాదీన్ గృహ్ణంతి స్వామితుష్టయే.
యత్ర తిష్ఠతి భోక్తాసౌ సుప్తౌ జాగరణే పునః. 63

తా॥ అనుభవించును. ఇంద్రియములుకూడ శబ్దాదివిషయములను జీవుని తృప్తికొఱకుఁదెచ్చియిచ్చును. స్వప్నమందు, జాగరణమునందు భోక్తయెచ్చట నుండునో-(అక్కడకుఁదెచ్చునని)

శ్లో॥ యస్మాదు దేతి సోఽద్వైతః పరమాత్మేతి బుధ్యతాం,
ఇత్థమద్వైతబోధార్థంఅహంకారే పరేశ్వరః. 64

తా॥ మరలనెచటనుండి వచ్చునోయది యద్వితీయమగు తెలియనగును. ఇట్లుయద్వైతబోధకు నహంకారమందుఁబరమేశ్వరుఁడు—

శ్లో॥ స్పష్టచిత్ప్రతిబింబోఽభూదితి శ్రుత్యంతరే శ్రుతం,

యావదద్వైతమాత్మానమింద్రో నైవవిజ్ఞివాన్. 65

తా॥ స్పష్టముగాఁజిత్తయొక్క ప్రతిబింబమై యాజీవుఁడుండెను; అనియింకొక శ్రుతియుందుగలదు. ఎంతవఱకు సద్వైతాత్మనుయింద్రుఁడు తెలిసికొనలేక పోయెనో, (అంతపర్యంతని ముందుకన్వయము)

శ్లో॥ అసురా బహిరంతస్థాస్తావదభ్యభవన్నమం,
బహిస్థా అసురాః స్వర్గే స్థితమేనం బబాధిరే, 66

తా॥ అంతలోనసురులులోపలనుబయటను యాక్రమించి యింద్రుని దిరస్కరించిరి. స్వర్గమందున యితని బయటనున్నయసురులుబాధించిరి.

శ్లో॥ ఆంతరా అసురాశ్చిత్తే కామాద్యా దుఃఖదాయినః,
యదా విజజ్ఞావాత్మాన మసురా నఖిలాంస్తదా. 67

తా॥ లోపలనున్న యసురులగు కామక్రోధాదులు దుఃఖమును గలిగించినవి. ఆత్మనెపుడు తెలిసికొనఁగలిగెనో (ఇంద్రుఁడు) యపుఁడందరి యసురులను——(ముందుకన్వయము)

శ్లో॥ హత్వా జయేన దేవానాంశ్రేష్ఠ్యం స్వారాజ్యమాప్తవాన్
* అజాతశత్రుతామేతి జాతబ్రహ్మాత్మబోధతః. 68

తా॥ చంపి. జయముచేతఁదేవతలకు శ్రేష్ఠమైన స్వారాజ్యమును బొందెను. బ్రహ్మాత్మబోధ తనకుంగలుగుటవలన నజాతశత్రువను నామమును బొందెను.

* ఇందు "స్వారాజ్యమాప్తవాన్" అనికలదు. స్వరాజ్యమనఁగా దుచ్ఛమైనయైహికరాజ్యమనియు, స్వారాజ్యమనఁగాఁబునరావృత్తిలేని యమరరాజ్యమనియుఁ,గ్రహించుటలగు. ఇంద్రుఁడు బ్రహ్మజ్ఞానము లేనంతకాలము క్రామక్రోధాదులైన రాక్షసులచేఁబాధపడి, బ్రహ్మజ్ఞానము కలిగినతదుపరి పైశత్రువులను జయించి దేవతల కర్తామైన, యనఁగా శాశ్వతానంద ప్రదమైన స్వారాజ్యమును పొందెనని గ్రహించిన, భావము తెల్లముగును. లేనితజిమూలము వమ్మయగును— అ. సు.శ

శ్లో॥ అంతర్బహిర్వాకః శత్రుః మమ సర్వాత్మదర్శినః.
బ్రహ్మాద్యాః స్థావరాంతా యే ప్రాణినో మమ తే వపుః 69

తా॥ సర్వమును యాత్మగాఁజూచు నాకు లోపలను, బయటను శత్రువెవ్వఁడు? బ్రహ్మము మొదలు స్థావరముల వఱకుఁగల ప్రాణులునా శరీరము.

శ్లో॥ కామక్రోధాదయో దోషా జాయేరన్మే కుతోఽన్యతః,
అసురాణాం స్వాత్మతాప్త్వావసురత్వం హతం భవేత్. 70

తా॥ కామక్రోధాది దోషములు నాకెక్కడనుండికలుగును? అసురులందరు నాయాత్మయైనపుడు యసురభావము నశించియేయుండును.

శ్లో॥ అయమేవ జయస్తస్య దేవేభ్యః శ్రేష్ఠతా తతః
అద్వైతమపరాధీనం స్వారాట్స్యాత్తేన తత్త్వవిత్. 71

తా॥ ఇదియే యింద్రునకుఁజయము. అందువలననే దేవతలకంటే నతనికి శ్రేష్ఠత్వము. అద్వైతము యొకరి కధీనము కాలేదు. కనుకఁ దత్త్వవేత్త స్వారాట్టగును.

శ్లో॥ ఆత్మానం బోధయిత్వైషామధిపోఽధికపాలనాత్,
నైతదింద్రస్య మాహాత్మ్యం కింతు జ్ఞానస్య తత్త్వతః. 72

తా॥ వీరికాత్మనుబోధించి గొప్పగాఁ బరిపాలించుటవలన నధిపతియయ్యెను. ఇది యింద్రుని మాహాత్మ్యముకాదు. మఱేమనఁగా—నిజముగా జ్ఞానమాహాత్మ్యమే.

శ్లో॥ అన్యోప్యద్వైతమాత్మానం వేత్తి చేదింద్రవద్భవేత్,
అజాతశత్రుర్బాలాకిం విప్రమిత్థమబోధయత్. 73

తా॥ ఇంకెవ్వఁడైనను యద్వైతీ యాత్మనుఁదెలిసికొనినచో నింద్రుని వంటి వాఁడగును. అజాతశత్రు మహారాజు బాలాకియను బ్రాహ్మణునకిట్లు బోధించెను.

శ్లో॥ తస్మాన్మహత్త్వమేతాం గర్వం త్యక్త్వా జానీత బుద్ధిమాన్,
విద్వానప్యుపసన్నాయ దద్యాద్విద్యాం మహాదరాత్. 74

తా॥ అట్లు నేనుగొప్పవాఁడనను గర్వమునువిడిచి బుద్ధిమంతుఁడుజ్ఞానమును సంపాదింపవలెను. విద్వాంసుఁడు (—జ్ఞాని) కూడభక్తితోఁగొలిచిన వానికి మిగుల నాదరముతోవిద్యను నుపదేశింపవలెను.

శ్లో॥ దేయాత్తాభ్యాం స్వభావం తం విద్యాతీర్థమహేశ్వరః. 75
ఇతిశ్రీవిద్యారణ్యవిరచితే అనుభూతిప్రకాశే కౌషీతకీశా
ఖోపనిషద్వివరణో నామ నవమోఽధ్యాయః.

ఆ గురుశిష్యు లిద్దఱకు నట్టిస్వభావమును విద్యాతీర్థ మహేశ్వరుఁడు ప్రసాదించుఁగావుత—ఇట్లు శ్రీవిద్యారణ్య విరచితానుభూతిప్రకాశమునఁగౌషీతకీ శాఖో పనిషద్వి వరణమునకుఁబంకుపల్లి—మల్లయ్య శాస్త్రికృతాంధ్రాను వాదము తొమ్మిదవప్రకరణము.

శ్రీ శ్రీ శ్రీ

ఓమ్ తత్ సత్.

అనుభూతిప్రకాశము.

దశమోఽధ్యాయము.

శ్లో॥ మైత్రాయణీయనామ్నా యా శాఖా సా యాజుషీ మతా,
తస్యాం శాకాయన్య మునిర్బోధయామాస భూపతిమ్. 1

తా॥ యజుర్వేద మందలి మైత్రాయణీయ శాఖలో శాకాయన్యుఁడనే ముని రాజునకు బోధించెను,

శ్లో॥ బృహద్రథః స్వస్య రాజ్యే పుత్రం సంస్థాప్య నిర్గతః,
వనే మహత్తపస్తప్త్వా విద్యార్థం మునిమాయయా. 2

తా॥ బృహద్రథుఁడనురాజుతనరాజ్యమందుఁగొడుకునుస్థాపించివెళ్ళి వనమందు గొప్పతపస్సుచేసి విద్యకొఱకు మునివద్దకుఁజేరెను.

శ్లో॥ అశాశ్వతం శరీరం మే కదా యాయాత్తతః పురా,
జ్ఞాస్యామ్యాత్మాన మాత్మజ్ఞో మునిర్మాం బోధయిష్యతు. 3

తా॥ నాశరీర మశాశ్వతము, ఎపుడుపోవునో? అంతకు ముందాత్మ ను దెలియుదును. ఆత్మనుఁ దెలిసిన మునిబోధించుఁగాక.

శ్లో॥ ఇత్యభిప్రేత్య సాష్టాంగం ప్రణిపత్య భువి స్థితః,
వృణీష్వ వరమిత్యుక్తో వృతవానాత్మవేదనమ్. 4

తా॥ ఇట్లూహించి సాష్టాంగ నమస్కారముచేసి భూమిమీఁదనుండె ను. ఏమికావలెనో కోరుకొను మనఁగా నాత్మజ్ఞానమును గోరెను.

శ్లో॥ రాజ్ఞాం భోగప్రధానానాం ఆత్మజ్ఞానం సుదుర్లభం,
వృణీష్వ కామానిత్యుక్తః సమునేః పాదమగ్రహీత్. 5

తా॥ భోగములు ప్రధానముగాఁగోరునట్టి రాజుల కాత్మజ్ఞానము దుర్లభము. కనుక నితరములగు కోరికలను గోరుము. అనియనఁగనే యామునిపాదమును రాజుపట్టుకొనెను.

శ్లో॥ పాదం స్వమూర్ధ్న్యవస్థాప్య స్వవైరాగ్యం ప్రకాశయన్,
ఆధారే కరణే దోషానవోచద్భోక్తృభోగయోః. 6

తా॥ తనతలమీఁద నతనిపాదము లుంచుకొని తనవిరక్తినిఁదెలుపు చుఁభోక్తయొక్కయుఁభోగముయొక్కయు నాధారమందు (భోగాధార మని తా॥) కరణమునందు (భోగసాధనమందు) కలదోషములజెప్పెను.

శ్లో॥ భోగాధికరణం దేహస్తస్య దోషా ఇమే స్ఫుటాః,
అస్థిచర్మస్నాయుమజ్జా మాంసశుక్రాదయోఽఖిలాః 7

తా॥ భోగమునకధి కరణమైనది దేహము. దానిదోషములివి. ఎము కలు, చర్మము, నాడులు, యెముకలలోనిగుజురు, మాంసము. శుక్రము మొదలగునవి.

శ్లో॥ బీభత్సా కరణేష్వేషు మజ్జతా భుజ్యతే కథం,
విట్పూర్ణఖాతే మగ్నః సన్భుంక్తే కోఽపి న బుద్ధిమాన్. 8

తా॥ అసహ్యతను గలిగించు వీటిలో మునిఁగినపురుషుఁడెట్లనుభవిం చును? మలముతో నిండినగోతిలో మునిఁగి యెవడైనబుద్ధిమంతుడు భో జనముచేయుఁడు.

శ్లో॥ పురా త్వవిద్యయాచ్ఛన్నదోషోఽహం భుక్తవాంస్తతః,

బాలోఽపి మూఢో యత్కించిదద్యాద్విస్మాపకం తథా.

తా॥ పూర్వము సంధజ్ఞానముతోఁగప్పఁబడిన గోసుముగ నీశి భోగించితిని, బాలుఁడును, మూఢుఁడును గూడం నులభముగా తాడిపల భాగములు తినుదురుకదా: (అజ్ఞానియైదివాఁడని నేననుభవ చితినని)

శ్లో॥ భోగాధికరణే దోషా ఆసతాం భోగసాధనే.
చిత్తేఽపి బహవో దోషా విద్యంతే హి సుసంస్థితాః.

తా॥ ఇట్టిభోగాధి కరణమగు దేహమందున్నదోషములు ఉన్నవి ఇకక భోగసాధనమైన మనసునందు యిటుగ నున్నదోషములు లనే లుకలవు.

శ్లో॥ కామక్రోధా లోభమోహా విషాదేర్ష్యాభయాదయః.
యే సంత్యేతైస్త్రస్తచిత్తే భోగినః కిం సుఖం భవేత్.

తా॥ కామము, క్రోధము, లోభము, మోహము, విషాదము, అసూయ, భయము, మొదలగునవేవి కలవో వాటిచేత భోగించువాని మనసునందు సుఖమెట్లుకలిగెడిని? (కలుగదని తా॥)

శ్లో॥ శ్రూయతాం భోక్తృదోషాశ్చ భోక్తారో బహవో మతాః
దేహాభిమానినో జీవా ఉత్తమాధమమధ్యమాః

తా॥ భోక్తయందున్న దోషములుకలవు. భోక్తలు అనేకులు, (పూనిన) దేహమందభిమానముఁగలవారు, ఉత్తములు, మధ్యములు, అధము(ములని, (మూఁడువిధములు.)

శ్లో॥ దరిద్రా అధమాజ్ఞేయా మధ్యమా ...
గంధర్వాద్యా ఉత్తమాః స్యుః తే స ...

తా॥ దరిద్రులు భోక్తలలో నధములు, ... మధ్యములు. వగంధర్వాదు లుత్తములు. వారందఱును ...

శ్లో॥ ఉత్పన్నధ్వంసినో యద్వత్ ...
తథైవ సర్వభోక్తారో ...

తా॥ ఈఁగలుఁదోమలు యెట్లుపుట్టి ...
లందఱుఁదమయాయుర్దాయము ...

శ్లో॥ భోక్తా న మ్రియతే కింతు దేహ ఏవేతి చేచ్ఛృణు,
దేహస్థస్యైవ భోక్తృత్వం తన్నశ్యేద్వపుషా సహ॥ 15

తా॥ భోక్తచనిపోవలేదు; దేహమే చనిపోయినదని యందువేమో? వినుము. దేహమందున్నంత వఱకే భోక్తయనఁబడును. దేహమునశించినతోఁడనే భోక్తయన్న వ్యవహారమే నశించును,

శ్లో॥ దరిద్రాణాం భోగహేతుః శ్రీభృత్యాశ్చ నసంత్యథ,
సుద్యుమ్నప్రముఖానాం తే విద్యంతే చక్రవర్తినామ్॥ 16

తా॥ దరిద్రులకుఁ భోగకారణమైన సంపద నౌకరులులేరు. సుద్యుమ్నుఁడు మొదలగుచక్రవర్తులకే వారుకలరు.

శ్లో॥ ఇతి చేత్సంతు సర్వేషాం మిషతామేవ మధ్యగః,
మ్రియతే చక్రవర్తీ తాం సంత్యజ్య మహతీం శ్రియమ్॥ 17

తా॥ అనియందువేమో! బ్రతికియున్నప్పుడందఱును యుండుఁగాక! చక్రవర్తులమధ్యనున్నవాఁడా గొప్పసంపదను విడిచిచచ్చును.

శ్లో॥ అంతర్ధానాదిశక్తిశ్చేద్గంధర్వాదిషు విద్యతే,
విద్యతాం నామ మృత్యుస్తు తేషాం శాస్త్రేషు కథ్యతే, 18

తా॥ గంధర్వాదులందు యంతర్ధానాదిశక్తియున్నదికదా? అనియందువేమో! (శరీరము యంతర్ధానకాలమందు లేదుకదాయని యాక్షేపము) ఉండిననుండనిమ్ము. శాస్త్రములోవారికి చావుమాత్రము చెప్పినది; కనుకఁజావు నంగీకరింపవలెను.

శ్లో॥ భోక్తౄణాం నశ్వరాణాం కో భోగః స్యాన్మృత్యుచింతయా,
శయానో భువి నో కశ్చిన్మమూర్ధ్ధన మిచ్ఛతి॥ 19

తా॥ [మునిమరల శంకించుచున్నాఁడు) నశించువారైనపుడు భోక్తలకు చావెప్పుడువచ్చునోయను చింతతోఁభోగమేమి యుండును? మరణించుటకు సిద్ధముగాఁ భూమిమీఁదఁబరున్న వాఁడెవఁడును ధనమును గోరఁడుగదా!

శ్లో॥ తిష్ఠత్యసౌ భోక్తృదోషో భోగ్యేఽపి శ్రూయతామయం,
అబ్ధిగిర్యాదికం సర్వం నశ్వరం కిముతేతరత్॥ 20

తా॥ ఈభోక్తల దోషమట్లున్నది. సరే! భోగ్యవస్తువులందున్న దోషమును వినుము. సముద్రము కొండలు మొదలగునవన్నియు చునవియే, ఇతరములమాట చెప్ప నేల?

శ్లో॥ దోషాణ్ సోఢ్వా సకృద్భుక్తః సంసారో నశ్యతీతి చేత్,
న భోగై రాశ్రితస్యాస్య సంసారావృత్తి దర్శనాత్॥

తా॥ దోషములను సహించి యొకమారు భోగింపఁబడి సంసా నశించునందు వేమో! అట్లుకాదు. భోగములతో నావరించిన ం వునకు మరలమరల సంసారము వచ్చుచున్నది కనుక.

శ్లో॥ భోగకాలే కృతం కర్మ కుతోజన్మదదాతి నో.
అంధకూపస్థితో భేక ఇవాహం సంస్మృతిస్థితః॥

తా॥ భోగకాలమందుఁ జేయఁబడు కర్మ యొందుకుజన్మమియ్యదు? డునూతిలోనున్న కప్పవలేనేను సంసారములోనుంటిని.

శ్లో॥ సంసారకూపపతిత మస్మాదుద్ధర్తు మర్హసి,
త్వమేవగతి రస్మాకమన్యా కాపి న విద్యతే ॥

తా॥ సంసారమనెడు పాడునూతిలోఁబడిన నన్ను యుద్ధరింపఁడ వు. నీవే మాకుగతి ఇతర మేదియు లేదు.

శ్లో॥ రాజ్ఞోఽస్య తీవ్రవైరాగ్యం దృష్ట్వా ముఖ్యాకాధిరితాం,
తమాహా కృతకృత్యస్త్వమాత్మజ్ఞోఽసి నసంశయః ॥

తా॥ ఈరాజుయొక్క తీవ్రమైన వైరాగ్యమును ముఖ్యమైన య తనుజూచి నీవుకృత కృత్యుఁడవు. ఆత్మ నెఱింగిన వాఁడవును ం చున్నావు. సంశయము లేదు.

శ్లో॥ యజ్ఞదానాది కృత్యంతే జాతం వివిదిషోదయాత్,
సఫలం న పునః కర్మ కర్తవ్యం తేఽత్ర విద్యతే॥

తా॥ నీవుచేసిన యజ్ఞములు దానములు మొదలగుకర్మఁ దెలిసికొందునన్న యిచ్ఛపుట్టుటవలన సఫలమైనది. నీవు ఇంకమీఁ గర్మచేయ నవసరములేదు.

శ్లో॥ విషయాసక్తిరేవాస్య జ్ఞానస్య ప్రతిబంధకా,

ఏషా తు నాస్తితే జ్ఞానం హస్త ప్రాప్తమివ స్థితమ్॥ 26

తా॥ ఈజ్ఞానమునకు విషయాసక్తియే ప్రతిబంధకము. అదినీకు లేదు. నీకు జ్ఞానముచేతిలోఁదొరికిన విధమున నున్నది.

శ్లో॥ సంసారహేయతాం బుద్ధ్వా త్యక్తే తస్మిన్న శేషతః,
యోఽవశిష్టో భాతి సోయమేవాత్మేత్యవగచ్ఛ భోః॥ 27

తా॥ సంసారము హేయమని తెలిసికొని దానినంతటిని విడిచివేయగా నేది మిగిలియున్నదో యదియే యాత్మయని తెలిసికొనుము.

శ్లో॥ అవశిష్టోఽయమాత్మా సావహమిత్యేవ గమ్యతే,
మతభేదాదహంబుద్ధిర్బహుష్వస్వాత్ర కో భవేత్॥ 28

తా॥ ఈ మిగిలినది యాత్మయే అదినేననియే తోచును, మతభేదము వలన నహంబుద్ధి యనేకవిధములగలదు. కనుక నేదియగును?

శ్లో॥ దేహః కర్తా చ సాక్షీచ త్రయో వాదిభిరీరితాః,
ఆత్మాన స్తేషు కతమో భవతోఽభిమతో వద॥ 29

తా॥ అహంబుద్ధికల యాత్మ దేహమని కొందఱు, కర్తయాత్మయని కొందఱు, సాక్షియాత్మయని కొందఱుగా ననుటవలన నాత్మలుమూఁడని తెలియవచ్చుచున్నవి. అందేదియని నీమతమో చెప్పుము.

శ్లో॥ సాక్ష్యాత్మాభిమతో నాన్యౌ తయోర్దోషా స్త్వయేరితాః
సంసారాంతః పాతినౌ తౌ న తయోరాత్మతోచితా॥ 30

తా॥ సాక్షియే యాత్మయని యిష్టము. మిగిలినరెండును (దేహము. కర్త) కావు. వాటియందుదోషములు నీవుచెప్పియుంటివి. వారిద్దఱుసంసారములోఁబడినవారు. వారిద్దఱు నాత్మలుకారు.

శ్లో॥ చాక్షుషవ్యవహారేఽస్య భాసకత్వేన సాక్షితా,
వివేక్తుం శక్యతే తస్మాదక్ష్యు పాధౌ స ఉచ్యతే॥ 31

తా॥ చూచుటయను కంటి వ్యాపారమందు యిదిభాసకముకనుక, దీనికి సాక్షిత్వము కనఁబడును. కావున నేత్రోపాధియందాత్మ చెప్పఁబడుచున్నది.

శ్లో॥ దేహమధ్యేఽస్తి హృత్పద్మం నాడీయుతమధోముఖం,

నాడ్యశ్శోచ్ఛర్ధ్వమధశ్చైతం దేహం వ్యాప్య వ్యవస్థితాః

తా॥ దేహమధ్యమందు హృదయపద్మముకలదు. అదియనేకముఖ నాడులతోఁగూడియున్నది. దీనికిమీఁదను క్రిందనుగూడ నాడులు హామును వ్యాపించియున్నవి.

శ్లో॥ అహంకారోఽత్ర చిద్వ్యక్తః కర్తా భోక్తా హృదిస్థితః,
మనోఽంతఃకరణం స్థిత్వా హృదివృత్త్యా బహిర్వ్రజేత్. ;

తా॥ చిత్తుతోఁగూడిన యహంకార మీదేహమందుగర్త, భోక్త యునైహృదయమందుఁగలదు. మనస్సు యంతరింద్రియము. హృదయ మందు నిలిచి వ్యాపారముచేయుచు బయటికిఁజనుచుండును.

శ్లో॥ రశ్మివత్ప్రసృతా వృత్తిర్నాడ్యాప్నోత్యక్షిగోళకం,
అస్య తంత్రా బహిశ్చక్షురింద్రియేణ సహ వ్రజేత్ 3

తా॥ కిరణమువలె మనోవృత్తి ప్రసరించియున్నది. నాడీద్వార కంటిపాపను బొందును. బయటికి స్వతంత్రముగాఁబోఁజాలదు. చక్షు రింద్రియము ద్వారాపోవును.

శ్లో॥ వృత్త్యవచ్ఛిన్నచైతన్యం ఘటాకాశ వదేహగం,
వృత్త్యా సహ బహిర్గత్వా తత్రాజ్ఞానం నుదేత్ క్షణాత్. 35

తా॥ వృత్తిలో ఘటాకాశమువలె నున్నచైతన్య మువృత్తితోఁగూడ బయటికిఁబోయి యచట నజ్ఞానమును క్షణములోఁబోఁగొట్టును.

శ్లో॥ తద్వృత్త్యాగమనాత్పూర్వమజ్ఞానేన సమావృతిః,
బాహ్యం జగత్తదజ్ఞానం తయావృత్త్యాపసార్యతే. 36

తా॥ ఆవృత్తిరాకముందు బాహ్యజగత్తంతయు నజ్ఞానముతో నావ రించియుండెను. ఆవృత్తిచేత నజ్ఞానము తీసివేయబడును.

శ్లో॥ వర్తినిష్ఠో యథా దీపస్తమోనాశయతే తథా,
చైతన్యం వృత్తినిష్ఠం యత్తదజ్ఞానస్య నాశకం. 37

తా॥ వత్తియందున్న దీపమెట్లుచీఁకటిని నశింపఁజేయునో యట్లు వృత్తియందున్న చైతన్యము యజ్ఞానమును నశింపఁజేయును.

శ్లో॥ ఏవ హృన్నిష్ఠచైతన్యపదార్థోఽక్ష్ణా బహిర్గతః,
వ్యాప్నువన్నిఖిలం తత్ర వ్యథాం నాప్నోతి కాంచన. 38

తా॥ ఇది హృదయమందున్న చైతన్యమే కంటిద్వారమున బయటికి వచ్చినది.సర్వత్ర నచటవ్యాపించుచు నేవిధమైన బాధనుబొందదు.

శ్లో॥ ప్రతికూలాత్తు విషయాద్యా వ్యథా సా తు మానసీ
న చైతన్యగతేత్యేవమాచార్యాః స్పష్టమబ్రువన్ ॥ 39

తా॥ తనకిష్టముకాని విషయమునుండి గలిగిన యేబాధకలదో యది మనస్సంబంధమైనది. చైతన్యమునుబొందదు; అని స్పష్టముగా నాచార్యులు చెప్పిరి.

శ్లో॥ దుఃఖీ యది భవేదాత్మా కఃసాక్షీ దుఃఖినో భవేత్,
దుఃఖినః సాక్షితా నైవ సాక్షిణో దుఃఖితా తథా ॥ 40

తా॥ ఆత్మయే దుఃఖమనుభవించిన దానికి సాక్షియెవరగుదురు? కనుక దుఃఖవంతుఁడు సాక్షికాఁడు. సాక్షికిదుఃఖమన్నేలేదు.

శ్లో॥ నర్తే స్యా ద్విక్రియాం దుఃఖీ సాక్షితా కా వికారిణః ,
ధీవిక్రియాసహస్రాణాం సాక్ష్యతోఽహమవిక్రియః॥ 41

తా॥ వికారములేకయే దుఃఖవంతుఁడు కానేరడు, వికారికి సాక్షిత్వమెట్లు కలదు. వేయి బుద్ధివికారములున్నను నేను సాక్షిని గనుక వికారము లేనివాఁడనే.

శ్లో॥ యఃసాక్షీ చిత్పదార్థోసా జీవాత్మా తస్య జీవతా,
అహంకారేణ తాదాత్మ్యభ్రాంత్యైవ పరికల్పితా. 42

తా॥ ఏదిసాక్షియో యాచిత్పదార్థము జీవాత్మ. దానికి జీవత్వమహంకారముచేతఁ దాదాత్మ్య భ్రాంతిచేతఁ గల్పింపఁబడినది.

శ్లో॥ ఆత్మాహంకారదేహాభ్యాం యుక్తః కలుషితః పురా,
వివేచితః స్థూలదేహాదీషదేవ ప్రసీదతి. 43

తా॥ అహంకారముతోను, దేహముతోను గూడినదై పూర్వము కలుషము; స్థూలదేహమునుండి కొద్దిగాఁ వేరుచేసిన బ్రసన్నుఁడగును. (—కలుషము లేదు.

శ్లో॥ బోధయిత్వా జీవతత్వం జీవస్య బహురూపతాం,
బోధయామాస సోఽప్యాత్మా స్వేన రూపేణ తిష్ఠతి. 44

తా॥ జీవతత్వమును బోధింపఁజేసి జీవము బహురూపమని బోధించెను. ఆయాత్మ స్వరూపముతోనే యున్నాఁడు.

శ్లో॥ అహంకారాద్వివిక్తశ్చేత్తదా సమ్యక్ప్రసీదతి,
ఆధివ్యాధ్యాఖ్యకాలుష్యం న చిన్మాత్రేఽస్తి కించన. 45

తా॥ అహంకారమునుండి తొలఁగింపఁబడినపుడు పూర్తిగాఁ గలుషరహితుఁడగును. ఆధి—మనోదుఃఖము రోగములనెడు కలుషత చిన్మాత్రయందుఁ గొంచెమైనను లేదు.

శ్లో॥ ఏష సాక్షీసంప్రసాదో దేహద్వయసముత్థితః,
శాస్త్రసిద్ధం పరం బ్రహ్మ జ్యోతిః ప్రాప్నోతి వాక్యతః. 46

తా॥ రెండు దేహములనుండి విడివడినపుడు యీసాక్షి ప్రసన్నుఁడగును. శాస్త్రసిద్ధమైన పరబ్రహ్మ జ్యోతిస్సును బొందునట్లు యుపనిషద్వాక్యులు చెప్పుచున్నవి.

శ్లో॥ మత్తోఽన్యద్బ్రహ్మ పరమం స్వప్రకాశమితి భ్రమః,
పురాసీత్తత్త్వమస్యాదివాక్యేనాసా నివర్తతే. 47

తా॥ స్వప్రకాశ పరబ్రహ్మము నాకంటె వేఱను భ్రమ యింతకుపూర్వము గలదు. అయ్యాది తత్వమసివాక్యముచేత నివృత్తినొందెను.

శ్లో॥ అబ్రహ్మత్వభ్రమాపాయో జ్యోతిః ప్రాప్తిరితీర్యతే,
తతోఽయం బ్రహ్మణా స్వేన రూపేణ వ్యవతిష్ఠతే. 48

తా॥ నేను బ్రహ్మమునుకాను. అనెఁడు భ్రమపోవుటకు జ్యోతిఃప్రాప్తియనిపేరు. అటుతరువాత నతఁడు బ్రహ్మస్వరూపముతో నుండును.

శ్లో॥ ఏవం వ్యవస్థితే యోసావాత్మానుభవ గోచరః,
స ఏవ మృతిభీత్యాదిరహితం బ్రహ్మ నేతరత్॥ 49

తా॥ ఇట్లుండగా, నేయాత్మయనుభవ గోచరమగుచున్నదో యదియే మరణభయములేని బ్రహ్మము. ఇతరము మఱిలేదు.

శ్లో॥ శ్రవణం మననం ధ్యానం విద్యాయాఃసాధనం త్రయం,

అజ్ఞానం సంశయో భ్రాంతి రిత్యేతేషాం నివర్తకమ్. 50

తా॥ శ్రవణము, మననము, ధ్యానమునను సాధనములు జ్ఞానము లభించుటకుఁగలవు, వరుసగా నజ్ఞానమును, సంశయమును, భ్రాంతిని బోఁగొట్టును.

శ్లో॥ గురూపదేశ శ్రవణాదజ్ఞానం వినివర్తతే.
ఉపపత్తిపరామర్శాత్సంశయానాం నివర్తనమ్. 51

తా॥ గురూపదేశమును వినుటవలన నజ్ఞానము నశించును. ఆక్షేపణ సమాధానముల విమర్శమువలన సంశయములన్నియుఁదీరును,

శ్లో॥ నిరంతరధ్యానతస్తు నశ్యతి భ్రాంతివాసనా,
రాజన్ తే శ్రవణం జాతం మననం కురు యత్నతః. 52

తా॥ ఎడతెగని ధ్యానమువలనఁ భ్రాంతివాసన నశించును. ఓరాజా! నీకు శ్రవణము కలిగినది. ప్రయత్న పూర్వకముగా మననముం జేయుము.

శ్లో॥ ప్రమాణే సంప్రదాయే వా తత్త్వే వా సంశయో భవేత్,
ఉదితేఽనుదితే వేతి హోమః శాస్త్రాద్వికల్పితః, 53

తా॥ ప్రమాణమందుఁగాని, సంప్రదాయమందుఁగాని తత్త్వమందుఁగాని సంశయముండును. (ప్రమాణసంశయము) ఉదయమైన తరువాత హోమమనియొక శ్రుతిలోను, యుదయమునకు బూర్వము హోమమని యింకొక బుక్కులోను విధియున్నది దానిని శాస్త్రమువలన వికల్ప విధిగా నంగీకరింపవలెను. (అనగా రెండును ప్రమాణములే. ఎట్లు చేసినను చేయవచ్చును.)

శ్లో॥ న తథా బ్రహ్మవిద్యేయం సర్వోపనిషదీరణాత్,
న ప్రమాణే సంశయోఽతః సంప్రదాయేపి నాస్త్యసౌ. 54

తా॥ ఈ బ్రహ్మవిద్య యట్లుకాదు. అన్ని యుపనిషత్తులోకేవిధమున జెప్పినవి కనుక ప్రమాణ సంశయము లేదు. అందువలననే సంప్రదాయ సంశయమును లేదు.

శ్లో॥ శాఖాప్రవర్తకో మైత్రో మహ్యామాహ న చాపరః,
సోఽపి కించిదుపాఖ్యానముదాహృత్య మమాబ్రవీత్ 55

తా॥ శాఖాప్రవర్తకుఁడైన మైత్రమహర్షి నాకుఁజెప్పినాఁడు. మ
వ్వరును జెప్పలేదు. అతఁడుకూడ నొకయుపాఖ్యానముఁ జెప్పినాః
జెప్పెను.

శ్లో॥ తత్త్వస్య సంశయోఽపైతి తదాఖ్యానమిదం శృణు,
మునయో వాలఖిల్యా యే తే ప్రజాపతి మబ్రువన్॥

తా॥ ఈ యాఖ్యానమును వినుము. తత్వసంశయము తీరును. వాః
ల్యులను మునులు ప్రజాపతివద్దకుఁబోయి (నిట్లు) పలికిరి.

శ్లో॥ అచేతనం శరీరం తత్కేన చేతనవత్కృతం,
ప్రేరకో వాస్య కో బ్రూహీత్యుక్తః ప్రత్యబ్రవీదసౌ॥

తా॥ అచేతనమైన శరీరమెవరిచేత చేతనముగాఁ జేయఁబడెను? ః
నిప్రేరేపణ సేయువారెవరో చెప్పుము. అనఁగానతఁడు (బ్రహ్మ
బదులు చెప్పెను.

శ్లో॥ వేదానాముత్తరే భాగే శ్రూయతే పరమేశ్వరః,
స కరోత్యుభయం తస్య తాత్వికం రూపముచ్యతే ॥

తా॥ వేదాంతములందీశ్వరుఁడు చెప్పఁబడినాఁడు. ఆపరమేశ్వః
డీరెంటినిఁజేసినాఁడు. అతనియదార్థరూపమును జెప్పుచున్నాను.

శ్లో॥ అజ్ఞానమిశ్రణాభావాచ్ఛుద్ధః పాపవివర్జనాత్,
పూతో రూపేణ నామ్నా చ హీనత్వాచ్ఛూన్యముచ్యతే॥

తా॥ అజ్ఞానములేనివాఁడగుటవలన శుద్ధుఁడు. పాపములేనందు
బవిత్రుఁడు. నామము, రూపములేనందున శూన్యమనఁబడును.

శ్లో॥ శాంతః క్రోధాదిరాహిత్యాద ప్రాణోఽచేత్యకత్వతః,
ఈశత్వోపాధిరాహిత్యాదనీశాత్మా స్వతోభవేత్ ॥

తా॥ క్రోధాదిగుణంబులు లేనందున శాంతుఁడు. కదలికలేనందుః
ప్రాణములేనివాఁడు. సామర్థ్యమను యుపాధిలేనందున ననీశాత్మ
తానైయున్నాఁడు.

శ్లోకారో॥ కార్యోపాధిరయం జీవః కారణోపాధి రీశ్వరః,
కార్యకారణతాం హిత్వా పూర్ణబోధోఽవశిష్యతే ॥

తా॥ జీవుఁడు కార్యముపాధిగాఁగలవాఁడు. ఈశ్వరుఁడు కారణముపాధిగాఁగలవాఁడు. కార్యకారణములుపడిచి పెట్టినపూర్ణబోధ స్వరూపము మిగిలియుండును.

శ్లో॥ దేశాత్కాలాద్వస్తుతశ్చ పరిచ్ఛేదవివర్జనాత్,
అనంతోఽపక్షయాభావాదక్షయోఽచలనాత్స్థిరః 62

తా॥ దేశపరిచ్ఛేద, కాలపరిచ్ఛేద, వస్తుపరిచ్ఛేదములు లేనందున యనంతము. నాశములేనందున నక్షయము. చలనములేనందున స్థిరము. (పరిచ్ఛేద కొలత)

శ్లో॥ నిత్యస్ఫూర్త్యా శాశ్వతోఽయమజో జన్మాదివర్జనాత్
స్వతంత్రో న పరాధీనః స్వమహిమ్న్యేవ తిష్ఠతి. 63

తా॥ నిత్యముస్ఫురించుటవలన శాశ్వతము. జన్మాదులులేనందున నజము. పరాధీనత లేనందున స్వతంత్రము.—తనమహిమతోనే నిలచియున్నది.

శ్లో॥ మహిమాశ్చర్యరూపత్వాదఖండైకరసాత్మతా,
ఆధారాంతరరాహిత్యాత్ స్థితిరత్రోపచర్యతే. 64

తా॥ మహిమచేత నాశ్చర్యరూపమగుటవలన నఖండైకానంద రూపము. ఇతరాధారము లేనందుననునికి దీనివిషయము నిజముగాలేదు. (ఉపచారము—అముఖ్యము.)

శ్లో॥ అనిచ్ఛస్యేదృశస్యేత ద్దేహనిర్వహణం కథం,
ఇతి చేత్స్వాంశరూపేణ దేహేఽవస్థాయ నిర్వహేత్. 65

తా॥ ఇచ్ఛలేనట్టి పూర్వము చెప్పినవిధముగానున్న యీయాత్మ దేహము నెట్లు నడిపించుచున్నదందువేమో! తనయంశ దేహమందుండి నడిపించుచున్నది.

శ్లో॥ స ఏవాక్షో దేహసాక్షీ విద్వద్భిరనుభూయతే,
నేతరైః సూక్ష్మరూపోఽయమింద్రియావిషయత్వతః. 66

తా॥ ఆతఁడే దేహసాక్షి యనఁబడును. విద్వాంసులకే తెలియును. ఇతరులకుఁ దెలియదు. ఇంద్రియములకుఁగోచరుఁడు గానందున సూక్ష్మ

రూపుడు.

శ్లో॥ పూర్ణత్వాత్పురుషాఖ్యోఽసౌ దేహే స్వాంశేన సంస్థితః,
బుద్ధిపూర్వం యథా సుప్తః స్వేచ్ఛయా ప్రతిబుధ్యతే

తా॥ పురుషుండను పేరుగల దేహమందుంబూర్ణుండగుటవలనం యంశముతో నుండును. బుద్ధిపూర్వకముగా నిద్రించినవాండు స్వేచ్ఛ మేలొల్కనినట్లు—

శ్లో॥ అధ్యాపకః ప్రదోషేషు మధ్యరాత్రే ప్రబుధ్యతే,
స్వేచ్ఛయా పరమాత్మాపి తథాత్రాంశేన వర్తతామ్.

తా॥ ఉపాధ్యాయుండు తెల్లవారుజామున నే మేల్కొనును. మధ్యరాత్రి మేల్కొనును. పరమాత్మకూడనట్లే యీదేహమందు, తనయంశ తోండన యిచ్ఛానుసారముండవచ్చును. (ఒకయంశముండుట స్వాతంత్ర్యము దాహరించి,చూపి పూర్ణము,అదియుండవచ్చునను యభిప్రాయ ను సాధించెను.)

శ్లో॥ ప్రతిదేహంతు చిన్మాత్రో ఘటాకాశ ఇవస్థితః,
దేహం సాక్షితయా జానన్ క్షేత్రజ్ఞ ఇతి కథ్యతే.

తా॥ చిన్మాత్రము ప్రతిదేహమందు ఘటాకాశమువలెనుండి సాక్షిరూపమున దేహమును దెలియుచు క్షేత్రజ్ఞుండనంబడును.

శ్లో॥ సంకల్పాధ్యవసాయాభిమానైరేషోఽనుమీయతే,
సర్వైరక్షైరుపేతత్వాత్సంకల్పాద్యస్య సంభవేత్.

తా॥ సంకల్పమునుబట్టి, నిశ్చయమునుబట్టి, అభిమానమును బట్టి, క్షేత్రజ్ఞుని యూహింపవలెను. అన్నియింద్రియములతోం గూడియున్నవాం కనుక, నితనికి సంకల్పాదులుండి తీరవలయును.

శ్లో॥ తేనావచ్ఛిన్నచైతన్యరూపేణేదం వపుః సదా,
చేతనీకృత్య కార్యేషు ప్రేర్యతేఽశ్వైర్యథా రథః.

తా॥ సంకల్పాదులతో నిండియున్న చైతన్యరూపముతో నీ శరీరము చేతనముగానగుచు, రథమశ్వములతోం బ్రేరేపింపబడునట్లు యీతం బ్రేరేపింపబడును.

శ్లో॥ అఖండైకరసస్యాంశో నేతి చేన్మన్యసే తదా,

అఖండైకరసాత్మైవ మాయయేశ్వరతామగాత్. 72

తా॥ అఖండైకరసముయొక్క యంశమితఁడు కాఁడందు వేమో! ఇది వినుము. అఖండైకరసాత్మయే మాయచేత నీశ్వరత్వమునొందెను.

శ్లో॥ మాయాయాఅనృతత్వేన నాఖండత్వం విరుధ్యతే,
మాయాయాం స్వచ్ఛరూపాయామాత్మాయం ప్రతిబింబతి. 73

తా॥ మాయయనృతము కనుక యఖండత్వమునకు బాధకము కాదు స్వచ్ఛరూపమైన యాత్మయందు నీయాత్మ ప్రతిబింబించుచున్నది.

శ్లో॥ తదుపాధిక ఈశోఽభూత్సృష్టేః ప్రాగేక ఏవ సః
అతో నారమతైకాకీ రాజామాత్యాదికో యథా. 74

తా॥ మాయ యుపాధిగాఁగలవాఁడీశుఁడయ్యెను. సృష్టికిముందతఁడు యొక్కఁడె. కనుక నేకాకియై క్రీడింపలేదు. రాజు మంత్రి ద్యూతము మొదలగు నాటలు యాఁడినట్లు (ఆడలేదు)

శ్లో॥ ద్యూతక్రీడామివేశోఽసౌ సృష్టిక్రీడామవైక్షత,
ద్రవ్యాంతరముపాదానమదృష్ట్వా స్వం వ్యచారయత్. 75

తా॥ ద్యూతమాఁడినట్లు తానింకొకరితో నాడలేదు. ద్యూతమును చూచునట్లు సృష్టిక్రీడనుచూచెను రెండవవస్తువు యుపాదానములేకుండుట చూచి తననేప్రవర్తింపఁజేసెను. (ఘటమునకుమన్ను, కుండలమునకుబంగారు, యుపాదానములనంబడును, కుమ్మరి, కంసాలినిమిత్తములనఁబడుదురు

శ్లో॥ బహుస్యామహమేవాత్ర ప్రజారూపీతిచింతయన్,
దేహానసృజత స్థూలాన్పాషాణప్రతిమాఇవ. 76

తా॥ ఈచోట నేనేబహువిధముల ప్రజలరూపమున నగుదునని చించుచు రాతిప్రతిమలనువలె ననేక స్థూలదేహములను సృజించెను.

శ్లో॥ స్వయమేవ యథా స్వప్నే గిరి నద్యాదిరూపతః
కల్పితో భాత్యసావాత్మా భాత్యేవం బహురూపతః 77

తా॥ స్వప్నమందుఁదానొకఁడే యాత్మ గిరిరూపమున నద్యాదిరూపమునఁగల్పింపఁబడెనో, యట్లు (ఒక్కఁడే.) బహురూపములఁభాసింప

వచ్చును.

శ్లో॥ జ్ఞానశక్తిక్రియాశక్తిహీనా దేహాః క్రీడార్థమక్షమాః,
ఇత్యాలోచ్య క్రియాశక్తిః ప్రాణో భూత్వాంతరావిశత్. 7

తా॥ జ్ఞానశక్తి క్రియాశక్తి లేని దేహములు క్రీడించుటకసమర్థములు కావని యాలోచించి క్రియాశక్తి (ప్రాణములోనిదే) ప్రాణమైలోపలఁబ్రవేశించెను.

శ్లో॥ శ్వాసాధోగత్యన్నసామ్యోద్ధారాదివ్యాప్తిసిద్ధయే,
పంచధా వ్యభజత్ప్రాణం ప్రాణోపాధిక ఈశ్వరః 79

తా॥ శ్వాసించుటకు, యధోగమనమునకు, అన్నసమీకరణమునకు లోపలిదానిని బయటకువిడుచుటకు, సర్వత్రా వ్యాపించుటకు నా ప్రాణము నయిదు విధములుగా ప్రాణోపాధిగల యీశ్వరుఁడు విభజించెను.

శ్లో॥ ఉపాంశ్వంతర్యామిసంజ్ఞౌ గ్రహౌ ద్వౌ సోమయాజినః
నియతౌ తద్వదుచ్ఛ్వాస నిశ్వాసౌ ప్రాణినామపి, 80

తా॥ ఉపాంశుగ్రహము, అంతర్యామి గ్రహములని సోమగ్రహణములు రెండెట్లు సోమయాజునకు నియతముగాఁగలవో, యట్లే ఉచ్ఛ్వాసనిశ్వాసములు రెండును ప్రాణులకుఁదప్పని సరిగానున్నవి.

శ్లో॥ లోహకారః స్వహస్తాభ్యాం పర్యాయేణ దృతిద్వయాత్ ,
వహ్నిం జ్వాలయతే యద్వజ్జాఠరో జ్వాల్యతేఽనలః॥ 81

తా॥ కమ్మరి రెండుచేతులతో నొకదానితరువాత నొకటిగా రెండు తిత్తులవలన నగ్నినిమండించునట్లు జఠరాగ్ని (ఉచ్ఛ్వాస, నిశ్వాసలవలన) దీపింపఁజేయఁబడుచున్నది.

శ్లో॥ నిశ్వాసోచ్ఛ్వాస సందీప్తో భుక్తం పాచయతేఽనలః,
* ఈశస్య జాఠరాగ్నిత్వాకారో భగవతేరితః॥ 82

తా॥ నిశ్వాసోచ్ఛ్వాసములచేత దీపింపఁజేయఁబడిన జఠరాగ్ని తిన్న పదార్థమును పచనముచేయును, ఈశ్వరుఁడే జఠరాగ్నియగునట్లు గీతలోఁగృష్ణ భగవానుఁడు చెప్పెను.

* ఈశ్లోకార్థమునందుఁ జఠరాగ్నితానేయని గీతయందుఁ గృష్ణుఁడు

సెప్పినట్లు యనువాదకులు వ్రాసిరి. దీనినిఋజువుచేయుటకుఁ దిగువశ్లోకము (83-వది) గలదు. ఇయ్యది (83) గీతయందు అధ్యాయము 15-వ, 14-వ శ్లోకసంఖ్యగలది. అదియేనియద్ది, గీతాశ్లోకముల నీగ్రంథకారుఁ డెన్నటినో సంగ్రహించినాఁడు. విషయప్రతిపాదనకుఁ బ్రాచీనుల మార్గములీతీరున నే యుండును. అ. సు. శ-

శ్లో॥ అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః,
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్॥ 83

తా॥ నేను జఠరాగ్నినై, ప్రాణుల దేహము నాశ్రయించినవాఁడనై ప్రాణాపాన వాయువులతోఁగూడి నాలుగువిధములైన యన్నమునుపచనము కావింతును. (అని)

శ్లో॥ కర్ణౌ పిధాయ యం ఘోషం శృణోత్యంతః సజాఠరాః
వహ్నేర్జాతో ముమూర్షుస్తు నైనం ఘోషం శృణోతిహి॥ 84

తా॥ చెవులుమూసికొనఁగా నేధ్వని వినఁబడుచున్నదో యది జఠరాగ్నివలనఁబుట్టినది. చావసిద్ధమైనవాఁడా ధ్వనినివినఁడు.

శ్లో॥ జౌష్ణ్యోపేతం పంచవిధా ప్రాణలింగాభిధం వపుః,
ప్రాణోపాధిక చిద్రూపో జ్ఞానశక్త్యాపి యుజ్యతే॥ 85

తా॥ వేఁడికలదియై యయిదువిధముల ప్రాణముల చిహ్నములుగలది లింగశరీరము, అప్రాణోపాధికమగు చిద్రూపుఁడు జ్ఞానశక్తితోఁగూడఁగలసి యుండును.

శ్లో॥ తతో మనోమయో భూత్వా సత్య సంకల్పతాం వ్రజేత్,
యత్సంకల్పయతే జీవ స్తత్కరోత్యేవ సర్వథా॥ 36

తా॥ పిమ్మట మనోమయుఁడై సత్యసంకల్పుండగును. జీవుఁడు దేనిని సంకల్పించునో దానిని తప్పక చేయుచుండును.

శ్లో॥ హృది స్థితః సన్ శబ్దాదీన్ భుంజేఽహం విషయానితి,
సంకల్ప్యేంద్రియాణి సృష్ట్వా తైఃభుంక్తే తైర్విషయాన్సదా॥ 87

తా॥ హృదయమందున్నవాఁడై శబ్దాదివిషయములనే ననుభవింతును అని సంకల్పించి యింద్రియములను సృజించియా యింద్రియములతో నెల్లప్పుడు విషయముల ననుభవించును.

శ్లో॥ దేహోరథః పంచ హయా స్తస్య కర్మేంద్రియాణి పి-.
జ్ఞానేంద్రియాణి యాని స్యుస్తాని బంధనరజ్జవః 88

తా॥ దేహమురథము దానికిఁ గర్మేంద్రియములైదును గ్గుఱ్ఱములు జ్ఞానేంద్రియములేవి కలవో యవి గుఱ్ఱములకుఁ గళ్ళెములు.

శ్లో॥ మనోఽత్ర సారథిః స్సాగ్రవచ్ఛిన్నో శతాం వ్రజేత్,
చిదాత్మా చేతనం దేహం కృత్వా ప్రేరయతే సదా. 89

తా॥ దీనికిమనస్సుసారథి అన్నిఁటితోఁగూడి యధికారియయ్యెనుఁ చిదాత్మ దేహమును చేతనమునుగాఁజేసి యెల్లప్పుడుఁ బ్రేరేపించును.

శ్లో॥ తస్యాపాయే మృతో దేహోఽచేతనో న ప్రవర్తతే,
చిదంశస్య ప్రేరకత్వం బ్రవీతి భగవాన్ స్ఫుటమ్॥ 90

తా॥ చిదాత్మదూరమైనపుడు దేహము మృతమగును. అచేతనమగుటచేత నపుడు చరించదు. అందువలనఁ జిత్తుయొక్క యంశమే దేహమును బ్రేరేపించును, ఈసంగతిగీతలోఁ భగవంతుఁడు స్పష్టపటిచెను.

శ్లో॥ మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః,
మనః షష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥ 91

తా॥ ప్రాణిలోకమందు నాయంశమేసనాతనమైన జీవుఁడగుచు మనస్సునుఁగూడినయైదు జ్ఞానేంద్రియములను ప్రకృతి యందున్న వాటిని త్రిప్పుచుండును,

శ్లో॥ అవచ్ఛిన్నశ్చిదాత్మాసౌ స్వతో నేచ్ఛతి కించన
న భుంక్తే సుఖదుఃఖే చ తస్మిన్నారోప్యతేఽఖిలమ్॥ 92

తా॥ అవచ్ఛిన్నుఁడు— అందులోనుండుట మాత్రమే కలవాఁడు. అయిన యీచిదాత్మస్వయముగా దేనినింగోరఁడు సుఖదుఃఖముల ననుభవింపఁడు కానియతని యందన్నిఁటిని యారోపింతురు.

శ్లో॥ సర్వేష్వపి శరీరేషు భాతి తద్ధర్మవానివ,
న తిష్ఠతి స్వతస్తేషు నాపి తద్ధర్మసంయుతః॥ 93

తా॥ అన్ని శరీరములందు నాయాధర్మములు కలవానివలెఁ గనంబడును. స్వయముగా వాటియందులేఁడు. ఆధర్మములతోఁగూడియుండఁలేఁడు.

శ్లో॥ జ్ఞానేంద్రియైర్న దృశ్యోయం గ్రాహ్యః కర్మేంద్రియైర్న చ
స్వరూపసౌక్ష్మ్యాదవ్యక్తో వేదాంతైరేవ బుధ్యతే॥ 94

తా॥ ఆతఁడు జ్ఞానేంద్రియములచేతనుఁ గర్మేంద్రియముల చేతను దెలియఁబడఁడు. (లేకపట్టువడఁడు) సూక్ష్మరూపుఁడగుటంబట్టి యవ్యక్తుఁడు. ఉపనిషత్తులచేతనే తెలియఁబడును. లేక వేదాంతులచేతను దెలియంగఁబడును.

శ్లో॥ నిర్మమత్వాత్సర్వగోఽపి శరీరేషు చ తిష్ఠతి,
అకర్తాప్యనభిజ్ఞైస్తు కర్తేవాసౌ విభావ్యతే॥ 95

తా॥ మమకారములేనందున సర్వత్రయుండినను శరీరములందున్నాఁడు. కర్తకాకపోయినను దెలియనివారిచేతఁ గర్తవలె నితఁడు భావింపఁబడుచున్నాఁడు.

శ్లో॥ వేదానాముత్తరే భాగే ఇత్యాదిగ్రంథ వర్ణితం,
ఆత్మనో వాస్తవం రూపం కర్తృత్వం నాస్య విద్యతే 96

తా॥ "వేదానాముత్తరేభాగే"యను మీఁదిశ్లోకములు వద్దనుండియాత్మస్వరూపము వర్ణింపఁబడెను ఆత్మకుఁగర్తృత్వము లేదు.

శ్లో॥ స సర్వోపనిషత్సిద్ధ ఏష హృద్యుపలభ్యతే,
శుద్ధః స్థిరోఽచలో నాస్య కర్మలేపోఽస్తి కశ్చన॥ 97

తా॥ ఆత్మ సర్వోపనిషత్తులలోను జెప్పఁబడెను. ఆత్మ హృదయమందు వెదకువారికి గోచరమగును. ఆత్మశుద్ధము; స్థిరము; అచలమును. ఆత్మకు రవంతయుఁగర్మ లోపముగలదు.

శ్లో॥ అవ్యగ్రో నిస్స్పృహస్తూష్ణీముదాసీన ఇవ స్థితః,
స్వస్థో విక్షేపరాహిత్యాదిత్యాత్మానం ప్రపశ్యత. 98

తా॥ చంచలత్వము లేనిది, కోర్కె లేనిది, సంబంధము లేనిది, యట్టూరకయుండునది, వికారములు లేనిది. కారణమేమనిన;—ఆత్మకు విక్షేపములేదు. కనుక (ఆవరణము, విక్షేపము, అని మాయకు రెండు శక్తులు. జీవునాశ్రయించునుగాని, మాయ పరమాత్మను జెందదు.) ఈ విధమున నాత్మను గనుంగొనుఁడు.

శ్లో॥ [illegible]ప్యజ్ఞదృష్ట్యాసౌ సత్త్వాదిగుణ[illegible]
మాయాపటేన సంఛన్నో భుంజాన ఇవ [illegible]. 99

తా॥ ఇట్టిదైనను యాత్మ సత్త్వాదిగుణములు ధరించు మాయయను వస్త్రముచేత కప్పఁబడినదై, యజ్ఞానము కలవ్యక్తిచేత [illegible] వలెఁగనంబడుచున్నది.

శ్లో॥ ఇత్థం బోధితవానేష వాలఖిల్యాన్ ప్రజాపతిః,
తత్త్వం బుద్ధ్వాఽథ పప్రచ్ఛుః కః సంసారీతి [illegible]. 100

తా॥ ఇట్లు ప్రజాపతి వాలఖిల్య ఋషులకుఁ [illegible]. తత్త్వమునుఁ దెలిసికొన్న వారలై “యెవఁడు సంసారి” అని [illegible].

శ్లో॥ శ్రూయతాం పరమాత్మోక్తః తస్మాదన్యోఽస్తి [illegible],
భూతాత్మాఖ్యో నికృష్టోయం పుణ్యపాపఫలైర్యుతః. 101

తా॥ వినుఁడు. ఇదివఱకుఁ జెప్పఁబడిన యాత్మ పరమాత్మయనఁబడును. దానికంటె నితర మింకొకటిగలదు. దాని పేరు భూతాత్మ. అది చాల తక్కువది. లేక నీచమైనది. పుణ్యపాప ఫలములతోఁ [illegible] యున్నది.

శ్లో॥ విప్రక్షత్రాదిసద్యోనిం శ్వవరాహాదికాంస్తు వా,
అసద్యోని మవాప్నోతి భూలోకే జన్మ [illegible] 102

తా॥ భూలోకమందుఁగాని జన్మించినట్లయితే విప్రులు క్షత్రియులు మొదలగు యుత్తముల కడుపునఁగాని, కుక్కలు, పందులు మొదలగు నీచజంతువుల కడుపునఁగాని పుట్టును. [భూతాత్మ [illegible] ॥

శ్లో॥ అన్యత్ర జన్మ చేత్ప్రాప్తి పుణ్యేన స్వర్గమశ్నుతే,
పాపేన నరకం ద్వంద్వైరభిభూతః పరిభ్రమేత్ ॥ 103

తా॥ భూలోకములోఁ గాక యితర తావునఁ జన్మకలిగిన పుణ్యముతో స్వర్గము పొందును. పాపముతో నరకమును బొందును, సుఖదుఃఖశీతోష్ణాదిద్వంద్వములకు లొంగితిరుగును.

శ్లో॥ మానావమానౌ శీతోష్ణే ద్వంద్వానీత్యాది కానిహ
[illegible] భూతాత్మేతి [illegible] ॥ 104

తా॥ మానావమానములు, శీతోష్ణములు, యిత్యాదులు ద్వంద్వ

ములనఁబడును. భూతాత్మయని యేదిచెప్పఁ బడెనో యదిస్పష్టముగాఁ జెప్పఁబడుచున్నది. [ఎట్లనఁగా)

శ్లో॥ అపంచీకృతభూతైర్యజ్జాతం సూక్ష్మం వపుస్తదిహ,
భూతైః పంచీకృతంజాతం యత స్థూలమిదం వపుః 105

తా॥ పంచీకరణములేని భూతములచేత నేశరీరముపుట్టినదో యది సూక్ష్మశరీరము. పంచీకరణమైన భూతములచేత నేదిపుట్టినదో యది స్థూల శరీరమనఁబడును.

శ్లో॥ జ్ఞానాక్షాణాం క్రియాక్షాణాం వాయూనాం పంచకత్రయం,
మనోఽహంకార ఇత్యేవం లింగం సప్తదశాత్మకమ్॥ 106

తా॥ జ్ఞానేంద్రియ పంచకము. కర్మేంద్రియ పంచకము, వాయుపంచకము, యను మూఁడు పంచకములును, మనస్సును, అహంకారమునుగాఁ బదియేఁడు కలిసినది లింగదేహ మనఁబడును. (ఇదియే సూక్ష్మశరీరము.)

శ్లో॥ అహంకారే భౌతికే యచ్చైతన్యం ప్రతిబింబితం,
స భూతాత్మేతి చిద్బింబం నిర్లేపం బ్రహ్మ కథ్యతే। 107

తా॥ భూతములవలనఁ గలిగిన యహంకారమందు యే చైతన్యము ప్రతిబింబించెనో, యాప్రతిబింబము భూతాత్మయగును. అచట బింబరూప చైతన్యము నిర్లేపము. అనఁగా వికారము చెందనిది అది బ్రహ్మమని చెప్పఁబడును.

శ్లో॥ భూతాత్మా ప్రకృతేర్జాతైః గుణైరేషోఽభి భూయతే,
తమోగుణాభి భూతత్వాత్స్వాత్మస్థం బ్రహ్మ నేక్షతే॥ 108

తా॥ ప్రకృతివలనఁ బుట్టినగుణములచేత నీభూతాత్మ యావరింపఁబడును. తమోగుణముచే యాచ్ఛాదింపఁ బడుటవలనఁ దనయందున్న బ్రహ్మమును జూడలేదు.

శ్లో॥ అధిష్ఠానతయా బ్రహ్మ భూతాత్మన్యపి తిష్ఠతి,
పద్మపత్రే నీరబిందు రసంశ్లిష్టో యథా తథా॥ 109

తా॥ అధిష్ఠానముగాఁ బ్రహ్మము భూతాత్మయందునుఁ గలదు. (కాని) తామరాకునందు నీటిబిందువువలెఁ దానికంటకనే యుండును.

శ్లో॥ ఈదృశోఽపీశ్వరో మాయాయుక్తః [illegible] యస్మాత్,
భూతాత్మానం స భూతాత్మా [illegible] ॥ 1

తా॥ ఇట్టివాఁడయ్యును యీశ్వరుఁడు మాయతో [illegible] భూతాత్మను ప్రేరేపించును. ఆభూతాత్మ యీశ్వరుని [illegible]

శ్లో॥ సుఖైర్వైషయికైః సత్వగుణోద్భూతైః [illegible],
ఉద్రేకే రజసః సోఽయం కలుషక్రియ [illegible] ॥ 1

తా॥ సత్వగుణమువలనఁ బుట్టిన విషయసుఖములచేత [illegible] రజోగుణోద్రేకము కలప్పుడు యితఁడు [illegible] బొందును

శ్లో॥ తదాసీమతి చాంచల్యాల్లుప్యతే [illegible],
కృషిం ప్రక్రమ్య తాం త్యక్త్వా [illegible] ॥ 11

తా॥ అప్పుఁడతిచంచల స్వభావమువలన [illegible] ములు స్వర్గము గాను. వ్యవసాయ మారంభించి (కొంతలోఁ) [illegible] యుచు దానిని (కూడ) విడుచును.

శ్లో॥ తత్తత్ఫలే సస్పృహాత్వాద్వ్యగ్రో [illegible],
అహంకారేణ బద్ధస్స్యాజ్జాలేన [illegible] ॥ 11

తా॥ ఆ యా ఫలములందుఁ [illegible] యుతఁడు సుఖము నొందఁడు వలలోఁ బక్షి [illegible] చేతఁ గట్టంబడును.

శ్లో॥ సంసారభ్రమణం తస్య [illegible],
కరణప్రేరకః కర్తా భూతాత్మా [illegible] ॥ 1

తా॥ ఇతరోపనిషత్తులందుఁ గూడ [illegible] ప్పుడు తిరుగునని చెప్పంబడెను. ఇంద్రియములను [illegible] యై యీభూతాత్మ సంసారము చేయును.

శ్లో॥ [illegible] తస్యైవ హి పూర్ణస్య [illegible],
భ్రాంత్యారోపేణ సంసార [illegible] ॥ 11

తా॥ పూర్ణమైన చైతన్యమునకు [illegible] బుద్ధియందు భ్రాంతియొక్క [illegible]

గిన సంసారము వాస్తవము కాదు.

శ్లో॥ దృష్టాంతోఽత్రాగ్నినా వ్యాప్తో లోహపిండోఽభిధీయతే
తప్తలోహం ముద్గరేణ హతం బహువిధం భవేత్ ॥ 116

తా॥ ఈవిషయమునఁ దృష్టాంతమేమనఁగా గాఁలిన యినుపగుండు చెప్పఁబడును. కాలినయినుము సుత్తితోఁగొట్టఁబడియనేకముక్కలగును

శ్లో॥ అహంకారే చిదాభాసో భూతాత్మా సాక్షిభాసితః,
హన్యమానో గుణైః సత్వాదిభిర్బహువిధో భవేత్. 117

తా॥ అహంకారమందుఁజిదాభాసుఁడైన భూతాత్మ సాక్షిచేతఁబ్రకాశింపఁజేయఁబడినదై సత్వాదిగుణములచేతఁగొట్టఁబడి యనేకవిధములగును.

శ్లో॥ యజ్జన్మ యోనిలక్షాణాం భవేచ్చతురశీతిషు,
సోఽయం బహువిధో భావో లోహే దాత్రకుఠారవత్. 118

తా॥ ఎనుబదినాలుగు లక్షలయోనులందునే జన్మముకలుగునో యది యే బహువిధములయ్యె ననుటకు (దాత్పర్యము,(ఎట్లనిన) లోహమొకపుడు కొడవలిగాను. యింకొకపుఁడదియే గొడ్డలిగాను, యింకొకపుడది యే బాడిసగానగుట యెట్లుబహువిధ భావమోయట్లే? (బహువిధభావము భూతాత్మకు యగును.)

శ్లో॥ కులాలేన యథా చక్రం తథా మాయావినా గుణాః,
సత్వాదయః ప్రేరితాః స్యుస్తైశ్చ జన్మాన్యనేకధా. 119

తా॥ కుమ్మరివానిచేత జక్రము యెట్లుత్రిప్పబడునో యట్లుమాయావిచేత సత్వాదిగుణములు ప్రేరేపింపఁ బడునవగును. వాటివలన ననేకజన్మములు కలుగుచున్నవి.

శ్లో॥ లోహముద్గరఘాతేన నాగ్నేర్బాధస్తథా గుణైః,
భూతాత్మోపద్రవేణాస్య సాక్షిణో నాస్త్యుపద్రవః. 120

తా॥ సుత్తిదెబ్బవలనఁగాలినలోహమునకు బాధకలుగునుగాని, యగ్నికి బాధగలుగదు,అట్లేగుణములవలనఁభూతాత్మకుపద్రవముకలుగుటచేత సాక్షికేమియునుపద్రవముకలుగదు.

శ్లో॥ స్వైకదేహో నరకో భవేద్భూతాత్మనో మహాన్,
స్త్రీసంస్పర్శమాత్రాదిదోషాః పరిసిద్ధా ఏవ దేహినామ్. 121

తా॥ భూతాత్మకులకు దేహముగలుటయే గొప్పనరకము, దేహాభిమానులకు స్త్రీస్పర్శమువలనఁబుట్టుట, మొదలైన దోషములందఱెంగినవే.

శ్లో॥ దేహే దోషా యథా చిత్తే దోషాస్తద్వదనేకశః,
సంమోహాద్యాస్తామసాః స్యుస్తృష్ణాద్యా రాజసాః స్మృతాః

తా॥ దోషములు దేహమందుఁగలిగి నట్లేమనస్సునందును ననేక దోషములుకలవు. సంమోహము మొదలగునవి తామసగుణములు. తృష్ణాదులు రాజసములని చెప్పఁబడును.

శ్లో॥ భూతాత్మా తైః ప్రేరితశ్చ తైస్తైస్తామసరాజసైః,
కర్మభిర్బహుధా దేహానవాప్నోతి పునః పునః. 123

తా॥ ఆయా గుణములచేతఁ బ్రేరేపింపబడినవాఁడై భూతాత్మకర్మలుచేయుచు వాటిచేతననేకవిధముల దేహములనుమరలమరలఁబొందును

శ్లో॥ శ్రుత్వా సంసారిణం వాలఖిల్యా విస్మయమాయయుః,
సంసారస్య ప్రతీకారం పప్రచ్ఛుస్మునయః పునః. 124

తా॥ ఇట్లు సంసారి వృత్తాంతమునువిని వాలఖిల్యులాశ్చర్యము పొందిరి. సంసారమునకుఁబ్రతీకారమును యామునులు ప్రశ్నించిరి.

శ్లో॥ కేనోపాయేన భూతాత్మతా యేన చిదాత్మత్వం తు శిష్యతే,
తముపాయం గురో బ్రూహీత్యుక్తః సద్గురురుక్తవాన్॥ 125

తా॥ ఏదానిచేత భూతాత్మత్వముపోవునో, చిదాత్మత్వము మిగులునో యాయుపాయమునుగురూ! చెప్పుము; అనిప్రశ్నింపఁబడి గురుఁడు చెప్పెను.

శ్లో॥ నద్యామాద్యదికదృష్టాంతైః సంసారస్యాప్యనిష్టతాం,
మిథ్యాత్వం చ వినిశ్చిత్య పరిజ్ఞానాధికారితామ్॥ 126

తా॥ నదిలోనికెరటములు బుగ్గలుమొదలగు దృష్టాంతములతో సంసారమునకుఁగూడ నిస్సారాహిత్యము, మిథ్యాత్వమును నిశ్చయించి జ్ఞానమునకధికారి – యోగ్యుఁడగును.

శ్లో॥ యా వేదేనోదితా విద్యా సా భూతాత్మప్రతిక్రియా ,
తపో యోగః స్తుతిర్బోధశ్చోక్తం వేదే చతుష్టయమ్ ॥ 127

తా॥ వేదముచేతఁ జెప్పఁబడిన యేవిద్యకలదో యదిభూతాత్మత్వము నుబోఁగొట్టును. తపస్సు, యోగము, స్తుతి, జ్ఞానము, యీనాలుగు వేదమందుఁ జెప్పఁబడినవి. (భూతాత్మత్వమునకు (ప్రతిక్రియలు)

శ్లో॥ స్వాశ్రమోచితధర్మో యః స ఏవాస్య తపో భవేత్,
శాంతాః స్యుర్మోహతృష్ణాద్యాః తేన తామసరాజసాః॥ 128

తా॥ తా నేయాశ్రమ మందుండునో యాధర్మములు సరిగా నెరవేర్చుటయేతపస్సు. దానిచేత తృష్ణ—ఆశ, మోహము మొదలైన తామస రాజసగుణములు శాంతించును.

శ్లో॥ తచ్ఛాంతౌ సత్త్వవృద్ధిః స్యాత్సత్త్వే నైకాగ్రతాధియః,
తయాత్మతత్త్వానుభవ స్తతో ముక్తో న సంసరేత్॥ 129

తా॥ ఆగుణములు శాంచింతిన సత్వగుణమభి వృద్ధియగును. సత్వమువలన బుద్ధికేకాగ్రత కలుగును. ఆయేకాగ్రతవలన నాత్మ తత్వమనుభవమునకు వచ్చును. దానివలన ముక్తినొందును. సంసారమును బొందడు.

శ్లో॥ నిరింధనాగ్నివచ్చిత్తం శామ్యేద్యోగేన కారణే,
సంస్కారమాత్రశేషత్వాన్న ధీః సంసర్తు మర్హతి॥ 130

తా॥ కట్టెలులేనియగ్ని చల్లారునట్లు యోగముచేత చిత్తముకారణదేహమందు శాంతినొందును. సంస్కారమాత్రమే శేషించినందునబుద్ధి సంసారము చెందనేరదు.

శ్లో॥ తదానీం జీవచైతన్యం బ్రహ్మణ్యేకీ భవేద్యథా,
జలే జలం వహ్నిరగ్నౌ వ్యోమ్ని వ్యోమ స్థితం తథా॥ 131

తా॥ అప్పుడుజీవచైతన్యము బ్రహ్మమునందేకీభవించును. ఎట్లనఁగా నీటిలోనీరు, అగ్నిలోనగ్ని, ఆకాశమందాకాశము కలిసియున్నట్లు, (యేకీభవించునని.)

శ్లో॥ అద్వైతమనుభూ యాస్మిన్సమాధౌ వ్యుత్థితః పునః,
స్తువన్సర్వాత్మతాం తస్య బ్రహ్మణోఽనుస్మరేత్సదా॥ 132

తా॥ ఈసమాధియందు నద్వైతము ననుభవించి మరల లేచినవాఁడై యాబ్రహ్మమునకుఁగల సర్వాత్మత్వమును స్తుతించుచు సర్వదాస్మరించుచుండును.

శ్లో॥ కుత్సో మునిర్భృగుస్తోమైః త్వం బ్రహ్మేత్యాదినా తథా,
స్తువన్నపనుదేత్ ద్వైతవాసనాం చిరమాశ్రితామ్॥ 133

తా॥ కుత్సమునియెట్లు నీవుబ్రహ్మమవు (త్వంబ్రహ్మేత్యాదిగా] స్తుతించెనోయట్లు స్తుతించుచు ద్వైతవాస నను చాలకాలము నుండియున్న దానినిఁగూడ నణఁచును.

శ్లో॥ యోగాదద్వైత విజ్ఞానే వాసనాయాశ్చ సంక్షయే,
సంత్యజ్య జీవతాభ్రాంతింపరమాత్మత్వమాప్నుయాత్॥ 134

తా॥ యోగమువలన విజ్ఞానము కలుగఁగనే, వాసననశింపఁగనే, జీవుఁడనను భ్రాంతినివిడిచి పరమాత్మత్వమును బొందును.

శ్లో॥ సాభ్రాంతి స్తమసా జన్యా తమస్త్వాశ్రితమాత్మని ,
పరమాత్మత్వమానృత్య కల్పయేజ్జీవతాభ్రమమ్ ॥ 135

తా॥ ఆభ్రాంతి యజ్ఞానమువలనఁబుట్టినది. ఆయజ్ఞానమాత్మయందు నాశ్రయించియున్నది. అదిపరమాత్మ భావమును మూతవేసిజీవుండన్న భ్రమను గల్పించుచున్నది.

శ్లో॥ యదావరకమజ్ఞానమాత్మాన్మిన్ ప్రతిబింబతి ,
ఈశ్వరః ప్రతిబింబోఽసౌ సృష్ట్యాదీనాం ప్రవర్తకః ॥ 136

॥మూతవేసినదే యజ్ఞానమో దానియందాత్మ ప్రతిబింబించుచున్న ఆ ప్రతిబింబమీశ్వరుఁడు. ఆతఁడు సృష్టిస్థితిసంహారములుచేయును.

శ్లో॥ యదజ్ఞానం విక్రియతే భవత్యేష తమోగుణః,
దృశ్యమానం జగదిదం తమ ఏవాభవత్పురా॥ 137

తా॥ ఏయజ్ఞానము వికారమునొందుచున్నదో, యది తమోగుణము నఁబడుజగత్తు సృష్టికిఁబూర్వము యజ్ఞానస్వరూపమే.

శ్లో॥ ఈశేన ప్రేరితం తత్స్యాద్రజో జలతరంగవత్,
తమోఽపి ప్రేరితం తద్వత్సత్వమేవ గుణత్రయమ్॥ 138

తా॥ జలమందుఁ దరంగమువలె నారజోగుణము యీశ్వరునిచేఁ బ్రే

రేపింపఁబడినది. తమోగుణము నల్లే ప్రేరేపింపఁబడెను. సత్త్వగుణము నల్లే బేరేపింపఁబడెను. మూఁడుగుణములల్లో ప్రేరేపింపఁ బడెను.

శ్లో. సమష్టిరూపో౽హంకారః సత్త్వాత్సారః సముద్ధృతః.
చిద్బింబ ప్రతిబింబాభ్యాం యుక్తో౽సౌ చేతనో భవేత్॥ 139

తా॥ గుణసముదాయ రూపమహంకారము. అది సత్త్వగుణములోని సారము. అదిబింబ ప్రతిబింబములతోఁగూడి యది చేతన మగును.

శ్లో॥ ప్రతిదేహం వ్యష్టిరూప క్షేత్రజ్ఞత్వేన తిష్ఠతి,
సంకల్పో౽ధ్యవసాయశ్చ దేహే తత్సత్త్వసాధకః॥ 140

తా॥ ప్రతిదేహమందును ప్రత్యేకరూపముగానున్న క్షేత్రజ్ఞుఁడనంబడుచునుండును. సంకల్పము, కార్యనిశ్చయమును శరీరమందు సత్త్వము—బలమును గలిగించును.

శ్లో॥ హిరణ్యగర్భో వేదేషు సమష్టివ్యష్టిరూపధృక్,
గీయతే యః స సూత్రాత్మా ప్రజాపతిరిహోదితః. 141

తా॥ వేదములందు హిరణ్యగర్భుఁడు సమష్టివ్యష్టి స్వరూపము గలవాఁడని చెప్పఁబడెను. సూత్రాత్మ యెవరోయతఁడు ప్రజాపతియని చెప్పఁబడెను.

శ్లో॥ తస్య శ్రేష్ఠాస్త్రయో దేహాః సృష్ట్యంతస్థితిహేతవః,
బ్రహ్మా రుద్రో విష్ణురితి గుణత్రయసముద్గతాః. 142

తా॥ ఆ హిరణ్యగర్భునకు మూఁడు దేహములు శ్రేష్ఠములు; సృష్టి స్థితి సంహారములు చేయుటకుఁగలవు. ఆ మూఁడు బ్రహ్మ, రుద్రుఁడు, విష్ణువని సత్త్వరజస్తమోగుణములవలనఁ గలిగినవి.

శ్లో॥ యోఽయం యః సృజతి లోకే౽స్మిన్ బ్రహ్మా తత్రాభిమన్యతే,
సంహారకే రుద్రోయం విష్ణుః స్థిత్యభిమానవాన్. 143

తా॥ లోకములను యెవఁడు సృజించునో వానియందు బ్రహ్మ యభిమానించును. సంహారము నభిమానించువాఁడు రుద్రుఁడు. స్థితి [illegible] లోకములోని జీవులయం నాముగ్గు రభి [illegible]॥

శ్లో॥ ప్రజాపతి స్త్రిధా భూత్వా భూయోఽపి బహుధాఽభవత్.
వసురుద్రాదిత్య భేదైర్గిరినద్యాది భేదతః. 144

తా॥ ప్రజాపతి మూఁడురూపములను బొంది మరల ననేకరూపము లఁబొందెను. వసువులు, రుద్రులు, మొదలగురూపములను, కొండలు, నదులు, మొదలగువాటిరూపములను బొందెను,

శ్లో॥ ఆత్మన్యధ్యారోప ఏవం ప్రోక్తో మాయావినిర్మితః,
ఆత్మాధిష్ఠానరూపేణ ప్రవిష్టః సర్వవస్తుషు ॥ 145

తా॥ మాయవలన నాత్మయందుఁగలిగిన యధ్యారోపము (లేనిదా రోపించుట) యిట్లుచెప్పఁబడెను. సర్వవస్తువులందు నాత్మయధిష్ఠాన (ఆధార) రూపమైయున్నది.

శ్లో॥ ఇత్థం వివేచితశ్చాత్మా భూత్వాధిక్యేన పాలకః,
నాధిష్ఠానం వినా కించిదారోప్యం బాధ్యతే క్వచిత్ ॥ 146

తా॥ ఇట్లువివేకించినపుడు యాత్మమిక్కిలి పరిపాలించునదై ప్రకాశించును. అధిష్ఠానస్వరూపము తెలియనిది యారోప్యమెక్కడను బాధింపఁబడదు. (అధిష్ఠానము బ్రహ్మము. ఆరోప్యము జగత్తు.)

శ్లో॥ ఆరోపితస్య సర్వస్యాధిష్ఠానం తత్త్వమీక్షతే,
తస్మాదంతర్బహిశ్చాత్మా స్థితః సర్వేషు వస్తుషు ॥ 147

తా॥ అన్నియారోపములయొక్క యధిష్ఠానతత్త్వమును జూచుచుండును. కనుకలోపలను బయటనుఁగూడ సన్నివస్తువులందాత్మకలదు.

శ్లో॥ ప్రజాపతిర్వాలఖిల్యాన్మునీనేవ మబూబుధత్,
శాఖాయన్యః కథామేతాం రాజ్ఞే ప్రోవాచ ధీమతే ॥ 148

తా॥ ఇట్లు ప్రజాపతి వాలఖిల్యమునులకుఁ బోధించెను. ఈకథను శాఖాయన్యుఁడు బుద్ధిశాలియగు రాజునకుఁజెప్పెను.

శ్లో॥ వైరాగ్యం పరమాత్మాత్ర జీవాత్మా సాధనాని చ,
తపో యోగః స్తుతిర్బోధ ఇతి సర్వం వ్యవస్థితమ్ ॥ 149

తా॥ వైరాగ్యము, పరమాత్మ, జీవాత్మ సాధనములు, తపస్సు, యోగము, స్తుతి, జ్ఞానము యీసర్వము నిందు నిరూపింపఁబడెను.

శ్లో॥ శాకాయన్యాయ భగవాన్మైత్రోఽఖిలముపాచ హ,
తత్సర్వం మేఽనుగృహ్ణాతు విద్యాతీర్థ మహేశ్వరః ॥ 150

ఇతి శ్రీవిద్యారణ్య విరచితే అనుభూతిప్రకాశే మైత్రాయణీయ
శాఖావివరణో నామ దశమోఽధ్యాయః॥

భగవంతుఁడైన మైత్రుఁడు శాకాయన్యునికొఱకే సర్వమునుఁ
జెప్పెను. నేచేసిన యీగ్రంథమునంతటిని విద్యా
తీర్థమహేశ్వరుఁడను గ్రహించుఁగాక.

ఇట్లు శ్రీవిద్యారణ్య కృతానుభూతి ప్రకాశమున మైత్రాయణీయ శాఖావివరణమునకుఁ బంకుపల్లి – మల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదము పదియవ ప్రకరణము.

శాంతిః శాంతిః శాంతిః

ఓమ్ తత్సత్

అనుభూతి ప్రకాశము.

ఏకాదశోఽధ్యాయము.

శ్లో॥ యాజుష్యాం కఠశాఖాయాం విద్యాం యాం నచికేతసే,
యమః ప్రోవాచ తాం సర్వాం సంగ్రహేణ బ్రవీమ్యహమ్॥ 1

తా॥ యజుర్వేదోపనిషత్తగు కఠశాఖయందలివిద్య నెద్దానిని నచికేతునకు యముఁడుచెప్పెనో దానినంతను సంగ్రహముగాఁ జెప్పెదను.

శ్లో॥ నచికేతాః కుమారః సన్ స్వపిత్రా ప్రేషితో యమం,
గత్వా తం తోషయిత్వాఽఽత్మజ్ఞానం వరమయాచత॥ 2

తా॥ నచికేతనుఁడను పేరుగల ఋషిపుత్రుఁడు తండ్రిచేత యముని వద్దకుఁబంపఁబడి యముని ప్రార్థించి, యతనిని ప్రీతునింజేసి యాత్మజ్ఞానము దెల్పుమని కోరెను.

శ్లో॥ ప్రేతే మనుష్యే [illegible]
పారలౌకిక [illegible]

తా॥ మనుష్యుడు [illegible]
బోవును, పోవదు, అనిమతి [illegible]
మును జెప్పనము.

శ్లో॥ చార్వాకాదిమహా [illegible]
ముముక్షవో ముఖ్య [illegible]

తా॥ దేహమే యాత్మయను [illegible]
మున కాత్మ [illegible]
శిష్యుడు చెప్పగా గురువు [illegible]

శ్లో॥ [illegible]
[illegible]

తా॥ అదినరా [illegible]
సంశయించిరి. [illegible]
గా శిష్యుడు గురువు [illegible]
[illegible]
[illegible] యనిత్య [illegible]

శ్లో॥ [illegible]
[illegible]

తా॥ [illegible]
[illegible]
(కనుక) ఆత్మతత్వము [illegible]

శ్లో॥ [illegible]
[illegible]

తా॥ [illegible]
[illegible]
[illegible]

శ్లో॥ అపి వేద [illegible]

పిత్రియార్థిన స్త్వం తు నైవం మత్తో జ్ఞానం హితం భజ॥ 8

తా॥ అవివేకము వివేకమునని మార్గములు రెండు అందవివేకులు ప్రియమును గోరుదురు నీవట్టివాఁడవు కావు. హితమైనజ్ఞానమును నావలన బొందుము

శ్లో॥ మూఢాః మూఢా న సమా స్త్వయాత్యంత వివేకినా,
* మూఢ స్త్వీషద్వివేకీ సన్ స్వర్గమిచ్ఛతి నైహికమ్। 9

తా॥ మూఢులు నతిమూఢులు, యత్యంత వివేకివైన నీకు సాటికారు, కొంచెము వివేకము కలిగిమూఢుఁడు స్వర్గమునుఁ గోరును. ఇహ సుఖమునుగోరడు.

* "జ్యోతిష్టో స్వర్గకామోయజేత"యను ప్రామాణ్యముచేఁ జ్యోతిష్టోమాది యజ్ఞముల నాచరించి స్వర్గమునుఁ గోరువారు మరలజన్మింతురు కావునవీరు మూఢు లనంబడుదురు. ఇహసుఖములను గోరువారతి మూఢులు. అ- సు- శ-

*శ్లో॥ తద్గురుశ్చ తస్శిష్యౌ చ్యా అంధనీతాంధ వత్స్థితౌ,
ఆత్మతత్త్వానభిజ్ఞత్వా దవిద్యాభ్యంతరే స్థితౌ॥ 10

తా॥ (మూఢుఁడును) మూఢునిగురువును, యిద్దరును గ్రుడ్డివానిచేత నడిపింపఁబడు గ్రుడ్డివారివలె నుందురు. ఏమన నుభయులును నాత్మతత్త్వము నెఱుంగమిగనుక వారిద్దఱు నవిద్యలోమునిఁగి యున్నవారే.

* "అవిద్యాయా మంతరేవ ర్తమానాః, స్వయంధీరాః పండితంమన్యమానాః, దంద్రమ్యమాణాః పరియంతిమూఢాః, అంధేనైవ నీయమానా యథాఽంధాః॥ కఠ ౧-౨-౫.

* దీనియర్థముపై శ్లోకార్థమేయైనను గతియందలి భావములువేరు. దక్షిణోత్తరాయణముల సంచారములు, స్వర్గాదిలోకముల కేగిఁ మరల బునరావృత్తినొందుటగాఁగలవి గ్రుడ్డివాఁడు గ్రుడ్డివానిని నడపించు రీతి గనుండునని భావము. ఆత్మజ్ఞానముండుట మార్గమునుఁ జూపెట్టుదీప కళికవంటిది. ఇదియుఁగ్రుడ్డివాని కుపకరింపదు. నేత్రములు కలవారలకే యుపయోగము. అనఁగాఁజ్ఞాని నేత్రములున్న వాఁడనియు, సజ్ఞాని గ్రుడ్డి వాఁడనియు వ్యంగ్యార్థము.

శ్లో॥ అతిమూఢో ధనార్థీ సన్ బ్రహ్మహత్యాదికాన్యపి,
* కరోతి పరలోకస్తు న తస్య ప్రతిభాసతే ॥

తా॥ అతి మూఢుఁడు ధనమును గోరుచు బ్రహ్మహత్యాది మహా పాపములుజేయును. వానికిఁ బరలోకము గోచరింపదు.

* "నసాంపరాయః ప్రతిభాతిబాలం,
ప్రమాద్యంతం విత్తమోహేన మూఢమ్ ।
అయంలోకోనాస్తి పరఇతిమానీ,
పునఃపునర్వశమాపద్యతే మే ॥" కఠ. ౧ - ౨ -

తా॥ ఇదియుంబై శ్లోకార్థమే. కాక, మూఢునకుఁ బరలోకముగోచరింపదనుటలో విశేషార్థముండకపోదు. పరలోకమున్నదనువాఁడు [illegible] మున్నవాఁడేగదా! పరలోకమున్నదని యంగీకరించియు నమ్మనివాఁడును, అసలే లేదనువాఁడును మూఢాతిమూఢులనంబడుదురు. నీదుఁగల "సాంపరాయశబ్దార్థమును బోధించినబాగుండును." "సమ్యక్ పరేకాలే ఈయత ఇతిసంపరాయః" అనివ్యుత్పత్తి. మరణానంతరము పొందునది సాంపరాయము. మరణానంతరమాత్మాది [illegible] పొందు ఎచ్చటనుండును? ఏమిచేయును? గతియెట్టిది? అనుప్రశ్నపరంపర రాకమానవు. ఇయ్యవిఆస్తికుఁడే విచారించును. నాస్తికుఁడు విచారింపఁడు విచారించువేళఁ దొలుతసాంపరాయ శబ్దార్థమును చెప్పిన [illegible] ముగా నాత్మజ్ఞానమునకు వలయుసాధన [illegible] యుఁగలఁడు. ఇది విశేష్యము.

శ్లో॥ చార్వాకైః కర్మిభిశ్చాత్మా శ్రవణాయాపి నాస్తిభిః,
ముముక్షవోఽపి బహవః శృణ్వన్తోఽపి న జానతే॥

తా॥ చార్వాకులకును, కర్మవంతులకు నాత్మవినుటకు శక్యము కాదు. మోక్షేచ్ఛకలవారనేకమంది వినుచున్నప్పటికిని దెలియలేరు.

శ్లో॥ హవిర్భుజాం హి దేవానామప్రియం మర్త్యవేదనం,
మర్త్యాస్తత్వం న జానంతి విఘ్నైర్దేవకృతైర్హతాః,

తా॥ మనుష్యులు జ్ఞానమును దెలిసికొనుట హవిర్భోక్తలగు దేవతలకు నిష్టములేదు. దేవతలుచేసిన విఘ్నములచేత హింసింపబడి మనుష

లు తత్వము తెలియఁజాలరు.

శ్లో॥ ఆచార్యశిష్యయోర్దోషాణ్ దేవా ఉత్పాదయంతి హి,
వాగ్దోషాద్బుద్ధిదోషాద్వా వక్తుం శక్నోతి నో గురుః॥ 14

తా॥ ఆచార్యునందు, శిష్యునందుఁ దప్పులను దేవతలు గలిగించుచుందురు. వాక్కుయొక్క దోషమువలనఁబుద్ధియందున్న దోషమువలనఁగాని గురువు విద్యనుచెప్పజాలఁడు.

శ్లో॥ అవిశ్వాసాత్కుతర్కాద్వా శిష్యో బోద్ధుం న శక్నుయాత్,
ఈశ్వరానుగ్రహాద్దేవా విహంతుం శక్నువంతి నో, 15

తా॥ నమ్మకములేనందునఁగాని, కుతర్కమువలనఁగాని శిష్యుఁడు తెలిసికొనఁజాలడు. ఈశ్వరానుగ్రహముకలిగిన, దేవతలు (గురువునుగాని, శిష్యునిగాని) చెఱుపఁజాలరు. (ఈశ్వరానుగ్రహము కలవానికి జ్ఞానముదయించునని తా॥)

శ్లో॥ సహనావిత్యాదిశాంతి జపేనేశ ప్రసాదతః,
నిర్విఘ్నా గురుశిష్యా స్తుస్తాదృశౌ దుర్లభౌ ఖలు. 16

తా॥ సహనావవతు యిత్యాదిమంత్ర జపమువలనను, యీశ్వరానుగ్రహమువలనను గురుశిష్యులిద్దఱును విఘ్నములచేతబాధింపఁబడరు.అట్టి గురు శిష్యులు సంభవించుట దుర్లభము.

శ్లో॥ శబ్దార్థజ్ఞః స్వాత్మతత్వానుభవీ చ గురుర్ద్విధా,
ఆద్యో నరో న తు బ్రహ్మ నరత్వభ్రాంత్యనాశనాత్. 17

తా॥ శబ్దార్థమును దెలిసినవాఁడొక విధమైనగురువు. ఆత్మతత్వానుభవముకలవాఁడొక విధమైన గురువునని రెండువిధములగు గురువులు మొదటి వాఁడునరుఁడు బ్రహ్మము కానేరఁడు. ఏమనిన నతనికి నరుఁడనను భ్రాంతిపోలేదు కనుక.

శ్లో॥ తేనోక్తే సంశయా ఏవ స్యుర్వాచాం బహుయోజనాత్,
బ్రహ్మానానుభవీ తేన బ్రహ్మ ప్రోక్తం విబుధ్యతే. 18

తా॥ అతఁడుచెప్పినపుడు మాటలయన్వయమనేకరీతుల నుండుటంబట్టి సంశయములేకలుగును. అనుభవముకల గురువుబ్రహ్మమేయగును. అతఁడు బ్రహ్మమునుఁ జెప్పినబోధపడును. (సంశయములుండవని తా॥

శ్లో॥ కుతర్కాన్నశ్యతే విద్యా తార్కికో న గురుస్తతః,
ఆగమే చానుభూతౌ చ కుశలోఽత్ర గురుర్భవేత్. 19

తా॥ కుతర్కమువలన విద్యనశించును. కనుకఁ దర్కించువాఁడు గురువుకానేరఁడు శాస్త్రమందు ననుభవమందును కుశలుఁడైనవాఁడు గురువగును.

శ్లో॥ శిష్యో బహిర్ముఖో న స్యాదధ్యాత్మం యోగమాచరన్,
దుర్దర్శత్వాదిసంయుక్త మప్యాత్మానం ప్రపశ్యతి. 20

తా॥ ఆత్మవిషయమైన యోగము నభ్యసించు శిష్యుఁడు బహిర్ముఖుఁడుకారాదు. (అట్లులైననే) చూడశక్యము కాకపోవుట మొదలగు ధర్మములుగలదైనను యాత్మను దర్శించఁగలఁడు.

శ్లో॥ బాహ్యేంద్రియైర్న దృశ్యోఽయం గూఢస్థాన ప్రవేశతః,
పంచకోశగుహాంతస్థో గహ్వరే తమసి స్థితః ॥ 21

తా॥ గూఢమైన స్థానమందుండుటచేత బాహ్యేంద్రియములచేఁజూడబడదు. ఆత్మ పంచకోశములలోని గుహాలోను, గాఢమైన చీఁకటిలో నున్నది. (చీఁకటియనఁగా నజ్ఞానము)

శ్లో॥ యోగేనాంతర్ముఖా బుద్ధిస్తమో నాశయతే తతః
దేవం జ్ఞాత్వా హర్షశోకౌ త్యజేత్తద్యోగ్యతాస్తి తే॥ 22

తా॥ యోగముచేత నంతర్ముఖమైనబుద్ధి యాచీఁకటిని హరించును. కనుక దేవునిఁదెలిసి హర్షశోకముల విడువుము. నీకాయోగ్యత కలదు.

శ్లో॥ యోగ్యోఽహం చేత్తర్హి తత్త్వం రహస్యం యత్త్వమీక్షసే
తద్బ్రూహి సర్వసంసార గుణాతీతం విముక్తయే ॥ 23

తా॥ నేనుయోగ్యుఁడనైతినేని రహస్యమైన యేతత్త్వమును నీవు చూచుచున్నారో సర్వసంసార గుణాతీతమైనదానిని ముక్తికొఱకు నాకుఁ జెప్పుఁడు.

శ్లో॥ ధర్మాధర్మౌ కార్యహేతూ తథా భూతభవిష్యతీ,
అన్యచ్చ సర్వం నో యత్ర తదేవాపేక్షితం మమ॥ 24

తా॥ ధర్మము, అధర్మము, కార్యకారణములు, భూతభవిష్యత్తులు నింక నితరములన్నియు నెచటలేవో యదినాకుఁ గావలసినది,

శ్లో॥ సర్వవేదేషు యద్వేద్యం తపాంసి యదవాప్తయే,
బ్రహ్మచర్యం చ తద్వస్తు ప్రణవేనాభిధీయతే, 25

తా॥ అన్ని వేదములందేది తెలియవలసిన వస్తువో, దేనిని బొందుటకుఁ దపస్సులు కలవో, బ్రహ్మచర్యము దేనినిమిత్తమో యా వస్తువు 'ఓంకారము' చేతఁజెప్పఁబడుచున్నది.

శ్లో॥ ప్రణవో వాచకస్తస్య స్యాత్ప్రతీకముపాస్తయే.
తేనబోద్ధుర్భవేన్ముక్తిర్బ్రహ్మలోకోఽప్యుపాసితుః. 26

తా॥ ఆత్మనుఁజెప్పు ప్రణవము దాని నుపాసించుటకు నాధారము, దానితో నాత్మను దెలిసికొన్నవానికి ముక్తి కలదు. ఉపాసనఁజేయు వానికి బ్రహ్మ లోకముగూడఁగలదు.

శ్లో॥ న జాయతే న మ్రియతే ప్రణవార్థశ్చిదాత్మకః,
పురాణో సావజత్వేన నిత్యః స్యాదమృతత్వతః. 27

తా॥ ప్రణవముయొక్క యర్థము చిదాత్మ. అది చావులేనిది. పుట్టువు లేనిది. పురాతనము. జన్మ లేనిదగుటచేతను మరణము లేనిదగుటచేతను నిత్యము.

శ్లో॥ కారణం నాస్య కార్యం వా దేహఘాతేఽపి నో హతిః,
దేహో దేహాంతరం హంతి న చిద్ధంతి న హన్యతే. 28

తా॥ ఆత్మకొక కారణములేదు. ఒక కార్యములేదు. దేహమునకుఁ దెబ్బతగిలినను యాత్మకుఁదెబ్బ తగులదు ఒక దేహమింకొక దేహమును జంపుచున్నది. చిదాత్మ చంపదు. చంపఁబడదు.

శ్లో॥ శ్యామాకాదేరణో రేషోఽణీయాంస్తత్రాణుకల్పనాత్,
మహీయాన్మహతః ఖాదేస్తత్రాకాశాదికల్పనాత్ ॥ 29

తా॥ చిన్నదైనచామగింజకంటెను యాత్మచిన్నది. ఏలాగనిన దానియందేయణువులన్నియుఁ గల్పింపఁబడినందున, పెద్దదైన యాకాశాదులకంటెను పెద్దది. అందేయాకాశాదులు కల్పింపఁబడినందున.

శ్లో॥ స్థితో జంతో ర్హృద్గుహాయాం తం నిష్కామస్తు పశ్యతి ,
ఇంద్రియాణాం ప్రసన్నత్వాద్వీతశోకస్తదా భవేత్ ॥ 30

తా॥ జంతువుల హృదయగోళమందాత్మయున్నది. నిష్కాముండు - కోరికలులేనివాండు దానిం జూచును. అప్పుడింద్రియములు శాంతముగా నుండుటవలన శోకములు విడిచియుండును.

శ్లో॥ అంతర్ముఖోఽహం పశ్యామి మత్తోఽన్యో బాహ్యధీః పుమాన్
జ్ఞాతుమర్హతి కో వా తం విరుద్ధాత్మత్వభాసినమ్ ॥ 31

తా॥ అంతర్ముఖుండనైన నేనుచూచుచున్నాను. నాకంటె నితరుండు బాహ్యదృష్టికలవాండెవండు యాత్మవిరుద్ధముగాం గనంబడుచున్నంబా యాత్మను చూడగలండు? (మునుముందు విరుద్ధధర్మములను వర్ణించును)

శ్లో॥ దూరం గచ్ఛేదిహాసీనః శయానో యాతి సర్వతః,
సమదో విమదశ్చాఽతో దుర్లక్ష్యో హ్యవివేకిభిః ॥ 32

తా॥ ఇక్కడ నేయుండి దూరమునడుచును. ఇక్కడ నేశయనించి సర్వత్రసంచరించును. మదముకలవాండు. మదములేనివాండును. కనుక నవివేకులచేతం జూడశక్యముకాడు.

శ్లో॥ వనే ధ్యాతుం సమాసీనో దేహం సంకల్ప్య మానసం,
తేనైవ నగరం గత్వా కరోతి క్రయవిక్రయౌ ॥ 33

తా॥ అడవిలోనికి ధ్యానముచేయుటకుంబోయికూర్చొని మానసిక దేహమునుసంకల్పించుకొని, యామానసికదేహముతోనే పట్టణమునకుం బోయి క్రియవిక్రియములుచేయును.

శ్లో॥ శయానో మంచకేఽన్యేషు విలీనేషు నిరాకృతిః,
ఆకాశవత్సర్వగతః ఏకః సుప్తోవతిష్ఠతే ॥ 34

తా॥ మంచముపైంబరున్నవాండై కన్నులుమూంతలుపడంగా నాకారములేనివాండై, యాకాశమువలె సర్వగతుండయి యొక్కండే నిద్రించుచునుండును.

శ్లో॥ ధనవిద్యాదిభిర్మత్తః పాండిత్యం సదసి బ్రువన్,
వైరాగ్యనటనే నా సౌ లక్ష్యతే మదహీనవత్ ॥ 35

తా॥ ధనము, విద్య, మొదలైనవాటితో మదించి సభలోంబాండిత్యమును పలుకుచు, లేనివైరాగ్యమును పైకినటించుచుంగర్వము లేనివానివలెంగనంబడును,

శ్లో॥ ఏవం విరుద్ధధర్మత్వాత్ స భావః కోఽస్య వాస్తవః
ఇతి జ్ఞాతుమశక్యత్వా దంతర్దృష్ట్యైవనిరీక్షతామ్॥ 36

తా॥ ఇట్టివిరుద్ధధర్మములు కలవాఁడగుటవలన నాయీభావములలో నేదివాస్తవమో తెలిసికొనుట యశక్యమైనందున నంతర్దృష్టితో నిట్లు చూడనగును.

శ్లో॥ అశరీరం శరీరేష్వనవస్థే ష్వవస్థితం,
సర్వగం బహుభావాధిష్ఠానం మత్వా న శోచతి॥ 37

తా॥ శరీరములేనివాఁడై స్థిరములుగాని యీశరీరములందున్నవాఁడు సర్వవ్యాపి. అనేకభావముల కధిష్ఠానము — ఆధారము; అని యెఱింగినచోఁ దుఃఖముండదు.

శ్లో॥ నాయమాత్మా బహోః పాఠాద్బహుశ్రుత్యా చ మేధయా
లభ్యో బహిర్ముఖస్యాస్య నేశ్వరానుగ్రహో యతః॥ 38

తా॥ బహుళముగాఁ జదువుకొన్నప్పటికిని, బహుళముగావినినప్పటికిని, మిగులబుద్ధిగలవాఁడైనప్పటికిని బహిర్ముఖునకాత్మ లభింపదు. ఈశ్వరానుగ్రహ మతని యందుండదుగనుక (అంతర్ముఖునందే యీశ్వరానుగ్రహము కలుగును)

శ్లో॥ యమంతర్ముఖమీశోఽనుగృహ్ణాతే తేన లభ్యతే,
తస్యేశః స్వాత్మనో రూపం భాసయత్యఖిలం స్ఫుటమ్॥ 39

తా॥ ఏ యంతర్ముఖుని యీశ్వరుఁడనుగ్రహించునో యతనికాత్మ లభియించును. ఆయీశ్వరాత్మ యొక్క రూపము సర్వమును స్పష్టముగాఁ బ్రకాశింపఁజేయును.

శ్లో॥ పాపం క్రోధమనైకాగ్ర్యం యోగసిద్ధించ నైతి యః,
తమీశ్వరోఽనుగృహ్ణాతి సజ్ఞానేనైన మాప్నుయాత్॥ 46

తా॥ పాపము, క్రోధము, చంచలచిత్తము, అణిమాదియోగ సిద్ధులనెవని కిష్టములుకావో యట్టివాని నీశ్వరుఁ డనుగ్రహించును. అతఁడు జ్ఞానముచేత నాత్మను బొందును.

శ్లో॥ బ్రాహ్మణాది జగన్మత్త్వా సహితం యస్సంహరేత్,

సోయముగ్రః కథం బోద్ధుం శక్యస్స్యాన్నియతిం వినా॥ 41

*తా॥ బ్రాహ్మణాది (చాతుర్వర్ణ్యములతోఁగూడినసి) జగత్తును మృత్యువ్యాప్తితోఁగూడినదాని నెవఁడు సంహరించెనో యతఁడుగ్రుఁడు ఎట్లు తెలిసికొనశక్యము కాఁగలదు? అట్టికర్మఫలముండిననే తప్ప. (శక్యము కాదని యన్వయము)

ఈశ్లోకమునందలిభావము ననుసరించి చూచినను, లోకములోని *సామాన్యవాడుకల ననుసరించి చూచినను సంహారకర్త యీశ్వరుఁడ (శివుఁడు) ని తెలియఁగలదు. కేవలము తామసగుణ మీశ్వరునియందారోపించుట యజ్ఞానవృక్ష పుష్పములనక తప్పదు. కారణమేమన;— ఏపురాణమును చూచినను ఈశ్వరుఁడు తామసగుణప్రధానులను, తామసగుణప్రకృతియగు జగత్తును సంహరించినట్లుఁ దెలియఁగలదు. శివుఁడు తామస గుణప్రధానుఁడే యైనచో నతని విభూతిలీలలు తామసవంతములే యైనవా? అట్లు గోచరించుటలేదు. సత్త్వగుణ ప్రధానములై, ముక్తినిలయములై, ఆత్మానంద ప్రదములై యొప్పుచున్నయవి. కేవలము, సత్త్వగుణప్రధానుఁడైన విష్ణువు, దుష్టసంహారమున సత్త్వగుణమునే ప్రదర్శించి శత్రువుల సంహరించెనా? లేదు. తామసగుణముచేతనే దుష్టులను దునిమెను. ఇట్టి సందర్భములను విచారింపకఁ దామసగుణమును యీశ్వరునియందారోపించుట పాక్షికత్వము కాదా – ఉగ్రశబ్దమందలి యర్థమును విచారించునప్పుఁడీ భావములను మదినిడుకొని తామసులను, తామస జగత్తును తామసగుణముతోఁ దునిమినందున నుగ్రుఁడయ్యెనని యర్థమును చెప్పినసరిపోవును. శత్రుసంహారమునం దుగ్రుఁడు కానివాఁ డెవ్వఁడు? ఉగ్రతయేలేనిచో నిట్టిశత్రువులనెట్లు సంహరించును? కావునఁ బూర్వాపరముల నాలోచించుట న్యాయము. వేదాంతవిచారదూరులైన భోగలాలసుల సంహరించుననియు, లేక తామసేంద్రియముల సంహరించుననియు నర్థముఁ జెప్పుకొనవలయును. అ. సు. శ.

శ్లో॥ కో బోద్ధా కశ్చ బోద్ధవ్య ఇతి చేత్తావుభౌ శృణు,
బుద్ధిప్రవిష్టౌ జీవేశౌ బోద్ధృబోద్ధవ్యతాం గతౌ ॥ 42

తా॥ తెలిసికొనువాఁ డెవఁడు? తెలియఁదగిన వాఁ డెవఁడు? అని యడిగితివేని కేశవా! వారిద్దరిని వినుము. బుద్ధిలోఁ బ్రవేశించిన జీవుఁడు తెలిసికొనువాఁడు, బుద్ధిలోఁ బ్రవేశించిన యీశ్వరుఁడు తెలిసికొనఁదగినవాఁడు.

శ్లో॥ అవచ్ఛిన్నో భవేజ్జీవోఽనవచ్ఛిన్నో మహేశ్వరః,
రథస్థాపిహా చ గంతవ్యదేశో యద్వదుభౌ తథా॥ 43

తా॥ (ఒకకొలతకుఁ దొరకుట యవచ్ఛేదము) పరిమితుఁడుజీవుఁడగు ను. అపరిమితుఁడు ఈశ్వరుఁడగును. (దృష్టాంతము) రథము మీఁదఁగూర్చున్నవాఁడు; (జీవుఁడు రథమునాది; నేనుబోవుచున్నాను; అను సహ.. కారమున్నందున) రథమునడచుస్థలము. [ఈశ్వరస్థానీయము)

శ్లో॥ జీవం తం రథినం విద్ధి శరీరం రథమేవ తు,
జీవోపాధిమహంకారం సారథిం ప్రగ్రహం మనః॥ 44

తా॥ జీవుఁడురథమున కధికారి. శరీరమురథము జీవునకుపాధియైన యహంకారము సారథి. మనస్సు కళ్ళెము.

శ్లో॥ ఇంద్రియాణి హయాన్విద్ధి విషయా గమ్యభూమయః,
సారథ్యధీనాః సర్వత్ర రథినః సదసద్గతిః ॥ 45

తా॥ ఇంద్రియములను గుఱ్ఱములుగాఁ దెలియవలెను. శబ్దాదివిషయములు నడువవలసిన స్థలములు. ఇవిసర్వత్రసారథి కధీనములైయుండును. నడకలోమంచికలిగినను, చెడుగువచ్చిననురథమువిూఁదనున్నవానిసె

శ్లో॥ కర్తా సారథిరక్షాణి నియమ్య మనసా క్రమాత్,
గచ్ఛన్నంతర్ముఖో మార్గపారం విష్ణుపదం వ్రజేత్॥ 46

తా॥ కర్తయైనసారథి (అహంకారము) మనసుతోఁగూడ నింద్రియములనుక్రమముగా వశపఱచుకొని యంతర్ముఖుఁడై నడచుచు మార్గముయొక్క చివర (అనఁగాఁగమ్యస్థానము] యగు విష్ణుస్థానమునుబొందును

శ్లో॥ ఇంద్రియాదిర్విష్ణు తత్త్వపర్యంతో హ్యాంతరక్రమః,
ఇంద్రియేభ్యో భౌతికేభ్యో భూతేష్వాంతరతా స్థితా॥ 47

తా॥ (అంతర్ముఖుఁడై యని క్రమముగాననుటచే యాంతరత్వమునుక్రమమును యింకవివరించు చున్నాఁడు) ఇంద్రియములు. విషయములు, కర్త, మనస్సు, విష్ణువు, యివియాంతర తత్త్వములక్రమము. భూతములవలనఁగలిగిన యింద్రియములకంటే భూతముల యందాంతరత్వముకలదు. (దీనినింకను ముందుశ్లోకములో వివరించును.)

శ్లో॥ తద్బాహ్యేభ్యః సూక్ష్మభూతకార్యత్వాన్మన ఆంతరం,

తతోఽతిసూక్ష్మకార్యత్వాత్కర్తృత్వోపాధిరాంతరః॥ 48

తా॥ ఆభూతములకంటెను సూక్ష్మభూతములు కలవు. సూక్ష్మభూతములన్నిటివలనఁ బుట్టినది మనస్సు. సూక్ష్మభూతములకంటె నతిసూక్ష్మమైనది యహంకారము. అది కర్తయొక్కయుపాధి అదియు నాంతరము--(లోపలనున్న పదార్థము]

శ్లో॥ సమష్టికర్తృతోపాధిరాంతరో వ్యష్టికర్తతః,
సమష్ట్యాఖ్య మహత్తత్వా త్తద్ధేత్వవ్యక్తమాంతరమ్। 49

తా॥ వ్యష్టి- (ప్రత్యేకము) కర్తృత్వము కన్నసమష్టి (మొత్తము) యొక్కకర్తృత్వోపాధి ఆంతరము. సమష్టికర్తృత్వోపాధికి మహత్తత్వమని పేరు. మహత్తత్వముకంటెఁ దానిహేతువైన యవ్యక్తము ఆంతరము. (దీనివలనఁగమనింపవలసిన విషయమింకొకటి కలదు. దానిదానిహేతువులు దానిదానికంటె నాంతరములని అనఁగాఁగారణము కార్యముకంటె నాంతరమనిముఖ్యతా॥ ఆంతరము--దానిలో నిమిడియున్నది)

శ్లో॥ మాయాఖ్యావ్యక్తతోఽప్యస్యాధారః పురుష ఆంతరః,
పురుషాన్నాపరం కించిత్సర్వం తేనైన పూరితమ్॥ 50

తా॥ అవ్యక్తమునకుఁబేరుమాయయని మాయకాధారమైన పురుషుఁడు మాయకన్న నాంతరుఁడు పురుషునితప్పవేఱు మఱియొకటి లేదు. అంతయుఁబురుషునిలో నిండియున్నది.

శ్లో॥ సద్రూపః పురుష స్తస్య సత్వేనాస్యత్ర పూరణాత్,
అస్తీతి నిఖిలం భాతిపూరకః పురుషో మతః॥ 51

తా॥ పురుషుఁడు సద్రూపుఁడు. సత్వరూపముగాను సకలమునన్ని వస్తువుల నిండియున్నందున అస్తి-[కలదు) యని యన్నియుఁ బ్రకాశించుచున్నవి. పూరించుచున్నందునఁ బురుషుఁడనఁబడును.

శ్లో॥ వస్తుతత్త్వ విచారాంతః పురుషేఽస్మిన్సమాప్యతే,
గంతవ్యతత్త్వ సీమత్వాద్ధి గచ్ఛతి తం క్రమాత్॥ 52

తా॥ వస్తుతత్త్వముయొక్క విచారము ఆపురుషునిలో సమాప్తియగుచున్నది. (ఏమనిన) గమనించవలసిన తత్త్వమునకు హద్దైనందున రథికుఁడు క్రమముగా దానింజేరుచున్నాఁడు.

శ్లో॥ రథినో వాస్తవం రూపం పూర్ణత్వం తదబోధతః,
అవచ్ఛిన్నత్వమేతచ్చ తద్బోధేన నివర్తతే॥ 53

తా॥ రథికునకు వాస్తవరూపము పూర్ణత్వము. అది తెలియకుండుటచే పరిమితత్వము (కనఁబడుచున్నది) ఆ పరిమితభావము దానిపూర్ణభావము తెలియఁగానే నివర్తించును.

శ్లో॥ ఆత్మా సర్వేషు దేహేషు భ్రాంత్యా గూఢో న భాసతే,
ఏకాగ్రయా సూక్ష్మయైతం పశ్యేత్తాచ్ఛీల్య వాన్ధియా॥ 54

తా॥ అన్ని దేహములందును యాత్మ భ్రాంతిచేత మూఁతవడినందునఁ బ్రకాశింపకున్నది. సూక్ష్మమైన యేకాగ్రబుద్ధితో నాస్వభావము కలవాఁడు— (తెలిసికొందునుగాకయని తలఁచువాఁడు) చూచును.

శ్లో॥ ధియస్తథాత్వం యోగాత్స్యాద్యోగో భూమిచతుష్కవాన్. 55
వాగ్ధీకర్తృ సమష్టీనాం నిరోధాద్భూమయోఽభవన్॥

తా॥ బుద్ధికేకాగ్రత యోగమువలనఁగలుగును. యోగము నాలుగు భూములు— (భాగములు] కలది. వాక్కు, బుద్ధి, కర్త, వీటిమొత్తమును నిరోధించుటవలన భూములు యేర్పడినవి.

శ్లో॥ వాగాదికం బాహ్యమక్షం నిరుంధన్ శేషయేన్మనః,
మనో నిరుంధన్కర్తారం శేషయేద్వ్యష్టి రూపిణమ్॥ 56

తా॥ బాహ్యములగు వాగాదీంద్రియముల నిరోధించుటవలన మనస్సును మిగిల్చినవాఁడగును. మనస్సును నిరోధించుటతోఁడనే వ్యష్టి రూపుఁడగు కర్త మిగులును.

శ్లో॥ సవికల్పక మేతచ్చ నిరుంధన్నిర్వికల్పకమ్,
అస్మీత్యేతన్మాతృరూపం మహాంతమవశేషయేత్॥ 57

తా॥ ఇది సవికల్పకము. దీనిని నిరోధించిన నిర్వికల్పకము. అస్మి— అగుచున్నాను; అనునది ప్రమాతరూపము. అది మహత్త్వము. సవికల్పకమును నిరోధించఁగానే మహత్త్వము మిగులును.

శ్లో॥ తమప్యంతే నిరుంధ్యాథ శాంతాత్మా శిష్యతే స్వయమ్,
క్షురధారేవ విషమో యోగో మందమతేరయమ్॥ 58

తా॥ మహత్తునుఁగూడ నిరోధించిన శాంతమైన యాత్మగా నంతఁ దాను నిలుచును. (ఇట్టిది యోగము.) ఈ యోగము కత్తిదారువలె మంగలికత్తి పదునువలె మందమతికి విషమమైనది.

శ్లో॥ క్షురోఽతితీక్ష్ణో దేహఘ్నో న లగ్నశ్చేద్వ్యపేతనో,
సమాహితం మనోఽప్యేవం నిద్రాం కుర్యాద్బహిర్వ్రజేత్. 59

తా॥ కత్తిఁగట్టిగా నొక్కినచో శరీరము తెగును. నొక్కకుండెనా వెండ్రుకలు తెగవు. సమాధినొందిన మనస్సు నట్టిదే. (గాఢముగా) నిరోధించిన నిద్రనొందును. నిరోధించకుండిన బయట సంచరించును. (ఈ రెంటిఁటి మధ్య నిరోధించుటయే నేర్పు.)

శ్లో॥ కౌశలం యోగినోఽపేక్ష్యం నాపితస్య యథా క్షురే,
నివార్య లయవిక్షేపౌ సమాదధ్యాత్పరాత్మని. 60

తా॥ మంగలివానికిం గత్తియందు నేర్పువంటి కౌశలమును యోగి సంపాదించవలెను. లయమును—నిద్రను, విక్షేపము—జాగ్రత్తను, నివారించి పరమాత్మయందు మనస్సును నిల్పవలెను.

శ్లో॥ శబ్దస్పర్శాదిహీనాత్మా సౌక్ష్మ్యాత్సూక్ష్మధియేక్ష్యతే,
ఖం వాయ్వగ్నిజలోర్వీణాం స్థౌల్యం శబ్దాదిమత్త్వతః॥ 61

తా॥ అతి సూక్ష్మమగు బుద్ధితో శబ్దస్పర్శాది శూన్యమైన యాత్మ చూడఁబడును. శబ్దాదులు కలసినందున నాకాశాది పంచభూతములు స్థూలములగు చున్నవి.

శ్లో॥ శబ్దస్పర్శౌ రూపరసౌ గంధో భూతగుణా ఇమే,
ఏకద్విత్రిచతుః పంచగుణా వ్యోమాదయః క్రమాత్॥ 62

తా॥ శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము, పంచభూత గుణములు. ఒకగుణము, రెండుగుణములు, మూఁడుగుణములు, నాలుగు ణములు, అయిదుగుణములునుగా వరుసనాకాశాదులగు నైదుభూతములందు గుణములుకలవు. [ఆకాశమందు శబ్దమొక్కటి వాయువునందు శబ్దస్పర్శములు; అగ్నియందు శబ్దస్పర్శరూపములు; ఇత్యాదిగా నెఱుంగ నగును)

శ్లో॥ గుణాధిక్యే స్థౌల్యవృద్ధిః సౌక్ష్మ్యవృద్ధిర్గుణక్షయాత్,
నిర్గుణం చాతిసూక్ష్మత్వాదతి సూక్ష్మధియేక్ష్యతే॥ 63

తా॥ గుణము లెక్కువైన కొలఁది స్థూలభావ మెక్కుడగును. గుణములు తగ్గుచున్న కొలఁది సూక్ష్మభావ మధికమగును. నిర్గుణవస్తువతి సూక్ష్మముకనుక నతిసూక్ష్మ బుద్ధితోఁ జూచును. (యోగికర్త)

శ్లో॥ విద్యాయోగౌ యమేనోక్తౌ వైరాగ్యం సచికేతసః,
స్వత ఏవాస్త్యుపాఖ్యానం నాచికేతమిదం శుభమ్॥ 64

తా॥ (ఇట్లు) విద్యయు, యోగమును యమునిచేఁ జెప్పఁబడెను. నచికేతునకు వైరాగ్యము స్వయముగానే యున్నది. నచికేతోపాఖ్యానమిది శుభమైనది.

శ్లో॥ ఏతదేవాతిసంస్పష్టం పునశ్చాత్ర ప్రపంచ్యతే,
శ్రూయతాం నచికేతోఽత్ర విద్యాయాః ప్రతిబంధకమ్॥ 65

తా॥ ఈ విషయము స్పష్టముగా మరల విస్తరింపఁ బడును. ఓనచికేతుఁడా! విద్యకాటంకము వినుము,

శ్లో॥ ఇంద్రియాణి బహిర్ద్రష్టుం ససృజే పరమేశ్వరః,
అతస్తైః ప్రత్యగాత్మానం న కశ్చిదపి వీక్షతే॥ 66

తా॥ బయటవస్తువులను జూచుటకు నింద్రియములను బరమేశ్వరుఁడు సృజించెను. కనుకవాటితోఁ బ్రత్యగాత్మ నెవ్వఁడును జూడలేఁడు.

శ్లో॥ సకామం చ మనస్తద్వన్నిష్కామం చాత్మశుద్ధయే,
సృష్టం తయోర్యోగయుక్తమనసాత్మాఽవలోక్యతే॥ 67

తా॥ అట్లే సకామమైన మనస్సును, యాత్మశుద్ధికొఱకు నిష్కామమైన మనస్సును సృజించెను. వాటిరెంటిలో యోగముతోఁగూడిన మనస్సుతో నాత్మచూడఁబడును.

శ్లో॥ యచ్చైతన్యానుగ్రహేణ రూపాదీనింద్రియైః పుమాన్
జానాతి యేనస్వప్నాది దృశ్యతే తద్వివిచ్యతామ్॥ 68

తా॥ ఏచైతన్యము యొక్క యనుగ్రహమువలన నింద్రియములతో రూపాదులను బురుషుఁడు తెలిసికొనుచున్నాఁడో, దేనితో స్వప్నాదులు కనంబడుచున్నవో దాని వివరించవలెను.

శ్లో॥ చైతన్యేన జడం జ్ఞేయమిత్యుక్తే శిష్యతేఽత్ర కిం,
అజ్ఞానం నిఖిలం క్షిప్తం చైతన్యం బ్రహ్మ వస్తుహి॥ 69

తా॥ చైతన్యముచేత జడమును చూడవలెననిన, యిందులో మిగులున దేది? సర్వము యజ్ఞానముకదా! ప్రజ్ఞారూపమగు చైతన్యము బ్రహ్మవస్తువు కదా!

శ్లో॥ యద్వేదైరపి సందిగ్ధం యత్పృష్టం నచికేతసా.
ధర్మాధర్మాద్యతీతం య త్తదితం బ్రహ్మ వర్ణితమ్॥ 70

తా॥ వేదములచేతఁగూడ నేదిసందేహముగలదో, నచికేతుఁడు దేనినడిగెనో, ధర్మాధర్మములనేది యతిక్రమించునో, బ్రహ్మమది యని వర్ణింపఁబడినది.

శ్లో॥ యః కర్మఫలభోక్తాస్తి జీవః ప్రాణాది ధారకః,
ఉపాధితో వివిచ్యైతం జ్ఞాత్వేశం నజుగుప్సతే ॥ 71

తా॥ కర్మఫలముల ననుభవించునట్టి, ప్రాణములఁ ధరించునట్టియే జీవుఁడు కలఁడో వానినియుపాధినుండి,—అనఁగా నహంకారమునుండి వేరుపఱచి యీశునిగాఁదెలిసి కొనినచోఁ దుఃఖమునొందఁడు.

శ్లో॥ జుగుప్సా యోనిసంప్రాప్తి ర్నాసా వేతస్య విద్యతే,
జగత్కర్తృతయా లక్ష్య ఈశోఽయం తస్య కా జనిః॥ 72

తా॥ దుఃఖమనఁగా నొకగర్భము నందుఁబడుట; అనఁగాఁజన్మించుట జన్మమీతనికిలేదు. (ఏమనిన] జగత్తునకుఁ గర్తయీశుఁడని తెలియవలసి యున్నాఁడుగదా! అట్టివానికి జన్మమేది? (సర్వమునకుఁదానే కారణమన్నపుడు తనకుఁగూడనొక కారణముండిన సర్వశబ్దమక్కడఁ జెల్లనేరదు. కనుకనతనికి మఱికారణములేదని తా॥

శ్లో॥ యద్దేహేఽస్తి తదేవైషు వేదేషు బ్రహ్మ గీయతే,
మృత్యోస్స మృత్యుమాప్నోతి యోఽత్ర నానేవ పశ్యతి॥ 73

తా॥ ఏది దేహమందుఁగలదో యదియే వేదములందుఁ బ్రహ్మముగాఁ జెప్పఁబడుచున్నది. ఇందనేకమని యెవఁడు దలఁచునో వాఁడు మృత్యువుచేతఁ జంపఁబడును. (దేహమందున్న జీవుఁడు వేదమందుఁ జెప్పిన బ్రహ్మము వేర్వేఱని తలఁచినవాఁడు మృతినొందినని తా)

శ్లో॥ మనసైవేదమాప్తవ్యమేకాగ్రేణేశభావయోః,
తత్స్వమద్వైతమేతస్మిన్యోగీ భేదం న పశ్యతి॥ 74

తా॥ ఈశ్వరునకు జీవునకుఁగల యద్వైత తత్త్వము మనస్సుతోనే పొందఁదగును. ఈ విషయమందు యోగిభేదమును జూడఁడు.

శ్లో॥ హృన్నిష్ఠో బుద్ధ్యవచ్ఛిన్నో జీవో హ్యంగుష్ఠమాత్రకః,
ఉపాధ్యపగమే సోయమీశానో భూతభవ్యయోః॥ 75

తా॥ బుద్ధిలో నిమిడి హృదయమందంగుష్ఠ మాత్ర ప్రమాణుఁడైన జీవుఁడు కలఁడు. అతఁడా బుద్ధియనెడు నుపాధివిడువగానే భూతభవిష్యత్తుల కీశ్వరుఁడగును.

శ్లో॥ వృష్టం జలం పర్వతాగ్రే బహుధాధోగతిం వ్రజేత్,
జీవేశభేదదృక్త్వేవం బహుయోనిషు జాయతే॥ 76

తా॥ కొండమీఁదఁగురిసిన వర్షోదకము పలువిధములఁ గ్రిందికిఁ బ్రవహించుచున్నది. జీవేశ్వరులకు భేదమును దలఁచువాఁడిట్లే పలువిధముల జన్మములను బొందుచుండును.

శ్లో॥ వృష్టం తు నిర్మలే కూపే సుస్థితం పీయతేఽమృతం,
తథైవ బ్రహ్మతాం స్వస్య విజానన్ముచ్యతే సుధీః॥ 77

తా॥ నిర్మలమైన నూతిలో వర్షించి చక్కఁగానిల్చిన వర్షోదకము యమృతప్రాయమై త్రాగఁబడుచున్నది. అట్లే మంచిబుద్ధి కలవాఁడు తాను బ్రహ్మమని తలఁచుచు ముక్తినొందును.

శ్లో॥ పురమేకాదశద్వారం నాభిమూర్ధన్య సంయుతం,
దేహాఖ్యం యస్య తం దృష్ట్వా విముక్తః సన్విముచ్యతే॥ 78

తా॥ పదునొకండు ద్వారములుకలదియు నాభిశిరస్సుతోఁ గూడియున్నదియునగు దేహమనుపేరుగల పురము. అదియెవనిదో వానినిజూచి. తానదివఱకు ముక్తుఁడేయయ్యును ముక్తినొందును, (అనఁగా సర్వవ యాత్మకు బంధములేదు కనుకముక్తుఁడే కాని దేహమందుఁ బడినందున నదివఱకుఁదనకు లేని బంధమున్నదని పొరపడినాఁడు. అట్టిపొరపాటుగా దలఁచినబంధము యద్వైతజ్ఞానము వలన నశించుననుటకు "విముక్తస్స న్విముచ్యతే" అని ప్రయోగము) ఇంకొకవిధముగా..."అవిముక్తస్స న్విముచ్యతే" అని పదచ్ఛేదముచేసి పూర్వోక్తజ్ఞానవృష్టి కలవానికి దేహావిముక్తి లేకున్నను జనన్ముక్తుఁడగుననియెడి యర్థము నిగ్రహమేయగును

శ్లో॥ జీవన్నవిద్యాకామ... [illegible]
శరీరగ్రహణా భావాన్వ... [illegible] 79

తా॥ బ్రతికియుండి అవిద్య, కామ... [illegible] ...నివా
డై చనిపోయినవాఁడు మలి... [illegible] ...సిన వా
డై ముక్తినొందును.

శ్లో॥ ప్రాణమూర్ధ్వం నయత్యాత్మ... [illegible]
తత్సేవకాశ్చక్షురాద్యా... [illegible] 80

తా॥ ఆత్మ ప్రాణము నూర్ధ్వము— (పై... [illegible] ...చున్నది.
అపానవాయువును క్రిందుగా నడిపి... [illegible] ...రా
దీంద్రియములు. ఈ హేతువులను... [illegible] ...సు నడి
పించుచున్నదని) యాత్మను యు... [illegible]

శ్లో॥ సకర్తృకాః ప్రాణ... [illegible]
కుఠారవత్తతో నా... [illegible] 81

తా॥ (పూర్వోక్తానుమాన... [illegible] ...) ప్రా
ణములు, చక్షురాదీంద్రియములు... [illegible] ...ను. ఇ
విసాధనములు కనుక ... [illegible] ...న్న పురుష
కర్తచేతనే ప్రవర్తింపఁ జేయుబ... [illegible] ...త॥]
కనుకనాత్మయే లేదనెడు మతము... [illegible]

శ్లో॥ ప్రాణాపాన... [illegible]
తన్న ప్రాణాద్యాశ్రయో... [illegible] 82

తా॥ (పూర్వపక్షము) ... [illegible]
దనుచున్నారుగదా! (దేహము ... [illegible] ...ప్రాణా
పానములే దేహయాత్ర... [illegible]
ప్రాణాదులకెద్ది యాధార... [illegible]
చున్నది. [అని సమా... [illegible]

శ్లో॥ ... [illegible]
... [illegible] 83

తా॥ ఈ దేహము ... [illegible]

రించి బ్రాహ్మణాది యోనులందుఁబుట్టును. లేక లతావృక్షాదులందైన బుట్టును.

శ్లో॥ దేహా నీచోత్తమా తాదృక్కర్మకక్షపురస్సరా ,
నీచోత్తమత్వాత్ప్రాసాదపర్ణశాలే యథా తథా ॥ 84

తా॥ ఆయాకర్మననుసరించి, యట్టికర్మననుసరించి దేహములు నీచములైకాని, యుత్తములైకాని, కలుగును. నీచోత్తములు ఆకుటిల్లు, మేడలకువలెనే యెఱుంగవలెను.

శ్లో॥ సుప్తేష్వక్షేషు యః స్వప్నే కామం కామం సృజత్యయం.
దేహాతిరిక్తస్తం కో వా నిరాకర్తుం ప్రభుర్భవేత్ ॥ 85

తా॥ ఇంద్రియములన్నియు నిద్రించినపుడు కోరికల ననుసరించియాత్మ దేహముతో సంబంధము లేకయే స్వప్నమందు సృష్టిచేయుచున్నది (కనుక] అట్టిది లేదనియెవఁడనఁగలఁడు? [సృష్టకార్యము కనఁబడుచుండ గారణములేదని యెట్లనునని తా॥)

శ్లో॥ జీవాత్మానం ప్రసాధ్యైవం తస్యైవో పాధ్యుపాయతః
బ్రహ్మతాం వేత్తి జగత ఆధారత్వేన లక్షితామ్॥ 86

తా॥ జీవునియొక్క యుపాధిసాధనముగాఁజేసి జీవుఁడున్నాఁడని సాధించి, యట్లే జగత్తునకు నొకయాధార ముండవలెనని గుర్తెఱింగి (తాను] బ్రహ్మననుభావమును దెలిసికొనును.

శ్లో॥ అగ్నిర్వ్యక్తైకః కాష్ఠేషు ప్రవిశ్య బహుధా భవేత్ ,
తథాఽఽత్మా త్వేక ఏవైషు దేహేషు బహుధోచ్యతే.। 87

తా॥ నిప్పొకటి కఱ్ఱలలోఁబ్రవేశించి యనేకములునిప్పులగుచున్నది. అట్లే యాత్మయొక్కటియే దేహములందుఁ బ్రవేశించి యనేక జీవులనఁబడుచున్నది.

శ్లో॥ వాయుశ్చైకోఽపి దేహేషు ప్రవిశ్య ప్రాణరూపతః,
బహుధా భాత్యేవమాత్మా ప్రత్యుపాధి పృథగ్భవేత్ ॥ 88

తా॥ మఱియు వాయువొక్కటైనను దేహములందుఁ బ్రవేశించి ప్రాణరూపముతో ననేక ప్రాణములుగాఁ గనఁబడుచున్నది. ఇట్లు, ఆత్మ ప్రతి శరీరోపాధియందును వేర్వేఱగును.

శ్లో॥ సర్వచక్షుః స్వరూపోఽపి న రవిర్నేత్రదోషభాక్,
సర్వాత్మత్వేఽపి తద్బ్రహ్మ తథా దుఃఖైర్న లిప్యతే॥ 89

తా॥ అన్ని చక్షురింద్రియములందు స్వప్రకాశుండైన సూర్యుండుండినను యా చక్షుస్సునందుఁగల రోగములను బొందలేదు. అట్లే, యా బ్రహ్మము సర్వజీవాత్మ స్వరూపుఁడయ్యును దుఃఖములతోఁ గలయనివాఁడగుచున్నాఁడు.

శ్లో॥ సర్వభూతాంతరాత్మైకః స్వతంత్రో మాయయా వృతః,
ఏకం స్వం బహుధా కుర్యాద్బహురూపో యథా నటః॥ 90

తా॥ సర్వ భూతములయందంతరాత్మ యొక్కఁడే స్వతంత్రుఁడై మాయతోఁ గూడినవాఁడై యొక్కఁడైన తన్ను ననేకులనుగాఁ జేయఁగలఁడు. నటుఁడవ్విధమునఁ బహురూపములగు చున్నాఁడుగదా!

శ్లో॥ మాయోపాధిక ఈశోఽయం బుద్ధ్యుపాధికతాం నృణాం,
కర్మానుసారిణః కామాన్విదధాత్యుపభుక్తయే॥ 91

తా॥ మాయయుపాధిగాఁగల యీశ్వరుఁడు, బుద్ధియుపాధిగాఁగల నరులకుఁ గర్మానుసారులైన కోర్కెలను వారివారి భోగముకొఱకుఁ గలిగించును.

శ్లో॥ స్వచిత్తస్థం సాక్షిరూపమీశం పశ్యంతి యే నరాః,
తేషాం నిత్యా దుఃఖశాంతిర్బ్రహ్మసందర్శనే సతాం॥ 92

తా॥ ఏనరులు తమ చిత్తమునందుండిన సాక్షియైన యీశ్వరుని జూచుచున్నారో వారికి శాశ్వతమైన దుఃఖశాంతి కలదు. బ్రహ్మానందము గూడ శాశ్వతముగాఁగలదు.

శ్లో॥ అనిర్దేశ్యం తమానందం ప్రత్యక్షం మన్యతే బుధాః,
స్వదృశో వా స్వప్రకాశ ఇతి చేన్న స దృశ్యతే॥ 93

తా॥ ఇట్టిదని చెప్పుటకు వీలుకాని యానందమును ప్రత్యక్షముగా జ్ఞానులు తెలిసికొందురు. దానితో సాక్షియగు స్వప్రకాశ వస్తువు కలదా? అనిన యట్టిది కనఁబడదు.

శ్లో॥ న భాసయంతి సూర్యాద్యా బుద్ధ్యాద్యాశ్చ స్వయంప్రభం,
కిం తు భాంతం తమన్వేతే భాంతి భాసా తదీయయా॥ 94

తా॥ స్వప్రకాశమైన యానందవస్తువును సూర్యాది తేజస్సులు ప్రకాశింపఁజేయవు. బుద్ధ్యాదులును ప్రకాశింపలేవు. ప్రకాశించుచున్న దానిని యనుసరించి యన్నియుఁ బ్రకాశించుచున్నవి. దాని కాంతిచేతను సూర్యాదులుఁ బ్రకాశించుచున్నవి.

(1) శ్లో॥ సర్వోత్తమత్వాదూర్ధ్వం తన్మూలం సంసారశాఖినః,
దేవమానుషపశ్వాద్యాః శాఖాస్తస్యాధమా మతాః॥ 95

తా॥ ఆ యానందము సంసార వృక్షమునకు మీఁదుగానున్న వేఱు. ఏమనిన—అన్నిఁటికంటె నది యుత్తమము కనుక. దాని శాఖలు దేవతలు, మానవులు పశువులు మొదలైనవి. దానికంటెనివి యధమములు.

(1) ఈ సంసారవృక్ష వివరణము భగవద్గీత 15 వ. అధ్యాయములో 1. 2. 3, 4. 5. శ్లోకములయందుఁజక్కఁగా వర్ణింపఁబడినది. అందుఁ జూడనగును.

శ్లో॥ యన్మూలం తత్స్వయంజ్యోతిస్తదేవామృతముచ్యతే,
తస్మిన్ లోకాః శ్రితాః సర్వే తచ్చ నాత్యేతి కశ్చన॥ 96

తా॥ ఏది మూలమో యది స్వప్రకాశము. అదియే యమృతమని చెప్పఁబడును. దానియందన్ని లోకములు నాశ్రయించియున్నవి. దాని నేదియు మించలేదు.

(2) శ్లో॥ మాయాశక్తియుజా తేన జగత్సర్వం నియమ్యతే,
అగ్నిసూర్యాదయస్తస్మాద్భీతాః సంతశ్చరంతి హి॥ 97

తా॥ మాయ యనెఁడు శక్తితోఁగూడిన యతనిచేత జగత్తంతయు నియమింపఁబడుచున్నది. అగ్ని, సూర్యుఁడు మొదలైన వారతనికి భయపడుచుఁ దిరుగుచున్నారు కదా!

(2) దీనికి (కఠ) యుపనిషత్తులోని మూలము—

"భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతి సూర్యః.
భయాదింద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పంచమః."

భావముపై శ్లోకమందేకలదు. అవ్వారి. సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ నరదేహస్య పాత్రత్వాత్తద్బోద్ధుం శక్నుయాన్న చేత్,
జన్మాంతరేషు తద్బోధః ప్రాయేణాత్యంతదుర్లభః॥ 98

తా॥ మనుష్యదేహము పడిపోకముందే యతనిఁ దెలియ శక్తుఁడగును. అట్లుకాక యితర జన్మములందా బోధ చాల చోటులఁ గడు దుర్లభము.

శ్లో॥ స్వప్నవత్పిత్రులోకస్య స్వాతంత్ర్యం నాస్తి కించన,
గంధర్వలోకే భోగేచ్ఛావశాద్బుద్ధిరతిచంచలా॥ 99

తా॥ స్వప్నమునకువలెఁ బిత్రులోకమునకు (దానిం దెలియు) స్వాతంత్ర్యమేమియు లేదు. గంధర్వ లోకములోఁ భోగేచ్ఛ కలిగినందున బుద్ధి యత్యంత చంచలము.

శ్లో॥ బ్రహ్మలోకేఽప్యేష బోధః సలోకః సులభో న హి.
ఆదర్శవచ్ఛుద్ధచిత్తే నరేణాత్మేక్ష్యతే స్ఫుటమ్॥ 100

తా॥ ఈబోధ బ్రహ్మలోకమందునుఁ గలదు. ఆ లోకము సులభమైనది కాదు. అద్దమువలె స్వచ్ఛమైన మనస్సునందు నరునిచేత స్పష్టముగా నాత్మ చూడఁబడును.

శ్లో॥ ఇంద్రియాణామనాత్మత్వమాగమాపాయదర్శనాత్,
బుద్ధ్వా తత్సాక్షిణి స్వస్మిన్ బ్రహ్మత్వం బుధ్యతే సుఖాత్॥ 101

పోవుటయు, వచ్చుటయు కలిగినందున నింద్రియము లాత్మకావు. ఇంద్రియములకుసాక్షియగుతనయందుసులభముగా బ్రహ్మత్వముబోధించును.

శ్లో॥ మందశ్చేదక్షధీకర్తృసమష్ట్యవ్యక్తరూపతః,
క్రమాద్విముచ్య మూఢః స్వం వీక్ష్యతే సూక్ష్మయా ధియా 102

తా॥ మందబుద్ధివాఁడైనచో, వరుసగా నింద్రియములు, బుద్ధి, కర్త, సమష్టి, అవ్యక్తము, వీటిని విమర్శించుకొనినచో, వీటి నన్నిఁటిని విడిచినవాఁడై మూఢుఁడు సూక్ష్మబుద్ధితోఁ దాను జూడఁబడును,

శ్లో॥ బాహ్యేషు విషయేష్వాత్మస్వరూపం న హి తిష్ఠతి ,
నివృత్తాక్షో నిరుద్ధేన సూక్ష్మేణ మనసేక్షతే॥ 103

తా॥ బాహ్యములైన యింద్రియవిషయములందు (శబ్ద స్పర్శాదులందు) నాత్మస్వరూపముండదు. ఇంద్రియములను మరలించి మనస్సును నిరోధించి సూక్ష్మమైన యామనస్సుతోఁ జూచును. [నివృత్తాక్షో - విషయములనుండి చక్షురింద్రియమును మరలించియని యింకొక యర్థముకలదు.)

ముద్దనుకలిపినపుడు నీరంతయు నెట్లుపరిశుద్ధమగునో, యట్లు:—

శ్లో॥ సోపాధికజ్ఞానవతో నిరుపాధిః ప్రసీదతి,
రజః ప్రక్షేపసదృశీ యోగాన్నిష్కామతా ధియః॥ 110

తా॥ ఉపాధిసహితాత్మను దెలిసినవానికి నిరుపాధియగు నాత్మ ప్రసన్నమగును. యోగమువలనఁ బుద్ధికి కోరికలులేకుండుట నట్లుచేయుట [మీఁదఁజెప్పిన బురదనీటి దృష్టాంతములో] సిండుగుముద్ద (చిల్లగింజగంధము) కలుపుటవంటిది.

శ్లో॥ యదా సర్వే ప్రముచ్యంతే కామా యేఽస్య హృది స్థితాః,
తదైవ మర్త్యతాం హిత్వా స జీవన్ముక్తతాం వ్రజేత్॥ 111

తా॥ ఇతనియొక్క హృదయమందున్న కోరికలన్నియు నెపుడు విడువఁబడెనో యపుడే మనుష్యభావమును విడిచినవాఁడు జీవన్ముక్తుఁడగును.

శ్లో॥ అహంకారేణ చైతన్యం గ్రథిత్వేచ్ఛతి చేత్తదా,
హృదయే గ్రంథయః కామాస్తే భిద్యంతే వివేకినః॥ 112

తా॥ అహంకారముతోఁ జైతన్యమును ముడివేసినపుడు హృదయబంధములైన కోరికలుకలుగును. వివేకవంతునకాబంధములు తెగిపోవును. (వివేకమనఁగా దనపూర్ణత్వము నెఱిఁగినిష్కాముఁడగుట యని యిచటనర్థము.)

శ్లో॥ అహంకారచితోరైక్యభ్రాంతేరంగమే సతి,
కామాభాసాః సంతు చిత్తే క్రమాన్నశ్యంతి తేఽపిచ॥ 113

తా॥ అహంకారము చిత్పదార్థమొకటేయను భ్రాంతి నశించినచో గోరికలయొక్క ఛాయలుండిననుండుఁగాక! క్రమముగా నవికూడ నశించిపోవును.

శ్లో॥ జీవన్ముక్తస్తు నిష్కామో న మృతిం ప్రతిపద్యతే.
ప్రాణోత్క్రాంతిర్మృతిః సా తు జ్ఞానినో న హి విద్యతే॥ 114

తా॥ జీవన్ముక్తుఁడు నిష్కాముఁడు. అతఁడు మరణమునొందఁడు. ప్రాణములు విడుచుటయేమరణము. అది జ్ఞానికిలేదు.

శ్లో॥ ప్రాణా అంతర్విలీయంతే తప్తాశ్మక్షిప్తనీరవత్,
జ్ఞానీ పురాపి బ్రహ్మైవ సన్బ్రహ్మాప్యేతి తల్లయే. 115

తా॥ జ్ఞానికిఁ బ్రాణములు తనలోనే యణఁగిపోవును. ఎట్లన?—కాలిన యినుపవస్తువుపైఁ జల్లిననీటివలెను. [ప్రాణములువిడిచి యింకొకచోటికిఁబోవుటయే మరణమని తా॥] జ్ఞానిమొదటఁగూడ బ్రహ్మయే. ప్రాణములయముకాఁగానే బ్రహ్మయగుచు బ్రహ్మమును బొందుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మ బోద్ధుమశక్తః సన్నుపాస్తే చేత్తదా పుమాన్,
నాడ్యామూర్ధన్యయా బ్రహ్మలోకం గత్వా విముచ్యతే. 116

తా॥ బ్రహ్మమును దెలిసికొనుట కశక్తుఁడయి యుపాసనను జేసినచో నపుడు పురుషుఁడు తలమీఁదనున్న నాడిద్వారా బ్రహ్మలోకమున కుంబోయి యచట ముక్తినొందును.

శ్లో॥ అత్రైవోపాసకస్యాస్య ధీ శుద్ధిశ్చేత్తదా త్వసౌ
దేహాద్వివిచ్య హృన్నిష్ఠం బ్రహ్మత్వేనావగచ్ఛతి. 117

తా॥ ఈలోకమందే యొకవేళ నుపాసకునకుఁ జిత్తశుద్ధికలిగెనా! యపుడతఁడు హృదయమందున్న యాత్మను (జీవుని) దేహమునుండి వేరుపఱచి (అనగా హృదయ నిష్ఠమగునాత్మ యీదేహముకాదని భావించి) యాజీవుఁడే బ్రహ్మమని తెలిసికొనును.

శ్లో॥ మృత్యుప్రోక్తాం నాచికేతో విద్యాం యోగం తథాఖిలం,
లబ్ధ్వా బ్రహ్మప్తవానేవం లబ్ధ్వాన్యోఽపి విముచ్యతే. 118

తా॥ మృత్యువుచెప్పిన నచికేతు విద్యను యోగమునంతటిని పొంది బ్రహ్మమునుఁజేరెను. ఇతరుఁడుకూడ నీవిద్యనుబొంది ముక్తినొందును.

శ్లో॥ విద్యా తత్ఫలయోర్విఘ్నశాంత్యర్థం సహనావితి,
మంత్రం జపేత్తేన విఘ్నాః శామ్యంత్యేవ న సంశయః 119

తా॥ విద్యయొక్కయుఁ దానిఫలముయొక్కయు శాంతికొఱకు "సహనావవతు" యను మంత్రమును జపించవలెను. దానిచేత విఘ్నములన్నియు శాంతించును. సంశయములేదు.

శ్లో॥ వైరాగ్యం నాచికేతస్య యథా తీవ్రం తథా ప్రమాన్,
ప్రాప్నోతి సేవ్యమానః సన్విద్యాతీర్థమహేశ్వరమ్. 1

ఇతి శ్రీవిద్యారణ్య విరచితే అనుభూతి ప్రకాశే కఠ, వల్లీవివరణంనామ
ఏకాదశోఽధ్యాయః

తా॥ నాచికేతునకున్నంత తీవ్రవైరాగ్యముకలిగి విద్యాతీర్థ మహే
శ్వరుని సేవించువాఁడగుచు ముక్తినిఁ బొందును.

ఇట్లు శ్రీవిద్యారణ్య విరచితానుభూతి ప్రకాశమందుఁ గఠ
వల్లీవివరణమునకుఁ బంకుపల్లి మల్లయ్యశాస్త్రి
కృతాంధ్రానువాదము పదునొకండవ
ప్రకరణము.

శ్రీ శ్రీ శ్రీ

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

ద్వాదశోఽధ్యాయము.

శ్లో॥ శ్వేతాశ్వతరనామా యో యజుశ్శాఖాప్రవర్తకః
సోఽత్యాశ్రమిభ్యః ప్రోవాచ విద్యాం వ్యాఖ్యాస్యతేఽత్ర తాం

తా॥ యజుర్వేదశాఖను ప్రవర్తింపఁజేసిన శ్వేతాశ్వతరుఁడనే
తఁడు, యాశ్రమాతీతుల కొఱకుఁ జెప్పిన విద్యను యీప్రకరణమ
వ్యాఖ్యానించుచున్నాను.

శ్లో॥ యే వేదవాదినస్తే తు విచారాంశ్చక్రిరే ముముక్షవః,
జగతః కారణం బ్రహ్మేత్యేవం వేదేషు దృశ్యతే,

తా॥ వేదవాదులెవరో వారు ముముక్షువులై విచారించుచున్నా
వారు, జగత్కారణము బ్రహ్మమని వేదములందు కాన్పింపఁబడును.

శ్లో॥ ఉత్పత్తిస్థితినాశాః స్యుర్యతస్తత్కారణం త్వితి,
సామాన్యమేవ విజ్ఞాతం విశేషస్తు నబుధ్యతే. 3

తా॥ దేనివలనఁజన్మస్థితి, మరణము, లగుచున్నవో యది కారణమని సామాన్యముగాఁ దెలియపఱచఁబడెను. విశేషము తెలియలేదు,,

శ్లో॥ కస్మాద్వస్తువిశేషాన్నో జన్మ కేన చ జీవనం,
లయః కస్మిన్వ్యవహృతౌ సుఖాదౌ కో నియచ్ఛతి. 4

తా॥ ఏవస్తు విశేషమువలన మనకు జన్మముకలుగుచున్నది? దేనివలన జీవనము? లయము దేనివలన? ఏవ్యాపారములందును, సుఖాదులందును యెవఁడు నియమించుచున్నాఁడు?

శ్లో॥ పితృభ్యామన్నతో రేతాదపిజన్మాదయస్త్రయః,
నియామకశ్చ రాజేతి వచనం కాలభాషితమ్. 5

తా॥ తల్లిదండ్రులవలనను, యన్నమువలనను జన్మాదులు కలుగుచున్నవి. నియామకుఁడు రాజను వచనము కాలుని చేతఁబలుకఁబడెను.

శ్లో॥ పితృరాజాద్యశేషస్య జగతశ్చింత్యతేఽధునా,
కారణం తచ్చ శాస్త్రైకగమ్యం శాస్త్రంతు నైకధా. 6

తా॥ తండ్రి, రాజు, మొదలైన సమస్తజగత్తునకును కారణమిపు డూహింపఁబడుచున్నది. అదియొక్కశాస్త్రమువలననే తెలియఁగలదు శాస్త్రమనేకవిధములు.

శ్లో॥ కాలః స్వభావో నియతిర్యదృచ్ఛా భూతపంచకం,
ప్రధానం జీవ ఏతాని మతాన్యుక్తాని శాస్త్రిభిః. 7

తా॥ జగత్కారణము కాలమని, స్వభావమని, నియమని స్వేచ్ఛయని, పంచభూతములని, ప్రకృతియని, జీవుఁడని (ఏడువిధములు) వేరువేరు మతములు శాస్త్రకారులు చెప్పినారు.

శ్లో॥ ఋతుకాలే భవేద్గర్భో వర్షర్తౌ సస్యసంభవః,
ఉదాహ్రియత ఇత్యాది బహుధా కాలవాదినా. 8

తా॥ కాలము జగత్కారణమని వాదించువాఁడు ఋతుకాలమందు గర్భముకలుగుచున్నదనియు, వర్షకాలమందు సస్యములు పుట్టుచున్నవనియు నుదాహరణములనేకములు చెప్పుచున్నాఁడు.

శ్లో॥ స్వభావవాద్యగ్నిముష్ణం జలం ద్రవముదాహరత్,
రూపజ్ఞానం చక్షుషైవేత్యాహుర్నియతివాదినః. 9

తా॥ అగ్ని వేఁడిగానున్నది. జలము ద్రవముగానున్నది; అని యుదాహరించి స్వభావవాదిస్వభావము జగత్కారణమనెను. నియతియనఁగా నొకనియమనియర్థము. రూపము కంటితోనే తెలియఁబడును, (శబ్దము చెవితోనేవినఁబడును. ఇత్యాది) నియమమువలనఁ జగత్తు పుట్టెనని నియతికారణవాదిమతము.

శ్లో॥ ధనికత్వాదివ్యవస్థా యదృచ్ఛావాదినోచ్యతే,
భూతవాదీ దేహగతకాఠిన్యాదీనుదాహరత్. 10

తా॥ యదృచ్ఛయనఁగా స్వేచ్ఛగా ,[ఒకరు చేయలేదని తా॥) ధనికుఁడు దరిద్రుఁడు యిత్యాదివ్యవస్థకుఁగారణము యదృచ్ఛయేయనివాదిమతము. కాఠిన్యాదులు దేహమందు భూతగుణములు కనఁబడుచున్నవి. కనుక భూతములు జగత్కారణములని భూతవాదిమతము

శ్లో॥ ప్రధానవాదీ పురుషాన్ సాత్త్వికాదీనుదాహరత్,
జీవవాదీ కర్మవశాజ్జన్మ దైవాద్యుదాహరత్. 11

తా॥ ప్రధానవాది, సత్త్వాది గుణములుకల సాత్త్వికాది పురుషులు గనఁబడుచున్నందున సత్త్వాది గుణములుకల ప్రధానము జగత్కారణమని యనెను. కర్మననుసరించి యదృష్టము. దాని ననుసరించి జన్మముఁగలుగును కనుక, కర్మకుఁగర్తయగు జీవుఁడే జగత్కారణమని కర్మవాదియనెను.

శ్లో॥ సర్వత్రి యుక్తేర్దుష్టత్వాత్కిం తత్త్వమితి చింత్యతే
సర్వేషామనివార్యత్వాత్తత్సంఘోఽస్త్వితిచేన్న తు. 12

తా॥ ఈ యుక్తులన్నియుఁ దోషయుక్తములైనందున నిజమేయ్యది? అని యాలోచింపఁబడుచున్నది. ఇవన్నియుఁ జగత్తులోఁ గనఁబడుచున్నందునఁ బూర్వోక్తకాలాదుల మొత్తము జగత్కారణమనఁగాదా? అనియందు వేమో! అట్లనుగాదు.

శ్లో॥ స్వతంత్రే చేతనే జీవే సతి కాలాద్యచేతనాః,
సమప్రధానభావేన కథం సంక్షోభవంతి తే. 13

తా॥ చేతనుఁడై స్వతంత్రుఁడైన జీవుఁడుండఁగా అచేతనములైన కాలాదులు సమానముఖ్యములై యతనితో సంక్షోభవించుట యెట్లు సమకూడును?

శ్లో॥ తర్హి జీవో హేతురస్తు తన్న దుఃఖాదిదర్శనాత్,
స్వతంత్రః స్వాత్మనో దుఃఖం కుర్వన్దృష్టో న హి క్వచిత్, 14

తా॥ అట్లైయైనచోఁ జీవుఁడే జగత్కర్త కానిమ్ము. ఆ విధమున సరిపోవునా ? జీవునకు దుఃఖాదులున్నట్లు కనఁబడుచున్నది కాదా! స్వంతంత్రుఁడగు వాఁడు తనకుఁదుఃఖమును గల్పించుకొనుట యెచ్చనుట లేదు.

శ్లో॥ దోషాన్సర్వేషు పక్షేషు పశ్యంతో బహుధా తదా,
మాయాశక్తిమనిర్వాచ్యామపశ్యన్ధ్యానయోగతః 15

తా॥ ఇన్ని మతములలోను యుక్తి దోషములుండుటఁజూచి యపుడు యోగదృష్టితోఁ గనుఁగొని యనిర్వాచ్యమగు మాయాశక్తి కలదు. అది జగత్కారణమని (యోగులు) చెప్పిరి.

శ్లో॥ ద్విత్రికక్షాసు యుక్తీనాం సర్వేఽప్యంతే న సంతి తాః,
న జానామీత్యేవమంతే విషీదంతి హి వాదినః. 16

తా॥ ఒకటి, రెండు, మూఁడు కక్ష్యలలోయుక్తులుసరిగానున్నను చివరకాయుక్తులు నిలువవు. కనుకఁదెలియజాలమని వాదులువిచారించుదురు.

శ్లో॥ యదంతే శరణం సర్వ వాదినామవివాదతః,
తదజ్ఞానమనిర్వాచ్యా మాయేత్యాహుర్విపశ్చితః ॥ 17

తా॥ వాదులందఱికిని చిట్టచివరకు నిర్వివాదమైనగతి యొక్కటియే కలదు. అదియేదనిన;— మాకేమీ తెలియదనునది. ఆయజ్ఞానమే యనిర్వాచ్య (ఇదియిట్లని చెప్పనలవిగాని) మగుమాయయని పండితులనుచున్నారు. (మాయయే జగత్కారణమని ఫలితాంశము.)

శ్లో॥ అనిర్వాచ్యేఽపి యుక్తిం చేదన్విచ్ఛతి స మూఢధీః,
న రూపం చక్షుషా ద్రష్టుమిచ్ఛత్యేవాతిమోహితః ॥ 18

తా॥ చెప్పశక్యముకానిది యనుచుండఁగా దానికిఁగూడ యుక్తిచె

ష్ఫుమనినవాఁడుమూఢుఁడు. అట్టివాఁడు కంటితోరూపమునుగూడఁ జూడలేనంతటియజ్ఞాని.

శ్లో॥ సర్వకార్యేషు శక్తత్వాన్మాయాక్షేపం న సార్హతి,
దుర్ఘటస్యైవ ఘటనే స్వభావః సర్వసంభవః ॥ 19

తా॥ అన్ని కార్యములందును శక్తికలదగుటవలన నామాయ జగత్కారణమనుట కాక్షేపము రాదు. కూర్చశక్యముగాని దానింగూర్చుట దాని స్వభావమని యందఱు నంగీకరించినవిషయము.

శ్లో॥ తథా విధాయాం మాయాయాం పరాత్మా ప్రతిబింబితః,
అవాంతరాణి వస్తూని కాలాదీన్యధితిష్ఠతి ॥ 20

తా॥ మాయయిట్టిదైయుండఁగా దానియందుఁబ్రతిఫలించిన పరమాత్మ కాలాదిగామధ్యనున్న వస్తువులనన్నిఁటినిఁ దనలోనే చేర్చుకొనుచున్నాఁడు.

శ్లో॥ మాయావిశిష్టమీశానం జగదాకారతాం గతం,
సంసారచక్రమిత్యాహుః సంసారాఖ్యనదీతి చ ॥ 21

తా॥ మాయతోఁగూడి జగదాకారుఁడైనయీశ్వరునే సంసారచక్రమనియు, సంసారనదియనియుఁ జెప్పుదురు.

శ్లో॥ పునః పునర్జాయమాన శ్చక్రవత్పరివర్తతే,
అవిచ్ఛేదేన సంసారో నదీవత్ప్రవహేత్సదా ॥ 22

తా॥ మాటిమాటికిఁబుట్టుచుఁ జక్రమువలే సంసారము తిరుగుచుండును. ఎడతెగక నదివలె నెల్లప్పుఁడు బ్రవహించును.

శ్లో॥ జీవోహంకారోపహితశ్చక్రవద్భ్రామ్యతే సదా,
మాయోపహిత ఈశానో జన్మసు ప్రేరయే దముమ్ ॥ 23

తా॥ అహంకారముపాధిగాఁగల జీవుఁడు చక్రమువలె నెల్లప్పుడు తిరుగుచుండును. మాయయుపాధిగాఁగల యీశ్వరుఁడు యీజీవుని జన్మలందుఁబ్రేరేపించును.

శ్లో॥ ఉపాధిద్వయహీనం తు బ్రహ్మ వేదేషు బోధ్యతే,
ఇత్థం వేదరహస్యజ్ఞా భవేయుర్బ్రహ్మతత్పరాః ॥ 24

తా॥ అహంకారము, మాయ, యనురెండుపాధులు లేనట్టిది బ్రహ్మ

మని వేదములలోఁ బోధించుచున్నది. వేదరహస్యము నెఱిగిన వారిట్లు బ్రహ్మమునందే నిలచియున్నవారు.

శ్లో॥ జగత్స్యాద్వ్యక్తమవ్యక్తం సృష్టిసంహారయోః క్రమాత్ ,
బిభర్తి ద్వయమీశానశ్చిదాత్మా తు విముక్తిభాక్ ॥ 25

తా॥ జగత్తు సృష్టియందు వ్యక్తమని, సంహారమందవ్యక్తమని యనంబడును. ఈరెంటిని యీశ్వరుఁడగు చిదాత్మభరించును. ఆచిదాత్మ సంసారబంధములేనిది.

శ్లో॥ ఈశానీశావజ్ఞతజ్ఞౌ భోక్తా భోజయితా చ తౌ ,
తయోర్నిర్వాహికా మాయా బ్రహ్మణ్యారోపితం త్రయమ్ 26

తా॥ ఈశ్వరుఁడు జ్ఞానిం దెలిసినవాఁడు. జీవుఁడు తెలియనివాఁడు. జీవుఁడనుభవించువాఁడు. ఈశ్వరుఁడనుభవింపఁజేయువాఁడు. వారిద్దఱిని నడిపించునదిమాయ. ఈమూఁడు బ్రహ్మమునందారోపింపఁబడెను.

శ్లో॥ జగద్భ్రమం జీవభేదం వాసనా దేహధారణం,
చతుష్టయం నిరాకుర్యాదభిధానాదిభిః క్రమాత్. 27

తా॥ జగత్తను భ్రమయు, జీవులభేదమును, వాసనయు (జీవునందుఁ బట్టినజన్మాంతరకర్మవాసనయని తా॥) దేహమును ధరించుట. యీ నాలుగును ముందుఁజెప్పఁబోవు నభిధానములచేత నిరాకరింపవలెను.

శ్లో॥ అభితో బ్రహ్మరూపత్వాద్ధ్యానాద్యాతి జగద్భ్రమః,
బ్రహ్మత్వే యోజితే స్వస్య జీవభావోఽపి గచ్ఛతి, 28

తా॥ సర్వత్రా బ్రహ్మరూపము గనుకఁ జగద్భ్రమ ధ్యానమువలన నశించును, బ్రహ్మభావము తనకుఁగూర్చుకొన్నందునఁ జీవభావము కూడఁదొలఁగును.

శ్లో॥ అద్వయే భావితే తత్త్వే వాసనా వినివర్తతే,
ఆరబ్ధాంతే దేహహానిర్మాయైవం క్షీయతేఖిలా. 29

తా॥ అద్వితీయమగు తత్వమును భావింపఁగావాసన నశించును. ప్రారబ్ధాంతమందు దేహమునశియించును. ఇట్లుమాయనశించును.

శ్లో॥ బ్రహ్మజ్ఞానాత్పాశహానౌ క్షీణక్లేశో నజన్మభాక్,
పాశాశ్చతుర్విధాశ్చైవ శాస్త్రేషు ప్రతిపాదితాః. 30

తా॥ బ్రహ్మజ్ఞానమువలనఁ బాశములు నశింపఁగానే క్లేశములులేని వాఁడై జీవుఁడు మరలఁజన్మించఁడు. పాశములు నాలుగువిధములని శాస్త్రములందు జెప్పఁబడినవి.

శ్లో॥ మలో మాయా కర్మతత్త్వతిరోధానం చ తే మతాః,
మలో జ్ఞానక్రియాశక్త్యోశ్ఛాదకో దోష ఉచ్యతే. 31

తా॥ మలము, మాయ, కర్మ, తత్త్వము మూఁత పడియుండుటయని పాశములునాలుగు విధములు. మలమనఁగా జ్ఞానశక్తిని మూఁతవేసి యున్న దోషమునకుఁ బేరు.

శ్లో॥ రాగాదిహేతుర్మాయోక్తా కర్మ పుణ్యం చ పాతకం,
మూఢైస్తత్త్వతిరోధానం సర్వైరప్యనుభూయతే. 32

తా॥ రాగద్వేషాదులను గలిగించునది మాయయనఁబడును. పుణ్యము, పాపము కర్మయనఁబడును. తత్త్వతిరోధానము—నిజము తెలియకుండుట మూఢులందఱికిని యనుభవసిద్ధమే,

శ్లో॥ క్లేశాన్పతంజలిః ప్రాహ తేష్వవిద్యాదిరస్మితా,
ద్వితీయా ద్వేషరాగౌ చాభినివేశస్తు పంచమః. 33

తా॥ పతంజలిఋషి క్లేశముల విభాగమిట్లు చెప్పుచున్నాఁడు. అందులో మొదటిదియవిద్య. రెండవది అస్మిత, మూఁడవది ద్వేషము. నాలుగవది రాగము. అయిదవది యభినివేశము; అని.

శ్లో॥ భోక్తా భోగ్యం ప్రేరకశ్చ త్రయం బ్రహ్మేతి తత్త్వధీః,
ఉపాయేన బ్రహ్మధీః స్యాదరణిస్థాగ్నిలాభవత్. 34

తా॥ భోక్త—(అనుభవించువాఁడు] భోగ్యము—(అనుభవింపఁదగిన వస్తువులు] ప్రేరకుఁడు, యీమూఁటినియొకే బ్రహ్మముగాఁదలఁచుట తత్త్వబుద్ధి. అరణిలోనున్న యగ్నిని (మధించితీసినట్లు) బొందునట్లు యపాయముతో బ్రహ్మబుద్ధిని సంపాదింపనగును.

శ్లో॥ ఉపాయః ప్రణవేనాత్మధ్యానం తేనైష లభ్యతే,
తిలాత్తైలాదయో యద్వల్లభ్యాస్తత్తదుపాయతః, 35

తా॥ ఓంకారముతో నాత్మను ధ్యానించుట యుపాయము. దానిచే తబ్రహ్మము తెలియఁబడును. తిలలనుండి నూనె మొదలగునవి నాయాయుపాయములతో నెట్లుతీయఁబడునో యట్లు.

శ్లో॥ సర్వవ్యాపినమాత్మానం క్షీరే సర్పిరివార్పితం,
ఆత్మవిద్యాతపోభ్యాం తముపలభ్య విముచ్యతే. 36

తా॥ పాలలోనేయివలె సర్వత్రాజగత్తులో వ్యాపించియున్న యాత్మను యాత్మజ్ఞానముచేతను, తపస్సుచేతను. తెలిసికొనిముక్తినిఁబొందును.

శ్లో॥ యదుక్తం ప్రణవధ్యానం స యోగస్తత్ర యత్నవాన్,
మనో బ్రహ్మణి యుంజానస్తత్సాక్షాత్కురుతే ధియా. 37

తా॥ ఏప్రణవధ్యానము చెప్పఁబడెనో యది యోగమనఁబడును దానికే యత్నించువాఁడును మనస్సును బ్రహ్మమందుఁ గూర్చినవాఁడగుచు బుద్ధితో బ్రహ్మమును సాక్షాత్కరించుకొనును.

శ్లో॥ ఉరోంసమూర్ధస్థానేషు త్రిషు దేహం సమున్నతం,
అవస్థాప్యాసనం జిత్వా ప్రత్యాహారం సమాచరేత్. 38

తా॥ వక్షస్థలము, శిరస్సు, భుజశిరస్సులు, మూఁటియందు దేహము నున్నతముగానుంచి యాసనమునజయించి (అనఁగా లొంగదీసుకొని) ప్రత్యాహారము చేయవలెను.

శ్లో॥ హృద్యక్షాణాం నిరోధో యః ప్రత్యాహారః స ఉచ్యతే,
జయేత్ప్రాబల్యమక్షాణాం ప్రాణాయామేన ధైర్యవాన్, 39

తా॥ ఇంద్రియములను హృదయమందు నిలుపుటయే ప్రత్యాహారమనఁబడును. ప్రాణముల ప్రాబల్యమునుఁ బ్రాణాయామముచేత ధైర్యముకలవాఁడై జయింపవలెను.

శ్లో॥ ప్రాణాధీనవ్యాపృతానామక్షాణాం ప్రాణరోధనాత్,
నిరోధః స్యాత్తతశ్చిత్తం ధారయేతాప్రమాదతః 40

తా॥ ప్రాణమున కధీనమైన వ్యాపారముకల యింద్రియములకు ప్రాణమును నిరోధించుటయే నిరోధము. పిమ్మట పొరపాటులేక మనస్సును నిలుపవలెను.

శ్లో॥ సమే శుచౌ శర్కరాది మశకాదివివర్జితే,
మనోఽనుకూలేఽవస్థాయ దేశే ధ్యానం సమాచరేత్. 41

తా॥ హెచ్చు తగ్గులులేనిది, శుచియగునది, రాళ్ళు మొదలగునవి

లేనట్టిది, దోమలు మొదలగునవి లేనట్టిది, తనమనస్సునకిష్టమగు ప్రదేశ మందుఁ ధ్యానమునుజేయవలెను.

శ్లో॥ నాడీరూపాణి నీహారధూమాన్యత్ర విభాంతి చేత్,
బ్రహ్మసన్నిధిమాప్తా ధీరితి నిశ్చీయతాం తదా. 42

తా॥ మంచుపొగలవలె నాడీరూపములు కనఁబడినట్లయిన బుద్ధిబ్రహ్మ సమీపమునకుఁజేరెనని యపుడునిశ్చయింపవలెను.

శ్లో॥ నిర్జరత్వవితృష్ణత్వ శుభగంధాది చేద్భవేత్,
యోగసిద్ధిః ప్రవృత్తేతి జ్ఞాత్వా యోగే స్థిరో భవేత్. 43

తా॥ ముసలితనములేకుండుట, దాహములేకుండుట, సుగంధము వాసించుట మొదలగునవి కలిగిన యోగసిద్ధి ప్రారంభించినదని తెలిసి యోగమందు నిలుకడగలవాఁడు కావలయును.

శ్లో॥ మేఘచ్ఛన్నం చంద్రబింబం మేఘాపాయేతినిర్మలం,
తథైవ బుద్ధిచాంచల్యశాంతావాత్మా ప్రసీదతి. 44

తా॥ మేఘముతోఁగప్పఁబడిన చంద్రబింబము మేఘముపోయిన పిమ్మట నతినిర్మలమగునట్లు బుద్ధిచాంచల్యము శాంతించగా నాత్మనిర్మలంబగును,

శ్లో॥ స్వాత్మతత్వప్రసాదేన బ్రహ్మతత్వం ప్రసీదతి,
శాస్త్రోద్బుద్ధం బ్రహ్మతత్వమాత్మత్వేనానుభూయతామ్. 45

తా॥ తనయాత్మతత్వము ప్రసన్నమగుటచేతఁ బ్రహ్మతత్వము ప్రసన్నమగును. అదివఱకు శాస్త్రములవలనఁ దెలిసికొన్న బ్రహ్మతత్వము తానేయని యనుభవము నొందఁగలుగును.

శ్లో॥ అజం ధ్రువం మాయికైస్తైః కార్యైః సర్వైర్వివర్జితం,
జ్ఞాత్వా దేవం పరాత్మానం సర్వపాపైర్విముచ్యతే. 46

తా॥ జన్మలేనిది, నిత్యమైనది, నాయామాయాకార్యములు లేనిదియు నగుదానింగాఁబరమాత్మను దెలిసికొని సర్వపాపములచే విడువంబడును

శ్లో॥ ఏష దేవః సర్వదిక్షు వహ్న్యాదిష్వఖిలేషు చ,
వర్తతే తంవిచింత్యాథ ప్రణమేత్సర్వథైవ తమ్. 47

తా॥ ఈ దేవుఁడన్నిదిక్కులయందును, యగ్ని మొదలగు సర్వవస్తువు

లయందునుఁగలఁడు. అతనిఁధ్యానించి సర్వకాలములందును ఆతనికీనమ స్కరింప వలెను.

శ్లో॥ తత్త్వయోగౌ సముద్దిష్టావుత్తమస్యాధికారిణః,
అథ సోనాధకం వస్తు మందం ప్రత్యభిధీయతే. 43

తా॥ ఉత్తమాధికారినిమిత్తముతత్వమునుయోగమునుచెప్పఁబడినవి. పిమ్మట మందాధికారికి యుపాధివిశిష్టమైన యాత్మ బోధింపఁబడు చున్నది.(అనఁగాసూక్ష్మబుద్ధికి నిర్గుణోపాసన మందబుద్ధికి సగుణోపాసన యున్నట్లుతోఁచుచున్నది)

శ్లో॥ ఐంద్రజాలికవన్మాయా జాలవానేక ఈశ్వరః,
నియచ్ఛన్శక్తిభిర్లోకాన్సృజతే సంహరత్యపి॥ 49

తా॥ ఇంద్రజాలము చేయువానివలె మాయయనెడు వలను పఱచియున్న యీశ్వరుఁడు తనశక్తులతో లోకములను నియమించుచు, సృష్టించు, సంహరించుచుండును.

శ్లో॥ ఏక ఏవేశ్వరస్తాదృక్ ద్వితీయో నైవ విద్యతే,
జనానాం ప్రత్యగాత్మాసౌ జగత్సృష్ట్యాది కార్యపి ॥ 50

తా॥ ఒకఁడే యీశ్వరుఁడు అట్టివాఁడు రెండవవాఁడు మఱిలేఁడు. జనులకుఁబ్రత్య గాత్మయతఁడే జగత్తునకు సృష్ట్యాదికార్యములను జేయు వాఁడును నతఁడే.

శ్లో॥ స విరాడ్రూపతాం ప్రాప్య విశ్వతశ్చక్షురాత్మవాన్,
సర్వేషాం చక్షురాద్యా యే తదీయా ఏవ తేఽఖిలాః॥ 51

తా॥ అతఁడువిరాడ్రూపుఁడైసర్వత్రాకనులు కలవాఁడుఅందఱకుఁగల చక్షురాదీంద్రియములేవో యవన్నియు నతనివే— (సహస్రశీర్షాపురుషః ఇత్యాదిగాఁజెప్పిన జగచ్ఛరీరునకు విరాట్పురుషుఁడని పేరు.)

శ్లో॥ యో దేవానామితి ప్రోక్తైస్త్రిభిర్మంత్రైస్త మీశ్వరం
ముముక్షుః ప్రార్థయేతైవ సదా బుద్ధివిశుద్ధయే॥ 52

తా॥ యోదేవానామిత్యాది మూఁడు మంత్రములచేతను జెప్పఁబడిన యీశ్వరుని ముముక్షువులు తప్పక ప్రార్థింపవలెను. బుద్ధిశుద్ధి కలుగును.

శ్లో॥ తతః శుద్ధమతిర్బ్రహ్మ సర్వభూతేష్వవస్థితం,
అంతర్బహిశ్చ సంవ్యాప్తం జ్ఞాత్వా స్యాన్మృతి వర్జితః॥ 53

తా॥ అందువలనఁబుద్ధి శుద్ధికలవాఁడై సర్వభూతములందు నిల్చిలోప లను బయటను వ్యాపించియున్న బ్రహ్మమును దెలిసికొని మరణము లేని వాఁడగును,

శ్లో॥ శ్వేతాశ్వతరనామాహం పురుషం వేద్మి తం ప్రభుం,
అన్యోఽపితం విదిత్వైవ మృత్యుమత్యేతి నాన్యథా॥ 54

తా॥ శ్వేతాశ్వతరుఁడను పేరుగలనేను ప్రభుఁడైన యాపురుషుని దె లిసికొంటిని. ఇట్లు యితరుఁడుగూడ నతనిందెలిసి మృత్యువును యతిక్ర మించును. తప్పదు.

శ్లో॥ యస్మాత్పరం నాపరం వా కించిదస్తి తదద్వయం,
వృక్షవన్నిశ్చలం తేన పూర్ణం సర్వమిదం జగత్ ॥ 55

తా॥ దేనికంటె తక్కువది, యెక్కువది యింకొకటిలేదో యదియద్వితీ యవస్తువు చెట్టువలేకదలకున్నది.ఈజగమంతయు దానితోనిండియున్నది

శ్లో॥ ఏతద్విదుర్మృత్యుహీనా స్తే స్యుర్యే తు నతద్విదుః,
తే దుఃఖమేవ గచ్ఛంతి నతత్సోపాధికేక్షణే॥ 56

తా॥ ఎవరుదీనిని తెలియుదురోవారు మృత్యువునొందరు. ఎవరుతెలి యరోవారు దుఃఖమునే పొందుదురు. ఉపాధితోఁగూడిన బ్రహ్మమును ాచినవు [సగుణబ్రహ్మోపాసకులకు] డాదుఃఖములు కలుగవు.

శ్లో॥ దుర్లక్ష్యో నిరుపాధ్యాత్మా సూక్ష్మధీవర్జితైర్నరైః
సులక్ష్య ఏవ సోపాధిస్తస్మాదేవం స్మరేదముమ్ ॥ 57

తా॥ నిరుపాధికమైనఆత్మసూక్ష్మబుద్ధిలేనివారికిఁజూడశక్యముకాదు. ాధికాత్మ చూడశక్యమగును. కనుక నిట్లతనిని స్మరింపవలెను.

శ్లో॥ సర్వాననశిరోగ్రీవః సర్వభూతగుహాశయః,
వశీ సర్వస్య లోకస్య స్థావరస్య చరస్య చ 58

॥ అన్నివైపుల ముఖములు, కంఠములుకలవాఁడు లేక యందరిముఖ లు, యందరికంఠములు తనముఖములుగాను కంఠములుగాను కల ఁడు. సర్వభూతములహృదయగోళమందుండువాఁడు స్థిరచరరూపమైన కమంతటిలోయున్నవాఁడు. లేక సర్వలోకమును దనవశముగాఁ జేసి వాఁడును.

శ్లో॥ విశ్వాకారజనేః ప్రాక్చ సర్వవ్యవహృతిక్షమః,
అపాణిపాదో జవనో గృహీతా సర్వశక్తియుక్ ॥ 59

తా॥ ప్రపంచరూపమునఁదాను జన్మించకమునుపు సర్వవ్యవహార మునకు సమర్థుఁడైయున్నాఁడు. పాదములు చేతులులేనివాఁడయ్యును వేగముగానడచును. అన్నిఁటిని గ్రహించువాఁడును సర్వశక్తులుకలవాఁడు.

శ్లో॥ అణోరణీయాన్దుర్లక్ష్యో మహీయాన్మహతః స్ఫుటః
ఇత్యాత్మానం శాస్త్రదృష్ట్యా పశ్యతో నాస్తి దుఃఖితా ॥ 60

తా॥ చిన్నవస్తువులకంటె మిక్కిలిచిన్నవాఁడై చూడశక్యముకాని వాఁడు. గొప్పవస్తువుకంటె గొప్పవాఁడు. స్పష్టముగాఁగనఁబడువాఁడు; అనియాత్మను శాస్త్రదృష్టితోఁ జూచువానికి దుఃఖముండనేరదు.

శ్లో॥ స్థూలదర్శీ తు సాకారే సార్వాత్మ్యే వాసితే సతి,
నిరాకారం తతో బోద్ధుం ప్రార్థయేత్తైశ్వరం వపుః ॥ 61

తా॥ స్థూలదృష్టికలవాఁడు సాకారబ్రహ్మ సర్వాత్మస్వరూపుఁడను భావము నిరూఢముగాఁగలవాఁడయ్యేనేని తరువాత నిరాకారబ్రహ్మ మును తెలిసికొనుటకు యీశ్వరశరీరమును బ్రార్థించవలెను.

శ్లో॥ య ఏకో వర్ణ ఇత్యాది స్తువన్మంత్రచతుష్టయాత్,
ప్రార్థ్యాథ మాయాజీవౌ చ బుద్ధసుప్తౌ విచారయేత్, ॥ 62

తా॥ "యఏకోవర్ణ" యిత్యాదిమంత్రములు నాల్గింటితోస్తుతించుచు పార్థించి మాయను, జీవుని, ప్రబుద్ధజీవుని, సుషుప్తిపొందిన జీవునివిచా రింపవలెను.

శ్లో॥ లోకే కాచిదజా వర్ణత్రయోపేతా బహుప్రజాః,
సృజతే తామజః కశ్చిత్సేవతేఽన్యస్తు తాం త్యజేత్॥ 63

తా॥ లోకములో నొకానొక యాడమేక మూఁడురంగులు కలదైయ నేకములైన పిల్లలను కనుచున్నది. ఒక మగమేక దానినను సరించి సేవిం చుచున్నది. మఱియొక మగమేక దానిని విడుచును.

శ్లో॥ తేజోఽబన్నాత్మికా తద్వన్మాయా వర్ణైస్త్రిభిర్యుతా,
ఆసక్తో భజతే మాయాం విరక్తస్తు విముంచతి. 64

తా॥ అగ్నే తేజస్సు, నీరు, అన్నము, యనుమూఁడు వర్ణములతోఁ

గూడినది మాయ. కోరికలు కలవాఁడు మాయను సేవించును. విరక్తుడు విడుచును.

శ్లో॥ విరక్తః కర్తృకర్తారౌ విచింత్యాత్స్వస్య విగ్రహే,
చిచ్ఛాయావా నహంకారః కర్తా చిద్భాతి కేవలా. 65

తా॥ విరక్తుఁడైనవాఁడు కర్తను, యకర్తను యాలోచింప వలెను. తన శరీరమందుఁ జిచ్ఛాయకల యహంకారము కర్త. చిత్తు కేవలము. (ఏదాని సంబంధములేక శుద్ధమగుటకుఁ గేవలమని పేరు)

శ్లో॥ పాదపే క్షుధితః పక్షీ ఫలమత్తీతరః పునః,
పశ్యన్నాస్తే తథా విద్యాద్భోక్తృతత్సాక్షిణావుభౌ॥ 66

తా॥ చెట్టుపైనియాఁకలిఁగొన్న పక్షిఫలమును దినును. ఆకలిలేనిపక్షి చూచుచుండును. అట్లేభోక్తను, సాక్షినియుభయమును దెలియనగును.

శ్లో॥ చిచ్ఛాయాగతభోక్తృత్వం సాక్షిణ్యారోప్యతే భ్రమాత్ ,
అనీశ్వరోఽయం సాక్షీతి శోకో భవతి మోహతః ॥ 67

తా॥ చిచ్ఛాయయందున్నభోక్తృభావమునుసాక్షియందుభ్రమవలన నారోపింపఁబడుచున్నది. సాక్షియీశ్వరుఁడు కాడన్నశోకము భ్రాంతి వలనఁగలుగుచున్నది.

శ్లో॥ నిత్యతృప్తేశ్వరత్వం తత్సాక్షితత్వం తదీక్షతే,
యదా తదా వీతశోకో మహిమాన మవాప్నుయాత్, 68

తా॥ నిత్యతృప్తమైన యీశ్వరత్వమును యాసాక్షితత్వమును గా నెప్పుడు చూచునోయప్పుడు దుఃఖరహితుఁడై మహిమను బొందును.

శ్లో॥ ఋచో దేవాశ్చ శబ్దార్థా యస్మిన్నాత్మని కల్పితాః,
యస్తం నవేదతస్యర్భి కిం స్యాద్యో వేత్యసౌ కృతీ॥ 69

తా॥ ఋక్కులు, దేవతలు, శబ్దార్థములును, యేయాత్మయందుఁగల్పింపఁబడినవో, వానినెవఁడు తెలిసికోనెనో వానికి ఋక్కులతోనేమి ప్రయోజనము? ఎవఁడెఱుఁగునోవాఁడు కృతకృత్యుఁడు.

శ్లో॥ ఛందాంసి యజ్ఞా నాన్యచ్చ మాయావీ సృజతేఽఖిలం,
జీవాత్మనా ప్రవిశ్యాస్తే సన్నిరుద్ధో వపుష్యయమ్ ॥ 70

తా॥ వేదములను, యజ్ఞములను, యితరమును మాయతోఁగూడిన

యీశ్వరుఁడు సర్వమును సృజించుచున్నాఁడు. ఇతఁడు శరీరమందుఁ బ్ర వేశించి జీవరూపముతో నిమిడియున్నాఁడు.

శ్లో॥ మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం
తస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్ ॥ 71

తా॥ మాయను బ్రకృతియని తెలియవలెను. మాయావంతుఁడుమ హేశుఁడు. అతని యవయవములైన భూతములతో నీజగత్తంతయు వ్యాపింపఁబడియున్నది.

శ్లో॥ ఈశో యః స్వత ఏకః సన్జీవాకారై రనేకశః,
యోనిం యోనిం ప్రజత్యేతమీశం జ్ఞాత్వా నసంసరేత్॥ 72

తా॥ ఎవఁడీశ్వరుఁడో యతఁడొక్కఁడేయగుచుఁ జీవాకారము లనేకములనొంది ప్రతియోనియందును బుట్టుచున్నాఁడు. ఈశ్వరుని తెలిసినచో సంసారముండదు.

శ్లో॥ ప్రతిబంధస్య బాహుళ్యాద్యో దేవేత్యాది మంత్రితః,
పునః పున ర్భజేతేశం ప్రతిబంధ నివృత్తయే ॥ 73

తా॥ ప్రతిబంధ మధికమైనందున "యేదేవా" యిత్యాది మంత్రముతో మాటిమాటికి నీశ్వరుని భజించిన ప్రతిబంధము నివృత్తినొందును.

శ్లో॥ అదృష్టప్రతిబంధో యో నివర్త్య భజనేన తం,
దృష్టో యః ప్రతిబంధస్తం విచారేణ జయేత్పునః॥ 74

తా॥ తనకుఁగనఁబడని ప్రతిబంధము కలవాఁడు భజనముచేత నాప్రతి బంధమును నివర్తించి, కనఁబడుచున్న ప్రతిబంధమును విచారణముచేతఁదొలఁగించు కొనవలెను.

శ్లో॥ సూక్ష్మేభ్యః పరమాణుభ్యోఽప్యతిసూక్ష్మో నలక్ష్యతే,
బహిర్ముఖైః స్వతః సోయం విశ్వం వ్యాప్యావతిష్ఠతే॥ 75

తా॥ సూక్ష్మములైన పరమాణువులకన్న నతిసూక్ష్ముఁడై బహిర్ముఖులచేతఁజూడఁబడడు. స్వయముగా నతఁడు ప్రపంచమునంతట వ్యాపించియున్నాఁడు

శ్లో॥ జగతః పాలనేనాయమస్తీత్యాదౌ విబుధ్యతాం,
బ్రహ్మర్షయో దేవతాశ్చ యోగేనైతం విజానతే॥ 76

తా॥ జగత్తును పరిపాలించుటవలన (అనగానిలిపి యున్నందునని తా॥) నున్నాఁడని తెలియవలెను. ఇతనినియోగముచేత బ్రహ్మాదులును, దేవతలును జెలియుచున్నారు.

శ్లో॥ క్షీరే ఘృతనిమిత్తం యత్సారం తద్ధి మతేక్ష్యతే,
తథావృత్తినిరోధిన్యా సూక్ష్మం వస్తు ధియేక్ష్యతామ్ ॥ 77

తా॥ నేతికిఁగారణమైన వెన్న పాలలో నేదికలదో దానిని బుద్ధిమంతుఁడెఱుంగును. అట్లే వృత్తులను నిరోధించినబుద్ధితో సూక్ష్మవస్తువు నెఱుంగవలయును.

శ్లో॥ దివారాత్రిస్తమశ్చాన్యద్యస్మిన్నాస్తి న కించన,
నోర్ధ్వం నతిర్యక్తద్వస్తు నదృష్టాంతోఽస్య విద్యతే। 78

తా॥ పగలు, రాత్రి, చీఁకటి, యింకనితరమును దేనియందు లేవో, మఱేమియులేవో, ఊర్ధ్వముగాలేదో,యడుగుగా లేవో యావస్తువు. దీనికి సరియైన దృష్టాంతవస్తువులేదు.

శ్లో॥ దృగ్గోచరే తస్య రూపం నాస్త్యతఃకోఽపి నేక్షతే ,
అజాత ఇతి మంత్రాభ్యామంతర్దృష్ట్యా భజేత తమ్ ॥ 79

తా॥ కంటికిఁగనపడుచున్నవాటిలోనతనిరూపములేదు. కనుక నెవ్వఁడును నతనిఁజూడలేడు. "అజాత" యనురెండుమంత్రములచేత నంతర్దృష్టితో నతనిసేవింపవలెను.

శ్లో॥ పునశ్చైవం వివేక్తవ్యం విద్యావిద్యే నిజాత్మగే ,
అవిద్యయా బధ్యతేఽసౌ విద్యయాతు విముచ్యతే ॥ 80

తా॥ మరలవిద్యావిద్యలను వివేకించవలెను. తనయాత్మయందే నవి యున్నవి. అవిద్యచేత జీవుఁడు బంధించఁబడుచున్నాఁడు. విద్యచేతవిముక్తిని బొందుచున్నాఁడు.

శ్లో॥ అవిద్యా కల్పితోపాధి భేదాదీశత్వ జీవతే ,
చైతన్యస్య భవేతాం యే కథ్యేతే తే క్రమాదిహ ॥ 81

తా॥ ఈశ్వరత్వ జీవత్వములు యవిద్యచేత నుపాధి భేదమునుబట్టి చైతన్యమునకుఁగల్పితములు. అవి క్రమముగా నిచటఁజెప్పఁబడును.

శ్లో॥ హిరణ్యగర్భ ముత్పన్నమాదౌ జ్ఞానం బిభర్తియః,
ఏకైకమంతఃకరణం బహుధా వికరోత్యయమ్॥

తా॥ హిరణ్యగర్భుఁడు పుట్టెను. మొదటజ్ఞానమును భరించుచున్నాఁడు. ఒకొక్కయంతఃకరణమును పలువిధములుగా నితఁడు వికారము నొందించుచున్నాఁడు.

శ్లో॥ అధశ్చోర్ధ్వం దిశః సర్వా భ్రాజతేఽసౌ ప్రకాశయన్,
భారం వహేద్యథానడ్వాన్జగద్భారం వహేత్తథా॥

తా॥ క్రిందను, మీఁదను, యన్నిదిశలను యితఁడు ప్రకాశింపఁజేయుచుఁ బ్రకాశించుచున్నాఁడు. ఎట్లనిన— ఎద్దు, భారమునెట్లు మోయునో యట్లు జగద్భారమును వహించుచున్నాఁడు.

శ్లో॥ యో భావాన్ క్షీరబీజాదీన్దధివృక్షాదిరూపతః,
పరిణామం నయేత్సోఽయం గుణాంస్త్రీన్వినియోజయేత్॥

తా॥ ఎవఁడు క్షీరము, బీజము మొదలగువాటిని, పెరుగు, వృక్షము రూపమునఁ బరిణామము నొందించునో యతఁడు మూఁడు గుణములను వినియోగించును.

శ్లో॥ అవిద్యాకృతమీశత్వం తదిదం స్పష్ట మీరితం,
వేదగుహ్యోపనిషదా తస్య తత్త్వముదీరితమ్ ॥

తా॥ అవిద్యచేతఁ జేయఁబడిన యీ యీశభావము స్పష్టముగాఁ జెప్పఁబడెను. వేదమందు రహస్యమైన యుపనిషత్తుచేత దాని తత్త్వమునిరువఁబడెను.

శ్లో॥ అవిద్యాకృతజీవత్వమథ స్పష్టముదీర్యతే,
సత్త్వం రజస్తమశ్చేతి గుణైర్జీవః సమన్వితః ॥

తా॥ అవిద్యచేతం జేయఁబడిన జీవత్వమును స్పష్టముగాఁ జెప్పుచున్నది. సత్త్వము, రజస్సు, తమస్సు, యనెడు గుణములతో జీవుఁడు కూడియున్నాఁడు.

శ్లో॥ స ఫలార్థం కర్మ కుర్యాద్భుంక్తే తస్యైవ తత్ఫలం,
దక్షిణోదగధోమార్గైః సంసరత్యేవ కర్మభిః ॥

తా॥ అతఁడు ఫలముకొఱకుఁ గర్మచేయుచున్నాఁడు. దాని ఫ

నతఁ డనుభవించుచున్నాఁడు. దక్షిణమార్గము, యుత్తరమార్గము, యధోమార్గము మొదలైన కర్మలవలన సంసారము ననుభవించుచున్నాడు

శ్లో॥ అంగుష్ఠమాత్రహృన్నిష్ఠః స్వప్రకాశః ససూర్యవత్,
అహంకారోపాధికః సన్సంకల్పాన్కురుతే బహూన్॥ 88

తా॥ అంగుష్ఠమాత్ర హృదయమందున్నవాఁడై సూర్యునివలె స్వయం ప్రకాశుఁడునునై యహంకార ముపాధిగాఁగలిగి యనేక సంకల్పములం జేయుచుండును.

శ్లో॥ బుద్ధివృత్త్యాత్మ చైతన్య సంయోగాదేష చేతనః,
స సంకోచవికాసాభ్యాం తైస్తైర్దేహైః సమో భవేత్॥ 89

తా॥ బుద్ధివృత్తియు, నాత్మచైతన్యము కలిసినందున నీజీవుఁడు చేతనుఁడగుచున్నాఁడు. అతఁడు సంకోచ- ముడుచుకొనుట, వికాసాభ్యాం -విడుట; యీరెంటిచేత నాయాదేహములతో సమానపరిమాణము కలవాఁడగుచున్నాఁడు.

శ్లో॥ నైవ స్త్రీ న పుమానేష నైవ చాయం నపుంసకః,
యద్యచ్ఛరీరమాదత్తే తేన తేన స కథ్యతే॥ 90

తా॥ అతఁడు స్త్రీకాఁడు; పురుషుఁడునుకాఁడు; నపుంసకుఁడును గాఁడు, ఏయేశరీరములను బొందునోనాయాశరీరలింగములతోఁ జెప్పఁబడును

శ్లో॥ అవిద్యాధీన జీవేశావుక్తౌ యత్తత్త్వమేతయోః
తద్విద్యాసిద్ధయే కాలస్వభావాదీన్విచారయేత్ ॥ 91

తా॥ అవిద్యకునధీనులై యున్న జీవుని, యీశ్వరుని జెప్పి వారియిద్దఱి తత్త్వము నావిద్యాసిద్ధికొఱకుఁ గాలస్వభావాదులను విచారింపవలెను.

శ్లో॥ మూలకారణతైతేషాం న యుక్తా జనిమత్త్వతః,
దేవస్య మహిమా యోఽసౌ మాయాఖ్యస్తస్య యుజ్యతే॥ 92

తా॥ వీనిద్దఱికిని జన్మమున్నందున వీరుమూల కారణులనుట యుక్తముకాదు. దేవునిమహిమ యనఁబడుమాయయను నదేది కలదో యామహిమకు మూలకారణత చెప్పుటయుక్తము.

శ్లో॥ తస్మహిమ్నావృతం సర్వం కాలం చ కర్మయస్య [illegible],
భూతభవ్యాదిరూపేణ భిన్నోఽసౌ జాయతే తతః॥ 93

తా॥ ఆ (మహిమ) మాయసర్వము నిండియున్నది. అది కాలమును గూడ నడిపించుచున్నది. ఆకాలము దానివలననే భూతభవిష్య ద్రూపముగా ననేకభేదములు కలిగియున్నది.

శ్లో॥ జలాగ్న్యాది సముత్పత్తౌ స్వభావః సహజాయతే,
యదృచ్ఛా పంచభూతాని ప్రధానం చేతి మాయికమ్॥ 94

తా॥ జలము, అగ్ని మొదలగువాటి యుత్పత్తితో స్వభావము కూడ బుట్టినది. యదృచ్ఛయుఁ బంచభూతములు ప్రధానము. ఇవిమాయవలనఁబుట్టినవియే.

శ్లో॥ మూలకారణతాస్త్యేవ మాయాయా జన్యభావతః,
అవాంతరం కారణత్వం కాలాదీనాం భవత్విదమ్॥ 95

తా॥ మాయకు మూలకారణమున్నదియే, మాయాకార్యము లైనందునఁగాలాదులకు నవాంతరకారణత్వ మనునదియుండవచ్చును. (అవాంతరము-మధ్యనువచ్చినది. కాలాదులుకొన్నిటికిఁ గారణములును, మాయకుఁగార్యములునగునని తా॥]

శ్లో॥ ఏకం ప్రధానం ద్వే పుణ్యపాపే సత్త్వాదికాస్త్రయః,
అష్టౌ ప్రకృతయో భూమిముఖ్యాస్తైర్జాయతే వపుః॥ 86

తా॥ ప్రధానమొకటి; పుణ్యపాపములు రెండు. సత్త్వాదిమూఁడు గుణములు పంచభూతములుగా నెనిమిది ప్రకృతులు. వీటియన్నిఁటిచేతను శరీరముత్పత్తి పొందుచున్నది.

శ్లో॥ యో మాయావీ స సర్వేషామాదిః కాలత్రయాత్పరః,
విశ్వరూపం స్వచిత్తస్థం తముపాస్య ప్రసాదయేత్॥ 87

తా॥ మాయావంతుఁడెవఁడో యతఁడే సర్వమునకు నాదియైన వాఁడు. అతఁడు మూఁడుకాలముల నతిక్రమించియున్నాఁడు. విశ్వరూపుఁడును. దనమనస్సునందుండు వాఁడునగు నాయీశ్వరు నుపాసించి యనుగ్రహమును బొందవలయును.

శ్లో॥ సంసారవృక్షాత్కాలాది శాఖాయుక్తాత్పరో హ్యయం,
ధర్మావహం పాపనుదం స్వచిత్తస్థం సమీక్ష్యతామ్॥ 98

తా॥ కాలముమొదలగు శాఖలతోనిండిన సంసారవృక్షమునకు మీ

దనతఁడున్నాఁడు ధర్మమునుగలిగించునట్టి, పాపముల నశింపఁజేయునట్టి యీదేవుని తనమనస్సునందునట్టి యీదేవునిఁజూడవలయును. లేక తన మనస్సుననున్నవానిఁగాఁ జూడవలెను.

శ్లో॥ విష్ణ్వాదీనామీశ్వరాణాం పరమంతం మహేశ్వరం,
దేవానాం పరమందేవం విదామోఽస్య ప్రసాదతః॥ 99

తా॥ ఈశ్వరులైన విష్ణువు మొదలగువారికి మీఁదనున్న మహేశ్వరుఁడును దేవతలందఱికినిఁ బరమదేవుఁడును నగువానిని, యతని యనుగ్రహమువలనఁ దెలియుదము గాక!

శ్లో॥ న తస్య వపురక్షం చ విద్యతే తత్సమోఽపి న,
పరాస్య శక్తిర్వివిధా బల జ్ఞానక్రియాదికా ॥ 100

తా॥ అతనికి శరీరములేదు. ఇంద్రియములునులేవు. అతనితోసమానుఁడునులేఁడు అతనిశక్తియన్నిఁటిన మించినది. వివిధమగునది. బలము, జ్ఞానము, క్రియా యిత్యాదిరూపములు శక్తివి.

శ్లో॥ సోఽధిష్ఠానతయా సర్వకారణం కారణాధిపః,
యే జీవా అధిపస్తేషాం నాన్యోఽస్యాధిపతిర్భవేత్॥ 101

అతఁడాధారమగుటచేతసర్వకారణమగుచున్నాఁడు కారణములన్నిఁటికి నధిపతి.జీవులెవరుకలరోవారికందఱికినధిపతి.అతనికి తగుఁడధిపతులేరు.

శ్లో॥ యస్తంతు నామ ఇత్యాదిమంత్రేణ ప్రార్థయేత్తతః,
ఏకో దేవః సర్వదేహే గూఢో వ్యాపీ చ సర్వతః ॥ 102

తా॥ "యస్తంతునామ" ఇత్యాది మంత్రములతో నతనిఁబ్రార్థింపవలెను. ఒక్కఁడే దేవుఁడన్ని శరీరములందు గూఢముగా నున్నాఁడు సర్వవ్యాపియు నగును.

శ్లో॥ సర్వప్రాణ్యంతరాత్మాఽసావధ్యక్షః సర్వకర్మణాం,
సర్వభూతాశ్రయః సాక్షీ నిర్గుణః శుద్ధచిద్వపుః॥ 103

తా॥ అతఁడన్నిప్రాణులకు నంతరాత్మ సర్వకర్మలకు నధిపతి. సర్వభూతములకు నాధారము. సాక్షి నిర్గుణుఁడు శుద్ధ చిద్రూపుఁడు.

శ్లో॥ యే తు పశ్యంతి తం ధీరాస్తేషాం స్యాచ్ఛాశ్వతం సుఖం,
నిత్యం తం చేతనం బుద్ధ్వా ప్రాప్నుయాచ్ఛాంతి మక్షయామ్॥ 104

తా॥ఏధీరులతనింజూతురో వారికిశాశ్వత సుఖముకలుగును. నిత్యునిఁగాను, చేతనునిగా సతనిని దెలిసికొనిన యక్షయమైన శాంతినిబొందును.

శ్లో॥ అశక్యం తత్సుఖం వక్తుం త దేతదను భూయతే,
ఇతి తత్త్వవిదః ప్రాహురుపాయః శ్రూయతామిహ॥ 105

తా॥ ఆసుఖము చెప్పశక్యముగానిదని అది యనుభవింపఁ బడుచున్నదని తత్వవేత్తలు చెప్పుచున్నారు. దీనికుపాయము వినవలసినది.

శ్లో॥ వివేకయోగ స్తద్బోధ హేతు స్తత్వ వివేకతః,
యథాశాస్త్రం వివిచ్యానుభవంతి దృఢయోగతః ॥ 106

తా॥ వివేకమనఁడు యోగమతనికిఁ దెలియుటయే గారణము. కనుకఁదత్వ వివేకమువలన యథాశాస్త్రముగా వివేకించి, దృఢయోగమువలన ననుభవింతురు.

శ్లో॥ సూర్యచంద్రాదయః సర్వభాసకా అపి తత్సుఖం,
నైవ భాసయితుం శక్తా భాస్యంతే కింతు తేన తే॥ 107

తా॥ సూర్యచంద్రాదు లన్నిఁటిని బ్రకాశింపఁ జేయుచున్నను, నవి యన్నియు నాసుఖమును భాసింపఁజేయఁజాలవు. దానివలననే యివిప్రకాశింపఁజేయఁబడును.

శ్లో॥ చిత్సుఖాత్మా స్వప్రకాశో భాసతే ప్రథమం స్వయం,
సూర్యాదయ స్తస్య చితా భాసంతే న చితాన్యయా॥ 108

తా॥ చిద్రూపుడు సుఖరూపుఁడు; స్వప్రకాశుఁడు తొలుతఁదాను స్వయముగాఁ బ్రకాశించును, అతని చిద్రూపముతో సూర్య బింబాదులు భాసించుచున్నవి. ఇతరచిత్తుచేతఁ బ్రకాశింపవు.

శ్లో॥ ఏకాకీ సూర్యవద్యోఽయం సర్వం వ్యాప్నోతి భాసయన్
తం యో వేత్తి స ఏవేశో నాస్త్యన్యో హేతురీశనే॥ 109

తా॥ సూర్యునివలెనే యితఁడొక్కఁడే సర్వమును బ్రకాశింపఁజేయుచు వ్యాపించును, అతని నెవఁడు తెలియునో వాఁడే యీశ్వరుఁడు అతనిఈశ్వరత్వమునకు మఱియొక హేతువులేదు. అనఁగాస్వయమీశుఁడని తా॥

శ్లో॥ జ్ఞాన్యేవ విశ్వకృత్కాలః కాలః సత్వాది భాసకః,
ప్రధాన జీవయోః స్వామీ హేతుః సంసార మోక్షయోః॥ 110

తా॥ జ్ఞానియే విశ్వమునుఁజేయునట్టి కాలము. కాలమునత్వాదులను భాసింపఁజేయును. ప్రధానమునకుఁజీవునకుఁనధిపతి. సంసారమునకు మోక్షమునకుఁగూడ (జ్ఞానిరో) హేతువగును.

శ్లో॥ విద్యాఫలమిదం బాహ్యాఖ్యం యోగం స్యాత్కదాచన,
తద్ధి శాంత్యై ప్రార్థయేత తం యో బ్రహ్మాణమీశ్వరమ్॥ 111

తా॥ ఈచెప్పిన విద్యాఫలము బాహ్యబుద్ధి నిశ్చలముగా నుండుటకొకప్పు డుపయోగించును. అట్టి బ్రహ్మయునీశ్వరుఁడగు వాని నెవఁడు ప్రార్థించునో యాప్రార్థన శాంతికొఱకగును.

శ్లో॥ హిరణ్యగర్భం సృష్ట్వాదౌ వేదాంతస్మైదదాతి యః,
తం భాసకం స్వాత్మధియో ముముక్షుః శరణం భజే॥ 112

తా॥ హిరణ్యగర్భుని (బ్రహ్మను) సృజించి, యతనికి వేదముల నెవఁడిచ్చెనో, నాబుద్ధిని ప్రకాశింపఁజేయునట్టి యాతనిని ముముక్షువునై నేను సేవించుచున్నాను.

శ్లో॥ నిష్కళం నిష్క్రియం శాంతం నిరవద్యం నిరంజనం,
భజే స్వరూపం భాసమానం తం దగ్ధేంధనవహ్నివత్॥ 113

తా॥ నిష్కళుని, నిష్క్రియుని, శాంతుని, దోషరహితుని, సంబంధములేని వానిని, కట్టెలన్నియుఁ గాలిపోయిన నిప్పువలె స్వప్రకాశుఁడైన వానిని సేవింతును.

* నిష్కళుఁడు— కళలులేనివాఁడు. నిష్క్రియుఁడు— చేష్టారహితుఁడు, అనియర్థము. ఇందువిశేషార్థముఁ గలదు. నిష్కళుఁడు— కళలులేనివాఁడనియే యర్థముచెప్పిన స్వప్రకాశమానుఁడై, సమస్తచరాచర జీవకోటులఁ భాసింపఁజేయుచుఁ జేగీయమానముగ వెలుగొందు పరబ్రహ్మము కళలులేనివాఁడే యగుచోనిఁకనాతనిఁ దెలిసికొన నవసరమేలేదు. సమస్త వేదాంతగ్రంథ భాండారము లన్నియునైంద్రజాలములేయగును కాని, ఇందుఁగలరహస్యమే మనకుఁగావలసినది. అదియే విచారణీయము. పరబ్రహ్మమునుగూర్చి వేదాంత గ్రంథములగు వేదములన్నియు స్తుతించుచున్నవి. పాంచభౌతికతత్త్వములకుఁ జెందిన త్రిమూర్తులనుసూ

క్షుద్రదృష్టితో స్తుతించి యుండలేదు. ఈత్రిమూర్తులనిత్యులు గాన సేవిం చుటవ్యర్థము. ఉదాహరణమునకు రామకృష్ణావతారములఁజూడుము! రామావతారము యిప్పటికినుండెనా? అటులేతక్కుంగల యవతారములును, పరబ్రహ్మము యవతరించనులేదు; నిష్క్రమించనులేదు. ఎప్పటికినిపుట్టని, గిట్టని యేపరబ్రహ్మము కలదోనయ్యది తేఱిచూచుటకు నలవిగానిదైన ప్రకాశముతో వెలుగుచుండును గావున నాతేజమును, జ్ఞానికానివాఁడు చూడలేఁడుకనుక, నట్టివానికిఁ గానరాఁడు కనుకనాతఁడునిష్కళుఁడని చెప్పుట న్యాయము. కళలులేనివాఁడనుట యజ్ఞానపక్షము, పైరీతిఁ జెప్పుటజ్ఞానపక్షము, దూరదృష్టితో నన్నిత్రావుల ననఁగా నిష్కళుఁడు నిష్క్రియుఁడు, నిరవద్యుఁడు, నిరంజనుఁడు గాఁగల శబ్దములంబోలువానికన్నిటికి నిట్టియర్థమునే చెప్పుకొన్నచో వేదాంత గదంబము ధన్యమగును. మనమును పునీతుల మగుదుము. లేని తఱి గాఢాంధకారమే మనకుశరణ్యము. అ. ను. శ.

శ్లో॥ నిష్కళోఽవయవైర్హీనో హేతుహీనో నిరంజనః,
నిరింధనాగ్నిసామ్యంతు మాయా తత్కార్యవర్జనాత్॥ 114

తా॥ నిష్కళుఁడు, అవయవశూన్యుఁడు, హేతువులుతనకు లేనివాఁడు,సంబంధరహితుఁడు, అగువానికి నిరింధనాగ్నిసామ్యము,మాయయుఁదత్కార్యమునతనికి లేనందునఁ దగియున్నది.

శ్లో॥ తాదృశం పరమాత్మానం విదిత్వైవ విముచ్యతే,
వినా జ్ఞానం న ముక్తిః స్యాదితరైః కోటిసాధనైః॥ 115

తా॥ అట్టిపరమాత్మనుఁ దెలిసికొనియే ముక్తినొందును. జ్ఞానములేనిదే కోటిసాధనములు వేఱుగానున్ననుముక్తిదొరుకదు. (జ్ఞానమనఁగా బరమాత్మను దెలియుటయే.]

శ్లో॥ యదా చర్మవదాకాశం వేష్టయిష్యంతి మానవాః,
తదా దేవమవిజ్ఞాయ ముక్తిర్నత్వస్తి తద్వయమ్॥ 116

తా॥ ఆకాశమును, చర్మమును జుట్టినట్లుయెప్పుడు మనుష్యులుఁజుట్టఁగలరో యప్పుడు దేవునెఱుఁగక ముక్తి కలుగును. ఈరెండును యెప్పుడు

ను జరగని పను[illegible].

శ్లో॥ తపసా [illegible] [illegible]ము॥ 11

అత్యా[illegible] [illegible]రాధి

[illegible]షను.

తా॥ [illegible]

చి యత్యా[illegible]ములు [illegible]

శ్లో॥ [illegible] [illegible] 1

[illegible]

తా॥ [illegible]

యీవిషయమును [illegible]

ష్యని కొఱకు [illegible]

శ్లో॥ యః[illegible]

[illegible]

[illegible] ॥ [illegible]

గురుపుసం[illegible]

శించును.

శ్లో॥ [illegible]

[illegible]

[illegible]

తరవివర[illegible]

[illegible]

[illegible]

[illegible]

ర వివర[illegible]

అనుభూతి ప్రకాశము.

త్రయోదశోధ్యాయము.

శ్లో॥ కణ్వో యాజుషశాఖాయాం నానాఖ్యానోపబృంహితాం,
బ్రహ్మవిద్యాముపాచేమాం సంగ్రహేణ బ్రవీమ్యహమ్॥

తా॥ యజుశ్శాఖయందుఁ గణ్వుఁడునానాఖ్యాన ములతోఁగూడియున్న బ్రహ్మవిద్యనేద్దానిని చెప్పెనోదానిని సంగ్రహముగాఁ జెప్పుచున్నాను

శ్లో॥ బృహదారణ్యకప్రోక్తైర్విరాట్సూత్రాదిద్యుపాసనైః.
స్యాద్విరాడాది రూపత్వం స విరాడిహ కథ్యతే॥

తా॥ బృహదారణ్యకమునవిరాడుపాసనసూత్రోపాసన మొదలైనవానిటితోఁజెప్పఁబడిన యుపాసనలతో విరాడాదిరూపత్వమగు చున్నది. విరాట్టుయిపుడు చెప్పఁబడు చున్నది.

శ్లో॥ ఉపాస్తేర్మహిమా తేన భాత్యుపాసన మిచ్ఛతః,
ముముక్షుస్తు విరాడాదిదోషాన్ దృష్ట్వా విరజ్యతే॥

తా॥ ఉపాసనము కోరినవానికి యుపాసనయొక్క మహిమయతనిత భాసించుచున్నది. మోక్షేచ్ఛకలవాఁడు విరాట్టుదోషముల నెఱింగిఉపాసనయందు విరక్తినొందును.

శ్లో॥ అధ్యాయస్య తృతీయస్య చతుర్థబ్రాహ్మణే శ్రుతం,
వైరాజం వపురేతచ్చ శరీరాంతర కారణమ్॥

తా॥ మూఁడవ యధ్యాయము యొక్క నాలుగవ బ్రాహ్మణమం వినంబడిన యీవిరాట్టుయొక్క శరీరముయితరశరీరములకుం గారణవ

శ్లో॥ ఇదం నరగవాశ్వాది వపుస్తత్సృష్టితః పురా,
ఆత్మాసీత్పురుషాకారో బ్రహ్మాండాఖ్యశరీరభృత్॥

తా॥ ఈవిరాడ్రూపమనఁగా, నరులు, గోవున యశ్వాదులశరీర

వీటిసృష్టికిముందు బ్రహ్మాండమనే శరీరమును భరించునట్టి పురుషాకారమైన యాత్మయుండెను.

శ్లో॥ ప్రత్యగ్రూపః పరాగ్రూపాద్వ్యావృత్తోఽనుభవాత్మకః,
ప్రథతే యః స ఆత్మేతి ప్రాహురాత్మవిదో బుధాః ॥

తా॥ ప్రత్యగ్రూపుఁడు పరాగ్రూపునకంటె నితరుఁడు; అనుభవరూపుఁడై, ప్రసిద్ధుఁడై యెవఁడుకలఁడో యతఁడాత్మయని యాత్మవేత్తలయిన విద్వాంసులు చెప్పుచున్నారు.

శ్లో॥ బహిర్ముఖేన నజ్ఞాతం ప్రత్యక్తత్త్వమఖిలం వినా,
యదజ్ఞాతం పరం తత్త్వం తద్భవేత్సర్వకారణమ్॥ 7

తా॥ అంతర్ముఖమైన బుద్ధిఁతోదప్ప బహిర్ముఖ దృష్టితోఁదెలియఁబడదు. దెలియఁబడనియేపరతత్త్వముకలదోయదిసర్వమునకుఁగారణము.

శ్లో॥ విరాడపి తతో జజ్ఞే త్రైలోక్యాత్మక దేహవాన్,
యథోక్తజ్ఞాన కర్మభ్యామేవం ప్రత్యగ్విరాడభూత్ ॥ 8

తా॥ ఆపరతత్త్వమువలన విరాట్టుకూడఁబుట్టెను. విరాట్టుముల్లోకములు దేహముగాఁ గలవాఁడు. యథోక్తమైన జ్ఞానకర్మలవలన నిట్లుప్రత్యగ్విరాట్టయ్యెను.

శ్లో॥ స ఏష పరమోఽప్యాత్మా కోశపంచక ధారణాత్,
సంవృతః పురుషాకారః కామావిద్యాద్యుపప్లుతః ॥ 9

తా॥ ఆయీతఁడు పరమాత్మయయ్యును పంచకోశములను ధరించుటచేత మూతవడిపురుషాకారుఁడై కామము, యవిద్య మొదలగు వాటిచేత బాధపడు చున్నాఁడు.

శ్లో॥ సోఽనువీక్ష్యాత్మమోహోత్థం వైరాజం రూపమాత్మనః,
నాపశ్యదపరం కించిత్సోహమస్మీత్యథాఽభ్యధాత్ ॥ 10

తా॥ తనమోహమువలనఁగలిగినదిగాఁ దన విరాడ్రూపమును జూచియితరమును దేనిని జూడలేదు. పిమ్మట "నేనాత్మ"నని పలికెను.

శ్లో॥ అహమిత్యేవ నామాస్య సంపన్నం తేన లౌకికాః,
తత్సంస్పృష్ట్వా స్వంస్వమాత్మానమహమిత్యభిచక్షతే ॥ 11

తా॥ అహమన్న పేరతనికిఁ దగియున్నది. దానిచేతనే లోకములోని

తత్సృష్ట్వా, యనుశ్రుతివలనఁ దమతమయాత్మలనుగూడ నహామనియే పలుకుచున్నారు.

శ్లో॥ కోశపంచకయుక్తస్య ప్రత్యక్తత్వస్య నామ తత్.
విరాజా కృతమిత్యేత త్సర్వసాధారణం మతమ్॥ 12

తా॥ పంచకోశములతోఁగూడిన ప్రత్యక్తత్వమునకా పేరు విరాట్టుచే తఁజేయంబడినది. అది సర్వసాధారణ మయ్యెను.

శ్లో॥ అసాధారణదేహస్య తత్తత్పిత్రాదినా కృతం,
దేవదత్తాదికం నామ జఘన్యం పూర్వనామతః॥ 13

తా॥ అసాధారణ దేహమునకు నాయాతంత్రులచేతఁ జేయఁబడిన దేవదత్తుఁడు మొదలగుపేర్లు మొదటిపేరు కన్నతక్కువైనవి.

శ్లో॥ కస్త్వమత్యేవ పృష్టః సన్నాదావహమితి బ్రువన్,
పశ్చాజ్జఘన్యం నామేదం వక్తి జిజ్ఞాసవే జనః॥ 14

తా॥ లోకములోనీవెవరనియడిగినచో మొదటఁ నేనని చెప్పనుఁద రువాత ''దేవదత్తుఁడను''తక్కువపేరును తెలియఁదలఁచినవానికిఁ జెప్పును

శ్లో॥ చిదేకరస ఆత్మైవ కశ్మలే కోశపంచకే,
ఏకతామభిసంపన్నోఽహంకారోత్పత్తి మాత్రతః॥ 15

తా॥ చిత్తు యొకకేరసముగాఁగల యాత్మ కలుషమైన పంచకోశములలో నహంకారోత్పత్తియైనంతలో దానితో నేకత్వమును బొందియుండెను.

శ్లో॥ బహవోఽతీతకల్పేష్వ ఆసన్వద్య్వుపాసకాః,
తథాపి భావనాధిక్యాదేక ఏవ విరాడభూత్॥ 16

తా॥ ఇతరులనేకులు గతకల్పమందుపాసకులుగలరు, అయినను భావనయొక్క యాధిక్యమువలన విరాట్టుయొక్కఁడేయగును,

శ్లో॥ నిశ్శేషేణాసురం పాపం దగ్ధవాన్బహు జన్మభిః,
తతో విరాడభూదన్యోఽప్యేవం దగ్ధ్వా భవేద్విరాట్॥ 17

తా॥ అసురసంబంధమగు పాపమును యనేకజన్మలతో నిశ్శేషముగాఁ దహించినవాఁడు దానివలన విరాట్టయినాఁడు, ఇతరుఁడుకూడఁదన యసురపాపమును దహించుకొనినచో విరాట్టగును.

శ్లో॥ దగ్ధపాపోఽప్యనాత్మజ్ఞః దేహాదావభ్యమన్యత,
తతస్స్వనాశమాశంక్య సోఽబిభేదస్మదాదివత్॥ 1

తా॥ పాపమును దహింపఁజేసినను యాత్మజ్ఞానము కలవాఁడు దేహ దులందభిమానించెను. అందువలనఁ దన నాశము నాశంకించుకొని మ వలెనే భయపడెను.

శ్లో॥ స్రజం హి కల్పయిత్వాఽస్తే తద్భయాదాకులేంద్రియః,
ఏవం నశ్వరదేహాదిః ప్రతీచ్యారోప్య శంకతే॥ 1

తా॥ పూలదండనుగూర్చి, దానిభయమువలన భయపడినవాని యట్లునశ్వరమైన దేహాదులనుప్రత్యగాత్మ యందారోపించిజంకుచున్నాఁడు

శ్లో॥ ఆలోచయేత్స్రజస్తత్త్వం భీతిధ్వస్త్యై యథా నరః,
విరాడాలోచయత్తద్వత్ప్రతీచస్తత్త్వమాదరాత్॥ 2

తా॥ భయముపోవుటకుఁ బూలదండతత్త్వమును నరుఁడెటాలోచించనో. యట్లు విరాట్టు ప్రత్యక్తత్త్వము నాలోచించెను.

శ్లో॥ ఆలోచితం యథా తత్త్వమపాస్తధ్వాంతవద్భవేత్,
అనన్యానుభవం సాక్షాద్దదర్శైకాత్మ్యమాత్మని॥ 2

తా॥ ఎపుడు తత్త్వమాలోచింపఁబడెనో యపుడుచీఁకటి తొలఁగినట్లు యయ్యెను. [అజ్ఞానమునశించెనని తా॥) అన్యుల కనుభవములేనియేకత్మత్వమును యాత్మయందుఁ గనుగొనెను.

శ్లో॥ ప్రత్యగ్యాథాత్మ్య విజ్ఞాన శిఖాప్లుష్ట మహాతమాః,
ఆత్మాశేష పుమర్థోఽయం సోఽమన్యత తతో విరాట్॥ 2

తా॥ ప్రత్యగాత్మయొక్క యథార్థజ్ఞాన శిఖలచేఁదహించిన యజ్ఞనము కలవాఁడై విరాట్టు సమస్త పురుషార్థములు కలవానినిఁ దలఁచకొనెను.

శ్లో॥ దేహేంద్రియమనోబుద్ధి భావాభావాది సాక్షిణః,
ప్రతీచోఽన్యత్కిమప్యత్ర నాస్తి కస్మాద్బిభేమ్యహమ్॥ 2

తా॥ దేహము, యింద్రియములు, మనస్సు, బుద్ధి, భావము, యభావము మొదలగు వాటికిసాక్షియైన ప్రత్యక్కుకంటే నితరమిందులేదు. నిక నెందుకు భయపడుదును?

శ్లో॥ అన్వయవ్యతిరేకాభ్యాం స్వమాత్మానం యదా పుమాన్
ప్రతీచ్యేవాను సంధత్తే బ్రహ్మాస్మీతి తదేక్షతే ॥ 24

తా॥ అన్వయవ్యతిరేక దృష్టాంతములతోఁ దనయాత్మ నెపుడు, పురుషుఁడు ప్రత్యగాత్మయందను సంధానముచేయునో, యపుడు నేను బ్రహ్మమునని చూచును. తెలియును.

శ్లో॥ ప్రత్యగ్దృష్ట్యా తదజ్ఞానం న తజ్జం చేక్షతే స్వతః,
బ్రహ్మ ప్రతీచోరేకాత్మ్యత్తద్దూరీకృత్య గర్జతి ॥ 25

తా॥ ప్రత్యగ్దృష్టితో నాయజ్ఞానము దానివలనఁగలిగినదని స్వయముగాఁదెలియలేఁడు. బ్రహ్మ ప్రత్యక్కులరెంటికి నేకాత్మత్వజ్ఞామువలన దానిని నిరాకరించి గర్జించును.

శ్లో॥ ప్రత్యక్తా బ్రహ్మణో రూపం బ్రహ్మతా చాత్మనః స్వతః,
ఏవం సతి కుతో మే భీరితి విద్వాంస్త్రపాయతే ॥ 26

తా॥ ప్రత్యక్త్వము, బ్రహ్మరూపము, స్వయంబ్రహ్మరూపము యిట్లుండగా నాకుభయమేల? అని విద్వాంసుఁడుసిగ్గుపడును.

శ్లో॥ బ్రహ్మవిద్యామృతే నాన్యద్భయహేతువినాశకృత్,
అతోఽవబోధాదేవాస్య భయం వీయాయ సర్వతః ॥ 27

తా॥ బ్రహ్మవిద్యామృతముచేతనే తప్ప నితరమెద్దియుఁ భయకారణమును దొలఁగించదు. అజ్ఞానమువలననే యితరభయము నన్నివైపుల నుండివిడిచెను.

శ్లో॥ కస్మాదభేష్యదీశోఽయం ద్వితీయాత్ఖలు తద్భయం,
ద్వితీయో నేశ్వరస్యాస్తి తతో నిర్భయ ఏవ సః ॥ 28

తా॥ ఎవనివలన నీశుఁడుభయపడును? రెండవవానివలనఁగదా భయము! ఈశ్వరునకు రెండవవాఁడులేఁడు, కనుకనతఁడునిర్భయుఁడే.

శ్లో॥ నను ప్రజాపతేరైక్యదర్శనం కుత ఉద్బభౌ,
శాస్త్రాచార్యాదితద్ధేతో రసత్వాత్తదసంభవః ॥ 29

తా॥ అట్లైనఁబ్రజాపతికి నైక్యదర్శనమెట్లుకలిగెను? శాస్త్రము, గురువు, మొదలైనజ్ఞానహేతువులులేవు. కనుక నదిసంభవింపదు.

శ్లో॥ ఉచ్యతే మహతా పుణ్యపుంజపాకేన తత్పదం,

వైరాజం లబ్ధవాంస్తేన జ్ఞానమస్యోద్బభౌ స్వతః ॥ 30

తా॥ చెప్పుచున్నాను. (వినుము)అనేకపుణ్యసముదాయముల మహా పరిపాకముచేత విరాట్పదవిని యతఁడుపొందినాఁడు అతనికి (బూర్వము చెప్పఁబడిన) జ్ఞానముస్వయముగాఁ బ్రకాశించెను.

శ్లో॥ జ్ఞానమప్రతిమం యస్య వైరాగ్యంచ జగత్పతేః,
ఐశ్వర్యం చైవ ధర్మశ్చ సహాసిద్ధమితి స్మృతిః ॥ 31

తా॥ ఏజగత్పతిజ్ఞానముసాటిలేనిదో, వైరాగ్యము, నైశ్వర్యము, ధర్మము సహజముగానే సిద్ధములని స్మృతిచెప్పుచున్నదో, (ఁయతనికిస్వయముగానే జ్ఞానముకలిగెను.]

శ్లో॥ ఏవం సతి స్వయం భాతి వేదత్వాద్బుద్ధవాన్స్వయం,
బోధధ్వస్తాత్మమోహస్యాప్యరతిః సమజాయత ॥ 32

తా॥ ఇట్లుండగా, స్వయముగా, ప్రకాశించుచున్నాఁడు. వేదము కనుక స్వయముగాఁదెలిసికొనెను. జ్ఞానముచేత నశించిన తనయజ్ఞానము కలయాతనికి విరాగముపుట్టెను.

శ్లో॥ స్వాభీష్టవస్త్వలాభేన చేతసో యాఽనవస్థితిః,
అరతిః సా సిసృక్షోశ్చ వస్త్వలాభాదజాయత ॥ 33

తా॥ తనకునిష్టమైన వస్తువులుదొరకకుండుటచేత మనస్సునకు నేయనవస్థానము యరతియనఁబడును. అదిసృష్టిచ్ఛగలవానికివస్తు అలాభమువలన నరతిపుట్టెను.

శ్లో॥ నను విజ్ఞానావిధ్వస్తావవిద్యాయాః కుతో రతిః,
ధ్వస్తాంధ్యస్యాపి సా చేత్స్యాదనిర్మోక్షః ప్రసజ్యతే ॥ 34

తా॥ అయితే విజ్ఞానముచేత నవిద్యకు నాశములేనపుడు యెట్లు యరతి? గుప్డితనమునశించినవానికి యరతికల్గనేని మోక్షములేకుండుట సంభవించును. [అరతి–వినుగు)

శ్లో॥ అప్యత్వన్నాత్మబోధానామధికారాసమాప్తితః,
అరత్యాది యథా దృష్టం తథైవ స్యాత్ప్రజాపతేః ॥ 25

తా॥ ఆత్మబోధలేనివానికింగూడ నధికారము సమాప్తిలేనందువలన నరతిమొదలగునవి కనఁబడుచున్నవికదా! అట్లే ప్రజాపతికినిగలిగెడిని,

శ్లో॥ అధికారో యస్య యావాన్ భుంక్తే భోగేస తావతి ,
తతో న ముచ్యతే ముక్తి ప్రతిబంధస్య సంక్షయాత్ ॥ 36

తా॥ ఎవనికెంతవఱకు భోగముకలదో యంతటి భోగమునందధికార
ము. ముక్తిప్రతిబంధము నశించినందున ముక్తియేలనొందఁడు.

శ్లో॥ సత్యామప్యాత్మవిద్యాయాం యో దోషో సనివర్తతే ,
తేనదోషేణాను మేయోఽధి కారో విదుషామసౌ ॥ 37

తా॥ ఆత్మజ్ఞానముకలిగినను యేదోషము నివర్తింపలేదో? యాదోష
ముతో విద్వాంసులకుంగూడ నధికారమున్నదని యూహింపనగును.
(అధికారమే దోషము.)

శ్లో॥ ప్రబలారబ్ధవేగేన కాముకః సన్ప్రజాపతిః ,
ఏకం దేహం స్వభోగార్థ మసృజన్మిథునాత్మకమ్ ॥ 38

తా॥ ప్రబలారబ్ధవేగముచేత కాముకుఁడై ప్రజాపతి తనయొకదే
మును స్త్రీపురుష ద్వంద్వముగాఁదన భోగార్థముగాసృజించెను.

శ్లో॥ తద్ద్వేధాఽపాతయద్దేహమభూతాం దంపతీ ఉభౌ ,
మనుః పుమాన్వధూర్జ్ఞేయా శతరూపాత్రి నామతః ॥ 39

తా॥ ఆతన దేహమును రెండుగాఁజేసెను. ఆరెండును స్త్రీపురుషుఁ
య్యెను. ఆపురుషుఁడుమనువు. భార్య శతరూపయను పేరుగలది. య
తెలియనగును.

శ్లో॥ తయోఃసంభోగతో జాతా మనుష్యా దంపతీ పునః ,
నానా దేహానగృహ్ణీతాం తాభ్యాం ద్వంద్వాని జజ్ఞిరే ॥ 4

తా॥ వారిద్దఱి సంభోగమువలన మనుష్యులు దంపతులయి పుట్టినార
మరల నానాదేహములను గ్రహించిరి. వారివలన నట్టిద్వంద్వముఁ
పుట్టినవి.

శ్లో॥ గవాశ్వరాసభాజావిప్రముఖా ఆ పి పీలికం ,
ప్రాణినో మిథునాత్మానో జాతః కర్మానుసారతః ॥ 4

తా॥ గోవులు, యశ్వములు, గాడిదలు, మేకలు గొఱ్ఱెలు మొ
లగునవి చీమలవఱకునుగల ప్రాణులు స్త్రీపురుషద్వంద్వములు కర్మాను
రముగాఁబుట్టిరి.

శ్లో॥ ముఖబాహూరుపాదేభ్యో వహ్నీంద్రవసుభూమికాః ,
దేవతా అసృజద్బ్రహ్మా చాతుర్వర్ణ్యనియామికాః ॥ 42

తా॥ తనముఖము బాహువులు తొడలు, పాదములనుండి యగ్ని, యింద్రుఁడు వసువులు, భూమియను దేవతలను, నాలుగువర్ణములను నియమించువారినిగా బ్రహ్మసృజించెను.

శ్లో॥ తత్రేంద్రాదీన్భిన్నదేవాన్ మన్యంతే యాగభూమిషు ,
కర్మిణ స్తదసంజ్ఞేయం విరాడేవాఖిలా ఇమే ॥ 43

తా॥ అందునింద్రాదులగు వేర్వేఱ దేవతలను (గర్మిష్ఠులు) యాగస్థలములందుఁ గర్మలకుదలఁతురు. అదియట్లననవసరము లేదు. దేవతలెల్లఱు విరాట్రూపులే.

శ్లో॥ అవిద్వదధికారిత్వా త్కర్మణాం భిన్నదేవతాః,
ఉచ్యంతాం కర్మకాండేన వస్తుతస్తు న తత్తథా ॥ 44

తా॥ విద్వాంసులు కానివారలకుఁ గర్మలకు వేర్వేఱు దేవతలుకలరు. కర్మకాండచేతవారు. చెప్పఁబడుదురుగాక! నిజముగానిది యట్లుకాదు.

శ్లో॥ విరాజో జీవతామాహుః కేచిదన్యే పరాత్మతాం,
ఉభయం యుక్తమేవైత ద్వివక్షాయా విశేషతః॥ 45

తా॥ విరాట్టుజీవుఁడని కొందఱనుచున్నారు. కొందఱు పరమాత్మయనుచున్నారు. రెండునుతగియున్నవే, ఏమనిన;—చెప్పదలఁచిన విషయము యొక్క భేదమువలన;—

శ్లో॥ సోపాధికవివక్షాయాం జీవ ఏవ విరాడ్భవేత్,
నిరుపాధివివక్షాయాం పరమాత్మైవ నేతరః ॥ 46

తా॥ ఉపాధితోఁగూడిన దాని వివక్షించినపుడు జీవుఁడే విరాట్టు నిరుపాధి వివక్షలోఁ బరమాత్మయే. ఇతరుఁడు కాఁడు.

శ్లో॥ [illegible] తత్రాస్తు తత్ .
[illegible] 47

తా॥ [illegible] విర [illegible] చెను.

శ్లో॥ [illegible]
[illegible] ॥ 48

తా॥ పూర్వజన్మములో మనుష్యుఁడై యతఁడు జ్ఞానమును, కర్మను జేసి మరణములేని దేవతలను సృజించెను. వారిని బంధించినాఁడు. అది మహాద్భుతము.

శ్లో॥ సృష్ట్వాఖిలమయం దేవ మహమస్మ్యఖిలం జగత్,
ఈదృశో మహిమా జ్ఞేయః కృతయోర్జ్ఞానకర్మణోః. 49

తా॥ అఖిలస్వరూపుఁడైన దేవునిసృజించి జగత్తంతయు నేనగుచున్నాను. చేయఁబడిన జ్ఞానకర్మలమహిమ యిట్టిదని తెలియవలెను.

శ్లో॥ వర్ణితోఽయం ప్రయత్నేన జ్ఞానకర్మఫలోర్జితః,
ఉపాసితుః ప్రవృత్త్యర్థం నివృత్త్యర్థం ముముక్షుతః. 50

తా॥ ఉపాసకునకు త్సాహనిమిత్తము మోక్షేచ్ఛనుండి నివర్తించుని మిత్తమును ప్రయత్నపూర్వకముగా నీజ్ఞానకర్మఫలములచేత నధికమైన మహిమవర్ణింపఁబడెను.

శ్లో॥ సృష్ట్వైశ్వర్యే స్వతంత్రత్వం తత్కామీ బహు మన్యతే,
దోషానేవ వివేక్యత్ర బహూనుత్ప్రేక్షతే ధియా. 51

తా॥ ఐశ్వర్యమునుగోరువాఁడు యైశ్వర్యమును సృజించి స్వాతంత్ర్యమును (తానింతవాఁడనను) బహూకరించును. వివేకియో యీవిషయమున బుద్ధితోఁదోషములనే యుద్ఘాటించును.

శ్లో॥ అవిద్యాపటసంవీతచక్షుషామియదేవ హి,
వైదికం సాధనం జ్ఞేయం జ్ఞానకర్మస్వభావకమ్. 52

తా॥ అవిద్యయను వస్త్రముతోఁగప్పఁబడిన కన్నులుకలవారికింతియె వైదికమైన సాధనము తెలియఁదగినది, అదియేదనజ్ఞాలకర్మలస్వభావము

శ్లో॥ తచ్చ కర్త్రాది సాపేక్షం విరించ్యాంతఫలప్రదం,
జన్మాదివిక్రియాషట్కయుతం సాతిశయం జడమ్. 53

తా॥ ఆజ్ఞానకర్మల స్వభావమే మానఁగర్త మొదలగువాని యపేక్ష గలది. బ్రహ్మపదవియంత ముగాఁగల ఫలములనిచ్చునట్టిది. జన్మాది, షడ్భావ వికారములు కలది. అతిశయము మను సది జడము.

శ్లో॥ దుఃఖాని చ విచిత్రాణి సంత్యేవ బహుజన్మసు,
అనేకక్లేశయుక్తేన దుర్లభం తపసా వినా. 54

తా॥ విచిత్రములగు దుఃఖములు బహుజన్మలలోఁగలవు. అనేక కష్టములకుఁదావైనతపస్సుచేత తప్ప సాధింపరానిది.

శ్లో॥ కథంచిత్సాధితేఽప్యస్మిన్పరానందఘనంప్రభుం,
అంతర్భావ్య విరాట్పిండే స్థాతవ్యం హి జుగుప్సితే. 55

తా॥ ఈవిరాడ్జన్మము యెట్లోసాధింపఁబడినను పరానందఘనుఁడైన ప్రభుపునులోపల భావించి యసహ్యామగు విరాట్పిండ మందుండవలసినదియేకదా!

శ్లో॥ న కేవలం పిండవాసస్తాదాత్మ్యం చాభిమానతః,
తతో భయం భక్షణాయ పితుర్ముఖవిదారణమ్. 56

తా॥ విరాట్పిండమందు నివాసమేకాక యభిమానమువలనఁ దాదాత్మ్యముకూడకలుగును. ఆతాదాత్మ్యమువలనఁ దండ్రినోరు తెఱచి తినివేయుననుభయమునుగలదు.

శ్లో॥ చాండాలానాం తు నేయం భీః కింతు పన్నగజన్మనః,
కో భేదః స్యాద్విరాడ్జన్మన్యురగాః పుత్రభక్షిణః. 57

తా॥ చండాలురకీభక్షణభయములేదు, మఱియేమన;—పాము జన్మకును విరాడ్జన్మమునకును భేదమేమి? పాములు పుత్రులనుదినును.

శ్లో॥ కృచ్ఛ్రాద్భయే ప్రశాంతేఽపి జగ్రాహాథారతిగ్రహః,
క్రియమాణే ప్రతీకారే గర్దభాదిశరీరతా. 58

తా॥ కష్టముమీఁద భయముశాంతమైనను (ఎందులకీజన్మవచ్చెనను యరతి—విసుగు) యరతి గ్రహము పట్టుకొన్నది. దానికిఁ బ్రతీకారము చేసినపుడు గాడిద మొదలగు జన్మములుకలుగును.

శ్లో॥ ఏకయోనౌ సకృజ్జాతః క్లేశం సోఢుం న శక్నుయాత్,
అనంతయోనిష్వసకృజ్జాయమానస్య కా కథా. 59

తా॥ ఒకగర్భమునందొక మాఱుపుట్టినపుడే కష్టమునోర్వశక్తుఁడు కాఁడనఁగానేక గర్భములందుఁ జన్మించినవాని సంగతిచెప్పెడునదేమి?

శ్లో॥ నిస్తరేద్విద్యయా చేత్కిం బకబంధప్రయాసతః,
అథ విద్యాముపేక్ష్యోర్ధ్వం కిం విద్యాం ప్రార్థయిష్యతే. 60

తా॥ విద్యచేత నీదుఃఖమును దాటవచ్చుననిన, కొంగనుబట్టి కట్టవలెనను పరియాసమువంటిదేల ? ఓసీ! విద్యనుకాదనివిడిచి తరువాతనే విద్యనుకోరఁగలఁడు.

శ్లో॥ క్లేశేన మహతోపాస్య బహుయోనీః ప్రవిశ్య చ,
విద్యాన్వేషణతః శ్రేయ ఇదానీమేవ వేదనమ్. 61

తా॥ గొప్పకష్టముతో నుపాసనచేసి యనేకజన్మలలోఁ బ్రవేశించిన తరువాత విద్యను వెదకుటకంటే నీజన్మలోనే జ్ఞానముసంపాదించుట మంచిది.

శ్లో॥ ఏవం విచార్య బహుశస్తూర్ణమేవ ముముక్షతి,
నివృత్తః సర్వబాహ్యార్థాత్ప్రమేయం మాతుమర్హతి. 62

తా॥ పలువిధము నిట్లాలోచించి శీఘ్రముగానే మోక్షమును గోరును. సకల బాహ్యవస్తువులనుండి దృష్టిమరలించి ప్రమేయమందు (తన బుద్ధిలోఁగోచరించిన సర్వవస్తువులందు) యేకత్వమును సాక్షాత్కరించుటకుఁదగిన వాఁడగును.

శ్లో॥ అధికారీ సాధితః స్యాదేవం ఫలవిచారతః,
తేన ప్రమాతుం యద్యోగ్యం తదిదానీం నిరూప్యతే. 63

తా॥ ఇంతవఱకుఁజెప్పినతపఃకర్మలు దానిఫలములు విచారించినందున జ్ఞానమును సంపాదించుట కధికారియగునన్న విషయము సిద్ధించినది. ఆయధికారి దేనినిగుర్తించఁదగునో యావిషయమింక నిరూపింపనగును.

శ్లో॥ ఉపాదేయస్య మేయస్య వాచ్యా సంభావనా యథా,
హేయసంసారహేతుశ్చ వక్తవ్యో యత్నతస్తతః. 64

తా॥ గ్రహింపవలసినజీవ బ్రహ్మైక్యమునకు సంభావనయెట్లో చెప్పఁదగియున్నట్లు విడువవలసిన సంసారమునకు హేతువుకూడఁ బ్రయత్నపూర్వకముగాఁజెప్పఁదగియున్నది. కనుక;

శ్లో॥ సంసారాఖ్యమహావ్యాధేః కిం మూలమితి చింతితే,
తద్ధ్వస్తయే చికిత్సేయం తదా ఫలవతీ భవేత్. 65

తా॥ సంసారమనేడు మహారోగమునకు మూలకారణమేమియని చింతించినప్పుడు దానిధ్వంసమునకుఁజేసిన వైద్యమప్పుడుఫలవతియగును.

శ్లో॥ స్వత ఆనందయాత్మాత్మ్యేఽప్యబోధాదుఃఖసంప్లుతిః,
సోబోధోఽనర్థహేతుత్వాన్నిర్దేష్టవ్యశ్చికిత్సితుమ్. 66

తా॥ ఆనందము యాత్మస్వరూపమని తెలియకపోవుటవలనఁ దుఃఖముముంచివేసినది. ఆయజ్ఞానమనర్థహేతువగుటవలన దానిని మాన్పుటకుఁదానినిగూర్చి నిరూపించవలసియున్నది.

శ్లో॥ అబుద్ధమాత్మనస్తత్త్వం ప్రమాతుం యోగ్యమాగమైః,
నిర్దేష్టవ్యం తదప్యత్ర సంభావయితు మంజసా. 67

తా॥ తెలియని యాత్మతత్వమును యనుసంధాన మొనర్చుటకు వేదములచేతనే యోగ్యము. అదికూడ భావించుటకు శీఘ్రముగానిందు నిర్దేశింపవలసియున్నది.

శ్లో॥ తమబోధం తచ్చ మేయమవ్యాకృతగిరా శ్రుతిః.
నిరదిశచ్ఛ్రుతిః సా తు న్యాయేనాత్ర విచార్యతే. 68

తా॥ ఆయబోధము నామేయము, (ఐక్యసాక్షాత్కారము) యవ్యాకృతవాక్యముచేత శ్రుతినిర్దేశించెను. ఆశ్రుతిన్యాయానుగుణముగావిచారణ చేయఁబడుచున్నది.

శ్లో॥ తద్భేదం తర్హ్యవిస్పష్టం ఆసీదవ్యాకృతాభిధం,
ఇత్యేతస్మిన్ శ్రౌతవాక్యే పదార్థాస్తావదీర్యతే. 69

తా॥ ఆరెంటిభేదము ‘స్పష్టముగాలేదు. అవ్యాకృతమనునదియుండెను; అనుశ్రుతివాక్యములోని పదార్థములు వ్యాఖ్యానింపవలయును. (తద్ధేదంతర్హ్యవ్యాకృతమాసీత్–అనునదిశ్రుతి.]

శ్లో॥ అజ్ఞానాత్మన్యశేషేణ లీనం భీజస్వరూపధృక్,
తచ్ఛబ్దేన జగత్ప్రోక్తం పరోక్షార్థాభిధాయినా. 70

తా॥ తెలియని యాత్మయందు పూర్తిగాఁబీజరూపముననున్న జగత్తు తచ్ఛబ్దమునకర్థము. తచ్ఛబ్దముపరోక్షార్థమును జెప్పును.

శ్లో॥ అవ్యాకృతస్య జగతో భూతకాలాభిసంగతేః,
బుభుత్సుం ప్రతి పారోక్ష్యాత్తచ్ఛబ్దస్తత్ర యుజ్యతే. 71

తా॥ అవ్యాకృతజగత్తుకు భూతకాలముయొక్క సంబంధముండుటవ

నలఁ దెలిసికొనఁదలచినవారికిఁబరోక్షమును జెప్పుటకు తచ్ఛబ్దము చట యుక్తము.

శ్లో॥ ఐతిహ్యార్థే హశబ్దః స్యాత్ సుఖేనార్థావబుద్ధయే,
తర్కేణోక్తో ధియః క్లేశః పరమాణ్వనుమానవత్. 72

తా॥ ఐతిహ్యమర్థము "హ" శబ్దమునకుఁగలదు; సుఖముగానర్థము దెలియగలందులకు. పరమాణువుల యనుమానముఁదర్కబుద్ధితో నూహించుటవలెనుఁదర్కముతో నీవిషయమూహించుటకష్టము.

శ్లో॥ అచింత్యాః ఖలు యే భావాః న తాంస్తర్కేణ యోజయేత్,
నాప్రతిష్ఠితతర్కేణ గంభీరార్థస్య నిశ్చయః. 73

తా॥ ఏభావము లచింత్యములో వాటినిఁదర్కముతో యోజింపరాదు. తర్కములేకపోయినను గంభీరార్థనిశ్చయము కానేరదు.

శ్లో॥ నామరూపాదివికృతం పరాజ్ఞాత్మనేన భాసితం,
ఇదంశబ్దేన నిఖిలం జగదేతదుదీర్యతే. 74

తా॥ వికారముకలనామరూపాదులు కల పరాగాత్మ బహిఃప్రమాణముచేత భాసించినది 'ఇదం' శబ్దార్థము. సకలజగత్తు దానియర్థమని చెప్పఁబడెను.

శ్లో॥ సామానాధికరణ్యేన తదిదంపదయోః శ్రుతం,
కార్యకారణయోరైక్యం వ్యాకృతావ్యాకృతాత్మనోః 75

తా॥ తచ్ఛబ్దము—ఇదం శబ్దము—ఈరెండు పదములకును సామానాధికరణ్యమువినఁబడుచున్నది. వ్యాకృతము అవ్యాకృతమనునవి కార్యము కారణమును ఆరెంటికిని నైక్యముగలదు. (తత్-హ-ఇదం-తర్హి-అవ్యాకృతం-ఆసీత్. అనిపదములు.)

శ్లో॥ ఏకస్య జగతోఽవస్థే వ్యాకృతావ్యాకృతాత్మికే,
అవస్థయోర్విభేదేఽపి తద్ధర్మి న హి భిద్యతే. 76

తా॥ ఒకే జగత్తుయొక్కయవస్థలు వ్యాకృతము, యవ్యాకృతమునని రెండు. అవస్థలు రెండైనను యవస్థలుకలవస్తువొక్కటియె,

శ్లో॥ బాల్యయౌవనభేదేఽపి దేవదత్తో న భిద్యతే,
తత్తో జగదభేదేన సామానాధికరణ్యధీః. 77

తా॥ (అదియేయిది యనునపుడు సామానాధికరణ్యమని యన్వయము) బాల్యయౌవనములనే యవస్థలువేఱయ్యును దేవదత్తుఁడనువ్యక్తి యొక్కఁడే, తచ్ఛబ్ద, జగచ్ఛబ్దములకునట్లే యభేదాన్వయబుద్ధికలదు. (అభేదాన్వయమే సామానాధికరణ్యము.)

శ్లో॥ నామరూపాద్యభివ్యక్తేః ప్రాక్తనః కాల ఉచ్యతే,
తర్హీత్యనేన శబ్దేన స కాలో లోకకల్పితః. 78

తా॥ నామరూపములు మొదలైనయభివ్యక్తికి ముందున్నకాలము 'తర్హి' యను శబ్దమునకర్థము. ఆకాలములోకులు కల్పించినది,

శ్లో॥ యద్యప్యవ్యాకృతే కాలవ్యక్తిర్నాస్తి తథాప్యమీ,
లోకాః ప్రళయకాలత్వవ్యవహారం ప్రకుర్వతే. 79

తా॥ అవ్యాకృతమునందు నిజముగాఁగాలవ్యక్తిలేదు. అయినను యీలోకులది ప్రళయకాలమని వ్యవహరించుచున్నారు.

శ్లో॥ జగతోఽస్యానభివ్యక్తిరవ్యాకృతగిరోచ్యతే,
న జగత్ప్రాగవస్థాయాం వ్యక్తం గర్భస్థపుత్రవత్. 80

తా॥ ఈజగత్తున కభివ్యక్తి శూన్యత, యవ్యాకృతశబ్దములతోఁజెప్పంబడుచున్నది. జగత్తుపుట్టకముందు గడుపులోనున్న బిడ్డవలె వ్యక్తముకాలేదు. (అవ్యక్తమనిన యవ్యాకృతమనుమాటయే.)

శ్లో॥ ఆసీదితి చ సత్త్వమధిష్ఠానతయోదితం,
తథా చ భావరూపత్వాజ్జగద్వ్యాకృతిమర్హతి. 81

తా॥ ఆసీత్—ఉన్నది; అనిసత్త్వమాధారముగాఁజెప్పఁబడెను. కనుకనది భావపదార్థమైయున్నది. అందువలనఁజగత్తు విస్తరింపనర్హమగును.

శ్లో॥ అవ్యాకృతివచస్త్వేవమవతార్యాస్య వర్ణితాః,
పదార్థా అథ వాక్యార్థో న్యాయేనైవ నిరూప్యతే. 82

తా॥ అవ్యాకృతమను పదమునిట్లుయెత్తుకొని దానిలోని పదముల యర్థమువర్ణింపఁబడెను. ఇఁకవాక్యార్థము న్యాయానుసారము నిరూపింపఁబడుచున్నది.

శ్లో॥ యస్య వేదాంతమేయత్వం కారణం జగతశ్చ యత్,
అవ్యాకృతం తదేవాత్ర వాక్యార్థో ద్వివిధం హి తత్. 83

తా॥ వేదాంతములద్వారా నేదితెలియదగినదో, జగత్కారమేదో యదియే యవ్యాకృతమని యిందువాక్యార్థము. అదిద్వివిధము.

శ్లో॥ చిత్ప్రాధాన్యాదవిద్యాయాః ప్రాధాన్యాచ్చద్విధాఽద్వయం,
యచ్చిద్వస్తు ప్రమేయం తదవిద్యా తు వికారకృత్. 84

తా॥ చిత్తుయొక్క ప్రాధ్యాము వలనను, యవిద్యాప్రాధాన్యమువలన నద్వయవస్తువు ద్వివిధము. చిద్వస్తువేదికలదో యది ప్రమేయము. (తెలియదగినది.) అవిద్యవికారములు కలిగించును.

శ్లో॥ న చిద్వస్తు వివాదార్హం తేన సర్వార్థసిద్ధితః,
అజ్ఞోఽహమిత్యవిద్యాపి ప్రసిద్ధైవానుభూతితః. 85

తా॥ చిద్వస్తువువిషయమున వివాదములేదు. ఏమనిన—దానిచేతనే సర్వకార్యములు సిద్ధించుచున్నవి కనుక. "నేనుయెఱుఁగన"ను నవిద్య కూడ ననుభవమువలనఁప్రసిద్ధమైనదియే.

శ్లో॥ నాసదాసీన్నో సదాసీత్తమ ఆసీదితి శ్రుతిః,
ఆసీదిదం తమోభూతమప్రజ్ఞాతమితి స్మృతిః. 86

తా॥ 'నాసదాసీన్నోఽసదాసీత్తమఅసీత్' అని శ్రుతికలదు. 'ఆసీదిదం —— ప్రజ్ఞాతమ్' అనుస్మృతియుఁగలదు. పూర్వముసత్తు, అసత్తు, అని నిర్ణయింప వీలులేదని యున్నదంతియుఁ దమస్సు; ఏమియుఁదెలియఁబడదు. అని దానియర్థము,

శ్లో॥ అజ్ఞానత్వాత్ప్రమాణేన జ్ఞాతవ్యమితి మేయతా,
అజ్ఞానస్య వికారిత్వాత్కారణత్వం చ సంభవేత్. 87

తా॥ తెలియనందువలన బ్రమాణముచేతఁ దెలియఁదగినది కనుక మేయ' మగును అజ్ఞానము వికారముకలదగుటవలన నదికారణము కాఁగలదు.

శ్లో॥ మాయాం తు ప్రకృతిం విద్యా దశో మాయేతి హి శ్రుతిః
దైవీ హ్యేషా గుణమయీ మమ మాయేతి చ స్మృతిః. 88

తా॥ మొదటియర్ధశ్లోకము శ్రుతి రెండవదియర్ధశ్లోకము స్మృతి ప్రమాణము. మాయ ప్రకృతియని, మాయకలవాఁడీశ్వరుఁడని శ్రుతిస్మృతులయర్థము.

శ్లో॥ ఇత్యవ్యాకృతవాక్యార్థో న్యాయేన సునిరూపితః,
అథ వ్యాకృతవాక్యార్థః క్రమాత్ప్రాప్తోనిరూప్యతే. 89

తా॥ ఇంతవఱకుఁజెప్పినది యవ్యాకృతపదముయొక్క యర్థము. ఇఁక వ్యాకృతపదముయొక్కయర్థము వరుసలోవచ్చినందున వర్ణింపబడును

శ్లో॥ వ్యాకృతం ద్వివిధం దేహసృష్టిర్జీవప్రవేశనం,
దేహాదిర్విషయత్వేన ప్రవేశాత్పూర్వముచ్యతే. 90

తా॥ వ్యాకృతము రెండువిధములు. దేహసృష్టియొకటి, అందు జీవుని ప్రవేశము రెండవది. ప్రవేశమునకుముందు దేహాదులు విషయముగాఁజెప్పబడుచున్నది.

శ్లో॥ అవ్యాకృతం యత్పూర్వోక్త మరూపకమనామకం,
తదిదం నామరూపాభ్యామేవ వ్యాక్రియతే స్వయమ్. 91

తా॥ అవ్యాకృతమని పూర్వమందుఁజెప్పబడినది రూపములేనిది; పేరులేనిది. (అగువస్తువు) ఆ, ఇదేనామరూపములతోనే వ్యాకృతము. (వ్యాకృత-విస్తరించు)

శ్లో॥ సుషుప్తాదుత్థితో రాజ్ఞః స్వయమేవ యథా తథా,
జగ్ధాశేషజగన్మూర్తే రవ్యక్తాద్వ్యాకృతిర్ముహుః. 92

తా॥ సుషుప్తినుండి రాజు స్వయముగానే మేల్కొనునట్లు (ఇతరులెవరురాజును లేపలేరని తా॥) సమస్తజగత్తును(మింగిన జగన్మూర్తియైన యవ్యక్తమువలన మాటిమాటికి వ్యాకృతియైనది.

శ్లో॥ నామరూపే తు శబ్దార్థౌ న తాభ్యామతిరిచ్యతే,
జగత్కించిద్ఘటాదౌ హి ద్వయమేవ సమీక్ష్యతే. 93

తా॥ నామరూపములు రెండును వరుసగాశబ్ద: అర్థము. ఆరెంటికి వేరుగా జగత్తులేదు. ఘటపటాదివస్తువులందా రెండే [నామము, రూపము) కనఁబడుచున్నవి.

శ్లో॥ ప్రక్రియా నియమో నాత్ర పుంవ్యుత్పత్తిః ప్రధానతః,
అతః శ్రుతిషు సృష్ట్యాదివిగానం బహుధేక్ష్యతే. 94

తా॥ ఇందు ప్రక్రియానియమములేదు. (సృష్టిలో దీనితరువాతనది, దానితరువాత నిదియను వరుసజన్మకుఁబ్రక్రియ యనిపేరు.) అన్నిటిలోను బురుషుని యుత్పత్తి చెప్పుటముఖ్యము. కనుక శ్రుతులయందు సృష్ట్యాదిక్రమము వేరువేరుగా ననేకవిధములఁగనఁబడుచున్నది.

శ్లో॥ యయా యయా భవేత్పుంసాః వ్యుత్పత్తిః ప్రత్యగాత్మని,
సా సైవ ప్రక్రియేహ స్యా త్సాధ్వీ సా చా నవస్థితా. 95

తా॥ ప్రత్యగాత్మయందునేయే (ప్రక్రియవలన) విధమునఁబురుషుల యుత్పత్తి విశేషముకలదో, యయ్యదిప్రక్రియ యనఁబడును. అదిసరియైనది. అదియునొకవ్యవస్థలోలేదు. (వ్యవస్థ-నియమము.)

శ్లో॥ విస్పష్టత్వం వ్యాకులత్వం శుక్తికా రజతాదివత్,
స్పష్టమవ్యాకృతాన్మోహాన్మిథ్యాజ్ఞానమిదం జగత్. 96

తా॥ ముత్యముచిప్ప వెండి వీటినిబోలి స్పష్టవ్యాకులమును యగుచున్నది. అవ్యాకృతమనెడు యజ్ఞానముకంటె మిథ్యాజ్ఞానరూపమైన యీజగత్తు స్పష్టముగాఁగనఁబడుచున్నది.

శ్లో॥ నామరూపాధ్యాస ఏవం వ్యాకృతః ప్రతిపాదితః,
ప్రవేశ్యస్యాత్ర జీవస్య ప్రవేశః ప్రతిపాద్యతే. 97

తా॥ నామరూపములయొక్క యధ్యాసయిట్లు వ్యాకృతమని చెప్పబడెను. అందుప్రవేశింపవలసిన జీవునిప్రవేశమిఁకఁజెప్పఁబడుచున్నది.

శ్లో॥ సర్వశాస్త్రారంభ ఏష యదర్థస్తద్విబుద్ధయే,
న ఏష ఇహ దేహేషు ప్రవిష్ట ఇతి గీయతే. 98

తా॥ ఎందుకొఱకీ సర్వశాస్త్రము లారంభించినవో దానిందెలియుట కీదేహములందు నీయాత్మప్రవేశించెనని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ స ఏషోఽత్రానఖాగ్రేభ్యః ప్రవిష్ట ఇతి వేదగీః,
వ్యాఖ్యాయతేఽసౌ పదశ ఆదౌ మీమాంస్యతే త్వథ. 99

తా॥ "సఏషఇహప్రవిష్ట ఆనఖాగ్రేభ్యః" యనుశ్రుతివ్యాఖ్యానింపఁబడుచున్నది. తొలుతఁబ్రతిపదార్థము చెప్పినతరువాత దానినిచర్చింతుము.

శ్లో॥ స ఇత్యనేన శబ్దేన ప్రకృతార్థావమర్శినా,
అవ్యాకృతాధ్యక్ష ఆత్మా యః పూర్వోక్త స్సఉచ్యతే. 1(

తా॥ 'సః' అనుశబ్దము ప్రకృతమైన పదార్థమునందుకొనును. పూర్వమందే యవ్యాకృతాధ్యక్షమగు నాత్మ చెప్పఁబడెనో యదియేదా యర్థము. (సః–ఇదివఱకుఁ జెప్పఁబడిన)

శ్లో॥ యద్వా విరాడధిష్ఠానం బ్రాహ్మణాదా వుదీరితం,
ఆత్మశబ్దేన తస్యాత్ర పరామర్శో భవిష్యతి. 1

తా॥ ఇంకొకవిధముగాఁ బ్రాహ్మణము మొదలగు గ్రంథములందు రాట్టు జగత్తున కధిష్టానమని చెప్పఁబడినది. ఆవిరాట్టు యిచట ఆత్మశబ్దమున కర్థముకాఁగలదు.

శ్లో॥ తచ్ఛబ్దేన పరామృష్టః సాక్ష్యవ్యాకృతభాసకః,
ఏతచ్ఛబ్దేన కార్యస్థః ప్రత్యక్ష ఉపపద్యతే. 1

తా॥ అవ్యాకృతజగత్తును భాసింపఁజేయునట్టి, కార్యజగత్తు నంన్నట్టి: తచ్ఛబ్దముచేతఁబరామర్శించినట్టిసాక్షి "ఏషః" యను పదమునకర్థమైన ప్రత్యక్షవస్తువు చెప్పుటయుక్తము.

శ్లో॥ అద్వితీయమధిష్ఠానం కార్యస్థః సద్వయస్తయోః,
స ఏష ఇత్యభేదోక్తిర్దుష్కరేతి న చోద్యతాం. 1

తా॥ అధిష్ఠానమునకు ద్వితీయములేదు. కార్యస్థమైనదానికిఁదియముకలదు. ఈరెంటికి నభేదముచెప్పుట దుష్కరమని యాక్షేపిరాదు. [ఎందువలననిన]

శ్లో॥ అజ్ఞాతవస్తుతత్త్వస్య దుష్కరం నాస్తి కించన,
నీలీకృతం నభః పశ్యేచ్చక్షుషా నీలవస్త్రవత్.

తా॥ వస్తుతత్త్వము తెలియనివానికి యేమనుకొనుటకును దుష్కముకాదు. వానికినీలవస్త్రమువలె నాకాశమునల్లగాఁగనిపిస్తు బడును.

శ్లో॥ యోగ్యాయోగ్యవ్యవస్థేయం మానవ్యసవ్యాలో భవేత్,
కల్పనామాత్రనిష్పత్తేః నాపేక్షోఽజ్ఞానసభూమిషు.

తా॥ ఇదియోగ్యము; ఇదియోగ్యముకాదని నిర్ణయించుట ప్రప

ములు వ్యవహరించినపుడు సిద్ధించును. కేవలము తమతమ కల్పనలతో గలిగినయజ్ఞానస్థలములయందా నిర్ణయాపేక్ష లేదు,

శ్లో॥ ఇహేత్యనేన సూత్రాదిస్థాణుపర్యంతవిగ్రహాః,
ఉచ్యంతే తేషు జీవోఽయం విస్పష్టముపలభ్యతే. 106

తా॥ (శ్రుతియందు) ఇహాయను పదము సూత్రాత్మ మొదలు స్థాణువువఱకునున్న శరీరములకుఁజెప్పవచ్చును. వాటియందీజీవుఁడు స్పష్టముగాఁగనఁబడును.

శ్లో॥ ప్రవిష్ట ఇతి శబ్దేన చిదాభాసతమోన్వితా,
జీవత్వేనోపలబ్ధిర్గా చితః సైషాఽభిధీయతే, 107

తా॥ ప్రవిష్ట యనుపదముచేతఁజిదాభాస యజ్ఞానముతోఁగూడిన జీవరూపమున చిత్తుకనఁబడుటే యర్థమువచ్చుచున్నది.

శ్లో॥ చిదాభాసప్రవేశస్తు ప్రత్యజ్ఞోన్మోహే స్వతోభవత్.
తత్కార్యేష్వనువృత్తిః స ఉపాధిశ్చిత్ప్రవేశనే. 108

తా॥ చిదాభాస ప్రవేశమన్నదో ప్రత్యగాత్మయొక్క యజ్ఞానమందు స్వయముగాఁగలిగెను. అదిదానికార్యములలోనికిఁగూడ ననువర్తించినది. చిత్తుప్రవేశించుటకది యుపాధి.

శ్లో। జపాకుసుమరక్తత్వం స్ఫటికే కల్ప్యతే యథా,
చిదాభాసప్రవేశోఽయం చిత్యధ్యారోప్యతే తథా. 109

తా॥ మంకెనపువ్వుయొక్క యెరుపు స్ఫటికములోఁగల్పింపఁబడినట్లు చిదాభాసుని ప్రవేశము చిత్తుయందారోపింపఁబడుచున్నది.

శ్లో॥ సూత్రాదిస్థాణుపర్యంతం జగత్సృష్ట్వాత్మమాయయా,
స్వాభాసైకసహాయేన స ఏవ ప్రావిశత్పరః. 110

తా॥ సూత్రాత్మ మొదలు స్థాణు (-మోడు) వఱకునున్న జగత్తును సృజించి తన ప్రతిబింబసహాయముచేత నాపరమాత్మయే ప్రవేశించెను

* శ్లో॥ ఆనఖాగ్రేభ్య ఇత్యుక్త్యామర్యాదాఽస్య ప్రవేశనే,
ఉక్తా స్పర్శేన చైతన్యం నఖాగ్రావధి లక్ష్యతే. 111

తా॥ 'ఆనఖాగ్రేభ్యః' యనుమాటవలన నతని ప్రవేశమునకుహద్దు నిర్ణయింపఁబడెను. స్పర్శచేత గోళ్ళవఱకుఁజైతన్యమున్నటులఁదెలియవచ్చుచున్నది.

* అనఖాగ్రేభ్యః యనుదానికి 'పిపీలికాది బ్రహ్మపర్యంతరమ'ను దానినుపమానముగాఁజెప్పవచ్చును, సామాన్యపక్షమందుఁజీమ మొదలు బ్రహ్మదేవునివఱకు భగవంతుఁడు నిండియున్నాఁడని చెప్పినటులఁబై వాక్యములకును నర్థమును గ్రహింపవలయును, చైతన్యము-బ్రహ్మపదార్థజీవత్వమానఖాగ్ర పర్యంతము ప్రకాశించుచున్నది. ఇదియ యర్థము. అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ సామాన్యేన విశేషాచ్చ చిద్దేహం వ్యాప్య వర్తతే.
దృష్టాంతాభ్యాం ద్వయీ వృత్తిః ద్వివిధాభ్యామిహోచ్యతే 112

తా॥ సామాన్యముగాను విశేషముగాను, చిత్తు దేహమంతటిని వ్యాపించియున్నది. రెండువిషయములు, రెండుదృష్టాంతములతో నిందుజెప్పఁబడుచున్నది.

శ్లో॥ దారుకృత్స్నమభివ్యాప్య యథాగ్నిర్దారుణి స్థితః,
సంవ్యాప్య తద్వదఖిలం దేహమాత్మా వ్యవస్థితః. 113

తా॥ కట్టెయంతటనువ్యాపించి యగ్ని యెట్లు కట్టెలోనున్నదో యట్లు దేహమంతటను వ్యాపించి యాత్మయున్నది. (సామాన్యవ్యాప్తి)

శ్లో॥ తస్థావ సంవ్యాప్య యథా క్షురపాత్రం క్షురస్తథా,
శ్రోత్రాదినాడిమధ్యస్థస్తనుమవ్యాప్య సంస్థితః. 114

తా॥ మంగలివానిపొదిలోఁగత్తి యెట్లునొకభాగముననున్నదో, యట్లు, అంతటనువ్యాపించక శ్రోత్రాదినాడులమధ్య చైతన్యమున్నది. (ఇది విశేషవ్యాప్తి)

శ్లో॥ క్షురపాత్రే స్థానభేదాద్విభజ్యంతే యథా క్షురాః,
చైతన్యాని విభిద్యంతే తథా నాడీవిభేదతః 115

తా॥ మంగలివానిపొదిలో వేర్వేఱుతావులఁగత్తులెట్లుండునో, యట్లు చైతన్యమాయానాడులలో వేరువేరనున్నవి.

శ్లో॥ ప్రాప్నోతి వృత్తీ ద్వే జీవః స్వప్నజాగ్రదవస్థయోః,
సామాన్యవృత్తిమేవైకాం సుషుప్తే ప్రతిపద్యతే, 116

తా॥ జీవునకు స్వప్నజాగరములందు సామాన్యవృత్తులు రెండునుండును. సుషుప్తిలో సామాన్యవృత్తి యొకటేకలదు.

శ్లో॥ సామాన్యవృత్తిర్వ్యా సాత్ర జీవనాయోపపద్యతే,
విశేషవృత్తయో దేహే శబ్దాద్యాలోచనోద్యతాః. 117

తా॥ సామాన్యవృత్తియనునది బ్రతుకుటమాత్రమే యుపయోగించును. విశేషవృత్తులు శబ్దస్పర్శాదివిషయముల గ్రహించుట కుపయోగించుచున్నవి.

శ్లో॥ ప్రవేశవాక్యం పదశస్తాత్పర్యాచ్చ స్ఫుటీకృతం,
తదనుగ్రాహకో న్యాయ ఇదానీం ప్రవిచార్యతే. 118

తా॥ ప్రవేశవాక్యమునకుఁబ్రతి పదార్థము తాత్పర్యమునుగూడ జెప్పఁబడెను. వాటికుపయుక్తమగు న్యాయము నిపుడు విచారించుచున్నాము.

శ్లో॥ దేవదత్తః పరిచ్ఛిన్నః సాంశశ్చాఽతో గృహంవిశేత్,
నిరంశః సర్వగశ్చాత్మా కథం దేహే విశేదసౌ. 119

తా॥ దేవదత్తుఁడొక పరిమితిలోనున్నాఁడు. భాగములుకలవాఁడు గృహమందుఁబ్రవేశింపవచ్చును. కాని, భాగములులేని సర్వవ్యాపియైన యాత్మ దేహములో బ్రవేశించుటయెట్లు?

శ్లో॥ అప్రవిష్టస్వభావోఽయం దిగ్దేశాద్యనభిప్లుతేః,
కల్పితోఽస్య ప్రవేశః స్యాజ్జలపాత్రార్కబింబవత్. 120

తా॥ కనుకనప్రవిష్ట స్వభావుఁడైన యీయాత్మకుఁదిక్కు, దేశము మొదలైన పరిమాణములులేవు గనుక, నీటికడవలో సూర్యబింబప్రవేశమువలెఁగల్పితమై యుండును.

శ్లో॥ విభాగాద్యంశవైషమ్యేఽప్యస్తి సామ్యం వివక్షితం,
ఉపాధిస్థోపలబ్ధ్యాదిసామ్యం కేన నివార్యతే. 121

తా॥ విభాగముమొదలైన యంశములుండుటచే సూర్యబింబాదులకు సామ్యములేదనినను, మేముచెప్పఁదలంచిన సామ్యముండనే యున్నయది, అదియేదన—ఉపాధిలోనుండి కనఁబడుటయను సామ్యములేదనియెవరనఁగలరు?

శ్లో॥ ఉపాధావులపలభ్యత్వమన్యథాత్వేన భాసనం,
బహుత్వభానమిత్యేతద్దృష్టదార్ష్టాంతయోః సమమ్. 122

తా॥ ఉపాధియందుఁదొరకొనుట, ఒకవిధముగానున్న దింకొకవిధ ముగాఁగనఁబడుట; అనేకముగాఁగనఁబడుట; ఇవిదృష్టాంతమందును, దార్ష్టాంతికమందును సమానముగానున్నవి.

శ్లో॥ తేజోఽధికం రవేర్బింబమశక్యం ద్రిష్టుమంజసా,
తథాఽపి జలమధ్యే తద్బింబం సమ్యగవేక్ష్యతే. 123

తా॥ తేజస్సధికమైన సూర్యబింబము సరిగాఁజూచుటకు శక్యముగాదు. అయినను నీటిలో నాబింబము చక్కఁగాఁజూడఁబడును.

శ్లో॥ స్వయంప్రకాశ ఆత్మైనం నోపలభ్యోఽనుపాధికః,
జడదేహాద్యుపాధౌ తు విస్పష్టముపలభ్యతే. 124

తా॥ స్వప్రకాశమైనయాత్మ యుపాధిలేకుండఁగనబడదు. జడములు: దేహము మొదలైన యుపాధులందు స్పష్టముగాఁగనఁబడును.

శ్లో॥ జీవత్వభ్రాంతిరేషైవం ప్రత్యగ్బోధోపయోగతః,
జలపాత్రార్కసామ్యేన ప్రవేశ ఇహ కల్ప్యతే. 125

తా॥ ఈజీవత్వభ్రాంతియిట్టిది ప్రత్యగాత్మ బోధ కుపయోగించును. (గనుక చెప్పఁబడినది) జలపాత్రలోని సూర్యబింబ సామ్యముతోదానికి బ్రివేశము కల్పింపఁబడెను.

శ్లో॥ యథా సృష్ట్యాదయః క్లుప్తాః ప్రవేశోఽపి తథేష్యతాం,
యుక్త్యా నైవోపపద్యంతే సృష్ట్యాద్యాః కల్పితాస్తతః. 126

తా॥ సృష్ట్యాదులెట్లు కల్పితములో జీవునిప్రవేశము గూడనట్లు కల్పితమని యెఱుంగవలెను. యుక్తిచేత సృష్ట్యాదులుఘటదురవు. కనుకనవి కల్పితములనియే తెలియుము.

శ్లో॥ నన్వేవం పర ఏవాత్ర ప్రవిష్టశ్చేత్తదా జనాః,
పశ్యంత్యేతం వినాశాస్త్రమితి శాస్త్రం వృథా భవేత్. 127

తా॥ ఇట్లైయైనచోఁబరుఁడే యీదేహమందు బ్రవేశించియుండిన జనులందఱు నతనినిశాస్త్రమక్కఱలేకయే చూడఁగలుగుదురు. కనుక శాస్త్రమువృథయగును.

శ్లో॥ అహం ప్రాణిమహం వచ్మి పశ్యామ్యేతచ్ఛృణోమి తత్,
మన్యేహమిత్యహంబుద్ధ్యా దృష్టఏవాఖిలైః పరః. 128

తా॥ నేను బ్రతికియున్నాను నేనుమాట్లాడుచున్నాను. చూచుచున్నాను. వినుచున్నాను. అహంబుద్ధితో వానినిదలఁచుచున్నాను. అందఱిచేతను పరుఁడుగాఁజూడఁబడుచున్నాడు.

శ్లో॥ ఉచ్యతే తన్న పశ్యంతి ప్రవివిక్తం స్వతో జనాః,
నో శ్వాసభాషణే దృష్టిశ్శ్రుతీ వా స్తోఽస్య నో మితిః. 129

తా॥ లోపలనున్నయతనిని స్వయముగా నేలజూడలేరో చెప్పుదును, ఉచ్ఛ్వాసము, మాట్లాడుట, చూచుట, వినుట, లతనికిలేవు. పరిమితియులేదు.

శ్లో॥ ప్రవిష్టస్యాస్తి చేచ్ఛ్వాసభాషణాద్యస్తు తావతా,
ప్రవేష్టరి కిమాయాతం శాస్త్రబోధ్యః స ఏ వహి. 130

తా॥ శ్వాసించుట, భాషించుట, దేహమందు ప్రవేశించినవానియందుఁగనంబడుచున్నవిగదా! దానినియటుండనిమ్ము. దానివలన ప్రవేశించినవానియందుఁగలిగిన విశేషమేమి? వాఁడేశాస్త్రముచేత బోధింపబడెను? (ప్రవేశమే శాస్త్రబోధ్యమని తా॥)

శ్లో॥ ప్రవిష్టస్య ప్రవేష్టుశ్చ రూపా భేదేపి భిన్నతాం,
ప్రవిష్టత్వాప్రవిష్టత్వధర్మాభ్యాం కోనివారయేత్ ॥ 131

తా॥ ప్రవేశించినవానికిని ప్రవేశించువారికిని, [ఇఁక ప్రవేశించునుగాని యింకను బ్రవేశించలేదని తా॥) రూప భేదములేకపోయినను ప్రవిష్టత్వము, యప్రవిష్టత్వము, యనుధర్మములు వేరువేరుగా లేవని యెవ్వరనఁగలరు?

శ్లో॥ ప్రవిష్టం యేఽత్ర పశ్యంతి నాప్రవిష్టమమీ విదుః,
వ్యాధత్వేన ప్రపశ్యంతో న విదూ రాజపుత్రితామ్ ॥ 132

తా॥ ఈలోకములో బ్రవేశించినవాని నెవరుచూచుచున్నారో వారు ప్రవేశింపక ముందతని నెఱుఁగరు. వ్యాధునిగాఁజూడఁబడుచున్నవానియందు రాజపుత్రభావ మెవరికిఁదెలియును? (రాజపుత్రుఁడొకఁడు యేదోకారణమున వ్యాధుల పోషణము నందుండఁగా నీదృష్టాంతము.)

శ్లో॥ వ్యాధోయమిత్య సావుక్తిర్యో జయేత్ప్రాణసంకటే,
రాజదేవాదికో క్తిస్తు భవేద్బహుఫలప్రదా ॥ 133

తా॥ వీఁడువ్యాధుఁడనెడి పలుకు ప్రాణాపాయకాలమందుఁ బలుకవలసినది. [ఒకఁడు పాపిణముతీయుపని చేయునపుడు వీఁడువ్యాధుఁడని కఠినత్వమునకుఁ జెప్పుదురు.) రాజా! దేవా! అనుపలుకు యెదుటివానియందుఁదనకు లాభము కలుగునపుడుపయోగించును.

శ్లో॥ తద్వత్ప్రవిష్టదృష్టిర్యా సా సంసారే నియోజయేత్ ,
అపరివిష్టాత్మదృష్టిస్తు మోచయేత్సర్వసంకటాత్ ॥ 134

తా॥ అటులే ప్రవిష్టదృష్టి సంసారమందు నుంచును. అపరివిష్ట ఆత్మదృష్టి సర్వసంకటములనుండి మోక్షము గలిగించును.

శ్లో॥ అతోప్రవిష్టదృష్ట్యర్థం నింద్య తే హి పరివిష్టదృక్ ,
ప్రవిష్టదర్శనం యత్స్యాన్న తద్దర్శనమాత్మనః ॥ 135

తా॥ కనుక నప్రవిష్టదృష్టి నిమిత్తము పరివిష్టదృష్టిగలవాఁడు నిందించబడుచున్నాఁడు. ప్రవిష్టదర్శనమేదికలదో నది యాత్మదర్శనముకాదు.

శ్లో॥ స్వతః పరోఽపి దేహాదౌ పరివిష్టోఽగార్త్స్న్యదోషతః ,
దూషితో దర్శనం తస్య నభ వేత్పరదర్శనమ్ ॥ 136

తా॥ తానువేఱగువాఁడయ్యును దేహాదులందుఁ బ్రవేశించినవాఁడు యపరిపూర్ణత్వ దోషముచేతను దూషితుఁడైనాఁడు. కనుక నతనిదర్శనము పరమాత్మదర్శనము కానేరదు.

శ్లో॥ అకృత్స్నత్వం యథాఽస్య స్యాద్వ్యవహారే తథోచ్యతే ,
శ్వాసయోగాత్ప్రాణితా స్యాద్వక్తావదనయోగతః ॥ 137

తా॥ వ్యవహారమందాత్మ కసంపూర్తియెట్లువచ్చినదో దానిని తెలుపుదును. శ్వాసకలిసినందువలనఁ బ్రాణియైనాఁడు. నోరుండుటవలన మాటలాఁడినాఁడు.

శ్లో॥ ద్రష్టా దర్శనయోగేన శ్రోతా శ్రవణయోగతః ,
మంతా మననయోగేన స్ప్రష్టాదౌ యోజయేత్తథా॥ 138

తా॥ దర్శనముండుటవలనఁ ద్రష్టయగుచున్నాఁడు. వినికిడి (వినుట) యున్నందున శ్రోతయగును. మననము [ఆలోచన) ండుటవలన మంత యగును. (మంత—మననముచేయువాఁడు] స్పర్శచేయువాఁడుస్ప్రష్ట. ఇత్యాదిగాఁ దెలియవలెను,

శ్లో॥ ఏవం చాహం ప్రాణితేతి జ్ఞాతే వక్త్రాద్యసంగ్రహః ,
వక్తాహమిత్యపి జ్ఞాతే ప్రాణిత్రాదేరసంగ్రహః ॥ 139

తా॥ నేను ప్రాణముకలవాఁడనని తెలిసినపుడువక్తృత్వాదులుండవు. వక్తను నేనని తెలిసినపుడు ప్రాణములుకలవాఁడను నేననుభావముండదు.

శ్లో॥ యతిదీక్షితచోరాదిభూమికాం ధారయేన్నటః ,
తత్ర దృష్టే దీక్షితేఽన్యే దృష్టా యత్యాదయో న హి ॥ 140

తా॥ యతివేషము, దీక్షితవేషము, చోరాదివేషములను నటుఁడు ధరించును. దీక్షితవేషము గనఁబడుచున్నపుడు యత్యాదివేషములు కనంబడవు.

శ్లో॥ ప్రాణనాదికృతాం మధ్య ఏకైకం యః సమీక్ష్యతే ,
న స జానాత్య కృత్స్నత్వాదేత దీక్షితవస్తునః ॥ 141

తా॥ [జీవునియసంపూర్ణత్వమును భంగ్యంతరముగాఁజెప్పుచున్నాఁడు] శ్వాసతీయువాఁడు, మాటలాడువాఁడు, యిత్యాదిజీవవ్యవహారములు చేయునపుడు, కనఁబడుచున్నపుడు. నాయాయవస్థలలోనుండి యాకనఁబడినవాఁడ సంపూర్ణుఁడు కనుకనే (అన్నిఁటినొకమాఱు) తెలియలేని వాఁడగుచున్నాఁడు.

శ్లో॥ ఇత్యుక్త్వా వ్యాకృతం సర్వం జడాజడవిభాగవత్.
ఆరోపోఽయం తన్నివృత్త్యై విద్యాసూత్రమిహోచ్యతే. 142

తా॥ ఈవిధముగా వ్యాకృతము, సర్వము ననఁగాఁజడము, యజడములను విభాగముకలదంతయుఁజెప్పఁబడెను. ఇదియారోపము. దాని నివృత్తికై విద్యయొక్కసూత్రము మిఁకమీఁదఁజెప్పుదుము.

శ్లో॥ ఆత్మేత్యేవముపాసీతేత్యేతత్సూత్రముదాహృతం,
ఉక్త్వా పదార్థం సూత్రానుగ్రాహకో న్యాయ ఉచ్యతే. 143

తా॥ ఆత్మయేయని యుపాసనచేయవలెననేఁడు సూత్రముదాహరింపబడెను. పదార్థమునుఁజెప్పి సూత్రమునను గ్రహించు [సాధించు) న్యాయము చెప్పఁబడును.

శ్లో॥ యచ్చాప్నోతి యదాదత్తే యచ్చాత్తి విషయానిహ,
యచ్చాస్య సంతతో భావతస్మాదాత్మేతి కథ్యతే. 144

తా॥ విషయమునుఁబొందుట, తీసికొనుట, తినుటయునన దేదికలదో దానివలనను యాత్మయనంబడుచున్నది.

శ్లో॥ వ్యాప్నోత్యనవశేషేణ సర్వాదీన్ సర్వానాఖిలాన్,
కల్ప్యానధిష్ఠానతయా ప్రత్యక్ త్వాత్మా భవేత్తతః. 145

తా॥ సర్వాదులందుఁ బూలదండవ్యాపించునట్లు సమస్తపదార్థములందు నధిష్ఠానముగాఁబూర్ణముగా వ్యాపించుటవలన నాత్మప్రత్యక్కనఁబడుచున్నది.

శ్లో॥ సర్వాధిష్ఠానసన్మాత్ర ఇత్యశేషజగత్ప్రతి,
అధిష్ఠానతయావ్యాప్తిం శ్రుతిర్ర్బ్రూతే సదాత్మనః. 146

తా॥ అశేషజగత్తునుఁగూర్చి యధిష్ఠానమైయున్న [illegible] యాత్మ యని, ప్రపంచమున కధిష్ఠానమై యాత్మయుండియున్నదని శ్రుతిచెప్పుచున్నది.

శ్లో॥ స్వచిదాభాసమోహేన తదుపాదానభోక్తృతః,
ఆదత్తే నాత్మనః ప్రాజ్ఞః తతిఆత్మేతి తత్ విదుః. 147

తా॥ తనచిదాభాసయొక్క యజ్ఞానముచేత [illegible] విషయములనన్నిఁటిని ప్రాజ్ఞుఁడు తీసికొన [illegible], [illegible] తెలియుచున్నారు. (జ్ఞానులు అని తాత్పర్యము)

శ్లో॥ పర ఆత్మని సర్వేఽపి సం[illegible] [illegible],
పృథివ్యాద్యా అనాత్మాన [illegible]. 14

తా॥ పరాత్మయందొక్కడానియం[illegible] [illegible] వ్యాదు న్నియు నాధారపడియున్నవని యథ[illegible].

శ్లో॥ ఆత్మాభాసః పరాచీనా [illegible],
ప్రత్యగ్గతిర్యతోఽతో[illegible] [illegible] 1

తా॥ ఆత్మాభాసయు, విష[illegible] [illegible] య ప్రత్యగాత్మయొక్కగతియు [illegible] [illegible] ననే యాత్మయనఁబడుచున్నది. ([illegible] [illegible]వై చిదాభాస, బుద్ధివృత్తి ప్రత్యగాత్మ [illegible] నేక గుచున్నవని తా॥)

శ్లో॥ విశ్వో హి స్థూలభుఙ్నిత్యస్తైజసః ప్రవివిక్తభుక్,
ఆనందభుక్తథా ప్రాజ్ఞ ఇతి చాగమశాసనమ్. 150

తా॥ స్థూలానుభవముకలవాఁడు విశ్వుఁడు లోపలి (సూక్ష్మము] దానిననుభవించువాఁడు తైజసుఁడు. ఆనందమును (కారణము] యను భవించువాఁడు ప్రాజ్ఞుఁడని శ్రుతిచెప్పుచున్నది.

శ్లో॥ అవ్యావృతాననుగతః పూర్ణః స్వాత్మన్యవస్థితః,
యతోఽస్య సంతతో భావస్తస్మాదాత్మేతి శబ్ద్యతే. 151

తా॥ (ఇతరవస్తువుచేత) మూఁతవేయఁబడినది, యనుసరింపఁబడినది, పూర్ణము. తనయందే తానునిలిచియున్నదగుచు నిత్యభావముదీనికే హేతువుగలిగెనో యందువలననది యాత్మయనఁబడుచున్నది.

శ్లో॥ తద్విష్ణోరితి మంత్రేఽపి తద్విష్ణోః పరమం పదం,
చక్షుర్వదాతతం వ్యోమ్ని వ్యాచష్టే ప్రత్యగాత్మని. 152

తా॥ ప్రత్యగాత్మవిషయమున "తద్విష్ణో"యను మంత్రములోచూపు యాకసమందు వ్యాపించినట్లా విష్ణుస్థానము సర్వత్రా వ్యాపించియున్న దని చెప్పఁబడెను. (విష్ణుపదమనునది ప్రత్యగాత్మయేయని తా॥)

శ్లో॥ చతుర్విధనిరుక్త్యాత్ర చత్వారోర్థాః ప్రకీర్తితాః,
అధిష్ఠానం కారణత్వం జీవభావో విముక్తతా. 153

తా॥ ("యచ్చాప్నోతి"యను శ్లోకముమొదలు) నాలుగువిధముల నిర్వచనముచెప్పుటచేత నాలుగర్థములాత్మ శబ్దమునకు వచ్చినవి. [అవి యేవన?] అధిష్ఠానము. కారణత్వము, జీవభావము, విముక్తత్వము. (అనఁగా నన్నిఁటికి నాధారము. జగత్తునకుఁగారణము. జీవభావము, దేనినియంటకయుండుటయనునవి.)

శ్లో॥ యన్ముక్తరూపం సాక్షిత్వాద్వ్యాకృతేఽవ్యాకృతేఽపి తత్,
అతిరోహితమత్రాత్మశబ్దైనైతద్ధి సూత్రితమ్. 154

తా॥ వ్యాకృతావ్యాకృతములకు సాక్షియగుట ప్రత్యక్షముగానను భవగోచరమగుటయు నివి యాత్మశబ్దార్థములు.

శ్లో॥ ఆత్మశబ్దధియోరాత్మా విషయో నేతి భాషితుం,
సూత్రేస్మిన్నితి శబ్దోఽయం యద్వైతచ్ఛాభ్యత్రథోచ్యతే. 155

తా॥ 'ఆత్మేత్యేవోపాసీత' యను సూత్రములోని 'ఇతి' యను శ
మెందుకనిన, యాత్మవస్తువాత్మశబ్దమునకును, బుద్ధికిని గోచరముకా
చెప్పుటకుఁబ్రయోగింపఁబడెను. దానిక్రమము చెప్పఁబడును.

శ్లో॥ యత్రేతి పరశబ్దః స్యాత్తత్రోపచరితం వచః,
జ్యేష్ఠం పితేతి పశ్యంతీత్యాదావేవము వేక్షణాత్. 1

తా॥ ఏవాక్యమునందితియనెడు యితరశబ్దముండునో, యచట
చెప్పినవిషయము గౌణము. అనఁగా నముఖ్యమనియే తాత్పర్యము. ఎ
నిన—అన్నగారిని తండ్రియని చూచుచున్నారు. అన్నవాక్యమం
నిజముగా నచటి పితృశబ్దము ముఖ్యార్థమునీయదు; గౌణార్థము నేం
చ్చును. (వాఙ్మనసాతీతవస్తువును వాక్కుతోఁజెప్పుట గౌణము. ముఖ
ముగా పదముదానింజెప్పదని తా॥)

శ్లో॥ వ్యాకృతావ్యాకృతే యే ద్వే కల్పితే తేః విచారతః,
ఏతే వారయితుం సూత్ర ఏవకారమసూత్రయత్. 15

తా॥ వ్యాకృతమని, యవ్యాకృతమని విమర్శలేక యేరెంటినికల్పిం
తిమో, యారెంటినివారించుటకు (గాదనుటకు) నాత్మేత్యేవ యనుచో
టి "ఏవ"కారము సూత్రమందుఁబ్రయోగింపఁబడెను.

శ్లో॥ ఉపేతి సామీప్యవాచీ తన్నిష్ఠా ప్రత్యగాత్మని,
కార్యకారణరూపాభ్యాం ప్రత్యక్ హృది యదీక్ష్యతే. 15

తా॥ ఉపాసీతయనుపదములో "ఉప"యను పదము సమీపమనుస
మునుజెప్పుచున్నది. అది ప్రత్యగాత్మయందు నిష్ఠనుజెప్పును. కార్య
కారణములరెంటికిని వెనుకహృదయమందుఁజూడఁదగినదని తాత్పర్యము
చెప్పును.

శ్లో॥ ఏతస్య బ్రహ్మసామీప్యం తత్త్వమస్యాదినోచ్యతే,
ఆసీతేతి తు శబ్దేన కూటస్థత్వమసూత్రయత్. 159

తా॥ ఈ ప్రత్యగాత్మ బ్రహ్మమునకు సమీపమునునున్నట్లు "తత్త్వ
మసి" మొదలగు వాక్యములుచెప్పుచున్నవి. ఆసీత యను శబ్దము కూ
టస్థత్వమును జెప్పుచున్నది.

శ్లో॥ వ్యుత్థాయ కారణాత్కార్యాత్ తత్త్వజ్ఞానవర్త్మనా,
ఉపేత్య కూటస్థమజమాసీతాపరిణామవాన్. 1

తా॥ దానితత్త్వజ్ఞానమార్గమున కార్యముకంటెను, గారణముకం ను దూరముగావచ్చి కూటస్థము. జన్మరహితమునగు దానిసమీపమ పరిపక్వము చెందనివాఁడుండవలెను. పక్వమైనవాఁడు కలిసియేపోవుఁ

శ్లో॥ ఇత్యాత్మశబ్దే సూత్రార్థో వాక్యార్థశ్చోపవర్ణితః,
తదనుగ్రాహకో న్యాయ ఆశంకాపూర్వముచ్యతే. 1(

తా॥ పూర్వోక్తవిధముగా నాత్మశబ్దమువిషయమున సూత్రార్థమ వాక్యార్థమును విమర్శించిచెప్పఁబడెను. ఇఁక దానికిందగిన న్యాయమ క్షేప పూర్వకముగాఁజెప్పఁబడును.

శ్లో॥ వ్యాకృతావ్యాకృతాభ్యాం తద్వస్తుతత్త్వం తిరోహితం,
ఇతి యచ్ఛంకితం తన్న స్వరూపస్యాతిరోహితేః. 16

తా॥ వ్యాకృతావ్యాకృతములవలన నావస్తుతత్త్వము మూఁతవడిన కాదా? యనుశంకకూడదు. స్వరూపమెప్పుడు మఱుఁగుపడునదికాద గనుక.

శ్లో॥ స్వస్వరూపం తిరోధాతుం నహి కేనాఽపి శక్యతే,
విస్ఫార్యతామిహాక్షాణి కిమక్షైరపరాధ్యతే. 16

తా॥ తమతమరూపములను మూతవేయుట కెవ్వరికిని శక్యముగాద కన్నులు తెఱచుచుండుఁ. ఇంద్రియములేమి తప్పుచేసినవి?

శ్లో॥ ఆపాదయేయుః శబ్దాదీన్యద్యక్షాణి తథాపి తే,
కా హానిస్తస్య శబ్దాదేరేవ తత్త్వం విబుధ్యతామ్. 16

ఇంద్రియములు శబ్దాదివిషయముల తెచ్చిపెట్టును. (కాని, స్వరూపమున జూపవు) అనఁగా నీకుదానివలన నష్టమేమి? ఆశబ్దాదుల తత్త్వమునే తె లిసికొనుము.

శ్లో॥ వైః శబ్దాదితయా భాతి తత్స్వరూపతయా న తు,
ఇతి చేదత ఏవైతద్వేదవాక్యేన బుధ్యతామ్. 16

తా॥ వా చేత శబ్దాదిస్వరూపములు గనఁబడునుగాని తత్త్వస్వరూ

పముగాఁగనఁబడదందువేమో! కనుకనే యీవిషయము వేదవాక్యము ద్వారా తెలిసికొనుము.

శ్లో॥ న పరోక్షత్వమాశంక్యం స్వస్వరూపత్వహేతుతః,
శబ్దాదితత్వం యద్బోద్ధుః స్వరూపం తన్న చేతరత్. 166

తా॥ వేదవాక్యము చెప్పిన దనఁగానే ప్రత్యక్షము కానేరదుగదా! (మధ్యవర్తియొకరు చెప్పినవిషయము పరోక్షము) అని శంకింపరాదు. స్వస్వరూపముకనుక. [ఇతరులు చెప్పినను బ్రత్యక్షమేయని తా॥) శబ్దాదులను దెలిసికొనునదేదో యాబోద్ధయే స్వస్వరూపము. ఇతరముకానేరదు. (బోద్ధయేతత్వము)

శ్లో॥ ఏకస్యాఽప్యత్ర చిత్తస్య సహకారివిభేదతః,
క్రమేణ గ్రహణం తత్త్వే శబ్దాదా చ కుతో న హి. 167

తా॥ చిత్తమొక్కటియే యయ్యును సహకారుల (యింద్రియముల) భేదముచేతనొకదాని తరువాత నొకటిగాఁ గ్రహణము (జ్ఞానము] కలుగుచుండఁగా శబ్దాదితత్వమందుఁగూడ గ్రహణమేల కలుగదు?

శ్లో॥ ఇతి శంకోత్తరం ప్రోక్తమేతత్సూత్రేణ సూచితం,
స్వరూపవాచ్యాత్మశబ్దాదితిరోధానభాసనాత్. 168

తా॥ అనేడు శంకఁగలిగినతరువాత నీసూత్రములో జెప్పినవిషయము చెప్పఁబడుచున్నది. స్వరూపమును జెప్పునాత్మ శబ్దమువలన నతిరోధానము [—ఇతరవస్తువుచేత మూతపడుట] చెప్పఁబడినందువలన; (బోద్ధయే స్వస్వరూపమని సూచింపఁబడెను.)

శ్లో॥ నను ప్రాణాదియుక్తాత్మబోధోఽకార్త్స్న్యేన దూషితః,
సోఽకార్త్స్న్యదోషః శుద్ధాత్మబోధే కస్మాన్న సంభవేత్. 169

తా॥ ప్రాణాదులతోఁగూడిన యాత్మ తెలియఁబడుట యసంపూర్ణత్వముచేత దూషితమైనది. ఆయసంపూర్ణత్వదోషము శుద్ధాత్మబోధయందుమాత్రమేల యుండదు? (ఉండునని తా॥)

శ్లో॥ ఇత్యాశంకాపనుత్త్యర్థమత్రేదం శ్రూయతే స్ఫుటం,
అత్ర హ్యేతే సర్వ ఏకీభవంతీతి శ్రుతేర్వచః. 170

తా॥ అనెడుశంకఁదీర్చుటకై యిచట నీవిషయము స్పష్టముగానున్నది. ఇందన్నియు నేకీభవించుచున్నవను శ్రుతివాక్యముకలదు.

శ్లో॥ ప్రాణా హ్యుపాధ్యుపహితాః సర్వేఽప్యాత్మాన ఈశ్వరే,
శుద్ధాత్మన్యేకతాం యాంతి పుత్రభార్యాదయో యథా. 171

తా॥ ఉపాధులతోఁగూడిన ప్రాణములన్నియునాత్మలు. అవిశుద్ధాత్మయైన యీశ్వరునందు పుత్రభార్యాదులవలె నేకత్వమును బొందుచున్నవి.

శ్లో॥ పుత్రో భార్యా పితేత్యేకో భిద్యతే ప్రతియోగిభిః,
పుత్రాదయస్త ఏకస్మింస్తస్మిన్యాంత్యేకతాం తతః. 172

తా॥ ఒకనింబట్టి పుత్రుండుకావచ్చును, యింకొకనింబట్టి వాడేయన్నగావచ్చును. మఱొకనింబట్టి వాడేతండ్రిగావచ్చును. ఇట్లు ప్రతియోగులచేత నొకనియందు పుత్రాదిభావము లేకీభవించుచున్నవి.

శ్లో॥ ఆత్మనోఽనవశేషేణ సంబంధోనాత్మవస్తునః,
రజ్జుః సర్పాదివన్నాతః ప్రతీచః శిష్యతే పరాక్. 173

తా॥ అట్లే పూర్తిగా నాత్మకంటె (భిన్నములుకావు ప్రాణాదులు) నాత్మవస్తువునకుఁ దేనితోను (నిజముగా) సంబంధములేదు. ఈ ప్రత్యగాత్మకంటెఁ బరాత్మ సర్పాదులకంటె త్రాడు మిగిలిన విధమున మిగిలిపోవుచున్నది.

శ్లో॥ సర్వమజ్ఞాతమేవ స్యాద్యస్మిన్నజ్ఞాత ఆత్మని,
జ్ఞాతే జ్ఞాతం చ కృత్స్నోఽసౌ తావత్వాత్సర్వవస్తునః. 174

తా॥ ఏ యాత్మ తెలియఁబడకున్నచో సర్వమును దెలియఁబడదో. ఏయాత్మ తెలియఁబడినదైయుండ సర్వమును దెలియఁబడునో. సర్వవస్తువులు దానిస్వరూపమే యగుటవలన నది సర్వమగుచున్నది.

శ్లో॥ ప్రమాభాసత్వమేతేన వాక్యేనాస్య నివారితం,
మాత్వం సంభావ్యతే తస్య వదనీయత్వవాక్యతః. 175

తా॥ ఈ వాక్యముతో సర్వవిజ్ఞానము యప్రమాణమను విషయము నివారింపఁబడెను. 'వదనీయ' యను వాక్యముతో నా వాక్యమునకుఁ బ్రామాణ్యము సంభవించుచున్నది.

శ్లో॥ అస్య సర్వస్య జగత ఆత్మేతి పదుదీరితం,
తదేతత్పదనీయం స్యాదితి వాక్యస్య యోజనా, 176

తా॥ ఈ సర్వ జగత్తునకు నాత్మయను వచనమేదికలదో నది 'పదనీయంస్యాత్' యను వాక్యమున కన్వయము.

శ్లో॥ పదనీయేతి శబ్దేన ప్రమాతుం యోగ్యతోచ్యతే.
అజ్ఞాతత్వాత్పుమర్థత్వాత్ప్రమాతుం యోగ్యతా౽౽త్మనః.177

తా॥ 'పదనీయ' యను శబ్దమున కర్థము ప్రమాణములతోఁ దెలియుటకు యోగ్యమైనదని యర్థము. ఎందుచేత నీయోగ్యత యాత్మకు వచ్చెననిన ? అదివఱకుఁ దెలియనిదగుటవలన, నాతెలియుట పురుషార్థమగుటవలన నాత్మ తెలిసికొనఁదగియున్నది.

శ్లో॥ అవ్యాకృత వ్యాకృతయో ర[illegible]త్మ క[illegible]యుతః,
అత ఆత్మాతిరేకేణ నాఽజ్ఞాత[illegible]స్తి కశ్చన ॥ 17[illegible]

తా॥ అవ్యాకృతజగత్తునకును, వ్యాకృతజగ[illegible] [illegible]త్మకత్వ మెందువలనఁ గలుగుచున్నదో, యాకారణముచేత నా[illegible] నింకొకటి యజ్ఞాతార్థములేదు,

శ్లో॥ జ్ఞేయార్థానందయోర్యస్మాత్సమా[illegible] ప్రత్యగా[illegible]ని,
పరమః పురుషార్థోఽత ఆ[illegible] [illegible] ॥ 17

తా॥ ఏకారణమువలనఁ [illegible] యు[illegible], [illegible]సందమునకును సమాప్తిప్రత్యగాత్మయందుఁ గలు[illegible]న్నది[illegible], [illegible]కారణమ చేత నాత్మపురుషార్థమగుచున్నది. [illegible]

శ్లో॥ అజ్ఞాతత్వం పురా ప్రోక్త అవ్యాకృత[illegible],
జ్ఞేయార్థస్య సమాప్తిత్వేన[illegible] ॥ 1[illegible]

తా॥ శ్రుతియందు "అనేనైతద్వేదసర్వ" [illegible] వలన జ్ఞేయార్థసమాప్తి చెప్పఁబడి[illegible]. [illegible] పూర్వమజ్ఞాతత్వము చెప్పఁబడెను.

శ్లో॥ అనేనైతద్వేద సర్వమిత్యాత్[illegible].
సార్వజ్ఞముక్తమానంద సమా[illegible] ॥ 1

తా॥ "అస్మిన్నేతద్వేదసర్వం" యనువాక్య మాత్మజ్ఞానము కలిగినంతనే సర్వము తెలియుననునది చెప్పఁబడెను. ఆనందసమాప్తి యిఁకఁ జెప్పఁబడును.

శ్లో॥ అన్యజ్ఞానేన నాన్యస్య చిదప్యవబుద్ధతా,
ఆత్మజ్ఞానేనసర్వస్య జ్ఞానం కథముదీర్యతే ॥ 182

తా॥ ఒకటి తెలిసికొనిన నింకొకటి తెలియుట యెచ్చటనులేదు. ఆత్మ తెలిసిన జగత్తుసర్వ మెట్లు తెలియును? (అని యాక్షేపము.)

శ్లో॥ సత్యమేవం భవేదేతద్యద్యాత్మాఽప్యన్య ఇష్యతే,
ఆత్మాసావన్య ఇతి చ నానున్మత్తస్య గీరియమ్ ॥ 183

తా॥ ఆత్మ — తానుకూడ నితరుఁడైనచో నీవనిన యాక్షేతము సరియైయుండును. ఈయాత్మ యితరుఁడనుమాట వెఱ్ఱిలేనివాఁడెవఁడును బలుకఁడు.

శ్లో॥ ప్రత్యక్తత్త్వే పరిజ్ఞాతే జగత్తత్త్వం ప్రబుధ్యతే,
ఇత్యత్ర పదదృష్టాంతో యథావత్స వివిచ్యతే ॥ 184

తా॥ ప్రత్యక్తత్త్వము తెలియఁగానే జగత్తత్త్వము తెలియుననుచోట పదదృష్టాంత మెట్లు చెప్పఁబడెనో దానినివివరింతును.

శ్లో॥ ఏకం పాదం యథాశ్వస్య దృష్ట్వాశ్వత్వమశేషతః,
దృష్టవానేవ భవతి దృష్టోఽశ్వ ఇతి వర్ణనాత్ ॥ 185

తా॥ గుఱ్ఱముయొక్క యొకపాదముచూడఁగానే యశ్వమంతటినిఁ జూచినవాఁడే యగుచున్నాఁడు. ఎట్టులనిన—అశ్వమును చూచినానని వాఁడనుచున్నాఁడుకనుక.

శ్లో॥ ఏవం స్వదేహమాత్రస్థే సాక్షితత్త్వేఽవలోకితే,
అశేషజగతస్తత్త్వం లభ్యత్యేవ న సంశయః ॥ 186

తా॥ ఇట్లు తనదేహమాత్రమందున్న సాక్షియొక్కతత్త్వముచూడఁబడగానే జగత్తంతటియొక్క తత్త్వమునుదెలియును. సందేహములేదు.

శ్లో॥ ఆనందస్య సమాప్తిర్యా ప్రత్యగాత్మని సాఽధునా,
ప్రదర్శ్యతేఽనుభూత్యాఽత్ర స్పష్టం,సార్వజనీనయా ॥ 187

తా॥ ప్రత్యగాత్మయందానంద సమాప్తి యెట్లో, యందఱి జనుల

యనుభవమునుబట్టి స్పష్టముగాఁ జూపఁబడును.

శ్లో॥ విత్తాత్పుత్రః ప్రియః పుత్రాత్పిండః పిండాత్తథేంద్రియం,
ఇంద్రియేభ్యః ప్రియం ప్రాణ ఆత్మా ప్రియతమస్తతః, 188

తా॥ ధనముకంటెఁ బుత్రుడు ప్రియుఁడు. పుత్రునికంటె తన దేహము ప్రియము. దేహముకన్న నింద్రియములు ప్రియములు. ఇంద్రియములకన్నఁ బ్రాణము ప్రియము. ప్రాణముకంటే నాత్మ ప్రియము. (అనఁగాఁ బ్రాణములలో నేవికారముగలిగినను తానుండవలెననియే కోరును. (జీవించవలయునని)

శ్లో॥ స్వాత్మభోగస్య హేతుత్వాత్ప్రాణాదౌ ప్రీతిరిష్యతే,
న స్వతోఽతో న సా ముఖ్యా వేశ్యా ప్రీతిర్యథా తథా. 189

తా॥ తనభోగమునకవి హేతువులగుటవలనఁ బ్రాణాదులందుఁ బ్రీతి కలదుఁగాని, తనకంటెఁ బ్రియమనికాదు. ఆప్రీతివేశ్యయందుఁ గలప్రీతినిఁబోలి యముఖ్యమే. (తనభోగార్థమే వేశ్యయందుఁబ్రీతి.)

శ్లో॥ ప్రతీచి నిర్నిమిత్తైవ సర్వావస్థా స్వపీష్యతే,
ప్రీతిరగ్న్యుష్ణవత్తస్మాన్ముఖ్యా సావితి గమ్యతామ్॥ 190

తా॥ ప్రత్యగాత్మయందుప్రీతి నిమిత్తమేదియు లేకుండనే యన్నియవస్థలందును గలదు. అగ్నికివేడి సహజమైనట్లా ప్రీతి సహజము. కనుక ప్రత్యగాత్మయందుఁ బ్రీతిముఖ్యప్రీతియని యెఱుంగనగును,

శ్లో॥ సర్వాంతరతరత్వేన యుజ్యతే నిర్నిమిత్తతా,
బాహ్యేషు సనిమిత్తత్వం ప్రీతేః స్పష్టం గవాదిషు ॥ 191

తా॥ దేహాదిప్రాణాంతమగు సర్వములో నన్నిఁటికంటెలోపలనున్నందున నాత్మప్రీతి నిర్నిమిత్తమే.(వ్యతిరేకదృష్టాంతము చెప్పుచున్నాఁడు) బాహ్యములైన యావులు మొదలగు తనవస్తువులందుఁ దనకున్నప్రీతి సహేతుకమే. (అనఁగాఁ బాలు, పెఱుఁగు నిమిత్తమే యావును ప్రేమించుటలోకవిదితము. అదిలేనియావుమీఁదఁ బ్రేమయుండదు)

శ్లో॥ వ్యాధ్యాద్యుపద్రుతో లోకో మృతిమప్యభి వాంఛతి,
నిర్నిమిత్తప్రియత్వే తు దేహాదేస్తత్ర యుజ్యతే॥ 192

తా॥ రోగాది యుపద్రవములవలనఁ బాధకలిగినపుడు మరణమును

గూడ లోకముకోరుచున్నది. నిర్నిమిత్తప్రేమ దేహాదులందుండినచోఁ దేహాదులుండవలెననియే కోరును. (అట్లు కోరలేదు కనుకవాటియందట్టి ప్రేమలేదని తా॥)

* చావవలయునని, దేహముపతనము కావలయునని మూఁఢుఁడు నుగోరఁడుప్రబలమైనరోగాదులుండినప్పుఁడు జప,తపక్రియాదికములను, జంతుబలులను యిచ్చుటచూచుచునే యున్నాము. "జీవన్ భద్రాణి పశ్యతి" యను న్యాయమునుదీనినే బలపఱచు చున్నది. బ్రతికియుండిననే సర్వధర్మ కర్మలనుచేయును. దానికి సాధనముశరీరము. జ్ఞానమునకును నిదియే బట్టుకొమ్మ. అ. సు. శ.

శ్లో॥ అనాత్మా ప్రియ ఇత్యేవం యో ముహ్యతి స పామరః,
వినాశిత్వ ముదాహృత్య మూఢంతం బోధయేద్బుధః॥ 193

తా॥ ఆత్మకానివస్తువు ప్రియమని యెవఁడు భ్రాంతి నొందునోవాఁడు పామరుఁడు. ఆత్మకానివస్తువు నశించునని చెప్పి యామూఢుని జ్ఞానిబోధింపవలెను.

శ్లో॥ అనాత్మా భోగకాలేఽస్య సుఖం యావత్ప్రయచ్ఛతి,
తత్సహస్రగుణం దుఃఖం నాశకాలే ప్రయచ్ఛతి॥ 194

తా॥ భోగకాలమునందనాత్మయెంత సుఖమునిచ్చునో, దానినాశకాలమందు వేయిమడుఁగుల దుఃఖమునదియిచ్చుచున్నది.

శ్లో॥ యా ప్రీతిరవివేకానాం విషయేష్వనపాయినీ.
వ్యావృత్తాయ విషయేభ్యస్తాం ప్రతీచ్యేవ నివేశయేత్॥ 195

తా॥ అవివేకులకే ప్రీతి విషయములందు వదలకయుండునో, యాప్రీతిని విషయములనుండి మరలించి ప్రత్యగాత్మయందు నిలిపించవలెను.

శ్లో॥ విషయా ఇవ నప్రత్యక్కదా చిదపి నశ్యతి,
అతో దుఃఖ ప్రదత్వంతు శంకితుం నచ శక్యతే॥ 196

తా॥ విషయములు నశించునట్లు ప్రత్యగాత్మయెప్పుఁడును నశింపదు కనుక ప్రత్యగాత్మదుఃఖమిచ్చుననేఁడు (శంకకవకాశములేదు)

శ్లో॥ సూత్రరక్ష మనుష్యాణాం మతిం విజ్ఞాయతే చన,
ముముక్షవో గురుం ప్రాప్య చోదయంత్యతి సంభ్రమాత్॥ 197

తా॥ సూత్రార్థము తెలిసినమనుష్యులయొక్క బుద్ధినిఁ దెలిసికొనికొం దఱు ముముక్షువులుగురువువద్దకువచ్చియతిత్వరలోఁబ్రశ్నించుచున్నారు

శ్లో॥ యద్బ్రహ్మవిద్యయా సర్వభావాప్తిం మన్వతేనరాః,
తద్బ్రహ్మ కిం విదిత్వాభూత్సర్వ మిత్యేతదీర్యతామ్॥ 198

తా॥ ఏబ్రహ్మవిద్యవలన, ననఁగాఁబ్రహ్మమును దెలిసినందున సర్వ ముప్రాప్తించునని తలంచుచున్నారో, యాబ్రహ్మము దేనిం తెలిసిసర్వమై నది? ఆసంగతి చెప్పవలెను. అని.

శ్లో॥ ఏవం ముముక్షుభిశ్చోద్యే కృతే కరుణయా గురుః
అనాయాసేన తచ్ఛోద్యం పరిహర్తుంవచోఽబ్రవీత్॥ 199

తా॥ ఇట్లు ముముక్షువు లాక్షేపము సేయగాఁ గరుణతో గురువు యా క్షేపమునకుఁ బరిహారముగా నీశ్రుతినివారికిఁ జెప్పెను. ("బ్రహ్మవా ఇద మగ్ర ఆసీత్" అనునది మొదలు "యఏవం వేదాహం బ్రహ్మాస్మీతి, సేదం సర్వంభవతి" యనువఱకు—శ్రుతి, బృహదారణ్యకము)

శ్లో॥ బ్రహ్మైవ బోధాత్ప్రాగ్జీవో భూత్వాత్మాన మవేత్స్వనః,
అహం బ్రహ్మేతి తద్బోధాత్సర్వాత్మక మభూత్తదా॥ 200

తా॥ బోధకుముందు బ్రహ్మజీవుఁడేయైయుండెను. తరువాతనాత్మనుఁ దెలిసెను. (ఎట్లనిన?] నేను బ్రహ్మమునని ఆబోధవలన సర్వాత్మకుఁడ వ్వాఁడైనాఁడు.

శ్లో॥ అవేత్స్వోపాధి రాత్మాయమాత్మానం నిరుపాధికం,
జ్ఞాతృజ్ఞానజ్ఞేయభేదాన్నదోషోఽత్ర మనాగపి॥ 201

తా॥ ఉపాధితోఁగూడినయాత్మ తానుయుపాధి లేనివాఁడనే యని తెలిసికొనెను. జ్ఞాత—తెలిసినవాఁడు. జ్ఞానము—తెలివి. జ్ఞేయము — తెలి యఁదగినది. భేదమువలన దోషమిచ్చుట రవ్వంతయులేదు. (త్రిపుటినివివ రించుచున్నాఁడు.)

శ్లో॥ అవివిక్తస్తు దేహాద్యైరాత్మా భవతి వేదితా,
వివిక్తాత్మా వేదితవ్యో ధీవృత్తిర్వేదనం భవేత్॥ 202

తా॥ దేహాదులతో విడివడనియాత్మ దెలిసికొనువాఁడగు చున్నా డు. దేహాదులకుఁ దూరమైనయాత్మ తెలియఁబడువాఁడు. బుద్ధియొక్క

వృత్తి తెలివియగుచున్నది.

శ్లో॥ అవిద్యారోపనివృత్త్యై తదాత్మాన మవేదితి,
ఆత్మాభిముఖధీవృత్తి రాత్మవేదన ముచ్యతే ॥ 203

తా॥ అవిద్యయొక్కయారోపమునుమాటుపఱచుటకా యాత్మనుఁదెలిసికొనెను. అట్టియాత్మాభిముఖమైనబుద్ధివృత్తియాత్మజ్ఞానమనంబడును.

శ్లో॥ ఆత్మానమేవ తదవేదిత్యుక్తావేవ కారతః
నిర్మాల్యవత్పరిత్యాజ్యం దేహాదీత్య వగమ్యతే॥ 204

తా॥ ఆత్మనే తెలిసికొనెననుచోటి (ఏవ—ఏ) ఏవకారము వలనఁదేహాదికము నిర్మాల్యమువలెఁ బరిహరించ వలెనను విషయము తెలియఁబడెను, అనఁగా నాత్మనే యనుటవలన నితరమువిడువ వలసినదని తా॥

* బ్రహ్మవా ఇదమగ్రఆసీత్ తదాత్మానమేవా వేదాఽహంబ్రహ్మాస్మీతి తస్మాత్తత్సర్వమభవత్తద్యో యో దేవానాం ప్రత్యబుధ్యత, సఏవతదభవదధర్షీణాం, తథామనుష్యాణాం తద్ధైతత్పశ్య న్నృషిర్వామదేవః। ప్రతిపేదేఽహం మనురభవం సూర్యశ్చేతి। తదిదమప్యేతర్హి య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి, సేదంసర్వంభవతి'' ఇది బృహదారణ్యకములోని ఋక్కు ఇట్టిమణులు వేనవేలందుగలవు. దశోపనిషత్తులలో నిదిప్రాధాన్యతవహించినట్టిది. అ. సు. శ.

శ్లో॥ త్యాజ్యమానే తు దేహాదావాత్మైవేకోఽవ శిష్యతే,
పరిత్యక్తు మశక్యత్వాదాత్మానం నిహ్నుతేఽత్రికః ॥ 205

తా॥ దేహాదులను విడిచిపెట్టినచో మిగిలినదొక్కయాత్మయే. విడువశక్యముగానందున నాత్మనెవరుమాత వేయగలరు,

శ్లో॥ అహంబ్రహ్మాస్మి నో జీవ ఇత్యవేద్బ్రహ్మరూపతాం,
శోధితస్యాహమర్థస్య యుజ్యతే బ్రహ్మరూపతా॥ 206

తా॥ నేనుబ్రహ్మమును; జీవుఁడనుగాను; అని బ్రహ్మరూపత్వమును తెలిసికొనెను. శోధింపఁబడిన యహంపదార్థమునకు బ్రహ్మరూపత్వము తగును.

శ్లో॥ బ్రహ్మతా నాత్మనోఽన్యత్రి నాత్మతా బ్రహ్మణోఽన్యతః
యద్యాథాత్మ్యప్రబోధాత్తుతయో రేష విపర్యయః॥ 207

తా॥ ఆత్మకానిది బ్రహ్మముకాదు. బ్రహ్మముకాని దాత్మకాదు. ? ని నిజము తెలియకపోవుట యేదో యదియే యారెంటివిపరీతము.

శ్లో॥ అబ్రహ్మనాత్మతాహేతౌ ప్రత్యగ్ధ్వాంతే నివర్తితే,
ఆత్మానమేవ బ్రహ్మేతి నిర్విఘ్నం ప్రతిపద్యతే॥ 20?

తా॥ బ్రహ్మముకాదు. ఆత్మకాదు. అనుదానికి హేతువైన ప్రత్యగ త్మనివర్తింపఁగానే నిర్విఘ్నముగా నాత్మనే బ్రహ్మమని తెలియుచ న్నాఁడు.

శ్లో॥ నివర్త్యభేదాద్భిన్నోఽర్థో బ్రహ్మాహంపద యోర్భవేత్,
అబ్రహ్మనాత్మతే వార్యే ఏకస్మిన్నేవ వస్తుని ॥ 20?

తా॥ బ్రహ్మపదఅహం పదముల (నిజముగాభేదము లేకపోయినను) కర్థభేద నివర్త్యభేదమువలననే కలిగినది. (నివర్త్యము—నివృత్తినిఁ బొఁ దఁదగిన వస్తువు. నివృత్తి—మరలుట) ఒక్కవస్తువునందుఁ బ్రహ్మముకా దనుభావము నివారింపఁదగియున్నది.

శ్లో॥ స్వానుభూత్యవసేయేఽస్మిన్ప్రతీచ్య బ్రహ్మతాం జనాః,
ఆరోప్యశాస్త్రగమ్యేఽస్మిన్న నాత్మత్వమకల్పయః ॥ 210

తా॥ స్వానుభవమే యంతముగాఁగల యీప్రత్యగాత్మయందు బ్ర హ్మముకాదను భావము నారోపించిశాస్త్రగమ్యమైన యీప్రత్యగాత్మ యందనాత్మత్వమును జనులు కల్పించిరి.

శ్లో॥ అనుభూత్యవసేయోఽహం బ్రహ్మ శాస్త్రసమర్పితం,
అస్మీతి బోధాదారోపద్వయమత్ర నివర్తతే॥ 211

తా॥ అనుభవమే యంతముగాఁగల (అహం) నేను శాస్త్రముచే తె చ్చియివ్వఁబడిన బ్రహ్మమునగుచున్నాను; అనుబోధవలన రెండారోప ములును యిందునివర్తించినవి.

శ్లో॥ అస్మీతి వర్తమానోక్తేర్విద్యాకాలైవ ముక్తతా,
సిద్ధాఽతోఽసా నసాధ్యాస్యా దగ్నిహోత్రాదికార్యవత్॥ 212

తా॥ బ్రహ్మమును అగుచున్నానని వర్తమానకాలమును జెప్పుట వలన జ్ఞానకాలమందే ముక్తిసిద్ధమయియే యున్నది. కనుక ముక్తియ

గ్ని హెూూతా)దికార్యములవలే సాధ్యముకానేరదు. [సిద్ధము-- అదివఱ కేయున్నది. సాధ్యము-అదివఱకులేకనిఁక మీఁదఁగాఁ బోవునది.]

శ్లో॥ తస్మాత్తత్సర్వ మభవదితి వాక్యేన వేదనాత్,
ఉచ్యతే సర్వభావాప్తిః సర్వజ్ఞత్వాపవాదతః ॥ 21

తా॥ ముక్తిసిద్ధమయియేయున్నందున "అది సర్వమునయ్యెను"అన వాక్యముచేతఁ దెలిసికొనుటవలన [అదివఱకులేనట్లు) సర్వజ్ఞత్వమునకు బాధకముగా సర్వభావప్రాప్తి చెప్పఁబడుచున్నది. (అనఁగా వాక్యము వలనఁ దెలిసినదనుచో నదివఱకుఁ దెలియనట్లే భావమువచ్చెను గదా యని యాక్షేపము.)

శ్లో॥ స్వతః సర్వాత్మకం బ్రహ్మ భాత్యసర్వమితి భ్రమాత్,
విద్యయా భ్రాంతిబాధేఽస్య సర్వత్వమవశిష్యతే॥ 21

తా॥ (సమాధానము) స్వయముగానే సర్వస్వరూపమగు బ్రహ్మము భ్రిమవలన సర్వముకానని భాసించుచున్నది. ఆభ్రాంతి విద్యచేత నశిం పగానే యీబ్రహ్మకు (అదివఱకున్న) సర్వభావము మిగిలిపోయినది (క్రొత్తగారాలేదు గనుక సిద్ధమేయని తా॥)

శ్లో॥ నన్వసౌసర్వభావాప్తి ర్న విద్యామాత్రతో భవేత్,
వినోత్తమత్వానుష్ఠానకాలదేవాద్యనుగ్రహమ్, 21

తా॥ఇది మొదలైదు శ్లోకములతోసర్వభావాప్తిని గుఱించిన యాక్షే పము ఓయీ! ఉత్తమత్వము, యనుష్ఠానము, కాలము, దేవాద్యనుగ్ర హము, యీ నాలుగింటి సహాయములేనిదే జ్ఞానమాత్రముచేత సర్వ భావాప్తి కలుగనేరదు అని.

శ్లో॥ విప్రస్య ఫలదో వేదో న శూద్రస్యాధమత్వతః,
దేవాదే రుత్తమస్యైవ తథా విద్యా ఫలప్రదా. 216

తా॥ వేదము బ్రాహ్మణగుణము గలవానికి ఫలించునుగాని, యధ ముఁడైన శూద్రగుణము గలవానికి ఫలించదుగదా! అట్లే యుత్తములైన దేవాది గుణముగలవారికే విద్య ఫలించును. జ్ఞానము కలుగును.

శ్లో॥ యాగజ్ఞానమనుష్ఠానాద్వినా న స్వర్గదం తథా,
బ్రహ్మజ్ఞానమనుష్ఠానాద్వినా సర్వాప్తిదం కథమ్. 217

తా॥ యజ్ఞములనుగూర్చి తెలిసికొన్నంత మాత్రమున ఫలములేదు. యజ్ఞము లాచరించిననే స్వర్గఫలము వచ్చును. (కదా!) బ్రహ్మజ్ఞానమును (అట్లే) యనుష్ఠానములేనిదే సర్వభావాప్తిని యెట్లుఇవ్వఁగలదు?

శ్లో॥ గర్భాధానమృతావేవనాన్యకాలే తథోత్తమే,
విద్యా కృతయుగే సర్వభావం యచ్ఛతి నాన్యదా. 218

తా॥ ఋతుకాలమునందే గర్భాధానము కలుగును. (అనఁగాఁ గర్భము నిలుచునని భావము) కాని, యెంత యుత్తమ ముహూర్తమయ్యును ఋతువులేని కాలమందు గర్భము ధరింపదు. అట్లే విద్య కృతయుగమందు సర్వభావము నిచ్చునుగాని, యితర యుగములలో సర్వభావము నీయదు. (నాలుగు యుగములందును నాలుగు యుగములు కలవు. అనఁగా బ్రతియుగమునందును నాలుగు యుగధర్మములు నడచునని యర్థము. కృతయుగ ధర్మముకలవాఁడే కృతార్థుఁడగును).

శ్లో॥ రాజ్ఞా కృషిఫలం యద్వత్కరార్థం ప్రతిబధ్యతే,
సర్వభావ స్తథా దేవైర్యాగభుగ్భిర్ని వార్యతే॥ 219

తా॥ *వ్యవసాయము చేసినవానిపంటఁ దనపన్నుకొఱకు రాజేవిధముగ నాటంకపెట్టునో, యట్లుయజ్ఞము ననుభవించెడు దేవతలు సర్వభావమును యాటంకపఱచెదరు.

*సర్వభావము -సర్వజీవులను ప్రేమించుట "శునిచైవ శ్వపాకేచ పండితాస్సమదర్శినః" యను గీతావాక్యము లక్ష్యము.

శ్లో॥ తస్మాదనుత్తమే జన్మన్యననుష్ఠాయినః కలౌ
యుగే దేవాద్యృణవతో నవిద్యాసర్వభావదా ॥ 220

తా॥ కనుకనుత్తమ జన్మకానపుఁడనుష్ఠానము లేనివానికిని, కలియుగమునందును. (కలియుగ గుణములుగలవాని యందును) దేవాదుల ఋణముఁ దీర్పనివారికిని, విద్యసర్వభావము నీయదు.

శ్లో॥ ఇతి చోదయితుం యత్రి చత్వారశ్చోద్యహేతవః,
తదోయ ఇత్యాది వాక్యైశ్చతుర్భిస్తాన్నిరస్యతి॥ 221

తా॥ ఇవ్విధమున యాక్షేపించుటకై యెచటనాలుగు పూర్వపక్షహేతువులు కలవోవాటిని "తదోయః" యిత్యాదినాలుగు వాక్యముల

తో నిరసించుచున్నాఁడు ("యోయోదేవానాం ప్రత్యబుధ్యత" యను మొదలగు నాలుగువాక్యము లుపనిషత్తులోఁ జూడుఁడు.]

శ్లో॥ న తావదుత్తమం జన్మ సర్వభావప్రయోజకం,
ఉత్తమస్యాఽపి దేవాదేః సర్వత్వం బ్రహ్మబోధతః॥ 222

తా॥ ఉత్తమజన్మ సర్వభావమును కలుగఁజేయునది యెంతమాత్రము కానేరదు. ఎట్లనిన—ఉత్తమ జన్మగలదేవతలకుఁగూడ బ్రహ్మజ్ఞానము వలననే సర్వభావము ప్రాప్తించును.

శ్లో॥ యో దేవానా మృషీణాంవా మధ్యే బ్రహ్మ వ్యబుధ్యత,
అసావసావేవ సర్వమభూన్నాన్యస్తు కశ్చన ॥ 223

తా॥ దేవతలలోఁగాని, ఋషులలోఁగాని, యెవరెవరు బ్రహ్మమును దెలిసికొనిరో, వారువారే సర్వభావమును పొందినారు. బ్రహ్మమునుదెలిసికొనలేనివారు సర్వభావమును బొందలేరు.

శ్లో॥ మనుష్యాణాంతథా మధ్యే బ్రహ్మవిత్సర్వ భావభాక్,
విద్యావిద్యే ఏవ తస్మాత్సర్వత్వాల్పత్వ కారణే॥ 224

తా॥ మనుష్యులయందును బ్రహ్మవేత్తయే సర్వభావమును బొందుగాఁడు కనుక సర్వభావము గలిగించునది విద్య. అల్పభావము కలిగించుది యవిద్యయగుచున్నది. (కాని, యుత్తమజన్మాదులు కానేరవనితా॥

శ్లో॥ బ్రహ్మవా ఇదమగ్రేభూదితి విద్యాధికారితా,
శ్రూయతే బ్రహ్మణో బ్రహ్మసర్వజాతిషు తత్సమమ్। 225

తా॥ ఈ జగత్తుపూర్వము బ్రహ్మముగనే యుండెను, ఇత్యాదిగానునిషత్తులో విద్యాధికారము బ్రహ్మవలననే చెప్పఁబడినది. బ్రహ్మముర్వజాతులందును సమానమే (బ్రాహ్మణులండే కాదని తా॥)

శ్లో॥ నపశ్వాదేః సర్వభావప్రసంగో బోధవర్జనాత్.
శూద్రజాతిశ్చవిదురః సతిబోధే విముచ్యతే॥ 226

తా। బోధలేనందువలనఁ బశ్వాదిజంతువులకు సర్వభావము కలుగకలుగదు. శూద్రజాతి వాఁడైన విదురుఁడు బోధకలిగి నందున ముక్తిం బెను.

శ్లో॥ యాగవిద్యేవాత్మవిద్యా నానుష్ఠాన మపేక్షతే,

ఫలదాన ఇతి జ్ఞేయం వామదేవ నిదర్శనమ్ ॥ 227

తా॥ యజ్ఞవిద్యవలె నాత్మవిద్య ఫలించుటకు యనుష్ఠానాపేక్ష లేదు. వామదేవమహర్షియే యందుకు నిదర్శనము. (అనఁగా యాగవిద్య తెలిసినంతమాత్రమున దానిఫలమైన స్వర్గములభింపదు. యాగముచేసిననే ఫలించును. బ్రహ్మవిద్య తెలిసిననేచాలును. దానిఫలమైన సర్వభావప్రాప్తి కలుగుననియు, యజ్ఞాదిక్రతువులవలె నీ బ్రహ్మవిద్యయందు శ్రమలేదని తా॥ (శ్రవణాదిత్రయము చాలును)

శ్లో॥ బ్రహ్మాత్మత్వం వామదేవః పశ్యన్మన్వాది రూపతాం,
ప్రతిపేదేహ్యనుష్ఠానావసరస్తత్ర కో వద॥ 228

తా॥ వామదేవుఁడు బ్రహ్మాత్మభావమును చూచి, చూచుటతోఁడనే మన్వాదిరూపభావమును బొందినాఁడు. ("అహంమను రభవం" ఇత్యాది శ్రుతివాక్యములఁజూడుడు.] అనుష్ఠానముయొక్క యవసరము బ్రహ్మవిద్యకుఁ జెప్పుమా?

శ్లో॥ న చిత్తో వామదేవే వా మనౌ వాఽన్యేషు వా భిదా,
తేన మన్వాది చిద్వామదేవేన ప్రత్యపద్యత ॥ 229

తా॥ వామదేవునందుగాని, మనువునందుగాని, యితరులయందుఁగాని చిత్తుకుభేదములేదు. అందుచేత వామదేవుఁడు మన్వాదుల చిత్తునుఁ బొందినాఁడు.

శ్లో॥ యత్తుపుణ్యాయుగే సర్వభావో నతుకలావితి,
తదసద్బోధసాధ్యస్య పుణ్యాకాలానపేక్షణాత్ ॥ 230

తా॥ పుణ్యాయుగమందే కాని, కలియుగమందు సర్వభావము కలుగదనుమాట తప్పు. ఎట్లనిన:— బోధవలనఁగలుగు సర్వభావమునకుఁ బుణ్యకాలాపేక్ష లేదుకనుక.(బోధాపేక్షయే కాని యితరాపేక్ష లేదని తా॥

శ్లో॥ న సూర్యగ్రహణాపేక్షో బోధాన్నిద్రావిషయః క్వచిత్,
తథా స సర్వభావోఽయం కాలభేద మపేక్షతే ॥ 231

తా॥ మేల్కొని యున్నందువలనఁ గలిగిన సిద్ధాభాగము సూర్యగ్రహణాపేక్షకలది యన్నట్టును గలదు. (సంగ్రగ్రహణా... పేక్షయే ని

దా) భంగమునకుఁగలదు. సూర్యగ్రహణమునకు రాత్రిమేల్కొనవలసిన యవసరము లేదు.) అట్లే సర్వభావమనునది కాలభేదమును గోరదు. (ఏ కాలమందైనఁ గలుగునని తా॥)

శ్లో॥ య ఏతర్హ్యపి వేదాహం బ్రహ్మాస్మీతి తథైవ సః
ఇదం సర్వం భవత్యేవ యదిదం జగదీక్ష్యతే ॥ 232

తా॥ ఎవఁడీకాలమందుఁగూడ "నేను బ్రహ్మమునగు చున్నాన"ని తెలియునో యపుఁడేవాఁడు, యీజగత్తిపుడు మనకుఁగనఁబడుచున్నదో యీజగత్తుసర్వము తానగుచున్నాఁడు.

శ్లో॥ అవిచారితరమ్యస్య నామరూపాత్మకస్య యత్,
జగతో వాస్తవం రూపం సతత్త్వం బ్రహ్మ తద్భవేత్॥ 233

తా॥ విచారణము లేనంతవఱకును రమ్యముగానుండిన నామరూపాత్మకమైనజగత్తుయొక్కరూపమేదియో,యదియేతత్వములన్నిఁటితోఁగూడిన బ్రహ్మమగుచున్నది. (నామరూపములు వాస్తవములుకావని తా॥)

శ్లో॥ నరాణామల్ప ధర్మత్వాత్సర్వభావం దివౌకసః,
వారయంతి హవిర్భోక్తుం తైర్దత్త మితిచేన్నతత్ ॥ 234

తా॥ నరులల్పధర్మము కలవారగుట వలన వారిచ్చిన హవిస్సులను దాము తినుటకు [అనఁగానరులచేత యాగములు సేయించుటకని తా॥) సర్వభావమును దేవతలువారింతురందు వేమో! అదికాదు.

శ్లో॥ తస్య జ్ఞాతాత్మతత్త్వస్య ప్రధ్వస్తతమసో యతేః
ఇంద్రాదయోఽపి నైవాలం సర్వభావాప్తివారణే ॥ 235

తా॥ అజ్ఞానమునశించి యాత్మతత్వ మెఱింగినయతికి సర్వభావమును హరించుటకు నింద్రాదులును సమర్థులుకాలేరు.

శ్లో॥ యద్యపీశా నృణాం దేవాస్తథాఽపి బ్రహ్మవేదినః,
అనీశాః ప్రత్యుతైతేషామాత్మా భవతి తత్త్వవిత్॥ 236

తా॥ నిజముగా నరులకు దేవతలధికారులుకావచ్చును. అయినను బ్రహ్మవేత్తకు నధికారులుకారు— తత్వవేత్త యీదేవతల కాత్మయగుచున్నాఁడు.

శ్లో॥ ఇత్థమాదేయవిద్యాయాః సూత్రవృత్తీ ఉదాహృతే,

హేయాఽవిద్యా స్వకార్యేణ యుక్తా సూత్రయతి శ్రుతిః 23

తా॥ ఈ విధముగా గ్రహింపఁదగిన విద్యకుసూత్రము, దానివ్యాఖ్యానముకూడఁ జెప్పఁబడినవి. దానికార్యముతోఁగూడ విడువఁదగిన యవిద్యను శ్రుతిసూత్రించుచున్నది. (ముందువిధమున)

శ్లో॥ స్వస్మాదన్యాం దేవతాం య ఉపాస్తే స్వం న వేదసః,
ఇతి సూత్రమవిద్యాయాః సకార్యాయాః శ్రుతీరితమ్॥ 23

తా॥ తనకంటె నితరమైన దేవతను యెవఁడుపాసించునో వాఁడు, తన్ను తెలియలేఁడు, అని కార్యముతోఁగూడిన యవిద్యకు సూత్రమును శ్రుతిచెప్పుచున్నది.

శ్లో॥ అచింత్యశక్తిశ్చిన్నిష్ఠా స్వాశ్రియం మోహయేత్క్వచిత్,
అవిద్యా సాఽబోధనాత్సాఽజ్జీవత్వ భ్రాంతికారిణీ ॥ 23

తా॥ చిదాత్మయందున్న యచింత్యశక్తి తనకాధారమైనదానినొకొక్కచోట మోహింపఁజేయును. బోధలేనందువలననే యది యవిద్యయగుచున్నది. అదితానుజీవుఁడనను భ్రాంతిని గలిగించుచున్నది.

శ్లో॥ నాశ్రయం మోహయేద్యాఽసా పీశ్వరత్వస్య కల్పికా,
వస్తుత్వభ్రాంతిరేవాస్యాం హేయా సా త్వవతిష్ఠతే॥ 24

తా॥ తానున్నస్థలమును యేదిమోహింపఁజేయునో, యాచోటుయీశ్వరుఁడని కల్పింపఁబడు చున్నది. దీనియందు వస్తుత్వభ్రాంతియే విడువఁదగినది. కాని యదిమాత్రము నిలిచియేయుండును. [మాయనునిరసించుకొనుటయే మనపనికాని యదిమాత్రము నశింపదు.]

శ్లో॥ సృష్టిప్రకరణే తత్ర మాయాకారః పురోదితః,
అవ్యాకృతగిరా తస్య కార్యం వ్యాకృతమీరితమ్ ॥ 241

తా॥ సృష్టిప్రకరణములో మాయయొక్క యాకారము పూర్వము చెప్పఁబడెను. అవ్యాకృతమనునదియేమాయ దానికార్యమువ్యాకృతమే.

శ్లో॥ కర్మప్రకరణే త్వస్మిన్నవిద్యాకార ఈర్యతే,
స్వస్మాద్భిన్నా దేవతేతి ధీరవిద్యా విజృంభితా॥ 242

తా॥ ఈ కర్మవంతుల ప్రకరణమం దవిద్యయొక్క యాకారము చె

ప్పఁబడినది. దేవత తనకంటె వేఱనుబుద్ధి యవిద్యవలనఁ గలిగినదియే.

శ్లో॥ స్వస్య తత్త్వమవిజ్ఞాయ యాగదానాది కర్మభిః,
స్వతో౽న్యా దేవతాః పాతి హ్యనడ్వాన్వణిజో యథా॥ 243

తా॥ తన తత్వము నెఱుంగక యాగము మొదలగు కర్మలచేతఁ దన కు భిన్నమైన దేవతలను, యెద్దు (బరువుమోసి) వర్తకులను బోషించున ట్లు పురుషుండు పోషించును.

శ్లో॥ అపి భూరిపశోః పుంస ఏకస్మిన్నపి తస్కరైః,
హ్రియమాణే పశౌ దుఃఖం కిము సర్వాపహారతః॥ 244

తా॥ అనేక పశువులున్న పురుషునకుఁగూడ నొక్క పశువును దొం గలెత్తుకొనిపోయినను దుఃఖమువచ్చును. అన్ని పశువులను దొంగిలించి నపుడింక చెప్పనేల?

శ్లో॥ సర్వస్వతుల్యే నృపశౌ బ్రహ్మధీపరిమోషిణా,
హ్రియమాణే మహద్దుఃఖం సర్వేషాం చ దివౌకసామ్॥ 245

తా॥ బ్రహ్మజ్ఞానమనెడుదొంగ, తమ సంపూర్ణధనముగానున్న నర పశువును దొంగిలింపఁగాఁ దేవతలందఱకుఁ గొప్పదుఃఖము కలుగును.

శ్లో॥ తస్మాదేషాం న ప్రియం తద్యన్మనుష్యా విజానతే
బ్రహ్మాత్మత్వమతో దేవాః ప్రతిబధ్నంతి వేదనమ్॥ 346

తా॥ కనుక బ్రహ్మతత్వమును మనుష్యులు తెలియుదురను విషయ ము దేవతలకు యిష్టముకానేరదు. అందువలనఁ దేవతలు బ్రహ్మబోధ ను ప్రతిబంధింతురు.

శ్లో॥ స్పష్టీకృతం పారతంత్ర్యం పశుదృష్టాంతతో నృణాం,
వర్ణాశ్రమాది తద్ధర్మ సృష్టిః కర్మార్థమీరితా॥ 247

తా॥ పశుదృష్టాంతమువలన నరులకుఁ బారతంత్ర్యము — ఇతరులవశ మందుండుట స్పష్టపరుపఁబడెను. వర్ణాశ్రమములు, వాటిధర్మములు— వీటిసృష్టి, కర్మలకొఱకుఁజెప్పఁబడెను.

శ్లో॥ నన్వేవం తస్య ముక్తిశ్చ స్యాద్దేవాత్మధియం వినా,
అజ్ఞానకర్మణోః శ్రుత్యా సాదరేణోప వర్ణనాత్॥ 248

తా॥ (ఆక్షేపము] ఓయీ! ఆత్మజ్ఞానము వినాగానరునకు ముక్తికూడఁగలుగదు. అజ్ఞానముయొక్కయుఁ గర్మయొక్కయు వర్ణనము శ్రుతియందాదరముతో వర్ణించినందున, (అనివెనుక కన్వయము)

శ్లో॥ నైవమాత్మా కిమజ్ఞాతో ముక్తిదః కర్మవామహత్,
ఆమ్నాయకృషివన్నాయ మజ్ఞాతాత్మా ఫలప్రదః॥ 249

తా॥ అదితప్పు అజ్ఞాతమైనయాత్మ ముక్తినిచ్చునందువా? కర్మయిచ్చునందువా? వేదముల కృషివలె నజ్ఞాతాత్మ ఫలమునీయదు.

శ్లో॥ అనధీతో యథా వేదో నార్థజ్ఞానేన పాలయేత్,
అకృతావా కృషిః పాతి నాకర్తారం ఫలార్థినమ్' 250

తా॥ వేదమును చదువకఁగేవల మర్థజ్ఞానమువలనఁ గర్మలు ఫలింపవు ఎట్లనిన — ఫలమునుగోరిన కర్తను వ్యవసాయము చేయకుండెనేని భూమిఫలింపనిరీతిగ.

శ్లో॥ తథా స్వాత్మాప్యభిజ్ఞాతో ముముక్షుం మోక్షదానతః,
నపాలయత్యతో ముక్తిరజ్ఞస్య నహి కస్యచిత్॥ 251

తా॥ అట్లే యాత్మకూడఁ దెలియఁబడనిదై ముక్తినిఁగోరిన వానికి మోక్షమునిచ్చి పాలింపదు. కనుక జ్ఞానశూన్యున కెవ్వనికిఁగాని ముక్తి గొరుకదు.

శ్లో॥ స్వాత్మాఖ్యలోకమజ్ఞాత్వా యో దేహాఖ్యః స్వలోకతః,
ప్రేత్యాసౌ పునరప్యన్యాందేహాలోకం వ్రజేద్ధ్రువమ్॥ 252

తా॥ ఎవఁడు స్వాత్మయనెడు లోకము నెఱుఁగక దేహమనెడు తనలోకమునుండి విడిచిపోవునో (మరణించునో) వాఁడుమరల నితరదేహాదులోకమును దప్పకపొందును.

శ్లో॥ అనాత్మవిన్మహత్పుణ్యామశ్వమేధాదికం యది,
కుర్యాన్నిత్యఫలాయైత దథాప్యంతే వినశ్యతి॥ 253

తా॥ ఆత్మజ్ఞానములేనివాఁడశ్వమేధాది గొప్పపుణ్యమును చేసెనేని నిత్యఫలము కలుగును. కాని, యది ప్రళయ కాలమందు నశించును. (నిమనఁగానిచట స్పష్టాంతమువఱకునని తా॥ అంతే— స్పష్ట్యాంతే]

శ్లో॥ కృతస్యహి క్షయోఽవశ్యం కోష్ఠాగారాది వద్భవేత్,

న మోక్షాయాదర స్తస్మాచ్ఛ్రుతావజ్ఞాన కర్మణోః॥ 254

తా॥ కట్టిన గృహాదికములు నశించునట్లు చేసినవస్తువులు తప్పక నశించును. కనుకనజ్ఞానమునకుఁ గర్మకును మోక్షము నిచ్చునవనియాదరము చూపఁదగదు. (మోక్షమివ్వవని తా)

శ్లో॥ కింతు జీవన్ముక్తికాలే బోధహేయం వివేచితం,
ముక్తిస్తు విద్యా సూత్రేణ సూచితా స్యాద్విచారతః॥ 255

తా॥ ఇంతవఱకుఁ జీవన్ముక్తికాలమందుఁ బోధచేతవదలిపెట్ట వలసినదేదియో యదిస్పష్ట పఱచఁబడినది. ఇఁకముక్తి విద్యాసూత్రముతో విచారించి చెప్పఁబడును.

శ్లో॥ ఆత్మానమేవ నిర్ద్వైతం స్వప్రభం ప్రవిచారయేత్,
విచారయతి యస్తస్య ఫలం న క్షీయతే క్వచిత్ ॥ 256

తా॥ అద్వితీయమైన యాత్మనే స్వప్రకాశమైన దానినే బాగుగవిచాంచవలెను. ఎవఁడు దానిని విచారించునో వానిఫలమెచ్చటనునశింపదు

శ్లో॥ కామీ కామయతే యద్యత్సుఖం స్వర్గాదిజం పుమాన్
అస్మాదేవాత్మనస్తత్తత్సృజతే కర్మ పూజితాత్॥ 257

తా॥ కోరికఁగల పురుషుఁడు స్వర్గాదులవలనఁ గలిగినయే యేసుఖమును గోరుచున్నాఁడో, యాయాఫలమును బూజింపఁబడిన యాత్మవలనే కర్మసృజించుచున్నది.

శ్లో॥ అవినాశో౽ఖిలానందహేతుత్వం చేత్యదో ద్వయం,
న కర్మణాం ఫలే యుక్తం యుక్తం విద్యాఫలే తు తత్॥ 258

తా॥ నాశములేకపోవుట, యానందమునకుఁ గారణమగుట యీరెండు కర్మయొక్క ఫలములనుటతగదు. అవి విద్యయొక్క ఫలములనుట యుక్తము.

శ్లో॥ సిద్ధస్య వ్యంజకా విద్యావ్యక్తాత్మా ఫలముచ్యతే,
న హ్యాత్మనో వినాశో౽స్తి నిత్యం విద్యాఫలం తతః॥ 259

తా॥ విద్యసిద్ధమైన వస్తువును గనఁబఱచును. విద్యవలనఁ గనఁబడిన యాత్మ యావిద్యకుఫలమనఁబడుచున్నది. ఆత్మకు వినాశములేదు. కనువిద్యాఫలము నిత్యమగును,

శ్లో॥ సార్వభౌమాదికాః ప్రోక్తా ఉత్తరోత్తర వృద్ధితః,
హిరణ్యగర్భపర్యంతా ఆనందా ఆత్మబిందవః ॥ 260

తా॥ చక్రవర్తిత్వము మొదలుహిరణ్య గర్భత్వమువఱకు నుత్తరోత్తరాభి వృద్ధికల యానందములాత్మలోని చిన్నభాగములు.

శ్లో॥ బ్రహ్మానందస్య భూతాని మాత్రాం యాంతీ త్యుదీరణాత్,
తత్తత్కర్మానుసారేణ బ్రహ్మానందః స్ఫురేన్నృణామ్॥ 261

తా॥ ప్రాణులు బ్రహ్మానందముయొక్క యంశను బొందుచున్నవని జెప్పుటవలన నాయాకర్మాను సారముగా నరులకు బ్రహ్మానందము స్ఫురించెను,

శ్లో॥ తత్తద్విషయకామేన చిత్తేఽస్మిన్వ్యాకులీ కృతే,
ఆనందఆత్మభూతోఽపి స తిరోధీయతే నృణామ్॥ 262

తా॥ ఆయావిషయములను గోరినందున మనస్సుచీకాకు పడినదై యుండఁగానాత్మ యానందరూపమయ్యును యది నరులకు మఱుఁగవడియే యుండును.

శ్లో॥ పుణ్యేన విషయే లబ్ధే చిత్తే స్వాస్థ్య ముపాగతే,
ఆత్మానందః స్ఫురేత్తావద్యావన్న వ్యాకులాంతరమ్॥ 263

తా॥ కోరిన విషయముపుణ్యముచేత లభించఁగా మనస్సు స్వస్థతను బొందియుండఁగా నెంతలో మనస్సువ్యాకులత నొందదో, యపుడాత్మానందము స్ఫురించును.

శ్లో॥ ఏవం చ విషయానందా బ్రహ్మానందస్య బిందవః,
సర్వానంద నిధిర్విద్యాఫలమిత్యేత దీరితమ్ ॥ 264

తా॥ ఇట్లు విషయానందములు బ్రహ్మానందము యొక్కయంశములు సర్వానందములకు నిధి విద్యాఫలమని చెప్పఁబడెను.

శ్లో॥ ఆనందబింద్వ భివ్యక్తి హేతుకర్మ ప్రసిద్ధయే,
బ్రహ్మక్షత్రాది వర్ణానాం సృష్టిర్యత్నేన వర్ణితా॥ 265

తా॥ ఆనందబిందువులఁ బయలుపఱచు హేతువైన కర్మను ప్రకటించుటకై బ్రహ్మక్షత్రియాది వర్ణముల సృష్టి, యత్నపూర్వకముగా వర్ణింపఁబడినది.

శ్లో॥ వర్ణాశ్రమాభిమానీ సన్నతత్త్వజ్ఞః పరాఙ్మతిః,
దేవాదీనామాశ్రయః స్యాత్సర్వేషామాపి పీలికమ్॥ 266

తా॥ వర్ణాశ్రమములందభిమానముఁ గలిగినవాఁడగుచుఁ బాహ్యదృష్టికలవాఁడు, తత్త్వము నెఱుంగనివాఁడు, దేవతలుమొదలు చీమలవఱకుఁగల యన్నిప్రాణులకు తానాధారమగును.

శ్లో॥ దేవానాం యాగహోమాభ్యామృషీణాం వేదపాఠతః
పితౄణాం శ్రాద్ధతో నౄణాం వస్త్రాన్న గృహదానతః॥ 267

తా॥ యాగముచేత, హోమముచేతఁ దేవతలకును, వేదపాఠముచేత ఋషులకును, శ్రాద్ధమువలనఁ బితృదేవతలకును, వస్త్ర, యన్న గృహదానములచేత నితరనరులకు (నాధారము)

శ్లో॥ పశూనాం తృణనీరాభ్యా ముచ్ఛిష్ట కణధాన్యతః,
శ్వాఖుటిట్టిభ ముఖ్యానామేవం సర్వాశ్రయో గృహీ॥ 268

తా॥ పశువులకుఁగడ్డి, నీరుతోను, యెంగిలిమెతుకుల (అన్నము) తో కుక్క నెలుకలకును, ధాన్యముతోఁబిచ్చుకలు మొదలైనవానికిని, గృహస్థుడిట్లాధారమయి యున్నాఁడు.

శ్లో॥ కర్మణా నార్జితో యస్మాన్న కశ్చిదుప కారకృత్,
గృహీ దేవాదిభిస్తస్మాదర్జితోఽభూత్స్వ కర్మభిః॥ 269

తా॥ ఎందువలన, కర్మచేత నార్జింపఁబడడో, నేమియు నుపకారము చేయఁడో, గృహస్థునందువలనఁ దేవాదులచేతఁ దమపనులతో నార్జింపఁ బడెను.

శ్లో॥ స్వస్వకర్మార్జితత్వేన దేవాద్యాః స్వస్వదేహవత్,
అవినాశం సదేచ్ఛంతి గృహిణః స్వోపకారిణః॥ 270

తా॥ తమతమ కర్మలకై [నరుని] యార్జించుటచేతఁ దేవాదులుతమ తమ దేహములకువలెనే తమకుపకారముఁజేసిన గృహస్థునకు నాశము లేకుండుటకెల్లప్పుడు కోరుచుందురు.

శ్లో॥ తత్వంబుద్ధ్వానుఽస్థానం నాశోఽయం గృహిణో మహాన్,
ఏష దేవాదిభిః సర్వైర్న హి శక్యశ్చికిత్సితుమ్॥ 271

తా॥ తత్వమును దెలిసి యనుష్ఠానము చేయకుండుటయే గృహస్థుకు నకుంగొప్పనాశము. ఇది దేవాదులందఱిచేతను మానుపశక్యము గానిది.

శ్లో॥ కర్మణామననుష్ఠానం మృతిరోగాదినా తు యత్,
నాసావాత్యంతికో నాశో యస్మాత్పశ్చాత్కరిష్యతి ॥ 272

తా॥ మరణము, రోగములు మొదలగువాటిచేతఁ గర్మల నాచరింపకుండుట యేదికలదో యది యత్యంతనాశముకాదు. ఎట్లనిన—దరువాత చేయునుగాన:—

శ్లో॥ మాభూత్సర్వస్వహానిర్నో బ్రహ్మ[illegible]ధ్యాత్మవిద్యయా,
ఇతి దేవాదయో విద్యాం ప్రతిబధ్నంతి యత్నతః॥ 273

తా॥ అధ్యాత్మవిద్యయైన బ్రహ్మజ్ఞానముచేత మాకు సర్వధననాశము కాకుండుఁగాక యని దేవాదులు ప్రయత్నపూర్వకముగా విద్యను యాటంక పెట్టుచుందురు.

శ్లో॥ నన్వనర్థకరే కేన గృహీత్వాయం ప్రవ[illegible],
* పారతంత్ర్యేఽమృతేనైవ ధీమాన్సత్ప్రవర్తతే॥ 273

తా॥ అనర్థమును గలిగించు నీపరతంత్రత్వము నెందుచేతఁబట్టుకొనబడి ప్రవేశపెట్టఁబడెనో? ఈపారతంత్ర్య మమృతమువలె (పట్టువడినట్లు) నిందుఁ బ్రవర్తించుచున్నాఁడు.

* పారతంత్ర్యము - సేవకావృత్తి [illegible]ము. అమృతము—ప్రాణమును పోషించుయన్నము లేక [illegible] (తినుట) మానవుఁడు దేవతయను యజమానికిఁ గింకరునివలెను, [illegible]వలెను, లేదా నౌకరివలెనున్నవాఁడు. ఎందుచేత? అను ప్రశ్న[illegible]. మానవుడు మూర్ఖుఁడగుటచేత సీతనికిఁ [illegible]ము. [illegible]ను వారల కధికారమును, ధనమవసరము కాప్రుఁ [illegible] వులను బానిసజాతివారికి యమృత[illegible]మిచ్చి యజ్ఞయాగాది క్రతువుల రూపమున [illegible] చున్నారు. [illegible]స్వాతంత్ర్యము [illegible]. స్వతంత్రమిచ్చిన, తన యధికారమున[illegible]

ానిభయము. దధీచిగాఁగలవారి దివ్యచారిత్రముల నరసినరహస్యము ం తెలియఁగలవు, దధీచి వెన్నెముకలేనిచో నింద్రుండు రాక్షసులను ంహరింపలేక పోయెనా? — ఇదియే రహస్యము బ్రహ్మజ్ఞానముఁగల ానవుఁడు దేవతల యధికారమును లెక్కసేయఁడు అహంబ్రహ్మాస్మిఽ కనువాఁడెందులకు సురలను పూజింపవలయును? దేవతలను పూజించు ాఁడు శ్వపచునితో సమానుఁడని గొందఱి యభిప్రాయము. అ. సు. శ.

శ్లో॥ దేవాదిపారతంత్ర్యంతు గృహిణా మధికారిణాం,
మిథ్యా ధీమాత్ర హేతుత్వాన్నాప్య విద్యా ప్రవర్తికా॥ 275

తా॥ కర్మాధికారులైన గృహస్థులకుఁ దేవాదులువశమగుట మిథ్యాబుద్ధి మాత్రమువలనఁ గలిగినది అవిద్యకూడ వారినట్లు ప్రవర్తిం లేదు.

శ్లో॥ తర్హి ప్రవర్తకం బ్రూమః కామఏవ ప్రవర్తకః,
కామఏష క్రోధఏష ఇత్యాది స్మృతివాక్యతః ॥ 276

తా॥ అవిద్య ప్రవర్తకముకాదనిన, మఱెయ్యది ప్రవర్తక మగునన? ిపుడు ప్రవర్తకమును చెప్పెదము. కామమే ప్రవర్తకము—నడిపించు ది "కామఏషక్రోధఏష" యిత్యాది గీతావచనము వలన—

శ్లో॥ అకామతః క్రియా కాచిద్దృశ్యతే నేహ కస్యచిత్,
యద్యద్ధి కురుతే జంతు స్తత్తత్కామస్య చేష్టితమ్॥ 277

తా॥ ఈలోకములోఁ గోరికలేనివాని కెవనికిని యొకపని నాచరించు ి జరుగలేదు. దేనిదేనిని ప్రాణిచేయు చున్నదో యది యంతయుఁ గా ంము యొక్కపనియే.

శ్లో॥ తస్మాత్కామయతే పూర్వం బ్రహ్మచారీ చతుష్టయం,
జాయా మే స్యా దథాపత్యమథ విత్తమథ క్రియా ॥ 278

తా॥ కనుకఁ బూర్వమందు బ్రహ్మచారి నాలుగు కోరుచున్నాఁడు. ఎట్లనిన) భార్యనాకుఁగావలెను. పిమ్మటసంతానము, తరువాత ధనము ినంతరము కర్మ. (కోరును)

శ్లో॥ ఏతావానేవ సంసారే కామో నాతోఽధికః క్వచిత్॥
లోకాంతరం కర్మఫలం కర్మోక్త్యై వేరితం భవేత్. 279

తా॥ సంసారమునందింత మాత్రమేకోరిక. అధికమింతకంటె మెచ్చ టనులేదు. కర్మఫలము, యితరలోకమను నది కర్మను సూచించువాక్య ముచేత నయ్యెను.

శ్లో॥ అసంభవే తు జాయాదేర్మనో వాగాదిషు క్రిషూత్,
ఆత్మజాయాది సంకల్ప్య ధ్యాయేజ్జాయాది సిద్ధయే ॥ 280

తా॥ భార్యాది నాలుగుకోరికలు సంభవించి నపుఁడా భార్యాదులు తనకు సిద్ధించుటకు మనోవాగాదులందుఁ దనభార్యాదులను సంకల్పించి ధ్యానము చేయవలెను.

శ్లో॥ ఏవం కామప్రేరితః సన్ యాతి కర్మాధికారితాం,
అవరుద్ధంతి గృహిణం దేవాద్యా అధికారిణమ్. 281

తా॥ ఇట్లు కామముతోఁ బ్రేరేపింపఁబడుచుఁ గర్మకధికారియగు చున్నాడు. అట్టి యధికారియైన గృహస్థుని దేవాదులాటంక పెట్టుదురు.

శ్లో॥ ఇత్యవిద్యాసూత్రయుక్తోఽనర్థో యత్నేన విస్తృతః,
అయం నివర్త్యో విదుషా జీవతేతి శ్రుతేర్మతిః. 282

తా॥ ఇట్లు విద్యాసూత్రముతోఁగూడిన నర్థము యత్నపూర్వక ముగా విస్తరింపఁ బడినది. బ్రతికియున్న విద్వాంసునిచేత నీయనర్థము నివర్తింపఁ దగియున్నదని శ్రుతి తాత్పర్యము,

శ్లో॥ కర్మోపాస్తి ఫలం కణ్వః ప్రాహాత్మబ్రాహ్మణే తథా,
అవ్యాకృతం వ్యాకృతం చ విద్యావిద్యే హ్యతిస్ఫుటమ్. 283

తా॥ తన బ్రాహ్మణమందుఁ గణ్వుఁడు కర్మోపాసన ఫలమునట్లు చెప్పుచున్నాడు. అవ్యాకృతము, వ్యాకృతము, విద్యయు, నవిద్యయు, నతిస్పష్టముగాఁ జెప్పఁబడెను.

శ్లో॥ అథాధ్యాయే చతుర్థేచ కణ్వః పంచమ షష్ఠయోః,
ఉపాఖ్యానాని బహుధా వక్ష్యత్యాత్మావ బుద్ధయే. 284

తా॥ తరువాత నాలుగవ యధ్యాయమందు, నైదు, యాఱవ యధ్యాయములందును గణ్వుఁడు యుపాఖ్యానము లనేకములు చెప్పఁ గలఁడు. దానివలన నాత్మ తెలియగలందులకు (చెప్పును).

శ్లో॥ అజాతశత్రుస్తైత్రేయీ దధ్యఙ్జిత్యుక్త నామభిః,
ఆఖ్యానాన్యం కితాని స్యు శ్చతుర్థాధ్యాయగానిహి. 285

తా॥ మైత్రేయి, దధ్యఙ్జు యిత్యాదిపేరులుగల యాఖ్యానములతో నజాత శత్రువనువాఁడు నాలుగవ యధ్యాయమందలివిగలవు.

శ్లో॥ ఆశ్వలశ్చార్త భాగశ్చ భుజ్యూషస్త కహోలకాః,
గార్గ్యుద్దాలక శాకల్యాః పంచమాధ్యాయగా ఇమే. 286

తా॥ ఈపేరులుగల ఋషులయాఖ్యానము లైదవ యాధ్యాయములో.

శ్లో॥ ఆఖ్యానా న్యేతదీయాని స్యుః షష్ఠాధ్యాయ ఈరితం.
జనకస్య హ్యుపాఖ్యానం సంగ్రహాద్విస్తరాదపి. 287

తా॥ ఆఖ్యానము (కథలు)లు చెప్పబడెను. ఆఱవ యధ్యాయములో జనకుని యుపాఖ్యానముసంగ్రహముగాను, విస్తరించియునుజెప్పబడెను

శ్లో॥ ఉపాఖ్యానేషు సర్వేషు ప్రత్యేకం బ్రహ్మవర్ణితం,
శ్రుతై రేతైరు పాఖ్యానై ర్బ్రహ్మవిద్యా దృఢా భవేత్॥ 288

తా॥ ఈ సర్వమైన యాఖ్యానములలో నొకొక్కదానియందు బ్రహ్మము వర్ణింపఁబడెను. వినినయీ యుపాఖ్యానములచేతఁ బ్రహ్మవిద్య దృఢ మగును.

శ్లో॥ యామాత్మబ్రాహ్మణే విద్యాం కణ్వః ప్రోవాచ సా స్ఫుటం
వ్యాఖ్యాతా ప్రీయతాం తేన విద్యాతీర్థమహేశ్వరః॥ 289

ఇతి శ్రీవిద్యారణ్య విరచితే అనుభూతి ప్రకాశే బృహదారణ్యకే కణ్వ విద్యాప్రకాశో నామ త్రయోదశోఽధ్యాయః.

కణ్వుఁడుఁదన బ్రాహ్మణమం దేవిద్యను స్ఫుటముగా వ్యాఖ్యానింపఁ బడెనో, దానితో విద్యాతీర్థమహేశ్వరుఁడు ప్రీతినొందుఁగాక.

ఇట్లు శ్రీవిద్యారణ్య కృతానుభూతి ప్రకాశమునఁబృహ
దారణ్యక మందలి కణ్వ విద్యా ప్రకాశమున
కుఁ బంకుపల్లి, మల్లయ్య శాస్త్రి కృతాం
ధ్రాను వాదము. పదమూఁడవ ప్రకరణము.

ఓం శాంతిః శాంతిః శాంతిః

అనుభూతి ప్రకాశము.

చతుర్థోధ్యాయము.

శ్లో॥ అజాతశత్రురధ్యాయే చతుర్థే బ్రాహ్మణైస్త్రిభిః,
విద్యాం బాలాకయే ప్రాహ తాం విస్పష్టమితో బ్రువే ॥ 1

తా॥ చతుర్థాధ్యాయమందు మూఁడు బ్రాహ్మణములతో (ఆభా ములకు బ్రాహ్మణములని పేరు) విద్యను బాలాకియను వానికొరకజాతశత్రువనువాఁడు చెప్పెను. దానిని స్పష్టముగాఁ జెప్పెదను.

శ్లో॥ అజాతశత్రుర్బ్రహ్మాత్మవేదనాచ్ఛౌర్యతోఽపి చ,
* అంతర్బహిశ్చ నిశ్శత్రుః కాశ్యాం రాజా బభూవ సః॥ 2

తా॥ అజాతశత్రువు బ్రహ్మజ్ఞానమువలన నంతశ్శత్రువులను, శౌర్యము న బహిశ్శత్రువులను జయించి శత్రువులేనివాఁడై కాశీపట్టణమునకు జై యుండెను.

* 2. ఈ శ్లోకముదినజకు నవమోఽధ్యాయమునందుఁ బ్రారంభము చ్చినవి. ఆ 9. యధ్యాయమునందును, యీ యధ్యాయము నందును లాకియనువాని కజాతశత్రువు తత్త్వముపదేశించుటగాన నగును. రెం ధ్యాయములో కే యాఖ్యానముగఁ గోచరించెడిని. దీనం జేసియందలి శ్లో ములెందును ప్రాయశః రావచ్చును.

శ్లో॥ గర్గగోత్రజవిప్రోఽయం బాలాకిర్నైవ తత్త్వవిత్,
కింతు ప్రాణోపాసకోఽయం దర్పేణ మహతా వృతః 3

తా॥ గర్గగోత్రమందుఁబుట్టిన యీబ్రాహ్మణుఁడు బాలాకి తత్వవేత్త ఁడు. కాని, యితఁడు ప్రాణోపాసకుఁడు. గొప్పగర్వముతో నిండి న్నవాఁడు.

శ్లో॥ అధ్యాత్మమధిదైవం చ బ్రహ్మ స్యాత్ప్రాణదేవతా,
సమష్టివ్యష్టి రూపాసావితి గార్గ్యస్య నిశ్చయః ॥ 4

తా॥ అధ్యాత్మము, యధిదైవము, ప్రాణదేవత, బ్రహ్మమయ్యెను.

సమష్టివ్యష్టి రూపమైనదా ప్రాణదేవతయని గార్గ్యుని నిశ్చయము.

శ్లో॥ రాజాద్యా వ్యష్టయః ప్రోక్తాః సమష్టిస్తు విరాడ్భవేత్,
న ముఖ్యబ్రహ్మతైతేషామితి రాజ్ఞో వినిర్ణయః. 5

తా॥ రాజాదులు వ్యష్టి దేవతలు. విరాట్టుసమష్టి దేవత, వీరికిబ్రహ్మత్వము ముఖ్యమైనది లేదని రాజు నిశ్చయము.

శ్లో॥ తస్మాదుపాసకో గార్గ్యో న ముఖ్యం బ్రహ్మ వేత్త్యతః,
అన్వయవ్యతిరేకాభ్యాం బోధయామాస తం నృపః. 6

తా॥ ఉపాసకుఁడైన గార్గ్యుఁడు ముఖ్య బ్రహ్మము నెఱుఁగడు కనుక రాజు యన్వయవ్యతిరేకములతో నతనికిఁ బోధించెను.

శ్లో॥ స్యాద్విజ్ఞానమయో భోక్తా న ప్రాణ ఇతి జాగరే,
వివేకో దుఃశకో యస్మాదత్ర ద్వావపి సుస్థితౌ. 7

తా॥ విజ్ఞానమయుఁడు భోక్తయగుచున్నాడు. ప్రాణముకాదు. జాగ్రదవస్థలో వివేకము శక్యముకాదు గనుక నిందురెండును నున్నవియే.

శ్లో॥ యో విజ్ఞానమయః సుప్తావసావుపరతిం గతః,
వర్తతే పూర్వవత్ప్రాణో వివేకః సుశకస్తదా. 8

తా॥ సుషుప్తియందే విజ్ఞానమయుఁడు, యితఁడుపరతిని బొందెను. (ఉపరతి-విరామము) పూర్వమువలెనే ప్రాణమున్నది. వివేక మపుఁడు శక్యమైనది.

శ్లో॥ తస్మాత్సుషుప్తం పురుషమామంత్ర్య ప్రాణనామభిః,
అప్రబోధాదభోక్తృత్వం ప్రాణస్యాస్పష్టయన్నృపః. 9

తా॥ కనుక నిద్రించిన పురుషుని ప్రాణనామములతోఁ బిలిచినప్పుఁడు తెలివి రానందునఁ బ్రాణము భోక్తకాదని రాజు స్పష్టపఱచెను.

శ్లో॥ యది భోక్తా భవేత్ప్రాణో జాగ్రిద్వచ్ఛబ్దమాగతం,
అశ్రోష్యన్నాశృణోత్తస్మాన్న స్యాద్భోక్తోపలాదివత్. 10

తా॥ ప్రాణము భోక్తయే యగుచో జాగ్రత్తులోవలెనే పిలిచినపుఁడు ఱాతివలె వినకపోవుటచేతఁ బ్రాణము భోక్తకాదు.

శ్లో॥ శ్రోత్రాదీనాముపాధీనాం సుప్తావుపగతత్వతః,
యథా జీవో న వేత్త్యేవం ప్రాణోఽపీత్యసదుచ్యతే. 11

తా॥ శ్రోత్రాదీంద్రియములగు నుపాధులు సుషుప్తిలో విరమించి యుందున జీవుఁడెట్లు తెలిసికొనలేఁడో, ప్రాణముకూడవినలేదు. కనుక ప్రాణము సత్పదార్థము కాదు.

శ్లో॥ నేంద్రియాణాం భవేత్స్వాపో యది ప్రాణప్రధానతా,
నామాత్యాః శేరతే యస్మాద్రాజ్ఞి స్వామిని జాగ్రతి॥ 12

తా॥ అధిపతియైనరాజు మేల్కొని యున్నపుఁడు మంత్రులు నిద్రింపరు ప్రాణములు ప్రధానములగుచో నింద్రియములు నిద్రించియుండును

శ్లో॥ దేవతాప్రతిషేధార్థం బోధ్యతే చంద్రనామభిః,
తదబోధాదభోక్తృత్వం దేవతాయాః సునిశ్చితమ్॥ 13

తా॥ ప్రాణాభిమాని దేవతయైన చంద్రునిపేరులతోఁ బిలిచినయుప్పుఁడు మేల్కొననందునఁ దేవతకూడ భోక్తకాదని నిశ్చయము.

శ్లో॥ ప్రాణస్యాభోక్తృతాం గార్గ్యో వ్యబోధ్యత తతో నృపః
విజ్ఞానమయబోధాయ చక్రే యత్నముపాయతః ॥ 14

తా॥ దానివలనఁగార్గ్యుఁడు ప్రాణము భోక్త కాదని తెలిసికొనెను. ఉపాయముతో విజ్ఞానమయుని తెలియుటకు యత్నముచేసెను.

శ్లో॥ అపిష్యాపిష్య బహుశః సుప్తం రాజా వ్యబోధయత్,
ఆపేషణోత్థ సంక్షోభా త్తతోఽసౌ ప్రత్యబుధ్యత॥ 15

తా॥ అనేకవిధముల (తట్టి, తట్టి) నిద్రించిన వానిని రాజుమేల్కొల్పెను. తట్టినందునఁగలిగిన క్షోభమువలన వాడు మేలుకొనెను.

శ్లో॥ మృతకల్పమిమం దేహం సంచితావేశయన్నివ,
జ్వలన్నివ సముత్తస్థౌ యః సభోక్తేతి గమ్యతామ్॥ 16

తా॥ మరణించినట్లు పడియున్న దేహమును, చితిమీఁదఁ బెట్టినట్లు, మండుచున్నట్లుఁ యెవఁడు లేచెనో వాఁడు భోక్తయని తెలియుఁడు.

శ్లో॥ విజ్ఞానమంతః కరణం తస్మిన్నాత్మోపలభ్యతే,
రాహుశ్చంద్రే యథా తద్వద్విజ్ఞానమయతా తతః ॥ 17

తా॥ అంతః కరణము, విజ్ఞానము, దానియందాత్మ లభించును. చంద్రునందు రాహువెట్లో, యట్లేవిజ్ఞానమయత్వము దొరకును.

శ్లో॥ స్వాభాసవదవిద్యోత్థ బుద్ధ్యాదివ్యాప్తి విభ్రమాత్

తదాత్మత్వాభిమానీ సన్నహమిత్యేవ లభ్యతే ॥ 18

తా॥ స్వాభాసవతే నవిద్యవలనఁ గలిగిన బుద్ధ్యాదివ్యాప్తిభ్రమ వలన నాయాత్మత్వాభి మానియగుచు "నేను" యని తెలియుచున్నాఁడు.

శ్లో॥ యద్వోపలబ్ధిమాత్రోఽపి విజ్ఞానాధ్య స్తకర్తృతాం,
ప్రాప్యోపలబ్ధా స్యాత్తేన విజ్ఞానమయ ఉచ్యతే॥ 19

తా॥ అట్లుగాక నుపలబ్ధి (తెలివి) మాత్రుఁడయ్యును విజ్ఞానమందారోపించిన కర్తృత్వమును బొంది తెలియఁబడినదగును. కనుక విజ్ఞానమయుఁడనఁబడును.

శ్లో॥ స్ఫటికో రక్తతాం ప్రాప్య జపాకుసుమ కల్పితాం,
పద్మరాగాయతే తద్వదుపలబ్ధిత్వ మాత్మనః ॥ 20

తా॥ జపాకుసుమమువలనఁ గల్పించిన యెఱ్ఱదనమును బొంది స్ఫటికము పద్మరాగము వంటిదగను. ఆత్మకుపలబ్ధి – తెలివియట్లే.

శ్లో॥ యద్వోపభోగ్యే దేహాదేర్విజ్ఞానేన వివేచితః,
స్యాద్విజ్ఞానమయ స్తేన పురుషః పరిపూరణాత్ ॥ 21

తా॥ విజ్ఞానముచేతఁ దేహాదులనుండి విజ్ఞానమయము వేఱుపఱుపఁబడినదగును. పూరించుటవలన విజ్ఞానమయుము పురుషుఁడనఁ బడెను.

శ్లో॥ అశేషాన్కల్పితానేష విజ్ఞానాదీన నాత్మనః,
ఆత్మా పూరయతి ప్రత్యక్సర్పాదీన్రశనా యథా॥ 22

తా॥ కల్పితములగు యనాత్మలైన విజ్ఞానాదులను యీప్రత్యగాత్మ, త్రాడు సర్పాదులను బూరించునట్లు పూరించుచున్నది.

శ్లో॥ యో విజ్ఞానమయ స్తస్య ద్వైతధీః స్వప్నజాగ్రతోః,
అస్తి సుప్తౌ తు సా నాస్తి స్వభావోఽస్యాత్ర కోభవేత్॥ 23

తా॥ విజ్ఞానమయుఁడెవఁడో వానికి ద్వైతబుద్ధి స్వప్నజాగ్రదవస్థలలోఁగలదు. సుషుప్తిలోలేదు. అచటయతని స్వభావమే మగును?

శ్లో॥ తస్య స్వభావం నిర్ణేతుం సుప్తౌ క్వాభూదయం పునః
కుత ఆయాదిమం దేహం ఇత్యేతదిహ చింత్యతే॥ 24

తా॥ దాని స్వభావము నిర్ణయించుటకై సుషుప్తిలోనతఁడెచ్చటికిఁ బోయెను? ఈదేహమున కెక్కడనుండివచ్చెను? అని యిఁకనాలోచింపఁ

యర్థము. అంతట వెలుఁగొందునది కనుక నాకాశము. అనఁగాఁ జిద్రూపమే. (హృదయము--బుద్ధి, ఆకాశము-చిత్తు)

శ్లో॥ బుద్ధేరంతః ప్రతీచోఽన్యో నార్థః సంభావ్యతే యతః
తస్మాదాకాశశబ్దేన ప్రత్యగాత్మేహ గృహ్యతే ॥ 31

తా॥ ఏ కారణముచేత బుద్ధిలోపలి భాగమందుఁ బ్రత్యగాత్మతప్పనింకొక పదార్థములేదో యాకారణముచేత నిచట యాకాశశబ్దమునకు ప్రత్యగాత్మయే యర్థము.

శ్లో॥ ప్రాణాదీనాం యతో జన్య వక్ష్యతే ప్రత్యగాత్మనః,
తస్మాదాకాశశబ్దేన బ్రహ్మేహాత్రాభి ధీయతే ॥ 32

తా॥ ప్రాణము మొదలగువాటి జననము ప్రత్యగాత్మనుండి చెప్పఁబడుచున్నది. కనుక నాకాశశబ్దమునకు బ్రహ్మయే యర్థము చెప్పవలెను.

శ్లో॥ అధిష్ఠానత్వమం త స్స్వం అపరిచ్ఛిన్న వస్తునః,
అంతర్బహిర్విభాగోఽయం నముఖ్య ఉపపద్యతే ॥ 33

తా॥ అధిష్ఠాన భావమంతర్గతత్వమును గొలతలేని వస్తువునకుం (కలుగవు) తర్బహిర్భావము ముఖ్యముకానేరదు. యుక్తిసిద్ధము కానేరదు.

శ్లో॥ పరాక్ప్రమేయభూమిభ్యో మనసి వ్యుత్థితే సతి,
అనన్యబోధప్రాత్యక్ష్యాద్య ఏష ఇహ భణ్యతే॥ 34

తా॥ బహిరింద్రియములు తెలిసికొను స్థానములనుండి మనసువిడిచిపోవఁగా నితరమేమియు నెఱుంగకుండుట ప్రత్యక్షము. ఈ మొదలగుయంశము లిచట చెప్పఁబడుచున్నవి.

శ్లో॥ స్వతోఽవగమరూపేస్మిన్ కూటస్థే నిర్ద్వయాత్మని,
కార్త్స్న్యేనావస్థితిర్భోక్తుః శేత ఇత్యభి ధీయతే॥ 35

తా॥ స్వయముగా జ్ఞానరూపమైన యీకూటస్థ మద్వైత చైతన్యమందు భోక్తసంపూర్ణముగా నుండుటయనుదానిని "శేతే" (పరుండెను) యనుమాటతోఁ జెప్పఁబడెను.

శ్లో॥ ఘటభంగే ఘటాకాశో మహాకాశాన్న భిద్యతే,
విజ్ఞానలోపే విజ్ఞానమయస్త్వేవం పరాత్మతా॥ 36

వను.

శ్లో॥ బుద్ధావక్షేషు చాత్మాయం చిద్రూపః ప్రతిబింబతి,
తాదృగ్బుద్ధీంద్రియోపాధిర్జాగర్త్యాత్మేతి భణ్యతే॥ 25

తా॥ బుద్ధియందు, సింద్రియములందు నీచిద్రూపాత్మ ప్రతిబింబించుచున్నది. ఆబుద్ధీంద్రియము లుపాధిగాఁగలదై జాగ్రదవస్థ నొందును. దియాత్మయనఁ బడుచున్నది.

శ్లో॥ కర్మక్షయే బుద్ధిరక్షైః సహాజ్ఞానే విలీయతే,
చైతన్యప్రతిబింబాశ్చ లీయంతే స్వాశ్రయానను॥ 26

తా॥ కర్మక్షీణింపఁగానే బుద్ధి, యింద్రియములతోఁ గలిసి యజ్ఞానమునందణఁగుచున్నది. చైతన్యప్రతిబింబములు తమతమ యాశ్రయమునందణఁగుచున్నవి.

శ్లో॥ తదేంద్రియాణాం విజ్ఞానం ధీవిజ్ఞానేన సంయుతం,
విజ్ఞానమయ ఆదత్తే ఇతి శ్రుత్యోపసర్ప్యతే॥ 27

తా॥ అపుడింద్రియముల విజ్ఞానమును, బుద్ధి విజ్ఞానమును విజ్ఞానమయుఁడా కర్షించును, అని శ్రుతియందు వర్ణింపఁబడినది.

శ్లో॥ ధీవిజ్ఞానోపసంహారే విజ్ఞానమయతాక్షతౌ,
నిర్వికారాత్మచైతన్యం కేవలం పరిశిష్యతే॥ 28

తా॥ బుద్ధివిజ్ఞానము క్షీణించి, విజ్ఞానమయతత్వముఁగూడ క్షీణించియుండఁగా వికారరహితమైన యాత్మచైతన్యము మాత్రము మిగిలిపోవుచున్నది.

శ్లో॥ ఏతదేవ వివక్షిత్వా ప్రతిపాదయతి శ్రుతిః,
య ఏషోంతర్హృదాకాశస్తస్మింశ్ఛేతే ఇతీదృశీ॥ 29

తా॥ ఈ విషయమును వివక్షించి శ్రుతిప్రతిపాదించుచున్నది. హృదయాంతరాకాశమందే యాకాశము కలదో దానియందాత్మ నివసించుచున్నాఁడు.

శ్లో॥ బుద్ధిర్హృదయశబ్దేన హృన్నిష్ఠత్వాద్వివక్ష్యతే,
అసమంతాత్కాశతేఽయ మిత్యాకాశోఽత్ర చిద్వపుః॥ 30

తా॥ హృదయమను శబ్దమునకు హృదయమందున్నందునఁ బుద్ధియే

తా॥ కుండ బద్దలయినపుడుఁ గుండలోని యాకాశము మహాకాశము తోనేకీభవించును. అట్లే విజ్ఞానకోశము లోపించగా విజ్ఞానమయుఁడు పరమాత్మయే యగును.

శ్లో॥ దేహాద్యధ్యక్షతాం హిత్వా సుప్తౌ స్వాత్మని వర్తతే,
ఇత్యేతత్సాధ్యతే శ్రుత్యా సమాఖ్యాయాశ్చ యుక్తితః॥ 37

తా॥ సుషుప్తిలో విజ్ఞానమయుఁడు దేహాదుల యధికారమును విడిచి స్వాత్మయందు నిలుచుచున్నాఁడు. అని శ్రుతియందు సమాఖ్యనుండి, యుక్తినుండికూడ సాధింపఁబడినది (సమాఖ్య–నామము]

శ్లో॥ సుప్తస్య స్వపితీత్యేషా సమాఖ్యా సర్వసమ్మతాః,
నిరుక్తిమాహుశ్ఛందోగాః స్వమపీత ఇతీదృశీమ్॥ 38

తా॥ "స్వపితి"యనువ్యుత్పత్తినియందును'సుప్త'యనుపదమునకుఁ జెప్పుదురు. వేదనిఘంటువునందు స్వమపీతఇతి–సప్తః యని నిర్వచించిరి దానియర్థము తన్నుదాను జెందెనని.

శ్లో॥ అతః సమాఖ్యయా సుప్తౌ స్వాభావిక్యాత్మని స్థితిః,
యుక్తిశ్చోపాధిసంహారః సంసారిత్వ నివృత్తయే॥ 39

తా॥ కనుకవ్యుత్పత్తిచేత సుషుప్తిలో నాత్మయందు జీవునకు స్థితిస్వభావసిద్ధము. సంసారిత్వము నివర్తించుట కుపాధిక్షయమును జెప్పఁబడెను. యుక్తియు నదియే.

శ్లో॥ వాగాద్యుపాధి సంబంధాత్సం సారిత్వ మివేక్ష్యతే,
తే తూపసంహృతాః సర్వేతతోఽసంసారితాత్మనః॥ 40

తా॥ వాగాదులైన యుపాధుల సంబంధములు నివర్తించినందున యసంసారిత్వమాత్మకు నిరూఢమగుచున్నది.

శ్లో॥ సంర్వేంద్రియవియోగేఽపి సుఖదుఃఖత్వమాత్మనః,
స్వప్నే దృష్టమతః సంగ ఆత్మనస్తాత్వికో భవేత్॥ 41

తా॥ (ఆక్షేపము) ఇంద్రియములన్నియు విరమించినపుఁడు స్వప్నావస్థలో సుఖము, దుఃఖము యాత్మకనుభవము లగుచున్నవికదా! కనుక సంగము–(ఇంద్రియాది సంబంధము) యాత్మకు సత్యమైనదే కావలెను, అని,

శ్లో॥ మైవం మృషాత్వాత్స్వప్నస్య మనోమాత్ర విజృంభణాత్
బాహ్యేంద్రియవిలోపేఽపి నమనో లిప్యతే తదా॥ 42

తా॥ [సమాధానము) అట్లుకాదు. స్వప్నమనున దసత్యము, మనోమాత్రమేస్వప్న (గజాదులను] మును గల్పించినది. బాహ్యేంద్రియములు లయమయినప్పటికిని, మనస్సుస్వప్నావస్థలో లయమొందలేదు.

శ్లో॥ మహారాజాదయస్తస్య స్వప్నానుభవ గోచరాః,
న వాస్తవా ఇతిజ్ఞేయాః శయానేభ్యః పృథక్త్వతః॥ 43

తా॥ స్వప్నమందుఁ గనఁబడిన రాజుమొదలైన వ్యక్తులు వాస్తవములు కావు ఎట్లనిన-స్వప్నరాజు యీనిద్రించినవానికి దూరముగానేయున్నాఁడుకనుక. (ఆ చూచినరాజు కేవలమనో విజృంభణమేఁయని తా॥)

శ్లో॥ దృశ్యం మిథ్యాఽస్తు తద్ద్రష్టు ర్ద్రష్టృతా వాస్తవీ తతః,
దృశ్యసాపేక్షతేత్యేషా శంకాత్ర వినివార్యతే. 44

తా॥ కనఁబడిన వస్తువుఁ (స్వప్నములోనిది) మిథ్యాపదార్థము కానిమ్ము; చూచినవాఁడు వాస్తవమేకదా! అందుచేతఁ చూచినవాఁడున్నపుడు చూడఁదగినవస్తువు సంబంధముండక తీరదు; అనుశంకకు సమాధానము చెప్పఁబడును.

శ్లో॥ న కించన యదా వేద తదా సుప్త ఇతీరణాత్,
ఆత్మనో జ్ఞానకర్తృత్వం సుప్తౌ నాస్తీతి గమ్యతే. 45

తా॥ ఏ సమయమునందేమియు నెఱుంగఁడో యపుడు నిద్రబోవుచున్నాఁడని యందురు. కనుక నాత్మకు జ్ఞానకర్తృత్వము నిద్రలో లేదని తోఁచుచున్నది,

శ్లో॥ సుప్తౌ కేన క్రమేణాయముపాధిః ప్రవిలీయతే,
తత్రక్రమస్యావబోధాయ హృదయాది వివిచ్యతే. 46

తా॥ సుషుప్తియందీ యుపాధి యేక్రమముతో లయమగుచున్నదియో, యాక్రమము తెలియుటకొఱకు హృదయాదులు విచారించుచున్నాము,

శ్లో॥ ఆనాభితస్తథా కంఠాద్ధృదయం మధ్యతః స్థితం,
సనాలం పద్మకోశాభం పంచచ్ఛిద్రమధోముఖమ్. 47

తా॥ నాభి మొదలుఁ గంఠమువఱకునున్న మధ్య భాగములో హృద
యమున్నది, నాళముతోఁగూడిన పద్మకోశము వంటిది. అయిదు
ర్ణములు కలది, అధోముఖముగా నున్నది.

శ్లో॥ కదంబకుసుమోద్భూత కేసరా ఇవ సర్వతః,
ప్రసృతా హృదయాన్నాడ్యో బహ్వ్యన్నరసపూరితాః. 48

తా॥ కదంబ పుష్పమునందుఁ గేసరములు నిండియున్నట్లు హృదయ
కోశమునిండ యన్నరసముతోఁ గూడిన యనేకనాడులు ప్రసరించి
యున్నవి. వ్యాపించియున్నవని తా॥

శ్లో॥ నిర్గత్య హృదయాద్బుద్ధిస్తాసు స్వప్నం ప్రపశ్యతి,
తాభిర్దేహాద్బహిర్గత్వా జాగర్తీత్యభిధీయతే. 49

తా॥ హృదయమునుండి బుద్ధిబయటికివచ్చి, యానాడులందు స్వప్న
మును జూచును. ఆనాడులనుండి దేహమునకు బయటవచ్చి జాగ్రదవ
స్థ బొందుచున్నదని యందురు,

శ్లో॥ పునః ప్రత్యవసృత్యైషా పురీతద్వేష్టితే హృది ,
ప్రవిశ్య లీయతే దేహం వ్యాప్య సామాన్యవృత్తితః ॥ 50

తా॥ బుద్ధి మరల వెనుకకుఁదిరిగి పురీతత్తను నాఁడితోఁజుట్టఁబడిన
హృదయమునందుఁ బ్రవేశించి, దేహమంతటసామాన్యముగా వ్యాపించి
లయమగును.

శ్లో॥ సర్వసంసారదుఃఖానా మత్యంతోపరమాత్తదా ,
ఆనందస్య పరానిష్ఠా దృష్టాంతైః సోపమీయతే ॥ 51

తా॥ సంసారమందలి యన్నిదుఃఖములణఁగినందున సుషుప్తియందా
నందము నిలిచినట్లు యనేకదృష్టాంతము లుపమింపఁబడును.

శ్లో॥ ఇంద్రియస్యా పరిరూఢత్వాత్స్వేష్టప్రాప్తేర్వివేకతః ,
నీరాగాణాం బాలరాజబ్రాహ్మణానాం క్రమాత్సుఖమ్ ॥ 52

తా॥ ఇంద్రియములు నాటుకొననందువలనఁ బాలునకు రాగములే
నందున సుఖముకలదు. రాజునకు నన్నివస్తువులు సిద్ధమైనందున రాగ
ము—కోర్కె—లేదుగాన సుఖమేకలదు. వివేకమున్నందునఁ బ్రాహ్మణు
నకు రాగములేదుగనుక సుఖమేకలుగుచున్నది.

శ్లో॥ దుఃఖం రాగద్వేషజన్యం తదభావే సుఖం స్వతః .
ఇతి వ్యాప్తిగృహీత్యర్థం బహుదృష్టాంతవర్ణనమ్ ॥ 53

తా॥ రాగద్వేషములున్నచోటనే దుఃఖములుండును. అవిలేనిచోట సహజసుఖమేకలదు. అనుసాహచర్యనియమము గ్రహించుటకే యనేక దృష్టాంతములు వర్ణింపఁబడుచున్నవి. మొదటిదియన్వయవ్యాప్తి. రెండవది వ్యతిరేకవ్యాప్తి.

శ్లో॥ అద్వయానందరూపత్వమిత్థం సుప్తౌ ప్రదర్శితం ,
ఏతావతా స్వభావోఽస్య నిర్ణీతః ప్రత్యగాత్మనః ॥ 54

తా॥ సుషుప్తిలో నద్వితీయానందమిట్లు చూపింపఁబడినది ఈమాత్రముచేత ప్రత్యగాత్మయొక్క స్వభావము నిర్ణయింపఁబడెను.

శ్లో॥ క్వాభూదేష ఇతిప్రశ్నం నిర్ణీయ కుతఆగతః ,
ఇతి ప్రశ్నం వినిర్ణేతుమూర్ణనాభాదికా శ్రుతిః ॥ 55

తా॥ సుషుప్తిలో నెక్కడనున్న దాత్మయనుప్రశ్నము నిర్ణయించి యెక్కడనుండి వచ్చినాఁడో నిర్ణయించుటకు పూర్ణనాభాది శ్రుతి యివ్వఁబడెను. (ఊర్ణనాభము-సాలెపురువు]

శ్లో॥ యఃసుప్తౌ నిశ్చితః స్వాత్మా తస్య బ్రహ్మాత్వసిద్ధయే,
జగత్సృష్టిర్వర్ణ్యతేఽస్మాత్సృష్టౌ దృష్టాంత ఉచ్యతే॥ 56

తా॥ సుషుప్తియందు నిశ్చయించిన యాత్మయేది కలదో, దానికిబ్రహ్మత్వసిద్ధికొఱకు జగత్సృష్టి వర్ణింపఁబడినది. కనుక సృష్టియందు దృష్టాంతము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ అచేతనో యథా తంతురూర్ణనాభేః సచేతనాత్,
జాతశ్చిదాత్మనస్తద్వత్ప్రాణ లోకాద్యచేతనమ్ ॥ 57

తా॥ సచేతనమైన సాలేపురుగునుండి యచేతనమైన దారమెట్లు పుట్టినదో, యట్లే చిదాత్మనుండి ప్రాణము మొదలైన యచేతన లోకము పుట్టినది.

శ్లో॥ విస్ఫులింగా యథా చాగ్నేర్జాయంతేఽగ్ని స్వభావతః,
తథా సుప్తాత్మనో జీవా విజ్ఞానమయనామకాః ॥ 58

తా॥ అగ్నినుండి మిణుగురులెట్లు పుట్టుచున్నవి? అదియగ్ని స్వభావముకదా! అట్లే సుషుప్తినిఁజెందిన యాత్మనుండి జీవులు విజ్ఞానమయములనునవి పుట్టుచున్నవి.

శ్లో॥ స్వరూపతో జన్మతశ్చ ప్రాణాదిభ్రాంతి కల్పితాః,
జీవస్య కల్పితం జన్మస్వరూపం తు న కల్పితమ్॥ 59

తా. (విజ్ఞానమయములు) స్వరూపము వలనను, జన్మవలనను ప్రాణాదిభ్రాంతితోఁ గల్పింపఁబడినది. జీవునకు జన్మ కల్పితము. స్వరూపము కల్పింపఁబడినది కాదు.

శ్లో॥ ఉద్భూతిస్థితినాశాః స్యుర్జగతోఽస్య ప్రతిక్షణం,
అవిద్యామాత్రహేతుత్వాన్నామీషాం విద్యతే క్రమః॥ 60

తా॥ జగత్తునకుఁ బ్రతిక్షణమందును జన్మ, స్థితి, మరణములు కలుగుచునేయుండును. అవిద్యామాత్రమువలనఁ గలిగినందున నుత్పత్తిస్థితినాశము లొకవరుస లేదు.

శ్లో॥ యస్మాదవిద్యయైవాత్మా ప్రాణక్షేత్రజ్ఞరూపభాక్,
స్వతోఽతః సపరం బ్రహ్మ తస్యోపనిష దుచ్యతే॥ 61

తా॥ ఏకారణమువలన నాత్మయవిద్యచేతనే ప్రాణమని క్షేత్రజ్ఞుఁడని నానారూపములను బొందుచున్నదో, నందులకే నాయాత్మ పరబ్రహ్మమేయని యుపనిషత్తు (ఇట్లు] చెప్పుచున్నది.

శ్లో॥ [illegible] బ్రహ్మణో నామ బోధాయోపాసనాయ వా,
[illegible] 62

తా॥ బోధ [illegible], యుపాసన [illegible], [illegible] బ్రహ్మ [illegible], య [illegible] అవి [illegible].

శ్లో॥ [illegible]
[illegible] 63

[illegible] (నిజ [illegible].

శ్లో॥ అసత్యో దేహ ఉదితః ఏకజన్మన్యపక్షయాత్,
సత్యాః ప్రాణా లింగరూపా ఆమోక్షమనపక్షయాత్. 64

తా॥ దేహమసత్యమని చెప్పఁబడెను. ఎట్లనిన- ఒక్క జన్మములోనే నశించుచున్నది. కనుక, లింగశరీర రూపములైన ప్రాణములు మోక్షము వఱకును నశింప కుండుటవలన సత్యములే యగును.

శ్లో॥ మోక్షోఽప్యక్షీణ ఆత్మా తు సత్యసత్య ఉదాహృతః,
సత్యస్య సత్యం ప్రోవాచ బ్రహ్మ బాలాకయే నృపః 65

తా॥ మోక్షముకూడ నాశములేనిదే, (కాని) ఆత్మయన్నదో సత్యమునకు సత్యమని చెప్పఁబడెను. (అనగాఁ బ్రాణములు, మోక్షములు, సత్యములయ్యును నాత్మ సత్యసత్యము, అనఁగా నత్యంత సత్యమని రాజు బాలాకిమునికిఁజెప్పెను.

శ్లో॥ ప్రాణా వై సత్యమిత్యుక్తం యత్సత్యం వ్యావహారికం,
బాలాక్యభిమతం తత్తు ద్వితీయబ్రాహ్మణే స్ఫుటమ్. 66

తా॥ "ప్రాణావై సత్యం" అని యేసత్యత్వము ప్రాణములకుఁ జెప్పఁబడెనో యది వ్యావహారిక సత్యము. బాలాకియొక్క మతమి ట్లుపనిషత్తులో రెండవ బ్రాహ్మణమందు స్పష్టముగాఁ జెప్పఁబడినది. బ్రాహ్మణము-అదియొక (గ్రంథము భాగము)

శ్లో॥ శిశువద్విషయాసంగరహితః ప్రాణ ఇష్యతే ,
వాగాదీనామివ యతో విషయోఽస్య న దృశ్యతే ॥ 67

తా॥ శిశువువలెనే ప్రాణమువిషయసంగతిలేనిదిగానున్నది. ఎట్లనిన- వాక్కు మొదలగు వానికున్నట్లు ప్రాణమునకు విషయములులేవుకనుక.

శ్లో॥ శరీరమస్యాధానం స్యాద్దేహమాపాదమస్తకం,
సామాన్యవృత్త్యా సంవ్యాప్య చేష్టయత్యనిశం యతః ॥ 68

తా॥ ఏకారణమువలన సామాన్యవృత్తితో నీప్రాణము పాదము మొదలు శిరస్సువఱకును వ్యాపించి రాత్రింబవళ్ళు పనిచేయుచున్నదో, యందుచేతఁ బ్రాణమున కాధారము శరీరమగును.

1 శ్లో॥ ప్రత్యాధానం శిరో జ్ఞేయం ప్రతిచ్ఛిద్రం న్యవస్థితః ,
ప్రసారయతి నేత్రాదీన్ప్రాణో మూర్ధ్ని వ్యవస్థితః ॥ 69

తా॥ శిరస్సునందుండి ప్రాణము ప్రతిఘ్రదము (కన్నము)నందు నేత్ర శ్రోత్రాదులను బ్రసరింపఁజేయుచున్నది. కనుక శిరస్సు, ప్రాణముప్ర త్యాధానమ (సర్వాధారము) ని తెలియవలెను.

౧ "ప్రదేశవిశేషేషు ప్రతిప్రతిఆధీయతేఽస్మిన్నితిప్రత్యాధానమ్" అని ప్రత్యాధానమునకు విశేషణము. అనఁగాఁ బ్రాణము, శిరముగాఁగ ల భాగములను ప్రత్యేకప్రత్యేకముగాఁ జెప్పునప్పుఁడు ప్రత్యాధానమ గును. —ఆధారమగును. అ. సు. శర్మ.

శ్లో॥ ప్రాణస్య బంధన స్తంభః శరీరబలమిష్యతే,
దౌర్బల్యే సతి దేహస్య ప్రాణోత్క్రాంతిర్హి దృశ్యతే॥ 70

తా॥ ప్రాణమునకుఁ గట్టుకొయ్య శరీరబలమేయగును. దేహముదు ర్బలమైనపుఁడే ప్రాణము లెగిరిపోవుచున్నవి.

శ్లో॥ బంధనాయాస్య దామాన్నం వత్సబంధనరజ్జువత్,
అన్నే త్రిధాం విభక్తేఽస్మిన్భాగాభ్యాం బధ్యతే స్వయమ్। 71

తా॥ ఈప్రాణమునకుఁ గట్టు త్రాడు యన్నము, అన్నముదూఁడను కట్టుత్రాడువంటిది. అన్నము మూఁడుభాగములుగా విభజింపఁగా నం దు రెండుభాగములతో స్వయముగా కట్టఁబడును

శ్లో॥ స్థూలో భాగః పురీషం స్యాన్మధ్యమో దేహపోషకః,
ప్రాణం తర్పయతే సూక్ష్మ ఇతి బద్ధం వపుర్ద్వయమ్॥ 72

తా॥ స్థూలమ (ఎక్కువగునది) గుభాగము [అన్నముతో) పురీషమ గును. (పురీషము-మలము]మధ్యమగు భాగము దేహపోషకము. అందుసూ క్ష్మభాగముప్రాణతృప్తినిఁగలిగించును. ఇట్లుప్రాణము(స్థూలసూక్ష్మ) శ రీరములరెంటిని కట్టుచున్నది. [అనఁగా నిలుపుచున్నది.)

శ్లో॥ ఏవం వివేచితం ప్రాణం ఉపాస్తే రుణద్ధిసః,
భ్రాతృవాన్ ద్విషతః సప్తమూర్ధ్నిఛిద్రవ్యవస్థితాన్॥ 73

తా॥ ఇట్లు విశదపఱచఁబడిన ప్రాణమునేవఁ డుపాసించునో వాఁడు ద్వేషించిన దాయాదులను, శిరస్సునందుగల ఛిద్రములందున్న వారినేఁ డు గుఱిని నిరోధించును.

శ్లో॥ భ్రాతృవ్యాః సుఃస్మోత్పత్తేః శబ్దాద్యాః సంగవృత్తయః,

ద్విషంతి చ ముముక్షుం తాః ప్రత్యగ్దృష్ట్యాపహారతః॥ 74
తా॥ తనతోఁగూడ జన్మించుటవలన శబ్దస్పర్శాదులు తనతోఁగలి
సిన వ్యాపారములు దాయాదులై (మోక్షేచ్ఛకలవానిని ద్వేషించుచు
న్నవి. ప్రత్యగ్దృష్టితో వ్యవహరించినపుడు వాటిపనులు నిలిచిపోవును క
నుక. (దాయాది-శత్రువు)

శ్లో॥ సేవంతేఽక్షిస్థితం ప్రాణం సప్తరుద్రాదిదేవతాః,
అక్షణా ఇత్యుపాస్తేయః సోఽన్నమక్షయమశ్నుతే॥ 75

తా॥ కంటియందున్న యేడుగురు రుద్రాదిదేవతలు సేవించుచున్న
వి. అవిక్షీణించనివని యెవఁడు పాసించునోవాఁడు, యన్నమును యక్ష
యముగాఁ బొందును.

శ్లో॥ కర్ణాదిసప్తఛిద్రేషు గౌతమాద్యృషి నామకాః,
స్థితాః ప్రాణా ఇతి ధ్యాయేద్వాచం చ బ్రహ్మవాదినీమ్॥ 76
తా॥ చెవులు మొదలైనయేడు ఛిద్రములలోను గౌతమాది ఋషిపే
రులతోనేడు ప్రాణములున్నట్లును, వాక్కు-బ్రహ్మమును బలుకుచున్న
దానింగాను ధ్యానింపవలయును. (కుడిచెవియందుఁ భరద్వాజ, యెడమ
చెవియందుఁ గౌతమ, కన్నులయందు విశ్వామిత్ర, జమదగ్న్యులు, నాసి
కయందువసిష్ఠ, కశ్యప వాక్కు-యత్రిఇవిఋషుల పేర్లు

శ్లో॥ హిరణ్యగర్భరూపేణ సర్వభుక్స్యా దుపాసకః,
ఇతి గార్గ్యమతం బ్రహ్మ బ్రాహ్మణేఽస్మి న్ప్రపంచితమ్॥ 77

తా॥ ఉపాసకుఁడు హిరణ్యగర్భుని రూపమునుబొంది, యన్నియనుభ
వములుకలవాఁడగును,అనఁగా సర్వజ్ఞుఁడగునని గార్గ్యుఁడిట్లుబ్రహ్మమతము
ను, యీ బ్రాహ్మణమందు విస్తరించెను,

శ్లో॥ గార్గ్యోక్తం బ్రహ్మ విస్తృత్య తన్నిరాసాయ సాంప్రతం,
తృతీయబ్రాహ్మణే ప్రాహ రాజ్ఞోక్తం బ్రహ్మ విస్తృతమ్ 78
తా॥ ఇట్లు గార్గ్యుఁడుచెప్పిన బ్రహ్మమును విస్తరించి చెప్పి, దానిని
నిరసించుటకై మూఁడవ బ్రాహ్మణమందు రాజుచెప్పిన బ్రహ్మమును
విస్తరించి చెప్పుచున్నాఁడు

శ్లో॥ ప్రథమ బ్రాహ్మణే రాజా బ్రహ్మ యద్యప్యశేషతః,

ఉవాచాథాపి సత్యస్య సత్యతా నైవ విస్తృతా. 79

తా॥ మొదటి బ్రాహ్మణమందుఁ బూర్తిగా బ్రహ్మమునుగూర్చి చెప్పినాఁడు. కాని, మఱియు సత్యముయొక్క సత్యత్వమును విస్తరించి చెప్పలేదు.

శ్లో॥ సత్యసత్యత్వవిస్తారముఖేన ప్రతిపాద్యతే,
నిష్ప్రపంచబ్రహ్మతత్త్వం తృతీయబ్రాహ్మణే స్ఫుటమ్. 80

తా॥ సత్య సత్యమును విస్తరించి చెప్పు సందర్భములో నిష్ప్రపంచ బ్రహ్మతత్త్వమును మూఁడవ బ్రాహ్మణములో స్పష్టముగాఁ జెప్పుచున్నాఁడు. [నిష్ప్రపంచ—ప్రపంచములేని]

శ్లో॥ ద్వే ఏవ బ్రహ్మణో రూపే ప్రపంచస్యాముపాగతే,
మూర్తామూర్తాత్మకే యాభ్యామరూపం బ్రహ్మ రూప్యతే 81

తా॥ ప్రపంచరూపమునుఁ బొందినవి మూర్తము యమూర్తమునని బ్రహ్మమునకు రెండు రూపములు కలవు. ఏ రెంటితో అరూపమైన, బ్రహ్మము రూపింపఁబడెనో.

శ్లో॥ మూర్తామూర్తం ప్రపంచశ్చ వాసనా [illegible] ద్వయం,
సవాసనమిదం రూపం అన్యదు చేతి వా ద్వయమ్. 82

తా॥ మూర్తామూర్తమును, వాసనయునను, [illegible] [రెండు రూపములు] లేక వాసనతోఁగూడిన రూపము, [illegible] లేని [illegible] రూపము; అనికాని,—

శ్లో॥ సంనివేశో నేత్రద్వయోర్యస్య [illegible] ముచ్యతే,
క్షిత్యంబ్వగ్నిత్రయం మూర్తమమూర్తం [illegible] ద్వయమ్. 83

తా॥ నేత్రముల రెండు మూపులను [illegible] కలదో యది మూర్తరూపము. భూమి, నీరు, అగ్ని, [illegible] మూర్తములు. వాయ్వాకాశములు రెండును యమూర్తములు.

శ్లో॥ మూర్తం మర్త్యం శీఘ్రనాశాత్ [illegible],
ప్రత్యక్షత్వాత్సదిత్యుక్తం అమూర్తం [illegible]॥ 84

తా॥ మూర్తవస్తువు మర్త్యమనఁబడును. (మర్త్య—[illegible] కలది.) కారణమేమనిన; —శీఘ్రముగ నశించుననుట. [illegible] [ప్రమాణ

ము] (గూడియుండుటవలనను యున్నది. ప్రత్యక్షమైయున్నందున సత్త నంబడెను. అమూర్తమందీధర్మములు విపరీతములు.

శ్లో॥ తన్నశ్యతి విలంబేనేత్యమృతం వ్యాప్తిమత్వతః,
యత్పరోక్షమత స్తత్స్యాన్మూర్తామూర్తాత్మకం జగత్ ॥ 85

తా॥ అమూర్తము విలంబముగా నశించును గనుకనది యమృతము వ్యాపించియున్నందునం బరోక్షము. ఇట్లు మూర్తామూర్తముల మొత్తము జగత్తు.

శ్లో॥ అధ్యాత్మమధిదైవం చ ద్విధా సత్యం వ్యవస్థితం,
ప్రసిద్ధముభయత్రాపి స్థూలసూక్ష్మవపుర్ద్వయమ్ ॥ 86

తా॥ సత్యము యధ్యాత్మమని, యధిదైవమని, రెండువిధమున నేర్పడినది. ఈరెండును స్థూలసూక్ష్మదేహము లనంబడును.

శ్లో॥ స్థూలసారతయా జ్ఞేయే చక్షురాదిత్యమండలే,
మూర్తమ ర్త్యపరిచ్ఛిన్న ప్రత్యక్షత్వ విశేషితే॥ 87

తా॥ చక్షుస్సునందు స్థూలములైన మూర్తమర్త్యపరిచ్ఛిన్న ప్రత్యక్షములు కలవు. సూర్యునందీ ధర్మములు సూక్ష్మములైయున్నవి. ఇది యీరెంటి విశేషము.

శ్లో॥ అమూర్తామృతసంవ్యాప్తపరోక్షత్వేస్తు సంయుతం,
ఉభయత్రస్థితం లింగమామూర్తరస ఉచ్యతే ॥ 88

తా॥ లింగశరీరము రెంటియందును యమూర్తరసమైయున్నది. ఆ లింగము; అమూర్తము, యమృతము, సంవ్యాప్తము, పరోక్షత్వము, యనువిశేషముగానున్నది.

శ్లో॥ సారాసారయుతే రూపే మూర్తామూర్తే ఉదీరితే,
అరూపం బ్రహ్మరూపాభ్యాం వ్యవహారే నిరూప్యతే. 89

తా॥ సారమూర్తము, యసారమూర్తము; సారామూర్తము, యసారామూర్తమను రూపములు రెండు. రూపములేని బ్రహ్మము వ్యవహారమందు రెండు రూపములతో నిరూపింపఁబడును.

శ్లో॥ మూర్తామూర్తే బ్రహ్మరూపే ఇతి పక్షో నిరూపితః,
ప్రపంచతద్వాసనే ద్వే రూపే ఇత్యేవ వర్ణ్యతే. 90

తా॥ మూర్తామూర్తములు రెండు రూపములు బ్రహ్మమునకు నిరూపింపఁబడును. ప్రపంచము, దానివాసన, యీరెండును రూపము లనియె వర్ణింపఁబడెను.

శ్లో॥ ప్రపంచో నామ పూర్వోక్తం మూర్తామూర్తద్వయం భవేత్,
సద్వాసనా విచిత్రాః స్యురనంతా లింగమాశ్రితాః 91

తా॥ ప్రపంచమనునది మూర్తమని, యమూర్తమని రెండగును. లింగము నాశ్రయించిన సద్వాసనలు విచిత్రములు; అనంతములు.

శ్లో॥ అనేకవాసనాచిత్రం తల్లింగం పటభిత్తివత్,
మాయేంద్రజాలసదృశం వ్యామోహాస్పదమాత్మనః. 92

తా॥ ఆ లింగశరీరము వస్త్రమువలెను గోడవలెను, యనేక వాసనల నెడుచిత్రములతోఁగూడి యున్నది. మాయ, యింద్రజాలమువంటిదై, యాత్మ; మోహమునకు స్థానమైయున్నది.

శ్లో॥ ఏతావన్మాత్రఆత్మేతి తత్రభ్రాంతా నిరాగమాః,
బౌద్ధకాణాదసాంఖ్యాద్యాస్తర్కమాత్రోపజీవినః, 93

తా॥ యుక్తి మాత్రమునే యవలంబించి, వేదప్రామాణ్యము నంగీకరింపనందున యాత్మ యిట్టిదను విషయమున బౌద్ధులు, కాణాదులు, సాంఖ్యులును భ్రాంతి కలిగియున్నారు. (కాణాద-తర్కమతము).

శ్లో॥ ఏకైకాం వాసనాం తత్ర ప్రతిక్షణవినశ్వరీం,
ఆహుః క్షణికమాత్మానం బౌద్ధా విజ్ఞానవాదినః. 94

తా॥ ఒక్కొక్క వాసనను ప్రతిక్షణమందును నశించు దానినిగా నా గ్రంధములందుఁ జెప్పుచున్నారు. విజ్ఞానమే యాత్మయని వాదించు బౌద్ధులు యాత్మను క్షణికమను చున్నారు. (అనఁగా నీక్షణమందున్న యాత్మనశించి, క్రొత్త యాత్మ రెండవ క్షణమందుః బుట్టునని వారి మతము).

శ్లో॥ ఆత్మనోద్రవ్యభూతస్య గుణా బుద్ధ్యాదయో నవ,
వాసనాత్వేన వేదోక్తా ఇతివై శేషికాదయః, 95

తా॥ ద్రవ్యమైయున్న యాత్మయొక్క గుణములగు బుద్ధ్యాదులఁ దొమ్మిదింటినే వాసనలని, వేదమందుఁ జెప్పబడెనని వైశేషికులందురు.

(వైశేషికులు-తార్కికులు) (బుద్ధి, సుఖ, దుఃఖ, ఇచ్ఛ, ద్వేష, ప్రయత్న, ధర్మాధర్మ, సంస్కారములు, తొమ్మిది యాత్మగుణములు,)

శ్లో॥ త్రిగుణం యత్ప్రధానం తత్పురుషార్థేన హేతునా,
పరివర్తతే వాసనాత్వక్లృప్తిస్తత్రేతి కాపిలాః। 96

తా॥ మూఁడుగుణములు (సత్వ, రజ, స్తమములు) గలప్రధానము (ప్రకృతి] నునది పురుష ప్రయోజనమును సాధించుటకుఁ బ్రవర్తించుట యే వాసన యని కల్పింపఁబడినదని కపిలమతము నంగీకరించినసాంఖ్యులందురు.

శ్లో॥ అనంతకల్పోపచయా అనంతా ఏవ వాసనాః
ఉదాహరణమాత్రం తు దృష్టాంతైరిహ వర్ణ్యతే॥ 97

తా॥ అంతములేని కల్పనలవృద్ధి కలవాసన లనంతములయి యున్నవి. దృష్టాంతములతో నుదాహరణముమాత్రము వర్ణింతుము,

శ్లో॥ హారిద్రం వసనం యద్వత్సం సర్గాత్పీతతాం వ్రజేత్,
తద్వన్నార్యాదిసం సర్గాల్లింగం రాగాది మద్భవేత్॥ 98

తా॥ పసుపుబట్టయెట్లు పుసుపుసంసర్గ వశమున పచ్చదనము నొందుచున్నదో యట్లు స్త్రీధనాది సంపర్కమువలన లింగశరీరము రాగాదుల గూఁడియున్నది,

శ్లో॥ ఈషత్పాండుశ్చ పురుషః స్యాత్స్వచ్ఛః శ్వేతకంబళః.
తథేషచ్ఛ్రద్ధయా యుక్తం స్వతో రోషాది భాగపి॥ 99

తా॥ వాసనావిచిత్రతనే చెప్పుచున్నారు.) కొంచెము తెలుపు, కాఠిన్యము, స్వచ్ఛత, కలిగి కంబళముండును, అట్లేయాత్మ శ్రద్ధతోను, రాగ, రోషాదులతోను దానుండును.

శ్లో॥ ఇంద్రగోపాదిరక్తః స్యాత్స్వత ఏవ తథా మనః
వివిక్తదేశస్థస్యాపి విషయగ్రహణం క్వచిత్ ॥ 100

తా॥ ఆరుద్రపురుగు స్వతస్సిద్ధముగానే యతియెఱ్ఱగానుండినను, యొకానొకప్పుఁడు రంగులుమారులాగున, మనస్సురహస్యస్థలమందున్న వానికింగూడ నొక్కొక్కప్పుఁడు మనస్సువిషయములను గ్రహించును.(దాని స్వభావమని తా॥)

శ్లో॥ అగ్నేరర్చిర్యథా భాస్వ[illegible] క్వచిత్, 101
వేదశాస్త్రవిదప్యన్యాన్బాధతే [illegible]॥

తా॥ వెలుఁగుచున్నయగ్నిజ్వాలయెట్లు కాల్చివేయుచున్నదో, యట్లునొక
ప్పుఁడు వేదశాస్త్రములు తెలిసిన పండితుఁ[illegible] [illegible]యుపద్రవ
ములచేత (నితరులను) బాధించును. ([illegible])

శ్లో॥ సితాంభోజం యథా సౌమ్యం [illegible] , 102
జన్మనైవ తథా చిత్తం [illegible]॥

తా॥ తెల్లతామరపువ్వెట్లు[illegible], సువాసన[illegible] సౌమ్యము సహ
జముగా నగుచున్నదో, యట్లు[illegible] ([illegible]) మనస్సు
శమదమాదులతోఁ గూడియున్న[illegible].

శ్లో॥ తీవ్రవిద్యుద్యథా [illegible] , 103
తథా హిరణ్యగర్భస్య [illegible]॥

తా॥ తీవ్రమైన మెరుపు [illegible] మున్నదో,
యట్లు హిరణ్యగర్భునకు సర్వ[illegible] [illegible]

శ్లో॥ తాము పాసీస ఆపో[illegible] 104
రజస్సత్వతమోయోగా[illegible]॥

తా॥ ఆవాసనను పా[illegible] [illegible] మగుదు.
[illegible] సమ చిత్రమై
రజస్సత్వతమోగుణములన్ని[illegible]
యున్నది.

శ్లో॥ ప్రపంచవాసనే [illegible] , 105
తభేదమనిదం[illegible] ఇతి [illegible]

తా॥ ప్రపంచము, వాసన[illegible] [illegible] యింత
[illegible] మును
వఱకుఁజెప్పఁబడినది. ఇఁకమీఁద[illegible]
కలదనుపక్షమిపుడు చెప్పఁబడును.

శ్లో॥ సవాసనం జగత్[illegible] 10[illegible]
సచ్చిత్యే[illegible]

తా॥ వాసనలతోఁగూడిన [illegible]
చెప్పఁబడెను. సత్తు, చిత్తు ([illegible]

సత్యము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ సత్యస్య సత్యమనిదం వక్తవ్యం శిష్యతే తతః ,
ఆదేశోఽనంతరం తస్య క్రియతేఽనన్యమానినః ॥ 107

తా॥ సత్యసత్యత్వము; అనిదంరూపము (బ్రహ్మమునకు) చెప్పవలసి మిగిలినది. కనుక నుపనిషత్తులలోని యాదేశము (-విధివాక్యము) ప్రమాణమక్కఱలేదను వానికిఁ దరువాతఁ జెప్పఁబడును.

శ్లో॥ ఆదేశో నేతి నేతీతి బ్రహ్మతత్త్వావబోధకః,
యథాయముపపద్యేత తథా సమ్యఙ్నిరూప్యతే. 108

తా॥ "అథాత ఆదేశో నేతి నేతి నహ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి" ఇత్యాదిగా నుపనిషత్తులోని, వాక్యము బ్రహ్మతత్వమును, బోధించుచున్నది. అది యేవిధమున సిద్ధమైనదో యావిషయమిఁక నిరూపింపఁబడుచున్నది.

శ్లో॥ ఇతిశబ్దేన చిద్భాస్యమనూద్య ప్రతిషిధ్యతే,
నకారేణ ద్విరుక్తిస్తు వీప్సా కృత్స్ననిషిద్ధయే॥ 109

తా॥ "ఇతి" యనుశబ్దము చిత్తుచేత భాసించిన (ప్రపంచమును) దాసిని నకారముతో నిషేధింపఁబడు చున్నది. నేతియనుపదము రెండుమారులుండుట యంతయునని, ముమ్మాటికినని, రెండర్థములలో నిషేధించును. (అనఁగా ముమ్మాటికి బ్రపంచముకాదు. పూర్తిగాఁబ్ర పంచముకాదు. అనినిర్ధారణకు

శ్లో॥ మూర్తం వా యది వా మూర్తమజ్ఞానం వాసనాఽథవా,
అధ్యాత్మమధిదైవం వా తత్సర్వం ప్రతిషిధ్యతే ॥ 110

తా॥ (కృత్స్నార్థమును ప్రతిపాదించుచున్నాఁడు) మూర్తముకాని. యమూర్తముకాని, యజ్ఞానమైనకాని, వాసనయేకాని, యధ్యాత్మమో! అధిదైవమో! కానిమ్ము. ఈసర్వమును నిషేధించును. (నకారద్వయము

శ్లో॥ అథవాఽత్రేతి శబ్దౌ ద్వౌ జీవేశోపాధివాచినౌ,
నకారాభ్యాముపాధీ ద్వౌ నిషిధ్య బ్రహ్మ లక్ష్యతే॥ 111

తా॥ (వీప్సార్థము) ఇంకొకవిధమున ఈచోటి "ఇతి" శబ్దములు రెండును జీవోపాధి యీశ్వరోపాధినిఁ జెప్పును. నకారములు రెండును

క్రమముగా రెండుపాధులను నిషేధించి, బ్రహ్మమును లక్ష్యముఁగ
యును. [లక్ష్యము-సూచింపఁబడిన)

వివరణము;—సత్యము, జ్ఞానము, ఆనందము, బ్రహ్మమనిః
టిగాఁ జెప్పునది ముఖ్యార్థము. ఈకనఁబడుచున్న ప్రపంచము బ్రిష
ముకాదనుటవలన, నిదికానిది బ్రహ్మమని సూచితమగును. ఇట్లుచె
ట లక్ష్యార్థము. లోకములోఁబది వస్తువులున్నపుడు యిదికాదు. ౯
తొమ్మిదింటిని కాదనినపుడు పదియవదేయను నర్థమును లక్షణా వృ
చెప్పకచెప్పుచున్నది. లక్షణావృత్తి బోధించినయర్థము లక్ష్యము.

శ్లో॥ యథా మాత్రాదిసత్తేయం ప్రత్యక్షం విద్విసాక్షికా,
ప్రమాత్రాదేరభావోఽపి తథాత స్తేన లక్ష్యతే॥ 1

తా॥ తన్మాత్రలయొక్క సత్త ప్రత్యక్ష, సంవిత్తురెండును సాక్షు
గాఁ గలదియట్లో, యట్లే ప్రమాత మొదలైనవాటి యభావము చేత
యాత్మలక్ష్య మగుచున్నది.

శ్లో॥ అతిరోహితసంవిత్తో దృష్టిమాత్రాత్మకత్వతః
విన్నైవవాచకం శబ్దంబోధ్యో లక్షణయాప్యతః ॥ 1

తా॥ దృష్టిమాత్రిము తన స్వరూపమగుటవలన మూతపడనిసంవి
[—జ్ఞానము) కలదైనందున దానిఁజెప్పునట్టి పదమక్కఱ లేకుండఁగనే
క్షణావృత్తితో బోధింపఁబడును.

శ్లో॥ అనన్యానుభవేనైవ భావాభావాత్మభూమిషు,
ప్రత్యక్కూటస్థమాత్మానం పశ్యన్నాస్తే ఫలాత్మనా॥ 1

తా॥ భావస్థలమందు, నభావస్థలమందు, స్వానుభవముచేతఁ గూ
స్థాత్మను జూచును. ఫలచైతన్య రూపమునున్నది. [ఫలము- ప్రతిఫ
ము. ఈమాటలు బింబప్రతి బింబములన్నయర్థము. దీనినే ఫలచైతన
మందురు.)

శ్లో॥ అతో మంత్రాదిసంభేదో యత్ర యత్ర నివర్తతే,
తత్ర తత్రైకకః ప్రత్యక్స్వమహిమ్నైవ సిధ్యతి॥ 1

తా॥ (మంత్రు-ప్రమాత) ప్రమాత మొదలైన భేదమొక్కటొక్కట

కున్నదో, యక్కడక్కడ నొక్కొక్కప్రత్యగాత్మ భేదన మహిమతో సిద్ధించును.

శ్లో॥ ఏతద్వస్తు స్వతస్సిద్ధం ప్రమాత్రాద్య నపేక్షతః,
సర్వస్యైవ తతః సిద్ధేః కథం సిధ్యే త్తదన్యతః॥ 116

తా॥ ఈవస్తువు స్వతస్సిద్ధమైయున్నది. ఎట్లనిన— తెలియువాఁడు, తెలివి తెలియఁదగినది, అను సంబంధసంబంధు లవసరములేకయున్నందున సర్వముదానివలననేసిద్ధించినందున నితరమునుండియదియెట్లు సిద్ధించును.

శ్లో॥ తదిత్థం నేతి నేతీతి వాక్యం బ్రహ్మాత్మబోధకం,
జీవేశోపాధినిహ్నుత్యా లక్ష్యాఖండావసానతః॥ 117

తా॥ కనుకనిట్లు "నేతినేతి"యను వాక్యము జీవుని యుపాధిని, యీశ్వరోపాధినియణఁచి లక్ష్యమైన యఖండార్థమును బోధించుచున్నది.

శ్లో॥ ఇత్యేవమనిదంరూపం బ్రహ్మణః ప్రతిపాదితం,
నిర్నామ్న స్తస్య నామైతత్సత్యం సత్యమితి శ్రుతమ్॥ 118

తా॥ ఇట్లు బ్రహ్మముయొక్కయ నిదంరూపము– (ఇదికాదనునదొకరూపము) తెలుపంబడెను. పేరులేనియాత్మకు(బేరుసత్యమని శ్రుతిచెప్పుచున్నది.

శ్లో॥ సచ్చ త్యచ్చేతి సత్యాఖ్యాః ప్రాణా స్తే బ్రహ్మణాత్మనా,
ఆత్మవంత స్తతో బ్రహ్మ సత్యం సత్యమితీరితమ్॥ 119

తా॥ సత్; చ–సచ్చ త్యత్; చ–త్యచ్చ, అనునివిసత్యములనెడు ప్రాణములు. అవిబ్రహ్మస్వరూపముచేత నాత్మవంతము లగుచున్నవి. కనుక, బ్రహ్మముసత్యము. అనఁగాఁ బ్రాణాదులకు సత్యసత్యత్వము బ్రహ్మమువలననేకలిగెనుగాని, స్వతఃలేవని తా॥)

శ్లో॥ అజాతశత్రుర్యాం విద్యాం బ్రాహ్మణై స్త్రిభిరు క్తవాన్
తద్వ్యాఖ్యానేన సంతుష్యాద్విద్యాతీర్థ మహేశ్వరః॥ 120

ఇతి శ్రీవిద్యారణ్య విరచితే అనుభూతిప్రకాశే అజాతశత్రువిద్యా ప్రకాశో నామ చతుర్దశోఽధ్యాయః.

తా॥ఏవిద్యనజాతశత్రు మహారాజుముగ్గురుబ్రాహ్మణములతోఁజెప్పెనో దానిని వ్యాఖ్యానించుటచేతవిద్యాతీర్థమహేశ్వరుఁడుసంతోషించుఁగాక!

ఇట్లు శ్రీవిద్యారణ్యవిరచితానుభూతి ప్రకాశమందజాత
శత్రువిద్యాప్రకాశమునకుఁ బంకుపల్లి-మల్లయ్య
శాస్త్రి కృతాంధ్రానువాదము.
పదునాల్గవ ప్రకరణము.

శ్రీశ్రీశ్రీ

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

పంచదశోధ్యాయము.

శ్లో॥ మైత్రేయ్యై యాజ్ఞవల్క్యో యాం చతుర్థబ్రాహ్మణేఽబ్రవీత్,
ససాధనాం బ్రహ్మవిద్యాం విస్పష్టం వ్యాకరోతి తామ్. 1

తా॥ మైత్రేయికొఱకు యాజ్ఞవల్క్యుఁడే బ్రహ్మవిద్యను దాని సాధనములతోఁగూడ స్పష్టముగా నాలుగవ బ్రాహ్మణమునం దుపదేశించెనో యావిద్యను చెప్పుచున్నాను.

శ్లో॥ చిత్తస్య కర్మహేతుత్వాత్తత్త్యాగో జ్ఞానకారణం,
ఇతి దర్శయితుం ప్రాహ శ్రుతిరాఖ్యాయికాం శుభామ్. 2

తా॥ పనులు చేయించుటకు మనస్సు కారణమగుటచేత నామనస్సును విడుచుటయే జ్ఞానమునకు హేతువు. అని చెప్పుటకు శ్రుతియొక యాఖ్యానమును జెప్పుచున్నది

శ్లో॥ ఏషణాత్రయసంన్యాసో చిత్తత్యాగేన లక్ష్యతే,
జ్ఞానస్య హేతుః సంన్యాసః ఇతి శాస్త్రేషు డిండిమః ॥ 3

దారైషణము, ధనైషణము, పుత్రైషణమను మూఁడీషణములు (—లో

రికలు.) వాటినివిసర్జించుటయేమనస్సునువిడిచిపెట్టుటయనుదానికర్థము. సంన్యాసము జ్ఞానముఁ గలిగించునని శ్రుతిచాటుచున్నది.

శ్లో॥ ద్వివిధః కర్మసంన్యాసః ఫలసాధనభేదతః ,
ఫలాయ జ్ఞానినస్త్యాగో జిజ్ఞాసోర్జ్ఞానసిద్ధయే ॥ 4

తా॥ ఫలభేదముచేతను, సాధన భేదముచేతను, కర్మసంన్యాసము రెండువిధములు. జ్ఞానియొక్క సంన్యాసము (జీవన్ముక్తి) ఫలముకొఱకు. మోక్షము నిచ్ఛయించువానికి సంన్యాసము జ్ఞానమనేఁడు ఫలమును గలిగించును.

శ్లో॥ జ్ఞానిత్వాద్యాజ్ఞవల్క్యోయం జీవన్ముక్తి ఫలేచ్ఛయా,
చిత్తవిక్షేపబాహుళ్యం గార్హస్థ్యం త్యక్తుమిచ్ఛతి॥ 5

తా॥ జ్ఞానిఁయగుటవలన యాజ్ఞవల్క్యుఁడు జీవన్ముక్తినిఁగోరి మనస్సును బహువిధములు చలింపఁజేయునది కనుక గృహస్థభావమును విడిచిపెట్టుటకు కోరుచున్నాఁడు.

శ్లో॥ నిదిధ్యాసస్వేతి శబ్దాత్సర్వత్యాగఫలం జగౌ,
న హ్యన్యచింతామత్యక్త్వా నిదిధ్యాసితు మర్హతి॥ 6

తా॥ నిదిధ్యాసస్వ-ధ్యానముచేయుము. అనుమాటవలన సర్వమువిడిచినందునఁ గలిగిన ఫలము చెప్పఁబడెను. ఇతరచింతను విడువక ధ్యానించుటకు శక్యముకాదు.

శ్లో॥ నిరంతరం విచారోఽయః శ్రుతార్థస్య గురోర్ముఖాత్,
తన్నిదిధ్యాసనం ప్రోక్తం తచ్చైకాగ్ర్యేణ లభ్యతే. 7

తా॥ గురువువలన వినిన యర్థమును యెల్లప్పుడు విచారణము చేయుట నిదిధ్యాసమనఁబడును. అది యేకాగ్ర్యము. (ఒక్క లక్ష్యమందు నిలుపుట) చేతఁగలుగును,

శ్లో॥ అనాత్మస్య రుచిశ్చిత్తే రుచిశ్చాత్మని చేద్భవేత్,
పుణ్యపుంజేన శుద్ధం తచ్చిత్తమేకాగ్ర్యమర్హతి॥ 8

తా॥ ఆత్మకానిదానియందు మనస్సున రుచిలేక పోవుటయు, నాత్మయందు రుచికలుగుటయు నేదికలదో, యది మహాపుణ్యముచేతఁ గలుగును. ఆ శుద్ధమైన చిత్తము యేకాగ్ర్యమును గలిగించును.

శ్లో॥ శుద్ధ్యంకురితమై కాగ్ర్యం వివేకేనాభి వర్ధయేత్,
ప్రియాప్రియ వివేకోఽతో మైత్రేయ్యా ఉపదిశ్యతే॥ 9

తా॥ చిత్తశుద్ధివలనఁగలిగిన యేకాగ్రతను వివేకముచేత వృద్ధినొందింప వలయును. కనుకఁబ్రియమేదియో, యప్రియమేదియో తెలిసికొనుటకై యీయుపదేశము మైత్రేయికిఁజేయఁబడుచున్నది.

శ్లో॥ సతిజాయాదిభోగేషు భోక్తర్యాత్మని చేష్యతే,
ప్రీతిస్తత్ర క్వముఖ్యేయం కుత్రాముఖ్యేతి చింత్యతామ్ ॥ 10

తా॥ మగఁడు, భార్యయిత్యాది భోగములందును, వాటిననుభవించు భోక్తయగు నాత్మ [తన]యందును, ప్రీతికలదు. అందుదేనియందు ముఖ్యప్రీతి? దేనియందముఖ్యప్రీతి? అనువిషయము నాలోచింప వలెను.

శ్లో॥ సదా భూయాసమేవాహం మా నభూవం కదాచన,
ఇత్యనోపాధికీ ప్రీతిః ప్రాణినామాత్మ నీష్యతే॥ 11

తా॥ ఎల్లప్పుఁడు నేనుందునుగాక! ఎపుడును నేనుండని వాఁడను కాకుందుఁగాక! అనెడు నిర్నిమిత్తప్రేమ ప్రాణులకాత్మయందే కలదు.

శ్లో॥ స్వసంబంధోపాధినైవ భోగ్యే ప్రీతిర్న తు స్వతః,
అన్యథావైరిభోగేఽపి భోగ్యత్వాత్ప్రీతి రాపతేత్ ॥ 13

తా॥ తనకు సంబంధించిన కారణముచేతనే భోగ్యములగు భార్యాదులందుఁ బ్రీతికలదు. స్వతఃకాదు. అనఁగానిర్నిమిత్తకముకాదు. అట్లు కాదందురా? శత్రువుల భోగ్యములుకూడ భోగ్యములేకదా! శత్రుభోగ్యములందేల ప్రీతిలేదు.

శ్లో॥ అవిచారేణపుత్రాదా యాప్రీతిస్తాం విచారతః,
ఆత్మన్యేవోపసంహృత్య చిత్తైకాగ్ర్యం వివర్ధయేత్ ॥ 13

తా॥ విచారములేకుండఁ బుత్రాదులందే ప్రీతినిగలిగి యున్నాఁడో దానిని విచారముతో నాత్మయందు నిలిపి చిత్తైకాగ్ర్యతను వృద్ధిసేయవలెను.

శ్లో॥ ఐకాగ్ర్యమచలం కృత్వా నిదిధ్యాసన కారణం,
* ఆత్మా ద్రష్టవ్య ఇత్యేతత్సూత్రం వ్యాఖ్యాతుమాదదే। 14

తా॥ నిశ్చలమైన యేకాగ్ర్యతను జేసినచో నిదిధ్యాసకలుగును. దాని

నితో నాత్మను జూడవలెను. అనుసూత్రమును వ్యాఖ్యానింపఁదలంచెను
* ఆత్మావా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యో మైత్రేయ్యాత్మనివా, అరేదృష్టే శ్రుతేమతేఇదం సర్వంవిదితమ్॥ ఇది బృహదారణ్యకములోని మూలము. ఇందాత్మను నిదిధ్యాసాదికములు వలనఁజూడవచ్చునని సూచింపఁబడినది. ఈసూత్రమునే విద్యారణ్యులు శ్లోకరూపమున యనువదించిరి. అ. సు. శర్మ.

శ్లో॥ ఆహాత్మశబ్దః ప్రత్యంచం తథాలోకేऽనుభూతితః,
అనేనాత్రాత్మశబ్దేన ప్రమేయం నిర్దిదిక్షితమ్॥ 15

తా॥'ఆత్మావాఅరేదృష్టవ్య' ఇత్యాది శ్రుతియందాత్మశబ్దమున కర్థము ప్రత్యగాత్మ, అనుభవమువలన లోకమందుఁ గూడనట్లే, ఇచటియా త్మశబ్దముచేతఁ బ్రమేయమేదియో యదినిర్దేశింపఁబడును, (ప్రమావిషయము ప్రమేయమనఁబడును. ప్రమయనఁగా యథార్థజ్ఞానమునకుఁబేరు యథార్థజ్ఞానమువలనఁ దెలియఁదగిన వస్తువుప్రమేయము.)

శ్లో॥ ద్రష్టవ్య ఇతి నిర్దిష్టా ప్రమితిర్దృశి ధాతునా,
అజ్ఞాతజ్ఞాపనం తవ్యప్రత్యయేనాభిధీయతే॥ 16

తా॥ ద్రష్టవ్య యనుశబ్దములో దృశధాతువున కర్థము ప్రమితి—యథార్థజ్ఞానము. తవ్య యను ప్రత్యయమునకుఁ దెలియని విషయమును దెలుపుట యర్థము.

శ్లో॥ అజ్ఞాత ఆత్మా వేదాంతజన్యజ్ఞానేన మీయతే,
ఇత్యేష ఏవ వాక్యార్థః నాప్రవృత్త ప్రవర్తనమ్॥ 17

తా॥ తెలియఁబడనియాత్మ వేదాంత వాక్యము వలనఁగలిగిన జ్ఞానముచేతఁ దెలియవలెను. అని యీవాక్యమున కర్థము. అంతేకాని, [కర్మకాండ వాక్యమందువలె] క్రియయందుఁ బ్రవర్తింపని వానిని క్రియయందుఁ బ్రవర్తింపఁజేయుట యర్థముకానేరదు.

శ్లో॥ నన్వహం ప్రత్యయేనాత్మా వేదాంత శ్రవణాత్పురా,
విజ్ఞాత ఇతి చేన్నైవం సర్వాత్మా నవబోధనాత్॥ 18

తా॥ ఆక్షేపము ఓయీ! అహంప్రత్యయము – నేననుజ్ఞానముచేత నాత్మ వేదాంతవాక్యము వినుటకుఁబూర్వమే తెలియఁబడియుండఁగా

గ్రా త్తగా వేదాంతవాక్యమువలనఁ గలిగినదన నేల? — అట్లుకాదు. అహంప్రత్యయమువలన నొక్కయాత్మయే తెలియఁబడినదిగాని, యది సర్వాత్మభావము కలదని తెలియఁబడలేదు.

శ్లో॥ లింగదేహపరిచ్ఛిన్నరూపగ్రాహిణ్యాహంమతిః,
సార్వాత్మ్యమాత్మనస్తత్త్వం తదజ్ఞాతమహంధియా. 19

తా॥ లింగశరీరమందుఁ గొలఁదిగా ప్రతిబింబించిన యాత్మయం దహంబుద్ధి యదివఱకుఁ గలదు. సర్వాత్మతత్త్వము యహంబుద్ధివలనఁ తెలియలేదు

శ్లో॥ సర్వాసూపనిషత్స్వేతత్సార్వాత్మ్యం ప్రతిపాద్యతే,
కార్యజ్ఞేయసమాప్తిః స్యాత్సార్వాత్మ్యస్యావబోధతః, 20

తా॥ అన్ని యుపనిషత్తులందీ సర్వాత్మ భావము చెప్పఁబడినది. సర్వాత్మత్వము తెలిసినందువలనఁ జేయవలసిన కార్యములేదు. తెలియఁదగిన వస్తువు మఱియొకటియు నుండదు.

శ్లో॥ ఆత్మా ద్రష్టవ్య ఇత్యుక్త్వా తత్యో [illegible] తా,
శ్రోతవ్య ఇత్యాదినా తు విచార ఉపదర్శ్యతే. 21

తా॥ ఆత్మ చూడఁదగినదను మాటచేతఁ దర్శనము [illegible] డెను. శ్రోతవ్యమను పదముచేత విచారము [illegible] ను.

శ్లో॥ శ్రుత్యర్థావిష్కృతే శ్రోతుః శబ్దశక్తివివేకకృత్,
శ్రుతిలింగాదికో న్యాయః ప్రోక్తః [illegible] 22

తా॥ శ్రుతి లింగ వాక్యప్రకరణ స్థానసమాఖ్య [illegible] మీమాంసా [illegible] మనను న్యాయము శ్రుతుల యర్థమును స్పష్ట [illegible] నీ విషయము 'శ్రోతవ్యః' యను పదము [illegible] చెప్పఁబడుచున్నది.

శ్లో॥ అర్థాసంభావనోచ్ఛేదీ తర్క [illegible],
వేదశాస్త్రావిరోధ్యత్ర తర్క [illegible] 23

తా॥ విషయమును సరియైనదిగా [illegible] విష (ఊహ) వేదమునకు, శాస్త్రమునకు, విరోధము [illegible] యమున గ్రహింపఁదగినది. అట్లుకాని తర్కమును [illegible]

శ్లో॥ అపరాయత్తబోధో౽త్ర నిదిధ్యాసన ముచ్యతే,
ధ్యానశంకానివృత్త్యర్థం విజ్ఞానేనేత్యుదీరణాత్, 24

తా॥ ఇతరాధీనముకాని జ్ఞానము, నిదిధ్యాసమనఁబడును. ధ్యానమందు శంకలేకుండుటకు విజ్ఞానముతోఁ దెలియవలెనని చెప్పఁబడినది.

శ్లో॥ ద్రష్టవ్య ఇతి విజ్ఞానముద్దిశ్య శ్రవణం తథా,
మననం చ విధాయాథ విజ్ఞానమవధిం జగౌ. 25

తా॥ ద్రష్టవ్య ఇతి పదముతో విజ్ఞానము నుద్దేశించి శ్రవణ మననములు విధించెను. కనుక శ్రవణ మననములకు విజ్ఞానమే యవధి. (అనఁగా విజ్ఞానముకలిగెవఱకును శ్రవణమననములు చేయవలెనని తా॥)

శ్లో॥ నన్వనాత్మా న విజ్ఞాతఆత్మదర్శనమాత్రతః,
తతో౽కృత్స్నత్వదోష శ్చేన్నైవం సర్వస్య వేదనాత్. 26

తా॥ ఆత్మ దర్శనమాత్రమే చెప్పుటచేత ననాత్మ చూడఁబడలేదు. కనుక, సర్వము కనఁబడుటయను మాట తప్పుగాదా? అని యందువేమో! అట్లనరాదు. ఏమనిన—సర్వము తెలియఁబడినందున.

శ్లో॥ ఆత్మనోదర్శనేనేదం దృష్టం స్యాదఖిలం జగత్,
పరిత్యజ్యాత్మత్రైకయాథాత్మ్యాత్కార్యకారణవస్తునః. 27

తా॥ ఆత్మ కనిపించఁగానే యీ జగత్తంతయుఁ గనఁబడినదగును. కారణమేమనిన—కార్యకారణ వస్తురూపమాత్మ గనుక ప్రత్యగాత్మ యొక్క నిజస్వరూపము తెలిసినందువలన (సర్వజగత్తు తెలియునని తా॥)

శ్లో॥ కార్యాత్మా కారణాత్మా చ ద్వావాత్మానౌ పరాత్మనః,
ప్రత్యగ్యాథాత్మ్యమోహోత్థౌ మోహే నష్టే వినశ్యతః. 28

తా॥ కార్యాత్మయని కారణాత్మయని పరాత్మకు రెండాత్మలు, ప్రత్యగాత్మ యాథాత్మ్యము తెలియనందువలనఁ గలుగుచున్నవి. ఆ యజ్ఞానము నశించినప్పుడా రెండును నశించును.

శ్లో॥ మోహతత్కార్యయోర్బాధే ప్రత్యక్సర్వమితీర్యతే,
అతః ప్రతీచి విజ్ఞాతే సులభం సర్వవేదనమ్. 29

తా॥ అజ్ఞానము, దానికార్యము నశింపఁగానే ప్రత్యక్కు సర్వమనఁబడును. కనుకఁ బ్రత్యక్కు తెలియఁగానే సులభముగా సర్వము

తెలియును.

శ్లో॥ తత్రైవం సతి యో మూఢః సమస్తవ్యస్తరూపతాం,
జ్ఞాతవ్యాం మనుతే తాం తు వేద ఏవ నిషేధతి. 30

తా॥ ఈలాగుననుండఁగా, నేమూఢుఁడు సమస్తరూపము వ్యస్తరూపముకల భావము తెలియఁదగినదని తెలిసికొనును, ఆభేదమును వేదమే నిషేధించుచున్నది.

శ్లో॥ యో విప్రజాతిశ్చైతన్యాగన్యద్వస్త్వితి మన్యతే,
కైవల్యాత్తం పరాకుర్యాద్విప్రజాతిః పరాఙ్ముఖమ్. 31

తా॥ బ్రాహ్మణుఁడై పుట్టినవాఁడెవ్వఁడు చైతన్యముకంటె నితరవస్తువు కలదని తలఁచునో, కైవల్యము (ఏకత్వము)నకుఁ బరాఙ్ముఖుఁడైయున్న యాతనిని బ్రాహ్మణులందఱు పరాభవింతురు.

శ్లో॥ బ్రాహ్మణోఽహమితి భ్రాంత్యాబృహస్పతిసవాదిషు,
ప్రవృత్తోలభతే జన్మేత్యేష వాస్య పరాభయః. 32

తా॥ నేను బ్రాహ్మణుఁడనను భ్రాంతితో యజ్ఞాదులందుఁ బవఁడు ప్రవర్తించునో (వాఁడు) మరల జన్మనొందును. ఇదియే వానికిఁ బరాభవము.

శ్లో॥ విప్రత్వవత్ క్షత్రిలోకదేవభూతాదికం జగత్,
స్వస్మాద్భేదేన పశ్యంతం క్లేశయేదపరాధినమ్. 3፧

తా॥ బ్రాహ్మణత్వమునువలెనే క్షత్రియ, [illegible], భూతములు, మొ॥ లగు జగత్తును దనకంటెవేఱని చూచునపరాధిని (ఆ జగ[illegible]) [illegible]ధించును

శ్లో॥ యదస్తి తన్న జానాతి యన్నాస్తి [illegible]తే,
ఇత్యేవమపరాధోఽస్య విద్యతే [illegible]. 3

తా॥ ఏదియున్నదో దానిం దెలియఁడు. ఏది [illegible] దాని జూచును, ఇట్టిదే భేదమునుజూచు వాని[illegible].

శ్లో॥ యోన్యథాసంతమాత్మాన[illegible]ప్రతి[illegible] ;
కిం తేన న కృతం పాపం చో[illegible].

తా॥ ఒక విధముగానున్న యాత్మను [illegible]ము [illegible] తన్నుదానే దొంగిలించిన వాఁడగును. [illegible] యేపాపము

జేయఁడు? (అన్ని పాపములను జేసినవాఁడే యగుచున్నాఁడని తా॥)

శ్లో॥ అపోహితత్వాజ్జాత్యాదిదర్శనస్యేహ కిం పునః,
ద్రష్టవ్యమిత్యతోవక్తి సర్వాఖండత్వదర్శనమ్. 36

తా॥ జాతి మొదలైనవాటిని జూచుట బాధితమైనందున నింకేమి చూడవలెను? అని శంకకలుగఁగా శ్రుతి సర్వాఖండత్వము చూడఁదగినదని చెప్పుచున్నది.

శ్లో॥ ప్రత్యక్త్వేన య ఆభాతి ప్రత్యగ్బుద్ధిప్రమాణతః,
తావన్మాత్రైకయాథాత్మ్యముక్త్వా జాత్యాది దృశ్యతామ్. 37

తా॥ ప్రత్యగాత్మ భావముతో నేది కనంబడుచున్నదో, యాప్రత్యగాత్మతోఁ దెలిసికొన్నంతవఱకును బూర్వమందుఁజెప్పినజాత్యాదులు చూడవలెను. (అనఁగాఁ జ్ఞాతవేరుగాను, జ్ఞేయమువేరుగాను, ద్వైతజ్ఞానమున్నంతవఱకును జాత్యాదులున్నవని యెఱుంగనగును. ఆపిమ్మట లేవని తా॥)

శ్లో॥ ఏవం శ్రోతవ్య ఆత్మాయం సమాప్తిః శ్రవణే విధిః,
కథం మంతవ్య ఇత్యత్ర దుందుభ్యాదినిదర్శనమ్. 38

తా॥ ఇంతవఱకు శ్రవణవిధి చెప్పఁబడినది. ఇఁక మననమెట్లో చెప్పఁబడుచున్నది. అందు దుందుభిదృష్టాంతముగాఁ జెప్పఁబడెను. దుందుభి-వాద్య విశేషము. యుద్ధాదులందు దీనిని వాడుదురు.

శ్లో॥ స్థితౌ జనౌ లయేఽప్యేతజ్జగదాత్మాతిరేకతః,
నాస్తీత్యేతత్క్రమేణాత్ర దృష్టాంతైః ప్రతిపాద్యతే. 39

తా॥ సృష్టి స్థితిలయములందు జగత్తాత్మకు భిన్నముగా లేదను విషయము క్రమముగాఁ దృష్టాంతములతో నిందు వివరింపఁబడును.

శ్లో॥ యథా దుందుభిశబ్దత్వసామాన్యాదుత్థితాన్పృథక్,
నాదాతుంశక్నుయాత్కశ్చిద్విశేషానసికోశవత్. 40

తా॥ దుందుభి శబ్దమువలె వేఱువేఱఁబుట్టిన విశేషముల నెవఁడును, కత్తులసంచిని పట్టుకొనలేనట్లు గ్రహింప సమర్థుఁడుకాఁడు.

శ్లో॥ తద్వదాత్మాతిరేకేణ నాత్మీయోఽర్థోమనాగపి,
యతః సమీక్షితుం శక్యస్తేనాసౌ రజ్జుసర్పవత్. 41

తా॥ అట్లే యాత్మకు భిన్నముగాఁదన సంబంధమైన పదార్థమును రవంతయును జూచుటకు నే హేతువుచేతఁజూడ శక్యముకాదు. దానిచేత నాకనఁబడుచున్న పదార్థము రజ్జు సర్పమువంటిది. (అనఁగా త్రాటియందారోపించిన సర్పము పరిశోధించినపుడు కానరాదని తా॥)

శ్లో॥ సామాన్యం తద్విశేషశ్చ తద్విశేషా ఇతిత్రయః,
దుందుభిస్తస్య చాఘాతఃశబ్దశ్చ త్యైభిరీరితాః. 42

తా॥ సామాన్యము, దానివిశేషము. విశేషములోని విశేషములు ఈ మూఁడును దానిని వాయించుటకు దానివలన వచ్చిన ధ్వనికిని సాటియైనవని చెప్పఁబడెను.

శ్లో॥ సామాన్యం దౌందుభేశ్శబ్దః వీరాది రససంయుతః,
విశేషస్తద్విశేషాస్తు నీచోచ్చాదివిభేదినః. 4

తా॥ దుందుభియొక్క శబ్దము సామాన్యము. ఆశబ్దము వీరారసములతోఁగూడుట విశేషము. ధ్వనిలోని భేదములైన హెచ్చుతగ్గుల విశేషములో విశేషములు.

శ్లో॥ నీచాదిభేదినః శబ్దాః వీరాదిరససంయుతే,
అంతర్భవంతి సోప్యంతర్గత స్సామాన్యదుందుభిధ్వనౌ.

తా॥ హెచ్చుతగ్గు భేదములుగల శబ్దములు వీరాదిరసయుక్తశబ్దమునందంతర్భావమునొందును. ఆరససంయుక్తశబ్దము దుందుభి ధ్వనియందంతర్భవించుచున్నది.

శ్లో॥ ఏవం శంఖేఽపి వీణాయాం యోజయిత్వా పునః పునః,
శంఖ దుందుభివీణాఖ్యధ్వనిసామాన్య యోజయేత్.

తా॥ ఇట్లే శంఖమందు, వీణయందు మాఱుమాఱిదె నూహించి, శంఖదుందుభి వీణాధ్వనుల నొకదానియందింకొక దానివిశేషమును, యంతర్భావమును సమన్వయించుకొనవలెను.

* శ్లో॥ ధ్వనిత్రయం మహాశబ్దసామాన్యంతర్గతం వేదితా,
వివక్షయాం శంఖభేరీవీణా ధ్వనిర్ ఉదీరితాః.

తా॥ మూఁడుధ్వనులును మహాశబ్దమునందంతర్భవించును. భేదముచెప్పఁదలంచినపుడు శంఖధ్వని, భేరీధ్వని, యనఁబడును.

* ఈగ్రంథకారుఁడీనాదములను దశవిధనాదములతోఁ బోల్ప నెంచి
నట్లుఁగానవచ్చెడిని. అట్లుకానిచోఁ దోలుతశంఖము. వీణ, భేరిగాఁ గలవ
నిని చెప్పనేల? యుద్ధము, వీరరసశబ్దము లుపమానములేగాని ప్ర
ధానములుగావు. దశవిధనాదములలోని మూఁడునుకలవు. తురీయనాద
మోంకారము. అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ యథా విశేషసామాన్య తత్సామాన్యపరంపరా,
శబ్దే స్థితా తథా సర్వముపలబ్ధిస్థమీక్షతే, 4'

తా॥ విశేషము, సామాన్యము, దానిసామాన్యపరంపర యెట్లుశబ్ద
మందుఁగలదో, యట్లే యుపలబ్ధియందున్న సర్వమును జూచుకొనవలె
ను. (ఉపలబ్ధి-ప్రత్యక్షము)

శ్లో॥ ఉపలబ్ధోఽస్తి సన్కుంభో లబ్ధోష్టో దేశకాలవాన్,
పూర్వపూర్వాతిరేకేణ నోత్తరార్థోనుభూయతే. 8

తా॥ ఇట్టియుపలబ్ధికలదు. [ఎట్లనిన] 1 ఉన్నది, 2 కుండ, 3 ద
నిమూత ప్రేలాడుచున్నది, 4 ఫలానాచోటనున్నది. 5 ఫలానాకా
మునందున్నది, అని యొకేవస్తువునందుఁ బొడగట్టుచున్నవి వేరువేరుగా
ఈయైదువిధముల యుపలబ్ధులలో ముందుదానికంటే వేరుగాఁదరువా
దియనుభవములోలేదు. (అన్నియునొకేచోట గోచరించుచున్నవని తా

శ్లో॥ ఏవం చిదన్వయాత్సర్వం చిదధ్యస్తం తథా సతి,
చిదాత్మైవాస్య సర్వస్య తాత్త్వికం రూపమీక్ష్యతామ్. 4

తా॥ ఇట్లుచిత్తునందుఁగూడ సమన్వయించినపుడు సర్వమును చిత్తె
నందే యారోపింపబడెను. అట్లుకాఁగాఁ జగత్తంతటియొక్క నిజరూ
ము చిదాత్మయేయని చూడవలెను.

శ్లో॥ స్థితికాలే యథైకాత్మ్యం శక్యతే జ్ఞాతుమంజసా,
యథోక్తన్యాయతస్తద్వదుత్పత్తావపి శక్యతే. 5

తా॥ స్థితికాలమందెట్లు యేకాత్మభావము శీఘ్రముగాఁ దెలియశక
మగుచున్నదో, యట్లేపూర్వన్యాయమునననుసరించి యుత్పత్తికాలమంద
గూడఁగలదని తెలియవలెను.

శ్లో॥ ధూమార్చిర్విస్ఫులింగాది విభాగజననాత్పురా,

అగ్ని రేవ న ధూమాద్యాస్తత్రైకాత్మ్యంజనేః పురా. 51

తా॥ పొగ, మంట, మిణుఁగురులు, మొదలగు విభాగములు పుట్టకముందగ్ని యేకలదు. పొగ మొదలగునవి లేవు. అట్లే జన్మకుముందొక్క యాత్మ యేకలదు.

శ్లో॥ స్వార్థసాధనయత్నాదీననపేక్ష్య యథా సృజేత్,
ధూమాదీన్స్వాత్మభుక్తద్వదృగాదీన్ప్రత్యగీశ్వరః 52

తా॥ తనప్రయోజనము, దానిసాధనము దానియత్నము, మొదలగువానినపేక్షింపకయేయగ్ని, ధూమాదులనెట్లు సృజించునోయట్లు, ప్రత్యగాత్మయగు నీశ్వరుఁడు ఋగాదివేదములు మొదలగు పదార్థములను సృజించుచున్నాడు.

శ్లో॥ నార్థం బుద్ధ్వా వాక్యసృష్టిః కాళిదాసాదివాక్యవత్,
కింతు శ్వాస ఇవాయత్నాత్స్యాదతోఽపౌరుషేయతా. 53

తా॥ అర్థము తెలియకయే వాక్యములసృష్టికలుగదు. కాళిదాసాదులవాక్యములట్లేవచ్చినవి, కాని వేదములుమాత్రము శ్వాసయెట్లు యప్రయత్నముగా వచ్చునో యట్లే యప్రయత్నముగా వచ్చినవి. అప్రయత్నముగావచ్చినందుననే పురుషవిరచితముకానేరదు వేదము. (వేదము లపౌరుషేయములనుచో నిదియే తాత్పర్యము)

శ్లో॥ మంత్రాశ్చతుర్విధా జ్ఞేయాఋగ్వేదాదిగిరోదితాః,
బ్రాహ్మణంచేతిహాసాదిరూపమష్టవిధః భవేత్. 54

తా॥ మంత్రములు నాలుగువిధములు. ఋగ్వేద, యజుర్వేద, సామా, థర్వవేదములను పేరులతోఁజెప్పఁబడెను. ఇతిహాసాదిరూపమైన బ్రాహ్మణములు నాలుగువిధములు. అంతయు నెనిమిదివిధముల వాక్యమ్యేను.

శ్లో॥ ప్రసిద్ధాశ్చేతిహాసాద్యా ఋగ్వేదాద్యుపబృంహకాః,
నిఖిలాఽపిజగత్సృష్టిః శబ్దసృష్ట్యోపలభ్యతే. 55

తా॥ ఋగ్వేదాది మంత్రములకు వ్యాఖ్యానములైన యితిహాసాది బ్రాహ్మణములు ప్రసిద్ధములు. శబ్దసృష్టిచేతనే జగత్తంతయుఁదెలియఁబడుచున్నది.

శ్లో॥ ప్రజ్ఞానవ్యతిరేకేణ యస్యైవ స్థితిసర్గయోః,
వస్త్వంతరం న సంభావ్యం ప్రళయేఽపి తథోచ్యతే. 5

తా॥ ప్రజ్ఞానమునకు వేఱుగా వస్త్వంతరము సృష్టిస్థితులయందు లేదో, యట్లే ప్రళయమందుఁగూడ నింకొకవస్తువులేదు. అదిచెప్పబడును

శ్లో॥ స్వాభావికాత్యంతికౌ ద్వౌ ప్రళయౌ జగతస్తయోః,
స్వాభావికః స్యాత్కల్పాంతే బోధాదిత్యాంతికో మతః. 5

తా॥ స్వాభావికప్రళయమని, యాత్యంతిక ప్రళయమని, జగత్తునకు రెండుప్రళయములుకలవు, కల్పాంతమందుఁగలుగునది స్వాభావికప్రళయము, జ్ఞానమువలన నాత్యంతప్రళయము గలుగును.

శ్లో॥ సముద్రఖిల్యౌ దృష్టాంతౌ క్రిమాత్ప్రళయయోర్మతౌ,
లీయతేఽబ్ధౌ జలం యద్వత్తథా బ్రహ్మణి తజ్జగత్, ६

తా॥ రెండుప్రళయములకు వరుసగా దృష్టాంతములు సముద్రము ఉప్పుగడ్డ. సముద్రమునందెట్లు జలములయమగునో, యట్లాజగత్తు బ్రహ్మమందులయమగును. (ఇది స్వాభావికలయము.)

శ్లో॥ సాక్షాద్వ్యాధప్రణాడ్యా వా జలమబ్ధౌ ప్రలీయతే,
సాక్షాద్గంగాదికా నద్యస్త్రప్రణాడ్యాజలాంతరమ్. !

తా॥ సాక్షాత్తుగాఁగాని కాలువద్వారాఁపరంపరగా గాని, నీరు సముద్రములో లయమగుచున్నది. తరంగములును, నదులును, సముద్రములో ప్రత్యక్షముగా గలియును. నదుల కాలువలద్వారా నితర జలము సముద్రములో (పరంపరగా) గలియుచున్నది.

శ్లో॥ తథైవ కారణం వస్తు సాక్షాద్బ్రహ్మణి లీయతే,
కార్యంతు కారణద్వారేత్యేతదత్ర వివక్షితమ్.

తా॥ కారణవస్తువు సాక్షాత్తుగాఁబ్రహ్మమందు లయమగుచున్న కార్యవస్తువుకారణముద్వారా బ్రహ్మమందు లయమగుచున్నదని చెప్పఁబడినది.

శ్లో॥ విషయప్రళయేనాక్షప్రళయస్యోదితత్వతః,
లయః సర్వస్య జగతో బ్రహ్మణీత్యత్ర సుస్థితమ్.

తా॥ విషయములయొక్క ప్రళయముకలుగఁగానే యింద్రియముల యొక్క ప్రళయముకలిగినందువలన, లేక చెప్పఁబడినందువలన జగ

యొక్క-లయము బ్రహ్మమునందగుననునది స్థిరమైనది.

శ్లో॥ ఏవం మంతవ్య ఆత్మాయమర్థాసంభవనుత్తయే,
దుందుభ్యాద్యుక్తదృష్టాంతన్యాయమార్గేణ యత్నతః. 62

తా॥ (జగద్రూప) పదార్థము సంభవింపదనెడు సందేహమును నివర్తించుటకయిదివఱకుఁజెప్పఁబడిన దుందుభ్యాదిదృష్టాంతన్యాయానుసారముగా బ్రయత్నించి యీయాత్మమనము (ఊహ, చింతన) చేయదగినది

శ్లో॥ అపరాయత్తబోధాఖ్యనిదిధ్యాసనసిద్ధయే,
ఆత్యంతికలయం వక్తుం ఖిల్యదృష్టాంత ఉచ్యతే. 63

తా॥ పరాధీనముగాని బోధయనెడు నిదిధ్యాసముసిద్ధించుట కాత్యంతికప్రళయమును జెప్పుటకు వుప్పుగడ్డదృష్టాంతము చెప్పఁబడెను.

శ్లో॥ సాముద్రమంభో లవణక్షేత్రే భానువిపాకతః,
లవణోపలతాంప్రాప్య సైంధవః ఖిల్య ఉచ్యతే. 6

తా॥ సముద్రోదకము యుప్పుపండుభూమియందుఁబడి సూర్యపాము (సూర్యునిద్వారా ప్రసరించిన యెండవేడిమికి) వలన నుప్పుగడ్డగును. అదిఖిల్యమనఁబడును.

శ్లో॥ స ఖిల్య ఉదధౌ క్షిప్తస్తాపశాంతౌ విలీయతే,
అశక్యః పునరుద్ధర్తుం ఖిల్యరూపేణ పూర్వవత్.

తా॥ ఆ యుప్పుగడ్డ సముద్రములో వేయఁబడి, దానిలోని తాపఁచల్లారినపుడు నీటిలోఁ గఱిగిపోవును. మొదటి గడ్డ రూపముగా మఱదానిని సముద్రమునుండి తీయుటకు శక్యముగాదు.

శ్లో॥ ఖిల్యోద్ధృత్యై నీరమద్ధా వాగదీత యతో యతః,
తత్ర తత్ర రసో లభ్యః ఖిల్యస్త్వేష న కుత్రచిత్.

తా॥ ఉప్పుగడ్డ (సముద్రమునుండి) తీయుటకు, సముద్రమునం[illegible]చ్చటనుండి నీరు తీయఁబడునో, యచ్చటచ్చట రసములభి[illegible]గాని గడ్డ యెచ్చటను లభింపదు.

శ్లో॥ సాముద్రస్యాం భసస్తాపః ఖిల్యత్వే[illegible],
ఆబ్రహ్మస్తంబపర్యం[illegible].

తా॥ సముద్రోదకము తాపము కలుగుటవలన [illegible]

ఇట్లే పరమాత్మకు బ్రహ్మాదిస్తంబపర్యంతము (స్తంబము గడ్డిపోచ) యవిద్యచేత జీవత్వము కలుగుచున్నది.

శ్లో॥ మహద్భూతమనంతం స్యాదపారం చిద్ఘనం స్వతః,
దేహేంద్రియాఖ్య భూతేభ్యో జీవత్వేన సముత్థితమ్. 68

తా॥ మహత్తయి, యనంతమగును. అపారము—దరిలేనిది. స్వయము చైతన్యమైనట్టిది. ఈ భూతములనుండు జీవరూపమున బయలుదేరినది.

శ్లో॥ మహత్వం సర్వగత్వం స్యాద్భూతత్వం నిత్యసిద్ధతా,
అనంతాపరశబ్దాభ్యాం వ్యాప్తి నిత్యత్వసాధనమ్॥ 69

తా॥ మహత్తు, యనఁగా సర్వవ్యాపియని తాత్పర్యము. భూతము. అనఁగా నిత్యముసిద్ధమైయుండుట అనంతాపరశబ్దములు రెండునునిత్యము వ్యాపించియున్నదను విషయమును సాధించును.

శ్లో॥ కార్యకారణరాహిత్యం యది వేహోపలక్ష్యతాం,
అనంతత్వమకార్యత్వ మపారత్వ మహేతుతా॥ 70

తా॥ అట్లుకాక యింకొకవిధమున కార్యత్వకారణత్వములు లేకుండుటయని తెలియవలెను. అనంతత్వమువలన నకార్యత్వము, అపారత్వమువలననకారణత్వము తెలియనగును.

శ్లో॥ విజ్ఞానఘన ఏవేతి జాత్యంతర నిషేధనం,
తదిదం వస్తున స్తత్వం మాయికీ సా సముత్థితిః ॥ 71

తా॥ విజ్ఞానఘనము, అనుటవలన విజ్ఞానేతర జాతియందులోఁగలియ లేదని యర్థము. విజ్ఞానమేవస్తుతత్వము. జీవరూపముగాఁ బయటకుబుకుటమాయవలనఁ గలిగినది.

శ్లో॥ అబ్ధిస్థానీయమైకాత్మ్యం జలస్థానంతు సాక్షిచిత్,
క్షేత్రస్థానం శరీరాది తాపస్థానం తు విభ్రమః॥ 72

తా॥ (దృష్టాంతమైన యుప్పుగడ్డకును, దార్ష్టాంతికమైన జీవాత్మకు నాయాసామ్యస్థానములు చెప్పుచున్నాఁడు) ఉప్పుగడ్డపక్షము సముద్రము, జీవపక్షము యేకాత్మభావము. జలమునకు సమముసాక్షి చైతన్యము. ఉప్పుపొలమునకు శరీరమునకు సామ్యము, సూర్యతాపమునకు భ్రమకు సామ్యము.

శ్లో॥ ఖల్వస్థానం చిదాభాసో యోగాత్కర్తృత్వ [illegible] త్రాత్తే,
ద్రష్టృశ్రోతాద్విజో గౌరో ధనీ గోమాన్భవ [illegible] తః॥ 7

తా॥ ఉప్పుగడ్డకు సామ్యము చిదాభాసుడు. శరీరచిదాభాసలకూ కవలనఁ గర్తృత్వము, భోక్తృత్వం ద్రష్టృత్వం శ్రోతృత్వం ద్విజత్వవ గౌరత్వము, (గౌరవర్ణము) ధనవత్వము గోమత్వము, ఇత్యాదులు క [illegible] నవి. ఇందుమొదటిరెండు మనోధర్మములు [illegible] ఇంద్రియ ధర్మములు. తక్కినయింద్రియధర్మము [illegible] తక్కి రెండు శరీరధర్మములు చివరరెండును [illegible] ధర్మము

శ్లో॥ ప్రత్యగాత్మైవ సద్బ్రహ్మ పరోక్షమథ [illegible],
బ్రహ్మైవ సన్మయం చాత్మా సంసారిత్వ [illegible] ॥

తా॥ ప్రత్యగాత్మయే సత్యరూపమైన బ్రహ్మమయ్యును పరోక్ష గానే యుండును. ఈజీవాత్మ బ్రహ్మమగు [illegible] మయ్యెను.

శ్లో॥ ఇత్యేవం పరవస్త్వేవ పంచభూ [illegible],
జీవత్వేన సముత్థాయ స్వతః [illegible]॥

తా॥ ఇట్లు పరవస్తువే పంచభూతరూప [illegible] వాడై బయలుదేరి స్వయముగా శాస్త్రముద్వా [illegible] సును.

శ్లో॥ సర్వమాత్మైవ సమ్యగ్ జన్మ [illegible],
నష్టే నశ్యతిజీవత్వం జలే [illegible]॥

తా॥ సర్వము యాత్మయనుడు సరి [illegible] భవ తయు నశింపఁగా జీవత్వము నీటిలో [illegible]

శ్లో॥ క్షేత్రజ్ఞేశ్వరభేదేన పునః [illegible],
తద్దేతోస్తమసో ధ్వంసా [illegible]॥

తా॥ ఆతరువాత క్షేత్రజ్ఞ [illegible] సంజ్ఞనుఁగలిగించు నజ్ఞానము లేదు [illegible] నుమరలతీయజాలని విధమున.

శ్లో॥ దృష్టిమాత్రాత్మ యూథ [illegible]
న జ్ఞాతం కించిదప్యస్తినా [illegible]

తా॥ కార్యకారణవస్తువుల [illegible],

వలనఁ దెలియఁబడని వస్తువులేదు. దానివలన నశింపని యజ్ఞానములేదు

శ్లో॥ ఆత్యంతికోఽయం ప్రళయః పునర్జన్మవివర్జనాత్ ,
స్వాభావికే లయేశక్తిశేషా దస్తి పునర్జనిః॥ 79

తా॥ ఇదియాత్యంతప్రళయము. [ఎందుచేతనిన—) పునర్జన్మలేదుకనుక. స్వాభావికలయమందు శక్తిశేషమువలనఁ బునర్జన్మకలదు,

శ్లో॥ విజ్ఞానైకఘనస్యాస్య సంజ్ఞా నాస్తీతి యద్వచః .
తద్వ్యాహతిర్న శక్యాత్రితయోర్విషయ భేదతః ॥ 80

తా॥ విజ్ఞానఘనుఁడనియనుచు నతనికి సంజ్ఞలేదనుమాటయేదికలదో, యామాటకువ్యాహతి (—బాధ] లేదు. (అనఁగా విజ్ఞానఘనుఁడనునదే పేరయియుండ, పేరులేదనుట బాధితమని తా.] ఎందుచేతననిన—విజ్ఞానఘనుఁడనుదానికి విషయము వేఱు. సంజ్ఞలేదనుమాటకు విషయము వేఱుగనుక.

శ్లో॥ విజ్ఞానైకఘనోక్త్యాస్యకృత్స్నైకాత్మ్యం పురోదితం ,
సంజ్ఞా నాస్తీతి చావిద్యాజన్యా బుద్ధిర్నిషిధ్యతే ॥ 81

తా॥ విజ్ఞానైక ఘుఁడనుమాటచేత నాత్మకు సంపూర్ణైకాత్మభావము పూర్వమందుఁ జెప్పఁబడెను. సంజ్ఞలేదనుమాటవలన నవిద్యవలనఁగలిగిన బుద్ధి తప్పని నిషేధించుచున్నది.

శ్లో॥ కార్యకారణతాశేషి స్వతః సిద్ధమనన్యగం,
యద్వస్తు తదలం స్వాత్మసంవిత్త్యై నిరపేక్షతః ॥ 82

తా॥ కార్యకారణములకు మిగిలిస్వతసిద్ధమై యన్యమునీఁదనాధారపడకయే వస్తువుకలదో యదియేయన్యాపేక్షలేక నాత్మజ్ఞానము కొఱకుఁ జాలును.

శ్లో॥ ఐకాత్మ్యం యదవిజ్ఞాతం తద్ద్వైతమివ విభ్రమాత్,
స్యాద్యత్ర తత్ర పుంసోఽసౌ కర్తృకర్మాదిభేదధీః॥ 83

తా॥ ఏయేకాత్మభావము తెలియఁబడకుండ నెక్కడెక్కడఁ భ్రమవలనఁ ద్వైతమువలెఁ గనఁబడుచున్నదో యక్కడక్కడఁ బుషునకుఁ కర్తకర్మయను భేదబుద్ధి కలుగుచున్నది.

శ్లో॥ నను ద్వైతమివేత్యేతదుపమానం కథం తవ,

ఉపమేయద్వైతవస్తురాహిత్యాదితిచేచ్ఛృణు॥ 84

తా॥ (ఆక్షేపము] ఓయీ! ద్వైతమువలెనున్న యుపమానమెట్లు నీ మతమున సిద్ధించును? ఎట్లనిన—ఉపమేయమైన ద్వైతవస్తువులేదు కనుక, అని యాక్షేపింతువా? వినుము.

శ్లో॥ రామరావణయోర్యుద్ధం రామరావణయోరివ,
ఇత్యాదావుపమా దృష్టా స్వస్య స్వేన తథేష్యతామ్॥ 85

తా॥ రామరావణయుద్ధము రామరావణయుద్ధము వంటిదను చోట నెట్లుపమానోపమేయములు సిద్ధించినవో యట్లే నిచ్చోటగూడ, తనతో దనకుపమానము (అతనికతఁడే సాటియని తా॥]

శ్లో॥ యద్వల్లోకే చంద్రభేదః కల్పితత్వేన సమ్మతః,
జగద్భేదోపమా సాస్యాన్మిథ్యాత్వం తేన సిధ్యతి॥ 86

తా॥ చంద్రునియొక్క భేదమెట్లు కల్పితమగుటచేత సమ్మతమయ్యెనో, యట్లే జగత్తుయొక్క భేదముగూడఁ గల్పింపబడును, దానిచేత మిథ్యాత్వము సిద్ధించును.

శ్లో॥ సమస్తవ్యస్తరూపత్వం యో వ[illegible]హాత్మనః శ్రుతేః॥
తత్పక్షస్య నిషేధాయ ద్వైతమిథ్యాత్వ[illegible]॥ 87

తా॥ శ్రుతివలన సమష్టి, వ్యష్టిరూప మాత్మ[illegible] చెప్పునో, యాపక్షమును నిషేధించుటకు ద్వైత[illegible] చేసెను.

శ్లో॥ జ్ఞాతృజ్ఞానజ్ఞేయరూపం ప్ర[illegible],
ఏకో వ్యవహరత్యేవ మజ్ఞో[illegible]॥ 88

తా॥ జ్ఞాత,జ్ఞానము, జ్ఞేయమును త్రిపుటి స్వ[illegible]గా జూచియును, దాని నసత్యముగా[illegible] వ్యవహా[illegible], యట్లే యజ్ఞాని యసత్యముగా[illegible] (జాగ్ర దవస్థలోఁగూడనని తా॥)

* యస్యామవిద్యావస్థాయాం భేద[illegible]

ఘ్రాతృఘ్రేయఘ్రాణ సం[illegible]॥ 89

తా॥ ఏయవిద్యావస్థయందు భేదభా[illegible]

రుషుఁడు ఘ్రాతృ—వాసనచూచువాఁడు ఘ్రేయ_వాసనచూడఁబడు వస్తువు, ఘ్రాణ-వాసన, యనుభేదమును వ్యవహరించు చున్నాఁడు. అట్లే ద్రష్టృ, దర్శన, ద్రష్టవ్యాదీతర త్రిపుటినిఁగూడఁ దలఁచుచున్నాఁడు. "యత్రహిద్వైతమివభవతి తదితర ఇతరంపశ్యతి, తదితర ఇతరం జిఘ్రతి" అని ద్వైతవ్యవహారము నవిద్యావస్థలో వర్ణించి. "యత్రిత్వస్యసర్వమాత్మైవాభూత్తత్కేన కంపశ్యేద్యేనేదగ్ం సర్వంవిజానాతితంకేన విజానీయాద్విజ్ఞాతారమరేకేన విజానీయాత్*"

అని జ్ఞానకాలమునందు ద్వైతమును శ్రుతి నిశేధించు చున్నది.

* ఈశ్లోకమునకు మూలమిాక్రింది శృతిగావున నందలి యర్థమును చూడుఁడు. "యత్రహిద్వైతమివభవతి, తదితర ఇతరంపశ్యతి, తదితర ఇతరం జిఘ్రతి, ఇతిద్వైతావస్థాయాం సర్వవ్యవహారం ధర్శయతి, యత్రత్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కంపశ్యేత్, యేనేదం సర్వం విజానాతి, తంకేనవిజానీయాద్విజ్ఞాతారమరే కేనవిజానీయాదితి బోధకాలేతం నిషేధతి" (బృహదారణ్యకము)

ఈశృతిద్వైతమును తీవ్రముగా నిరసించుచున్నది. ద్వైతము భేదముకలది. అద్వైతము భేదములేనిది. సర్వము యద్వైతమేగదా!

శ్లో॥ అవిద్యాయాం వినష్టాయాం ఘ్రాతృఘ్రాణాదిభేదధీః,
వినశ్యతీత్యభిప్రేత్య సంజ్ఞా నాస్తీతి వర్ణితమ్. 90

తా॥ అవిద్య నశించినపిమ్మట ఘ్రాత, ఘ్రాణము, యిత్యాది భేదబుద్ధి నశించునను యభిప్రాయములో "క్షేత్రక్షేత్రజ్ఞ" సంజ్ఞ విద్యాకాలమందుండదని చెప్పఁబడెను,

శ్లో॥ అభిజ్ఞోప్యజ్ఞవద్భేదం ఘ్రాతృఘ్రాణాదిలక్షణం,
విజానాతీతిచేన్నైవం విద్యాయాం తదసంభవాత్. 91

తా॥ జ్ఞానవంతుఁడుకూడ నజ్ఞానివలెనే త్రిపుటీ భేదమును దెలియుచున్నాఁడుగదా యని యూహించితువేమో! అట్లుకాదు. విద్యాకాలమందా భేదము గోచరింపదు.

శ్లో॥ యస్యాం తు విద్యావస్థాయామాత్మైవాస్యాభవజ్జగత్,
తదా కః కేన కిం జిఘ్రేదద్వైతే పరవస్తుని. 92

తా॥ ఏ జ్ఞానావస్థయందుఁ జగత్తంతయు నాత్మయే యతనికిఁ గో రించునో, యప్పుఁ డేసాధనముతోఁ డేని నెవఁడు వాసన జూచును? అ యునద్వితీయ వస్తువై యున్నది.

శ్లో॥ దృష్టగోచరవత్సర్వం కార్యకారణవజ్జగత్,
ధ్వస్తాత్మాంధ్యస్యవిదుషః సమ్యక్ జ్ఞానోదయో భవేత్.

తా॥ చూచినదెల్లయు: గోచరించిన విధమునఁ గార్యకారణరు పైన జగత్తంతయుఁ గోచరించును. అజ్ఞానము నశించిన విద్వాంసునకు చక్కని జ్ఞానము కలుగును.

శ్లో॥ గ్రాహకాదివిభాగోఽత్ర నాస్తి తద్ధేత్వసంభవాత్,
చిన్మాత్రస్య స్వతః సిద్ధే ర్విజ్ఞానఘనతేరితా.

తా॥ భేదమునకుఁదగిన కారణము లేనందున గ్రాహ్యగ్రాహక భే మాయవస్థలో లేదు. చిన్మాత్రమే స్వయమై సిద్ధించినందున విజ్ఞాన ఘ త్వము చెప్పఁబడెను.

శ్లో॥ ముక్తస్య వ్యవహారస్తు భ్రాంతివాసనయా కుతః,
భ్రాంతినాశేఽపి సంస్కారానువృత్తిర్దృశ్యతే ఖలు. 9

తా॥ ముక్తినొందిన వానికిఁగూడ భ్రాంతివాసనచేత నెట్లు వ్య హారము కలుగుచున్నదనిన; భ్రాంతి నశించినను తత్సంస్కారమింక యనుసరించుచున్నది కనుక (వ్యవహారము జరుగుచున్నది).

శ్లో॥ వాసనామాత్రసంజ్ఞా తు దేహే సతి న వార్యతే,
వస్తుత్వభ్రాంతిసంజ్ఞైవ ప్రబుద్ధస్యాత్ర వార్యతే. 9

తా॥ వాసనామాత్ర సంజ్ఞ దేహమున్నంతవఱకు నుండకతీరదు దానినుందదివఱకున్న వాస్తవత్వభ్రమ మాత్రము జ్ఞానికుండదు.

శ్లో॥ జ్ఞాతృజ్ఞానజ్ఞేయరూపా న సంజ్ఞా విషయే యథా,
ప్రతీచ్యపి తథా సంజ్ఞా ప్రబుద్ధస్య న విద్యతే. 9

తా॥ జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయమనెడు సంజ్ఞ విషయములందెట్లుండదో యట్లే ప్రత్యగాత్మయందుఁగూడ జ్ఞానికి సంజ్ఞయుండదు.

శ్లో॥ జ్ఞానోత్పత్తౌ న సంజ్ఞాస్తీత్యాస్తాం తావదిహాత్మని,
అపి సత్యామవిద్యాయాం న సంజ్ఞాస్త్యాత్మసిద్ధృశీ. 9

తా॥ జ్ఞానముకలిగిన తరువాత సంజ్ఞయుండదను మాట యాలాగున నుండనిమ్ము. అవిద్య యున్నపుడుకూడ నాత్మయందిట్టి సంజ్ఞలేదు. ఉండదు.

శ్లో॥ గ్రాహకాదిజగత్సర్వం యేన కూటస్థసాక్షిణా,
లోకఃసర్వో విజానాతి జానీయాత్కేన తం వద. 99

తా॥ గ్రాహకగ్రాహ్యాది భేదముకల ప్రపంచమంతయు నేకూటస్థుఁడైన సాక్షిచేతనందఱును దెలిసికొనుచున్నారో, యాసాక్షినిఁ దేనిచేతఁ దెలిసికొందురు? (సాధనమేదియు లేదని తా॥)

శ్లో॥ బోద్ధృత్వాలోచనేనాపి న సంజ్ఞా ప్రత్యగాత్మని,
న బోద్ధా గృహ్యతేఽన్యేన బోధేన విషయేణ వా. 100

తా॥ తాను తెలిసికొనువాఁడు గనుకఁ గంటిచేతఁగాని, (ద్రష్ట యను) సంజ్ఞ=పేరు ప్రత్యగాత్మయందు లేదు. తెలిసికొను వాఁడితరమైన బోధచేతఁగాని, విషయముచేతఁగాని గ్రహింపఁబడడు.

శ్లో॥ వ్యావహారిక సంజ్ఞాసౌ సంసారిణ్యాపి దుర్లభా,
కిము నిశ్శేషవిధ్వస్త సంసారార్ణవ కారణే॥ 101

తా॥ వ్యావహారిక సంజ్ఞ సంసారి(జీవుఁడు] యందును గలుగుటదుర్లభమైయుండగా, సంసార సముద్రకారణమైన యజ్ఞానమంతయు నశించి నజ్ఞానియందు వ్యాహారిక సంజ్ఞయుండునని యెట్లుచెప్పనగును?

శ్లో॥ ఇత్యేవమపరాయత్త బోధేనాత్యంతికో లయః,
నిదిధ్యాసనరూపోఽత్ర ఫలభూతః ప్రకీర్తితః॥ 102

తా॥ ఇట్లు స్వాధీనమైన బోధచేత నాత్యంతికలయము; అనఁగా నిదిధ్యాసము, యిందు జెప్పఁబడెను. అదియే జ్ఞానమునకు ఫలము.

శ్లో॥ యాజ్ఞవల్క్యోత్ర మైత్రేయీ మన్వగృహ్ణాద్యథా తథా,
ముముక్షుమనుగృహ్ణాతు విద్యాతీర్థ మహేశ్వరః॥ 103

ఇతి శ్రీవిద్యారణ్యముని విరచితే అనుభూతి ప్రకాశే బృహదారణ్యోపనిషద్వివరణే మైత్రేయీ విద్యాప్రకాశో నామ పంచదశోఽధ్యాయః.

యాజ్ఞవల్క్యుఁడు మైత్రేయికి ...
తీర్థమహేశ్వరుఁడు ము...
ఇట్లు శ్రీవిద్యారణ్యముని ...
శమునఁ బృహదారణ్య...
జలి మైత్రేయీ విద్యా...
...
కృతాంధ్రానువాదము
...
శ్రీ శ్రీ శ్రీ.

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

షోడశాధ్యాయము.

శ్లో॥ పంచమే బ్రాహ్మణేదధ్య ...
1. అశ్వినోర్మధువిద్యాం తా... ॥

తా॥ దధ్యంగనువాఁడు, యజుశ్శా... బ్రాహ్మణములో మధువిద్యనుఁ జెప్పెను. ... వివరింతును.

1. ఛాందోగ్యమునందు విద్య... కానిసామాన్యులకయ్యును నిగూఢ... నిది యొకటి.

శ్లో॥ పరస్పరోపకారిత్వం ...
2. యత్తన్మధుత్వం ...

తా॥ పృథివికిని, ప్రాణులకును, ...

పేరే మధుత్వమని తెలియఁదగును. ఉపకారమనఁగా సృష్టి.

2. మధువిద్యయర్థము నీగ్రంథకారుఁ డింతయే వ్రాసెను. అతనికిఁ దోఁచినదింతయేయని గ్రహించుటలగు. నేఁటిప్రపంచమున ముప్పదిరెండు విద్యలకుఁ గాకున్నను, కొన్నిఁటికైనను యూచరణ పూర్వకముగా బోధించువారుకలరా? లేక, యీవిద్యలయొక్కని గూఢార్థముల నైనను వెల్లడించువారు కలరా? అని జిజ్ఞాసువులమగు యస్మదాదుల ప్రశ్నము వావిళ్ళవారు (పకటించిన దశోపనిషత్తులలోని ఛాందోగ్యము నంగల యీవిద్యాప్రకరణమునకుఁ దాత్పర్యమును ప్రకటింపలేదు. కారణమా భాగము నాంధ్రీకరించువారు లేకనేగదా! నేను యెందరినో యీవిద్యలగూర్చిప్రశ్నించితిని. అందరును తెలియదనియే యుత్తరమిచ్చిరి. ఆప్రకరణమును బోధింప మహాపురుషుఁ డొకఁడు జన్మింపవలసిన కాలము ముందుకలదు. అ. సు. శర్మ.

శ్లో॥ జంతుభిః పృథివీ సృష్టా స్వకర్మఫల భుక్తయే,
పృథివ్యాప్యాత్మభోగార్థం సృష్టాః సర్వేఽపి జంతవః॥ 3

తా॥ జంతువులచేతఁ బృథివి సృజింపఁబడెను. ఎందుకనిన —తమకర్మఫలముల ననుభవించుటకై పృథివిచేతఁగూడ జంతువులన్నియుఁ దన భోగము నిమిత్తము సృజింపఁబడినవి.

శ్లో॥ పార్థివాణి శరీరాణి భుజ్యంతే జంతుభిస్తథా,
పృథివ్యాపి ధరిత్రీత్వం భుజ్యతే జంతుధారణాత్ ॥ 4

తా॥ పృథివీసంబంధమైన శరీరములు ప్రాణులచేత ననుభవింపఁబడుచున్నవి. అట్లు పృథివికూడ జంతువులను ధరించుటవలనఁ ధరిత్రీ (—తల్లిపోషించునది.) యనుభావము ననుభవించుచున్నది.

శ్లో॥ అస్యాం పృథివ్యాం యో భాస్వానామోక్షమవినశ్వరః ,
లింగాత్మా మధ్వసౌ సర్వభూతానాం తాని తస్య చ ॥ 5

తా॥ ఈపృథివియం దేసూర్యుఁడు మోక్షపర్యంతము నశింపకుండెనో, యతఁడే లింగరూపుఁడైమధు (—తేనె) వగుచున్నాఁడు. భూతములకతఁడు లింగశరీరము, అతనికి భూతములు లింగశరీరములు. (అన్యోన్యసంబంధము భూతములకు సూర్యునకుఁగలదని తా॥)

శ్లో॥ అధ్యాత్మం యస్య శారీరో [illegible],
స చాపి మధు సర్వేషాం [illegible] తస్య [illegible]॥

తా॥ ఎవనియొక్క శరీరసంబంధమైన [illegible] సంబంధ) మైన భాగమువలన సధ్యాత్మమైన [illegible] ధువు. అన్నిభూతములు నతనికిమధు [illegible]

శ్లో॥ అధ్యాత్మం సాధిదైవం చ [illegible],
ఏకైకస్యాత్మనః కృత్స్నం భోగ్యత్వేనా [illegible]॥

తా॥ అధ్యాత్మము, యధిదైవము, [illegible] యున్నది. ఒక్కొక్కయాత్మకు సర్వమును [illegible].

శ్లో॥ సర్వం సర్వస్య కార్యం స్యాత్సర్వే [illegible]॥
ఇత్యేషా మధువిద్యాఽత్ర [illegible]॥

తా॥ అందరునన్నిపనులు చేయ [illegible] నుభవింపఁజేయువారే. ఇదియే మధువిద్యయని [illegible] ది. ఇది వైషమ్యము (సమానభావము [illegible]) [illegible] వారించును. [అనఁగానొకటి భోగ్యము. [illegible] యింకొకదానికిఁ భోగ్యము. [illegible] మవిషమభావముండినపుడే సుఖము. [illegible] బల్లకి నెక్కువారు కారాదు. [illegible]

శ్లో॥ భూతాని భూమి [illegible],
మధ్వవిద్యాకృతం తస్య [illegible].

తా॥ భూతములు, భూమి [illegible] లని చెప్పఁబడినవి. మధు విద్య [illegible] నట్లు నాలుగుగాఁ భేదము చెప్ప [illegible]ను. [illegible] బడును.

శ్లో॥ అయమేవ స ఇత్యత్ర [illegible]
ప్రపంచోఽయమితి ప్రో [illegible]

తా॥ "అయం, ఏవ, సః," [illegible] గవది. మధువిద్య నాలుగువిధములు. [illegible]

ప్రపంచము. 'సః' యను దానియర్థము పరమాత్మ.

శ్లో॥ అయమేవ స ఇత్యుక్త్యా సామానాధికరణ్యతః,
ప్రత్యక్షాత్రైకయాథాత్మ్యం ప్రపంచస్యావబోధ్యతే. 11

తా॥ 'అయమేవసః'— అది యేయిదియని సామానాధికరణ్యాన్వయము చెప్పినందువలనఁ బ్రపంచమంతయుఁ బ్రత్యగాత్మయే కాని, యింకొకటి కాదను భావము బోధింపఁబడుచున్నది.

శ్లో॥ స ఇత్యనేన నిర్దేష్టు మతీతగ్రంథవర్ణితః,
యోఽయమిత్యాదిభిర్వాక్యైశ్చతుర్భిస్స్మార్యతే పరః. 12

తా॥ 'సః' అనుమాటతో నిర్దేశించుటకై పూర్వగ్రంథమందు యోయమిత్యాది నాలుగు వాక్యములతోఁ బరాత్మయే జ్ఞాపకము చేయఁబడుచున్నాడు.

శ్లో॥ ఆత్మాద్రష్టవ్య ఇత్యుక్త మమృతత్వేన వర్ణనం,
నేతి నేత్యుదితం బ్రహ్మ తత్సర్వమభవత్త్వితి. 13

తా॥ ఆత్మ చూడఁదగినదని చెప్పఁబడినది. అమృతమని చెప్పఁబడినది. నేతినేతియని చెప్పఁబడిన బ్రహ్మము తత్సర్వమనునదయ్యెను.

శ్లో॥ ఆత్మామృతబ్రహ్మసర్వశబ్దైః ప్రాక్ప్రతిపాదితం,
వస్త్వస్య మధునస్తత్త్వమితి వాక్యార్థ ఈరితః. 14

తా॥ ఆత్మయని, అమృతమని, బ్రహ్మమని, సర్వమని, పూర్వము చెప్పఁబడినవస్తువు మధువనఁబడును. దానితత్వము యీవాక్యార్థము చెప్పఁబడెను.

శ్లో॥ ఉత్తరేష్వపి వాక్యేషు మధురూప మిదంజగత్,
బ్రహ్మపిమధునస్తత్త్వం యోజయేదుక్త వర్త్మనా॥ 15

తా॥ ముందువాక్యములలోఁగూడ నీజగత్తు మధురూపము. బ్రహ్మము మధువిద్యయొక్క తత్వమనిపూర్వోక్తమార్గమున నన్వయించవలెను.

శ్లో॥ సాధారణవిశేషాభ్యాం ధర్మో భోగప్రదో ద్విధా,
అధిదైవం తథాధ్యాత్మమిత్యత్రాసా విభజ్యతే॥ 16

తా॥ భోగమును గలిగించుధర్మము. సామాన్యధర్మమని,విశేషధర్మమని, రెండువిధములు. ఇదియధిదైవమని యధ్యాత్మమను చోటవిభజిం

పంబడెను.

శ్లో॥ సత్యమానుషయో రేవం విభాగం పూజయేద్ద్విధా,
పృథివ్యాద్యామానుషాంతా విరాటంగా ఉపరితాః॥

తా॥ సత్యధర్మమని, మానుషధర్మమని విభాగము చెప్పవలెను. థివి మొదలుకొని మనుష్యులవఱకును విరాట్పురుషునియొక్క యంశములుగ ప్పంబడెను.

శ్లో॥ అయమాత్మేతి నిర్దేశో విరాజోఽభిమతోంశినః,
హిరణ్యగర్భస్తత్రత్యః ప్రోక్తస్తేజో సుయోక్తితః॥

శ్లో॥ (అయమాత్మా) ఇదియాత్మ అనెడు నిర్దేశము యవయవము కలవిరాట్పురుషునిఁ జెప్పును. అందున్నవాఁడే హిరణ్యగర్భుఁడు. తే మయుఁడను మాటవలన హిరణ్యగర్భుఁడు చెప్పఁబడెను.

శ్లో॥ విరాడ్ఢిరణ్యగర్భాఖ్యౌ స్థూలసూక్ష్మశరీరగౌ,
చిదాభాసోఽత్ర యశ్చాయమాత్మేత్యుక్తః స్వయం తే॥

తా॥ విరాట్టనువాఁడు స్థూలశరీర మందున్నవాఁడు హిరణ్యగ డు సూక్ష్మశరీర మందున్నవాఁడు. ఈ రెండు శరీరములలోని చిదాభా డు "అయమాత్మా" యనుమాటతోఁ జెప్పఁబడెను.

శ్లో॥ అపూర్వానపరామధ్య ప్రత్యగాత్మ ప్రకృష్టి స్థితిః,
స వా ఇత్యాదికో గ్రంథః సదృష్టాంతోఽత్ర కీర్త్యతే॥

తా॥ పూర్వము, పరము, మధ్యమము, యనునవి లేనట్టి ప గాత్మయొక్క నిజస్థితి తెలిసికొనుటకుఁ "సవాఇత్యాది" గ్రంథ దాని దృష్టాంతముతోఁగూడఁ జెప్పఁబడెను. (స వా అయమాత్మా స షాం భూతానామధి పతిః — సర్వేషాం భూతానాం రాజా.) అని. "సవాఅయమాత్మా సర్వేషాం భూతానామధిపతిః" సర్వేషాంభూ నాంరాజాతద్యథారథనాభౌచర థనేమౌ చారాః సర్వే సమర్పితా ఏవ వాస్మిన్నాత్మని సర్వాణిభూతాని సర్వేదేవాః సర్వేలోకాః సర్వే ణాః సర్వఏతఆత్మానః సమర్పితాః" అనునుపనిషద్వాక్యము నుండును ది. ఇందుభూతములన్నిఁటికి నాత్మరాజని చెప్పఁబడెను. ఆయాత్మ

సర్వలోకములకు, సర్వదేవతలకు, సర్వభూతములకు రథముమీఁదనున్న రథికుఁడగురాజువంటిదని చక్కఁగావర్ణింపఁ బడినది, దానఁజేసియే నిది. అయమాత్మా యనుటకుఁగారణమైనది. అ. సు. శర్మ.

శ్లో॥ నవూక్తం మధునస్తత్త్వమయమేవ స ఇత్యతః,
నచనాద్బహుపర్యాయైర్యాభయోఽప్యేతద్దృఢీకృతమ్. 21

తా॥ 'అయమేవసః' యనునప్పుఁడీ మధువిద్యయొక్క తత్త్వము చెప్పఁబడెఁగదా! మరల నదియే చెప్పఁబడెనా? అని యనినచో, అవును. దానినే దృఢపఱచుటకు మలరమరలఁ జెప్పుచున్నారు.

శ్లో॥ బాఢమేతావతా వస్తుసార్వాత్మ్యం స్యాత్ప్రపంచితం,
తదేవాభివ్యజ్యతేఽథ విదుషః ఫలరూపతః. 22

తా॥ నిజమే. ఈ చెప్పిన దానివలన వస్తువు సర్వము వ్యాపించినదను విషయము విస్తరింపఁబడినది. విద్వాంసునకదియే ప్రత్యక్షమగును. అదియే యీ విద్యయొక్క ఫలము.

శ్లో॥ స ఏవ మధుతత్వాఖ్య ఆత్మాయం తత్త్వవిన్మతః:
ఆధిపత్యం చ రాజత్వం వైదుష్యం విదుషోఽధికమ్. 23

తా॥ అదియే మధుతత్వమును 'అయమాత్మా' యనునది చెప్పను. అది తత్వవేత్తకిష్టము, విద్వాంసున కాధిపత్యము, రాజత్వము, పాండిత్యము యధికమైయుండును.

శ్లో॥ అత్రాధిపత్యశబ్దేన స్వాతంత్ర్యమభిధీయతే,
స్వార్థః ప్రత్యక్తదర్థత్వాత్సహేతోర్జగదాత్మనః. 24

తా॥ ఇచట; అధిపత్యమనఁగా స్వతంత్రత్వము. (ఈవిద్య నెఱింగినవాఁడు సర్వ స్వతంత్రుఁడగునని తా॥) కారణములతోఁగూడిన జగత్స్వరూపమైన యాత్మయగు ప్రత్యగాత్మయే దాని యర్థమగుటవలన మధువిద్య స్వార్థము.

శ్లో॥ రాజత్వంరాజనాద్భాస్వదవిలుప్తాత్మదర్శనాత్,
బ్రహ్మాస్మీతి పరిజ్ఞానధ్వస్తధ్వాంతత్వకారణాత్. 25

తా॥ భాసించుచున్న సంపూర్ణాత్మ దర్శనము "నేను బ్రహ్మము" ననెడు జ్ఞానము; దానివలన నజ్ఞానమంతయు నశించును. అట్లు తేజో

రూపమునవిరాజిల్లుటయే రాజత్వము కలుగుటయని యిచ్చటి తా॥

శ్లో॥ యోఽసావవిద్యయా దేహీ సంసారీ వ్యాప్యభూత్పురా,
స ఏవ విద్యయా బ్రహ్మాత్మత్వోఽస్మిన్ జగదర్పితమ్॥ 26

తా॥ ఏజీవుఁడు పూర్వమజ్ఞానముచేత సంసారియయ్యెనో, యతఁడు విద్యచేత నిపుడుబ్రహ్మమయ్యెను. కనుక, నీతనియందు జగత్తంతయు న ర్పింపఁబడెను.

శ్లో॥ చక్రస్యారా యథా సర్వే నాభినేమ్యోః సమర్పితాః,
సజీవా నిఖిలా దేహా బ్రహ్మవిద్యర్పితా స్తథా॥ 27

తా॥ చక్రముయొక్క రేకులన్నియుఁ దూమునందును. (నాభి) చక్రమునంచుచుట్టుననున్న నేమి యందాధార పడియున్న విధమున దేహములన్నియుఁ బ్రహ్మవేత్తయందు నిమిడియున్నవి.

శ్లో॥ సమాప్తాబ్రహ్మవిద్యేయం కైవల్యావాప్తయేఽఖిలా,
యథోక్తబ్రహ్మవిద్యాయాః స్తుత్యర్థాఖ్యాయికోచ్యతే॥ 28

తా॥ మోక్షముకొఱకుఁ జెప్పవలసిన బ్రహ్మవిద్యయంతయుఁ జెప్పఁబడెను. పూర్వోక్తబ్రహ్మ విద్యయొక్క ప్రాశస్త్యము తెలియుటకుఁగా నొక యాఖ్యానము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ దధ్యఙ్ఙాథర్వణోఽశ్విభ్యామువాచ ద్వివిధం మధు,
ప్రవర్గ్యాంగరవిధ్యానం బ్రహ్మజ్ఞానమితి ద్వయమ్॥ 29

తా॥ అథర్వణపుత్రుఁడైన దధ్యంగనువాఁడు యశ్వనీదేవతలకొఱకు రెండువిధములైన మధువిద్య నుపదేశించెను. మొదటిదిప్రవర్గ్యాంగమైన రవిధ్యానమొకటి. రెండవది బ్రహ్మజ్ఞానము. (ప్రవర్గ్య-యజ్ఞములోఁజే యునొకవిధమైన హోమము.)

శ్లో॥ తం వృత్తాంతమృషిః పశ్యన్నాప బ్రవీదశ్వినౌ ప్రతి,
వృత్తాంత మబ్రవీదృగ్భ్యాం ఋగ్భ్యాం చబ్రహ్మవేదనమ్॥ 30

తా॥ ఆవృత్తాంతమును ఋషి తెలిసికొనుచు నశ్వినులను గూర్చి చెప్పెను. రెండు ఋక్కులతో నావృత్తాంతమును, మఱిరెండు ఋక్కులతో బ్రహ్మవిద్యనుఁ చెప్పెను,

శ్లో॥ అశ్వినోర్యువయోరుగ్రం లాభాయ గురుమారణం,

ఆవిష్కరోమి లోకేఽస్మిన్నే ఘోవృష్టిం యథా తథా॥ 31

తా॥ గురువును జంపుటయనెడు భయంకరమైనపనిని, యశ్వినులైనమీ యిద్దఱకును నేను, మేఘుఁడు వర్షమును బయలదీయునట్లు యీలోకము నందు బయలదీయుచున్నాను,

శ్లో॥ దధ్యఙ్ఙాథర్వణోఽశ్వస్య శిరసా యువయోర్హపి,
యత్ప్రోవాచ తదప్యత్ర జానన్నావిష్కరోమ్యహమ్॥ 32

తా॥ అథర్వణపుత్రుఁడైన దధ్యంగు యశ్వశిరస్సుతో మీకేమధు విద్య నుపదేశించెనో, దానింగూడఁ దెలియుచు నేనిపుడు బయలు వఱతును.

శ్లో॥ ఛిత్వా గురోశ్శిరోఽన్యత్రి నిక్షిప్యాశ్వస్య యచ్ఛిరః,
యదాహృత్యగురోస్కంధే ప్రతిష్ఠాప యతోయువామ్॥ 33

తా॥ గురువుయొక్క శిరస్సును ఛేదించి, మఱియొకచోట దానినుంచి యశ్వముయొక్క శిరస్సునుదెచ్చి మీరిద్దఱుగురువుమూపు నందతికినారు.

శ్లో॥ సత్యప్రతిజ్ఞః సగురుః సోఢ్వావ్యేతా దృశీంవ్యథాం,
మధుద్వయమువాచేతి కథితోఽర్థ ఋచోర్ద్వయోః॥ 34

తా॥ విద్యచెప్పెదనని ప్రతిజ్ఞచేసినందున దానినిసత్యము చేయుటకై గురువు, శిరచ్ఛేదమువలనఁగలిగిన యాబాధను సహించుకొని మధువిద్య లరెంటిని యుపదేశించెను; అనుయర్థ మీరెండుఋక్కులలోను గలదు.

శ్లో॥ ఈశోమనుష్య పశ్వాదిదేహాంశ్చక్రే పురాతతః,
* స పక్షీ లింగరూపేణ భూత్వా తాన్ప్రావిశత్ప్రభుః॥ 35

తా॥ ఈశ్వరుఁడు, మనుష్యులు, పశువులు మొదలైన దేహములను పూర్వమందు నిర్మించి, తరువాత రెండు ఱెక్కలుగల లింగదేహరూప ముకలవాఁడై యాయీశుఁడా మనుష్యపశ్వాది శరీరములందుఁ బ్రవే శించెను.

"పురశ్చక్రేద్విపదః పురశ్చక్రేచతుష్పదః పురఃసపక్షీ భూత్వాపురః ప్రరుష ఆవిశదితి సవా అయంపురుషః సర్వాసుపూర్షుపురిశయోనైనేన కిం చ నానావృతంనైనేన, కించనాసంవృతం ఇదంవైతన్మధు దధ్యఙ్ఙాథర్వ ణోఽశ్విభ్యామువాచ తదేతదృషింపశ్యన్నవోచత"

ఈఋక్కునకర్థము 35, 36, 37, శ్లోకములందు వర్ణింపఁబడెను

మూలమునుచేర్చిన భాగనిచేర్చితిని. [illegible] కలదు. అ. సు

శ్లో॥ యోఽయం పురుష [illegible]
జీవబ్రహ్మైక్య తాత్పర్యం [illegible]

తా॥ పురుష యనెడు, [illegible] తాత్పర్య (వ్యాఖ్యానము)వలన జీవుఁడును బ్రహ్మ [illegible] నీమంత్రము వర్ణించుచున్నది.

శ్లో॥ పురి శేతే యత [illegible]
సర్వం పూరయతీత్యేవం [illegible]

తా॥ పురమందు శయనించుట [illegible] ప్పును. సర్వమునిండి యున్నవాఁడు [illegible] ను జెల్లును. (పురమనఁగా శరీరమని [illegible] నని బ్రహ్మ పక్షము.)

శ్లో॥ అనేనబ్రహ్మణాకించిద్బహిరాన్తర [illegible]
నాస్త్యసంవృతమంతశ్చ [illegible]

తా॥ ఏ వస్తువుయొక్క వెలుపలి [illegible] చేత నావరింపనిది లేదు. లోపలి [illegible] కనుక సర్వమును పూరించియున్న [illegible] చున్నాఁడు.

శ్లో॥ రూపం రూపం ప్రతిరూపో [illegible]
తదస్య ప్రతిబింబత్వ [illegible]

తా॥ ప్రతి శరీరమందును [illegible] మందు) ప్రతి బింబించియున్నది. ([illegible] తా॥) పరిత్యాగాత్మయొక్క [illegible] యొక్క ప్రతి బింబమని చెప్ప [illegible]

శ్లో॥ చైతన్యాత్మాదయః [illegible]
లక్షయంతి చిదా [illegible]

తా॥ చైతన్యము, ఆత్మ, [illegible] చెప్పుచున్నవి. అనఁగా [illegible]

జిదాత్మలక్షింపఁ జేయఁబడుచున్నది. అనఁగా నాపదములు చైతన్యము నకుప లక్షకములు (ముఖ్యార్థమును జెప్పినపదము వాచకము. గౌణార్థమును జెప్పినది లక్షకమనఁబడును.] దీనిచేత నాత్మయొక్క నిజరూపము తెలియును.

శ్లో॥ మిథ్యాభిమానైః సాభాసబుధ్యాదిపరికల్పితైః,
ద్రష్టా శ్రోతాహమిత్యాదిబహురూపో విచేష్టతే. 41

తా॥ చిదాభాసతోఁగూడిన బుధ్యాదులచేతఁ గల్పింపఁబడిన మిథ్యాభిమానములచేత నేను చూచుచున్నాను. నేను వినుచున్నాను; అని బహురూపులతోఁ బ్రవర్తించుచున్నాడు.

శ్లో॥ సంత్యస్య హరయోఽక్షాఖ్యాహరణాద్విషయాన్ప్రతి,
ప్రాణిభేదాదసంతాస్తైస్తు సంసరతీశ్వరః. 42

తా॥ ఈతనిని యాకర్షించు నవి యింద్రియములు. కనుక నింద్రియములు వాహనములు. అవి విషయములనుగూర్చి యితనిని మోసికొని తెచ్చును. జీవుల భేదమునుబట్టి యింద్రియములనంతములు. వాటిచేత నీశ్వరుఁడు సంసారమనుభవించుచున్నాఁడు.

శ్లో॥ మంత్రోక్తాహరయోఽధ్యస్తాస్తత్సంఖ్యా చ ప్రకల్పితా,
ఏతేషాం తత్వమాత్మైవేత్యాహ బ్రాహ్మణమాదరాత్. 43

తా॥ పైమంత్రమందుఁజెప్పిన గుఱ్ఱము లధ్యాసకలవి. వాటి సంఖ్య కల్పింపఁబడెను. వాటిలోనున్న తత్వమాత్మయే యని బ్రాహ్మణము స్పష్టముగాఁ జెప్పుచున్నది. (మంత్రమునకు వ్యాఖ్య బ్రాహ్మణము.)

శ్లో॥ నిశ్శేషమధుకాండస్య తదేతదితి వాక్యతః,
సారస్సంక్షిప్యతే సాక్షాత్కరవిన్యస్తబిల్వవత్. 44

తా॥ మధువిద్యా ప్రకరణమంతటియొక్కసారము చేతిలోనుంచిన మారేడు పండువలెఁ బ్రత్యక్షముగా "తదేతద్బ్రహ్మ పూర్వమనపరమనంతరమబాహ్యమపరమాత్మా, బ్రహ్మసర్వానుభూతిరిత్యనుశాసనమ్." అను యుపనిషద్వాక్యమువలన సంక్షేపముగాఁ జెప్పఁబడుచున్నది,

శ్లో॥ అజ్ఞాతం సంశయజ్ఞాతం మిథ్యాజ్ఞాతమిదం జగత్,

తదేతదిత్యనూద్యాస్య తత్త్వం బ్రహ్మేతి బోధ్యతే, 4

తా॥ (క్రొందఱకు) తెలియఁబడనిది; సంశయముతోఁ దెలియఁబ
నది; మిథ్యగాఁ దెలియఁబడినదగు నీజగత్తు 'తదేత' దనుమాటతో నన
వదించి, దాని తత్త్వము బ్రహ్మమని బోధింపఁబడుచున్నది.

శ్లో॥ నిష్కారణం తన్నిష్కార్యం నిశ్ఛిద్రం బాహ్యవర్జితం,
పరోక్షప్రతిషేధార్థమాత్మా బ్రహ్మేతిభణ్యతే. 4

తా॥ ఆ బ్రహ్మమునకుఁ గారణము లేదు. కార్యము లేదు. లోప
భాగము లేదు. పయి భాగము లేదు. అది పరోక్షము కాదు ప్రత్య
వస్తువేయని చెప్పుటకాత్మ (–నేను) యే బ్రహ్మమని చెప్పఁబడుచున్న

శ్లో॥ సర్వానుభవ ఏవాయం యతస్సర్వానుభూస్తతః,
కార్త్స్న్యాత్సర్వో భవేదేష చిన్మాత్రత్వాత్తథానుభూః.

తా॥ ఈ యాత్మయందఱెఱిఁగినదియె. ఎట్లనిన—అందఱి యనుభ
రూపమే కనుక, నిది సర్వత్రనున్నందున సర్వమగుచున్నది. చిన్మా
రూపమగుటవలన నట్లనుభవము గలదు. (అనుభవ జ్ఞానస్వరూప
యాత్మయని తా॥)

శ్లో॥ కర్తవ్యమేతద్విజ్ఞానమితి వేదానుశాసనం,
అస్యాతిలంఘనే దోషః సంసారానర్థసంగతిః.

తా॥ ఈ విజ్ఞానము కలుగఁజేయవలసినదని వేదమాజ్ఞాపించుచున్న
ఈయాజ్ఞ నుల్లఘించినచో సంసారమనెడు యనర్థమును బొందుట
దోషము.

శ్లో॥ సర్వతస్తుమహాఁల్లాభః స్వాత్మనః కృతకృత్యతా,
మధుకాండార్థసర్వస్వమిత్థం శ్రుత్యోపసంహృతమ్.

తా॥ ఈ విజ్ఞానము కలిగించినవానికి గొప్ప లాభముకలుగును. ఆ
యేదన—ఆత్మ కృతార్థమగుటయే. ఇట్లు మధువిద్యా ప్రకరణములో
సారమంతయు శ్రుతిచెప్పి ముగించెను,

శ్లో॥ విద్యావంశజపాద్విద్యావిఘ్నాః సర్వేనివార్యతే,
ముముక్షుమనుగృహ్ణాతు విద్యాతీర్థమహేశ్వరః.

ఇతిశ్రీవిద్యారణ్యవిరచితే అనుభూతిప్రకాశే బృహదారణ్యకే

మధువిద్యాప్రకాశో నామ షోడశో౽ధ్యాయః.

తా॥ విద్యనుపదేశించిన ఋషుల వంశమును మనస్సున ధ్యానించి జపించినందున విద్యకుఁగలుగు విఘ్నములు తొలఁగును. విద్యాతీర్థ మహేశ్వరుఁడు మోక్షేచ్ఛకలవాని ననుగ్రహించుగాక!

ఇట్లు శ్రీవిద్యారణ్యముని విరచితానుభూతి ప్రకాశమున బృహదారణ్యకమందు మధు విద్యాప్రకాశమునకుఁ బంకుపల్లిమల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదము

పదునాఱవప్రకరణము

శ్రీశ్రీ శ్రీ.

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

సప్తదశోధ్యాయము.

శ్లో॥ యాజ్ఞవల్క్యో౽శ్వలాదిభ్యో విజిగీషుః కథా ముఖాత్ .
ఉక్తవాన్పంచమే౽ధ్యాయే తత్త్వవిద్యామనేకధా ॥ 1

తా॥ వాదములోఁ జయముపొందఁగోరిన యాజ్ఞవల్క్యఋషి వాదరూపముగాఁబంచమాధ్యాయమందు ననేకప్రకారములుగాఁదత్త్వవిద్యను యాశ్వలాయనాది ఋషులకుంజెప్పెను,

శ్లో॥ అధ్యాత్మమధిభూతం చ యజమానర్త్విగాదిషు ,
స్వాభావికః పరిచ్ఛేదో మృత్యుర్మ ర్త్యఫలార్జనాత్ ॥ 2

తా॥ యాగకర్త, ఋత్విజులు మొదలగువాదు నధ్యాత్మము, యధిభూతమను నట్టిపరిచ్ఛేదము (-కొలత పరిమితి)మృంత్యువనంబడును. అదిస్వభావసిద్ధము.అధ్యాత్మాధిభూతములుమృత్యువులు. (నశించునవని

తా॥ ఎందుకయినవనుచో—నశించునట్టి స్వర్గాదిఫలముల, నపేక్షించుచుండు కనుక, నశ్వరఫలమునార్జించుకర్మ కూడ నశించునదే యని తా॥ స్వాభావికమనుచో దనతోనే యుండునదని తా॥)

శ్లో॥ కాలోపిమృత్యుః కర్త్రాది సూర్యచాంద్రాత్మక చ ద్విధా ,
సౌరోహోరాత్రరూపేణ చాంద్రస్తు పక్షాదిరూపతః ॥ 3

తా॥ రెండవమృత్యువు కాలము అనబడుచున్నది. ఎట్లనగా:—కాలము; కర్త, ఋత్విక్కులుమొదలగువారిని స్వాధీనముగాఁ జంపునుకనుక ఆకాలముసౌరకాలము,చాంద్రకాలమునని రెండువిధములు. సౌరకాలమె పగలుయొకరాత్రికూడినది. చాంద్రమొకపక్షకాలము. (15. దినములు,)

శ్లో॥ జేతుం మృత్యుత్రయం బ్రహ్మలోకం ప్రాప్తుం చ సాధనం ,
ప్రశ్నైశ్చతుర్భిః పప్రచ్ఛ దేవధ్యానం తదుత్తరమ్॥ 4

తా॥ (అధ్యాత్మాధిదైవములోకము. సౌరచాంద్రకాలములురెండు.) మూఁడుమృత్యువును జయించుటకును,నాలుగుబ్రహ్మలోకమునుపొందుటకుఁ బ్రశ్నములు వేయఁబడినవి. నాలుగింటికిదేవధ్యానము. (మృత్యునాశక) మని యొకటేసమాధానము.

శ్లో॥ యజమానస్య వాగాదేః హోత్రాద్యా ఋత్విజః క్రమాత్,
అగ్న్యాదా వేకతాం ధ్యాత్వా ముచ్యతే మృత్యుతో ॥ 5

తా॥ యజమానుని వాగాదులను హోత్రాదులనుగాను, ఆధిదైవికములైన యగ్న్యాదిదేవతలనుగా ధ్యానించినచో మృత్యుముక్తియు, సతిముక్తియుఁగలుగును.

శ్లో॥ ముక్తిస్స్యాత్స్యాసురం భావం దేవభావస్య ప్రాప్తితః ,
బ్రహ్మలోకేఽతిముక్తిః స్యాత్సా ముక్తిర్నాపరా ॥ 6

తా॥ అసురభావమువిడచి దేవభావమును పొందుటవలన ముక్తియుఁ బడును. బ్రహ్మలోకమతి ముక్తియగును. ఇది మోక్షమూత్రము యుపాసనవలనఁగలుగదు. (కేవలము—మోక్షము. దేహాభిమానము మోక్షము దేహప్రాణాదులతోసంబంధము లేని స్వరూపస్థితి మోక్షము.)

శ్లో॥ అథ సంపద ఉచ్యంతే స్వల్పే కర్మణి యత్ఫలం ,
మహాతశ్చైతదం సంపత్తయోపాస్య ముచ్యతే ॥ 7

॥ ఇఁకసంపదలు చెప్పఁబడును. కొలదికర్మను మహాకర్మగాఁజిం
సంపత్తియనఁబడును. దానివలన మహాఫలము పొందఁదగినది.

హోతృప్రయుక్తఋగ్జాతి త్రియే సంపాదయేదమూఁ,
లోకాం స్త్రైలోక్యమాప్నోతి సమత్వాత్త్రిత్వసంఖ్యయా ॥ 8
॥ [యాగమందు ఋగ్వేదమంత్రము పఠించువానికి హోతయ
] హోతప్రయోగించినఋగ్వేదమంత్రము మూఁడుజాతులుగాఁ
ంపఁబడును. (మంద్ర. మధ్య, తార,ములనికాని, ఉదాత్తా, ను
స్వరితములనికాని, వాచి, కోపాంశు, మానసికములనికాని,
ఁభేదములు.) ఆమూఁడుజాతు లనేకరూపమున ధ్యానించినచో,
సంఖ్య నుభయత్రా సమానముకనుక మూఁడులోకములను
ను.

సమిన్మాంసాజ్య ముఖ్యానాముజ్వలత్వాదిసామ్యతః ,
దేవలోకాదిసంపత్త్యా దేవలోకాదిప్రాప్నుయాత్ ॥ 9
॥ సమిధలు, మాంసము, నేయి, యీమూఁడును హోమములో
విధముగానే మండుటచేత వాటిని దేవలోకములుగా ధ్యానించుట
దేవలోకములను బొందును.

బ్రహ్మణో మనసో వృత్తిష్వనంతాస్వంతవర్జితాః ,
విశ్వాన్సంపాదయేద్దేవానసంతంలోకమాప్నుయాత్ 10
॥ అనంతములైన బ్రహ్మయొక్క మనోవృత్తులంపంతములేని
వతలను సంపాదించుచు ననఁగాఁధ్యానించినచో ననంతలోక
కలుగును.

। ఉక్తాస్వృగ్జాతి షూద్గాతాత్రి గీయమానాసు సంపదా,
లోకత్రయస్య ప్రాణాదేరపి లోకత్రయంవ్రజేత్ ॥ 11
॥ ఉద్గాతచేతఁ బూర్వోక్తఋగ్జాతులు గానము చేయఁబడ
జాతులను మూఁటిని, మూఁడులోకములుగాఁ ధ్యానించినచో
యమును బొందును. ప్రాణాదులను ధ్యానించినను లోకత్రయు
బొందును.

। గయాభూర్బ్రాహ్మణో విష్ణురన్నం బ్రహ్మేతి సంతదా ,

శ్రాద్ధే ఫలస్య బాహుళ్యం మత్వా సంపాదయంతి హి ॥ 12

శ్రాద్ధము చేయుభూమినిగయనుగాను భోక్తయగు బ్రాహ్మణుని శ్రీవిష్ణువుని గాను, అన్నమును బ్రహ్మముగానుదలఁచినచో శ్రాద్ధఫలముయధికమగును

శ్లో॥ బంధాఖ్యమృత్యు స్తన్మృత్యోర్విద్యాఽషో నుక్రమ స్తథా ,
ప్రయోజక స్తయోర్మృత్యోః ప్రేరకం చాత్ర పృచ్ఛ్యతే ॥ 13

తా॥ బంధమనునదొక మృత్యువు. ఆమృత్యువునకింకొక మృత్యువు విద్యాంసునకు వరుసగాఁగలుగుచున్నవి. ఆరెండు మృత్యువులకు హేతువు నామృత్యువులను ప్రేరించునదియు, నేదియని ప్రశ్నింపఁబడుచున్నది.

శ్లో॥ అధిభూతాధియజ్ఞాది పరిచ్ఛేదః ఫలాత్మకః,
మోహాసంగాత్మకో మృత్యుర్గ్రహాతిగ్రహబంధవాన్॥ 14

తా॥ అధిభూతము; అధియజ్ఞము, యనువాని ఫలరూపమైన పరిమితి మోహము సంగస్వరూపము. అదియే మృత్యువు. అదిగ్రహము, యతిగ్రహమనువాని బంధముకలది.

శ్లో॥ గ్రహాఃఘ్రాణాదయో జ్ఞేయాః గృహ్ణంతి విషయాన్యతః
ఘ్రాణాదిప్రేరకత్వేన గంధాద్యాః స్యురతిగ్రహాః॥ 15

తా॥ గ్రహమనఁగా ఘ్రాణముమొదలైన యింద్రియములు, విషయముల నవిగ్రహించును కనుకనాపేరుచెల్లును, గంధముమొదలైనవిషయములింద్రియములను ప్రేరేపించును కనుకనతిగ్రహములనంబడును.

శ్లో॥ పూర్వబ్రాహ్మణ సంప్రోక్తధ్యాన సంయుక్త కర్మభిః,
పరిచ్ఛేదవినాశేఽపి మృత్యోస్సర్వస్య నక్షయః॥ 16

తా॥ వెనుక బ్రాహ్మణమందుఁ జెప్పఁబడిన ధ్యానముతోఁ గూడిన కర్మలతో (మృత్యురూపమైన) పరిచ్ఛేదము– (పరిమితి) నశించినప్పటికిని సర్వవిధమైన మృత్యువునకును నాశనములేదు.

శ్లో॥ హిరణ్యగర్భరూపేఽపి శ్రూయంతే హి క్షుధా దయః,
అతోమృత్యోరశేషస్య మృత్యురన్యోఽత్ర పృచ్ఛ్యతే॥ 17

తా॥ హిరణ్యగర్భునకుఁగూడ (సర్వప్రాణిసమష్టి కభిమాని) నాకలి మొదలయిన యవస్థలున్నందున నందటికిని మృత్యువుకలదు. ఇచట ప్రశ్నింపఁబడిన మృత్యువు; అన్నింటికి నేదిమృత్యువని.

శ్లో॥ నిర్ణేయామృత్యుతన్మృత్యూ బంధమోక్షావ బుద్ధయే,
దుర్వచౌచగ్రహాదీనాం లోకేఽత్యంతాప్రసిద్ధితః ॥ 18

తా॥ మృత్యువున్ను, మృత్యువునకు మృత్యువున్ను నిర్ణయింపవలసి యున్నవి. ఎందులకనిన — బంధమోక్షములు తెలియుటకు గ్రహము యతిగ్రహము మొదలైన పరిభాషలు లోకమునందుఁబ్రసిద్ధములు కావు' గనుక; మృత్యువు,మృత్యువునకుమృత్యువునిర్ణయించి చెప్పుటకష్టతరము.

శ్లో॥ గ్రహాతిగ్రహావద్బంధో దేహేష్వేష తథా ప్యసౌ,
జన్మాంతరేష్వ సంచారాన్నా ప్రసిద్ధో నదుర్వచః॥ 19

తా॥ గ్రహాతిగ్రహములుకల బంధము దేహమందునుగలదు. అట్లయ్యునునిది పునర్జన్మములందు సంచరించునది కానందున నప్రసిద్ధము కాదు. చెప్పనశక్యమునుఁ గాదు.

శ్లో॥ ఏకమేవమనః సర్వజన్మగామీతి తార్కికాః,
అక్షాంతరాణ్యపీత్యన్యే తేనసంఖ్యాత్రి దుర్వచా॥ 20

తా॥ అన్ని జన్మములయందును జీవునకు మనస్సొక్కటేయని తర్కమతము వారందురు. ఇతరేంద్రియములుకూడ నితర జన్మములందను వర్తించునని యితర మతమువారందురు. కనుక సంఖ్య నిర్ణయించి చెప్పుట దుర్ఘటము.

శ్లో॥ మనోన్యాయః సమోఽన్యేషు తేనాదోషవివక్షయా,
పర్యగ్రహీదష్టసంఖ్యామన్యాంతర్భావఉహ్యతామ్. 21

తా॥ మనస్సు, యన్నిజన్మలలో నొక్కటియే యున్నందులకే యుక్తులుకలవో, యా యింద్రియములే యనువర్తించుననుటకుఁ దగును గాన, దోషములేదని యంగీకరింపఁబడెను. కనుక నెనిమిది సంఖ్యయని నిర్ణయింప వచ్చును. తక్కిన వీయెనిమిదింటిలో నంతర్భావము నొందునని యూహింపనగును. (జ్ఞానేంద్రియములైదు. వాక్పాణులు రెండు. మనసు యొకటి. మొత్తము యెనిమది.)

శ్లో॥ యస్యేంద్రియస్య యోఽర్థోఽస్మిన్ జన్మన్యన్యత్రి తత్తథా,
ఉతాన్యథేతిసందేహాత్సంఖ్యేయం ప్రుచ్ఛ్యతే పునః. 22

తా॥ ఏ యింద్రియమునకేదివిషయమో, యా విషయమేజన్మాంతర

మందుఁగూడ ననున [illegible]
వలన సంఖ్య [illegible]

శ్లో॥ దృష్టానుసా [illegible]
న్యాయా [illegible]

తా॥ కనఁబడు [illegible]
న్యాయమువలన [illegible]
చున్నాఁడు.

శ్లో॥ బంధత్వం [illegible]
మోచనీయో [illegible]

తా॥ బంధమనఁగా [illegible]
యతిగ్రహమని [illegible]
మునుండి విడి [illegible]
ఇంద్రియార్థముల [illegible]

శ్లో॥ [illegible]
గ్రహాతిగ్రహ [illegible]

తా॥ గ్రహ [illegible]
కుఁగల జగత్తా [illegible]
లేదా? అని ప్రశ్న.

శ్లో॥ అస్తి [illegible]
ఇత్యసౌ [illegible]

తా॥ [illegible]
వలెను, అట్లయినప్పు [illegible]
మృత్యువులేని [illegible]
కైవల్యము లేదని [illegible]
ట కష్టసాధ్యము, కను [illegible]
బడును.

శ్లో॥ [illegible]
[illegible]

తా॥ సర్వమును దినివేయునట్టి యగ్నియనెడు మృత్యువునకు నధికమైన నీరెట్లుమృత్యువో, యట్లు బంధమనెడు మృత్యువునకు, బంధమునకు లయమైనప్పటి యజ్ఞానము మృత్యువు. (బంధము కలదనుట, బంధము లేదనుకొనుట నజ్ఞానమేయని తా॥) నిజముగా నాత్మకు బంధములేదు; మోక్షములేదు. ఈ రెండును గల్పితములేయని తా॥]

శ్లో॥ అజ్ఞానమృత్యోర్విజ్ఞానం మృత్యుస్తస్యాపి తత్తథా,
తత్కతకరజోన్యాయాన్నానవస్థామిహానయేత్. 28

తా॥ అజ్ఞానమనెడు మృత్యువునకు విజ్ఞానమనునది మృత్యువు. ఆ విజ్ఞానమునకుఁ గాతకరజోన్యాయానుసారము విజ్ఞానమే మృత్యువు. (కతకము=ఇండుగు.) (చిల్లగింజ) బురదను బోగొట్టు నిండుగురజస్సు (చిల్లగింజ గంధము) యా బురదతోగూడఁ దానును యడుగంటును. ఆ యిండుగు బోఁగొట్టుట కింకొక వస్తువక్కఱలేదు. అట్లేయజ్ఞానమును బోఁగొట్టిన విజ్ఞానము (-శాస్త్రజ్ఞానము) తానుగూడనడుగంటును. మిగులునది జ్ఞానరూపమైనయాత్మగాన) కనుకననవస్థాదోషములేదు.

శ్లో॥ ప్రాక్తనాన్యపి జన్మాని సమ్యగ్జ్ఞానమపహ్నుతే,
అపహ్నుతే స్వమిత్యస్మిన్నర్థే నైషా చమత్కృతిః॥ 29

తా॥ పూర్వజన్మములనుగూడ సమ్యజ్ఞానము మూతవేయునన్నపుడు తననుగూడ మూతవేయునను విషయములో నాశ్చర్యమేమియు లేదు. (అపహ్నుతమనఁగా నణఁచివేయుటని కూడ నర్థముకలదు)

శ్లో॥ అథ తత్వవిదః ప్రాణాఉత్క్రామంత్యథవా న హి,
స్యాత్పునర్జనిరుత్క్రాంతౌ అనుత్క్రాంతౌ మృతిఃకథమ్॥ 30

తా॥ ఇఁకను తత్త్వవేత్తకుఁ బ్రాణములుత్క్రమించునా? (బయటికెగురుట) లేదా? ఉత్క్రమించునన్నపుడు పునర్జన్మముండవలెను. ఉత్క్రమించ లేదనుచోఁజావెట్లు? (అనిప్రశ్న)

శ్లో॥ నోత్క్రామంతి నతిష్ఠంతి కింతు నిర్వాతదీపవత్,
న కారణం శిష్యతేఽత్ర తస్యాజ్ఞానేన నిహ్నుతేః॥ 31

తా॥ జ్ఞానికిఁబ్రాణము లుత్క్రమించవు, నిలిచియుండవు. ఎందుచేతననఁగా—గాలిలేనిచోట దీపమువలెను. [పోవుటకు) గారణమచటమిగు

[illegible] [illegible]ణము [illegible]నుచేరి నశించినది కనుక.

[illegible] [illegible]కర్మ తదుత్క్రాంతే ప్రయోజకం,
[illegible]కూర్ధ్వం తే నష్టే జ్ఞానభోగతః॥ 32

[illegible] కర్మవలనఁ బ్రాణోత్క్రమణము కలుగును [illegible] ఫలమారంభించిన కర్మవలన [అనఁగా [illegible] ముల) ప్రాణములకునికిఁ కలుగును. జ్ఞానానుభవమువలన రెం[illegible] నశించినందున (ప్రాణములకు స్థితిలేదు. ఉత్క్రాంతియు [illegible] తా॥)

శ్లో॥ [illegible]మిత్తాభ్యాం దీనానాముత్క్రమః కథం,
[illegible]త్ర స్థితిస్తస్మాద్యుక్తమాత్యంతికో లయః॥ 33

తా॥ [illegible]కారణమైన, ప్రారబ్ధకర్మ నిమిత్తకారణమైన, సంచి[illegible] లేని ప్రాణములకు నుత్క్రమమెట్లు? స్థితియెట్లు? కనుక, నాత్యం[illegible] లయము (సర్వనాశము) చెప్పుట యుక్తము.

[illegible] ప్రాణత్యాగేన దేహోఽయం మ్రియతే బాహ్యవాయునా,
[illegible]పూర్ణోఽల్పమాపన్నో నిశ్చేష్టో దృశ్యతేయతః। 34

తా॥ ప్రాణమువిడిచినందున నీ దేహముమరణమొందుచున్నది. బాహ్య[illegible] పూరింపఁబడి, యెండిపోయి నిశ్చేష్టమైయున్నది. కనుక [మరణ[illegible] యనఁబడును.)

శ్లో॥ ప్రాణ ఏవవిలీయంతే కిం వా సర్వం ప్రయోజకం,
[illegible]ద్యే ప్రాణజనిర్యాభయో ద్వితీయే నామ తత్కథమ్॥ 35

తా॥ ప్రాణములు మాత్రమే విలయము నొందునందువా? ప్రాణ[illegible] హేతువులన్నియు లయమొందునందువా? ప్రాణములు మాత్రమే లయమొందెనన్న పుడుఁ దక్కిన హేతువులన్నియు నున్నందునమరలఁబ్రా[illegible]ణముప్పన్నమగును. ప్రాణములు, దాని హేతువులు సర్వము లయమైన [illegible]పుడు ప్రాణమనుమాట [అదియుఁ బ్రాణప్రయోజకములలోని దే[illegible]మని తా॥) యెట్లు నిలచియున్నది?

శ్లో॥ అప్రయోజకనామైవ శిష్యతే నప్రయోజకం,
[illegible]త్ర [illegible]కర్మాది నోక్తదోషద్వయఁ తతః॥ 36

తా॥ ప్రయోజకములుకాని, (హేతువుకాని) పేరుమాత్రమేమిగులును. ప్రయోజకమైన యవిద్య, కామకర్మయనెడు దోషములు రెండును దానివలనఁగలుగవు.

శ్లో॥ పరవాచాభి నిష్పతేః విదుషో బంధనంప్రతి,
నామాప్రయోజకంయుక్తస్తచ్ఛేషః పరదేహవత్॥ 37

తా॥ ఆప్రాణమును నామముయితరుల వాక్కునుండి వచ్చినదగుటవలన నానామము విద్వాంసునకు ప్రయోజనముకానేరదు. పరులదేహములు మిగిలియున్నట్లే యానామముకూడ మిగులవచ్చును.

శ్లో॥ ముక్తావప్యవశిష్టత్వాన్నామ్నోఽనం తత్వసామ్యతః.
విశ్వాన్సంపాదయన్దేవా ననంతంలోక మశ్నుతే॥ 38

తా॥ ముక్తినొందినపుడుగూడఁ బేరుమిగిలియున్నందున, ననంతత్వముతో సాటియగుటవలన నామముకూడ సర్వదేవతలను సంపాదించుచు ననంతలోకమునుబొందును.

శ్లో॥ గ్రహాతిగ్రహబంధాఖ్య మృత్యోర్యత్స్యాత్ప్రయోజకం,
కాలకర్మేశ్వరాదీనాం మధ్యేతత్కిమి తీర్యతే ॥ 39

తా॥ గ్రహాతిగ్రహములుకలబంధమనెడు మృత్యువునకు ప్రయోజకము (కారణము) కాలమా? కర్మయా? ఈశ్వరుఁడా? మూటిలోనేది యను ప్రశ్నకుత్తరువు చెప్పవలెను.

శ్లో॥ అవిద్వద్విషయః ప్రశ్నో విదుషో బంధసంక్షయాత్,
అతత్వబోధమజ్ఞానీ బధ్యతేఽనంత జన్మభిః॥ 40

తా॥ ఈ ప్రశ్నముజ్ఞానికానివాని విషయము ఏమనిన —బంధము జ్ఞానికినశించినందున తత్వజ్ఞానము కలుగువఱకు ననంత జన్మలలోనజ్ఞాని బంధము కలవాఁడగు చున్నాఁడు.

శ్లో॥ అనుగృహ్ణంతి వాగాదీ న్స్వాంశైరగ్న్యాది దేవతాః,
భోగక్షయే మృతౌ స్వాంశాన్సంహరంతి యథా తథా॥ 41

తా॥ అగ్న్యాదిదేవతలు తమయంశములతో వాక్కుమొదలగునింద్రియముల నెట్లనుగ్రహింతురో, (అనఁగాఁ జేరియుందురు) యట్లు భోగము నశించినపుడు మృతియందుఁ దమయంశముల నుపసంహరించు కొందురు,

శ్లో॥ భూయో దేహగ్రహే భూయో దేహస్థానేషు దేవతాః,
అంశం నిదధతి స్వం స్వం న దేహ గ్రహణాత్పురా॥ 42

తా॥ మరల దేహమును బొందినపుడు దేహస్థానములందుఁ దేవతలు తమతమ యంశముల నుంచుదురు, దేహమును బొందుటకు ముందుగా యంశమునుంచరు.

శ్లో॥ అధిష్ఠాతృవియోగేన వ్యస్తదాత్రోపి స్థైర్యతః,
వాగాదిభిరసౌ కింస్విత్ప్రయోజక ముపాశ్రయేత్॥ 43

తా॥ అధిష్ఠాతలైన దేవతలులేని వాగాదులుకిందఁ బారనైచినట్టి డవలి (క్రియసాధనము, ఇనుముది]తో సాటిస్థైర్యయుండఁ సతేదే ప్రయోజకము నాశ్రయించును? (అని ప్రశ్న]

శ్లో॥ కింకారణాత్మతామేతి కింవా కేన చిదాత్మనా,
అవతిష్ఠత ఏవాయం కిం వా కర్మైవ సంశ్రితిః॥ 44

తా॥ కారణస్వరూపుఁడై యుండునా? లేక, [illegible] గాని కలసియుండునా? లేక కర్మనాశ్రయించి యుండునా? (అని ప్రశ్న)

శ్లో॥ గుణాన్వాయదివేశౌనం [illegible] వా [illegible] న మేవ హి,
యదృచ్ఛాం సంతతిం [illegible]॥ 45

తా॥ ఆశ్రయించియుండునది గుణములనా? [illegible] ముమునా? అదృష్టమునా? యదృచ్ఛనా? [illegible]? [illegible] మునా? అభావమునా?—చెప్పుము. (ఇవన్నియుఁ జగత్కా [illegible] వెనుక వివరింపఁబడును.

శ్లో॥ పరిప్రశ్నేన తుష్టః సంత్యజ్య [illegible] మానాః,
నిర్గతౌ విజిగీషుభ్యో మి[illegible] నిర్ణయము [illegible]. 46

తా॥ పరిప్రశ్నమువలన సంతసించిన [illegible], గెల్చు తలంపు యతనితో విడిచి, పుట్టిన తలంపుగల [illegible] దూరముగాఁబోయి, ప్రశ్నించిన శిష్యుఁడును, [illegible] గురువును గలిసి నిర్ణయమును చెప్పిరి.

శ్లో॥ సంసారభూమివర్తిత్వాన్నవాయు [illegible] శ్రితః,
కర్మాదిపరతంత్రిత్వాత్స్వాత్రిమాయా [illegible]. 47

తా॥ ఈ యజ్ఞాని సంసారభూమి (–అవస్థ) యందున్నందునఁ గారణ ములనాశ్రయింపఁడు, (39వ. శ్లోకములోని ప్రశ్నమున కుత్తరమారం భము చేసెను.) కర్మాదుల కధీనుఁడగుటవలన స్వాశ్రయుఁడనరాదు.

శ్లో॥ జడత్వాద్గుణకాలాదిర్న జీవం నేతుమర్హతి,
హాఠో యదృచ్ఛాశూన్యం తు మానహీనం తథే తరత్, 48

తా॥ గుణములు కాలమును జడములగుటంజేసి జీవుని గొనిపోవ సమర్థములు కాఁజాలవు. యదృచ్ఛ హఠాత్తుగానున్నందున (అనఁగా సంబంధమేమియు లేనిదగుటవలన) నాశ్రయముకాదు. శూన్యమందు మాట? ప్రమాణములేదు. ఇతరములును ప్రమాణ శూన్యములు. (అనఁగా నట్లుచెప్పుటకుం బ్రమాణమేమియులేదని తా॥]

శ్లో॥ జీవేశ్వరౌ స్వతంత్రౌ చేద్విధిశాస్త్రమనర్థకం,
అతస్సాధారణోజన్మహేతుః కర్మైవశిష్యతే. 49

తా॥ ఇఁకఁజీవుఁడు స్వతంత్రుఁడనినను, యీశ్వరుండే స్వతంత్రుఁడై జీవునిఁ ద్రిప్పుచున్నాఁడనినను విధిశాస్త్రము నిష్ప్రయోజనము. (విధి శాస్త్రమనఁగా నీయీకర్మలు చేయవలెను. ఈ కర్మలను జేయరాదు. అను వేదశాసనము వ్యర్థమగును.) కనుక జన్మకునిమిత్త కారణము కర్మయనున దొక్కటియే జీవేశ్వరసాధారణమగుచు మిగిలినది.

శ్లో॥ సతికర్మణివైచిత్ర్యం దేహానాముప పద్యతే,
జీవేశానుగృహీతత్వా జ్జాడ్యదోషో నకర్మణః ॥ 50

తా॥ కర్మయే నిమిత్తమైనపుడు పలువిధముల దేహములుండుటయు క్తమగును. జీవేశ్వరుల ననుసరించి యుండుటచేతఁ గర్మజడ మనెడు దోషము చెప్పనీలులేదు. [చేతనాశ్రితజడములు పనిచేయుటప్రసిద్ధము.

శ్లో॥ తృతీయబ్రాహ్మణే పుణ్యాఫలావధి రుదీర్యతే,
అశ్వమేధః పరం పుణ్యాం బ్రహ్మలోక ఫలావధి॥ 51

తా॥ మూఁడవ బ్రాహ్మణమందుఁ బుణ్యముయొక్క సరిహద్దు, దాని ఫలముయొక్క సరిహద్దును జెప్పఁబడెను.(ఎట్లనఁ?) అన్నిటికంటె నశ్వమే ధమెక్కువది. దానిఫలము బ్రహ్మలోక ప్రాప్తి అన్నిపుణ్య ఫలములకం

కెు నధికము.

శ్లో॥ ప్రత్యక్షస్థావరత్వాఖ్యః స్పష్టః పాపఫలావధిః,
విజ్ఞాయతేఽద్వయ జ్ఞానాదియత్తా హేయసంసృతేః॥ 52

తా॥ చెట్లు మొదలగు స్థావరజన్మములకంటెఁ బాపఫలమధిక మైనది లేదని యందరెఱిఁగినదియె. హేయమైన సంసారముయొక్క యీపరిమితియద్వితీయజ్ఞానమువలనఁ దెలియఁబడుచున్నది.

శ్లో॥ అశ్వమేధాది యత్పుణ్యం మహోపాసనయా యుతం,
తత్ఫలం సంసృతి స్తస్య భుజ్యునాపృచ్ఛ్యతేఽవధిః ॥ 53

తా॥ గొప్పదగు నుపాసనతోఁగూడిన యశ్వమేధాదుల పుణ్యమేది కలదో, దానిఫలముసంసారము.ఆసంసారమునకవధియెంతయనిభుజ్యువడుగుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మాండాద్బహిరంతశ్చ సమష్టివ్యష్టిరూపిణః,
వ్యాప్తిర్హిరణ్యగర్భస్య సంసారస్యావధిర్మతః ॥ 54

తా॥ బ్రహ్మాండములోపలవెలుపలనుగూడసమష్టివ్యష్టి(మొత్తము,ప్రత్యేకము) గూపుఁడైనహిరణ్యగర్భుఁడు వ్యాపించుటయే సంసారమునకు హద్దు (జీవుఁడుహిరణ్యగర్భ పదవిందెందుటకంటె నధికఫలము మఱి లేదని తాత్పర్యము)

శ్లో॥ ఆగమైకాధిగమ్యోయమర్థ ఇత్యుపదర్శయన్.
గంధర్వాఖ్యాయికామాహ గంధర్వస్తద్గురుస్తతః, 55

తా॥ వేదమొకటియే యిందులకుఁ బ్రమాణముగాని యితర మీవిషయములఁ బ్రమాణములేదను విషయమును దెల్పుచు, గంధర్వాఖ్యానమును జెప్పుచున్నాఁడు. కనుక గంధర్వుఁడతని గురువు.

శ్లో॥ లోకాంస్తానపిగంధర్వా దశ్వమేధ కృతాంఫలం,
శ్రుత్వాపారిక్షి తోక్త్యాత్రి వాదినం తం వ్యమోహయత్॥ 56

తా॥ అశ్వమేధము చేసినవారికి ఫలమాలోకములని గంధర్వునివలన విని పారిక్షిత వచనముతోవాది నీవిషయమున మోహింపఁజేసెను. (మాట్లాడకుండఁజేసెనని తా॥)

శ్లో॥ సముద్రో ద్విగుణో భూమేర్ఘనో బాహ్యే బహిః స్థితః,
అండాద్బహిర్ఘనోదో౽యం ఇతి పౌరాణికా జగుః॥ 63

తా॥ భూమికి రెండంతలు సముద్రము ఘనోదమను పేరుగలది కలదు. ఘనోదము బ్రహ్మాండమునకు బయలనున్నదని పౌరాణికులందురు.

శ్లో॥ పురాణం బాధ్యతే శ్రుత్యా ధ్యానార్థం త్వైశ్రుతిర్మతా,
సర్వథాప్యండరూపో౽యం వైరాజో దేహ ఇష్యతామ్ ॥ 64

తా॥ శ్రుతిచెప్పినవిషయమునకు విరుద్ధముగాఁ బురాణము చెప్పిన, నాపురాణ మప్రమాణ మనవలసినదియె. ధ్యానమునకొఱకుఁగదా శ్రుతియంగీకరింపఁబడెను. (విద్యారణ్యులు రెంటికిని సమన్వయము చేయుచున్నారు.) విరాట్పురుషుని దేహమండరూపముగా నుండును.

శ్లో॥ యో౽ండాద్బహిః స్థితో వాయుః సూత్రాత్మేతి శ్రుతీరితః,
ఏషో౽శ్వమేధకృత్పుణ్యపరిపాకో న చాపరః, 65

తా॥ ఆయండము బయటనున్నవాయువు సూత్రాత్ముఁడని శ్రుతి చెప్పుచున్నది. ఈసూత్రాత్మభావము, యశ్వమేధము చేసినవాని పుణ్య పరిపాకమే.

శ్లో॥ క్షురధారాద్యుపమితః సంధిర్ద్యోండకపాలయోః,
తేన బాహ్యం నయత్యేతా నశ్వమేధస్య దేవతా ॥ 66

తా॥ మంగలికత్తిదారువలె నతిసూక్ష్మమైనది. అండములోని క్రింది మీఁదుభాగముల లెడు కపాలముల రెంటిసంధి (అతుకు) ద్వారా (అండములో నశ్వమేధ మొనర్చిన పుణ్యాత్ముని యశ్వమేధదేవత యండ బహిర్భాగమునకుఁ జేర్చును. సూత్రాత్మలోఁ గలుపును.

శ్లో॥ తే వాయు భావ మాపన్నాః సమష్టివ్యష్టిరూపతః,
అండాద్బహిస్తదంతశ్చ తిష్ఠంత్యఖిలరూపిణః ॥ 67

తా॥ వారువాయురూపమునుబొంది సమష్టివ్యష్టిరూపముగా నండము లోపలను బయనుట సర్వరూపులై యుందురు.

శ్లో॥ అధ్యాత్మాదివిభాగేన వ్యాప్తిర్వ్యష్టిరితీరితా,
సమస్తత్వేన సంవ్యాప్తిః సమష్టిరితి కీర్తితా॥ 68

తా॥ అధ్యాత్మాదివి భాగముతోఁ బ్రత్యేకముగా వ్యాపించుట వ్యష్టి యనియు, సమస్తరూపమున వ్యాపించుట సమష్టియనియుఁ జెప్పఁబడెను.

శ్లో॥ సమష్టివ్యష్టిరూపం య ఉపాస్తేఽసౌ సకృన్మృతః,
హిరణ్యగర్భోభూత్వాథ ముచ్యతే మ్రియతే న తు. 69

తా॥ ఈ సమష్టివ్యష్టిరూపము నెవఁ డుపాసించునో వాఁడు, యొక్క మాఱే మరణించి, హిరణ్యగర్భ రూపమునొంది ముక్తినొందును, మఱి మరణించడు.

శ్లో॥ సంసారోత్కర్షసీమేత్థం వర్ణితా జ్ఞానకర్మజా,
ఇతో విరక్తిమాలక్ష్య వర్ణ్యతే స్వాత్మనిర్ణయః. 70

తా॥ ఇట్లు సంసారమందలి యుత్కర్షమునకుఁ బరిమితి చెప్పఁబడెను. ఇది జ్ఞానకర్మవలనఁ గలిగినది. దీనియందు విరక్తినిఁజూచి స్వాత్మ నిర్ణయము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ చతుర్థబ్రాహ్మణే మోక్షయోగ్యః కర్తృత్వ వర్జితః,
విషయోబ్రహ్మవిద్యాయా అస్త్యాత్మేతినిరూప్యతే. 71

తా॥ బ్రహ్మవిద్యకు విషయమైనట్టి, కర్తృత్వములేనట్టి మోక్షమున కర్హమైనట్టి యాత్మకలదని నాల్గవ బ్రాహ్మణమందుఁ జెప్పఁబడెను ('అథహైనముషశ్చాక్రాయణః,'— అనునది మొదలు 'ఏష ఆత్మా సర్వాంతరః.' యనువఱకు.)

* ఓం. అథహైన ముషశ్చాక్రాయణఃపప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్సాక్షాదపరోక్షద్బ్రహ్మయఆత్మా సర్వాంతరస్తంమే వ్యాచక్ష్వేత్యేష తఆత్మా సర్వాంతరః కతమోయాజ్ఞవల్క్య సర్వాంతరో యఃప్రాణేన ప్రాణితి సతఆత్మా సర్వాంతరోయ ఉదానేనోదానితి స త ఆత్మా సర్వాంతర ఏష త ఆత్మా సర్వాంతరః.

చాక్రాయణుని ప్రశ్నపై యాజ్ఞవల్క్య మహర్షి, అపరోక్షానుభూతి గలిగి సాక్షాత్కారమైన బ్రహ్మవిద్యకుఁ గర్తృత్వములేని మోక్షమును ప్రసాదించెడి యాత్మ సర్వము నిండియున్నది, ఆత్మలేనిదే ప్రాణము నుండదు. కావున నాత్మయే బ్రహ్మవిద్య దృష్టితోఁజూచిన తన్నే బ్రహ్మముగా మార్చునని చెప్పినాఁడు. ఈ భావములనే (శ్రీ) విద్యా

ణ్యులు (71) శ్లోకమున బూరించిరి. అవ్వారి, సుబ్రహ్మణ్యాశర్మ,

శ్లో॥ అహంధీకర్మశాస్త్రాభ్యాం దృష్టేర్ద్రిష్టానసిధ్యతి,
కింతు దృష్ట్యాది సంయుక్తే బ్రహ్మతాస్య విరుధ్యతే. 72

తా॥ అహంబుద్ధి, కర్మ శాస్త్రము. యీ రెంటితోఁ జూపునకుఁ గర్త సిద్ధింపదు. ఎందుచేతననఁగాఁ దృష్ట్యాదుల సంయోగముపలనఁ గర్త యుండకతీరదు. ఆకర్త మాత్రము బ్రహ్మమన వీలులేదు.

శ్లో॥ అతో బ్రహ్మత్వయోగ్యస్య ప్రతీచోఽత్ర బుభుత్సయా,
అనూద్య బ్రహ్మతామాదౌ తదర్థం పరిపృచ్ఛతి. 73

తా॥ కనుక బ్రహ్మత్వమునకుఁదగియున్న ప్రత్యగాత్మను దెలిసికొనుట కు, బ్రహ్మత్వముననువదించి (యెత్తుకొని) దానికర్థ్మఁడెవఁడని ప్రశ్నించుచున్నాఁడు.

శ్లో॥ యత్సాక్షాదపరోక్షం స్యాద్బ్రహ్మతద్రూపతామయం,
అర్హేత్సర్వాంతరస్తాదృగ్య ఆత్మా బ్రూహి తన్మమనే. 74

తా॥ ఏది సాక్షాత్తు ప్రత్యక్షమగుచున్నదియో యది బ్రహ్మము. ఈ జీవుఁడు బ్రహ్మరూపత్వమున కర్హుఁడు, సర్వవస్తువుల లోపల నేది కలదో, నాయాత్మను, యోమునీ! చెప్పుము.

శ్లో॥ సాక్షాదితి పదేనాత్ర వ్యవధానం నివార్యతే.
స్వర్గలోకాదివ ద్బ్రహ్మనాతో దేశాంతరాదిగమ్. 75

తా॥ 'సాక్షాత్తు' యనుమాట చేతఁదనకును, బ్రహ్మమునకును మధ్య నేదియు నడ్డులేదని చెప్పఁబడెను. కనుక, బ్రహ్మము, స్వర్గాదిలోకములవలెఁ దూరమున నున్నదికాదు.

శ్లో॥ అగౌణతాఽపరోక్షోక్త్యాబ్రహ్మత్వస్య వివక్షితా,
నామాదేరివ నో గౌణం బ్రహ్మత్వం ప్రత్యగాత్మనః. 76

తా॥ అపరోక్షమనుటచేత బ్రహ్మత్వము ప్రత్యగాత్మకు ముఖ్యమే యగును. కాని, నామాదులకువలె నముఖ్యముకాదు. (ముఖ్యము కానిది గౌణము.)

శ్లో॥ ఆవిర్భావోఽపరోక్షత్వం తచ్చాస్త్యవ్యవధానతః,
స్వప్రకాశం స్వభావత్వాదితి వార్థకి పదద్వయే ! 77

తా॥ అపరోక్షమనఁగాఁ దనయెదుట గోచరించుట, మధ్యనింకొక యడ్డులేనందున దీనికిఁగలదు, స్వభావముకనుక స్వప్రకాశమని కాని, యింకొక యర్థము. రెండుపదములందుఁ జెప్పవచ్చును.

శ్లో॥ అవ్యావృతానుగతం వస్తు బ్రహ్మేతి గీర్యతే,
అకారణమకార్యం తదిత్యనేనోదితం భవేత్॥ 78

తా॥ మఱియొకవస్తువుచేత నావరింపఁబడక యన్నిటియందనుసరించి యున్నవస్తువునకు బ్రహ్మమన్నమాట చెల్లును. తత్ అనుపదమున కర్థము కారణమునుగాదు. కార్యమునుగాదు. (బ్రహ్మమని యర్థము.)

శ్లో॥ అముమర్థమిదం ప్రాప్తం న చేదాత్మైవ తద్భవేత్,
యతోఽత ఆత్మరూపార్థం య ఆత్మేతి విశేష్యతే॥ 79

తా॥ [ఇంతవఱకు "యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ" మనుదాని యర్థముచెప్పఁబడెను. ఇఁక యఆత్మాసర్వాంతరస్తన్మేవ్యాచక్ష్వ యనునదివివరింపఁ బడుచున్నది.] (ఇదం –దగ్గఱనున్నది) అముం (–దూరముగానెదుటనున్నది) ఇదమర్థమముమర్థమైనది అట్లుకాకుండినన దేయాత్మయై యుఁడును. ఏకారణముచేత నిట్లయ్యెనో, యాకారణముచేతనే "యఆత్మా" [(యాత్మ) యనుపదమాత్మ రూపార్థమునకు విశేషణముగాఁజేయంబడెను.

శ్లో॥ సజాతీయ విజాతీయద్వితీయార్థ నివృత్తయే,
సర్వాంతర ఇతిప్రాహ సార్వాత్మ్యం తేన సిధ్యతి॥ 80

తా॥ "సర్వాంతరః" యనుపదమువలన సమానజాతిదిగాని, యసమానజాతిదిగాని, యింకొకవస్తువు దీనికిరెండవది లేదను తాత్పర్యము వచ్చెను. కనుక నావస్తువునకు సర్వాత్మత్వము సిద్ధించుచున్నది.

శ్లో॥ సార్వాత్మ్యం బ్రహ్మణో యోగ్యం తచ్చ జీవాత్మనీరితం,
ముఖ్యాపరోక్ష్యం జీవస్య యోగ్యం బ్రహ్మణి వర్ణితమ్॥ 81

తా॥ బ్రహ్మమునకుఁదగియున్న సర్వాత్మభావము జీవునందుఁజెప్పఁబడెను. జీవునకుఁదగియున్న, ముఖ్యమైన యపరోక్షభావము (–ప్రత్యక్షభావము) బ్రహ్మమునందు జెప్పంబడినది.

శ్లో॥ అభేదో వాస్తవో జీవ బ్రహ్మణో ర్వ్యత్యయాదతః,
వివక్షిత స్తత్ప్రసంగాద్వాది-వ్యామోహ ఆర్థికః ॥ 82

తా॥ జీవబ్రహ్మలక భేదము వాస్తవము. అది యీప్రసంగమువలన దారుమారుగా నిర్దేశింపఁబడెను, అర్థాత్తు వాదులకు వ్యామోహము కల్పించుచున్నది.

శ్లో॥ ఆత్మనో బ్రహ్మతా ముఖ్యా బ్రహ్మణోఽప్యాత్మతా తథా,
ప్రత్యగ్దృష్ట్యా పరాగ్దృష్ట్యా మిథో బ్రహ్మాత్మనోర్భిదా ॥ 83

తా॥ ఆత్మకు బ్రహ్మత్వము ముఖ్యము, అట్లే బ్రహ్మకు నాత్మత్వము ముఖ్యము, బ్రహ్మమునకును, యాత్మకును భేదము ప్రత్యగ్దృష్టి పరాగ్దృష్టుల భేదముచేత వచ్చెను. (దృష్టిభేదముచేతనే భేదముకాని, వాస్తవముగా లేదు.)

శ్లో॥ బ్రహ్మత్వ మాత్మనో రూపం తమసా తత్తిరోహితం,
ఆత్మత్వం బ్రహ్మణోఽప్యేవం తతో జీవేశభేద ధీః॥ 84

తా॥ ఆత్మకుఁగల బ్రహ్మత్వరూపము యజ్ఞానమువలన మూఁతవడినది. అట్లే బ్రహ్మమున కాత్మత్వమును. అందువలనఁ జీవుఁడు, యీశ్వరుఁడను భేదబుద్ధి వచ్చినది.

శ్లో॥ తమసో బోధనిధ్వంసాదబ్రహ్మ నాత్మతాహతేః
ప్రత్యగాత్మతావశేషత్వాత్స్యమ పూర్వాదిమానసహమ్॥ 85

తా॥ బోధవలన నజ్ఞానమునశించి నశించినందున, సబ్రహ్మత్వము, యనాత్మత్వము నశించినవి, ప్రత్యక్కుమాత్రమే మగిలినది. కనుక మొదటివాఁడనుగాను, మొదటివాఁడనుగాకను పోను.

శ్లో॥ అమూఢో యాజ్ఞవల్క్యోఽత్ర ప్రత్యగ్దృష్ట్యా పరామృశత్
ప్రత్యాహైషత ఆత్మేతి తం సర్వాంతర ముద్వయమ్॥ 86

తా॥ "ఏషత ఆత్మాసర్వాంతరః" అని యుపనిషత్తులోఁ గలదు. దానిని వివరించుచున్నాఁడు.) తే—ఆత్మా—త ఆత్మా- (నీయాత్మ) జ్ఞానియైనయాజ్ఞవల్క్యుఁడు ప్రత్యగ్దృష్టితోఁజూచి సమాధానము చెప్పుచున్నాఁడు ఈనీయాత్మయని యాసర్వాంతరుఁడు, యద్వయుఁడునగు వానినిగూర్చి (పలుకుచున్నాఁడు]

శ్లో॥ ముఖ్యోఽపరోక్షోయః ప్రత్యక్స్వప్రకాశో విభాసతే,
ఏతచ్ఛబ్దేన తం ప్రాహ విస్పష్టత్వ వివక్షయా ॥ 87

తా॥ ఏషః యనునది ఏతచ్ఛబ్దము. ఇదియని దానియర్థము) ముఖ్యము యపరోక్షమునగునే ప్రత్యగాత్మకలదో, సర్వప్రకాశమైయేదియున్నదో, దానిని ఏషయను ఏత చ్ఛబ్దముతోఁ జెప్పుచున్నాఁడు. ఎందులకనుచో స్పష్టమని చెప్పుటకు.

శ్లో॥ అంత ర్ముఖస్యవిస్పష్టో నాయం సందేహగోచరః,
ఇత్యభిప్రేత్యతత్ప్రశ్నే బహుమానం తు నాకరోత్. 88

తా॥ అంతర్ముఖుండైనవానికి స్పష్టముగా నీయాత్మ కనఁబడును. సందేహమున్నప్పుఁడిది గోచరముకాదు; అని యభిప్రాయపడి యాప్రశ్నమునందు గౌరవము చూపలేదు.

శ్లో॥ షష్ఠ్యంతస్య త ఇత్యస్య యుష్మద్బుధ్ధ్యుపలక్షితం,
దేహాదిసర్వమావ్యోమ్నా దృశ్యమర్థో వివక్షితః. 89

తా॥ షష్ఠీ విభక్త్యంతమందుఁగల ' తే ' యను పదమునకర్థము-నీ బుద్ధికిఁ గనఁబడుచున్న దేహము మొదలు యాకాశమువఱకును గనఁబడు ప్రపంచమంతయునని యుద్దేశింపఁబడినది.

శ్లో॥ ఆత్మేత్య వ్యభిచారేణ స్వరూపం యత్తదుచ్యతే,
ప్రమాతాద్యాగమాపాయసాక్షిత్వాత్తత్స్వరూపతా. 90

తా॥ ఆత్మయనుపదము తప్పకుండ స్వరూపమేదికలదో యదిచెప్పఁబడుచున్నది. ప్రమాత (ప్రమేయము, ప్రమాణము) మొదలైన విషయములకు వచ్చుటకు పోవుటకు సాక్షియగుటవలన(ఈమార్పులన్నింటికిని) సాక్షిరూపుఁ (ఆత్మ) డగును. (ఆగమము=వచ్చుట, అపాయము-పోవుట అజ్ఞానముండినపుడు ప్రమాతృత్వాదులువచ్చును. జ్ఞానకాలము సలేవు.)

శ్లో॥ యద్యస్మిన్వ్యభిచార్యేతతత్స్వరూపం న కుత్రచిత్ ,
కుండలిత్వం యథా పుంసః సాక్షిత్వ వ్యభిచారవాన్ ॥ 91

తా॥ ఏవిషయము, యెచ్చటవ్యభిచరించునో (అనఁగా నొకప్పుడుండి యింకొకప్పుఁడు లేకుండుట వ్యభిచారము.) అదిదానిస్వరూపముకాదు.

ట్లనిన — పురుషున కుండలిత్వము వ్యభిచారముకలది. (అనఁగా బురుషునకుఁ గుండములున్న పుడే కుండలిత్వముకలదు, అవిలేనపుడు లేదు. కావుననిచట కుండలిత్వము సాక్షికానేరదుకనుక, పురుషస్వరూపము కాదనియుఁ గుండములు లేనిరూపమే సర్వకాలము నున్నందునఁ గేవలమే సర్వసాక్షియగును. అట్లే యన్నిమార్పులనను సంధించు కేవలమేసాక్షి.)

శ్లో॥ వ్యభిచారో మిథో యద్వత్ప్రమాత్రాదేః స్వసాక్షికః,
సాక్షిణోఽవ్యభిచారస్తు తథా కిం సాక్షికో భవేత్ ॥ 92

తా॥ ప్రమాత్రాదుల వ్యభిచారమన్యోన్యమెట్లు స్వసాక్షికమో(అనఁగా దానేసాక్షిగాఁగలది.) అట్లేసాక్షిమాత్రము వ్యభిచరింపదను విషయమునకు సాక్షియింకెవరు! ఎవరునులేరని సాక్షికాసాక్షియే సాక్షియని

శ్లో॥ ఆత్మాత్మవత్స్వ సంబంధః షష్ఠ్యోక్తో జగదాత్మనోః
స్వతో నిరాత్మకందృశ్యం ఆత్మనాసాత్మతాం వ్రజేత్॥ 92

తా॥ తానెట్లుతనతోఁగూడి యున్నాఁడో యట్లే, యాత్మతోఁగూడియున్నది, నీయొక్కయాత్మయని షష్ఠీవిభక్తితో జగత్తునకు, నాత్మకును సంబంధము చెప్పఁబడినది. స్వయముగా రూపములేని దృశ్యము. అనఁగా జగత్తు. ఆత్మతోఁగూడి సాత్మకమయ్యెను. రూపము కలదయ్యెనని తాత్పర్యము.

శ్లో॥ ఆత్మా సర్వస్వరూపత్వాత్సర్వాంతరగిరోదితః.
సర్పధారాదికల్పేషు రజ్జూరాంతరతా యథా ॥ 94

తా॥ త్రాటియందు సర్పమను బుద్ధులెడతెగక కల్పిత మగునపుడు త్రాడు, యంతరమందున్నట్లు, నాత్మసర్వస్వరూపమగుటవలన సర్వాంతరః యను మాటచేతఁ జెప్పబడుచున్నది. (సర్పధార—సర్పమను బుద్ధుల యెడతెగని వరుస.)

శ్లో॥ ఆత్మనోఽనవశేషేణ తదన్యార్థాభి సంగతేః,
ప్రత్యఙ్మాత్రతయైవాన్యదోభ్దా దాత్మని లీయతే॥ 95

తా॥ దానికన్యమైనవస్తు సంబంధ మాత్మకు మిగులని హేతువుచేత ప్రత్యక్మాత్రమే జ్ఞానకాలమున నుండెను. ఆత్మేతరవస్తువుగానది వ

కుఁగోచరించినదంతయు నాత్మయందే లయమగుచున్నది.

శ్లో॥ ఇత్థం స్వానుభవా ద్యాజ్ఞవల్క్యః సర్వాంతరం జగౌ,
అన్యః సంశయమాపాద్య జిగీషుః పరిపృచ్ఛతి॥ 96

తా॥ తన యనుభవమువలన యాజ్ఞవల్క్యుఁడిట్లు సర్వాంతరత్వము ను (అన్నిటియందాత్మయుండుటను) చెప్పెను. ఇతరుఁడామాట యందు సందేహము కలిగివాదములోఁ గెలువతలంపుతో మరలనడుగుచున్నాఁడు.

శ్లో॥ తవాత్మేత్యుత్తరం దత్తం మమాత్మేతి త్రిధేక్ష్యతే,
దేహో లింగం చ సాక్షీతి తేషు సర్వాంతరశ్చకః॥ 97

తా॥ (ఉపనిషత్తులోఁగతమ (వీరిలోనెవఁడు యను పదముతోఁ బ్రశ్న- నీయాత్మయని సమాధానముచెప్పితివి. నాయాత్మయని నాకుగోచరించుచున్నది. నాయాత్మయని గోచరించినవి మూఁడుకలవు. స్థూలదేహము, లింగశరీరము, సాక్షి ఈ మూటియందేది సర్వాంతరము? అని ప్రశ్న.

శ్లో॥ సర్వాంతరత్వం దుస్సాధ్య మల్పయోర్దేహలింగయోః
సద్భావేఽన్యస్యకిం మాన మప్రమేయస్య సాక్షిణః॥ 98

తా॥ అల్పములైన స్థూలసూక్ష్మ దేహములకు సర్వాంతరత్వము చెప్పవీలులేదు. (అల్పము—కొద్ది. సర్వవ్యాపకముకాదని తా॥) ఈరెండునుగాక మూఁడవది సాక్షికలదనినందులకుఁ బ్రమాణమేలేదు, సాక్షి ప్రమకు (వ్యవహారజ్ఞానము) గోచరముకాదు. (కనుక ప్రమాణ గోచరుఁడుకాండని తా॥]

శ్లో॥ ఏవం పృష్టః స్వానుభూతౌ వాదినోఽనధికారతాం ,
మత్వానుమానతః సత్తామాత్మనః ప్రత్యపాదయత్ ॥ 99

తా॥ తనయనుభవముచొప్పున నిట్లుప్రశ్నింపఁబడి ప్రశ్నించినవాది బోధ కనర్హుడనితలంచి, యనుమానప్రమాణముతో "నాత్మయొక్క స్థితిని" యొప్పించుచున్నాఁడు.

శ్లో॥ స్వప్రభే మాననైష్ఫల్యా దప్రమే యత్వమిష్యతే ,
వాదిభ్రాంతినివృత్త్యర్థం మానోక్తా హిప్రియతేఽత్రికిమ్ ॥ 100

తా॥ స్వప్రకాశవస్తువునందు మానములన్నియు నిష్ఫలములగుటవల

న నాత్మయప్రమేయమని యంగీకరింపఁబడును. [illegible] భ్రాంతిని
వారించుటకు మానము నుపయోగించిన [illegible] ప్రమాణముల
కాత్మగోచరము కాదని నపుడనుమాన ప్రమాణము [illegible] పనికి
వచ్చుననిన, భ్రాంతినివారణ కుపయోగించునని తా॥]

శ్లో॥ ప్రాణాదికరణైశ్చేష్టా కర్తృపూర్వా [illegible] 101
ఛిదిక్రియావత్కర్తృత్వం [illegible] ॥

తా॥ ప్రాణము మొదలైన సాధనములు [illegible] పనులు [illegible]
కుండ జరుగని పనులగుటవలన [illegible]
వలెను. ఆకర్తృత్వము స్థూలలింగ దేహము [illegible]

శ్లో॥ కరణప్రేరకః కర్తా [illegible] 102
లింగంతు కరణాత్మత్వా [illegible] ॥

తా॥ సాధనములను [illegible] కర్త
ఇంద్రియములు స్థూలదేహమును [illegible] సా
ధనములలోనిదగుటవలన దానికిఁగ [illegible]

శ్లో॥ ముఖసంచారిణా జాగ్రత్ [illegible] 103
సర్వప్రత్యక్తమః [illegible] ॥

తా॥ ముఖమందు సంచరించు [illegible] జాగ్ర
త్తును యనుభవించుచు [illegible] యవ
ధై చూచుచున్నాఁడు. అతఁడే [illegible]
ధిగలిగియతఁడున్నాఁడు. (అవస్థా-[illegible])

శ్లో॥ సుప్తేఽస్మిన్కరణగ్రామే [illegible] 104
అథసర్వాన్నామరూపాన్ [illegible] ॥

తా॥ ఈ యింద్రియ సము[illegible]
ద్రించకుండఁ జూచుచుండును [illegible]
చువాయువుచేత జీవించుచు[illegible]ను.

శ్లో॥ స్వప్నేషు బహులింగేషు [illegible] 105
ఇత్యుపాలబ్ధయే లింగా [illegible] ॥

తా॥ అనేకహేతువులు స్వప్న[illegible] (సా

యున్నందుకు) ప్రమాణములేదని యాక్షేపించితి వేయని నిందించుటకు, సమానవాయువు విడుచుటమొదలగు గుఱుతుల నుదాహరించెను.

శ్లో॥ ఏకాదశేంద్రియోత్పన్న చేష్టానాము పలక్షణం,
ప్రాణాద్యుదాహృతిస్తేన లింగానాం బహుతా స్ఫుటా॥ 106

తా॥ పదునొకండింద్రియముల (మనస్సుతో, 11.) పనులే ప్రాణా దులుదాహరింపఁబడినవి, దానిచేత ననేకలింగములు [సాక్షియున్నదని నందులకు)– గుర్తులనేకములు స్పష్టముగాఁ గనఁబడుచున్నవి.

శ్లో॥ ప్రాణాదికార్యకరణైః స్వతోఽసంహత ఏకలః,
అకుర్వన్కురుతే చేష్టామయస్కాంతో మణిర్యథా॥ 107

తా॥ ప్రాణము మొదలైనకార్యములతో, సాధనములతోనుగూడని వాఁడైయొకఁడేయుండియేపనినిదానుచేయనివాఁడై సూదంటుఱాయివలె గదలించుచున్నాఁడు. [సూదంటుఱాయియొక్క సన్నిధిమాత్రమున నినుము గదలుచున్నదేకాని, యినుమును యదికదలించలేదు. అట్లే యిచటను గ్రహించవలెను.)

శ్లో॥ రథాదా నియతా చేష్టా చేతనేనానధిష్ఠితే.
న దృష్టా చేతనస్తేన ప్రాణాదీనాం ప్రవర్తకః॥ 108

తా॥ సహజముగా రథాదులయందున్న కదలికచేతనము దానిమీఁదనుండి నడిపించనప్పుఁడు కనఁబడలేదు. కనుక ప్రాణాదులను బ్రవర్తింప జేయుచేతనము లోపలనుండి తీరును,

శ్లో॥ ససూత్రదారుయంత్రేణ సదృశం లింగవద్వపుః,
యః ప్రేరయత్యసావాత్మేత్యుక్తేఽన్యోప జహాస తమ్॥ 109

తా॥ లింగశరీరముతోఁగూడిన దేహము సూత్రముతోఁగూడినదారు (–కఱ్ఱ) యంత్రమువంటిది. దానినెవఁడు ప్రేరేపించునో యతఁడే యాత్మయని చెప్పఁగనే, యితరుఁడతనిని హాస్యముచేసెనట.

శ్లో॥ యథా గాం దర్శయేత్యుక్తే లింగం మూఢో వదేత్తథా,
ఆపరోక్ష్యమనుక్త్వా త్వం లింగేనావేదయస్యహో॥ 110

తా॥ గోవు (ఆవు) నుచూపించుమని యడిగినపుడిదిగోయనిచూపక, మూఢుఁడద్దాని గుఱ్తులనుమాత్రము (గోవీరీతినుండుననీ) యెట్లేచెప్ప

నో, యట్టిగుర్తులతో బోధపఱచుచున్నావే! అనిహాస్యమొనరించెనఁట.

శ్లో॥ లింగం వాచ్యం పరోక్షేఽర్థేన త్వాత్మని పరోక్షతా,
ఇతి మత్వా హ్యైవకారం పరోక్షస్య నివర్తకమ్ ॥ 111

తా॥ పరోక్షవస్తువునుగూర్చి యేగుర్తులుచెప్పవలెనుఆత్మపరోక్షము—అప్రత్యక్షము కాదనితలంచి 'ఏవ' కారమును బలికెను. (తానే; ఇంకొటికాదని) దానివలన నాత్మపరోక్షమువాదని యర్థము.

శ్లో॥ ముఖ్యాపరోక్షముక్తం త ఇతి దర్శయితుం పునః,
ప్రత్యగ్దృష్టిపరం వాక్యముత్తరత్వేన వక్ష్యసౌ, 112

తా॥ ముఖ్యమైన నపరోక్షము నీకుఁ జెప్పినానని చెప్పుటకే మరలఁ బ్రత్యగ్దృష్టిపరమైన వాక్యమును యతఁడు చెప్పుచున్నాఁడు.

శ్లో॥ విద్వద్భాషామబుద్ధ్వాఽన్యః స్వరూపాదిష్వివాత్మని,
అక్షజన్యాపరోక్షత్వం మత్వాఽపృచ్ఛత్పునరేవ తమ్ 113

తా॥ విద్వాంసుల భాషను తెలియక నితరుఁడు స్వరూపాదులందువలె నాత్మయందుఁగూడ నింద్రియ జన్యప్రత్యక్షమే యపరోక్షత్వమని తలఁచి మొదటివలెనే మరల ప్రశ్నించెను.

శ్లో॥ దృష్టశ్రుతమతజ్ఞాతేష్వేషు సర్వాంతరస్తు కః,
దృష్ట్యాద్యగోచరః ప్రత్యగితి ప్రశ్నమపాకరోత్. 114

తా॥ కనఁబడినది ; వినఁబడినది; తలఁచఁబడినది ; తెలియఁబడినది ; అను వీటియందు సర్వాంతరమేది? దృష్ట్యాదులకుఁ బ్రత్యగాత్మ గోచరముకాదు. అని ప్రశ్నమును పూర్వపక్షమొనరించెను.

శ్లో॥ వేద్మీతి యద్బలాద్వక్తి న వేద్మీతి చ యద్బలాత్.
యోగిఽనోనుభవంత్యేతమగోచరతయైవ హి, 115

తా॥ తెలిసికొనుచున్నానని దేనిబలమువలనఁ బలుకుచున్నాఁడో, తెలిసికొనలేనని దేనిబలమువలన ననుచున్నాఁడో, దానిని యింద్రియగోచరత్వము లేకయే యోగులనుభవించుచున్నారు.

శ్లో॥ ఉక్తవర్త్మాతిరేకేణ నాత్మవస్తు ఘటాదివత్,
శక్యతే ప్రతినిర్దేష్టుం ప్రమాణాగోచరత్వతః. 116

తా॥ చెప్పిన మార్గమునకు వ్యతిరేకముగా ఘటపటాది వస్తువులను

జూపునట్లాత్మను జూపుట శక్యముకాదు. ఏమనిన-ఆత్మ ప్రమాణము లకు (అనఁగా నింద్రియములకు) గోచరము కాదు కనుక.

శ్లో॥ ద్రష్టృదర్శనదృశ్యానాం సాక్షిణః స్వప్రభస్య తత్,
ప్రమాణగోచరత్వంతు వస్తుస్వాభావ్యతోభవేత్ 117

తా॥ చూచువాఁడు చూపు, చూడఁదగినవస్తువు, యనుమూటికిని స్వప్రకాశమైన సాక్షికాప్రమాణ గోచరత్వము వస్తుస్వభావమును బట్టి యగును.

శ్లో॥ దృష్టేర్నపశ్యే ద్ద్రష్టారమితి ప్రత్యుత్తరం వచః,
వక్త్యగోచరతామేతద్వాక్యం విప్రియతే స్ఫుటమ్ ॥ 118

తా॥ దృష్టినిఁజూచునట్టి ద్రష్టను యింకొకఁడుచూడలేడు (కతమో యాజ్ఞవల్క్యేతి సర్వాంతరోన దృష్టేర్ద్రష్టారం పశ్యేన్నశ్రుతేశ్శ్రోతార మిత్యాది. [శ్రుతి] వాక్యమాప్రశ్నమున కుత్తరమైన వాక్యము. ఈవాక్య మగోచత్వమును జెప్పును. (గోచరము-ఇంద్రియముల యెదుటనున్నది.) ఆవాక్యమును స్పష్టముగా వివరింతును.

శ్లో॥ చక్షుర్జన్యమనోవృత్తిశ్చిద్వ్యక్తా రూపభాసికా ,
దృష్టిరిత్యుచ్యతే ద్రష్టా దృష్టేః కర్తేతి లౌకికైః ॥ 119

తా॥ చక్షుస్సువలనబుట్టినమనోవృత్తి చిదాత్మతోఁగూడినదై, రూపమును భాసింపఁ జేయునదియే దృష్టియని లోకులచే వ్యవహరింపఁబడు చున్నది. ఆదృష్టిని గలిగించువాఁడు ద్రష్టయనఁబడును.

శ్లో॥ అతో దృష్టిద్వయం వాక్యే భాతి షష్ఠ్యంతశబ్దతః ,
ఏకా దృష్టిస్తృజంతేన ధాతునాన్యేతి తద్ద్వయమ్ ॥ 120

తా॥ కనుక శ్రుతివాక్యమందు రెండుదృష్టులు (-దృశధాతువులు) కలవు. అందొకటి షష్ఠీవిభక్త్యంతమైన శబ్దము. (దృష్టైః-అనునది.) రెండవది తృజంతమైన దృశధాతువు. (ద్రష్టా-దృశే-తృ-ద్రష్టృ. దాని ప్రథమైకవచనము ద్రష్టాయనునది.] దృశధాతువుతోనీరెండు (షష్టి-తృ-ప్రత్యయము నన్వయించుచున్నది.

శ్లో॥ ప్రమాతుర్జాయతే వృత్తిశ్చక్షుషా రూపరంజితా ,
ద్రష్టవ్యం తు తయా రూపం న సాక్షీ దృశ్యతే తయా ॥ 121

తా॥ రూపముతోఁగూడిన చూపుతోఁగలిసిన మనోవృత్తి ప్రమాతకు (దర్శనకర్తకు) గలుగుచున్నది. ఆవృత్తితోఁ జూడఁదగినది రూపము. ఆవృత్తితో సాక్షిచూడఁబడదు.

శ్లో॥ దృష్టేః ద్రష్టారమాత్మానం దృష్ట్యా పశ్యేన్న దృశ్యయా,
ఇతి వాక్యం మునిర్వ్యక్తి వర్ణితం న్యాయగర్భితమ్. 122

తా॥ దృష్టినిచూచుచున్న యాత్మను దృశ్యమైన దృష్టితోఁ జూడలేఁడు (అనఁగానాత్మ దృష్టిని చూచుచున్నందున, నాదృష్టి యాత్మకు దృశ్యమయ్యెను. దృశ్యము మఱియొక దానిని జూడలేదని తా॥) అను వాక్యమును న్యాయానుసారముగా ముని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యేన చక్షురిదం దృష్టం చక్షుషా యన్న పశ్యతి,
బ్రహ్మ విద్ధి తదేవ త్వమితి శ్రుత్యంతరే స్ఫుటమ్. 123

తా॥ దేనిచేత నీచక్షుస్సు చూడఁబడెనో, చక్షుస్సుతో దేనిని జూడలేరో, యదియేబ్రహ్మమని నీవెఱుఁగుము, అని యింకొక శ్రుతియందుఁ జెప్పఁబడెను. "అథ హైనం కహోలః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి హోవాచ—బ్రాహ్మణః కేనస్యాత్ తేనేదృశ ఏవాతోఽన్యదార్తమ్."

శ్లో॥ శ్రుతిః శ్రోత్రజధీవృత్తిః స్వస్యాః శ్రోత్రానుభాసకః,
శ్రుత్వా శబ్దావగాహిన్యా శ్రోత్రాద్యం ప్రసాధయేన్న తమ్॥ 124

తా॥ శ్రవణమనఁగా శ్రోత్రమువలనఁ గలిగినబుద్ధి వృత్తికిఁ బేరు. ఆవృత్తినిశ్రవణకర్తభాసింపఁజేయును శ్రవణముచేతనే శబ్దమునుమాత్రమే గ్రహించును. ఆశ్రవణవృత్తితో శ్రోతను (వినువానిని) వినలేడు. (ఇచట శ్రవణము శ్రవ్యమైనందున, శ్రవ్యమితరమును వినఁజాలదు.)

శ్లో॥ ఊహాపోహాత్మధీవృత్తిర్మతిస్స్యాత్ ప్రకాశకమ్,
అనూద్యమనపోహ్యం తం స మన్వీతాప్యమేనయా. 125

తా॥ ఊహా—అపోహ (-ఊహించుట, మఱచిపోవుట) రూపమైన బుద్ధివృత్తిమతి యనఁబడును. ఆవృత్తినిభాసింపఁజేయునట్టి వానినూహింపఁబడనట్టి, మరువరానట్టి, యతని నీమతితో నీవు మననము చేయఁజాలవు. (అనఁగా నిచట మతిమేయమైనది, మేయమింకొక దానిని మననము చేయజాలదు.)

శ్లో॥ అస్పష్ట ఊహ్య ఆత్మా తు విస్పష్టో భానరూపతః,
అనపోహ్యోఽనపాయిత్వాదాత్మా నాపైతి కర్హిచిత్. 126

తా॥ కంటికిఁగనబడనిద్దె యాత్మ యూహింపదగినది. భాన రూపమగుటవలనఁ బాగుగఁదెలిసినదియే. అపాయములేనిదగుటవలనఁ దీసివేయఁబడనిది. ఎప్పుడు నాత్మ తొలఁగదు,

శ్లో॥ నిశ్చయాత్మకధీవృత్తిర్విజ్ఞాతిస్తద్విభాసకం,
అసందిగ్ధం తయా వృత్త్యా న విజ్ఞాతుం త్వమర్హసి. 127

తా॥ నిశ్చయరూపమైన బుద్ధివృత్తి విజ్ఞానమనఁబడును. దానిని భాసింపఁజేయునది యాత్మయను విషయము సందేహములేనిది. ఆవృత్తితో నీవుదానిని జూడఁజాలవు.

శ్లో॥ దృష్టశ్రుతమతజ్ఞాతేష్వేత్థ మాత్మా న కశ్చన,
కిం తర్హ్యేష తవాత్మేతి ప్రోక్తః సర్వాంతరః పురా॥ 128

తా॥ ద్రుష్టము, శ్రుతము, మతము, విజ్ఞాతమను వాటిలో నిట్లాత్మయేదియునుగాదు:— ఇఁక నేదియగును? పూర్వమందు సర్వాంతరమని చెప్పఁబడినదాత్మ. (అన్నిఁటికిలోపల నున్నది సర్వాంతరము.)

శ్లో॥ యః సర్వం విషయీకుర్వన్విష యీక్రియతే న హి,
కింతు భాతి స్వయం సోఽయం సర్వాంతర ఇతీరితః॥ 129

తా॥ సర్వమును దెలిసికొనుచు, దేనికినిదాను దెలియఁబడని ద్దైస్వయముగా నేఁభాసించుచున్నదో, నదిసర్వాంతరమని చెప్పఁబడెను.

శ్లో॥ సర్వాంతరత్వం సార్వాత్మ్యమన్యస్మిన్సతి తత్కుతః,
న చేదన్యత్తదా సర్వశబ్దార్థో నేతి శంకితే ॥ 130

తా॥ సర్వాంతరత్వమనిన సర్వవస్తు స్వరూపమేకదా! ఇతరవస్తువులున్నప్పుడు సర్వరూపమెట్లగును? ఇతరవస్తువు లేనప్పుడు సర్వశబ్దమునకర్థమేలేదని యాక్షేపింపఁగా:—

శ్లో॥ అతోఽన్యదార్తమిత్యాహ దోషద్వయనివృత్తయే,
ఆర్తం మాయామయం తస్య తత్త్వజ్ఞానేన పీడనాత్॥ 131

తా॥ దానికంటె నితరము నార్తమనుచున్నాఁడు, ఆక్షేపము రెంటిని బరిహరించుటకును; ఆర్తమనఁగా మాయామయమని యర్థము. ఏమ

విన—తత్వజ్ఞానమువలన నదినివర్తించునుగనుక. (మాయామయము)

శ్లో॥ సర్పాదీనాం కల్పితానాం రజ్జురాత్మా యథా తథా,
మాయామయస్య సర్వస్య చిద్వస్త్వాత్మేతి సుస్థితమ్॥ 132

తా॥ త్రాటియందుఁగల్పించిన సర్పాదిబుద్ధులకుఁ ద్రాడెట్లుయాత్మయో, యట్లు మాయామయమైన యీసర్వజగత్తునకు చిద్వస్తువేయాత్మ యనుమాట సరిగానున్నది.

*శ్లో॥ పంచమబ్రాహ్మణే పూర్వముక్తస్య ప్రత్యగాత్మనః,
బ్రహ్మత్వసాధనం బోధో ముక్తలక్ష్మచ వర్ణ్యతే ॥ 133

తా॥ (అథహైనంకహోలః. ఇద్యాదిగా] పంచమబ్రాహ్మణ మందుఁ బూర్వముచెప్పిన ప్రత్యగాత్మ బ్రహ్మమని సాధించుటకై బోధయే యుపాయము. దానిని, ముక్తులయొక్క చిహ్నములను జెప్పుచున్నాడు.

* ఓం అథహైనంకహోలః కౌషీతకేయః ప్రపచ్ఛ, యాజ్ఞవల్క్యేతి హోవాచ, యదేవసాక్షాదపరోక్షా ద్బ్రహ్మ యఆత్మాసర్వాంతరస్తంమేవ్యా చక్ష్వేత్యేష త ఆత్మాసర్వాంతరః, కతమో యాజ్ఞవల్క్య సర్వాంతరో యోఽశనాయాపిపాసే శోకంమోహం జరాంమృత్యుమత్యేత్యే తంవై తమాత్మానం విదిత్వాబ్రాహ్మణః పుత్రైషణాయాశ్చవిత్తైషణాయాశ్చ, లోకైషణాయాశ్చవ్యుత్థాయాథ భిక్షాచర్యంచరంతి, యాహ్యేవపుత్రైషణా సావిత్తైషణాయా, విత్తైషణాసాలోకైషణోభేహ్యే తేఏషణే ఏవభవతస్తస్మా ద్బ్రాహ్మణః, పాండిత్యం నిర్విద్యబాల్యేనతిష్ఠాసేద్బాల్యంచ పాండిత్యంచ నిర్విద్యాథ మునిరమౌనంచనిర్విద్యాథబ్రాహ్మణః, సబ్రాహ్మణః, కేనస్యాద్యేనస్యాత్తేనే దృశఏవాతోఽన్యదార్తమ్”

తా॥ ఇదిమూలము. దీనినిమూలగ్రంథమునందును ప్రకటించిరి. దీని యర్థమును గొంతసీ యధ్యాయమున 18 వ శ్లోకమునందు వ్రాసిరి. కౌషీతకి మహర్షి ప్రశ్నించినదానిపై యాజ్ఞవల్క్యుఁ డపరోక్షానుభూతిక సాక్షాత్కారమైన యాత్మయే బ్రహ్మమని, నీయాత్మసర్వత్ర నిండియున్నందున సర్వాంతరమనిజెప్పుచుఁ బ్రాహ్మణునిశోక మోహ జర, మృ

త్యువను నవిబాధింపవనియు, బాల్యమునందు భిక్షచేఁ జీవించుచుఁ జదివి పండితుఁడై, బ్రహ్మచర్యమున మానివృత్తి నవలంబించి నిర్విద్యగలవాడై యనఁగా సమస్త లౌకికవిద్యలను విడచినబ్రహ్మమై ప్రకాశించుననియు, నట్టివానినీషణత్రయాదికములు బాధింపవను యర్థములను బోధనాపరముగఁజెప్పినాఁడు, ఇట్టిరత్నములు బృహదారణ్యకమున వేలుగలవు.

శ్లో॥ ఉషస్తప్రుష్టాదన్యత్వం నివర్తయితుమాత్మనః ,
యదేవ సాక్షాదిత్యుక్తా దేవకారః ప్రయుజ్యతే ॥ 134

తా॥ ఉషస్తుడడిగిన దానికంటె నితరమైన యాత్మ లేదనినందులకు "యదేవసాక్షా" దనుశ్రుతియందు 'ఏవ' యనుపదము ప్రయోగింపఁబడెను.

శ్లో॥ ఉపదేశస్య విషయస్త్వమర్థః శోధితః పురా ,
న బ్రహ్మత్వం సమ్యగుక్తమితి పృచ్ఛతి తత్పునః ॥ 135

తా॥ ఉపదేశమునకు విషయమైన "త్వం" అనుదానియర్థము పూర్వమందు విమర్శింపఁబడెనుగాని, బ్రహ్మమదేయనిబాగుగాఁజెప్పలేదని మరల ప్రశ్నించుచున్నాఁడు

శ్లో॥ అశనాయాదిరహితబ్రహ్మతాయా అభాషణే ,
న స్యాత్సర్వాంతరత్వాది సంసారిణి చిదాత్మని ॥ 136

తా॥ ఆకలిమొదలగునవి లేనిబ్రహ్మత్వముచెప్పనిదే, సంసారియైన చిదాత్మయందు సర్వాంతరత్వముమొదలగు ధర్మములు సరిపడవు.

శ్లో॥ ఇత్యభిప్రేత్య నోక్తం సాక్షాదిత్యాదికం పునః ,
అనూద్య సర్వం పప్రచ్ఛ కహోలో బ్రహ్మరూపతామ్ ॥ 137

తా॥ అనియుద్దేశించి యతఁడు 'సాక్షాత్తు' యనుశ్రుతినిమరలఁజెప్పినాఁడు. దానినిమరలఁ జెప్పుచుఁగహోలుఁడు బ్రహ్మరూపమును ప్రశ్నించెను.

శ్లో॥ త్వమర్థాచ్ఛోధితాన్నాన్యద్బ్రహ్మేత్యేద్విపక్షయా,
ఉక్తమేవోత్తరం భూయ ఏష ఇత్యాద్యవోచత ॥ 138

తా॥ విమర్శింపఁడిన త్వంపదార్థముకంటె వేఱుగాఁ బ్రహ్మపదార్థములేదను నుద్దేశ్యములో "ఏషసర్వాంతర" యిత్యాదిగా నుత్తరము

ను మరలఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ క్షుత్పిపాసే శోకమోహౌ జరామృత్యూ ఇతీదృశైః,
త్రిభిర్ద్వంద్వైర్విశిష్టానాం మధ్యే సా కతమో వద.

తా॥ ఆకలిదప్పులు, శోకమోహములు, ముదిమిచావులు, యు
మూఁడు జంటలతోఁగూడిన వాటిలోని యాత్మయెద్దియో చెప

శ్లో॥ యద్యన్యతమ ఏతేషాం తస్య న బ్రహ్మతా తదా,
ఏతేష్వనంతర్భూతస్తు న కోఽప్యాత్మా జనైర్మతః.

తా॥ వీటిలో నొకటి యాత్మయయ్యెననిన, నయ్యది బ్ర
కానేరదు. ఇందులోనిది కాదనిన;—ఇంతకుఁ దప్పనింకొకటి
యని జనులెవ్వరును దలంపరు.

శ్లో॥ విద్వజ్జనానుభూత్యైష క్షుధాదేరవభాసకః,
ప్రసిద్ధ ఇత్యభిప్రేత్య బ్రహ్మత్వే న తముక్తవాన్.

తా॥ విద్వాంసుల యనుభవమువలన నీయాత్మ, యాకలి
వాటిని భాసింపఁజేయుచున్నది. (తెలియ జేయుచున్నది. అ
నివి యెవరు గుర్తించినారని చెప్పనగునని తా॥) అందుచే
వస్తువే. (ఎవ్వరు నెఱుంగనిదికాదని తా॥) యని యభి
దానినే బ్రహ్మమని జెప్పినాఁడు.

శ్లో॥ అత్యేతి యోఽశనాయాదీన్విచారేణ నిరూపణే,
క్షుధాదిసాక్షీ తస్యాస్య బ్రహ్మత్వం కేన వార్యతే.

తా॥ విచారణాపై నిర్ణయించినపుఁడేది క్షుత్పిపాసాదుల
యున్నదై యాక్షుత్పిపాసలకు సాక్షియగుచున్నదో, నది
కాదని యెవఁడు వారింపఁగలఁడు? (వారింపలేడని తా॥)

శ్లో॥ నన్వేక ఆత్మా మూఢానాం విదుషాం చేతి తే మ
ఉక్తోర్మిషట్కాతీతత్వం తద్వత్త్వం చాస్య తత్కథ

తా॥ ఓయీ! మూఢులకు, విద్వాంసులకు నొకటే యా
నీమతము? ఇదివఱకుఁ జెప్పిన క్షుత్పిపాసాదులాఱింటి నతిక్ర
ట, వాటితోఁగూడి యుండుట అను విరుద్ధధర్మములు దాని
వములు ?

శ్లో॥ అవిచారవిచారాభ్యాం యథా సర్పత్వరజ్జుతే,
తథాత్మన్యపి సంసారభావాభావౌ వివీక్ష్యతామ్. 14

రజ్జువునం దవిచారమువలన సర్పత్వము; విచారమువలన రజ్జుత్వము యెట్లు (విరుద్ధధర్మములు) కలవో, యట్లే యాత్మయందు సంసారము లుగుట, సంసారము లేకుండుటయుఁగలవు. అని యాలోచించుకొనుము.

శ్లో॥ క్షుత్పిపాసే ప్రాణధర్మౌ శోకమోహౌ తు మానసౌ,
జరామృత్యూ దేహధర్మౌ ఆత్మధర్మో న కశ్చన॥ 14

తా॥ ఆకలిదప్పికలు ప్రాణధర్మములు. శోకమోహములు మనో ర్మములు. జరామృత్యువులు శరీరధర్మములు. ఆత్మ కేధర్మమును లేదు

శ్లో॥ ప్రాణసంచారబాహుళ్యాద్గమనాదిశ్రమే సతి,
క్షుత్పిపాసాజని స్తేన ప్రాణధర్మత్వ మేతయోః॥ 14

తా॥ ఒకచోటికిఁబోవుట, మరలవచ్చుటలు కలిగినప్పుడు శ్వాస క్కువగా సంచరించుటవలన నాకలిదప్పులు పుట్టును. కనుకనవి ప్రా [-శ్వాస) ధర్మములగును.

శ్లో॥ ఇష్టస్య వస్తునో౽సిద్ధౌ చేతసో యా౽నవస్థితిః,
స శోకో మానసో ధర్మో మోహశ్చ విషయభ్రమః॥ 14

తా॥ తనకిష్టమగువస్తువు లభింపనప్పుడు మనస్సుయొక్క కలఁ యేదికలదో, యదిశోకము, కనుకమనోధర్మము. విషయములభ్రమ (ఒకవస్తువు నింకొకవస్తువుగాఁ దలంచుట మొదలగునవి.) కూడమనో ధర్మమే.

శ్లో॥ జరా దేహస్య శైథిల్యం మృత్యుః ప్రాణవియుక్తతా,
తే స ద్వే౽ప్యాత్మని భ్రాంత్యా కల్పితా వ్యోమ్ని నైల్యవత్ 148

తా॥ ముసలితనమనఁగా శరీరముపట్టువిడిపోవుట. మృత్యువనఁగా ప్రాణము శరీరమునువిడిపోవుట, ఈమూఁడుధర్మములు నాకాశమందు లేని, నల్లదనమారోపించి నట్లాత్మయందు సర్వజనులు భ్రాంతితో యా రోపించుచున్నారు.

శ్లో॥ యః స్వకారణసంసక్తిః తథా దేశపరిక్షయో మతః,
అనాత్యంతికరూపత్వాత్సో౽త్యయో౽త్ర న గృహ్యతే॥ 149

తా॥ ఆకలి మొదలగువాటికిఁ దమకారణాములతో సంబంధము పరిశ [illegible]ను. అదియెల్లప్పుడు నుండునదికానందున, నానాశము [illegible]ముగా నిచట భావింపఁబడలేదు.

శ్లో॥ [illegible]త్కారణనిషేధో యః స్వమహిమ్నైవ వస్తునః,
[illegible]మత్యయం మోక్షవిధా తద్విద్వాంసః ప్రచక్షతే॥ 150

తా॥ అకారణమునకు నిషేధమేదికలదో, యదివస్తువుయొక్క స్వ[illegible]హిమముచేతనే కలుగుచున్నది. దానినెఱింగిన విద్వాంసులా నాశ[illegible]మును మోక్షవిధిలోఁ జెప్పుచున్నారు. (క్షుత్పిపాసాదికార్యములకుఁ గ[illegible]రణములైన ప్రాణాదుల నాశము మోక్షమందుఁగలుగునని తాత్పర్య[illegible]ము కావచ్చును.

శ్లో॥ ప్రాణహేతుస్తమః ప్రాణధర్మాభ్యాముపలభ్యతే,
సూత్రాత్మా శోకమోహాభ్యాం జరయామృత్యునా విరాట్ 15

తా॥ ప్రాణమునకు హేతువగు తమస్సు ప్రాణధర్మములగుక్షుత్పిపా[illegible]సలవలన నుపలబ్ధమగుచున్నది. (ఉన్నదని తెలియఁబడుచున్నది.) శో[illegible]మోహములవలన సూత్రాత్మ తెలియఁబడుచున్నది. జరామృత్యువు[illegible]వలన విరాట్టు తెలియఁబడుచున్నది.

శ్లో॥ తమఃసూత్రంవిరాజం చ యోఽత్యేత్యాత్మా స్వభావతః,
అసంగస్తత్పరం బ్రహ్మ సాక్షాదిత్యాదిలక్షణమ్. 1

తా॥ వెనుకఁజెప్పిన తమస్సు, సూత్రాత్మ విరాట్టులనెడి మూఁ[illegible]స్వభావసిద్ధముగా నాత్మ యతిక్రమించి యున్నది. అది యసంగవ[illegible] అనఁగాఁ దేని సంబంధమును లేనిది. అది పరబ్రహ్మమని "యస్సాక్ష[illegible]పరోక్షాద్బ్రహ్మ" యను శ్రుతియందు జెప్పఁబడెను.

శ్లో॥ యథా విశుద్ధమాకాశం సతి వాఽసతి వామలే.
నీహారాదౌ తథైవాత్మా కార్యకారణవస్తుని. :

తా॥ మంచు (హిమము) మొదలగు మలినమున్నను, లేకున్న[illegible]యాకాశమెట్లు శుద్ధమో; యట్లు, ఆత్మ (క్షుత్పిపాసలు, తమస్సు వె[illegible]లగు] కార్యకారణములున్నను లేకున్నను విశుద్ధమే.

శ్లో॥ పరమాత్మస్వభావోఽయం కహోలాయ ప్రపంచితః,

తద్బోధసాధనం త్యాగ ఏతమిత్యాదినోచ్యతే, 154

తా॥ ఇట్లు పరమాత్మ స్వభావము కహోలునకు విస్తరించి చెప్పఁబడెను. ఆ పరమాత్మను దెలిసికొను సాధనము త్యాగమని "ఏతంవైత మాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ—వ్యుత్థాయాథ భిక్షాచర్యంచరతీ." ఇత్యాదిగా నీషణత్రయ త్యాగము శ్రుతియందుఁ జెప్పఁబడుచున్నది.

శ్లో॥ ఉత్పన్నసమ్యగ్జ్ఞానస్య సంన్యాసోలక్షణం యతః,
సాధనంచ తదుత్పత్తౌ సన్న్యాసోఽత్రోత్ర గమ్యతామ్॥ 155

తా॥ సరియైన జ్ఞానముకలిగిన వానికిలక్షణము సన్న్యాసమే యగుటను, జ్ఞానముపుట్టుటకును సన్న్యాసము సాధనమనియును దెలియవలయును.

శ్లో॥ బ్రహ్మాత్మనోర్యదేకత్వం బ్రాహ్మణద్వయనిశ్చితం,
ఏతం తమితిశబ్దాభ్యాం తదేకాత్మ్య మనూద్యతే॥ 156

తా॥ జీవాత్మకు, బ్రహ్మకును రెండు బ్రాహ్మణములలో నిశ్చయింపఁబడిన యేకత్వము ఈశ్రుతిలో "ఏతంతం" యనురెండుపదములతో మరలఁజెప్పఁబడినది. (తం—అద్దానినే. ఏతం—దీనినిగా, తెలియుము.)

శ్లో॥ అత్యేతి యోఽశనాయాదీనేతం సర్వాంతరం పురా,
ఉదితం తం విదిత్వాఽథ వ్యుత్తిష్ఠత్యేషణత్రయాత్॥ 157

తా॥ ఏది యాకలిమొదలైన వాటినతిక్రమించి యుండెనో, యద్దానిని సర్వాంతరమని పూర్వమందుఁజెప్పినారు. దానిని తెలిసినతరువాత నీ ఈషణత్రయమునుండి మానవుఁడు విడచిపోవును, (ఇదియేత్యాగము- సన్న్యాసము=)

శ్లో॥ బ్రహ్మ ప్రశ్నేన పృష్టే తే తద్బోధఫలసాధనే,
ఇతి మత్వోత్తరత్వేన వ్యుత్థానద్వయముచ్యతే॥ 158

తా॥ బ్రహ్మము నడిగినప్పుడు బ్రహ్మబోధకు ఫలము సాధనమును యడుగఁబడెనని తలఁచి దానికుత్తరముగా రెండువిధముల త్యాగము చెప్పఁబడెను.

శ్లో॥ పూర్వం విదిత్వాప్రశ్చాత్తు వ్యుత్థాయేత్యన్వయాచ్ఛ్రుతాత్॥
విద్వత్సంన్యాస ఆభాతి బ్రహ్మవిద్యాఫలాత్మకః॥ 159

తా॥ "విదిత్వావ్యుత్థాయ"- తెలిసిత్యజింపవలయునని యన్వయించుట వలనశ్రుతియందు బ్రహ్మవిద్యకు ఫలమైనవిద్వత్సన్యాసము పూర్వమందుఁజెప్పఁబడెను.

శ్లో॥ వ్యుత్థాయాథ విదిత్వేతివ్యత్యయేనార్థికాన్వయాత్,
సిద్ధో వివిదిషాత్యాగః స్పష్టః శ్రుత్యంతరేష్వసౌ ॥ 160

తా॥ "వ్యుత్థాయవిదిత్వా"-సన్యసించి తెలిసికొనవలెనని, పదములను తలక్రిందుగానన్వయించినచో వివిదిషాసన్యాసము చెప్పఁబడెను. ఇతరశ్రుతుల యందుఁగూడ వివిదిషాసన్యాసము చెప్పఁబడినది. (వివిదిష—తెలిసికొనదలంపు. వివిదిషకు సాధనముగా నిచటిత్యాగము.)

శ్లో॥ స్వాత్మలోకం సమిచ్ఛంతః ప్రవ్రజంతీతి వక్ష్యతి,
త్యాగే నైకేఽమృతత్వం తు ప్రాప్తా ఇత్యపరా శ్రుతిః. 161

తా॥ స్వాత్మ లోకమును గోరినవారగుచు సన్యసించుచున్నారు. "త్యాగేనైకేఅమృతత్వమానశుః" అని యింకొక శ్రుతియందుఁ జెప్పఁబడినది. (వివిదిషా సన్యాసమే.)

శ్లో॥ బ్రాహ్మణగ్రహణం శ్రుత్వా విప్రాణామేవ భాష్యకృత్,
సన్యాసేఽధికృతిం ప్రాహ చతుర్థాశ్రమరూపకే, 162

తా॥ శ్రుతియందు "విదిత్వాబ్రాహ్మణాః పుత్రైషణాయాః" ఇత్యాదిగాఁ బ్రాహ్మణశబ్దము ప్రయోగించుటనుబట్టి సన్యాసరూపమైన నాలుగవ యాశ్రమము విప్రులకేతగునని భాష్యకారుఁడభిప్రాయపడినాఁడు.

శ్లో॥ విద్యాంగం తత్ఫలాత్మానం గార్గివిదురయోరపి,
స్త్రీశూద్రయోర్భాష్యకారః సన్యాసమనుమన్యతే. 163

తా॥ విద్యకంగమై విద్యాఫలమైన సన్యాసము స్త్రీ శూద్రులైన గార్గివిదురులకు భాష్యకారుఁడంగీకరించెను. అనఁగాఁ బ్రహ్మజ్ఞానము కలుగకముందు; దానికై. స్త్రీ శూద్రులు సన్యసింప నర్హతలేదని వివిదిషా సన్యాసమును నిషేధించి, పూర్వ పుణ్యమువలన జ్ఞానముకలిగిన తరువాత స్త్రీ శూద్రులు విద్వత్సన్యాసాశ్రమము నవలంబింప నర్హులని సమ్మతించినాఁడని తా॥.

శ్లో॥ పుత్రైషణేతిపుత్రార్థం దార స్వీకార వాంఛనం,

కర్మణాం సాధనే విత్తే తృష్ణా విత్తైషణా మతా. 164

తా॥ పుత్రులు కలుగవలయునని భార్యను వివాహమాడు తలంపు పుత్రైషణ, దారైషణలనంబడును. కర్మలుచేయుటకు సాధనమైన ధనము సంపాదించుతలంపు ధనైషణ యనఁబడును.

శ్లో॥ లోకైషణేతి దేవాదిలోకార్థోపాసనా శ్రుతా,
న కశ్చిదన్యః సంసారః ఉక్తాదస్త్యేషణాత్రయాత్. 165

తా॥ దేవాది లోకములకొఱకు నుపాసనచేయుట లోకైషణ యనఁబడును. ఈ చెప్పఁబడిన ఏషణాత్రియముగాక మఱియొకటి సంసార మనునది లేదు. దీనికి లోకవాసనయనియుఁ బేరుగలదు.

శ్లో॥ మనుష్యలోకః పుత్రేణపితృలోకస్తుకర్మణా,
విద్యయా దేవలోకశ్చేత్యబ్రవీత్సంగ్రహాశ్రుతిః ॥ 166

తా॥ పుత్రునిచేతమనుష్యలోకము, కర్మచేతపితృలోకము, విద్యచేత దేవలోకమ (జయించును) నిశ్రుతియందు సంగ్రహముగా జెప్పఁబడెను.

శ్లో॥ న్యాయాం వృత్తిం సముల్లంఘ్య తద్విరుద్ధతయా స్థితిః,
వ్యుత్థానముదితంరాజ్ఞః సామంతోవ్యుత్థితో యథా ॥ 167

తా॥ న్యాయయుక్తమైన వ్యాపారమునువిడిచి దానికివిరుద్ధమైయుండుట త్యాగమనిచెప్పఁబడెను. రాజునుండి సామంతుడైన విధముగా (అనఁగా రాజపదవివిడిచి సామంతపదవిని బొందినట్లని తా॥)

శ్లో॥ భిక్షయా లక్ష్యతే చర్యా పరిగ్రహవివర్జితా,
కిం భోగ్యం పరిగృహ్ణీయాత్సర్వభోగేషు దోషకృత్ ॥ 168

తా॥ భిక్షచేతఁ బరిగ్రహములేనిచర్య గలవాఁడని తెలియఁబడుచున్నది. అన్నిభోగములందును దోషముభావించినందున, నేభోగ్యవస్తువునంగీకరించును? [అంగీకరింపఁడని తా॥ ప్రతిగ్రహము–ఆశ)

శ్లో॥ లోకత్రయాషైషణాభ్యోవ్యుత్థానం చాపరిగ్రహః,
ద్వయం బోధ మహిమ్నైవ విదుషాం న తు యత్నతః ॥ 169

తా॥ లోకత్రయములోనున్న వస్తువులనువిడచుట, మరలకోరకుండుటయును విద్వాంసులకు బోధమహిమ వలననేకలిగినవి. ప్రయత్న

పూర్వకముగాఁగాదు.

శ్లో॥ ఆనందైక స్వభావం స్వమాత్మానం పశ్యతః కుతః ,
కామః ప్రతిగ్రహో వాస్యాద్యోఽకామ ఇతివక్ష్యతి ॥ 170

తా॥ ఆనందరూపమైన తనయాత్మను జూచువానికిఁ గోరికగాని, ప్రతిగ్రహముకాని యెట్లుండును? ఆవిషయము "యోఽకామ" యనుశ్రుతియందుఁజెప్పను.

శ్లో॥ ఏషణాత్రయ ఏతస్మిన్నమానాబంధహేతుతా ,
ఇతి మత్త్వైకతా తాసాం త్యాజ్యైవేత్యబ్రవీచ్ఛ్రుతిః ॥ 171

తా॥ ఈషణములందీమూడును బంధకారణత్వము సమానమే. యని తలఁచినవాటినన్నిఁటిని విడువవలసినదేయని శ్రుతిచెప్పెను.

శ్లో॥ కర్మణ్యేవాధికారస్తేమా ఫలేష్వితి శాస్త్రతః,
ఏషణాత్వాత్ఫలం త్యాజ్యం న తు కర్మాదిసాధనమ్. 172

తా॥ కర్మయందే నీకధికారము. ఫలములందధికారములేదు. అనుగీతాశాస్త్రమువలన, 'ఏషణము'–కోరిక కనుక దానిఫలమును మాత్రము విడువ వలసినదియే. కాని, కర్మాదులయొక్క సాధనము విడువరాదు.

శ్లో॥ ఇతి భ్రమం వ్యుదసితుం ప్రాబ్రవీత్సాధ్యసాధనే,
ఉభే అప్యేషణే ఏవేత్యతస్త్యాగస్తయోర్ద్వయోః. 173

తా॥ అనుభ్రమను వారించుటకై సాధ్యము, (–ఫలము) సాధనము, రెండునుగూడ విడువవలసినవేయని యీరెంటి త్యాగము చెప్పఁబడెను.

శ్లో॥ అవిశుద్ధధియః కర్మణ్యధికారేఽపి శుద్ధధీః,
సత్యాం వివిదిషోత్పత్తౌ తదర్థం కర్మ సంత్యజేత్. 174

తా॥ బుద్ధి శుద్ధిలేనివానికిఁ గర్మయందధికారమున్నప్పటికి, బుద్ధి శుద్ధికలిగిన తరువాత వివిదిష (ఆత్మను–తెలిసికొందుననను యిచ్ఛ) కలిగినపుడు, అందుకొఱకై కర్మ విడువవలసినదే.

శ్లో॥ యస్మాద్బ్రహ్మవిదః పూర్వే ఫల సంన్యాసమాప్నువన్,
తస్మాద్వివిదిషుః కుర్యాత్పాండిత్యం ఫలసిద్ధయే. 175

తా॥ ఏ కారణముచేతఁ బూర్వకాలపు బ్రహ్మవేత్తలు ఫల సంన్యాసమును బొందిరో యా కారణముచేతను తెలిసికొందునని నిచ్ఛకల

వాఁడు ఫలసిద్ధికొఱకుఁ బాండిత్యమును చేయవలెను.

శ్లో॥ పాండిత్యబాల్యమౌనాని శ్రవణాదీని తైరయం,
భవతి బ్రాహ్మణస్తత్ర బ్రాహ్మణ్యం బ్రహ్మరూపతా. 176

తా॥ పాండిత్యము, బాల్యము, మౌనము, యనునవి శ్రవణ, మనన, నిదిధ్యాసలు, వాటితో వీఁడు బ్రాహ్మణుఁడగును, అతనియందుఁ బ్రాహ్మణ్యమనఁగా బ్రహ్మరూపత్వము;-

శ్లో॥ పండేతి బుద్ధేర్నామైత త్సాజాతాయస్య నామతః,
సపండితస్తస్య కర్మ పాండిత్యం శ్రవణం తు తత్. 177

తా॥ "పండా" యనఁగా బుద్ధికిఁ బేరు. ఎవని పేరుతో నది పుట్టినదియో యతఁడు పండితుఁడు. అతనియుక్క కర్మ పాండిత్యము. అది శ్రవణము.

శ్లో॥ ఆచార్యాచ్ఛాగమాచ్ఛ్రుత్వా నిశ్శేషం వేదనం తతః,
బాలభావేన తిష్ఠాసేత్యుక్త్వా మననతత్పరః ॥ 178

తా॥ గురువువలనను, శాస్త్రమువలనను, బూర్ణముగా జ్ఞానమునువినిన పిమ్మట బాలభావమున నుండు నిచ్ఛయని, మననము నందాశక్తుఁడగును.

శ్లో॥ శ్రవణం శాస్త్రతాత్పర్యం నిశ్చయో మననం పునః,
అర్థా సంభావనోచ్ఛిత్త్యేత్యుక్తి నామనుచింతనమ్ ॥ 179

తా॥ శ్రవణమనఁగా శాస్త్రతాత్పర్యము. విన్నదానిని దృఢపఱచకొనుటమననము. అర్థముసంభవముగా లేదేమోయను సందేహముతీరటకు మాటలను బాగుగ విమర్శించుట మననమనఁబడును.

శ్లో॥ పాండిత్యేన విదిత్వాఽథ ఛిత్వా బాల్యేన సంశయం,
మునిర్ధ్యానసమాధిభ్యాం భవేద్వృత్తిశాంతయే॥ 18

తా॥ పాండిత్యముతోఁదెలిసికొని, తరువాత బాల్యముతో సంశయమును బోఁగొట్టుకొని బుద్ధివృత్తులు శాంతించుటకై ధ్యానసమాధుల చేత మునియగును.

శ్లో॥ ప్రశాంతవృత్తికే చిత్తే పరమానందదీపకే,
1 కృతకృత్యో బ్రహ్మభావం గతో బ్రాహ్మణ ఉచ్యతే। 18

తా॥ వృత్తులన్నియు శాంతించమనస్సు పరమానందముతో భాసి

చుచుండఁగా బ్రహ్మభావమును బొంది కృతకృత్యుఁడైనవాఁడు బ్రాహ్మణుఁడనఁబడును.

1 ఈయధ్యాయములో 133. వ శ్లోకముక్రింద వ్రాయఁబడిన ఫుట్‌నోట్సులోని శ్రుతియందలి విషయముల కచ్చటనుండి వరుసగా నీగ్రంథరచయిత వివరములను వ్రాయుచున్నాఁడు. ఇందులోని బ్రాహ్మణశబ్దార్థమా శ్రుతిలోనిచే అందుఁజూడనగును. అ. సు, శర్మ.

శ్లో॥ కేనేతి లక్షణ ప్రశ్నో యేనేదృక్త్వేన లక్ష్యతాం,
ఇత్యుత్తరవచో యోజ్యం తస్యార్థః ప్రవివిచ్యతే। 182

తా॥ "స బ్రాహ్మణః కేన స్యాద్యేన స్యాత్తేనేదృశః" యను శ్రుతిప్రశ్న కేన యనునదుత్తరము. "యేనేదృశః" యనునది దానికర్థము విమర్శింపఁబడుచున్నది.

శ్లో॥ గీతాయాం క్వచిత్ప్రోక్తం స్థితప్రజ్ఞస్య లక్షణం,
అన్యత్ర విష్ణుభక్తస్య గుణాతీతస్య చ క్వచిత్. 183

తా॥ భగవద్గీతలో నొకచోట స్థితప్రజ్ఞుని లక్షణము చెప్పఁబడినది. మఱియొక గ్రంథమున గుణాతీతుఁడైన విష్ణుభక్తుని లక్షణము చెప్పఁబడినది.

శ్లో॥ యేన చిహ్నేన తత్రాయ మీదృగేవ నిరేషణః,
ఉపలక్షయితుం శక్యస్తదేవాస్యాస్య లక్షణమ్. 184

తా॥ ఏ చిహ్నముతో నందీతఁడిట్టీషణములు లేనివాఁడగునో, యదే యతని లక్షణమును జూపింపశక్యమగును,

శ్లో॥ బ్రహ్మయాదృక్తాదృగేవ భవేద్విద్వాన్విబోధతః,
బోధోఽతో లక్షణం తస్య బోధశ్చ స్వాత్మసాక్షికః, 185

తా॥ బ్రహ్మమెట్టిదో యట్టివాఁడే బోధవలన విద్వాంసుఁడగును. కనుక విద్వాంసునిలక్షణము బోధయగును. బోధ యాత్మసాక్షికమగును. ఇతఁడు బోధకలవాడని, యితరులకుఁ దెలియదని తా॥

శ్లో॥ అతోఽన్యదార్తమిత్యేష వ్యతిరేకస్త్రిధోచ్యతే,
ప్రతీచో బ్రహ్మతేహోక్తా భేద ఆర్తస్తతస్త్రయోః. 186

తా॥ 'అతఃఅన్యతేఆర్తం' దీనికితెరము నశ్వరము, అనుచోఁ దీనికి

ఇతరమను వ్యతిరేకవస్తువు మూఁడు విధములు. ఇచ్చోట ప్రత్యక్కునకు బ్రహ్మత్వము చెప్పఁబడెను. భేదము, యాప్తము, యీరెంటికిని భేదము.

శ్లో॥ నిరేషణత్వం విద్యాయా హేతురార్తా ఇహైషణాః,
విదుషో లక్షణం బోధ అర్తం తల్లక్షణాంతరమ్. 187

తా॥ విద్యకు హేతువు యీషణములు లేకుండుట. ఏషణములార్తములు. విద్వాంసునిలక్షణము బోధ, ఇంకొక లక్షణముయార్తము.

(1) శ్లో॥ షష్ఠేఽస్మిన్బ్రాహ్మణేబ్రహ్మకార్యం సర్వం వివిచ్యతే,
సర్వాంతరత్వం సుజ్ఞేయం బ్రహ్మణస్సర్వనిర్ణయాత్, 188

తా॥ "అథైనంగార్గీవాచక్నవీ" ఇత్యాదిగా నీ యాఱవ బ్రాహ్మణమందు బ్రహ్మకార్యము సర్వము వివరింపఁబడును. బ్రహ్మమునకు సర్వాంతరత్వము సులభముగాఁ దెలియనగును. బ్రహ్మమువలననే యన్ని నిర్ణయములు జరుగును కనుక.

(1) "అథహైనంగార్గీవాచక్నవీ ప్రపచ్ఛ, యాజ్ఞవల్క్యేతి హోవాచ, యదిదం సర్వమప్స్వోతంచ ప్రోతంచకస్మిన్నుఖల్వాప ఓతాశ్చ ప్రోతాశ్చేతి వాయౌ గార్గీతికస్మిన్నుఖలు వాయురోతాశ్చ ప్రోతశ్చేత్యంత రిక్షలోకేషు గార్గీతి, ఏవంసర్వేషు పర్యాయేషు యోజ్యం। గంధర్వలోకేషు ఆదిత్యలోకేషు చంద్రలోకేషు నక్షత్రలోకేషు దేవలోకేషు ఇంద్రలోకేషు, బ్రహ్మలోకేషు సహోవాచగార్గీతి మాతిప్రాక్షీర్మాతే మూర్ధావ్యపప్తత్తో గార్గీ ఉపరరామ."

ఇది బృహదారణ్యకములోని యారవ బ్రాహ్మణములోనిది. దీని వివరమును 'యద్యత్కార్యంకారణే' యని ప్రారంభించి విద్యారణ్యులు వ్యాఖ్యానించిరి. ఇట్టి శ్రుతుల యర్థములకే నీగ్రంథము పెరిగినది.

అవ్వారి. సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ యద్యత్కార్యం కారణేన వ్యాప్తమంతర్బహిశ్చ తత్,
ఇతి తర్కేణ పప్రచ్ఛ కారణస్య పరంపరామ్. 189

తా॥ ఏదేది కార్యమైయుండునో యదది, లోనుబయలను కారణముతోఁగూడియే యుండునని తర్కము (-ఊహ) తోఁగారణముఁ పరంపరలను ప్రశ్నించెను.

శ్లో॥ పార్థివం కఠినం సర్వమోతం [illegible] జలే.
దధిపిండ ఇవక్షీరే జలం [illegible] ॥ 190

తా॥ కఠినవస్తువు పృథివీతత్త్వము. అది [illegible] జలమందుఁగలిసి యున్నది, ఎట్లనిన—పెరుగుముక్కలు (గడ్డలు) పాలలో నెట్లుకలసి యుదినఁజీకున్నవో, యట్లు, (జలములో పృథివి కలిసియున్నది.) శుద్ధ లమెక్కడనున్నది,

శ్లో॥ దీర్ఘతంతువదోతత్వం తిర్యక్తం [illegible] ,
యద్వాఽంతర్వ్యాప్తిరోతత్వం [illegible] ॥ 191

తా॥ "యదిదగ్ంసర్వమప్స్వోతం [illegible]" యను శ్రుతిలోని 'ఓత' శబ్దమునకుఁ దారమునయొక్క [illegible] (పడుగు) ప్రోతశబ్దమునకు, దారముకట్టుగాఁ [illegible] (పేక. నేతగాండ్రపరి భాష) లేక, లోపలవ్యాపించుట యోతము. [illegible] ప్రోత మనఁబడును. (సర్వప్రపంచము [illegible] నొత్తప్రోతమైనది.)

శ్లో॥ జలస్య కారణం తేజః తేజసో వాయు [illegible] ,
శ్రుత్యంతరాదిదం జ్ఞేయం వాయోరాకాశ [illegible] ॥ 192

జలమునకుఁగారణము తేజస్సు. (అనఁగా [illegible] జలముపుట్టి నదని తా॥ వాయువు తేజస్సునకు కారణము. ([illegible] నుండియగ్ని పుట్టినదని తా) ఇంకొకశ్రుతియందు [illegible] ఆకాశమునుండి వాయువుపుట్టినది. (ఆకాశాద్వాయుః, [illegible] , ఇతి)

శ్లో॥ భూమ్యాదివియదంతానాం [illegible] ,
సూక్ష్మతావ్యాప్తితే దృష్టే [illegible] ॥ 193

తా॥ భూమి మొదలాకాశమునకు [illegible] దానిమీఁ దది; దానిపైనది, సూక్ష్మత్వము, [illegible] కల దైయున్నది. కనఁబడుచున్న [illegible] యూహింపనగును. (అనఁగా,— ఉదా,— [illegible] కార్యము. నీరుకారణము, కార్యము గాని [illegible] యున్నది. లేకుండిన మొట్లుదానినుండి పుట్టును [illegible] ప్తి జలములోనుండితీయును. ఇట్లు జలము [illegible]

ఆకాశమునకు వాయునకుఁ జూచుకొనవచ్చును.)

శ్లో॥ పంచభూతేభ్య ఉత్పన్నా అస్మద్దేహాదయోఽఖిలాః,
బ్రహ్మాండాంతా ఇమే దేహా భోగ్యత్వాల్లోక సంజ్ఞకాః॥ 194

తా॥ మన శరీరము మొదలగునవన్నియు పంచభూతముల వలనఁబుట్టినవి. బ్రహ్మాండము వఱకునున్న యీదేహములన్నియు భోగ్యములగుటవలన లోకములనంబడు చున్నవి.

శ్లో॥ యథైకస్మాదిక్షురసా దుత్తరో త్తరపాకతః
గుడాదీని బహూని స్యుర్భూతేభ్యోఽండాదయస్తథా॥ 195

తా॥ ఒక్క చెఱకు పానకమువలనఁదొలుతటి పాకములవలన, మొదట బెల్లము, తరువాత పంచదార, యిత్యాదిగా వేఱువేఱువస్తువులయినట్లు భూతములవలన నండాదు లుత్పన్నములైనవి.

శ్లో॥ నరగంధర్వ మార్తాండచంద్ర నక్షత్ర దేవతాః,
ఇంద్రో విరాట్తదండం చేత్యేతాభూతదశాః స్మృతాః॥ 196

తా॥ నరులు, గంధర్వులు, సూర్య, చంద్ర, నక్షత్ర, దేవతలు, ఇంద్రుఁడువిరాట్టు, బ్రహ్మాండము, యివిభూతముల యవస్థలు.

శ్లో॥ తత్రి దేహారంభదశా స్తత్తన్నామ్నా సమీతాఃః,
స్థూల సూక్ష్మ దశాస్తాసు కార్య కారణతా క్రమాత్. 197

తా॥ అందులో దేహములనారంభించిన భూతములదశ లాయాపేరులతోఁజెప్పఁబడెను. అవిస్థూలదశలు కొన్ని.సూక్ష్మదశలు కొన్ని. స్థూలావస్థలన్నియుఁ గార్యములు. సూక్ష్మావస్థలన్నియుఁ గారణములు.

శ్లో॥ పంచీకృతానాం భూతానాం సూక్ష్మతాండే సమాప్యతే,
ఏతావ దేవతర్కేణ గమ్యం నతు తతః పరమ్ ॥ 198

తా॥ పంచీకరణము చేయఁబడిన పంచభూతముల సూక్ష్మావస్థయెంతవఱకనిన నండముగు వఱకుమాత్రమే. (అండమైనది మొదలు, జరిగి సమాప్తులన్నియు స్థూలములేయని తా॥) అంతవఱకే, దర్కముతోఁదెలియవచ్చును. ఆ పిమ్మట తర్కముఁగూడఁ బనికిరాదు.

శ్లో॥ అండారంభకభూతానామ పంచీకృత భూతజం,
సూత్రం కారణమిత్యేతదాగమేనైవ గమ్యతే ॥ 199

తా॥ ఏ యండము పంచీ కృతభూతములతో నారంభింపఁ బడినదో,

యాపంచీకృత భూతములకు పంచీకరణముచేయ బడనిభూతముల నుండి పుట్టిన సూత్రిమేకారణము. ఆవిషయము శాస్త్రమువలననే తెలియఁ బడును. (తర్కముువలన దెలియఁబడదు.)

శ్లో॥ అచింత్యాః ఖలు యే భావా నతాంస్తర్కేణ యోజయేత్
సూత్రాంతర్యామ్యక్షరాణి తార్కికానాను మన్వతే॥ 200

తా॥ చింతింప శక్యములుకాని భావవస్తువులేవో వానిని దర్కము తోఁగూర్పరాదు. సూత్రాత్మను, యంతర్యామిని, యక్షరమును తార్కికులంగీకరింపరు.

శ్లో॥ తర్కాభాసో భవేత్తేషు హేతుదృష్టాంతవర్జనాత్,
అన్యథా ప్రతిపత్త్యాఽత్రో మూర్ధపాతం మునిర్జగౌ॥ 201

తా॥ వాటివిషయమై యూహించిన నూహ లన్నియు (తర్కములు] నిరుపయోగములైనవియే. అట్లుగాక నటుతరువాతను తర్కముపయోగింపఁదలఁచినచోఁదలవిఱిగి (కంఠము తెగునని) పడునని శ్రుతియందుఁ జెప్పఁబడెను. (మాతిప్రాక్షీర్మాతే మూర్ధాన్యప ప్తత్' అనిశ్రుతి)

శ్లో॥ సప్తమబ్రాహ్మణే తర్క్యం సంత్యజ్యాగమభాగతః
బ్రహ్మాండకారణం సూత్రమంతర్యామీ చవర్ణ్యతే॥ 202

తా॥ తర్కసిద్ధమగుదానిని విడిచి కేవలమాగమము (వేదము) నందు బ్రహ్మాండమునకుఁ గారణము సూత్రాత్మయు, నంతర్యామియును వర్ణింపఁబడెను.

శ్లో॥ సూత్రాంతర్యామిణౌ జ్ఞాతౌ గంధర్వస్యోపదేశతః
తర్కాన్నేతి వివక్షిత్వా కథం భుజ్యువదుక్తవాన్॥ 203

తా॥ సూత్రాత్మ, యంతర్యామియు గంధర్వుని యుపదేశమువలన దెలియఁబడినవి. తర్కమువలనఁదెలియలేదని యనుచో, నెట్లు భుజ్యుఁడు చెప్పినాఁడో? అట్లుచెప్పినాడు.

శ్లో॥ సూత్రబద్ధం దారుయంత్రం పురుషోనర్తయేద్యథా,
సూత్రబద్ధం జగత్తద్వదంతర్యామీ నియచ్ఛతి. 204

తా॥ కఱ్ఱతోఁజేసిన యంత్రమును త్రాటినిగట్టి పురుషుఁడాడించునట్లు, సూత్రాత్మతోఁ గట్టఁబడిన జగత్తును యంతర్యామియగు నాత్మ

నడిపించుచున్నది.

శ్లో॥ సూత్రాంతర్యామిణౌ సర్వజగత్యనుగతావతః,
తౌ విద్వానఖిలం వేత్తి త్యతో జ్ఞాతవ్యతాతయోః, 205

తా॥ సూత్రాత్మ, యంతర్యామియు, సర్వజగత్తునందు నంటియున్నవి. వాటినంతటిని విద్వాంసుడెఱుంగును. కనుక వాటిని దెలియవలసియున్నది.

శ్లో॥ సమష్టివ్యష్టిరూపేణ భుజ్యం ప్రతి య ఈరితః,
స ఏవ వాయుఃసూత్రాత్మా తేన సర్వం జగద్ధృతమ్. 206

తా॥ భుజ్యనిఁగూర్చి సమష్టివ్యష్టి రూపముతో నేది చెప్పఁబడినదో, యా వాయువు సూత్రాత్మయనఁబడును. దానిచేత సర్వజగత్తు ధరింపఁబడెను.

శ్లో॥ బ్రహ్మాదిస్తంబపర్యంతం ప్రాణికర్మ పురాకృతం,
బాహ్యాత్మనాపరిణతం వర్తతేకారణాత్మని. 207

తా॥ బ్రహ్మము మొదలు గడ్డివరకుం (తృణము) గల ప్రాణుల పూర్వముచేసినకర్మ బాహ్యాత్మరూపముగా మాఱి కారణాత్మయందున్నది. (బాహ్యాత్మ సూత్రాత్మ. కారణాత్మ అంతర్యామి)

శ్లో॥ మూర్తామూర్తబ్రహ్మణోక్తవాసనా ఏతమాశ్రితాః,
తదాత్మకమిదం లింగం యత్సప్తదశముచ్యతే. 208

తా॥ మూర్తమని, యమూర్తమని బ్రాహ్మణములోఁ జెప్పఁబడిన వాసనలన్నియు సూత్రాత్మ నాశ్రయించియున్నవి. ఎయ్యది పదియేడింటి మొత్తమని చెప్పఁబడెనో తద్రూపమే యాలింగశరీరము. అండమందు సూత్రాత్మయేదో, యదే పిండమందు లింగశరీరమనితా॥

శ్లో॥ విష్టబ్ధో వాయునా దేహ ఇత్యేతన్మరణే సతి,
ఆవయోర్వపుషః కర్మాయోగ్యత్వా దవసీయతామ్॥ 209

తా॥ వాయువుచేతఁ దేహము నిలుపంబడినదను విషయము మనమిద్దఱము మరణించిన తరువాత శరీరము పనిచేయుట కసమర్థమగుటవలన నిశ్చయించవచ్చును.

శ్లో॥ అపంచీకృతభూతానాం కార్యం సూత్రముదాహృతం,

అండారంభకభూతాని ప్రోతాన్యేతాని చాత్రిహి॥ 210

తా॥ పంచీకరణములేని భూతములకార్యము సూత్రాత్మయని చెప్పఁబడెను. అండారంభకమైన (పంచీకృత) భూతములీసూత్రాత్మయందు నల్లుకొనియున్నవి. (అపంచీకృత భూతములతో నిర్మితముసూత్రాత్మ.]

శ్లో॥ సూత్రాదప్యాంతరం తత్వమంతర్యామ్యాఖ్యముచ్యతే.
కార్యకారణభావోఽయమస్మిన్ముక్తే సమాప్యతే॥ 211

తా॥ సూత్రాత్మకంటె లోపలనున్నతత్వము యంతర్యామియనఁబడుచున్నది. ఈయంతర్యామి, ముక్తినిబొందగానేయీకార్యకారణ భావముమఱియుండదు.

* శ్లో॥ భూమిష్ఠోఽభ్యంతరో భూమేర్యాభుమ్యజ్ఞాతశ్చ భూవపుః,
నియచ్ఛతి భువం యోఽతః స ఆత్మాన్యస్య తేఽపి మే॥ 212

తా॥ భూమియందున్నదై, భూమిలోపలనున్నదగుచు, భూమిచేదెలియఁబడనిదై, భూమికి శరీరమయి, భూమిని ప్రేరేపించుచున్నది. కనుక పదియేయాత్మ. అది యితరునకునుగలదు. నీకును, నాకునుగలదు.

* దీనిక్రిందిశ్రుతి, సూత్రము. శ్రుతిలోనియర్థమే యిందుఁగలదు. 'యాజ్ఞవల్క్యాన్తర్యామిణం బ్రూహీతి, యః పృథివ్యాతిష్ఠన్. పృథివ్యా అంతరోయం పృథివీ న వేదయస్య పృథివీశరీరం యః పృథివీమంతరోయమయత్యేషత ఆత్మాంతర్యామ్యమృతః" అ. సు. శర్మ.

శ్లో॥ లోకం ధత్తే స్వయం భూమిః స్వాంతర్యామీ స్వయం తతః,
ఇతి స్వభావవాదోఽయం భూమిష్ఠత్వేన వార్యతే॥ 213

తా॥ భూమియే స్వయముగా లోకమును ధరించుచున్నది. తనయంతర్యామికూడ తానేయనెడు స్వభావవాదము భూమియందుఁగూడనున్నదని చెప్పి వారింపఁబడినది. (తానుతనమీఁదనుండదు కనుక, తనమీఁదనున్నది యింకొకటియగునుగాని తానేకాదని తా॥]

శ్లో॥ అంతరత్వేన భూమిష్ఠ పర్వతాది నివర్త్యతే,
భూదేవతానివృత్తిః స్యాద్యం నజానాతి భూరితి॥ 214

తా॥ భూమిమీఁదనున్న పర్వతాదులు కారాదా? యనిన, భూమిలోప

లనుకూడ నున్నదనినందున పర్వతాదులుకాక, భూమినేధరించు నాత్మ వేఱుగానున్నదని యెఱుంగవలెను. భూమికభిమానియగు దేవతచాలదా? ప్రత్యేకాత్మనంగీకరింపనేల? అనియనుచో(భూమికూడ దానినెఱుంగదనుటచేత దేవతకాదని నివర్తింపఁబడెను.

శ్లో॥ నాంతర్యామి విదేహత్వే సాధనానా మసంభవాత్,
దేహితా తు న దృష్టేతి నదోషో భూవపుష్మతః ॥ 215

తా॥ అంతర్యామికి దేహములేదనినందులకు సాధనహేతువులేవియు లేనందున దేహములేదనరాదు. దేహముండినకనఁబడలేదేయను యాక్షేపములేదు. ఏమనిన—భూమియే యంతర్యామికి దేహమగుచున్నది కనుక.

శ్లో॥ భూదేవతాయా యోదేహో దేహోఽంతర్యామిణోఽపిసః
దేవస్య కర్మణేశస్య మాయయా చార్జితో యతః॥ 216

తా॥ భూదేవత కెయ్యది దేహమో, నాదేహమే యంతర్యామికి దేహము ఆదేవునికర్మచేతను, యీశ్వరునిమాయచేతను నది యార్జింపఁబడెను కనుక.

శ్లో॥ నచైక దేహయోర్గేఽపి యంతృయంతవ్య సంకరః,
బహిష్ఠాం దేవతాం భూమిమంతస్థే శోనియచ్ఛతి॥ 217

తా॥ భూదేవతకు, నంతర్యామికినొకటే దేహమనుచో నియంతయేది? నియమింపఁబడునదేది? రెండుసంకరముగాదా! అనుచోనట్టి సాంకర్యము రాదు. ఏమనిన;—బయలనున్న దేవతను, భూమిని, లోపలనున్న యీశ్వరుఁడు నియమించును, [కనుక నంతర్యామినియంత. నియంతవ్యులు దేవత, భూమియు.]

శ్లో॥ కార్యోపాధిర్బహిష్ఠః స్యాత్కారణోపాధిరాంతరః,
ఉపాధిమాత్రతో భేదో వస్తుతస్తు న భిద్యతే ॥ 218

తా॥ బయలనున్నదికార్య ముపాధిగాఁగలది. లోనున్నది కారణముపాధిగాఁగలది. ఉపాధిమాత్రభేదముచేతనే రెంటికిని భేదము. నిజముగాభేదములేదు,

శ్లో॥ అతస్తే మేఽఖిలస్యాపి సోంతర్యామ్యాత్మతాం గతః ,

అమృతత్వాన్న జీవత్వం మాత్మత్వేఽప్యస్య శంక్యతే ॥ 219

తా॥ కనుక; నీకును, నాకును, సకలములకు నాయంతర్యామియే నాత్మయగును. ఆత్మయయ్యును చావులేనందున జీవత్వమతనికి నున్నదని శంకింపఁబడదు.

శ్లో॥ సార్వాత్మ్యం వక్తుమస్యైవ బహూపాధిషు వర్ణితః,
సర్వాత్మా శక్తియుక్తోయః సోంతర్యామీతి గమ్యతామ్॥ 220

తా॥ ఈతనికి సర్వరూపత్వము చెప్పుటకు ననేకోపాధులందు వర్ణింపఁబడెను. సర్వమునకు నాత్మయై, శక్తితోఁగూడినట్టిదియంర్యామియని యెఱుంగనగును.

శ్లో॥ ప్రత్యగ్ధ్వాంతం చిదాభాసం స్వయకార్యనియమాత్మకం,
తదుపాధిర్నియంతైవ పరః ప్రోక్తో న తు స్వతః ॥ 221

తా॥ ప్రత్యక్కు. యజ్ఞానము, చిదాభాసము, తనకార్యనియమము యంర్యామికుపాధి. పరుఁడు నియంతగాఁజెప్పఁబడెను. కాని, తానుకాదు.

శ్లో॥ సర్వజ్ఞః సర్వశక్తిశ్చ సర్వాత్మా సర్వగో ధ్రువః,
జగజ్జన్మస్థితిధ్వంసహేతురేష మహేశ్వరః ॥ 222

తా॥ పరుఁడైన యీశ్వరుఁడుసర్వజ్ఞుఁడు. సర్వశక్తి. సర్వాత్మ. సర్వవ్యాపి. నిత్యము. జగత్తుయొక్క సృష్టిస్థితి సంహారములుచేయును.

శ్లో॥ నారాయణాభిధో మంత్ర ఏతస్యైవావభాసకః,
పంచాక్షరేణ మంత్రేణ శివ ఇత్యేష గీయతే॥ 223

తా॥ నారాయణ యనుపేరుగల మంత్రమీ పరమాత్మనేచూపించును. పంచాక్షరమంత్రమీ పరమాత్మనే శివుఁడని చెప్పుచున్నది.

శ్లో॥ హిరణ్యగర్భం హైరణ్యగర్భియా ఏవ మూచిరే,
వ్యాసస్తత్తత్పురాణేషు తత్తద్రూపతయోచివాన్. 224

తా॥ హిరణ్య గర్భోపాసకులు హిరణ్యగర్భుండనిరి. వ్యాసభగవానుఁడాయా పురాణములందాయా రూపుఁడని చెప్పినదీ పరమాత్మయే. (గణపతి పురాణములోఁ గణపతియే సర్వేశ్వరుఁడని, దేవీపురాణములో శక్తియే సర్వమని, సౌర (ఆదిత్య) పురాణములో సూర్యుఁడె సర్వేశుఁడని యిత్యాదిగా వ్యాసుఁడు చెప్పినాఁడు.)

* సర్వమతసామరస్యమును. సర్వదేవతాసామరస్యమును గలవాఁడె సర్వశక్తిసంపన్నత్వముగలిగినవాఁడగును. వైదికగుణములు బ్రహ్మనిష్ఠ యందు. సహజమైనభక్తియందు, మతప్రతిపాదకమైన ప్రవృత్తియందుమనుండును. ఆగుణములను సమన్వయింపలేనివాఁడు ద్విపాదపశువనుటలో సందియములేదు. దీనినిగూర్చి కేసరీవారపత్రికయందు ౧౮ నం॥లో నాచే వ్రాయఁబడిన హరిహరాభేద నిరూపణములేక భక్తియోగము" యనఁబడువ్యాసమును జూడుఁడు. అందుసర్వమత, సర్వదేవతాసామరస్యత్వ సిద్ధిచూపింపబడినది.

శ్లో॥ భూమ్యాదిదేవతాః కస్మాన్నస్వాంతర్యామిణం విదుః,
(1) అదృష్టోఽశ్రుత ఇత్యాహ కారణం తదవేదనే. 225

తా॥ భూమిమొదలగు దేవతలేకారణముచేతఁ దమలోనున్న యంతర్యామి నెఱుఁగవు? అందులకుఁ గారణముగా నదృష్టము, యశ్రుతము, నని చెప్పఁబడెను. (శ్రుతియందదృష్ట. యశ్రుతయిత్యాదిగాఁగలవు)

[1] దీనియందు వ్రాయఁబడిన యదృష్టము, యశ్రుతముగాఁగలవాని వివరము లేదిగువశ్రుతియందుఁ జక్కఁగా వర్ణింపఁబడినవి, చూడుఁడు.

"యోఽప్సుతిష్ఠన్నద్భ్యోఽంతరో యమాపో నవిదుర్యస్యాపః, శరీరం యోఽపామంతరో యమయత్యేష ఆత్మాంతర్యామ్యమృతః. ౩ యోఽగ్నౌ ౪ యోఽంతరిక్షే ౫ యో వాయౌ ౬ యో దివి ౭ య ఆదిత్యే ౮ యో దిక్షు ౯ యశ్చంద్రతారకే ౧౦ య ఆకాశే ౧౧ యస్తమసి ౧౨ యస్తేజసి ౧౩ యః సర్వేషుభూతేషు ౧౪ ఇత్యధిభూతం॥ అథాధ్యాత్మం ॥ యః ప్రాణే తిష్ఠన్ ౧౫ యో వాచి ౧౬ యశ్చక్షుషి ౧౭ యః శ్రోత్రే ౧౮ యో మనసి ౧౯ యస్త్వచి ౨౦ యో విజ్ఞానే ౨౧ యో రేతసి॥

ఏషత ఆత్మాంతర్యామ్యమృతోఽదృష్టో ద్రష్టాఽశ్రుతః శ్రోతా మతో మంతాఽవిజ్ఞాతో విజ్ఞాతా నాన్యోఽతోఽస్తి ద్రష్టా నాన్యోఽతోఽస్తి శ్రోతా నాన్యోఽతోఽస్తి మంతా నాన్యోఽతోఽస్తి విజ్ఞాతైషత ఆత్మాంతర్యామ్యమృతోఽతోఽన్యదార్తం తతో హోద్దాలక ఆరుణిరుపరరామ."
ఉద్దాలకుఁడనునారుణికి బోధించిన బోధయే గార్గికిని బోధించినాఁడు. అగ్ని, యాకాశము, వాయువుగాఁ గలవన్నియు నాత్మారామమైన బ్రహ్మ

మునకుఁ దిన్నవిశ్రాంతులు. ఇవియే యదృష్టము, యశ్రుతియు నాఁగల రీతులుగా వాడఁబడుచున్నయవి. అంకెలు వేయఁబడినవి యుపాసనల భేదములనియు గ్రహింపవచ్చును. అనఁగా నగ్నియుపాసన, మంతరిక్ష యుపాసనము, వాయుయుపాసనము, ఆదిత్యోపాసనమని గ్రహించుట శిష్టజనసమ్మతమగును. ఇట్లే యన్నియుపాసనములును. అ. సు. శ.

శ్లో॥ దృష్టి శ్రుతిమతిజ్ఞాతివిషయత్వం చిదాత్మనః,
ఉపస్తబ్రాహ్మణేప్రూర్వం యుక్త్యా సమ్యఙ్నివారితమ్. 226

తా॥ చూపునకు, వినికికి, మనమునకు, జ్ఞానమునకుఁ జిదాత్మగోచరింపదని యుషస్తబ్రాహ్మణమందు యుక్తితోఁ జక్కఁగానిరూపింపఁబడినది.

శ్లో॥ మాగోచరాతివర్తిత్వాన్మాతృమానాదిసాక్షిణః,
ద్రష్టురన్యస్య చాభావాన్న తం పశ్యంతి దేవతాః. 227

తా॥ మానము, మాత, (-మానకర్త) మేయము, యిత్యాదులకుఁ దూరముగా నుండునుగనుక, మానాదులకు సాక్షిగానున్న పరమాత్మను దేవతలుచూడలేరు. ఇంకొకరతనిని చూచినవారులేరు.

శ్లో॥ అదృష్టత్వాశ్రుతత్వాది ప్రత్యగ్ధ్వాంతేఽపి సంభవేత్,
తన్నివృత్త్యై శ్రుతిర్ద్రష్టా శ్రోతా మంత్యేత్యభాషత. 228

తా॥ ప్రత్యగాత్మజ్ఞానమందుఁగూడ నదృష్టభావము, యశ్రుతభావము కలుగుచుండును. ఆదోషము నివర్తించుటకు శ్రుతిలోఁద్రష్ట, శ్రోత, మంత-మననకర్తయని చెప్పఁబడెను, (అనఁగా నజ్ఞానియైనవానికి, నాత్మగోచరించదు. వివేకదృష్టికలవానికిఁగూడఁ గోచరించదా? యనుసంశయమును నివర్తించుటకు శ్రుతియందు ద్రష్టృత్వాదిధర్మములు వర్ణింపఁబడినవి. నిజమునకు సాక్షియింద్రియములకుఁ గోచరుఁడుకాఁడు.)

శ్లో॥ ద్రష్టృత్వశ్రోతృతాద్యస్య దృష్టిశ్రుత్యాదిసాక్షితా,
అలుప్తచిత్స్వభావత్వాన్న వికారో మనాగపి. 229

తా॥ ఆత్మ, ద్రష్టశ్రోతయనిచెప్పుట; దృష్టికి శ్రవణమునకు సాక్షియని చెప్పుటరేకాని, సుంతయైనను వికారమునుపొందుట చెప్పఁబడ

లేదు. ఎట్లనిన—సాక్షియందు చైతన్యధర్మము లోపించలేదుకనుక. (చిదాభాసునియొక్కచేత నాంతఃకరణము చేరినందున చేతనధర్మము కొంతలోపించినదికనుక దర్శనకర్త శ్రవణకర్తయయ్యెను సాక్షికిఁ గర్తృత్వములేదని తా॥)

శ్లో॥ లోకసిద్ధా నియమ్యస్య జీవస్య ద్రష్టృతా తథా,
అంతర్యామ్యపి చేద్ద్రష్టా దేహే భాసేత తత్త్వయమ్. 230

తా॥ ఒకరివలన నియమింపఁబడిన జీవునకుఁ దర్శనాదికర్తృత్వము లోకములో ప్రసిద్ధము. అదియంతర్యామికిఁగూడఁ గలదనువో దేహమునందిద్దఱుద్రష్టలు, యిద్దఱుశ్రోతలు యిత్యాదిగాఁ గోచరింపవలసి యుండును. (అట్లులేదే!)

శ్లో॥ ఇతిశంకానివృత్త్యర్థం నాన్యోఽతోఽస్తీతి భణ్యతే,
లోకేజీవితయా మూఢై రంతర్యామ్యేవ భావ్యతే. 231

తా॥ అనెడెనాక్షేపమును బరిహరించుటకు "నాన్యోతోస్తిద్రష్టా" (ఇతఁడుఁడింకొకఁడు ద్రష్టలేడు.) అని శ్రుతిలోఁజెప్పఁబడెను. లోకమునందు మూఢులంతర్యామినే జీవుఁడనుకొనుచున్నారు.

శ్లో॥ సాధారణో యథా సూర్యో మాం ప్రత్యేవేతి పామరైః,
అసాధారణరూపేణ భావ్యతే జీవతా తథా. 232

తా॥ అందఱకు సమానముగా నుపయోగించుచున్న సూర్యుఁడు తనకొక్కనికొఱకే యుదయించినాఁడని పామరజనుఁడనుకొనును. అట్లే యంతర్యామి జీవుఁడని భావింపఁబడుచున్నాఁడు.

శ్లో॥ బుద్ధిస్థః పర ఏవాత్మా జీవాత్మేతి నిగద్యతే,
బుద్ధ్యాగమాపాయసాక్షీ నియంతేత్యుచ్యతే పరః. 233

తా॥ బుద్ధియందుఁగల పరమాత్మయే జీవాత్మయని చెప్పఁబడుచున్నది. బుద్ధిపోలంగుట, వచ్చుటకు సాక్షియగునదియే నియంతయనబడును, పరుండేనియంత.

శ్లో॥ సూత్రాంతర్యామిణౌ శాస్త్రగమ్యత్వేన ప్రతిష్ఠితౌ,
అప్రతిష్ఠతతర్కేణ గమ్యమాత్మతోఽపరమ్. 234

తా॥ సూత్రాత్మయు, నంతర్యామియు శాస్త్రములో మాత్రము

చెప్పఁబడును. ఆరెంటిని జెప్పజాలని తర్కముతోఁ జూడఁదగినది. దానికితరమే. అదియాత్మమనఁబడును.

శ్లో॥ అష్టమబ్రాహ్మణే బ్రహ్మతత్వం సమ్యఙ్నిరూపితం,
సూత్రమంతర్యామిణా చ యథావత్ప్రోక్తతాం వ్రజేత్,

తా॥ ఎనిమిదవబ్రాహ్మణమందు బ్రహ్మతత్వము బాగుగా నిరూపింపఁబడెను. సూత్రాత్మ; అంతర్యామి, యీరెండును బ్రహ్మమునందు పడుగు పేకలల్లుకొనినట్లు యల్లుకొనియున్నవి.

శ్లో॥ పూర్వత్రగౌతమోఽపృచ్ఛత్సూత్రాంతర్యామిణౌ స్ఫుటౌ,
ఓతప్రోతాత్మతాం గార్గీ తయోరేవాత్ర పృచ్ఛతి. 236

తా॥ సూత్రాత్మ యంతర్యాములనుగూర్చి గౌతముఁడు ప్రశ్నించెను. గార్గి యారెంటియొక్క యోతప్రోత (=కలిసియుండుట) భావమును యిచటప్రశ్నించుచున్నది.

శ్లో॥ అండోర్ధ్వాధో మధ్యదేశాన్కాలం చ వ్యాప్య తిష్ఠతి,
సూత్రమిత్యాహురాచార్యా ఓతం ప్రోతంచ యత్రచిత్. 237

తా॥ బ్రహ్మాండముయొక్క క్రిందుమీఁదు మధ్యభాగములను కాలమును వ్యాపించియున్నది. సూత్రాత్మయని యాచార్యులు చెప్పుదురు. ఆసూత్రమొకదానియం దోతప్రోతమైయున్నది.

శ్లో॥ అండారంభకభూతానాం న పృష్టా సూత్రి ఓతతా,
సూత్రేణ విస్మృతం పూర్వమితి పూర్వత్ర నిర్ణయాత్, 238

తా॥ సూత్రమందండారంభక భూతములయొక్కకూడిక ప్రశ్నింపఁబడలేదు. సూత్రముతో ధరింపఁబడెనని పూర్వమందు నిర్ణయింపఁబడుటవలన (ప్రశ్నింపఁబడలేదని యన్వయము.)

శ్లో॥ తార్కికత్వనివృత్త్యర్థ మాచార్యోక్తముదాహరత్,
నిశ్శేషదేశకాలోక్త్యా సూత్రే సర్వాత్మతోదితా. 239

తా॥ తార్కికులు చెప్పలేదనియనుట కాచార్యులు చెప్పినారసిరి. సర్వకాల సర్వదేశవ్యాప్తికై సర్వాత్మత్వము సూత్రాత్మకుం జెప్పఁబడెను.

శ్లో॥ వ్యక్తం సర్వం సూత్రరూపమవ్యక్తే వ్యోమసంజ్ఞకే,
ఓతప్రోతం చ విద్ధీతి ప్రాహ పృష్టమనూద్య సః 240

తా॥ సూత్రాత్మయనునది వ్యక్తమైన సర్వప్రపంచమునగును. అది వ్యోమమనేడు యవ్యక్తమందల్లుకొనియున్నదని యెఱుఁగుమనిచెప్పెను. ఇదివఱకడిగిన ప్రశ్నయే మరలననువదించి యడిగెను.

శ్లో॥ దేశకాలౌ చ సూత్రేఽంతర్యాఖ్యాతౌ ఞేశాత్మకంతతః,
విఘన్నాకాశమ తేృతి సూచనాయానువాదగీః. 241

తా॥ దేశకాలములా సూత్రములోనివే. సకలరూపమైనవియత్తు, యూకాశము, సంతకు వేఱుగాలేవని— వాక్యాభిప్రాయము.

శ్లో॥ బోద్ధుంబోధయితుం చైతదవ్యక్తం దుశ్శకం త్వితి,
విస్మితః ప్రణనామాసౌ తమవ్యాకృతవాదినమ్. 242

తా॥ తెలిసికొనుటకు, చెప్పుటకు, నీయవ్యక్తమనునది శక్యముకాదని యాశ్చర్యపడి యీయవ్యాకృత వాదికితఁడు నమస్కరించెను.

శ్లో॥ భూయోఽపి పృష్టమప్రాక్షీత్ప్రధానాదిషు శంకయా,
ప్రధానాదీన్జగద్ధేతూ న్వాదినః స్థాపయంతి హి. 244

తా॥ అడిగినదానినే మఱలనడిగెను. ప్రధానము మొదలగునవి జగత్తునకు హేతువులని, వాదులు ప్రధానాదులని స్థాపించుచున్నారు.

శ్లో॥ సావధారణ మాకాశమేవేత్యన్యనివృత్తయే,
ఆహోత్తరం మూర్ధపాతం సూచయంస్తర్కనిర్ణయే. 244

తా॥ ఆకాశమేయని, ఏవ (ఏ) యనుపదము, యితఱముమఱిలేదని యుత్తరము చెప్పెను. తర్కనిర్ణయమువిషయమై తలపడిపోవు (కంఠము తెగు) ననిసూచించెను.

శ్లో॥ యద్వా తంతుష్వివ పటః సూత్రం బహుషు సంస్థితః,
ఇత్యాశంక్య పునః ప్రశ్న ఏవకారో బహుత్వనుత్. 245

తా॥ తంతువులందు వస్త్రమెట్లున్నదియో, యట్లు సూత్రాత్మకూడ ననేకవస్తువులందుండునా? అనిశంకించుకొని మఱలప్రశ్నించెను. శ్రుతిలోనిఏవ (ఏ) యనుమాట యింకొకటిలేదనుసందుల కుంచఁబడెను.

శ్లో॥ కస్మిన్నుల్వయమాకాశ ఓతః ప్రోతశ్చ ఈర్యతాం,
అనోతత్వేస్వతంత్రత్వాత్ప్రధానత్వం ప్రసజ్జతే. 246

తా॥ ఈయాకాశము దేనియందల్లుకొనియున్నది? అట్లల్లుకొని(ఆధా

(పడి) యుండినస్వప్నము స్వాతంత్ర్యము గనుక నది ప్రధానమని,
యనవచ్చును.

శ్లో॥ సూక్ష్మత్వాద్దుర్వచః సూత్రం వ్యోమ సూక్ష్మతరంతతః
వ్యోమాశ్రియః కథం సూక్ష్మో న వాగ్గోచర మేత్యతః. 427

తా॥ సూక్ష్మమైనదిగనుక సూత్రము చెప్పశక్యముకాదు. వ్యోమ
ముదానికంటె సూక్ష్మమైనదని పలికెదము. ఆవ్యోమమునకాధారము యతిసూ
క్ష్మము. అదినోటితోఁ జెప్పశక్యముకానేరదు.

శ్లో॥ నక్తిశ్చేన్నిగ్రహస్థానం అవాచ్యస్యోక్తితో భవేత్,
అనుక్తోవాదితాహానిరితి గార్గ్యా వివక్షితమ్. 248

తా॥ చెప్పఁదగని దానింజెప్పిన నవాచ్యవచనమనెడు నిగ్రహస్థాన
ము(ఓడిపోవుట) చెప్పకపోయినా? వాదియేకాకపోవునని గార్గిప్రశ్నించెను.

శ్లో॥ ఉక్తదోషద్వయాస్పృష్టం ప్రత్యుత్తరమభాషత,
(1) ఏతద్వా అక్షరం గార్గి ప్రాహుస్తద్బ్రాహ్మణా ఇతి. 249

తా॥ మీఁదజెప్పిన రెండుదోషములులేని సమాధానము చెప్పెను.
ఏతద్వాఅక్షరంగార్గి" ఇత్యాదిగానున్నశ్రుతిని;

(1) "సహోవాచైతద్వైతదక్షరం గార్గి, బ్రాహ్మణా అభివదంత్యస్థూల
మనణ్వహ్రస్వ మదీర్ఘ మలోహిత మస్నేహ మచ్ఛాయ మతమో వా
య్వనాకాశ మసంగ మరసమగంధ మచక్షుష్క మశ్రోత్రమవాగమనో
ఽతేజస్కమప్రాణ మముఖమమాత్ర మనంతరమబాహ్యం, నతదశ్నాతి,
కంచనతదశ్నాతి ఏతస్యవా అక్షరస్య ప్రశాసనేగార్గి, సూర్యాచంద్ర
మసౌ విధృతౌతిష్ఠతః."

గార్గికి యాజ్ఞవల్క్యమహర్షి చెప్పిన యక్షరస్వరూపము శ్రుతియందు
వర్ణింపఁబడినది. ఆయక్షరము స్థూలముగాదు, సన్నదియుఁగాదు. పొట్టి
యుఁగాదు. పొడవుదియుఁగాదు. వర్ణములేనిది, స్నేహపాత్రమును
గాదు. ప్రకాశమానమైనదియుఁగాదు. దానికి, చెవులు, ముక్కు, నాలు
వాక్కు, ముఖము, ప్రాణముఁ గాఁగలవిలేవని చెప్పుచున్నాయక్షరము
యుపాసించిన సర్వము నుపాసించినట్లగుననియు, నద్దానిని వ్యతిరేక
మముగ నర్థించిన ప్రణవాక్షర మగుననియుఁ గాఁగలయర్థము

లతోఁజెప్పినాఁడు. అ. సు. శర్మ.

శ్లో॥ ఏతచ్ఛబ్దేన తస్యాహ ప్రత్యక్త్వాత్సాక్షితామసౌ,
పరిత్యక్తయా తద్దైకాత్మ్యం స్వయమేవ ప్రతీయతామ్. 250

తా॥ ప్రత్యగాత్మకనుక సాక్షియని యేతచ్ఛబ్దముతో నతఁడు చెప్పు చున్నాఁడు. ప్రత్యక్కుకనుకనే, యా యేకాత్మభావము తనంతతానే తెలియఁబడుఁగాక!

శ్లో॥ న వ్యావృత్తం విశేషేభ్యో నానువృత్తం చ గోత్వవత్,
అవ్యావృత్తాననుగతం చైతన్యం కేన విక్ష్యతామ్. 251

తా॥ గోత్వమువలె [మహిషాదులనుండి] వ్యావృతముకాదు. (గవాదులందువలె] అనువర్తించునదికాదు. అవ్యావృత్తము (ఇతరమందు లేనిది)అననుగతము[-దానియందు లేనిది)యైన చైతన్యమెవరికిఁగనఁబడును? (తనయందులేక నితరమందు లేదనుచో నదియెట్టిదో, యెవరికిని తెలి యదనిప్రశ్న,

శ్లో॥ యస్మాత్ప్రసిద్ధం నాస్త్యన్యత్ప్రసిద్ధంయన్నకస్యచిత్,
స్వప్రభత్వాద సంగత్వాద్వైశబ్దస్తత్ప్రసిద్ధయే. 253

తా॥ దేనికంటె నితరమైనదొకటి ప్రసిద్ధముగాలేదు. యొకనికిని ప్రసిద్ధమైలేదు. స్వప్రభము, యసంగము; కనుక, 'వై' శబ్దముతో శ్రుతి ప్రసిద్ధవస్తువేయని చెప్పుచున్నది.

శ్లో॥ సాక్షాదిత్యాదితా పూర్వం యోఽశనాయాదినా తథా,
యత్నాదభిహితః పరిత్యక్తచ్ఛబ్దేన సగృహ్యతే. 253

తా॥ "యస్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ" ఇత్యాదిగాఁ బూర్వమందు, శ్రుతియందాకలిదప్పులులేదనియత్నపూర్వకముగాఁజెప్పఁబడినది. పరిత్యక్ఛబ్దముతో గ్రహింపఁబడుచున్నది. (అనఁగారెండునొక్కటేయనితా॥)

శ్లో॥ క్షరాద్విరుద్ధధర్మత్వాదక్షరం బ్రహ్మ భణ్యతే,
కార్యకారణరూపం తు నశ్వరం క్షరముచ్యతే, 254

తా॥ క్షరమునకు విరుద్ధమైన ధర్మముకలది యక్షరమని చెప్పంబడె ను. క్షరమనఁగాఁ గార్యకారణ రూపమైన నశ్వరమైనప్రపంచము.

శ్లో॥ శ్వస్తాత్మా ప్రశాసితస్తార్యాత్ ప్రత్యగ్భాత్మ్యన్ [illegible]

[illegible] [illegible] [illegible]

తా॥ [illegible] [illegible] [illegible]
తెలిసికొనుటవలన సమస్తసంశయములు [illegible] [illegible]
[illegible]

శ్లో॥ శాస్త్రైకగమ్యస్యాసిద్ధ్యై వదంతి [illegible]
బ్రాహ్మణా స్తద్వదంతీతి స్యాపరాస్త [illegible] [illegible]

తా॥ ఒక్కశాస్త్రమువలననే తెలియఁబడును. [illegible]
నకుఁదొరుకదు.] అనుటకై చెప్పుచున్నారనుపదము [illegible]
గింపఁబడెను. బ్రాహ్మణులు దానిం జెప్పుచున్నారనుటవలన [illegible]
లోఁ దప్పేమియుఁ జెప్ప లేదనియభిప్రాయము.

శ్లో॥ నావాచ్యం వచ్మ్యహం కింతు వదంతి గురవో[illegible]
ఇతివచ్మి వచస్తేన వాదితాపి నహీయతే. [illegible]

తా॥ చెప్పవీలులేనిదానిని నేనుచెప్పలేదు. [illegible]
ఉ చెప్పుచున్నారనుమాటఁ జెప్పినందునఁ దాను [illegible]

శ్లో॥ గురవోఽపి కథం ప్రాహురవాచ్యమితి [illegible]
స్థూలాదీనాంనిషేధేన లక్ష్యం [illegible] [illegible]

తా॥ చెప్పవీలు కానిదానిని గురువులు [illegible]
దువా? వినుము. స్థూలవస్తువుల నన్నింటినిని షేధించి, [illegible]
వస్తువును తెలియఁజెప్పిరి. (నిషేధించినవి [illegible]

శ్లో॥ అభావశేషో నాశంక్యో నిషేధావధి [illegible]
నాభావనిష్ఠో లోకేఽపి నిషేధశ్శి [illegible] [illegible]

తా॥ శూన్యమేమిగిలినది (మఱేమియు [illegible]
దులను నిషేధించుటచేతఁ జివరకు నిషేధము [illegible]
లోకములోఁగూడ నభావమందు [illegible]
నిషేధమున్నదనవలెను.

శ్లో॥ అంతర్యామిణి బుద్ధ్యేఽథ [illegible]
పరిశాసనేనలింగేన [illegible]

తా॥ అంతర్యామి [illegible]

భము, అక్షరునిశాసనముచేతను, లింగముచేతనంతర్యామినిఁ దెలియ వలయును.

శ్లో॥ ఈశితవ్యార్థసంబంధాదంతర్యామ్యేతదక్షరం.
చైతన్యాభాసమోహాఖ్యవర్త్మనైవ నతు స్వతః. 261

తా॥ తానేలవలసిన పదార్థముల సంబంధమువలన నంతర్యామి యీ యక్షరమే. చైతన్యాభాసమనెడు మోహమార్గముచేతనే యక్షరమంతర్యామియయ్యెనుగాని, స్వయముగా నట్లుకాదు.

శ్లో॥ ఏతస్య వా అక్షరస్య శాసనే సత్యదోజగత్,
స్యాద్వ్యవస్థితమర్యాదం సూర్యచంద్రాదిలక్షణమ్. 262

తా॥ ఈయక్షరునియొక్క శాసనమున్నపుడీజగత్తు, యొకనియమముతోనడచుచున్నది. సూర్యచంద్రాదుల వర్తనము నియమానుసారముగనున్నయది.

శ్లో॥ వివాదగోచరాపన్నా యంతృపూర్వాజగత్స్థితిః,
వ్యవస్థితత్వాల్లోకస్య రాజపూర్వాస్థితిర్యథా, 263

తా॥ రాజున్నదేశమెట్లు యొకనియముతోఁబ్రవర్తించునో, యట్లు జగత్తుయొక్కస్థితికూడ నొకనియంతవలననే నడచుచున్నదని వివాదము పరిష్కరించుకొనవలెను.

(1) శ్లో॥ సూర్యచంద్రా ద్యుభూర్లోకా కాలో నద్యో యథా యథం
నియమేన ప్రవర్తంతే సా ప్రవృత్తిర్వ్యవస్థితిః. 264

తా॥ సూర్యచంద్రులస్థితి, ద్యులోకభూలోకములయేర్పాటు, కాలము, నదులు యొకనియమముతోఁబ్రవర్తించుచున్నది. ఆప్రవర్తనమే నియమము.

(1) "ద్యావాపృథివ్యౌవిధృతౌతిష్ఠతః, నిమేషాముహూర్తాఅహోరాత్రాణ్యర్థమాసామాసాఋతవః సంవత్సరాఇతివిధృతాస్తిష్ఠంతి। ఏతస్యవాఅక్షరస్యప్రశాసనే గార్గిప్రాచ్యోన్యానద్యః, స్పందంతేదదతోమనుష్యాః ప్రశంసంతియోవాతదక్షరంగార్గ్యవిదిత్వాఽస్మింల్లోకేజుహోతి, యజతేతపస్తప్యతేబహూనివర్షసహస్రాణ్యంతవదేవాస్యతద్భవతి."

ఇది బృహదారణ్యములోని శ్రుతిప్రమాణ్యము. ఒక్కయక్షరము వలననే భూమ్యాకాశములున్నయవి. నిమిషము మొదలు సంవత్సరము వరకుఁగలకాలమంతయునున్నది. మనుష్యులను స్పందింపఁజేయుచు ప్రశంసించుచున్నయది. ఆయక్షరమేభువనములను, జీవులను శాసించుచున్నదని యాజ్ఞవల్క్యుఁడుచెప్పినాడు. (మనమాయక్షరమును 'ఓం'కారముగాఁగ్రహించుటలగ్గు. అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ

శ్లో॥ ధనే దానేన నష్టేఽపి తత్ఫలప్రదఈశ్వరః,
యతోఽస్తి తేన దాతారం తం ప్రశంసంతి వైదికాః 265

తా॥ ఒకరికి దానముచేసినందువలన ధనమునశించినను; దానఫలమిచ్చునట్టి యీశ్వరుఁడాదాతయందుండుటవలన వేదము ప్రమాణముగానంగీకరించి, వారాతనినిస్తుతింతురు.

శ్లో॥ నాపూర్వఫలదం తస్మిన్మానాభావాత్ఫలం పునః,
ఈశాదప్యుపపన్నత్వాన్నైవాపూర్వస్య కల్పకమ్. 266

తా॥ కర్మకుఫలమునిచ్చునది యపూర్వమనునదొకటికలదని (మీమాంసకులంగీకరించిరి, అదియవసరములేదు.) యపూర్వముకలదని నందులకు బ్రమాణములేదు. ఆఫలమీశ్వరునివలనఁగూడ సంభవింపవచ్చును వేఱుగానపూర్వమనుదానిని కల్పింపనవసరములేదు.

శ్లో॥ సేవ్యాద్రాజ్ఞః ఫలప్రాప్తిర్దృశ్యతే నత్వపూర్వతః,
దానాద్రిక్రియయా సేవ్యాదీశాత్తద్వత్ఫలం భవేత్. 267

తా॥ సేవింపఁబడినరాజువలనకర్మ, ఫలప్రాప్తియగుచున్నది. కాని, యపూర్వమువలన ఫలమురాలేదు. అట్లేదానాదులగుకర్మలతో సేవింపబడునీశ్వరునివలననే యాఫలమురావచ్చును.

శ్లో॥ దేవతా యాగకర్తారం పితరః శ్రాద్ధకారిణం,
నాప్నుయుర్వ్యవహారేఽస్మిన్యది న స్యాత్ప్రశాసితా. 268

తా॥ ఒకశాసకుఁడుండకపోయినచో యాగకర్తను దేవతలును; శ్రాద్ధకర్తనుపితృదేవతలును, యీకర్మవ్యవహారమందుఁజేరకుందురు.

శ్లో॥ హోమయాగతపాంస్యన్యైర్బహుకృత్యైః కృతాన్యపి,
వినాశఫలదానీతి శాసనం తత్ప్రశాసితుః. 269

తా॥ హోమము, మద్దెగాను, విషయములను యజ్ఞానులచేత ననేకమారులు చేయఁబడుచున్నను, నాటిఫలముమాత్రము నశించునదనియోయని యీశ్వరునిపూజనముకలదు.

శ్లో॥ అజ్ఞానమాత్రతో బంధో జ్ఞానమాత్రేణ ముక్తతా,
ఆశ్చర్యకార్యాణి సర్వాణి కల్పయం తీశ్వరాస్తు తాన్. 270

తా॥ అజ్ఞానమువలన నేబంధము. జ్ఞానమువలననే ముక్తి. అనేక యాశ్చర్యకరములైనవిషయము లీశ్వరుఁడుకలుగఁజేయుటకు హేతువులు,

శ్లో॥ వివాదశంకాఽపీశేఽస్మిన్నసంభావ్యేతి పశ్యతః,
ప్రకాశనం లింగరూపం ప్రపంచిత మనేకశః. 271

తా॥ ఈశ్వరునివిషయమై వివాదశంకయే లేదని చూపించుచు, లింగరూపమైన ప్రకాశనమనేకవిధముల విస్తరింపఁజేసెను.

* శ్లో॥ యదప్రబోధాత్కార్పణ్యం బ్రాహ్మణ్యం యత్ప్రబోధనాత్,
తదక్షరం ప్రబోద్ధవ్యం యథోక్తేశ్వరవర్త్మనా. 272

తా॥ ఏయక్షరము తెలియనందుననాళ (ఈషణ)లధికమో; దేనిని తెలిసినందున విశేషణరూపముగు బ్రాహ్మణ్యమో; అదియే యీశ్వరోక్తమార్గము. దానింబట్టి యక్షరము తెలియఁదగును.

* యో వా ఏతదక్షరంగార్గ్య విదిత్వాఽస్మాల్లోకాత్ప్రైతిస కృపణోఽథయ ఏతదక్షరం గార్గి విదిత్వాఽస్మాల్లోకాత్ప్రైతిస బ్రాహ్మణః, తద్వా ఏతదక్షరంగార్గ్యదృష్టంద్రష్టృ అశ్రుతం, శ్రుతమమతం, మతమావిజ్ఞాతం, విజ్ఞాతృనాన్యదతోఽస్తి ద్రష్టృనాన్యదతోఽస్తి శ్రోతృనాన్యదతోఽస్తి మంతృనాన్యదతోఽస్తి విజ్ఞాత్రేతస్మిన్ ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చప్రోతశ్చేతి.”

ఏయొక్క యక్షరముకలదో, దానినిమూర్ఖుఁడుచూడలేఁడు, ఆయక్షరమును (ప్రాజ్ఞులును, మూర్ఖలోకములును) చూడలేదు. వినలేదు. దానిని విజ్ఞానముద్వారాకూటస్థపురుషుని చూపుతోఁజూచిన కానవచ్చును. అట్టివానిని ద్రష్ట, శ్రోత్ర, మంత, యనుశబ్దములతో సంబోధించుననుయర్థములను మునిచెప్పినాఁడు. అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ ఇదం సర్వం ప్రత్యక్త్వం స్వమోహాభాసకల్పితం,

నస్వాభావికమిత్యేతద్వక్త్యదృష్టాదివాక్యతః.

తా॥ అక్షరముశాసించునదని జీవుని యజ్ఞానమునుం గూర్చియు ను. అదిస్వాభావికముకాదు. ఈసంగతి యదృష్టము, యవిజ్ఞాతము, యిత్యాదిశృతివాక్యములచేఁ జెప్పఁబడెను.

శ్లో॥ మా గోచరాతివర్తిత్వా దదృష్టం స్యాత్తదక్షరం,
అభావత్వనిషేధార్థం ద్రష్ట్రితీరమితీర్యతే.

తా॥ ప్రమాణగోచరములఁదాటి యున్నందున నక్షరముకనఁబడ దని చెప్పఁబడెను. శూన్యమేమోయను సంశయము తొలఁగుటకుసది ముచూచునదని చెప్పఁబడెను.

శ్లో॥ కూటస్థదృక్త్వం ద్రష్టృత్వం న దృశ్యేద్రష్టికర్తృతా,
ఓతప్రోతగిరాఽశేష దృశ్యవస్తునిరాకృతేః,

తా॥ ఓతము, ప్రోతము, యనుమాటచేతను, దృశ్యవస్తువు మం కటిలేదని నందునఁదర్శనకర్తృత్వమక్షరమునకులేదు. అట్లగుచో యెట్లయ్యెనని కూటస్థునిచూపే ద్రష్టయని తాత్పర్యము.

శ్లో॥ ఉక్తద్రష్ట్రితిరేకేణ దృశ్యం నాస్తి యథా తథా,
జీవద్రష్టృనిషేధార్థం నాన్యదత్యాద్యుదీరణమ్.

తా॥ పూర్వము చెప్పఁబడిన ద్రష్టకంటె నితరదృశ్యములేదని తరజీవరూపద్రష్టకూడ లేఁడనుటకై "నాన్యదస్తి" యిత్యాదిగా । జెప్పుచున్నది.

శ్లో॥ విజాతీయసజాతీయ వస్త్వంతర నిషేధతః,
కూటస్థమేకం చైతన్యం స్థం వస్త్వక్షరంపరమ్.

తా॥ సమానజాతివస్తువు, యసమానజాతివస్తువుకూడ మఱియొ లేదనుటవలనఁ గూటస్థమైన చైతన్యమొకటికలదు. అదియేయక్షరం అదియేపరము.

శ్లో॥ ఏతస్మిన్నక్షరే గార్గి [illegible] వత్,
ఓతశ్చ ప్రోతశ్చ నిశ్శేష [illegible]
తా॥ గార్గీ! ఈయక్షరమందు [illegible]

పఁబడినట్లు, యోతప్రోతమై కారణమైన యాకాశమంతయును గల్పి పఁబడినది.

శ్లో॥ అనవరం స్వాత్మసంమోహాత్కారణత్వం నిగచ్ఛతి,
తథాకార్యత్వ మప్యేతి స్నిరవద్యాంతదేశకలమ్. 27

తా॥ తన మోహముచేతనే యది కారణభావమును బొందుచున్నదియో, నట్లే కార్యత్వమును గూడఁ బొందుచున్నది. కాని, దోషరహితమైన యదియొకే వస్తువు.

శ్లో॥ సర్వస్యాక్షరమాత్రత్వా త్తత్రైత్వైక్షేయసమాప్తితః,
నజ్ఞేయం విద్యతే కించిన్నాన్యధ్యస్తం తథా తమః. 28

తా॥ ఉన్నదంతయు నక్షరమొకటియేకనుక, దానియందే జ్ఞేయము పూర్తియగుచునందువలన నింకొక్కటి తెలియఁదగినదిలేదు. అధ్యస్తమై నజ్ఞానముకూడ లేదు.

శ్లో॥ నవమబ్రాహ్మణే దేవనిర్ణయ స్తదుపాసనం,
అష్టధా పంచధా చోపనిషదత్రోచ్యతే క్రమాత్. 28

తా॥ తొమ్మిదవబ్రాహ్మణమందుఁ దేవనిర్ణయము, యుపాసనముఁ వరుసగా నెనిమిదివిధములను, నైదువిధములను జెప్పఁబడెను.

శ్లో॥ సూర్యచంద్రాదయో దేవాః శాసితవ్యా ఉదీరితాః,
తేషాం విస్తార ఆనంత్యం సంక్షేపస్త్వేక దేవతా. 28

తా॥ సూర్యుఁడు, చంద్రుఁడు మొదలగు దేవతలు శాసనయోగ్యుల చెప్పఁబడిరి. వారింతమందియని నిర్ణయించవలసినప్పు డనంతమని చెప్ప వలసియున్నది. సంక్షేపముగాఁ జెప్పవలసి నపుడందఱు నొకే దేవతల ని తెలియవలయును.

శ్లో॥ త్రయస్త్రైత్యాది భిర్లత్వా బహుశబ్దైరనంతతా,
సుషుప్తిప్రళయావస్థః కారణాత్మైక దేవతా. 28

తా॥ మూఁడు; యిత్యాదిగా బహుశబ్దములు చెప్పినందున ననంతమ నవలసియున్నది. సుషుప్తిప్రళయము లనుభవించునట్టి కారణాత్మ దే వతయొక్కటియే యగును,

శ్లో॥ నానాత్వైకత్వరూపాభ్యాం స్థితా ప్రాణదేవతా.
నియంతృత్వనియంత్వ్యత్వసంబంధస్య ప్రసిద్ధయే. 284

తా॥ అనేకములుగాను, ఏకమైనదిగాను ప్రాణదేవతయున్నది. అ [illegible] ——నియమింపఁబడువానికిని; నియమించువానికిని గల సం బంధముల తెలియఁజేయుటకు (ఇట్లు చెప్పఁబడినది.)

శ్లో॥ పృథక్త్వేనేత్యాదివాక్యా దష్టధోపాసనేరితా,
కిం దేవేత్యాదివాక్యేన పంచధోపాసనం శ్రుతమ్. 275

తా॥ "పృథక్త్వేన" యని మొదలుకొని, యుపనిషత్తులో నెనిమిదివిధ ముల యుపాసనయు "కిం దేవ" యన్నది మొదలైదువిధముల యుపా సనయుఁగలదు.

శ్లో॥ ఏతావదేవ శాకల్యో వేత్తి మాయామయంతు తత్,
యాజ్ఞవల్క్యః స ఇత్యాదివస్త్వనూద్యాఽథ పృష్టవాన్. 286

తా॥ ఇంతవఱకే శాకల్యుఁడెఱుఁగును. అదిమాయామయము. 'యాజ్ఞవల్క్యస్స' ఇత్యాదిగా వస్తువుననువదించి తరువాతనడిగెను.

శ్లో॥ దేవవిస్తారసంక్షేప వష్టధా పంచధా చ యత్.
ఉపాస్యముక్తం తత్సర్వం నేతి నేత్యేత్యపోహ్యతే. 28

తా॥ దేవతలవిస్తారము, సంక్షేపము, యెనిమిదిగాను, యైదుగాన ఉపాసనాయోగ్యతను జెప్పినదానినంతటిని కాదుకాదని మరలననువదిం చి త్రోసివేసెను.

శ్లో॥ ఇతిశబ్దేన నిర్దిష్టే దృశ్యే తస్మిన్నపోహితే,
యోవశిష్టః స ఆత్మాస్య దృశ్యస్యాత్మవతో మతః. 28

తా॥ ఇతి (అని) యనుశబ్దముతో నిర్దేశింపఁబడిన దృశ్యమంతయు ద్రోసిపుచ్చఁగా మిగిలినదేదియో యదియేయాత్మ. ఆత్మవంతమను ద్ృ శ్యమైన యీయాత్మకు నాత్మయదియే.

శ్లో॥ ఆత్మాత్మవత్త్వసంబంధో నాన్యోద్రష్టృదృశ్యయోరితి,
మత్వాత్మశబ్దో గ్రాహ్యస్మిన్ వాచ్యేఽపి ప్రయుజ్యతే. 28

తా॥ ఆత్మ: ఆత్మవంతము [illegible] సంబంధముకలదె దృగ్దృశ్యములు

మఱియొకటిలేదని తలచియాత్మశబ్దము దృశ్యవస్తువునందుఁ జెప్ప శక్యము కాని దానియందును ప్రయోగింపఁబడుచున్నది.

శ్లో॥ నను బ్రహ్మాధికారేఽస్మిన్కథమాత్మేతి వర్ణ్యతే,
నైష దోషోఽతి రేకేణ నాత్మనో బ్రహ్మతాయతః. 290

తా॥ ఓయీ! బ్రహ్మమును గుఱించి చెప్పుచు నీయీ ప్రకరణమందాత్మ యెట్లువర్ణింపఁబడుచున్నదనిన;తప్పులేదు. ఆత్మకువ్యతిరేకముగ బ్రహ్మము మరియొకటిలేదు. ఆత్మయే బ్రహ్మమనితా॥

శ్లో॥ గ్రాహ్యత్వం శీర్ణతాసంగో బంధో భీతిశ్చ హింసనం,
జాడ్యాజ్జడస్యధర్మాః స్యుర్న తే సంత్యాత్మవస్తుని. 291

తా॥ ఒకదానిచేత గ్రహింపబడుట; విడిపోవుట; కలసికొనుట; బంధము, భయము, హింసించుట, జాడ్యమువలనఁజడధర్మములైయున్నయవి. అవియాత్మవస్తువునందులేవు.

శ్లో॥ కార్యధర్మానతీత్యైతాంస్తద్ధేత్వజ్ఞాననిహ్నుతేః,
అపూర్వానపరఃపూర్ణఆత్మాస్వాత్మన్యవస్థితః. 292

తా॥ ఈకార్యధర్మముల నతిక్రమించి 'తద్ధా' ఇత్యాదిగానజ్ఞానమును నిరసించుటచేత నపూర్వము, ననపరము, పూర్ణమునగు నాత్మతనయందుఁగలదు.

శ్లో॥ ఇతి తత్త్వమనూద్యాస్య సృష్టిసంహారహేతుతాం,
తద్ధ్యౌపనిషద్వేద్యమసంగత్వం చ పృష్టవాన్, 293

తా॥ అనితత్త్వమననువదించి దానికిసృష్టిసంహారములకు హేతుత్వమును యట్టియుపనిషత్తులలోఁ దెలియఁదగిన యసంగత్వమును బ్రశ్నించెను.

శ్లో॥ ఆత్మానిరూహ్య ప్రవ్యూహ్యపురుషాన్యోఽత్యవర్తత,
తమౌపనిషదంబ్రూహి మూర్ధపాతస్తేఽన్యథా. 294

తా॥ ఆత్మతీసిపట్టుకొనఁబడి మరలవిడువఁబడి పుషులనతిక్రమించియుండెనో, యట్టియుపనిషద్వేద్యమైన యాత్మనుజెప్పుము. అట్లుచెప్పకున్న నీతలపడిపోవును. (పగులును)

శ్లో॥ యోఽనూదితో నేతినేతి సచ్చిన్మాత్రోఽవ్యవిక్రియః
ఉక్తపురుషనిర్వాహప్రతివాహాతు మాయికో. 295

తా॥ మొదటననువదించి మరలకాదుకానని చెయాత్మవికారమైతే నిదిసచ్చిత్స్వరూపముగునదని చెప్పఁబడెను పురుషుఁడాచరించిన యీని ర్వాహ (బయలుదేరుట) ప్రతివాహ (మరలనాచోటనే విడుచుట] ములురెండును మాయామయములని చెప్పఁబడెను.

శ్లో॥ సృష్టిరష్టవిధో౽ప్యస్యరూపా నిర్వాహ ఉచ్యతే,
ప్రతివాహస్తు సంసారో దిగ్దేవద్వారతో౽హ్యాది. 296

తా॥ ఎనిమిదివిధములఁజెప్పిన సృష్టినిర్వాహమనఁబడును. దిక్కులు, దేవతలు ద్వారాహ్యాదయమందుఁ బ్రసరించుట ప్రతివాహమనంబడును.

శ్లో॥ వస్తువృత్తేన నిశ్శేషకార్యకారణవర్జనం,
తస్యాతిక్రాంతిరుద్దిష్టా సచోపనిషది శ్రుతః. 297

తా॥ వస్తువునందున్న కార్యకారణరూప సమస్తమునువిడుచుట, దానినతిక్రమించుట యనంబడెను, అదియుపనిషత్తునందుఁగలదు.

శ్లో॥ కర్మకాండవిరోధిత్వాన్నైవాయం శ్రూయతే క్వచిత్,
ఐకాత్మ్యవస్తువిజ్ఞానం కర్మభిర్హి విరుధ్యతే, 298

తా॥ కర్మకాండకువిరోధించునుగనుక, (నీయుపనిషత్తులోఁజెప్పినవి షయమాకర్మ) శ్రుతులయందుఁజెప్పఁబడలేదు, సర్వమునొకటే యాత్మయను విజ్ఞానము కర్మలతో విరోధించును.

శ్లో॥ య ఔపనిషదస్తస్య విజ్ఞానానందరూపతా,
దాతృతా భోగముక్త్యోశ్చ వక్తవ్యేత్యుత్తరా శ్రుతిః. 299

తా॥ ఉపనిషత్తులలోఁ బ్రతిపాదింపఁబడిన దేవోయది విజ్ఞానరూపము ఆనందరూపము భోగమును, మోక్షమును యది యిచ్చునని చెప్పును దరువాతి శ్రుతి కలదు.

శ్లో॥ మహాప్రళయసంపత్తౌ జగతః పునరుద్భవే.
కారణం పృచ్ఛతే వృక్ష సర్వసాధర్మ్యపూర్వకమ్. 300

తా॥ మహాప్రళయము పూర్ణము కాఁగాఁ జగత్తు మరలఁ బుట్టుట కారణమేమి? అని వృక్షము, సర్వ ధర్మములు సమానముగునట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ వృక్షః కాండశాఖాః బీజరూపాస్తృతి [illegible]

[illegible] 301

[illegible]

శ్లో॥ [illegible],
కింత్వస్పష్టమ[illegible] మూలకారణమ్. 302

తా॥ అవాంతర (-మస్యసచ్చిన) మైనకారణము యతిస్పష్టముగా నున్నందున సడుగ లేదు. మఱియును,—సమస్తమునకు మూలకారణ మేదియో స్పష్టపడనందున నా జగన్మూల కారణమేదని యడుగు చున్నాఁడు.

శ్లో॥ అన్వయవ్యతిరేకాభ్యాం బీజాభ్యాన్మూలకారణాత్,
దృష్టా స్పష్ట [illegible] న్మూలాజ్జగజ్జనిః. 303

తా॥ (ఎక్కడెక్కడ బీజమున్నదో యక్కడక్కడ జన్మమున్నది.) అను యన్వయదృష్టాంతమును (యెచ్చటెచ్చట బీజము లేదో యచ్చ టచ్చట జన్మము లేదు.) అను వ్యతిరేకదృష్టాంతములనుబట్టి బీజము వృక్ష జన్మమునకుఁ గారణమైనట్లు, యే మూలకారణమువలనఁ జగత్తు పుట్టుచున్నది? (అని ప్రశ్న.)

శ్లో॥ నిత్యజాతస్వభావత్వం నమంతవ్యం యతోఽమృతః
పునఃపునర్జాయతేస్యాత్కృతనాశాదిరన్యథా. 304

తా॥ నిత్యము పుట్టుకల స్వభావము కలదని తలఁచరాదు. ఏమనిన- మృతిలేనట్టి దగుచు మరల మరలఁ బుట్టుచున్నది. అట్లుకాదనుచోఁ జేసిన కర్మనాశము, చేయని కర్మఫలప్రాప్తి మొదలగు నాక్షేపములు వచ్చును.

శ్లో॥ కో [illegible],
జిత్వా [illegible] గృహీతవాన్. 305

[illegible]

వేయి (1000) గోవులను బుచ్చుకొనెను.

శ్లో॥ మునిపృష్టః జగన్మూలం ముముక్షూననుజిఘృక్షయా,
ఆహ విజ్ఞాన మానందం బ్రహ్మేతి శ్రుతిరాదరాత్. 306

తా॥ మోక్షేచ్ఛకలవారి ననుగ్రహింపఁదలఁచి యాజ్ఞవల్క్యముని యామునులు తన్నడిగిన జగత్తునకు మూలకారణమును "విజ్ఞాన మానందం బ్రహ్మ" మను శ్రుతినిఁ జెప్పెను. [ఆనందరూపము విజ్ఞానరూప మగుబ్రహ్మము జగత్కారణమని తా॥)

శ్లో॥ విజ్ఞానమితిచైతన్యం న క్రియా నాపితత్ఫలం,
నకారకం నచాభావః క్రియాదేః కింతుభాసకమ్. 307

తా॥ విజ్ఞానమనఁగాఁ జైతన్యము అది క్రియకాదు, క్రియాఫలమును కాదు. క్రియకు సాధనమును కాదు. అభావమును కాదు. మఱియే మనఁగా,— క్రియాదులను భాసింపఁ జేయునది. (అని)

శ్లో॥ నిర్ధూతాశేష దుఃఖౌఘహేతుత్వాత్సుఖమేవ తత్,
అశేషపరమానందో యోవైభూమేతిశాస్త్రతః 308

తా॥ సమస్తమైనదుఃఖ పరంపరను బోఁగొట్టుటకుఁ గారణమగుట వలననది సుఖస్వరూపమే. కనుక నిది పరమానంద స్వరూపము 'యోవై భూమా" యిత్యాది శ్రుతివలన (నట్లు చెప్పఁబడెను.]

శ్లో॥ అవ్యావృత్తా ననుగత భాస్వద్విజ్ఞానమాత్రతః,
నిరవద్యాన్వయత్వాత్తత్సాక్షాద్బ్రహ్మేతి భణ్యతే. 309

తా॥ అన్నిఁటిని విడియుండక, సర్వమునాశ్రయించియుండి ప్రకాశ రూపము జ్ఞానరూపమైనందున, దోషరహితమై యంతట నుండుటవలన నది ప్రత్యక్షముగా బ్రహ్మమని చెప్పఁబడుచున్నది,

శ్లో॥ తదేవావిద్యయా శక్త్యా భోగమోక్షప్రదాత్మ హి,
అనుగృహ్ణాతు తద్భూయో విద్యాతీర్థమహేశ్వరః 310

ఇతి శ్రీ విద్యారణ్యముని విరచితే అనుభూతి ప్రకాశే ఆశ్వల-
యనాదిమునిబోధాఖ్యో నామ సప్తదశోఽధ్యాయః.

తా॥ అవిద్యేయవిద్యాశక్తితో భోగమోక్షములిచ్చునను బానని విద్యాతీర్థ మహేశ్వరుఁడు మరల ననుగ్రహించుఁ గాక!

ఇట్లు శ్రీ విద్యారణ్యముని రచియించిన అనుభూతి ప్రకాశమునం
దాశ్వలాయనాది మునిబోధ యనునది బంకుపల్లి
మల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదమున
పదునేడవ ప్రకరణము,

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

అష్టాదశోధ్యాయము.

శ్లో॥ షష్ఠాధ్యాయే యాజ్ఞవల్క్యో జనకాయోపదిష్టవాన్,
ఉపస్తిం తత్వవిద్యాం తు సంగ్రహాద్విస్తరాదపి. 1

తా॥ ఆఱవయధ్యాయములో యాజ్ఞవల్క్యుఁడు జనకునకు నుపాసన యను తత్వ విద్య నుపదేశించెను, దానిని సంగ్రహించి చెప్పుచున్నాను.

శ్లో॥ ధ్యానాదిహైవ దేవస్సన్ మృత్వా తద్దేవతాఽత్యయే,
ప్రథమబ్రాహ్మణే ప్రోక్తం చతుష్పాద్బ్రహ్మచింతనమ్, 2

తా॥ ధ్యానమువలన నీ లోకమందే దేవత్వమును బొంది, మరణించిన తరువాత నా దేవతలోఁ గలసి (ముక్తినొందును.) ప్రథమ బ్రాహ్మణమందు నాలుగు పాదములుకల బ్రహ్మచింతనము చెప్పఁబడెను.

శ్లో॥ వాగాద్యా దేవతాస్తాసామాధారస్తత్తదింద్రియం,
అవ్యాకృతంచ నామేతి పాదాశ్చత్వార ఈరితాః. 3

తా॥ వాక్కు మొదలగు వాటికి దేవత లోకపాదము. ఆయా యింద్రియము లోకపాదము. అవ్యాకృత మొకపాదము. నామ మొకపాదము. ఇట్లు నాలుగు పాదములు చెప్పఁబడెను.

శ్లో॥ అసమాప్తేః ప్రసుప్తస్య సముత్థానమ శాసనం,
[illegible]

తా॥ ప్రసుప్తావస్థ సంప్రాప్తమైన [illegible] (శాసనము)
శాసనము ముఖ్యము కాదు, అట్టి ముఖ్యశాసనము [illegible]
నపుదిక్షిణము చేసికొనలేదు.

శ్లో॥ ద్వితీయోఽత్రి బ్రహ్మాణే జాగ్రత్స్వప్న సుషుప్తి[illegible]
ఆత్మానం శాస్త్రతో రాజా యథా విస్యాస[illegible] 5

తా॥ రెండవ బ్రహ్మణమునలో జాగ్రత్స్వప్న సుషుప్తి [illegible]
యాత్మను యను శాసించెను. అందువలన రాజు [illegible] గురువును
సమీపించి ప్రార్థించెను,

శ్లో॥ ఉక్తోపాసనతః ప్రాప్యో దేవభావః పురోదితః,
దేవత్వాన్ముక్త్యనాసేన ప్రాప్యం పృచ్ఛ[illegible] 6

తా॥ ఉపాసనముచేతఁ దేవభావము ప్రా[illegible] [illegible]
చెప్పఁబడెను. ఉపాసనరీతి మొదటఁ జెప్పఁబడెను. ఆ దేవత్వము[illegible]
ముక్తినొందినపుడు పొందవలసిన [illegible]
చున్నాఁడు.

శ్లో॥ గంతవ్యంతు నజానామీత్యభిప్రాయం [illegible]
ప్రకటీకుర్వతో రాజ్ఞ ఇంధతత్త్వ ము[illegible].

తా॥ పొందవలసినదాని నెఱుంగననుచుఁ [illegible]
ప్రకటించుచున్న రాజునకు యింధతత్త్వము నుపదేశించెను.

శ్లో॥ ఇంధ తేఽహర్నిశం యస్మాదింధనామా[illegible],
వీర్యవద్దక్షిణాంచక్షుః [illegible].

తా॥ ఏ కారణముచేత రాత్రింబవళ్లు [illegible]
కారణముచేతఁ దాని పేరు యింధ (–[illegible]) [illegible]
వీర్యవంతము. దానియందతిశయమున్నదని [illegible].

శ్లో॥ పరోక్షనామవ్యాజేన పరమైశ్వర్యవాచినం,
ఇంధశబ్దంప్రియుంజానం [illegible].

తా॥ పరోక్షమైననామ (–పేరు) [illegible] [illegible]

సత్వముగల యింద్రియములను ప్రయోగించుచున్న వానినిబట్టి యింక స్వప్నము యొక్క స్థానమును చెప్పచున్నాను. [ఇంక—స్వప్నస్థానం.

శ్లో॥ సుషుప్తిర్నిద్రితే స్వప్నః ప్రయోగో నా సుషుప్తిషు
నేత్రస్థా (స్త్రీ)ః సేవ్యమానా కల్పితే సుఖసుప్తయోః. 10

తా॥ కుడికంటియందుండు చైతన్యము పురుషుడు. ఎడమకంటియందుండు చైతన్యము (స్త్రీ), అని యిద్దరు సుఖముగాఁ గలియుట కొఱకు నుపయోగించుచున్నారు (చెప్పుచున్నాము.)

శ్లో॥ ఉక్తా జాగ్రదవస్థైవ (మంది)యం వ్యవహారకృత్
దంపత్యోః సంగమస్స్వప్నః కంఠస్థానాంతర్భవ్యతే. 11

తా॥ ఇట్లు జాగ్రదవస్థ చెప్పఁబడినది. ఈ యవస్థయింద్రియవ్యవహారమును జేయును. దంపతులయొక్క (దక్షిణాక్షి, వామాక్షి] కలయిక స్వప్నమనఁబడును ఇంక హృదయాకాశమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ సంభూయ స్తిష్ఠతస్తౌ హి సంస్థానే హృదయే నుపిః.
అన్యోన్యరక్తౌ రక్తేన యన్నమేతదయోః. 12

తా॥ హృదయమందుఁ గల రంధ్రము స్థానమనఁబడును. ఇచ్చోటఁ గూడి స్థితియుండును కనుక అన్నము నిష్టపడని రక్తపిండము (-ముద్ద) లోనికలదో యది యీ దంపతులకు నన్నము.

శ్లో॥ హృదయాద్దశనాడీనాం పుంజం ప్రోక్తం విదుః,
స్వప్నజాగరణప్రాప్త్యై మార్గో నాడ్యూర్ధ్వగామినీ. 13

తా॥ హృదయమందున్న సూక్ష్మనాడుల మొత్తము వీరికిఁ గట్టుకొనుబట్టి స్వప్నమునుండి మరల జాగ్రదవస్థకు వచ్చుమార్గము మీఁదికిఁ బ్రసరించిన నాడి.

శ్లో॥ యస్మాద్రసస్సరసః కేశసహస్రాంశేన సన్మితః,
నాడీష్వస్తి స్వప్నదృశ్యం యాతి సూక్ష్మతరః స్మృతః. 14

తా॥ తలవెండ్రుకలోని సహస్రాంశముతో సమానమైన నాడులతో నన్నరసము స్వప్నదృశ్యమును బొందుచున్నది. కనుక మిగుల సూక్ష్మమని చెప్పఁబడెను.

శ్లో॥ స్వప్నావస్థా సమాప్తాథ తస్యప్రోచీతివాక్యతః,

సుషుప్తిరుచ్యతే తత్రయుక్తా సర్వాదిగాత్మతా. 15

తా॥ ఇంతటితో స్వప్నావస్థ సమాప్తము ఇఁక తస్యప్రాచీయిత్యాదిగా శ్రుతిలో సుషుప్త్యవస్థ చెప్పఁబడుచున్నది. (ప్రాచీ-తూర్పు అనిరి కాని) దానికి సర్వాదిగ్రూపము చెప్పుట యుక్తము.

శ్లో॥ స్వాశ్రయైః కరణైర్విష్ణోర్గ్రస్తాధ్యాత్మాధిదైవతః,
సుషుప్తావేక ఏవాస్తే ప్రజ్ఞానఘనవిగ్రహః. 16

తా॥ తనకాధారమైనయింద్రియములుకల్గదె మూఁతపడిన యాత్మాధిదైవతము కలిగి [ఆత్మ) యొక్కటి సుషుప్తియందుఁ బేరుకొనిన ప్రజ్ఞానమే శరీరము కలదియై యున్నది.

శ్లో॥ ఇంధ తైజస సౌషుప్తైః విరాట్సూత్రేశ్వరా అపి,
సంలక్షితా అథైతేషాం తత్వమాత్మోపదిశ్యతే. 17

తా॥ ఇంధము, తైజసము, సౌషుప్తము, వీటితో విరాట్టు, సూత్రాత్మ, ఈశ్వరుఁడు చూపఁబడిరి. ఇఁక వీరి తత్వమగు నాత్మ యుపదేశింపఁబడును.

శ్లో॥ విరాడింధాదిభిర్భేదైరభిన్నో యోఽవభాసతే,
సఏవ నేతినేత్యాత్మా నకార్యం నాపికారణమ్. 18

తా॥ విరాట్టని, యింధమని ఈమొదలగు భేదములేవియునులేక నేది భాసించుచున్నదో, యది "నేతి నేతి" వాక్యములతోఁ జెప్పఁబడినదాత్మ. అది కారణముగాదు. కార్యమును గాదు, [సఏష నేతినేత్యాఽఽత్మా గృహ్యోనహిగృహ్యతేఽశీర్యో నహిశీర్యతేఽసంగో నహిసజ్యతేఽస్మితోనవ్యథతే నరిత్య భయంవై జనక ప్రాప్తోఽసీతి సహోవాచయాజ్ఞవల్క్యః" అను శ్రుతియందుఁ గలదు. నేతినేతి—అదికాదు; అదికాదు అని చెప్పి యా మిగిలినదే యాత్మయనినారు.

శ్లో॥ తేనైవ జ్ఞాత్మనాఽశేషంధ్వాంతజం తత్తథా జగత్,
జగ్ధ్వా నేత్యాత్మనా విద్వాన్పూర్ణదృష్ట్యాఽవ శిష్యతే, 19

తా॥ జ్ఞానరూపమైన యా యాత్మతో నజ్ఞానమువలన నాయా విధముగాఁ బుట్టిన జగత్తునంతటిని మ్రింగి విద్వాంసుఁడు నేతినేత్యాదిఁ బూర్ణదృష్టితో మిగులును.

శ్లో॥ గంతవ్యముపదిష్టం తే ప్రాప్తశ్చాభయమిత్యపి,
ఉపదేష్టుః శ్రుతిః ప్రాహ ప్రాప్తిః ప్రత్యక్షతో వదేత్. 20

తా॥ ఈ విధముగాఁ బొందవలసినదాని నుపదేశించు ఋషి యభయ మును బొందితివి అని పలికెను. కనుక జ్ఞానముండువలనఁ గలిగినవల యును. లేకుండినఁ బొందగలరని యుండును.

* శ్లో॥ జ్ఞానేన సదృశీం న్యాయమపశ్యన్ గురుదక్షిణాం,
అభయం త్వేతి వచసా దక్షిణాం మానినం దదౌ. 21

తా॥ జ్ఞానముతో సాటియైన యింకొక గురుదక్షిణను చూచక "అభయం త్వాగచ్ఛతాత్" యిత్యాది వాక్యములతో భయములేకుండుటను బొందితివి అని యాశీర్వాదరూపమైన దక్షిణ నిచ్చెను.

* జనకునకు యాజ్ఞవల్క్యుఁడు బ్రహ్మమును బోధింపగా, నా రాజ పరిపూర్ణమైన జ్ఞానముతోఁ గూడిన నమస్కారమును గురుదక్షిణగ ఋషికి నొసంగెను. అని దీని కాధార మీ దిగువ శ్రుతియె.

"స హోవాచ జనకో వైదేహోఽభయం త్వా గచ్ఛతాద్యాజ్ఞవల్క్య యో నో భగవాన భయం వేదయసే నమస్తేఽస్త్విమే విదేహా అయమహ మస్మి"—ఇది మూలము.

జ్ఞానప్రదమైన నమస్కారమునకు మించిన దక్షిణ వేఱొకటి లేదు. శ్రీరాముఁడు విశ్వామిత్రున కేమిచ్చెను? అర్జునుఁడు కృష్ణున కే యొసంగెను? నమస్కారమేగదా! హృదయశుద్ధితోఁ గావించిన న స్కారము సమస్త మానవలోకమును, దేవుని స్వాధీనపరుపఁ గలద పెద్దల యాశయము. నమస్కారమునందు త్తమపద్ధతిని 22—వ శ్లోకః శాసించుచున్నది.

—అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ ఉత్తమా దక్షిణైషాహి మధ్యమా తు నమస్క్రియా,
స్వభూమివపుషోర్దానం విత్తశాఠ్య వివృత్తయే.

తా॥ ఈ యాశీర్వచన రూపమైన దక్షిణ యుత్తమము. నమస్కా రూప దక్షిణ మధ్యమము, తన భూమిని, [illegible] చేయ
[illegible]

శ్లో॥ [illegible]
[illegible] ॥ 2

తా॥ మూడవ ప్రశ్నమునకు స్వప్న [illegible]
(నిద్ర) నెఱుగుదుము, విస్తారము చెప్పఁబడెను. [illegible] నను బరిలోకమునకు, ముక్తికిని దృష్టాంతముగా నవి. స్వప్నములనఁ బర లోక భోగాదిక మున్నట్లు సుషుప్తివలన ముక్తియుండాత్మానంద [illegible] మును ఋజువగుచున్నవని తా॥)

శ్లో॥ దేహాదివ్యతిరిక్తత్వ స్వప్రభత్వ మసంగతా,
స్వప్న ప్రసంగత స్త్వేతత్రయం మంత్రిః ప్రపంచ్యతే. 2

తా॥ ఆత్మ దేహాదులకు వ్యతిరిక్తమని, స్వయంప్రకాశమని, దేహ సంబంధము లేనిదని యీ మూడు విషయములు స్వప్నప్రసంగములో మంత్రము విస్తరించి చెప్పుచున్నది.

శ్లో॥ అద్వైతత్వం దృష్ట్యలోపఆనంద [illegible]
ఇదంత్రయం సుషుప్తస్య ప్రసంగేనోప [illegible] తే. 2

తా॥ రెండవ వస్తువు లేదని, దృష్టినిలచియున్నదని, ఆనందరూపమని, యీ మూడు విషయములు సుషుప్తి ప్రసంగమునందు [illegible] చున్నవి.

శ్లో॥ వరదానేన సంవాద మిచ్ఛంతం తమశంకయా,
అదాద్రాజేష్టమప్రాక్షీ ప్రత్యగ్జ్యోతిర్బుభుత్సయా.

తా॥ సంవాదమును వరదానమువలనఁ గోరుచున్న (సందర్భము వచ్చినట్లు) ప్రశ్నించుము. నేను సమాధానము చెప్పుదునని [illegible] వానిని శంకలేకుండఁ దెలుతనే ప్రత్యగాత్మను [illegible] రాజు తన యిష్టము నడిగెను.

శ్లో॥ దేహేంద్రియాది సంఘాతః పురుషాస్య [illegible]
ఉపదేశనగత్యాది [illegible]

తా॥ పురుషుఁడనంబడువాఁడు దేహము, [illegible]
మొత్తమా? (కాదని తా॥) [illegible]
[illegible]

శ్లో॥ కిం సంఘాతగతం జ్యోతిః కిం వా సంఘాతి రేకితత్,
అతిరిక్తత్వమాదత్తే ఆదిత్యాదేరుదాహృతేః. 2

తా॥ దేహేంద్రియసముదాయముతోఁ గలసియున్నదా? జ్యోతియ సంఘమునకు వేఱుగానున్నదా? సూర్యుఁడు మొదలైన [ముందు శ్లో ములోఁ జూపిన) దృష్టాంతములవలన జ్యోతి దేహాదులకు వేఱుగ యున్నట్లు తోఁచును,

శ్లో॥ రవిసోమాగ్నిశబ్దాది జ్యోతీంష్యుక్తాని జాగరే,
నిదర్శనతయా జ్యోతిస్తైః స్వప్నేఽప్యనుమీయతామ్. 2

తా॥ సూర్యుఁడు, చంద్రుఁడు, అగ్ని, శబ్దము. మొదలగు జ్యోతి స్సులు జాగ్రదవస్థయం దున్నట్లు చెప్పఁబడినవి. ఆ నిదర్శనమువ స్వప్నమందుఁ గూడనవి యున్నట్లూహింపవలెను. (రవ్యాదు లిం యాధిదేవతలు)

శ్లో॥ స్వాప్నదేహవ్యవహృతిర్భిన్నజ్యోతిఃపురస్సరా,
వ్యవహారత్వతో జాగ్రద్వ్యవహారోయథా తథా.

తా॥ స్వప్నమందున్న దేహ వ్యవహారము స్థూలదేహాదులకువ వేఱయిన జ్యోతిస్సుయుండినందుననే జరుగుచున్నది. ఎట్లనిన—జా ద్వ్యవహారమెట్టిదో స్వప్న వ్యవహారమును నట్టిదే కనుక అదియు వ హారమే, ఇదియు వ్యవహారమే.

శ్లో॥ సుప్తోచపునరుత్థాన వ్యవహారస్య కారణం,
అస్తి జ్యోతిరితి జ్ఞాత్వావ్యవహారం సపృష్టవాన్.

తా॥ సుషుప్తియందుగూడ మరల లేచు వ్యవహారమునకుఁ గా ముగా జ్యోతియుండవలయును. [లేకుండిన పునరుత్థానమేల కలిగె అని తెలిసికొని వ్యవహారము నతఁ డడిగెను.

శ్లో॥ స్వప్రకాశస్వరూపత్వాద్వ్యవహారో హ్యతిస్ఫుటః,
తథాప్యవిద్యయాచ్ఛన్నః సోఽస్పష్ట ఇవవర్తతే.

తా॥ వ్యవహారము స్వప్రకాశరూపమగుటవలన నతిస్పష్టమై న్నది. అయినను యజ్ఞానముచేఁ గప్పఁబడి యా వ్యవహారము ముగా లేనట్లున్నయది.

శ్లో॥ ఏతాదృశ్యా అవిద్యాయా విచారేణ నివృత్తయే,
ఆత్మైవజ్యోతిరస్యేతి ప్రాహ స్వప్నావభాసకమ్.

తా॥ విచారణమునవలన (—వివేకము) నిట్టి యవిద్య ... యితని యాత్మయే జ్యోతియని, యది స్వప్నమును ప్రకాశింపఁజే చున్నదని చెప్పుచున్నాఁడు. ("ఆత్మైవాస్య జ్యోతిర్భవతీత్యా నైవాయం జ్యోతిషా స్తేపల్యయతే కర్మకురుతేవిపశ్యేతి" ఇత్యాదిశ్రు

శ్లో॥ భాస్యం స్వప్న సుషుప్త్యాది యస్మిన్భానం ప్రకల్పితం,
తద్భానం తత్స్వరూపత్వా దాత్మశబ్దేన భణ్యతే.

తా॥ స్వప్నమునున్ను, సుషుప్తియు మొదలగునవి యొకదానిని ... భానము దేనియందుఁ గల్పింపఁబ దాని భానమే దాని స్వరూపము కనుక నాత్మయని (ఆభానమే) చె బడుచున్నయది.

శ్లో॥ ఆత్మావిద్యాంతదుత్థం వా పరాగ్బీరవగాహతే,
ప్రత్యగ్బుధ్యావగాహ్యోఽత ఆత్మాఽహం భామి కేవలః

తా॥ ఆత్మజ్ఞానమునుగాని, యజ్ఞానమువలనఁ గలిగిన దానిని (అనఁగాఁ జగత్తును) పరాగ్బుద్ధి [బహిర్బుద్ధి] తెలిసికొనుచున్నది. ప్రవేశించుచున్నవి. ఆత్మ ప్రత్యగ్బుద్ధితోఁ (అంతర్బుద్ధితో) ... దగియున్నది. కనుక నాత్మయగు నేను కేవలుఁడనై భాసించుచున్నా

శ్లో॥ ఆత్మైవేత్యేవ కారేణ స్వప్నదృశ్యేష్వ నాత్మసు,
జ్యోతిష్ట్వశంకా వ్యావృత్తా వాసనామయవస్తుషు.

తా॥ "ఆత్మైవాస్యజ్యోతిః" అను శ్రుతియందు "ఏవ" పదమువలన నాత్మ తప్ప నింకొకటి లేదనుటవలన స్వప్నములోఁ బడినవన్నియు ననాత్మలు. అవి జ్యోతిస్సులేమోయను సంశయ లేదు. ఏమనఁగా స్వప్నదృశ్యములన్నియు వాసనామాత్రములే (ఇంకొక విధముగాఁ దాత్పర్యము.) ఆత్మకు భిన్నముగా నున్న స దృశ్యములు వాసనామాత్రము లగుటచేత నవి జ్యోతిస్సులేమోయను సంశయముండఁబోదు. జ్యోతిస్సులుకావని తా॥)

శ్లో॥ అస్త్యేతి వాసనారూపో దృశ్యో దేహాదిబుద్ధి...,

భాస్యభాసకసంబంధః షష్ఠ్యర్థో వాసనాత్మనోః. 3

తా॥ శ్రుతియందు "అస్య (-దీనియొక్క-) యనుదాని యర్థము వాసనారూపమైన దృశ్యదేహాదికమని చెప్పఁబడుచున్నది. భాస్యము వాసనారూపమగు దేహాదికము. భాసకము (-భాసింపఁజేయునది యాత్మ. ఇట్లు వాసనకు, నాత్మకునుగల భాస్యభాసక సంబంధము షష్ఠీ విభక్తితోఁ జెప్పఁబడెను.

శ్లో॥ జ్యోతిష్ట్వం భాసకత్వం స్యాచ్చిదాభాస ముఖేనతత్,
ఉపపన్నమసంగస్య భాన్వాదివదనుగ్రహాత్, 3

తా॥ భాసింపఁజేయుటవలననే యది జ్యోతిస్సనఁబడును. సూర్యాది లందుకే జ్యోతిస్సులనఁబడెను. సూర్యాదులవలె నసంగమయ్యును చిదాభాసుని యనుగ్రహించినందున, నా చిదాసభాసకమగుచున్న గావున నాత్మకు భాసకత్వము యుక్తమగును.

శ్లో॥ భాన్వాదయః ప్రభాద్వారా చక్షురాద్యనుగృహ్ణతే,
తథైవాత్మానుగృహ్ణీతే చిదాభాసేన శేముషీ.

తా॥ సూర్యుఁడు మొదలగువారు తమ కాంతిద్వారా చక్షురాదు ననుగ్రహించుచున్నారు. అట్లే యాత్మ చిదాభాసద్వారా బుద్ధిన గ్రహించుచున్నది.

శ్లో॥ అవిద్యాన్వయవద్బుద్ధేశ్చిదాభాసాన్వయ స్తథా,
అస్తితద్వ్యతిరేకేణ బుద్ధేః పరిణతిర్వృథా.

తా॥ బుద్ధి కవిద్యయొక్క సంబంధముండినటులఁ జిదాభాససంబం మునుగలదు. చిదాభాససంబంధించకున్నపుడు బుద్ధియొక్క మార్పు పనిచేయవు.

శ్లో॥ చిదాభాసవిహీనస్య చిత్తస్య పరిణామతః,
నకించిద్భాసతే వస్తు సాభాసా ధీస్తత స్తదా

తా॥ [చిత్తమనినను, ధీయనినను పదార్థమొక్కటియే యని తా చిదాభాసలేనట్టి చిత్తపరిణామ మేవస్తువును భాసింపనీయదు. క వస్తుభానకాలమందు [బుద్ధి చిదాభాసతోఁగూడియేయున్నది.

శ్లో॥ సాభాస పరిణామేన దుఃఖ్యస్మీత్యపి ధీర్భవేత్,

తథా సాభాసమజ్ఞానం న వేద్మీత్యనుభూయతే. 42

తా॥ చిదాభాసతోఁగూడిన పరిణామము (—మార్పు) చేత నేను దుఃఖముకలవాఁడననుచున్నాననను బుద్ధి కలిగెను. అట్లే చిదాభాసతోఁ గూడిన యజ్ఞానము "నేనెఱుంగ" నని యనుభవింపఁబడుచున్నది.

శ్లో॥ అన్యథాత్మని కౌటస్థ్యా ద్బుద్ధా చైతన్యవర్జనాత్,
సర్వోఽపివ్యవహారస్స్యా దంధకారప్రవృత్తివత్. 43

తా॥ అట్లు కాకుండిన నాత్మనిర్వికారము గలదగుటచేతను, బుద్ధి యచేతన మగుటచేతను, వ్యవహారములన్నియుఁ జీఁకటిలోఁ బ్రవర్తించి నట్లు కావలసివచ్చును.

శ్లో॥ చిదాభాసానుగ్రహోఽత్ర జ్యోతిష్ట్వం భానువన్మతం,
నతురవ్యాదివచ్చక్షుర్గ్రాహ్యా భాస్వరరూపతా. 44

తా॥ చిదాభాసానుగ్రహమనిన జ్యోతిరూపమేకిరణముల కుండిన విధమున నభిప్రేతము. అంతియకాని, సూర్యాదులకువలె చక్షుర్గ్రాహ్యాభాస్వరరూపములేదు. (కిరణమనఁగాఁ గాంతి, కాంతి నిచ్చు సూర్యాదివ్యక్తులు కంటికిఁ గనఁబడిన భాస్వర (—ప్రకాశ) రూపము లైనట్లు, కాంతి, కంటికిఁ గనంబడు రూపముకలదికాదు. (భాస్వరము—ఇతరవస్తు ప్రకాశకము.)

శ్లో॥ ఆదిత్యాదిరనాత్మాస్య సిధ్యత్యక్షాదిమానతః,
మాత్రాదిసిద్ధిదస్యాస్య స్వతస్సిద్ధేర్న మేయతా. 45

తా॥ అనాత్మలగు సూర్యాదులు యింద్రియాది ప్రమాణముల వలన నాత్మకు సిద్ధించును. (గోచరించునని తా॥) ప్రమాతృమేయమాన వ్యవహారమును గలుగఁ జేయునీ యాత్మతనంతఁ దానే సిద్ధించినందున (గోచరించినందున) మేయము కాదు. (ప్రమాణమువలనఁ గోచరించినదియే మేయము. తనంత గోచరించినది మేయమనఁబడదు. దీప భిన్నవస్తువులు (ఇతరవస్తువులు) దీపముచేత వెదకిన దెలియఁబడును, దీపమునుమాత్రము వెదుక పనిలేదు. తనంతఁదానే కనఁబడునని తా॥)

శ్లో॥ నాప్రమేయత్వమాత్రేణ శశశృంగాదితుల్యతా,
అనన్యానుభవేనాస్య విశదం స్ఫురణం యతః. 46

తా॥ అప్రమేయమనినంత మాత్రముచేతఁ జెవులపిల్లి కొమ్మువంటిది కాదు. (శూన్యము కాదని తా॥) మఱియొకరనుభవింప నున్నందున ననఁగాఁ దానే యనుభవించుటచేత దాని స్ఫురణము స్పష్టము. కనుక,—

శ్లో॥ స్యాత్స్వప్నవ్యవహారో౽యమాత్మనా జ్యోతిషా దృశా,
దేహాదివ్యతిరిక్తత్వమేవం సిద్ధం చిదాత్మనః. 47

తా॥ జ్యోతిరూపము దృష్టిరూపమైన యాత్మచేత నీ స్వప్నవ్యవహారము కలుగుచున్నది. దీనివలనఁ జిదాత్మ, దేహాదులకు భిన్నమని తెలియవచ్చును.

శ్లో॥ ఆత్మైవాస్యేతి దేహాదేః స్వరూపత్వేన చిచ్ఛ్రుతా,
చితో దేహాదిభేదో౽పి భాన్వాదివదుదీరితః. 48

తా॥ అస్య ఆత్మైవ (—దీనికాత్మయే(యను వాక్యమువలనఁ దేహాదుల స్వరూపము చిత్తేయని శ్రుతిచెప్పును. దేహాదులకుఁ జిత్తు భిన్నమని చెప్పుట [ఇంద్రియములకు) సూర్యాదులు భిన్నులని చెప్పుట వంటిదని చెప్పెను.

శ్లో॥ పూర్వోత్తరవిరుద్ధార్థం మత్వా పప్రచ్ఛ భూపతిః,
బహవో౽ర్థాస్సమీక్ష్యంతే ఆత్మాత్ర కతమో వద, 49

తా॥ పూర్వోత్తర విరుద్ధమైన దీవిషయమని తలంచి 'యనేకవస్తువులు నాకుఁగనఁబడుచున్నవి. ఇందాత్మయేదియో చెప్పుము.

శ్లో॥ పిండస్తావదిహైకో౽ర్థో ద్వితీయో లింగసంజ్ఞకః,
చిద్బింబతావధిశ్చాన్యః చతుర్థో నేతినేతియః, 50

తా॥ స్థూలశరీరమొకటి; సూక్ష్మశరీరమనియెడు లింగదేహమొకటి బింబమైన చిత్తుమూఁడవది. నేతినేతి వాక్యమునకర్థమైనది నాలుగవది

శ్లో॥ దేహాదిభేదమాశ్రిత్య యో౽యమిత్యుత్తరం జగౌ,
అధిష్ఠానారోప్యభావ ఆత్మా౽స్యేతివివక్షితః. 51

తా॥ (సమాధానము చెప్పుచున్నాడు) నీకు గనఁబడిన నాలుగు విధములైన దేహ, లింగ, చిద్బింబ, నేతి, యర్థములకు నాధారమై దేదియో, దేనియందీ నాలుగు నారోపింపఁబడినవో యదియాత్మ. ఇయాధారాధేయ భావము "అస్య ఆత్మా" యను శ్రుతికర్థము. (అస్య

దనికాధారము. ఆత్మయగునని) ఉత్తరము శ్రుతిచెప్పుచున్నది.

శ్లో॥ విచారదృష్ట్యాధిష్ఠానమేవాస్త్యధ్యస్తవస్తునః,
తథాఽపి జాడ్యచైతన్యభేదోఽప్యస్తీహ లౌకికః. 52

తా॥ వివేకదృష్టితోఁ జూచినపుడధ్యస్తములైన దేహాదుల కధిష్ఠానమే యాత్మ అట్లయ్యును. లోకవ్యవహారము నందధిష్ఠానము చైతన్యము. యధ్యస్తము. జడమునని భేదముగలదు. (అనఁగా విచారదృష్టి యందు సర్వమును చైతన్యమే. జడములేదని తా॥)

శ్లో॥ ఏవం సత్యవిబోధఃస్యాద్భేదాభేదార్థ వాక్యయోః,
యోఽయమిత్యుత్తరే శబ్దద్వయమేవం వివిచ్యతామ్. 53

తా॥ (మరల నాక్షేపము) అట్లగుచో నొకవాక్యము భేదమును యింకొక వాక్యమభేదార్థమునుజెప్పిన బోధకలుగదు, అట్లే, ముందు జెప్పఁబోవు "యోఽయం" (-ఏయది) అనెడు రెండు పదములను వేర పఱచవలయును. (ముందు సమాధానము.)

శ్లో॥ యఃపృష్టః స్వపరాగ్వృత్తిప్రమామేయాతి లంఘితః,
ప్రత్యఙ్ముఖేన మానేన త్వయమిత్యుపదిశ్యతే. 5

తా॥ ఏది నీచేత నడుగఁబడెనో నది స్వవృత్తితోఁ బ్రమాణత్వము పరాగ్వృత్తితో మేయత్వమును నతిక్రమించినదై, యంతర్ముఖమై ప్రమాణముతో నిదియని యుపదేశింపఁబడుచున్నది. (ప్రమాణరూపవే ఆత్మయని తా॥)

శ్లో॥ పరాంచీతి చ మంత్రోక్తిః సాక్షాదాత్మేతి చ శ్రుతిః,
పరాఙ్మాత్ర ప్రమేయత్వమాత్మనో విన్యవారయత్. 5

తా॥ "పరాంచి" యను మంత్రవచనమున్ను "సాక్షాదాత్మా" యను శ్రుతియు (ఈ రెండును) పరాఙ్మాత్రమైన ప్రమేయత్వము నాత్మ ను వారించెను.

శ్లో॥ కుంభాకారేణకుంభార్థో యథా ప్రత్యక్ష ఈక్ష్యతే,
ధ్యాకారేణ తథా ప్రత్యగాత్మాకారేణ గృహ్యతే. 5

తా॥ కుంభశబ్దముయొక్క యర్థము కుండరూపముగా నెట్లు ప్రత్యక్షముగా జూడఁబడుచున్నదియో, యట్లు ప్రత్యక్కు యాత్మాకారవ

గా గ్రహింపఁబడుచున్నది.

శ్లో॥ అయమిత్యభిధా యోగ్యో లోకే దేహోఽపి శీక్ష్యతే,
విజ్ఞానమయ ఇత్యుక్త్యా స్థూలదేహో నివర్త్యతే. 57

తా॥ ఇదియని ముఖ్యవృత్తి కిందగి లోకమందు దేహముకూడఁ జూడఁ బడుచున్నది. కాని, విజ్ఞానమయమనుమాటచేత స్థూలదేహము అచేతనము కనుక ఇది కాదని చెప్పఁబడెను,

శ్లో॥ విజ్ఞాయతేఽనేన సర్వమితి విజ్ఞానశబ్దతః,
ధీ రుక్తా తన్మయత్వం తు తత్ప్రాచుర్యం వివక్షితమ్. 58

తా॥ దీనిచేత సర్వము తెలియఁబడుచున్నదను యర్థముకల విజ్ఞానశబ్దమువలన బుద్ధి చెప్పఁబడెను. విజ్ఞానము—బుద్ధి, విజ్ఞానమయశబ్దములోని మయప్రత్యయముయొక్క యర్థము ప్రాచుర్యము.

శ్లో॥ ఆచఖ్యుర్మయటం కేచిద్వికారార్థేన తచ్ఛ్రుతం,
అనిర్మోక్షో వికారార్థే ప్రాయోఽర్థస్తూపపద్యతే. 59

తా॥ మయప్రత్యయమునకుఁ గొందఱు వికారార్థమును చెప్పిరి. వ్యాకరణమునందాయర్థము చెప్పియున్నది. కాని, వికారార్థముచెప్పిన మోక్షముకలుగదు. కనుక మయకు ప్రాయోర్థము యుక్తమగును.

శ్లో॥ బుద్ధివిజ్ఞాన సంపృక్తశ్చంద్రసంసక్తరాహువత్,
ప్రతీయతే తతః ప్రత్యగ్విజ్ఞానమయ ఉచ్యతే. 60

తా॥ చంద్రునితోఁగూడిన రాహువువలెను బుద్ధి సంబంధమైన విజ్ఞానముతోఁగూడినదై ప్రత్యక్కు తెలియఁబడుచున్నది. కనుక ప్రత్యక్కు విజ్ఞానమయమని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ద్రష్టృత్వాద్యభిసంబంధః కారకస్యాఽపి సర్వదా,
ధీ విజ్ఞానకృతోఽతోఽపి విజ్ఞానమయ ఉచ్యతే. 61

తా॥ ద్రష్టృత్వము, దృశ్యత్వము వీటితో సంబంధము సాధనమునకుఁ గూడ నెల్లప్పుడు ధీవిజ్ఞానమువలనఁగలిగినదియె. అందువలన విజ్ఞానమయమనఁబడుచున్నది.

శ్లో॥ సర్వార్థకరణం బుద్ధిద్వారమాత్రం తతోఽపరం,
ధీర్విజ్ఞానమయ స్తస్మాచ్చిదాభాసైక వర్త్మనా. 62

తా॥ అన్ని విషయములను దెలిసికొనుట ... ము
మమాత్రమే. దానికి వేఱుగా బుద్ధియున్నది. కనుక ...
మున చూచినప్పుడు యీ బుద్ధి విజ్ఞానమయమనుగా ...
యాచుటకు సాధనము బుద్ధియొక్క ద్వారమని, ...
కనుక చిదాభాసతో గూడిన యీ బుద్ధి విజ్ఞానమయమని ...

శ్లో॥ ప్రాణాబుద్ధ్యవినాభూతా ఇతి ప్రాణమనోమయౌ,
ప్రాణాత్మవాదస్సంప్రాప్తః ప్రాణస్యేతి నిరూప్యతే.

తా॥ ప్రాణములు బుద్ధితో వేరుగానుండవు గనుక ... ప్రాణ
యమైనదని ప్రాణాత్మవాదము వచ్చినది, ఆ వాదము "ప్రాణ ..." యను
శ్రుతివలన, నివారింపఁబడుచున్నది. ("కతమ ఆత్మేతి యోఽయం ప్రాణే
హృద్యంతర్జ్యోతిః పురుషః." అనునది శ్రుతి.]

శ్లో॥ దశేంద్రియాణిమనసి పంచ చ ప్రాణ శబ్దితాః.
ప్రాణేషు యోఽర్థోఽనుగతః స ఆత్మేత్యవధార్యతామ్.

తా॥ పది యింద్రియములు, ప్రాణములైదు కలసిన ... ము ప్రా
మనఁబడును. ఆ ప్రాణములయందేవస్తువు యనుగతముగా నున్నదో
యది యాత్మయని నిశ్చయింపవలెను.

శ్లో॥ ధీరేవాత్మేత్యవాకర్తుం హృదీతి శ్రుతిరభ్యధాత్.
స్వార్థబుద్ధౌ య ఆభాతి స ఆత్మా బుద్ధిసాక్షికః.

తా॥ పైనయుదహరించిన శ్రుతియందు "హృది" యను ...
భక్తియున్నందున దానియర్థము 'బుద్ధిలోన'ని యగుటచేత బుద్ధిలో
యాత్మభాసించునో యది యాత్మయగును. ... బుద్ధ్యాత్మయని
శ్రుతి చెప్పినది. ఆ యాత్మబుద్ధియొక్క వ్యాపారమును ...

శ్లో॥ హృదీత్యాధారనిర్దేశాత్ ధీవృత్తిషు చాత్మతా,
ప్రసక్తా తన్నివృత్త్యర్థమంతరిత్యుపదిశ్యతే.

తా॥ హృదయమందని చోటుచెప్పనందున బుద్ధివృత్తులు ...
లాత్మయగుననుభావము ప్రసక్తించును. దానినివారించుటకు ...
(=లోపల) యని మఱియొకపదముతో వృత్తులయందు ... యాత్మ
యుపదేశింపఁబడుచున్నది.

శ్లో॥ పరాగర్థానుసారిణ్యో యతో ధీవృత్తయః ...

పరిత్యక్త్వావాచకేనాంతః శబ్దేన తానిపస్థితాః. 67

తా॥ బయలనున్న పదార్థముల ననుసరించినవి బుద్ధివృత్తులు కనుక నంతరాత్మను జెప్పునట్టి యంతశ్శబ్దముతో నివి నివారింపఁబడెను.

శ్లో॥ జాడ్యమాత్మనవిచ్ఛంతి కణభుజ్మతజీవినః,
తేషాం విప్రతిషేధార్థం జ్యోతిరిత్యభిధీయతే. 68

తా॥ ఆత్మకుఁ జడత్వము కలదని కణాద (తర్క) మతమువా రభిప్రాయపడిరి. వారి మతము తప్పని చెప్పుటకు శ్రుతియందు "జ్యోతి" శబ్దముంచఁబడెను. (జ్యోతిః—తేజస్సు.)

శ్లో॥ జడబుద్ధ్యాద్యుపాదానం తమస్తస్యావభాసకం,
సకృద్విభాతం చిన్మాత్రం జ్యోతిరాత్మేతి భణ్యతే. 69

తా॥ జడములగు బుద్ధ్యాదులకు నుపాదాన కారణము యజ్ఞానము. దానిని భాసింపఁజేయునది, చిత్తు. ఆ చిత్తు యాత్మ యనఁబడుచున్నది.

శ్లో॥ అచేతనోఽపి బుద్ధ్యాదిశ్చేతనావాని వేక్ష్యతే,
యస్యసన్నిధితస్తస్య చిజ్జ్యోతిష్ట్వమితి స్ఫుటమ్. 70

తా॥ దేనిసన్నిధిమాత్రము వలన నచేతనమైన బుద్ధ్యాదికము చేతనమువలెఁ గనఁబడుచున్నదియో, యా కారణముచేత నది చిత్తు, జ్యోతిస్సని స్పష్టమగుచున్నది.

శ్లో॥ ఆత్మచ్ఛాయం పయోఽశేషం యథా మారకతోమణిః,
పరీక్షణాయ ప్రక్షిప్తః కుర్యాదాత్మా తథైవహి. 71

తా॥ మరకతమాణిక్యము పరీక్షకొఱకు పాలలో నుంచఁబడఁగాఁ బాలను దనకాంతి కలదానింగా (పచ్చగా) నెట్లుజేయునో, యవ్విధమున నాత్మకూడను.

శ్లో॥ జ్యోతిరాత్మా చితిచ్ఛాయం ప్రథమం కురుతేతమః,
తమోయోగేన ధీస్తద్వద్ధీయోగాదింద్రియం తథా, 72

తా॥ చితియొక్క ఛాయ యనెడు తమస్సును జ్యోతిరూపమగు నాత్మ మొదట గలిగించును. ఆ తమస్సుతోఁ గలసినందున బుద్ధి; ఆ బుద్ధి కలసినందున నింద్రియము, నట్లగును.

శ్లో॥ అక్షయోగాత్తథా దేహ ఏవమేతచ్చిదాత్మవత్,

భాసంతే తేస్వతః పుంసా ప్రత్యగాత్మత్వ విభ్రమః. 7

తా॥ ఇంద్రియములయొక్క యోగముచేతఁ దేహములేయయ్యెను అవన్నియు నిట్లు చిదాత్మవలె భాసించుచున్నవి. ప్రత్యగాత్మ యనెడ భ్రాంతి పురుషునిచేత స్వయముగాఁ గలుగుచున్నది.

శ్లో॥ తమేవభాంతమాత్మాన మను భాత్యఖిలంజగత్,
ఇతిశ్రుత్యంతరే స్పష్టముక్తం జ్యోతిష్ట్వమాత్మనః. 7

తా॥ ఆభాసించుచున్న యాత్మననుసరించిసర్వజగత్తు భాసించుచున యింకొకశ్రుతియందుస్పష్టముగా నాత్మకు జ్యోతిరూపము చెప్పఁబడెను

శ్లో॥ ఆత్మేత్యేవం ప్రిబుద్ధేఽస్మిన్ జ్యోతిషి ధ్వాంతనాశతః,
సర్వస్యైవాత్మయాథాత్మ్యాదాత్మా పురుషఉచ్యతే. 7

తా॥ ఆత్మయని తెలియఁబడినదానియం దజ్ఞానము నశించినందున నంతయు నాత్మయగుటవలన నాత్మ పురుషుఁడనఁబడుచున్నది.

శ్లో॥ ఆత్మాజ్ఞానసముచ్ఛిత్తౌ తజ్జస్య నహివస్తునః,
ప్రత్యగ్రూపాత్పృథగ్రూపం సంభావ్యం కేనచిత్క్వచిత్. 7

తా॥ ఆత్మయొక్క యజ్ఞానము నశింపగనే యజ్ఞానమువలనఁ గలిగి వస్తువునకుఁ బ్రత్యగ్రూపముకంటె వేఱగురూపము, యెవనికిని, యెక్క డను గానరాదు.

శ్లో॥ పూర్ణత్వాత్పురుషస్సోఽయం జ్యోతిరాత్మేతి భణ్యతే,
పూర్ణస్యలోకసంచారః కథంస్యాదితి భణ్యతామ్. 7

తా॥ ఆ యీ పురుషుఁడు పూర్ణుఁడగుటవలనఁ జ్యోతిరాత్మయ చెప్పఁబడుచున్నది. అంతట నిండియున్నవానికి లోకములో సంచా మెట్లో చెప్పుము. ["సమానస్సన్ను భౌలోకావను సంచరంతి" య శ్రుతియందు సంచారమాత్మకుఁ జెప్పఁబడెను.)

శ్లో॥ యః పూర్ణస్సమానస్సన్ బుద్ధ్యాలోకా వుభావపి,
సంప్రాప్తప్రతిపత్తవ్యావను సంచరతి క్రమాత్. 7

తా॥ ఎవఁడు పూర్ణుఁడో వాఁడదివఱకుఁ దాను బొందిన లోకముని పొందఁదగిన లోకమును బుద్ధితో సమానుఁడగుచు వరుసగాఁ బొంది చున్నాఁడు.

శ్లో॥ కింపునః స్యాత్సమానత్వ మాత్మబుద్ధ్యో స్తదుచ్యతే,
వివేకానుపలంభేన తాదాత్మ్యం రజ్జుసర్పవత్. 79

తా॥ ఆత్మకును బుద్ధికిని సామ్యమేగియో యది చెప్పఁబడుచున్నది. వివేకము కలుగనందున రజ్జు సర్పములకువలెనే తాదాత్మ్యము చెప్పఁబడెను.

శ్లో॥ సమ ఏవ ధియాలోకా సంచరత్యేష నస్వతః,
అతస్సంసారిమిథ్యాత్వం ధ్యాయతీవేతినర్ణ్యతే. 80

తా॥ సమానుఁడయ్యే బుద్ధితో రెండు లోకములను సంచరించుచున్నాఁడు గాని, స్వయముగా (బుద్ధినివిడిచి) సంచరింపలేదు. (సంచరణమే సంసారము. సం—సృ—తిరుగుట.) కనుక సంసారము కలవాఁడను నది మిథ్య ఇట్లే. "ధ్యాయతీవ" యనుచోట,—

శ్లో॥ ధ్యాయంత్యాం ధ్యాయతీవాత్మా చలంత్యాంచల తీవచ,
బుద్ధిస్థే ధ్యానచలనే కల్ప్యేతే బుద్ధి సాక్షిణి. 81

తా॥ "ధ్యాయతీవ వేలాయతీవ సహిస్వప్నో భూత్వేమంలోకమతిక్రామతి మృత్యోర్యరూపిణి'' యను శ్రుతియందు బుద్ధి ధ్యానము చేయుచుండ నాత్మధ్యానించునట్లు, బుద్ధి చలించునపుఁడాత్మ చలించునట్లు బుద్ధి యందుఁగలధ్యాన చలనములు బుద్ధిసాక్షియందుఁ గల్పింపఁబడుచున్నవి.

శ్లో॥ ఆలోకేవ్యంజకే యద్వదభివ్యంగ్యో ఘటాకృతిః,
ఆరోప్యతే తథాబౌద్ధః సంసారోబుద్ధిసాక్షిణి. 82

తా॥ (ఘటాద్యాకారమును) కనఁబఱచు వెలుఁగులోఁ గనఁబడు ఘటాదుల యాకార మెట్లారోపింపఁ బడుచున్నదో, యట్లు బుద్ధియందున్న సంసారము బుద్ధిసాక్షియం దారోపింపఁ బడుచున్నది.

శ్లో॥ ధ్యానాదీనామవస్తుత్వే సహి స్వప్న ఇతిశ్రుతిః,
హేతుమాహా స ఆత్మాయం స్వప్నో భవతి ధీవశాత్. 83

తా॥ ధ్యానాదులు వాస్తవములు కావని "సహిస్వప్నః" యను శ్రుతి హేతువును చెప్పెను. అదియాత్మ. ఇది బుద్ధివశమునస్వప్నమగుచున్నది.

శ్లో॥ బుద్ధిజాగరణే యద్వ జ్జాగర్మీత్యభిమన్యతే,
బుద్ధిస్స్వప్నే తథా స్వప్నరూపత్వ మభిమన్యతే, 84

తా॥ బుద్ధి తెలివియందున్నపుడు తాను తెలివిగానున్నానని యభిమా
నించుకొనుచున్నది. బుద్ధినిద్రించునపుడుఁదాను స్వప్నరూపుఁడనని యభి
మానించుకొనుచున్నది.

శ్లో॥ జాగ్రిద్భోగమిమంలోకం స్వప్నేభూత్వాఽతివర్తతే,
వాసనారాశిసాక్షిత్వంస్వాప్నంభోగం తదాఽఽప్నుయాత్. 85

తా॥ స్వప్నరూపమునుబొంది జాగ్రదవస్థలోఁ భోగించిన యీలోక
మునతిక్రమించుచున్నది. వాసనలకు సాక్షిభావమగు స్వప్నభోగము
నపుడు పొందుచున్నది.

శ్లో॥ అవిద్యా కామకర్మాఖ్య మృత్యోర్యరూపాణ్యతీత్యసః,
జాగ్రద్దేహేంద్రియాదీని తిష్ఠంతి జ్యోతిరాత్మనా. 86

తా॥ అవిద్య, కామము, కర్మము, లనెడు మృత్యురూపముల నతి
క్రమించి యాత్మ జాగ్రద్రూపమయ్యెను. దేహేంద్రియాదులు జ్యో
తిరూపమున నున్నయవి, లేక నతిక్రమించి మేల్కొనియుండునని యైన
నర్థముచెప్పవచ్చును.

శ్లో॥ తస్మాత్స్వాభావికో నైవ క్రియాధ్యానాదిలక్షణః,
లోకద్వయానుసంచారః కిం తౌపాధిక ఇష్యతామ్. 87

తా॥ కనుక, క్రియాధ్యానాదిరూపమైన రెండులోకములయందలి సం
చారమాత్మకు స్వాభావికముగాదు. మఱియేమనగా నుపాధివలనఁగలిగి
నదని యెఱుంగవలెను.

శ్లో॥ జాగ్రిద్దేహాదికం మృత్యోః రూపం స్వప్నేఽతి వర్తతాం,
నజన్మాంతర మిత్యేవ మాశంక్యోక్తం సవా ఇతి. 88

తా॥ మృత్యురూపమైనజాగ్రిద్దేహాదికము స్వప్నమందు లేకుండుఁ గా
క! జన్మాంతర దేహాదిక మేలరాదని శంకించుకొని "సవాఅయం పురుషో
జాయమానః, శరీరమభిసంపద్యమానః, పాప్మభిఃసంసృజ్యతే సఉ
త్క్రామన్, మ్రియమాణః పాప్మనో విజహాతి." యిత్యాది శ్రుతి
చెప్పుచున్నది.

శ్లో॥ యుజ్యతే జాయమానస్సన్ దుఃఖై రాత్తై ర్మహిమ్నైః,
మృత్యోర్వియుజ్యతే భావి జన్మస్వప్నసమంతతః. 89

తా॥ [illegible] [illegible] [illegible] కా [illegible]. [illegible] [illegible] తో [illegible]. [illegible] జన్మము [illegible] యొక్క సమానమైనది.

శ్లో॥ జన్మ ప్రవాసతస్సత్వం కింతు దేహేన సంయుతిః,
ప్రాణసంధారణా జనేర్ధాతోః సతిసత్ప్రయుజ్యతే. 90

తా॥ జన్మమనఁగా నీవిషయమున లేనిది కలుగుటకాదు, మఱియే మున [illegible] గూడుట. జనిధాతువునకు (పూర్వమున్నది) బయలు పడుట యర్థము. సత్తై (ఉన్నది) యైనవస్తువునకే యీప్రాదుర్భావము ప్రయోగించును.

శ్లో॥ మృతిః ప్రాణవియోగః స్యాన్నతునాశస్సతోమతః,
మృఙ్ప్రాణత్యాగ ఇత్యుక్త్వా స్వయంనష్టః కథంత్యజేత్. 91

తా॥ మరణమనఁగాఁ బ్రాణములను విడుచుట యగును. ఉన్నదాని నాశము (మరణము) కాదు. 'మృ' ధాతువునకుఁ బ్రాణత్యాగము (వ్యాకరణమున) జెప్పఁబడెను కనుక, తాను నశించునపుఁడు త్యాగ మెట్లు సిద్ధించును?

శ్లో॥ ఇమం లోకం పరంచాయం జాగ్రత్స్వప్నప్రవాహవత్,
సదాభజతి తేనాస్య సిద్ధా దేహాదిభిన్నతా. 92

తా॥ ఈ లోకమును, పరలోకమునుగూడ జాగ్రత్స్వప్నముల ప్రవాహమును బోలినట్లు పొందుచున్నయది. దానిచేత నీయాత్మకు దేహములకంటె భేదము సిద్ధము. [దేహము వేఱు: ఆత్మ వేఱని తా॥]

శ్లో॥ లోకాయతాః పరం లోకం నేచ్ఛంత్యన్యే తు మన్వతే,
త్రీన్ లోకాన్స్వప్నసంయుక్తాంస్తతస్తస్యేతిసత్యసా. 93

తా॥ లోకాయతమతమువారు పరలోకమున్నదని యంగీకరింపరు, ఇతరమతస్థులు స్వప్నముతోఁ గూడినమూఁడులోకముల నంగీకరింతురు. కనుక "తస్యవా ఏతస్యపురుషస్యద్వే ఏవస్థానే భవత ఇదంచపరలోక స్థానంచ" ఇత్యాది శ్రుతి చెప్పును,

శ్లో॥ అభావాత్పరలోకస్య వారయత్యేవకారతః,
సంస్పృత్త్వేన తృతీయత్వం స్వప్నలోకస్యవార్యతే. 94

తా॥ (ఇహ, పరలోకములు రెండేకాక) మఱియొక లోకములేదని శ్రుతిలోని 'ఏవ' యను పదమువలన వారించుచున్నారు. స్వప్నము, యిహపరలోకములసంధియగుటచేత నది మూఁడవలోకముగాఁ బరిగణింపఁబడదు.

శ్లో॥ భోగభావా త్తృతీయత్వం ఉచ్యతే చే త్తథోచ్యతాం,
వస్తుతో న తృతీయత్వం ధర్మాధర్మప్రసంగతః 95

తా॥ స్వప్నమందుఁగూడభోగముండుటవలన మూఁడవదని చెప్పినచెప్పవచ్చును. కాని, వాస్తవముగా మూడవదికాదు, అదియొక లోకమైనచోఁ ధర్మము యధర్మము, దానియందుండవలసివచ్చును. (అట్లులేవు.)

శ్లో॥ దేశయోరుభయోస్సంధిర్న హి దేశాంతరం యథా,
లోకయోరుభయోః సంధి తథా లోకాంతరం నహి. 96

తా॥ రెండుదేశముల సంధి యొక దేశమెట్లుకానేరదో, యట్లురెండు లోకములసంధిగూడ నింకొక లోకము కానేరదు.

శ్లో॥ ఇమం లోకమివ స్వప్నే పరలోకం చపశ్యతి,
అతః ప్రత్యక్షతోఽస్తిత్వం పరలోకస్య గమ్యతామ్, 97

తా॥ స్వప్నమందీలోకమును జూచినట్లు పరలోకమునుఁగూడఁజూచుచున్నాఁడు. కనుక ప్రత్యక్షముగా నే పరలోకమున్నదని యంగీకరింపవలెను. (ఊహింప నవసరములేదు.]

శ్లో॥ అతీతజన్మవృత్తాంతం బాల్యే ప్రాయేణ పశ్యతి,
ఐహికంయావనేఽంతేతు తపస్వీభావివీక్ష్యతే. 98

తా॥ బాల్యమందుఁ దఱచుగాఁ గత జన్మవృత్తాంతమునుజూచును. యౌవనమున నైహికవృత్తాంతమును, యంతమందుఁ దపముచేయువాఁడై రాఁబోవు జన్మమును చూచును.

శ్లో॥ ఆక్రమ్య యాదృగ్దేహాది భావిజన్మనివీక్ష్యతే,
స్వప్నేఽపి తాదృగాక్రమ్య సుఖదుఃఖాని పశ్యతి. 99

తా॥ ఎట్టి దేహముల నాక్రమించి రాఁబోవు జన్మమందుఁజూచునో స్వప్నమందును నట్టు లాక్రమించి సుఖదుఃఖములఁ జూచును.

శ్లో॥ బహుజన్మసు సంచారా ద్దేహాదివ్యతిరిక్తతాం,

నిగూహ్యాథ స్వప్రభత్వం స యత్రేతి నిరూప్యతే. 100

తా॥ అనేకజన్మములందు సంపాదింపఁబడిన దేహమునకే స్వమాత్మయనుటను నిరూపించి; ఇఁక "సయత్రప్రస్వపిత్యస్య లోకస్య సర్వావతో మాత్రామాదాయ స్వయం విహత్య స్వయం నిర్మాయ" యిత్యాది శ్రుతి స్వప్రకాశత్వమును నిరూపించుచున్నది.

శ్లో॥ సయదా వాసనామస్య జాగ్రల్లోకస్య సర్వశః.
ఆదాయ శేతే విజ్ఞేయాతస్య స్వప్రభతా తదా. 101

తా॥ ఆయాత్మ జాగ్రల్లోకముయొక్క వాసనసంతతిని దీసికొని యెప్పుడు నిద్రించుచున్నదో, యపుడు దానికి స్వప్రభత్వ మున్నట్లు తెలియవలెను.

శ్లో॥ సయత్రప్రస్వపిత్యత్ర స్వయం జ్యోతిః పుమానితి,
యోఽజామస్యేత్యాదినా తు స్వాపశబ్దార్థ ఉచ్యతే. 102

తా॥ "సయత్రప్రస్వపితీత్యాదిశ్రుతి, పురుషుఁడు స్వయంజ్యోతి యని 'యోఽమస్య" యను శ్రుతియందు స్వాపశబ్దముయొక్క యర్థము చెప్పఁబడును.

శ్లో॥ న సుషుప్తి రిహ స్వాపః కింతు స్వప్నో వివక్షితః.
సజాగ్రద్వాసనాజన్య ప్రపంచప్రతిభాసకః 103

తా॥ పైన వివరించిన శ్రుతియందుఁ ,,స్వపితి,, యనుస్వాపపదమున కర్థము సుషుప్తికాదు. స్వప్నమచ్చటఁ జెప్పఁదలఁచినది. ఆ స్వప్నము జాగ్రత్తులోని వాసనలవలనఁ గలిగిన ప్రపంచమును (అనఁగా స్వప్న ప్రపంచమును) భాసింపజేయునది.

శ్లో॥ జాగ్రల్లోకస్తు సర్వావాన శేషమవతీత్యతః,
అవితృత్వంచ సప్తాన్నబ్రాహ్మణే ప్రాక్ప్రపంచితమ్, 104

తా॥ శ్రుతియందు ,,సర్వావతః'' యనుమాట కర్థము జాగ్రల్లోకము. (అవతి—రక్షించు) సమస్తమును రక్షించునది కనుక. (సర్వ—అవ—సర్వావాన్) రక్షకత్వము దానికిసప్తాన్నబ్రాహ్మణములోనిదివఱకె విస్తరింపఁబడెను.

శ్లో॥ యద్వాఽధ్యాత్మాదిభేదోఽయం సర్వోఽత్రాస్తీతిసర్వవాక్,

తస్యసర్వావతోఽశేషవాసనా స్వప్నసృష్టికృత్. 105

తా॥ ఇంకొకవిధమున నధ్యాత్మాధిభూతాధిదైవాధిభేద మంతయు నిచటనుండుటచేత "సర్వావా" ననఁబడెను. ఆ సర్వావంతుని సకల వాసనయు స్వప్నమును, సృజించును. (అని కాని,)

శ్లో॥ ఆదాయవాసనాం, స్థూలేదేహేహిత్వాఽభి మంత్రృతాం,
సూక్ష్మేభిమానంనిర్మాయ పశ్యన్నేషోఽభిమన్యతే. 106

తా॥ స్థూలదేహమందలి వాసనదీసికొని స్థూలాభిమానమును విడిచి, సూక్ష్మదేహమందభిమానమును కలిగించుకొని (స్వప్నమును) చూచు నాత్మయభిమానించును.

శ్లో॥ హననంచవినిర్మాణం జీవేకర్మవశాదితి,
వివక్షుః స్వయమిత్యాహైవం కర్మానుసారత్యః. 107

తా॥ చెడఁగొట్టుట: నిర్మించుటయుఁ గర్మవశమున జీవునందుఁ గలుగుచున్నవని చెప్పఁదలఁచిఁ 'స్వయం' అని శ్రుతి పలికెను. కనుక నదృష్టము కర్మము ననుసరించునది.

శ్లో॥ స్వేనభాసేతిశబ్దాభ్యాం స్వకీయావాసనోచ్యతే,
స్వరూపభూతా చిత్స్వేన జ్యోతిషేతివివక్షితా. 108

తా॥ శ్రుతియందు "స్వేన-భాసా" యను రెండు పదములచేతను దన సంబంధమైన వాసన చెప్పఁబడెను. అనఁగా స్వరూపమైన చిత్తు తన జ్యోతిస్సుచేతనని యర్థము చెప్పవలెను,

శ్లో॥ ఇత్థంభావేతృతీయాస్యా ద్వాసనాజ్యోతిషో స్తతః,
భాస్యభాసకరూపేణ స్థితిః స్వప్న ఇతీర్యతే. 109

తా॥ 'ఇత్థంభూతలక్షణే' యను సూత్రముతోవచ్చిన తృతీయా విభక్తియది. కనుక వాసనాజ్యోతిస్సులు రెంటియొక్క భాస్యభాసక రూపముగానునికి స్వప్నమనఁబడు చున్నది. (భాసకము-భాసింపఁ జేయు నది జ్యోతి.)

శ్లో॥ అత్రాన్యజ్యోతిషోఽభావా త్స్వయం జ్యోతిః పుమాన్భవేత్,
నజ్యోతిష్ట్వం వాసనాయా భాస్యత్వేన పరీక్షయాత్. 110

తా॥ ఇచట నితరజ్యోతిస్సులేనందునఁ బురుషుఁడు స్వయంజ్యోతి

యగును. వాసనజ్యోతిస్సు కావేరదు, ఏమనఁ జేతనన— అది భాస్యమై నందున నశించును గనుక. (జ్యోతిస్సు నశించదు.)

శ్లో॥ ఆత్మబుద్ధి మనశ్చక్షురాలోక విషయైస్స్ఫుటే,
నజాగరేస్వయం జ్యోతిర్వివేక్తుంశక్యతేనృభిః. 111

తా॥ ఆత్మయు, బుద్ధి, మనస్సు, చక్షుస్సు. వెలుతురు, విషయములు (శబ్దాదులు. అవి కలవస్తువులు.) యను వీటితోఁ గూడిన జాగ్రదవస్థయందు స్వయంజ్యోతిని వేఱుపఱచి తెలిసికొనుటకు నరులకు శక్యముగాదు.

శ్లో॥ న సుషుప్తేఽపి తచ్ఛక్యం భాస్యామివ్యక్త్యభావతః,
స్వప్నే తు భాస్యమస్త్యేకం తతో జ్యోతిర్వివిచ్యతే. 112

తా॥ సుషుప్తియందును జ్యోతిస్సును వేరుపఱచుట శక్యముగాదు. ఏమన? నేను భాసించుచున్నానను వ్యక్తి (-తెలివి) లేనందున (సుషుప్తిలో శక్యముగాదు.) స్వప్నమునందగుచో నొక భాస్యమున్నది. దానినుండి జ్యోతి వేఱుపఱచనగును.

(1) శ్లో॥ స్వప్నే జాగరవద్ద్రష్టా మాతృమానాదయస్తతః,
దుర్వివేచత్వమాశంక్యం నతత్రేతి నిషిధ్యతే. 113

తా॥ (ఆక్షేపము) స్వప్నమందు, జాగ్రదవస్థయందుఁ ద్రష్టయు, ప్రమాతయు ప్రమాణములు కలవు. అందువలన (జ్యోతిస్సు) వేరుపరుప శక్యముగాదు గదా యను శంకను "నతత్రరథయోగానపంధానో" ఇత్యాది శ్రుతితో నివారింపఁబడును.

(1) "నతత్రరథయోగానపంధానో భవంత్య థరథాన్రథయోగాన్ పథః సృజతేన తత్రానందా ముదః ప్రముదో భవంత్యథానందాన్ముదః ప్రముదః సృజతేన తత్రవేశాంతాః పుష్కరిణ్యః సంభవంత్యథవేశాంతాన్పుష్కరిణ్యః స్రవంత్యః సృజతే సహికర్తా."

ఇదిమూలము 113 లోని యాక్షేపమునకిది సమాధానము. అశ్వములను, రథమును, గాఁగలవానిని శరీరమునకుఁ బోల్చుకొని యీమార్గములనిత్యములుగాఁ జూచిన యాత్మజ్యోతిస్సు వేరుగాఁ గోచరించును.

—అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

శ్లో॥ [illegible] వస్తూని జాగ్రత్స్వప్నయోస్సతి,

లీయంతే వాసనాస్తేషాం తిష్ఠంతి స్వప్నసిద్ధయే. 114

తా॥ రథములు, యశ్వములనెడు వస్తువులు జాగ్రత్తులోని కర్మలు నశించినపుడు లయములగుచున్నవి. వాటియొక్క వాసనలు (మాత్రము) స్వప్నము సిద్ధించుటకు మిగులుచున్నవి.

శ్లో॥ లోకసిద్ధము పాదానం నిమిత్తం వా న విద్యతే,
స్వప్నే తేన రథాదీనాం మిథ్యాత్వం యుజ్యతేతరామ్. 115

తా॥ స్వప్నములో లోకసిద్ధమైన యుపాదానము నిమిత్తము [భౌతిక వస్తువులు) లేదు. ఆ కారణముచేత రథములు మొదలగునవి మిథ్యలనుట మిగులఁ దగియున్నది. ఉపాదానము కుండకుమన్ను: కడియమునకుఁ బంగారము; బట్టకు (వస్త్రము) నూలు మొదలగునవి. నిమిత్తము కుమ్మరి, కంసాలి, సాలెవాఁడు మొద॥ మిథ్యరజ్జుసర్పమువంటివి.

శ్లో॥ అసంగస్యాపి సంభావ్య మవిద్యాకామ కర్మభిః,
స్రష్టృత్వమిత్యభిప్రేత్య స హి కర్తేత్యుపోచత. 116

తా॥ అవిద్యాకామకర్మలచేత సృష్టికర్తృత్వము యసంగమగునాత్మకు సంభవింపఁదగునని యుద్దేశించి శ్రుతి 'సహికర్త'—అది కర్తయని చెప్పెను.

శ్లో॥ బ్రాహ్మణోక్తార్థదార్ఢ్యార్థం శ్రుతిర్మంత్రానుదాహరత్,
స్వయంజ్యోతిష్ట్వ దేహాదిభిన్నత్వే తేష్వతి స్ఫుటే. 117

తా॥ బ్రాహ్మణమందుఁ జెప్పిన యర్థమును దృఢపఱచుటకు శ్రుతి మంత్రముల నుదాహరించెను. స్వయంజ్యోతిరూపమును దేహాదుల కంటె వేఱగుటయు నామంత్రములందతి స్ఫుటములు,

శ్లో॥ ఆరామమేవ మాయోత్థం స్వప్ననిర్మాణలక్షణం,
పశ్యంతి జంతవస్తస్య న తం పశ్యతి కశ్చన. 118

తా॥ మాయవలనఁ గలిగిన యారామము స్వప్ననిర్మాణము వంటి దానిని, దానియొక్క జంతువులు చూచుచున్నవి, ఆరామమును యెవఁడును చూడఁడు, (తోఁటయను వస్తువు చెట్లుకాక మఱివేఱుగాఁ గనఁబడదని తా॥)

శ్లో॥ చికిత్సకప్రసిద్ధ్యాపి సుప్తో జేహాద్వ్యపద్యతే,

ద్రుతం న బోధయేత్సుప్తమితి ప్రాహుశ్చికిత్సకాః. 119

తా॥ వైద్యులవ్యవహారమునుబట్టియు నిద్రించిన జీవుఁడు దేహము కంటె భిన్నుఁడని తెలియవచ్చుచున్నది. ఎట్టులన—నిద్రించిన వానిని శీఘ్రముగా లేపవలదని వైద్యులందురు.

శ్లో॥ దేహాన్యత్వస్వప్రభత్వే అసోఢ్వా స్వప్నమప్యముం,
అపహ్నువానాశ్చార్వాకాస్తస్యాహుర్జాగరాత్మతామ్. 120

తా॥ ఆత్మ దేహముకంటే వేఱనువిషయము, నాత్మప్రకాశమను విషమును చార్వాకమతమువారు సహింపక స్వప్నముకూడ లేదనుచు నాస్వప్నముకూడ జాగరమే యందురు.

శ్లో॥ సదసత్స్వప్నపార్థక్యం ప్రసిద్ధం లోకశాస్త్రయోః,
అత్రాయం పురుషస్తేన స్వప్రభశ్చేతనః పృథక్, 121

తా॥ సదసద్రూపమైన స్వప్నము వేఱనిలోకమందును, శాస్త్రమందును బ్రసిద్ధములు. కనుక నీ పురుషుఁడిచట స్వప్రకాశుఁడు చేతనుఁడు నయి దేహముకంటే వేఱుగానున్నాఁడు,

శ్లో॥ మోదన్యాసౌ కర్మకార్యౌ దృష్ట్వా స్వప్నేఽపి, చాత్మనః.
(1) ఇత్యాశంక్య స వా ఏష ఇతి కర్మ వివిచ్యతే. 122

తా॥ కర్మయొక్క కార్యములైన మోదము న్యాసము–సంతోషము, దాని త్యాగమును స్వప్నమందాత్మకుఁ గనఁబడుచున్నవని శంకించుకొని "సవాఏషఏతస్మిన్సంప్రసాదే — — — అతఊర్ధ్వంవిమోక్షాయైవబ్రూహి" అని శ్రుతియందు కర్మ వివరింపఁబడెను.

(1) "సవాఏషఏతస్మిన్సంప్రసాదేరత్వా చరిత్వాదృష్ట్వైవపుణ్యంచ పాపంచ పునః ప్రతిన్యాయం ప్రతియోన్యాద్రవతిస్వప్నాయైవసయత్తత్ర కించిత్పశ్యత్యనన్వాగతస్తేన భవత్య సంగోహ్యయంపురుష ఇత్యేవమేవైతద్యాజ్ఞవల్క్యసోఽహం భగవతే సహస్రందదామ్యత ఊర్ధ్వం విమోక్షాయైవబ్రూహీతి."

ఇదిశ్రుతిమూలము. దీని ననుసరించియే 122 నుండి ప్రకరణము నడచుచున్నది. —అ. సు. శర్మ.

శ్లో॥ కాలుష్యం జాగరే జీవే స్వప్నే స్వల్పా ప్రసన్నతా,

సమ్యక్ప్రసీదత్యత్రేతి సంప్రసాద స్సుషుప్తకమ్. 123

తా॥ జాగరమునను జీవునకు మనః కలుషత్వము కలదు, స్వప్నమందు కొంత నైర్మల్యము కలదు. పూర్తిగానిందు నైర్మల్యము కలదు కనుక సుషుప్తి సంప్రసాదమనఁబడుచున్నది.

శ్లో॥ స్వప్నే రత్వా చరిత్వాథ విశ్రాంతః సంప్రసాదకే,
పునరాయాత్యసౌ నాడీం స్వప్నార్థమితి యోజనా. 124

తా॥ స్వప్నమందు క్రీడించి, చరించి, తరువాత విశ్రాంతి సుషుప్తిలోఁ బొంది, మరల స్వప్నముకొఱకు నాడిలోఁ జేరును.

శ్లో॥ దృష్ట్వైవేత్యేవశబ్దేన న కృత్వేతి వివక్షితం,
న కర్మ కురుతే స్వప్నే కారకాణామసంభవాత్. 125

తా॥ దృష్ట్వైవ —చూచియే యనుచోటి —ఏవ— శబ్దముచేతఁ జేయలేదను విషయము యభిప్రాయము కావచ్చును. స్వప్నమందుఁ గర్మచేయఁడు. ఏమనిన కర్మసాధములు స్వప్నమందు లేవుకనుక.

శ్లో॥ జాగరాత్స్వప్నమాప్నోతి స్వప్నాత్సుప్తిమితి క్రమాత్.
వైపరీత్యం ప్రతిన్యాయం ప్రతిమార్గ ఇతీర్యతే. 126

తా॥ జాగ్రత్తునుండి స్వప్నమును, స్వప్నమునుండి సుషుప్తిని వరుసగాఁ బొందును. ప్రతిమార్గమందు వైపరీత్యము ప్రతిన్యాయమని శ్రుతియందు చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ప్రతియోని యథా స్థానం స్వప్ననాడ్యాది భణ్యతే,
ప్రతిమార్గమవాప్యైః స్వప్నాయ స్థానమావ్రజేత్, 127

తా॥ ప్రతియోనియనఁగా నాయాయీ స్థానములగు స్వప్ననాడులని చెప్పఁబడెను, స్వప్నముకొఱకు ప్రతిమార్గమును బొంది స్థానమును చేరును.

శ్లో॥ అనన్వాగమనే హేతురసంగత్వం హి శబ్దతః,
సూచ్యతే బాధకస్తర్కః ప్రసిద్ధిర్వాఽత్ర లౌకికీ. 128

తా॥ శ్రుతిలో 'శంటతః' చెప్పిన యసంగత్వము, ననన్వాగమనము, విషయమున (—అనుసరించి రాకపోవుట) హేతువు. [అనఁగా నాత్మ యసంగము కనుక దేనిని చెందియుండదని) ఈవిషయమున తర్కముగాని

లోకప్రసిద్ధిగాని బాధకములు.

శ్లో॥ యద్వాఽనన్వాగతత్వేన వివేకః కర్మణః కృతః,
అసంగత్వేన కామస్య కామో నహ్యాత్మనో గుణః. 129

తా॥ ఇంకొక యర్థము—అనన్వాగతము కనుకఁ గర్మయొక్క వివేచనము చేయఁబడెను. కామముయాత్మతోఁగలియదుకనుక, (కామ కృతకర్మ యనుసరించిరాదు.) కామము యాత్మగుణముకాదు.

శ్లో॥ స ఈయతే యత్ర కామం యథాకామం ప్రవర్తతే,
ఇతి శ్రుతిద్వయం స్వప్నే విస్పష్టం కామమబ్రవీత్. 130

తా॥ "సఈయతేయత్రకామం'–కామ మెక్కడ నుండునో యాచోటినిఁజేరును. "యథాకామం ప్రవర్తతే"–కామము ననుసరించి ప్రవర్తించును. అనెడు రెండు శ్రుతులవలనను స్వప్నమందుఁ గామమున్న విషయము స్పష్టముగాఁ దెలియుచున్నది

శ్లో॥ స్వప్నకామస్య వస్తుత్వం శ్రుతిభ్యాం చేద్వివక్షితం,
ప్రబోధేఽప్యనువర్తేత తచ్చ నాస్తి తతో మృషా. 131

తా॥ స్వప్నములోని కామము సత్యమని శ్రుతి తాత్పర్యమందువేమో! అట్లగుచోఁ దెలివివచ్చిన తరువాతను యాకామమను వర్తింపవలెను. అవ్విధమున ననువర్తింపలేదు. కనుక నది యసత్యము.

శ్లో॥ జాగ్రత్ప్రత్యక్షమాశ్రిత్య జాగరే మృత్యుసత్యతాం,
ఆశంక్య పునరప్రాక్షీద్దృష్ట్వైవేతి తదుత్తరమ్. 132

తా॥ జాగ్రదవస్థయందలి ప్రత్యక్షమునుబట్టి జాగరమందలి మృత్యువును సత్యమేయని శంకించుకొని మరలఁ బ్రశ్నించెను. "దృష్ట్వైవపుణ్యాంచపాపంచ పునః" ఇత్యాది శ్రుతిదాని కుత్తరము జెప్పుచున్నది,

శ్లో॥ మూఢప్రత్యక్షతః కర్తా విద్వత్ప్రత్యక్షతోఽక్రియః,
వివేకినామనుభవాదాత్మజ్యోతిర్వివేచితమ్. 133

తా॥ మూఢుల ప్రత్యక్షమువలన నాత్మకర్తయగుచున్నాఁడు, విద్వాంసుల ప్రత్యక్షమువలన నాత్మ కర్తకాఁడు. వివేకుల యనుభవమును బట్టి యాత్మజ్యోతి వేఱుపఱచఁబడినది.

శ్లో॥ అసకృత్స్వప్నబుద్ధాంతసంచారేఽపి న బుద్ధవాక్,

ఇత్యాదౌ శ్రుతిషు స్వప్నమోక్షౌ స్వదృష్టాంతత్వేన వర్ణ్యతే. 134

తా॥ "తద్యథా మహామత్స్య ఉభే కూలే అనుసంచరతిపూర్వం చాపరం చైవమేవాయం పురుష ఏతావుభావంతావనుసంచరతి స్వప్నాంతం చ బుద్ధాంతం చ." యను శ్రుతియందుఁ జెప్పఁబడిన రెండుతీరములను మత్స్యము. యను దృష్టాంతము చెప్పి మాటిమాటికి స్వప్నమునందు జాగ్రదవస్థయందు సంచారమున్నప్పటికిని దెలియలేకున్నాఁడని యను. (అని మూలములని యీ చేప యెఱుంగదని తా॥)

శ్లో॥ ఇత్థం స్వప్నప్రసంగేన దేహాదివ్యతిరిక్తతా,
స్వప్రభత్వమసంగత్వం చేత్యేతేఽర్థాః ప్రపంచితాః. 135

తా॥ ఇట్లు స్వప్నప్రసంగముచేత నాత్మ దేహాదులకు భిన్నమని. స్వప్రకాశమని, యసంగమని, యనునీ యర్థములు విస్తరింపఁబడెను.

శ్లో॥ స ఏష పరలోకస్య దృష్టాంతః స్వప్న ఈరితః,
సుషుప్తిర్మోక్షదృష్టాంతః తదర్థో గ్రంథ ఉత్తరః. 136

తా॥ ఈ స్వప్నము పరలోకమున్నదనుటకు దృష్టాంతముగాఁ జెప్పఁబడెను. సుషుప్తిమోక్షమునకు దృష్టాంతముగాఁ జెప్పఁబడెను. ఈపై గ్రంథము మోక్షవిషయము.

శ్లో॥ తద్వా అస్యేతి ఇత్యత్ర ప్రాప్తకామస్వభావతాం,
వక్తుం సుప్తావదుఃఖత్వం వక్తి శ్యేన నిదర్శనాత్. 137

తా॥ "తద్వా అస్యైతదతిచ్ఛందా— — స్త్రియాసంపరిష్వక్తో న బాహ్యంకించన వేదనాంతరమేవం — — — రూపగ్ం శోకాంతరం" అను శ్రుతియందాత్మ ప్రాప్తకాముఁడని చెప్పుటకు స్త్రీ సంయోగమందుఁ బురుషుఁడెట్లు బాహ్యాభ్యంతరములు మఱచియుండునో అట్లు, సుషుప్తినొందినవాఁడుండునని దృష్టాంతముచెప్పినాఁడు. విమ్మట "తద్యథా అస్మిన్నాకాశే శ్యేనో వా సుపర్ణో వా విపరిపత్య శ్రాంతః" ఇత్యాది శ్రుతిలో పక్షి యాకాశమం దెగిరి యెగిరి యలసి యొక చోటువిశ్రాంతినొంది సుఖముగా నిలుచునో యట్లు, (జాగ్రత్స్వప్నములయందలసి) సుషుప్తిలో నాత్మదుఃఖరహితుఁడై యుండునని దృష్టాంతము చెప్పినాఁడు.

శ్లో॥ అత్మస్వప్నాన్ నిఃశేషం ప్రుంక్త్యేహ లక్ష్యతే,

సుప్తౌ ముక్తావివాద్వైతస్వప్రభానందలక్షణః 138

తా॥ ఆత్మయొక్క స్వభావమంతయును గూఢమై, చెడిపోనివాఁడై యీ సుషుప్తిలోఁ గనఁబడును. సుషుప్తిలో ముక్తియందువలె నద్వైతస్వభావము, స్వప్రకాశస్వభావమానంద స్వభావమును యీయాత్మకు రూపించును.

శ్లో॥ అవిద్యాతు స్థితాప్యత్ర ద్వైతదుఃఖాద్యనుద్భవాత్,
స్వభావం న తిరోధత్తే స్వప్రభానందనద్వయం. 139

తా॥ సుషుప్తియందజ్ఞానమున్నను ద్వైతము, దుఃఖము కలుగనందున; స్వభావమయ్యున్న స్వప్రకాశము, యానందము నద్వయము మూఁతవడవు.

శ్లో॥ ద్వైతదుఃఖాదిరూపం యత్స్వాత్మనః స్వప్నజాగ్రతోః,
తదవిద్యోత్థమిత్యేతత్తావా అస్యేతి వర్ణ్యతే. 140

తా॥ ద్వైతముదుఃఖము మొదలగు స్వభావములు స్వప్నజాగ్రత్తులవే. (ఆత్మవి కావు.) అవి యాత్మను దెలియనందువలనఁ గలిగినవని "తావా అస్యైతా హితానామ" ఇత్యాదిశ్రుతిలో వర్ణింపఁబడినవి.

శ్లో॥ విద్యాయాః పరమోత్కర్షే జాగ్రత్యాత్మవాసనా,
సర్వోఽస్మీతి మతిం స్వప్నే కరోత్యద్వైతభాసని. 141

తా॥ విద్యయొక్క పరమోత్కర్షయందు జాగ్రదవస్థ; సాక్షి ఆత్మవాసన, ఈ సర్వమును నేనేయనుచు నద్వైతమును కనఁబఱచు స్వప్నమందు బుద్ధిని గలిగించును.

శ్లో॥ సర్వాత్మభావః పరమోలోకో బాధవివర్జనాత్,
బాధ్యంతే దేవరాజాద్యాః ఇవశబ్దశ్రుతత్వతః. 142

తా॥ 'తావా ఇస్యైతా— — — యత్రదేవ ఇవరాజేవాహమేదగ్ం సర్వోఽస్మీతి మన్యతేసోఽస్యపరమోలోకః.' అనెడు శ్రుతియం 'దివ' శబ్దమున్నందున [ఇవ—వలె) దేవునివలె, రాజువలె (దానున్నాఁడని) చెప్పుటవలన, వాసనలవలనఁ గలిగిన దేవరాజాదిభావములు బాధింపఁబడినవి, బాధింపఁబడనందున సర్వాత్మభావము పరమలోకము,

శ్లో॥ నస్వద్వైతమపి ద్వైతం సుప్తౌ ముక్తావిహాత్మనః,

క్రమహాభావాత్ప్రతి సం రూపం తస్యైవాద్వైతం కృత్స్నశః. 143

తా॥ ఓయీ! అద్వైతము, ద్వైతము నాత్మయందు వరుసగా సుషు ప్తియందు ఇతరకాలమందును గనంబడినందున నేది యాత్మస్వరూపమో? యెట్లు తెలియఁబడునని యాశంకించుకొని వర్ణింపఁబడుచున్నది.

శ్లో॥ యత్సార్వాత్మ్యం పురాప్రోక్తం తదేవాద్వైతమాత్మనః,
రూపమాగమతః స్వానుభూతేశ్చ పురుషార్థతః. 144

తా॥ పూర్వమందుఁ జెప్పిన సర్వాత్మ భావమేదికలదో నాయద్వై తమే వేదమువలన, ననుభవమువలన, పురుషార్థమగుటవలన, గూడ నాత్మస్వరూపము [నగుచున్నది.)

శ్లో॥ శాస్త్రప్రసిద్ధిం, తచ్ఛబ్దో వక్తిస్వానుభవం పునః,
ఏతచ్ఛబ్దః పుమర్థత్వమతిచ్ఛందాదినోచ్యతే. 145

తా॥ శ్రుతిలో "తావా" యను తచ్ఛబ్దము శాస్త్ర ప్రసిద్ధిని జెప్పు చున్నది. (అస్య—) ఏతా యను పదము (—ఇవి) స్వానుభవమును జెప్పు చున్నది. ఛందాదుల నతిక్రమించి యున్నందునఁ బురుషార్థభావము చెప్పఁబడుచున్నది. (ముందు స్పష్టపడును.)

శ్లో॥ శివమద్వైతమిత్యాది శాస్త్రముద్ఘుష్యతే బహు,
సమాధిసుప్త్యోరద్వైతం స్వయమేవానుభూయతే. 146

తా॥ "శివం" "అద్వైతం' యిత్యాదిగాఁ బలుమారులు శాస్త్రము చాటుచున్నది. సమాధియందును, సుషుప్తియందును స్వయముగా నను భవింపఁబడుచున్నది.

శ్లో॥ ఛందః కామః కర్మ పాపభయం స్యాత్కర్మణః ఫలం,
అనర్థరూపం త్రితయమద్వైతే వీక్ష్యతే న హి. 147

తా॥ ఛందమనఁగాఁగామము. కర్మ, కర్మఫలమైన పాపభయము ము—ఈ మూఁడు యనర్థములు నద్వైతకాలమందుఁ గనఁబడవు.

శ్లో॥ త్రితయేన తు యద్యుక్తం ద్వైతం తస్య ప్రపంచనా,
నేతిద్వైతశ్రుతావస్థాం వైశబ్దేన వివక్షితే [illegible]

తా॥ పై శ్రుతియందు "తా—వై—అస్య" (— [illegible]) [illegible] చోట "వై" యను పదము ద్వైతశ్రుతావస్థను [illegible]

చున్నది. ఎట్లన—మీఁదఁజెప్పిన కామాదికములగు మూటితోఁగూడిన ద్వైతము పురుషార్థము కానేరదని (నివారించుచున్నది.)

శ్లో॥ యోషిదాలింగితక్షేత్రం గృహం నాఽప్యవిచారయన్,
యథా సుఖీ తథా సుప్తః కామ భీత్యాదివర్జనాత్. 149

తా॥ స్త్రీచేత నాలింగనము చేయఁబడిన తన శరీరమును గాని గృహమును గాని, యెఱుంగక [నాకాలమున) సుఖముకలవాఁడగుచున్నాఁడో, యట్లే నిద్రించినవాఁడు కామభీత్యాదులు లేనందువలన సుఖము కలవాఁడగుచున్నాఁడు.

శ్లో॥ తద్వా అస్యేతి వాక్యేన కామాభావః ప్రపంచ్యతే,
ఆత్మరూపం యదద్వైత మాప్తకామం తదీక్షతామ్, 150

తా॥ "తద్వా అస్యైతదతిచ్ఛందా అపహతపాప్మాఽభయగ్ంరూపం" ఇత్యాదిశ్రుతిలోని యీవాక్యముచేత కామము లేనట్లు చెప్పఁబడినది, అద్వైతమగు నాత్మరూపము యన్నికోరికలు తీరినదని తెలియవలెను. (ఆప్తకామః-కోర్కెలఫలములనన్నిఁటిని బొందినవాఁడు కనుక నిఁకఁగామము పుట్టదని తా॥)

శ్లో॥ సుషుప్సుశ్చః సమాధిత్సుఃబాహ్యం కామయతే న హి,
అపి త్వాత్మానమేవాత్మా ప్రాప్త ఏవాఽఖిలైఃసదా. 151

తా॥ సుషుప్తిని గోరినవాఁడును, సమాధిని గోరినవాఁడును, బాహ్య విషయమును దేనిని గోరడు—తన్ను తానే పొందియున్నాఁడు, అన్నిఁటితో నెల్లప్పుడును గూడియున్నాఁడు.

శ్లో॥ కామ్యభోజనతృప్తః తదా భోజ్యం న వాంఛతి,
ఏవం కామ్యాత్మని ప్రాప్తే కిమన్యత్కామ్యతే పునః. 152

తా॥ కోరినభోజనమువలనఁ దృప్తినొందినవాఁడపుడు, మఱి, భోజ్య వస్తువును గోరఁడు. ఇట్లే తాను గోరిన యాత్మను బొందినవాఁడింకొక దానిని మరల నేల గోరును?

శ్లో॥ ఆత్మరూపమకామం యత్తచ్ఛోకరహితం సదా,
శోకోత్తరం పృథక్శోకాదతి నిశ్శోకతోచ్యతే. 153

తా॥ ఆత్మరూపము కామరహితమెద్దియో, యది యెల్లప్పుడు శోక

రహితము. శోకము తరువాతిది శోకమునకు వేఱయినదేయగును.) అం
...ప్రస్ ... శ్లోకమే యాత్మయని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ నను దేహాభిమానశ్చ ధర్మాధర్మౌ చశోకదాః,
యథా జాగరణే తద్వత్సుషుప్తౌ చ ప్రసజ్యతే. 1

తా॥ దేహాభిమానము, ధర్మాధర్మములు, జాగరణమునందెట్లుశోకః నిచ్చునో సుషుప్తియందును నట్లు సంభవింపవేల? [అని యాక్షేపము

శ్లో॥ మైవం పితాఽహమిత్యాది దేహాత్మభ్రాంతిలోపనాత్,
పితృత్వయుక్తదేహేఽభిమానః సుప్తస్య నేష్యతే, 1

తా॥ అట్లనరాదు. 'అత్రపితాఽపితాభవతి మాతాఽమాతాభవ ఇత్యాది శ్రుతియందు సుషుప్తిలో దేహాత్మభ్రాంతిలోపించినట్లు చె నందున జాగ్రిదవస్థలోఁ దేహమందుఁగల పితృత్వాభిమానము సు ప్తినొందినవానికిఁ గోచరింపదు.

శ్లో॥ తత్తద్దేహాభిమానస్తు క్షీణస్తత్కర్మసంక్షయాత్,
పుణ్యేన పాప్మనాఽనన్వాగతం రూపం పరాత్మనః. :

తా॥ అభిమానమును గలుగఁజేయు కర్మక్షీణించినందున నాఁ దేహాభిమానముకూడ నశించినది. (సుషుప్తిలో) కనుక పరాత్మ ... క్రూరూపము పుణ్యముతోను, పాపముతోను గూడియుండదు.

శ్లో॥ హృదయాఖ్యం మనస్తస్య పుణ్యపాపే తతోఽఖిలాః,
శోకమనోగతాః సుప్తౌ శోకానాత్మాఽతివర్తతే.

తా॥ అతని హృదయమనునది మనస్సు. ('తదాసర్వాన్ఛోకా హృదయస్య'' యని శ్రుతియందుఁ జెప్పిన హృదయమని తా॥) క పుణ్యాపాపములు, సకలశోకములును మనస్సునకుఁ జెందినవియె. సుష యందు మనస్సులేదు కనుక నాత్మయన్ని శోకములనుదాటి యున్న

శ్లో॥ నను శోకాదివత్సుప్తౌ చైతన్యమపి లుప్యతే,
సుప్తోన పశ్యతీత్యేవమాహుఃసర్వేఽపి లౌకికాః.

తా॥ ఓయీ! సుషుప్తియందు శోకాదులు లోపించినట్లు చైతన్య గూడ లోపించును. లోకములోని వారందఱును 'నిద్రించినవాఁడు ... డఁడు' నియనుచున్నారు, (చైతన్యమే యుండెను నేల ... తన

చైతన్యము లేదని యాక్షేపము.]

శ్లో॥ అత్రాన్యదృష్టవశతో జ్ఞానమిచ్ఛాదివద్భవేత్,
ఇత్యాహుస్తార్కికాః సుప్తౌ నజ్ఞానం కర్మణః క్షయాత్. 159

తా॥ అదృష్టవశమున నిచ్ఛాదులు కలిగినట్లు జ్ఞానముకూడ (నప్పుడప్పుడు) గలుగునని తార్కికులు సుషుప్తియందుఁ గర్మ నశించినందున జ్ఞానముకూడ నుండదనుచున్నారు. (అని యాక్షేపము.)

శ్లో॥ యద్వైతన్నేత్యాదివాక్యైరస్యోత్తరము దీర్యతే,
న చిల్లోపః కింతు బుద్ధేర్లోప ఇత్యేతదుత్తరమ్. 160

తా॥ "యద్వైతన్నపశ్యతిపశ్యంవైతన్నపశ్యతి నహిద్రష్టుర్దృష్టే ర్విపరిలోపోవిద్యతే" ఇత్యాది శ్రుతివాక్యములచేత మీఁది యాక్షేపమున కుత్తరము చెప్పఁబడెను. చైతన్యమునకు లోపములేదు. బుద్ధికి మాత్రమే లోపమనునది యుత్తరము.

శ్లో॥ తచ్ఛబ్దఃసుప్తిమాచష్టే వైశబ్దోఽవధృతో భవేత్,
తత్రసుప్తౌ పుమాన్నైవ పశ్యతీతి జనా జగుః. 161

తా॥ తద్వై (—అదే) యనుచోటి 'వై" యను పదమున కవధారణము [మఱేమియులేదను భావము.) యర్థము. అనఁగా సుషుప్తిలోఁ బురుషుఁడు చూడనే చూడఁడని జనులందురు,

శ్లో॥ అదర్శనం సర్వథేతి తదాహురవివేకినః,
తద్వివేచ్య తథా చాత్మా పశ్యన్నేవ న పశ్యతి. 162

తా॥ అవివేకులా కనఁబడకపోవుటను యేమియుఁగనఁబడలేదందురు. దానిని వివేకించి యాత్మచూచుచునే చూడదు.

శ్లో॥ సాక్షీ చైతన్యనిత్యత్వాత్పశ్యన్నేవ వ్యవస్థితః,
జ్ఞాతృజ్ఞానజ్ఞేయలోపాద్వ్యవహారం న పశ్యతి. 163

తా॥ సాక్షియగు నాత్మ నిత్యచైతన్య స్వరూపము కనుక చూచుచుండినవాఁడై జ్ఞాతృజ్ఞాన జ్ఞేయములను (త్రిపుటి యందు) లేనందున వ్యవహారమును జూడఁడు. [ఏమియులేదను విషయము మనకుఁదెలియుచున్నదిగదా! తెలిసికొనిన చైతన్యమేమైనది?—ఉన్నది. తెలిసికొను సాధనములు మాత్రములేవు. తెలివియున్నదని తా॥]

శ్లో॥ తస్మాత్సుష్టా చిదద్వైతం యదూపం పరమాత్మనః,
ఏతద్విక్షయితుం ప్రోక్తాః పర్యాయా బహవః శ్రుతౌ. 1

తా॥ కనుక సుషుప్తియం దద్వితీయమైనచిత్తు (ఒకట్రోష్ఠే తస్యాషే) రమాత్మరూపమని వృథపఱచుటకై యనేకపర్యాయములు (-చెని మాటయే మఱలమఱలమార్చి చెప్పుట) శ్రుతియందు చెప్పఁబడెను.

శ్లో॥ నను సర్వైర్జనైర్ద్వైతం జాగరే స్పష్టమీక్ష్యతే,
స ద్వైత ఏవ కిం నస్యాదాత్మేత్యాశంక్య నహ్యతే.

ఓయీ! సర్వజనులచేతను జాగరమందు ద్వైతము స్పష్టముగాఁజూబడుచున్నందున నాత్మద్వైతసహితమేయని యేలయనకూడదు? యాక్షేపించుకొని చెప్పఁబడుచున్నది. (అనగా సుషుప్తిని బట్టి ద్వైతము లేదని నీవుచెప్పెదవు. జాగరమునుబట్టి ద్వైతమున్నదని యేలఁ కూడదు? అట్లనుటకు సాధనమేమి? అనియాక్షేపరూపము.)

శ్లో॥ యత్రైవ జాగరే స్వస్మాదన్యత్కించిదివ భ్రమః,
తత్రైవాన్యః స్వయం ద్రష్టా దృశ్యమన్యద్వివేక్ష్యతే.

తా॥ ఏజాగరమందుఁదనకంటె నితరముకొంచెముగాఁగనుఁబడుచుండకలదో, యాయితరమను పదార్థము ద్రష్టస్వయము... ... తరము [అనఁగాఁదానుగాని యితరము] దృశ్యము ... ది. (అనఁగాఁజాగరములో తాను వేఱుగాను ... ... గనఁబడుచున్నదిగదా! తాను ద్రష్ట, ఇతరము దృశ్యము ...)

శ్లో॥ అద్వైతమిత్యుపక్రమ్య వ్యాఖ్యాతం ... ... ,
సలిలాదిగిరా తస్య క్రియతే చోపసంహృతిః.

తా॥ "సలిలఏకోద్రష్టాఽద్వైతోభవత్యేష" ... మని యారంభించి దానినివిస్తారముగా వ్యాఖ్యానించి ... వాక్యముతోఁదానిని ముగించుచున్నది. (... ...)

శ్లో॥ ఆత్మా సలిలవచ్ఛుద్ధః కార్యకారణవర్జితః,
స్వతోఽవబోధమాత్రత్వాత్ ... విజ్ఞానఘన ...

తా॥ కార్యకారణములులేనందువలన ... ...

శుద్ధమైనదని సిద్ధాంతము న్యాయము. బోధమాత్రరూపమైన-చో విద్యార
ని నెట్లు చెందునని యాక్షేపము.

శ్లో॥ అంతరేణాపి సంబంధం కార్యకారణవస్తునః.
స్వతో౽నేకాత్మకం తత్స్యాదిత్యాశంక్యైకతోచ్యతే. 1(

తా॥ కార్యకారణ సంబంధములేకున్నను తానసేకరూపములుకల
లకారాదని శంకించుకొని యేకత్వము చెప్పఁబడెను.

శ్లో॥ అకారకస్వభావత్వమద్రష్టేత్యభిధీయతే,
యన్న హి ద్వైతమిత్యుక్తేర్యత్ర తస్యేతి చేరణాత్. 1'

తా॥ క్రియాసంబంధము లేని స్వభావము లేనిదగుటను యద్రిష్టయః
బడును. శ్రుతియందు 'యన్నహిద్వైతం యత్రతస్య' (—ఎచటద్వై
ము లేదో దాని) యనుటవలన నద్రష్టయనఁబడెను.

శ్లో॥ స్వతః పూర్ణాత్మకం జ్యోతిః యత్రి దిష్టేతి చోచ్యతే.
అవిద్యాకార్యరాహిత్యాఅద్వైతోయం భవేత్స్వతః 1

తా॥ స్వయముగాఁబూర్ణస్వరూపము జ్యోతిస్సు 'యత్రదిష్టా' యని
ప్పఁబడుచున్నది, అవిద్య, దానికార్యము లేనందున స్వయముగానిది
ద్వైతము.

శ్లో॥ ప్రత్యగ్దృష్ట్యావ్యవహితే ప్రాత్యక్షాదాత్మవస్తునః.
ఏష ఇత్యాత్మనిర్దేశో యత్సాక్షాదితి చ శ్రుతేః. 1

తా॥ వ్యవహితమైయుండగా (—దూరమైయున్నప్పుడు) నంతర్దృష్టి
నాత్మవస్తువు ప్రత్యక్షమగుటవలన "యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ"
ని శ్రుతివలనను 'ఏషఆత్మా' యని చూపింపఁబడుచున్నది. (ఏషః—

శ్లో॥ అవ్యావృతానుగతం నిఃసామాన్యవిశేషవత్,
బ్రహ్మేతి ముఖ్యవృత్త్యేహ వస్తుశ్రుత్యాభిధీయతే. 1

తా॥ మూతపడనిదై, దేనితోను గలియనిదై సామాన్య విశేష
ములేని బ్రహ్మమని ముఖ్యవృత్తితో నిచట శ్రుతిచేత వస్తువు చెః
బడెను.

శ్లో॥ తతో లోకయతేర్ధాతోర్దర్శనార్థత్వహేతుతః,
ప్రాకృతిత్వాత్త్వగా దృష్టేర్లోకనం లోక ఉచ్యతే.

తా॥ కనుక 'లోకయతి' యనుధాతువు దర్శనార్థమునిచ్చునదగుటవలన నట్టిచూపు యజ్ఞానమువలన గలిగినందున లోకనము-చూచుటయనుపదముతోఁ జెప్పబడుచున్నది.

శ్లో॥ విజ్ఞానపురుషస్యాస్య యోక్తా బ్రహ్మేత్మతా పురా,
నైష్ఠికీ గతిరేషాఽత్ర గత్యంతరసమాప్తితః. 175

తా॥ ఈవిజ్ఞానపురుషునకుఁబూర్వము బ్రహ్మరూపమేదిచెప్పఁబడెనో యదియితరగతులు పూర్తియగుటవలన నిచటనిష్ఠాయుక్తగతియని చెప్పబడెను.

శ్లో॥ సంపచ్చ పరమైషైవ మోహేచ్ఛాశ్చాన్యసంపదః,
ఉత్కర్షాతిశయః సంపద్విభూతిశ్చేతి భణ్యతే. 176

తా॥ ఇదియేపరమసంపద. మోహేచ్ఛలితరసంపదలు. అధికమైనయుత్కర్షముసంపద-విభూతియని చెప్పఁబడెను.

శ్లో॥ ఏషోఽస్య పరమో లోకో లోకాస్త్వన్యే క్షయిష్ణవః,
క్షయిష్ణుసాధనాయత్తా నత్వేషా సాధనాశ్రయాత్. 177

తా॥ ఇది యితనికిఁబరమలోకము. ఇతరలోకములు నశించునట్టివి. ఈపరమలోకము సాధనాశ్రయము కానందున నశించునదికాదు.

శ్లో॥ ఆనందః పరమోఽస్యైవ సుఖోత్కర్షసమాప్తితః,
సర్వానందాతిశాయిత్వాత్తథా చైతత్ప్రవక్ష్యతే. 178

తా॥ సుఖముయొక్క నతిశయము పూర్ణమైనందున నతనియొక్కయానందమేపరమము. ఎట్లనిన-అన్నిఁటికంటె నెక్కువైనది కనుక. ఇట్లని చెప్పిన విషయము ముందుఁజెప్పఁబడును.

శ్లో॥ ఆనందః పరమోఽస్యైవ ఇత్యుక్తార్థప్రసిద్ధయే,
ఏతస్యైవేతి వచసా సమర్థో హేతురుచ్యతే. 179

తా॥ ఇతని యానందమే సర్వోత్కృష్టమనుయర్థము స్పష్టపడుటకై "ఏతస్యైవానందస్యాన్యానిభూతానిమాత్రాము పజీవంతీ" యనుశ్రుతివాక్యతోఁ దగినహేతువు చెప్పఁబడుచున్నది.

శ్లో॥ కృతోఽన్యపి నైవ ఆనందస్తదవిద్యైకహేతుతః,
బుద్ధ్యాద్యుపాధ్యపచ్ఛేదాన్మాత్రేతి వ్యపదిశ్యతే. 180

తా॥ ఈసకలానందము నాత్మస్వ[illegible]ము కలదను టచేతను, బుద్ధ్యాది యుపాధులలో ప్రతిఫలించియున్నందున (అపరమానందములో) లేశములని చెప్పఁబడుచున్నది.

* శ్లో॥ మానుషాదికహైరణ్యగర్భాంతానందమాత్రయా,
పరానందం బోధయితుం శ్రోత్రియే తదుదాహృతిః. 181

తా॥ మానుషానందము మొదలు హిరణ్యగర్భానందములు శ్రోత్రియానందములో లేశములని పరానందము బోధించుటకై యీయుదాహరణము. “సయోమనుష్యాణాగ్ంరాద్ధః—సఏకో బ్రహ్మలోక ఆనందః” యనువఱకును శ్రుతి.

* దీనియందు సూచింపఁబడిన యానందములను యీదిగువశ్రుతిప్రతిపన్నించుచున్నది. ఆనందవల్లియునీదిగువ భావములనేవర్ణించుచున్నది. రెండునుకొలది భేదములతో గాననగును. సర్వానందములు బ్రహ్మానందమునకు లోఁబడునియే దీనితాత్పర్యము. 2అధ్యాయములోని 132 శ్లోకమునకు వ్రాసినప్రాతిపాదిక కియ్యదిప్రమాణమేగదా!

“ సయోమనుష్యాణాగ్ంరాద్ధః సమృద్ధో భవత్యన్యేషామధిపతిః సర్వైర్మానుష్యకైర్భోగైః సంపన్నతమః సమనుష్యాణాంపరమ ఆనందో ఽథయేశతంమనుష్యాణామానందాః సఏకః పితౄణాంజితలోకానామానందోఽథయే శతంపితౄణాంజితలోకానామానందాః సఏకోగంధర్వలోక ఆనందోఽథయేశతంగంధర్వ లోకఆనందాః, సఏకఃకర్మదేవానామానందో యేకర్మణాదేవత్వమభిసంపద్యంతేఽథయేశతం కర్మదేవానామానందాః, సఏకఆజానదేవానామానందో యశ్చశ్రోత్రియోఽవృజినోఽకామహతోఽథయేశతమాజాన దేవానామానందాః, సఏకః ప్రజాపతిలోక ఆనందోయశ్చశ్రోత్రియోఽ వృజినోఽకామహతోఽథయేశతం ప్రజాపతిలోక ఆనందాః, సఏకో బ్రహ్మలోక ఆనందోయశ్చశ్రోత్రియోఽ వృజినోఽకామహతః” (బృహదారణ్యకమ్)

అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ.

(1) శ్లో॥ శ్రోత్రియో వేదశాస్త్రజ్ఞో నిష్పాపో బ్రహ్మవిత్తతః,
భోగ్యభోగేష్వనిచ్ఛస్తే నాతః కామేన హాన్యతే. 182

తా॥ శ్రోత్రియుఁడనఁగా వేదశాస్త్రజ్ఞుఁడు ... కపుక పాపములేనివాఁడు. భోగించవలసిన ... తెలిసికొని కామములచేత బాధింపఁబడఁడు.

(1) వేదశాస్త్రములను పఠించినంతమాత్రమున ... రుడు. యజ్ఞముల నాచరించినను శ్రోత్రియుఁడు ... చెప్పిన ధర్మములను, యజ్ఞములను, బ్రహ్మ ... జీవులను బ్రహ్మమేయని ప్రేమించుచు, వీగిలిన ... మును మననముఁజేయువాఁడే శ్రోత్రియుఁడు. ... యు నగును.

శ్లో॥ సుఖం తృప్తిరకామత్వమిత్యేకార్థా ఇమే ...
సర్వకామవిహీనేతః సుఖం సర్వం ...

తా॥ సుఖము, తృప్తి, అకామత్వము, యను ... ము నే చెప్పను. అన్ని కామములును లేనట్టి ... చియున్నది.

శ్లో॥ శ్రోత్రియే కామరాహిత్యాత్సర్వానందా ...
సోఽశ్నుతే సకలాన్కామాన్స ...

తా॥ శ్రోత్రియునందుఁగామములు ... గూడియున్నవి. అట్లని సకలకామములను ... ని తైత్తిరీయోపనిషత్తులో జెప్పఁబడుచున్నది.

శ్లో॥ సూత్రాత్మపరమనంతత్వాద్వర్ణితం ...
యతో వాచో నివర్తంత ఇతి శ్రుత్యా ...

తా॥ సూత్రాత్మకంటె పరమందనంతమైనదానిని ... టకుఁబోవలేక మరలెను; అనువిషయమును "యతో ... (-దానినుండివాక్కులు మరలుచున్నవి) యని ...

శ్లో॥ శ్రోత్రియేణానుభూతో యో బ్రహ్మానందః ...
సార్వభౌమాదిసూత్రాంతాః ...

తా॥ శ్రోత్రియునిచేతననుభవింపఁబడిన ... దానియొక్క బిందువులనే సార్వభౌముఁడు మొదలు ... గల బ్రహ్మలు లనుభవించుచున్నారు.

శ్లో॥ వక్తవ్యాప్తే సమాప్తేఽపి రాజా పృచ్ఛతి పూర్వవత్,
భీతో మునిర్భయే హేతుమ్మేధాపీత్యాదినో క్తవాక్. 186

తా॥ చెప్పవలసినవిషయము పూర్తియైనప్పటికిని జనకమహారాజుభయపడి పూర్వమువలెనడిగెను. మునిభయమునకు హేతువును "మేధాపీ" యను శ్రుతివాక్యములోనడిగెను.

శ్లో॥ సర్వేభ్యో నిర్ణయేభ్యో మామకాత్మీనస్న తు ముంచతి,
అయమేవ భయే హేతుర్నోత్తరాసవబోధనమ్. 188

తా॥ అన్నినిర్ణయములవలనను, నన్నునిరోధించుచున్నది. విడువదు. ఇదియేభయమునకు హేతువు. ఇంతియకాని, మీరుచెప్పిన ప్రత్యుత్తరముబోధపడకపోవుట [భయహేతువుకాదు)

శ్లో॥ స్వప్నః సుప్తిశ్చ దృష్టాంతౌ పరలోకవిమోక్షయోః,
తావేవ మునినా ప్రోక్తౌ శిష్టం దార్ష్టాంతి కద్వయమ్. 189

తా॥ స్వప్నము, సుషుప్తి, యీరెండును పరలోకమునకు మోక్షమునకు దృష్టాంతములు, అవియేమునిచేతఁజెప్పఁబడినవి. మిగిలనరెండును దార్ష్టాంతికములు,

శ్లో॥ స్వప్నాజ్జాగరణం యద్వద్దేహాల్లోకాంతరం తథా,
ఇత్యభిప్రేత్య మునినా స్వప్నాదోబ్ధోఽభిధీయతే. 190

తా॥ స్వప్నముతరువాత జాగరణమెట్లో యట్లు దేహము తరువాత బరలోకమని యభిప్రాయపడి మునిస్వప్నము తరువాత బోధమును జెప్పెను.

శ్లో॥ శకటం బహుభిర్ద్రవ్యైః యోజితం గురుభారతః,
కుర్వన్శబ్దాన్బహూన్యాతి చేతనేన ప్రయోజితమ్, 191

తా॥ అనేకవస్తువులతో మిక్కిలిభారముగానున్నబండి బహువిధధ్వనులుసేయుచుఁ జేతనునిచేతఁదోలఁబడి నడుచుచున్నది.

శ్లో॥ శరీరస్థోఽపి లింగాత్మా హ్యన్వారూఢశ్చిదాత్మనా,
శబ్దాన్కుర్వన్హిహికాృదీన్ప్రైత్యూర్ధ్వశ్వాసపూర్వకమ్, 192

తా॥ శరీరమందున్నప్పటికిని లింగదేహము చిదాత్మచేత నధిష్ఠింపఁ

బడి యెక్కిళ్ళు మొదలగు ధ్వనులను జేయుచు నూర్ధ్వశ్వాసల ప్రా
ముగా మరణించును.

శ్లో॥ ఉపాధ్యారోహమన్వాత్మా రూఢవత్ప్రతిభాసతే,
భానోరివోదపాత్రాదారోహో నాత్మనః స్వతః.

తా॥ ఉపాధినారోహించియున్నందున నచట స్థిరమైనట్లు కన
ను. ఆయారోహము సూర్యుఁ డుదకపాత్రములందారోహించుట
దియేకాని, నిజముగానాత్మ తానారోహించుటకాదు.

శ్లో॥ మర్మసూత్కృష్యమాణేషు వాయునోదానరూపిణా,
ముమూర్షోరత్ర యద్దుఃఖం స్మర్యతాం తన్ముముక్షుభిః.

తా॥ ఉదానరూపమైన వాయువుచేత నాయుస్థానమాకర్షింపఁ
పుడు మరణసిద్ధమైనవాని కప్పటిదుఃఖమేదియో దానినిముముక్షు
స్మరింపవలెను.

శ్లో॥ రోగేణ జరయా వా యద్దేహకార్శ్యం యదాప్నుయాత్,
తదామ్రాది ఫలం వృన్తా దివాంగేభ్యః ప్రముచ్యతే.

తా॥ రోగముచేతనో, ముదిమిచేతనో శరీరము కృశత్వమె
పొందునో యపుడంగములనుండి జీవుఁడు మామిడి మొదలైనవృ
నుండి పండువడినట్లు వదలిపోవును.

శ్లో॥ నిర్గత్య హృదయస్థానాన్నాడీమార్గేణ జాగరం,
ప్రాప్తోఽత్ర వైపరీత్యేన నాడీమార్గాద్ధృది వ్రజేత్,

తా॥ హృదయస్థానమునుండిదాటి నాడీమార్గమున జాగరణ
బొందెను. మరణమందుఁదానికి వ్యతిరేకముగా నాడీమార్గము
హృదయమును బొందును.

శ్లో॥ జాగ్రత్స్వప్నాదిసిద్ధ్యర్థం గమనాగమనే పురా,
ఇదానీం త్వన్యదేహేసా ప్రాణం ధారయితుం వ్రజేత్.

తా॥ జాగ్రత్స్వప్నాదుల నొందుటకు గమనాగమనములు
మందుఁబొందెను, ఇపుడన్యదేహమందు ప్రాణమునుధరించుటకు
నాగమనములనొందును,

శ్లో॥ సనిం పాదిత్సితే దేహే భోగాయ ప్రాణరాగిణం,

భోగసంపాదననే నాస్తి శక్తిరస్యేతి చేచ్ఛృణు. 198

తా॥ ఓయీ! పొందఁదలచిన దేహమందు భోగముకొఱకుఁ బ్రాణ ధారణముకదా! భోగసంపాదనమందితనికి శక్తిలేదందువా? వినుము.

శ్లో॥ తత్కర్మోపార్జితైరన్యైర్భోగ్యం సంపాద్యతే పురా,
ఇత్యేతద్విశదీకర్తుం రాజదృష్టాంత ఉచ్యతే. 199

తా॥ అతనికర్మచేత నార్జింపబడిన నితరములవలన భోగ్యముపూర్వ మందు సంపాదింపఁబడుచున్నదని స్పష్టపఱచుటకై రాజదృష్టాంతము చెప్పఁబడుచున్నది. (శ్రుతియందు "యథారాజానమాయాంతముగ్రాః ప్రత్యేనసః సూతగ్రామణ్యోఽన్నైరిత్యాది వాక్యేన." అనియున్నది) దేశాంతరమువెళ్లి తిరిగివచ్చు రాజును సేవకులు ఎదుర్కొనునట్లని తా॥

శ్లో॥ రాజ్ఞా జీవితదానేన హ్యుగ్రాదయ ఉపార్జితాః,
ముమూర్షుణా భావిదేహబంధవః కర్మణార్జితాః. 200

తా॥ జీతము (వేతనము] నిచ్చిరాజుచేత నౌకరులు సంపాదింపఁబడిరి. చావసిద్ధునిచేత రాఁబోవుదేహబంధువులు కర్మతో సంపాదింపఁబడిరి. (ఉగ్ర—సూతకులమువాఁడు)

శ్లో॥ ఏవం పుత్రాదిభావాయ ప్రతీక్షంతేఽఖిలాః సదా,
ఋతావస్మిన్నమాయాతి బ్రహ్మ పుత్రాదిరూపతః. 201

తా॥ ఇట్లుపుత్రాదిరూపమునకై సర్వులు యెల్లప్పుడు కనిపెట్టుదురు. బ్రహ్మమీఋతువునందు బుత్రాదిరూపమున వచ్చునని కనిపెట్టుదురు.

శ్లో॥ నన్వింద్రియాణి ప్రేతస్య లీయంతే వపుషా సహ,
ఇత్యాహుస్తార్కికా బ్రహ్మ నిరుపాధిః కథం వ్రజేత్. 202

తా॥ ఓయీ! చనిపోయినవాని యింద్రియములు శరీరముతోఁగూడ నశించునని తార్కికులందరుగదా! ఉపాధిలేక బ్రహ్మమెట్లురాగలదు? (అనియాక్షేపము.)

శ్లో॥ ప్రాణోపాధిక ఏవాత్మా గచ్ఛతీతి వివక్షయా,
ప్రాణానామాత్మ సామీప్య గతిం వక్తి స్మృతౌ శ్రుతిః 203

తా॥ ఆత్మ ప్రాణోపాధికముగనే గమనించునని చెప్పుటకే ప్రాణము లకాత్మ సమీపమందు గమనమునకు శ్రుతిచెప్పును.

శ్లో॥ రాజానం ప్రయియాసంతమాభిముఖ్యేన సేవితుం:
ఆయాంత్యగ్రగాదయ స్తద్వత్ప్రాణానామాత్మ సంగతిః.

తా॥ ప్రయాణము సేయఁదలఁచిన రాజు నభిముఖముగా సేవిం చుటకై సారథి మొదలగు వారెట్లు సేవించుటకై సమీపించుదురో, యట్లాత్మను ప్రాణము లనుసరించును

శ్లో॥ తృతీయబ్రాహ్మణే ప్రోక్తా దేహే స్వప్నాదిసంసృతిః,
దేహాంతరేషు సంసారో ముక్తిశ్చాత్ర ప్రవక్ష్యతే.

తా॥ దేహమందు స్వప్నాది సంసారము తృతీయబ్రాహ్మణము జెప్పఁబడెను. అన్యదేహములందు సంసారము, ముక్తియునిచటఁ జెప్పఁ బడుచున్నది.

శ్లో॥ స ముమూర్షుర్యదా దేహేదౌర్బల్యం ప్రాప్యమూఢతాం
ప్రాప్నోతీవ తదా చక్షురాద్యా ఆయాంతి దేహినమ్.

తా॥ చావసిద్ధమైనవాఁడు దేహమందుఁ దౌర్బల్యము నెప్పుడు వితప్పినట్లుండునో యపుడు చక్షురాదులన్యజీవునిఁ గూర్చివచ్చును.

శ్లో॥ రాజదృష్టాంతతః ప్రోక్తాం ప్రాణానామాత్మసంగతిం,
అనూద్య తత్ప్రకారోఽత్ర విస్తరేణాభిధీయతే.

తా॥ రాజదృష్టాంతముతోఁ జెప్పిన ప్రాణములనొక, ఆత్మానుసరణముననువదించి యాప్రకారమిచట విస్తరించి చెప్పఁబడెను.

శ్లో॥ తేజో మాత్రాశ్చక్షురాద్యాః ప్రసృతా మస్త్యజాలవత్
జాగరేఽథ ముమూర్షుస్తాః సమాదాయ హృది ప్రవిశేత్.

తా॥ తేజోంశములగుచక్షురాదీంద్రియములుచేపవలలవలెఁ జాగరమం దుఁ బ్రసరింపబడినవి. మృతినొందువాఁడు వాటిని పట్టుకొని హృ మందుఁ జేరును.

శ్లో॥ అనుగృహ్ణాతి యః పూర్వం చాక్షుషః పురుషో రవిః,
భోగార్థమధునా సోఽయం భోగాభావాదు పేక్షతే.

తా॥ చాక్షుషపురుషుఁడైన యాసూర్యుఁడు పూర్వము భోగ మనుగ్రహించెనో యాతఁడిపుడు (మరణానంతరము) భోగములేక విడుచును.

శ్లో॥ ఇంద్రియస్యోపసంహారాదాదిత్యస్యాప్యపేక్షయా,
ఆత్మా ద్రష్టుమనాపద్యాదరూపజ్ఞో భవేత్త్రిధా, 210

తా॥ ఇంద్రియము లేనందునను, సూర్యునుపేక్షించినందునను, చూచుసామర్థ్యము లేనందున నాత్మ చూపురూపము నెఱుంగకపోవును.

శ్లో॥ అస్మిన్నర్థే సర్వలోకప్రసిద్ధిరభిధీయతే,
ఏకీభావాదయం నైవం పశ్యతీతి జగుర్జనాః. 211

తా॥ ఈ విషయమున సర్వలోకప్రసిద్ధి చెప్పఁబడును ఒక్కటైయుండుటం జూడలేఁడని జనులందురు, (శ్రు॥"— "ఏకీభవతి న పశ్యతీత్యాహు రేకీభవతి న శృణోత్యాహుః" ఇత్యాది గలదు.) (దీని తాత్పర్యము ముందు శ్లోకమునఁ గలదు.

శ్లో॥ చక్షుర్బుద్ధా వైక్యమేతి రవౌ రవ్యంశ ఏకతాం,
ఇంద్రియాంతరవద్దేవేష్వయం న్యాయో౽త్ర యోజ్యతామ్,

తా॥ చక్షుస్సు బుద్ధియందేకమగును. సూర్యునందు సూర్యాంశముకలియును. ఈన్యాయ మితరేంద్రియము లందు వాటి దేవతలందుఁ జూడ వలెను.

శ్లో॥ కృత్స్నప్రాణోథ సంహారే సంయుక్తస్య ముమూర్షతః,
నాడ్యగ్రం హృదయస్యాథ ప్రకర్షేణ ప్రకాశతే. 213

తా॥ చావసిద్ధమై ముడుచుకొనిపోవుచున్నవానియొక్క సర్వప్రాణము హృదయముయొక్క నాడిచివరను మిగులఁ బ్రకాశించును.

శ్లో॥ భావిదేహాత్మతా యస్య ప్రత్యక్చైతన్యబింబితా,
వాసనైవాత్మనస్సైషా ప్రద్యోతవచసోచ్యతే. 214

తా॥ ఎవని రాఁబోవు దేహస్వరూపము ప్రత్యక్చైతన్యమందుబింబమునొందెనో యది యాత్మయొక్క వాసనయే. అది ప్రకాశించుననుమాటతోఁ జెప్పఁబడెను.

శ్లో॥ స ఏష కర్మణో బుద్ధేః ప్రకాశో జాయతే మృతౌ,
స్వకర్మనిర్మితం లోకం తేనాత్మాయం ప్రపశ్యతి. 215

తా॥ కర్మవలనఁ బుట్టిన బుద్ధియొక్క యీప్రకాశము మరణమందుఁ గలుగును. దానిచేత నీయాత్మ స్వకర్మనిర్మితలోకమునుజూచును.

శ్లో॥ స్వప్నవత్ప్రాప్తతద్భావః పశ్చాద్దేహాద్వినిస్సరేత్,
గమ్యలోకానుసారేణ ద్వారం స్యాచ్చక్షురాదికమ్. 216

తా॥ స్వప్నము గనునట్లే తద్భావమును బొందినవాఁడై పిమ్మట శరీరమునుండి వెడలును. తాను జెందవలసిన లోకానుసారముగా చక్షురాది ద్వారముకలుగును. [జీవుఁడా ద్వారమునఁ బయలువెడలునని తా॥]

శ్లో॥ దేహాజ్జిగమిషుః ప్రాణసహితో నిర్గతః పునః,
సవిజ్ఞానో భవేత్పూర్వం హృది ప్రద్యోతనం యథా. 217

తా॥ ఈ దేహమునుండి యింకొక దేహమునకుఁ బోఁగోరినవాఁడు ప్రాణములతో నిర్గమించి, తరువాతహృదయమందున్న వాసనలెల్లుండునో యట్టి బుద్ధితోఁ గూడుకొనును.

శ్లో॥ పురా నాడీవిశేషేణ నిర్గంతుం జ్ఞానమీరితం,
గంతుం లోకవిశేషేఽథ పునర్విజ్ఞానమీర్యతే. 218

తా॥ ఏనాడినుండి బయలుఁజేరవలయునో దానిం దెలియుటకుఁ దగిన జ్ఞానముపూర్వమందుఁ జెప్పఁబడెను. ప్రకృతముం దేలోకమునకుఁ దాను బోవలెనో దానిం దెలిసికొనుటకు విజ్ఞానము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ హేతుర్జాగ్రద్వాసనాస్య స్వప్నారంభే యథా తథా,
జన్మాంతరారంభహేతుః కిం స్యాదితి తదుచ్యతే. 219

తా॥ స్వప్నారంభమునకు జాగ్రదవస్థావాసనకారణమెట్లో, యట్లు మఱియొక జన్మారంభమునకు హేతువేది యను విషయమిపుడు చెప్పఁబడుచున్నది.

శ్లో॥ విద్యా సంపాదితా తేన పురా కర్మ చ యత్కృతం,
యా వాసనా చ తత్సర్వం జన్మభోగ్యాది కారణమ్. 220

శ్లో॥ పూర్వమందు సంపాదించిన జ్ఞానము, చేయఁబడిన కర్మ, యప్పటివాసన, యివి యన్నియు పునర్జన్మమునకు భోగ్యములు మొదలగువానికిఁ గారణములగును.

తా॥ దేహం విద్యా పరిచ్ఛిద్యా దీదృశో దేహ ఇత్యథ,
వికర్తృ కర్మనోత్కృష్టే తు పూర్వప్రజ్ఞేహ పూర్వయోః. 221

తా॥ ఇటువంటి దేహము కావలెనని విద్య దేహము నెంచుకొనును.

(నిర్ణయించునని తా॥) ఇప్పటిలోకమునకును, బూర్వలోకమునకును పూర్వ ప్రజ్ఞయే వికారమును గలుగఁజేయు కర్మను మోయును.(లోక నిర్ణయమునకుఁ గర్మవాసనలను మోయు ప్రజ్ఞయే హేతువని తా॥)

శ్లో॥ సమర్థా సైవ తే యస్మాదుద్వోఢుం జ్ఞానకర్మణీ,
నరస్యాతః ప్రధానత్వాత్తాభ్యాం సా గృహ్యతే పృథక్. 222

తా॥ నరునిజ్ఞానకర్మలను మోయుటకు నేకారణమువలన బ్రజ్ఞసమర్థమగుచున్నదియో యాకారణములన నదియేప్రధానమగుచున్నది. గావున నారెంటికి వేరుగ నదిగ్రహింపబడుచున్నది. [అనఁగా నీరెండేకాక వాటినిధరించు ప్రజ్ఞ వేరుగాఁగలదని యంగీకరింపవలెనని తా॥]

శ్లో॥ సర్వగస్య మనోమాత్రగతిం బ్రూతేఽత్ర తార్కికః,
శ్రుతిస్తు స్వగతం బ్రూతే జలూకాఖ్య నిదర్శనాత్. 223

తా॥ సర్వవ్యాపియగు నాత్మకు మనస్సుతో మాత్రమే తార్కికుఁడు గమనమును చెప్పుచున్నాఁడు. శ్రుతి యన్ననోఁ జలగదృష్టాంతము చెప్పుచు నాత్మకు గమనమును చెప్పుచున్నది.

శ్లో॥ జలూకాహి తృణాగ్రస్థా స్వముఖేన తృణాంతరం,
అవలంబ్య వపుః శిష్టం సర్వంతత్రోప సంహరేత్. 224

తా॥ గడ్డిపఱకచివర నిలువఁబడి జలగతన నోటితోనింకొక తృణమును గఱచిపట్టి మిగిలిన శరీరమునంతటినిగూడఁ దీసికొనును.

శ్లో॥ లింగదేహోపాధిరాత్మా ధియా దేహాంతరం స్మరన్,
లింగోపాధికమాత్మానం ప్రాపయే దన్యదేహకమ్. 225

తా॥ లింగదేహమును యాధారముచేసికొనిన యాత్మ బుద్ధితోనన్యదేహమును స్మరించుచు లింగోపాధికమగు తన్ను యితరదేహమును జేర్చును.

శ్లో॥ నను దేహాంతరారంభే ఉపాదానం కిమాత్మనః,
ఏతద్దేహారంభకం యత్తద్వోతాన్యదీర్యతామ్. 226

తా॥ ఓయీ! అన్యదేహారంభమందాత్మకు నుపాదానమేమి? ఈదేహమునకు నారంభించినదేదో యదియేనా? లేక నింకొకటియా? చెప్పవలెను. (అని ప్రశ్న.)

శ్లో॥ స్వర్ణకారః సువర్ణాంశమాదాయాన్యం నవం నవం,
తస్యైవ కురుతే భూయ ఉపమృద్యాతియత్నతః 227

తా॥ సువర్ణభాగమునుదీసి బంగారపుపనివాఁడు వేరువేరు క్రొత్తక్రొత్తవస్తువు (మొదటిదానిని) చెడఁగొట్టి మరల మరల మిక్కిలిప్రయత్నముతో వస్తువులను జేయును.

శ్లో॥ పంచీకృతాస్తు భూతాంశాః స్థూలదేహస్య హేతవః,
అల్పత్వేనాతిసూక్ష్మాస్తైర్లింగం తిష్ఠతి వేష్టితమ్. 228

తా॥ పంచీకరణము చేయఁబడిన పంచభూత భాగములుస్థూలదేహమునకుఁ గారణములు. అల్పముకనుక నతి సూక్ష్మములైన యాభూతాంశములతోఁ జుట్టఁబడి లింగదేహముండును.

శ్లో॥ నిర్మితస్తైరయం దేహః పోషితః పితృవీర్యతః,
మృతౌ కంచుకవత్త్యాజ్యో బాహ్యాంశో వీర్యనిర్మితః. 229

తా॥ భూతాంశములతో నీదేహము నిర్మింపఁబడి తండ్రివీర్యమువలన బుష్టినొందినది. తండ్రివీర్యముచేత నిర్మింపఁబడిన బాహ్యభాగము కవచమువలె మరణకాలమందు విడువఁదగినది.

శ్లో॥ అధిష్ఠానారోప్యభాగౌ తేషు దేహేషు దర్శితౌ,
తాదృశౌ విశదీకర్తుం సవా ఇత్యాదికా శ్రుతిః. 230

తా॥ "సవాఅయమాత్మా బ్రహ్మవిజ్ఞానమయోమనోమయ" ఇత్యాది శ్రుతియందా దేహములం దధిష్ఠాన భాగమేదియో, యారోప్యభాగమేదియో యట్టివాటిని స్పష్టపఱచుటకై చెప్పఁబడెను.

శ్లో॥ యస్సంసారీ పురా ప్రోక్తస్స ఏవాయం స్వత స్స్ఫురన్,
సాక్షిచైతన్యరూపత్వాదధిష్ఠాన మనాత్మనః. 231

తా॥ పూర్వమందు సంసారియని యెవఁడు చెప్పఁబడెనో యతఁడే యితఁడు. స్వయముగాఁ బ్రకాశించుచు సాక్షిచైతన్య రూపుఁడగుటవలన నాత్మకధిష్ఠానమగుచున్నాఁడు.

శ్లో॥ విజ్ఞానం కర్తృతోపాధిఃమనః ప్రాణాదయోఽఖిలాః,
బహిర్బహిస్సమారోప్యాస్సర్వమారోపితం చితి. 232

తా॥ విజ్ఞానము, కర్తృత్వము, ఉపాధి మనస్సు, ప్రాణము యీమొ

దలగునవన్నియు నొకదానిపై నొకటిగా నారోపింపఁబడినవి. సర్వ మున్ను చిత్తు నందారోపింపఁబడినవి.

శ్లో॥ తద్యదిత్యాదినా సర్వశబ్దస్యార్థ ఉదాహృతః
ప్రత్యక్షవస్తున్యధ్యాసే సతీదంమయతా భవేత్. 233

తా॥ "తద్యథా పేశస్కారీ పేశసో మాత్రాము పాదాయాऽన్యన్నవతరం కల్యాణతరం రూపంతనుతే" ఇత్యాది శ్రుతియందు సర్వశబ్దార్థము చెప్పఁబడినది. ప్రత్యక్షవస్తువునందారోపము కలిగినప్పుడిదమ్మయత కలుగును.

శ్లో॥ పరోక్షవస్తున్యధ్యాసాదదోమయ ఇతీర్యతే,
ఆరోపోక్తి సమాప్త్యర్థమితిశబ్దః ప్రయుజ్యతే. 234

తా॥ పరోక్షవస్తు (దూరవస్తు) వునందధ్యాసమువలన నిదంమయత్వము చెప్పఁబడెను. ఆరోపము చెప్పుట సమాప్తియైనదనుటకు 'ఇతి' యనుపదము ప్రయోగింపఁబడెను.

శ్లో॥ ఇదమ్మయత్వం విస్పష్టంఐహికత్వాదుపేక్ష్య తత్,
అదోమయత్వం వ్యాచష్టే యథాకారీతి వాక్యతః. 235

తా॥ ఇదమ్మయత్వము స్పష్టమయ్యెను. ఐహికముగనుక దానినుపేక్షించి (విడిచిపెట్టి] 'యథాకారీయథాచారీ' త్యాది శ్రుతివాక్యమువలన నదోమయత్వమును వ్యాఖ్యానించుచున్నారు.

శ్లో॥ కరణం నిత్యకర్మ స్యాత్కామ్యం తు చరణం భవేత్.
కర్మ వా కరణే శక్తిశ్చరణం ప్రత్యయాత్మకమ్. 236

తా॥ నిత్యకర్మకరణమనఁబడును. కామ్యకర్మచరణమనఁబడును. క చేయుటయందు సామర్థ్యము కర్మయనఁబడును. కర్మయందు నమ్మకము కాని. కర్మజ్ఞానముకాని చరణమనంబడును.

శ్లో॥ వాసనా కర్మ విద్యా చ త్రయం జన్మప్రయోజకం,
ఉక్తం తత్ర ప్రధానత్వం కర్మణః శ్రూయతే పునః. 237

తా॥ వాసనయు, కర్మయు, విద్యయు ననుమూఁడును జన్మను గలిగించునవి. ఆమూటిలో గర్మ ముఖ్యమని శ్రుతియందు మరల చెప్పఁబడెను

శ్లో॥ పూర్వకాండపరా ఇత్థం కర్మప్రాధాన్యమూచిరే,
అథ వేదాంతశాస్త్రజ్ఞాః ప్రాహుః కామప్రధానతామ్. 238

తా॥ వేదమునందుఁబూర్వకాండము (యజ్ఞయాగాదికర్మలు) నందాసక్తికలవారు (పూర్వమీమాంసకులు) కర్మప్రధానము (జన్మకు) అని చెప్పిరి. ఇఁక వేదాంతశాస్త్రము తెలిసినవారు (జన్మకు) కామము ముఖ్యమందురు.

శ్లో॥ ఇత్యేతద్వివదీకర్తుం స యథేత్యుత్తరా శ్రుతిః,
కామః క్రతుః కర్మ జన్మేత్యేషామేవ క్రమో భవేత్. 239

తా॥ ఈసంగతని తేటపఱచుటకు "సయథాకామోభవతితత్క్రతుర్భవతి" ఇత్యాదిగాఁదరువాతశ్రుతికలదు. కామముతరువాత క్రతువు, పిమ్మటకర్మ అనంతరము జన్మమని యీనాలుగింటి వరుసకలదు,

శ్లో॥ రుచేరతిశయః కామ్యే విషయే క్రతురీర్యతే.
పాక్షికం ధర్మకామే స్యాత్కరోత్యేవ కృతౌ సతి. 240

తా॥ కామ్యమైనవిషయమందధికాసక్తి క్రతువనఁబడును. వికల్పముగాఁగూడ ధర్మకామమందును క్రతువనఁబడును ప్రయత్నముండగానే చేయును.

శ్లో॥ కామప్రాధాన్యదార్ఢ్యార్థం మంత్రస్యోదాహృతః శ్రుతౌ,
లింగ్యతే గమ్యతే సర్వంమనసాతోఽస్య లింగతా. 241

తా॥ కామము ప్రధానమనిదృఢపఱచుటకై శ్రుతిలోనిమంత్రమునకుదాహరింపఁబడెను. మనస్సుతో సర్వత్రిగమనించుటచేతను లింగమనఁబడెను. 'లింగ్యతే' యనుదానియర్థమును 'గమ్యతే' యనుమాటతో వివరించెను, (లిగిధాతువునకుఁగమనమర్థము) "తదేషశ్లోకోభవతి తదైవసక్తః సహకర్మణైతిలింగంమనోయత్ర నిషక్తమస్య" ఇత్యాది శ్రుతి.

శ్లో॥ యః పురా స్వప్నదృష్టాంతాత్పరో లోకో వివక్షితః
ఇతి త్వీత్యుపసంహారం తదుక్తేః కృతవాన్మునిః 242

తా॥ పూర్వమందు స్వప్నదృష్టాంతమువలన బరలోకము చెప్పదలఁచ

బడెను. 'ఇతి' యనుపదము; చెప్పినవిషయము నుపసంహరించుకొనుట కాపదముతో మునిచేయఁబడెను.

శ్లో॥ ముక్తిః సుషుప్తిదృష్టాంతాన్మునినా యా వివక్షితా,
మునిరారభతే వక్తుం తామథేత్యాదివాక్యతః. 243

తా॥ సుషుప్తిదృష్టాంతముచేత నేముక్తినిముని చెప్పఁదలఁచెనో దానిఁ జెప్పుటకు "అథాకామయమానో" ఇత్యాది వాక్యముతో నారంభించుచున్నాడు.

శ్లో॥ పూర్వోక్తకామివైషమ్యమథశబ్దేన సూచ్యతే,
కామీ సంసరతీత్యుక్తం కామాభావే విముచ్యతే. 244

తా॥ పూర్వమందుఁజెప్పిన కామముకలవాఁడు సంసారదుఃఖమునొందునని చెప్పినదేమరల 'అథ' శబ్దముతో సూచించెను. 'కామీసంచరతి' యని పూర్వముచెప్పెను. (కనుక] కామములేనివాడు ముక్తినొందును (అని తా॥)

శ్లో॥ పరమానందరూపత్వమాత్మనశ్చేద్విబుధ్యతే.
కుతః కామయతే భోగ్యం తతో బోధాదకామతా. 245

తా॥ ఆత్మయొక్క పరమానందరూపము తెలియఁబడినట్లయిన భోగ్యము నేలకోరును? కనుక బోధమువలననే కామమువిడిచెనని తా॥

శ్లో॥ బోధలభ్యమకామత్వం యథాకామేత్యసూత్రయత్,
యోకామ ఇత్యాదినైతత్సూత్రం వివ్రియతే స్ఫుటమ్. 246

తా॥ బోధవలనఁగామరాహిత్యము కలుగునని 'యథాకామీ' త్యాదిశ్రుతియందుసూత్రించెను. 'యోకామ' ఇత్యాది శ్రుతిలో నాసూత్రమును స్పష్టముగావివరించెను.

శ్లో॥ యోకామస్తస్యన ప్రాణా ఉత్క్రామంతీతి యోజనా.
సంసృతిః కామినో యద్వదకామో ముచ్యతే తథా. 247

తా॥ ఎవఁడుకామములేనివాఁడో వానిప్రాణము లుత్క్రమణముచేయవు. కామవంతునకు సంసారమెట్లో కామములేనివాఁడట్లు ముక్తినొందును.

శ్లో॥ దృష్టానుశ్రావికో బాహ్యాకామా యస్య న సంత్యసౌ,

అకామస్త్వాద్భృతత్వం తు నిష్కామత్వేన సిధ్యతి. 248

తా॥ చెప్పఁబడిన దానిననుసరించిన బాహ్యకామము లేనివాఁడవో వాఁడకాముఁడు. అట్టిభావము నిష్కామత్వముతో సిద్ధించును.

శ్లో॥ విభ్రమహేత్వాదితాః కామాః ప్రత్యక్త్వవివేకినః,
యస్మాద్వినిర్గతా సోఽయం నిష్కామ ఇతి భణ్యతే. 249

తా॥ భ్రాంతివలనఁగలిగించు కామములు ప్రత్యక్త్వము తెలిసినవాని కేవనికుండవో వాఁడు నిష్కాముఁడనంబడును.

శ్లో॥ ఆప్తకామత్వతః సిద్ధ్యేబుద్ధేః కామవినిర్గమః,
అప్రాప్తౌ కామ్యమానస్య కామః కోఽపి న నిఃసరేత్. 250

తా॥ అన్నికామములు తనకు సిద్ధించినందున బుద్ధినుండి కామములు తొలఁగుట; కామములన్నియుఁ దనకు లేనప్పుడు కోరికలు కలవానికే కామమును తొలఁగదు.

శ్లో॥ ఏవం సత్యాప్తకామత్వం నిష్కామత్వస్య సాధనం,
కామాప్త్యాత్వాప్తకామత్వమేవ హేతుర్న చేతరత్. 251

తా॥ ఇట్లుకాఁగా నాప్తకామత్వము (అన్నికోర్కెలు సిద్ధించుట) నిష్కామత్వమునకు (ఏకోరిక లేకుండుటకు) కారణము. కోర్కెలుబహుపొందుటకు నాప్తకామత్వమే హేతువు. మఱేదియునుగాదు. (ఆగవఱకతనికిఁ గామములేనపుడతనికి నాప్తకామత్వ మెట్లుండునని తా॥)

శ్లో॥ నిరుపాధి పరానంద ఆత్మేతి శ్రుతిసమ్మతః,
ఆనందాః సర్వభూతానాం తస్మిన్నంతర్భవంతి హి. 252

తా॥ ఉపాధిరహితమైన (అనఁగ అపరిమితమైన) పరమానందము యాత్మస్వరూపమని శ్రుతియంగీకరించినది. అన్నిభూతముల యానందములు నాపరమానందము నందంతర్భూతములైయున్నవి.

శ్లో॥ పుత్రాదిజన్యా ఆనందా అపి తస్మిన్నవస్థితాః,
తథా విద్యాత్మకామోఽయమాప్తకామో భవేదయమ్. 253

తా॥ పుత్రుఁడుమొదలగు వారివలనఁగలిగిన యానందములన్నియు నా యానందమందున్నవి. అట్టితఁడు విద్యాత్మకాముఁడగును; ఆప్తకాముఁడునగును.

శ్లో॥ య ఈదృగాప్తకామో యః స నిష్కామో భవేత్తతః,
నిష్కామత్వాదకామః సన్సంసారాత్ప్రవిముచ్యతే. 254

తా॥ ఇట్టియాప్తకాముఁడెవ్వఁడో వాఁడునిష్కాముఁడగును నిష్కాముఁడు కనుకనే యకాముఁడై సంసారమునుండి విముక్తుఁడగును.

శ్లో॥ ఉత్పన్నతత్త్వజ్ఞానస్య ప్రాణా అజ్ఞానబాధనాత్,
నోత్క్రామంతి న తిష్ఠంతి న చ నశ్యన్త్యహేతుతః. 255

తా॥ తత్త్వజ్ఞానముకలిగినవానికి నజ్ఞానములేనందున ప్రాణములుత్క్రమింపవు ఉండవు. కారణములేనందున నశింపవు.

శ్లో॥ బంధస్య కల్పితత్వేన తన్ముక్తిరపి కల్పితా,
ఇత్యభిప్రాయమాచష్టే బ్రహ్మైవేత్యాదివాక్యతః, 256

తా॥బంధముకల్పితము కనుక దానిముక్తియుఁగల్పితమను యభిప్రాయమును "బ్రహ్మైవ" యనువాక్యము చెప్పుచున్నది. ("బ్రహ్మవిద్బ్రహ్మైవభవతి") అని శ్రుతివాక్యము.

శ్లో॥ అవిద్యాధ్వస్తిమాపేక్ష్య సమ్యగ్జన్మమాత్రతః,
ఆత్మా బ్రహ్మైవ సన్నాప్నోద్బ్రహ్మేత్యేతేతి సుస్థితమ్. 257

తా॥ అవిద్యయొక్క ధ్వంసమునుగోరి తత్త్వజ్ఞానముపుట్టినమాత్రముచేత నాత్మ (యదివఱకు) బ్రహ్మమగుచునే ప్రత్యక్షముగా బ్రహ్మమును బొందుచున్నదనుట బాగుగనున్నది (అనఁగానదివఱకుఁబరోక్షముగానున్న యాత్మబోధవలన బ్రత్యక్షముగాఁబొందబడినదను యభిప్రాయము శ్రుతిచెప్పును.]

శ్లో॥ ఇత్యేతత్సర్వవేదాంత సర్వస్వం బ్రాహ్మణోదితం.
అస్యైవార్థస్య దార్ఢ్యార్థం మంత్రోదాహరణం భవేత్. 258

తా॥ ఇట్లని సర్వవేదాంతములయొక్క సర్వస్వముబ్రాహ్మణమందు జెప్పఁబడినది. ఈ యర్థము దృఢపడుటకు మంత్రముదాహరింపఁబడెను,

శ్లో॥ కామినః సర్వ సంసారః పురామంత్రేణ వర్ణితః,
అకామస్య విమోక్షోఽత్ర తథా మంత్రేణ వర్ణ్యతే. 259

తా॥ కామవంతునకు సర్వ సంసారము పూర్వమంత్రముతో వర్ణిం

పంబడెను. కాముకులేని వానికి మోక్ష మిచట మంత్రిములతో వర్ణింప
బడెను.

శ్లో॥ ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ముచ్యంతే నిఖిలా యదా,
తదానీమమృతో భూత్వా బ్రహ్మైవాత్ర సమశ్నుతే. 260

తా॥ పురుషునియొక్క హృదయమందుఁగల కామములన్నియు నెపు
డు విడువఁబడుచున్నవో. యపుఁడమృతుడై బ్రహ్మము నే యిందనుభ
వించుచున్నాఁడు.

శ్లో॥ నను బ్రహ్మాశ్నుతేఽత్రేతి జీవతో ముక్తిరీరితా,
జీవత్వే కో విశేషోఽస్య బంధాన్ముక్తా వితీర్యతామ్. 261

తా॥ ఇచట బ్రహ్మము ననుభవించుననుట జీవించుచున్నవానికి ము
క్తి చెప్పఁబడెనని యంటివికదా! బ్రతికి యుండియు ముక్తినొందుట
యందు విశేషమేమి? (అని ప్రశ్న] చెప్పుము.

శ్లో॥ అభిమానః పూర్వమాసీద్దేహాదావధునా తథా,
నాస్తీత్యత్రోతి విస్పష్టః సర్పదృష్టాంత ఉచ్యతే. 262

తా॥ దేహాదులందభిమానము పూర్వమందుఁగలదు. ఇపుడట్లులేదని
నందుకు సర్పదృష్టాంతము చెప్పఁబడెను.

శ్లో॥ ప్రత్యగ్జ్ఞానశిఖిధ్వస్తే మిథ్యాజ్ఞానే సహేతుకే,
నేతి నేతి స్వరూపత్వాదశరీరో భవత్యయమ్. 263

తా॥ హేతువుతోఁగూడ మిథ్యాజ్ఞానము ప్రత్యగ్జ్ఞానాగ్ని చేత ధ్వంస
ము నొందగా "నేతి నేతి" స్వరూపము కనుక నిది యశరీరము.

శ్లో॥ స్థూలదేహం పరిత్యజ్య లింగదేహాయుతో యది.
మృతస్తదా స్యాన్న త్వేవ మమృతోఽసావతో భవేత్, 264

తా॥ స్థూలదేహమును విడిచిపెట్టి లింగదేహముతోఁ గూడినదైన
చో మరణములేనివాఁడగును, ఇట్లు కాఁగా నితఁడమృతుఁడందులకే
యయ్యెను.

శ్లో॥ ప్రకృష్టచేష్టాహేతుత్వాత్ప్రాణస్యోక్తః ప్రాణశబ్దతః,
హ్యేవాన్యాదిపి ప్రోక్తం చేష్టాహేతుత్వమాత్మనః. 265

తా॥ అధికచలనమునకుఁ గారణమగుటవలనఁ బ్రాణశబ్దముతో సా

క్షి చెప్పఁబడెను. "[illegible] [illegible]
ను చెప్ప [illegible] [illegible]

శ్లో॥ సాక్షిణో [illegible] బ్రహ్మ [illegible] [illegible],
సంసర్గశంకానుత్పత్తిమేన కారణే [illegible] యుజ్యతే. 266

తా॥ సాక్షికి బ్రహ్మరూపత్వమును "[illegible]" యని చెప్పఁబడెను సంబంధముగలదను శంకపోఁగొట్టుటకుఁ "ఏవ" శబ్దము ప్రయోగింపఁబడినది,

శ్లో॥ సంయోగస్స మవాయో వా నైవ బ్రహ్మాత్మనోరిహ,
అఖండైకరసత్వం తు భవతీతి వివక్షితమ్. 267

తా॥ సంయోగసంబంధము కాని, సమవాయ సంబంధముకాని యిచట నాత్మకును, బ్రహ్మమునకును లేదు. అఖండైకరసత్వమున్నదని చెప్పఁదలఁపబడెను. ఏకమగుటచే సంయోగములేదు. అవయములేనందున సమవాయములేదు.]

శ్లో॥ తదేవ విశదీకర్తుం తేజ ఏవేత్యుదీర్యతే,
చైతన్యం తేజ ఇత్యుక్తం తచ్చైకముభయోరపి. 268

తా॥ దానినే స్పష్టపఱచుటకు తేజస్సని చెప్పఁబడెను. చైతన్యము తేజస్సనియుఁ జెప్పఁబడెను. రెంటికినది యొక్కటియే లక్షణము.

శ్లో॥ అవిద్యాదినివృత్తిశ్చ చైతన్య వ్యతిరేకతః,
నాస్తీత్యేవ మభిప్రాయ ఏవకారేణ సూచ్యతే. 269

తా॥ చైతన్యమునకు వేఱుగా నవిద్యాదుల నివారణములేదనుయభిప్రాయము 'ఏవ' కారణముచేతఁ జెప్పఁబడెను.

శ్లో॥ తత్వ విద్యారసాకృష్టః శ్రోతుం వాంఛతి సంగ్రహాత్,
సాధనాన్యపి విద్యాయాః శ్రోతుమిచ్ఛతి భూపతిః. 270

తా॥ తత్వవిద్యయందున్న ప్రీతిచేత నాకర్షింపఁబడి సంగ్రహముగా వినఁదలఁచెను. విద్యయొక్క సాధనములను జనకుఁడు వినఁగోరెను.

శ్లో॥ ఏతత్సర్వం వివక్షుః సన్మని స్సంగ్రహరూపిణః,
శ్లోకానుదాహరత్తత్ర [illegible] [illegible]. 271

తా॥ మీనముచేసిన చెప్పఁబడినవాఁడగుటకుముని సద్గురుఁడగుట ముగా॥ యుక్తశ్లోకములనుదాహరించుచు. అనిర్దిష్టసమాప్తియను జెప్పె ను. (శ్రుతి)యందుగల శ్లోకములు గలవు,

శ్లో॥ శ్లోకేనాద్యేన యచ్ఛంకాకం ప్రోక్తం ప్రస్మిన్నస్మాదనంతరం,
ఉపన్యస్యాపి సిద్ధాంతం ప్రాహ శ్లోకాంతరేణ సః. 272

తా॥ మొదటిశ్లోకముతో నేమార్గము చెప్పఁబడెనో, దానియందు మ ఱియొకమతము నుపన్యసించి, మఱియొక శ్లోకముతో సిద్ధాంతమును దెలుపు చున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మవిన్ముక్తిమాప్నోతి తేన బోధాత్మనా యథా,
పుణ్యకృత్తైజసశ్చాపి భూత్వాఽథ బ్రహ్మవిద్భవేత్. 273

తా॥ బ్రహ్మవేత్తముక్తినొందును, ఆబోధరూపమున నెట్లు పుణ్యము చేసినవాఁడు తొలుత తైజసుఁడయి పిమ్మట బ్రహ్మవేత్తయగును.

శ్లో॥ తేజశ్శబ్దేన సంశుద్ధా బుద్ధిరేవాభిధీయతే,
పుణ్యే కృతే బుద్ధిశుద్ధో విద్యా స్యాత్స్మర్యతే తథా. 274

తా॥ తేజస్సనఁగా శుద్ధమగు బుద్ధియే చెప్పఁబడును, పుణ్యముచేయ గాఁ బుద్ధి శుద్ధమైనప్పుడు విద్యకలుగును. [స్మృతి కలుగును,) ఆవిషయ ము స్మృతియందుఁ జెప్పఁబడుచున్నది.

శ్లో॥ యత్పుణ్యం బుద్ధిశుద్ధ్యర్థం యో యోగశ్చాత్మబోధకృత్,
శ్లోకే ద్వితీయే తౌ ప్రోక్తౌ తృతీయే త్వన్యథోచ్యతే. 275

తా॥ బుద్ధిశుద్ధికొఱకు నేపుణ్యము కలదో, యే యోగమాత్మబోధ కలిగించునో, యారెండును రెండవ శ్లోకమందుఁ జెప్పఁబడెను. మూఁ డవశ్లోకమందు వేఱుగాఁ జెప్పఁబడుచున్నది.

శ్లో॥ యత్కామ్యం కర్మయోగశ్చ యోఽణిమాదిప్రదో ధ్రువం,
తత్సంసారస్యైవ హేతుర్న ముక్త్యై ప్రయుజ్యతే. 276

తా॥ కామ్యమేదియో అణిమాదులనిచ్చు కర్మయోగమేదియో యారెండును నాసంసారమునకే హేతువులు. ఇయ్యవిముక్తి నుపయో గింపవు ప్రతిబంధకములే.

శ్లో॥ యుజ్యతే ముక్తిభాగ్యోఽయం తత్త్వబోధప్రదానతః,

జన్మప్రవాహ ఏవాతః చతుర్థే శ్లోక ఈర్యతే. 277

తా॥ ఈముక్తభావము తగియున్నది. తత్వజ్ఞానములేనందునవలన జన్మప్రవాహమేకలదు. అనినాల్గవశ్లోకములో జెప్పఁను.

శ్లో॥ బ్రహ్మానుభవయుక్తానాం విశేషో దుఃఖసంక్షయః,
శ్లోకేన పంచమేనాత్ర విస్పష్టమభిధీయతే. 278

తా॥ బ్రహ్మానుభవముకలవానికి దుఃఖమునశించుటయే విశేషమని యైదవశ్లోకమున స్పష్టముగాఁజెప్పఁబడెను.

శ్లో॥ న దుఃఖక్షయ ఏవాస్య కింతు విశ్వస్య కర్తృతా,
సర్వలోకాత్మతా చేతి షష్ఠే శ్లోక ఉదీర్యతే. 279

తా॥ బ్రహ్మవేత్త దుఃఖనాశమొకటియేగాదు. మఱియేమన—ప్రపంచమునకుఁగర్తయగుట; సమస్తలోకస్వరూపము తానగుట;—ఈ రెండువిషయములాఱవశ్లోకమందుఁజెప్పఁబడెను.

శ్లో॥ శాస్త్రాధికారయుక్తేఽస్మిన్దేహే విద్యాత్పరం పదం,
అన్యథాఽనర్థ ఇత్యేవం సప్తమే శ్లోక ఈర్యతే. 280

తా॥ శాస్త్రమును విచారించుట కధికారముగల యీదేహమందుఁ బరమపదమునుదెలియవలెను. అట్లుకానపుడనర్థమేయని యిట్లుసప్తమ శ్లోకమందుఁజెప్పఁబడుచున్నది.

శ్లో॥ గర్భప్రవేశాదిరూపా జుగుప్సా నాత్మవేదినః,
ఇత్యేషోఽర్థోఽష్టమే శ్లోకే విస్పష్టమభిధీయతే. 281

తా॥ ఆత్మవేత్తకు గర్భప్రవేశాదిరూపమైన యసహ్యముకలుగదు. అని యెనిమిదవశ్లోకములో స్పష్టముగాఁజెప్పఁబడెను.

శ్లో॥ నిశ్శేషవిక్రియాహేతుః కాలాతిక్రమహేతుతః,
దేవైరుపాస్య ఇత్యేతన్నవమే శ్లోక ఉచ్యతే. 282

తా॥ సమస్తవికారములకు హేతువును గాలాతిక్రమమునకు హేతువని దేవత లుపాసింపఁదగునని తొమ్మిదవశ్లోకమునందు నెప్పఁబడినది.

శ్లో॥ చేతనాచేతనాధార ఆత్మాస్య బ్రహ్మతోచితా,
ఇతి దర్శయితుం శ్లోకం దశమం శ్రుతిరబ్రవీత్. 283

తా॥ తత్త్వ చేతసాచేతన మూలకోభాంతము. అట్టి పత్యంగములు యుచితము. అనువాదించుటకుఁబదియవశ్లోకమును శ్రుతి చెప్పెను.

శ్లో॥ ప్రాణాదిసంఘ ఆత్మా స్యాదేతస్య బ్రహ్మతా కథం,
ఇత్యాశంక్యోత్తరం శ్లోక ఏకాదశ ఉదీర్యతే. 284

తా॥ ప్రాణము మొదలగువాటి సముదాయమాత్మకదా! అది బ్రహ్మమెట్లగును? అనియాక్షేపించుకొని పదునొకండవశ్లోకములో దానికుత్తరము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ తస్యాస్య దర్శనోపాయః కఃస్యాదిత్యభిచోదితే,
శ్లోకేన ద్వాదశేనాహ మనసైవేతి నిర్ణయమ్. 285

తా॥ అట్టియీ బ్రహ్మముయొక్క దర్శనమునకు నుపాయమేది యగునని యడుగగాఁ బండ్రెండవశ్లోకముతో 'మనసైవానుద్రష్టవ్యం' మనస్సుతోనే చూడవలెనని నిర్ణయమును చెప్పెను.

శ్లో॥ అత్యంతభేదాభావేఽపి భేదాభేదౌ తయోరితి,
మతం వారయితుం శ్లోకస్త్రయోదశ ఇహోచ్యతే. 286

తా॥ ఆత్మకును, బ్రహ్మమునకు నత్యంతము లేకున్నను, యీరెంటికిని భేదాభేదములు రెండునుగలవను మతమును కాదనుటకుఁబదుమూడవ శ్లోకమిచటఁజెప్పఁబడినది.

శ్లో॥ బోధాదూర్ధ్వం చ కర్తవ్యమస్తీత్యాశంక్య వార్యతే.
చతుర్దశేన శ్లోకేన సంగ్రహోత్ర సమాప్యతే. 287

తా॥ జ్ఞానముకలిగినతరువాతనుఁజేయవలసినది కలదను శంకను వారించుటకుఁబదునాల్గవశ్లోకమిట్లు సంగ్రహార్థము సమాప్తిఁ జేయఁ బడుచున్నది.

శ్లో॥ మంత్రిబ్రాహ్మణసంఘేన యత్తత్వం ప్రాప్నుహూపితం,
తద్విద్యాసాధనం సర్వం ముని శేష పివక్షతి. 288

తా॥ మంత్రములు, బ్రాహ్మణములను వాటితో నేతత్త్వము మొదట చెప్పఁబడెనో, యీవిద్యకు సాధనము ముని చెప్పదలఁచెను.

శ్లో॥ తత్రాదౌ వేదతత్వస్యానువాదేన పరిస్ఫుటమ్,
నిగూహ్యతే స్వగాపం తత్స వా ఇత్యాదివాక్యగః 289

తా॥ తొలుత వేదతత్త్వముయొక్క యనువాదముచేత స్పష్టముగా స్వరూపము 'సవాఏషమహానజ' యిత్యాది వాక్యముతోఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మత్వాదేవ జీవస్య భ్రాంతజీవత్వవారణాత్,
వశిత్వాద్యా జీవధర్మాః శిష్యంతే సోఽయమీశ్వరః. 290

తా॥ జీవుఁడుబ్రహ్మము కనుక భ్రాంతికలవాఁడు కాఁడనివారించుట వలనవశిత్వాది జీవధర్మము శేషించును. అతఁడేయీశ్వరుఁడు (ఆవశిత్వాది ధర్మములుకల జీవుఁడీశ్వరుఁడనంబడును]

శ్లో॥ జీవత్వవద్వశిత్వాద్యాః యద్యపి భ్రాంతికల్పితాః,
తథాప్యేతే సమీచీనాః స్వప్నే పుత్రాత్యయో యథా. 281

తా॥ జీవత్వమువలెనే వశిత్వాదులు విచారింపఁగా భ్రాంతికల్పితము లేయగును. అయినప్పటికిని స్వప్నమందు బుత్రనాశమెట్టిదో యట్టిదగును

శ్లో॥ అత ఏవ హి జిజ్ఞాసుం ప్రరోచయితుమీరితైః,
వశిత్వాద్యైః ప్రేర్యతేఽసౌ యజ్ఞాదౌ జ్ఞానసాధనే. 292

తా॥ వశిత్వాదిఫలములతో జిజ్ఞాసువును శాస్త్రముప్రేరేపిఁచును కనుకనే వాటితో ప్రేరేపింపఁబడినవాఁడై యితఁడు యాగమునకు జ్ఞానమునకుఁబ్రేరేపించును.

శ్లో॥ జీవధర్మాశ్చేశధర్మాః సంతీత్యేతన్న మే మతం,
అసతామేవ తేషాం తు భానం మాయికమిష్యతే, 293

తా॥ జీవధర్మములు యీశ్వరధర్మములునున్నవది నామతముకాదు, అవిలేనివేయని మాయామయమైనవని చెప్పఁబడుచున్నవి.

శ్లో॥ కాదాచిత్కే సతోఽసత్తేత్యేష నాశో న తేష్వతః,
కాలత్రయా సత్వబోధ రూపో బంధస్తు సంభవేత్. 294

తా॥ అసత్తు సత్తునకొకానొకప్పుడుకలుగును. వాటియందందువలన నాశములేదు. కాలత్రియమందు లేదనుబాధ సంభవించును.

శ్లో॥ బాధితా అపి భాసంతే సామగ్రీసంభవే సతి,
ఆరబ్ధాశేష సామగ్రీవినివృత్తౌ న భాసనమ్, 295

తా॥ బాధింపఁబడినప్పటికిని ధర్మములు, సాధనసామగ్రి సంభవించి

నపుడు భాసించును. ఆరంభించిన సామగ్రి యయిపోయినప్పుడు భాసింపవు.

శ్లో॥ నివృత్తత్వాజ్జీవధర్మా భాసంతే నైవ కస్యచిత్,
అనివృత్తా ఈశధర్మా అకర్మాపాదితత్వతః, 296

తా॥ జీవధర్మములు నివర్తించుటవలన నెవనికిని భాసింపవు. ఈశ్వరధర్మములు కర్మనుగలిగింపనందున నివర్తింపవు.

శ్లో॥ భాంతి తే త్వీశ్వరస్యాపి బద్ధానాం చ స్వబుద్ధితః,
ఈశ్వరస్య హి లీలా తైర్బద్ధానాం త్వితివిస్మయః 297

తా॥ అవియీశ్వరునకుఁగూడ భాసించును. బద్ధులైన జీవులబుద్ధివలన నవికలుగును. వాటిచేత బద్ధులకు నీశ్వరునిలీలయని యాశ్చర్యము.

శ్లో॥ సర్వేశ్వరాదికః పూర్వశేషశ్చేదుపసంహృతిః,
ఉత్తరస్య తు శేషత్వే బుభుత్సావిషయో భవేత్. 298

తా॥ సర్వేశ్వరాదికము, పూర్వశేషముగానియుండెనా? ఉపసంహారము. ఉత్తరశేషముకలిగినపుడు తెలిసికొందునను నిచ్ఛకువిషయమగును.

శ్లో॥ యః సర్వేశత్వాదిలక్ష్యస్తం వేదాధ్యయనాదిభిః,
జ్ఞాతుమిచ్ఛత్యవిజ్ఞాతః స ఏవార్థో యతస్తతః. 299

తా॥ సర్వేశ్వరాదులచేతఁజూడఁదగినవాఁడెవ్వఁడో యాతనిని వేదాధ్యయనాదులచేతఁదెలియదలఁచును. ఎందువలన నాయర్థము తెలియఁబడలేదో యందువల్లను (తెలియఁదలఁచును)

శ్లో॥ బహిరంగం కర్మజాతం సన్యాసస్యాంతరం గతాః,
పరిత్యాసన్నా శాంతిదాంతిక్షాంత్యాద్యా ఇత్యసౌ క్రమః. 300

తా॥ కర్మలసముదాయమంతయు బహిరంగము. శాంతి, దాంతి, క్షాంతి మొదలగునవి సమీపమందున్నవగుటవలన సన్యాసమునకంతరంగములు. [కర్మలు సన్యాస బహిరంగములు) ఇదివరుస.

శ్లో॥ ప్రత్యక్ప్రవణతాం బుద్ధేః కర్మాణ్యుత్పాద్య శుద్ధితః,
కృతార్థాన్యస్తమాయాంతి ప్రావృడంతే ఘనా ఇవ 301

తా॥ శుద్ధివలన బుద్ధికిప్రత్యగాత్మకభిముఖముగు దానిఁగాఁ జేసి కర్మ

లు కృతార్థములగుచు, వర్షాకాలాంతమందు మేఘములు నశించినట్లు నశించుచున్నవి.

శ్లో॥ సామర్థ్యమీదృక్చేదస్తి కర్మణాం తర్హి కిం తవ,
జ్ఞానేనేతి న వక్తవ్యం మునిత్వార్థ మపేక్షణాత్. 302

తా॥ (చిత్తశుద్ధిద్వారా ముక్తికి సాధనమైన ప్రత్యక్ప్రవణబుద్ధినిగలిగించు) సామర్థ్యమే కర్మలకుండినట్లయిన జ్ఞానముచేత నీకేమి ప్రయోజనముకలదని యనవలదు. మునియగుట కదికావలసియున్నది.

శ్లో॥ బుభుత్సన్తేఽయమాత్మానం సర్వైర్యజ్ఞాదికర్మభిః
ఏతమేవ విదిత్వాసౌ మునిర్భవతి నాన్యథా. 303

తా॥ సకలమైన యజ్ఞాదికర్మచేత నతఁడాత్మను దెలియఁదలఁచును. ఈయాత్మను దెలిసియేమునియగును. మఱియొకవిధమున మునికానేరఁడు.

శ్లో॥ అరుచిప్రతిబంధస్య కర్మభిః ప్రక్షయే సతి,
గృహస్థో వా పరివ్రాడ్వా శాస్త్రేణాత్మానమీక్షతే, 304

తా॥ (ఆత్మయందు) ఇష్టములేకుండఁజేయుప్రతిబంధము. నిష్కామకర్మవలన నశింపఁగాఁగృహస్థుఁడుగాని సన్యాసిగాని, వేదాంత శాస్త్రముచేత నాత్మను దెలియును.

శ్లో॥ జనకోషస్తగార్గ్యాదేర్న స్యాద్వేదనమన్యథా,
సులభం తు పరివ్రాజో బహువిక్షేపవర్జనాత్. 305

తా॥ జనకుఁడు, ఉషస్తుఁడు, గార్గిమొదలగువారికి మఱియొకవిధముగా జ్ఞానములేకపోవును. సన్యాసికి విక్షేపముండదు కనుక జ్ఞానము సులభము.

శ్లో॥ సోఢ్వాపికర్మవిక్షేపం చిత్తైకాగ్ర్యక్షమో యది,
తదా వేత్తు గృహస్థోఽపి పరివ్రజత్వన్యథా పుమాన్. 306

తా॥ కర్మవిక్షేపమును సహించి చిత్తమునేకాగ్రముచేయ సమర్థుఁడయ్యేనేని గృహస్థుఁడును యాత్మను దెలియవచ్చును. అట్లుకానపుడు పురుషుఁడు సన్యసించుఁగాక!

శ్లో॥ అతో విదిత్వేతి వాక్యం సామాన్యవిషయం భవేత్,
పరివ్రజన్తీతి వాక్యం తు విశేషేణ ప్రవర్తతే. 307

తా॥ వసంతపేసకెన్ (–) ప్రవిశంతి) యనువాక్యము సామాన్యవిషయము
ఏ. ప్రవ్రజంతి (–సన్యసింతురు) యనువాక్యము విశేషప్రవృత్తి కలది
నంగా(జాలమంది సన్యసించియే యాత్మను దెలియుదురు ఎవరో
ందఱు గృహస్థులుమాత్రమే యాత్మను(దెలియుదురనితా॥)

శ్లో॥ సకృద్బోధో వేదనం స్యాన్మునిత్వం జ్ఞానశీలతా,
అజ్ఞానహానిర్బోధాత్స్యాజ్జీవన్ముక్తిర్మునిత్వతః. 308

తా॥ ఒకమాఱాత్మను(దెలియుట వేదనమన(బడును. జ్ఞానస్వభావ
కలవాడుముని. బోధవలననజ్ఞానము నశించును. మునియగుటవలన
న్ముక్తి కలుగును.

శ్లో॥ బుద్ధోఽపి న మునిః స్యాచ్చేద్విద్వత్సన్యాసమాచరేత్,
ఏతద్ధ స్మేతి వాక్యేన తదేతదభిధీయతే. 309

తా॥ ఆత్మను(దెలిసినవా(డును మునికానిచో విద్వత్సన్యాసము నాచ
వలయును. "ఏతద్ధస్మ" యనువాక్యముచేత నదియే చెప్ప(బడు
న్నది.

శ్లో॥ పరివ్రాడ్భిర్బుద్ధ ఆత్మా కీదృగిత్యభిశంకితే,
సఏష నేతి నేతీతి శ్రుతిః ప్రాహోత్సుకా సతీ. 310

తా॥ సన్యాసులచేత(దెలియ(బడిన యాత్మయెట్టిదని శంకింప(గా నేది
తి నేతి' యన(బడెనో అదియే యీయాత్మయని శ్రుతియుత్సాహము
ందగుచు(జెప్పుచున్నది.

శ్లో॥ నను భిక్షాదినా దేహపోషణాదౌ సమే సతి,
ఆత్మతత్త్వవిదః కోఽతిశయో మూఢాదితీర్యతామ్. 311

తా॥ ఓయీ! భిక్షాటనము మొదలగువాటివలన దేహపోషణాదులు
మూఢునికి, జ్ఞానికి) సమానములైయున్నవి కనుక నాత్మతత్త్వవేత్తకు
ూఢునికంటె నాధిక్యమేమియో చెప్పుము.

శ్లో॥ సర్వేషామపి మూఢానాం చిత్తే స్తః పుణ్యపాపయోః,
ఏతమేవైకమాత్మజ్ఞం చిత్తే ద్వే ప్రాప్నుతో నహి. 312

॥మూఢులందఱకును పుణ్యమందును పాపమందును రెండుమనస్సులుం
ను. ఒక్క యీయాత్మవేత్తనుమాత్రము రెండుమనస్సులు పొందవు.

శ్లో॥ ఉభే ఉ హైవేతి సూక్తే [illegible]
అతిక్రామతి తత్త్వజ్ఞః పుణ్యపాపే ఉభే అపి. 313

తా॥ “ఉభేఉహైవైష ఏతే తరతి” యను శ్రుతియందు [illegible] చెప్పఁ బడియుండఁగా పుణ్యపాపములచింత ననుభవింపనక్కఱ లేక తత్త్వవేత్త పుణ్యపాపములరెంటిని నతిక్రమించుచున్నాఁడు.

శ్లో॥ కృతే దేహాదిభిర్వాస్తాం ద్వే కృతే వా ద్వ్యథాఽపి చ,
ఏవం తత్త్వవిదం తే ద్వే నైవ తాపయతః క్వచిత్. 314

తా॥ పుణ్యపాపములు దేహాదులచేతఁ జేయఁబడినవైనను, యుండుగాక! ఆరెండును, జేయఁపడకున్నవికూడ రెండుగానుండునుగాక! ఆరెండును తత్త్వవేత్తనెక్కుడను బాధింపవు.

శ్లో॥ అంతరంగతరా యే తే శాంతిదాంత్యాదయోఽఖిలాః,
వక్తవ్యా ఇత్యభిప్రేత్య శ్రుతిస్తత్ర ప్రవర్తతే. 315

తా॥ దాంతి (ఇంద్రియనిగ్రహము) శాంతి (మనోనిగ్రహము) మొదలగునవి యంతరంగధర్మములుమాత్రము తత్త్వవేత్తకుఁ జెప్పఁదగునని యభిప్రాయపడి శ్రుతియుచ్చట బ్రవర్తించుచున్నది.

శ్లో॥ రుచిమాన్కర్మసన్న్యాసీ యుక్తః శమదమాదిభిః,
ముఖ్యాధికారీ భూత్వాసావాత్మన్యాత్మానమీక్షతే. 316

తా॥(ఆత్మయందు) రుచికలిగినకర్మసన్న్యాసి శమదమాదులతోఁగూడి ముఖ్యాధికారియగుచు నతఁడాత్మయందాత్మను జూచును.

శ్లో॥ పుణ్యం చ జన్మహేతుత్వాదత్ర పాప్మేతి వర్ణ్యతే,
కర్మహానిః పూర్వముక్తా యా తస్యా ఉపసంహృతిః. 317

తా॥ పుణ్యముకూడ జన్మకుహేతువగుటవలన నీశ్రుతిలోఁబాపమని చెప్పఁబడుచున్నది. కర్మసన్న్యాసమేది పూర్వమందుఁజెప్పఁబడెనో దానియొక్క యుపసంహారము చేయఁబడుచున్నది.

శ్లో॥ బ్రహ్మత్వమేవ బ్రాహ్మణ్యమిత్యభిప్రాయమాత్మనః,
విశదీకర్తుమాహైష బ్రహ్మలోక ఇతీదృశమ్. 318

తా॥ బ్రహ్మత్వమే బ్రాహ్మణ్యమాత్మకని యభిప్రాయముస్పష్టపఱ

చుటను 'బ్రాహ్మణోభవత్యేష బ్రహ్మలోకః' యనుశ్రుతి బ్రహ్మలోక మని యీవిధమునఁ జెప్పుచున్నది.

శ్లో॥ ససాధనాయా విద్యాయాః సంపూర్ణత్వాదయం నృపః,
స్వదేహసహితం రాజ్యం గురవేఽస్మై న్యవేదయేత్. 319

తా॥ సాధనములతోఁగూడిన బ్రహ్మవిద్యసంపూర్ణమగుటవలన నీరాజు తన దేహముతోఁగలసి రాజ్యమును యీగురువుకొఱకు సమర్పించెను.

శ్లో॥ ఆఖ్యాయికాం పరిత్యజ్య శ్రుతిరస్మదనుగ్రహాత్,
సగుణం నిర్గుణం బ్రహ్మ సంక్షిప్యోచే స వా ఇతి. 320

తా॥ ఈయాఖ్యాయికనువిడిచి మనమీఁదననుగ్రహమువలన శ్రుతి సగుణ నిర్గుణబ్రహ్మలను సంక్షేపించి "సవాఏషమహానజ ఆత్మాఽన్నాదోవసుదానో విందతేవసుయఏవంవేద" యనిచెప్పెను.

శ్లో॥ ప్రజాస్వీకారదాతృత్వగుణయుక్తం మహేశ్వరం,
య ఉపాస్తే పుమానేష యథేష్టం లభతే ధనమ్. 311

తా॥ ప్రజాస్వీకారము, దాతృత్వమను గుణములుకల యీశ్వరుని యేపురుషుఁ డుపాసించునో యతఁడుకావలసినంత ధనమునుబొందును.

శ్లో॥ విద్వద్దృష్ట్యా స ఏవాత్మా జరామరణవర్జితః,
ఆనందోభయహీనశ్చ బ్రహ్మైవాజో న చేతరః. 322

తా॥ విద్వాంసుని దృష్టియందాత్మయే జరామరణములులేనిది. ఆనందము, భయరహితము. బ్రహ్మమే జన్మలేనిది. మఱేదియుఁగాదు.

శ్లో॥ య ఏవం బ్రహ్మ జానాతి తద్బ్రహ్మైవ భవత్యసౌ,
హిశబ్దోఽశేషవేదాంతప్రసిద్ధం సూచయేదిహ. 323

తా॥ ఎవఁడీవిధముగా బ్రహ్మమునుదెలియునో వాఁడా బ్రహ్మమేయగును. 'హి' యనుపదము సమస్తోపనిషత్తులలోనిది. ప్రసిద్ధమని యిచట సూచించును.

శ్లో॥ జనకాయాత్మవిద్యైషా యాజ్ఞవల్క్యేన వర్ణితా,
తద్వ్యాఖ్యానేనానుగృహ్ణాత్విద్యాతీర్థమహేశ్వరః, 324
ఇతి శ్రీవిద్యారణ్యవిరచితే అనుభూతిప్రకాశే

జనకవిద్యాప్రకాశో నామ అష్టాదశోఽధ్యాయః,
యాజ్ఞవల్క్యముని జనకమహారాజున కీవిద్యను జెప్పెను, దాని
వ్యాఖ్యానించుటచేత విద్యాతీర్థమహేశ్వరుఁడు ననుగ్రహించును
ఇట్లు శ్రీ విద్యారణ్య విరచితానుభూతి ప్రకాశమునందు
జనకవిద్యా ప్రకాశమునకుఁ బంకుపల్లి
మల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదము
పదునెనిమిదవ ప్రకరణము,

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

ఏకోనవింశోధ్యాయము.

శ్లో॥ శాఖా తలవకారాణాం సామవేదగతాస్తి యా,
విద్యోక్తా తత్ర సంక్షేపాత్తాం విస్పష్ట మిహాబ్రువే.

తా॥ సామవేదమందుఁ దలవకారుల శాఖయేదికలదో, యచట
గ్రహముగా విద్య చెప్పఁబడెను, దాని నిచ్చట స్పష్టముగాఁ జెప్పె.

శ్లో॥ తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా,
ఇత్యర్జునాయ భగవానాహ ప్రశ్నాఖ్యసాధనమ్.

తా॥ నమస్కరించికాని, ప్రశ్నవలనఁగాని, సేవజేసిగాని, దానిని
సికొమ్మని కృష్ణభగవానుఁ డర్జునునకుఁ బ్రశ్నసాధనమును జెప్పెన

శ్లో॥ నాపృష్టః కస్య చిద్బ్రూయాన్నచాన్యాయేన పృచ్ఛతః,
జానన్నపి తు మేధావీ జడవల్లోకమాచరేత్,

తా॥ అడుగనిది యెవనికినిఁ జెప్పరాదు. అన్యాయముగా నడ

చున్నవానికిని జెప్పరాదు. బుద్ధిమంతుఁడైనవాఁడు తెలిసికొనుచున్నను లోకమున జడమువలె సంచరించును.

శ్లో॥ ఇతి శాస్త్రమవేక్ష్యాత్ర కశ్చిచ్ఛిష్యగుణాన్వితః,
ఉపసద్య గురుం సమ్యగపాక్షీదాత్మబుద్ధయే. 4

తా॥ ఇట్లు శాస్త్రమును జూచి యిచట శిష్యగుణములతోఁ గూడినవాఁడై గురువును బాగుగ సేవించి యాత్మజ్ఞానముకొఱకుప్రశ్నించెను.

శ్లో॥ మనఃప్రాణౌ శ్రోత్రచక్షుర్వాచశ్చ వపుషి స్థితాః,
ప్రవర్తంతే స్వస్వకార్యే విద్యతే ప్రేరకో న వా. 5

తా॥ మనసు, ప్రాణము, శ్రోత్రము, చక్షుస్సు, వాక్కులు శరీరమందుఁగలవు. తమ తమ కార్యమందుఁ బ్రవర్తించుచున్నవి, విద్యను ప్రేరేపించువాఁడు కలఁడా? లేఁడా?

శ్లో॥ న చేత్తర్హి జడత్వేన ప్రవృత్తిర్మనఆదిషు,
న స్యాద్వినాప్రేరకేణ శకటాద్యప్రవృత్తితః. 6

తా॥ లేఁడనుచో మనస్సు మొదలైనవి జడములు కనుక వాటి ప్రవర్తనము ప్రేరకుఁడు లేనిదే జరుగదు. శకటాదులు జడములు ప్రేరకుఁడు (నడుపువాఁడు) లేనిది నడువలేదు కనుక.

శ్లో॥ చైతన్యమింద్రియాణాం చేద్బహ్వాసత్వం ప్రసజ్యతే,
ఇంద్రియేభ్యశ్చేతనోఽన్యః ప్రేరకోఽభ్యనుగమ్యతామ్. 7

తా॥ ఇంద్రియములకుఁ జైతన్యముండినట్లయినచో బ్రహ్మాసత్వము ప్రాప్తించునని వలసివచ్చును. ఇంద్రియములకంటె వేఱుగాఁ బ్రేరకుఁడగు చేతనుఁడున్నాఁడని యంగీకరింపవలయును,

శ్లో॥ ఇంద్రియైఃసాధనైర్జీవో యః కర్తాఽసౌ ప్రవర్తకః,
ఇతి చేన్నయతో, జీవే పారతంత్ర్యమవేక్ష్యతే 8

తా॥ సాధనములైన యింద్రియములతో జీవుఁడు కర్తయగుచున్నాఁడో యతఁడు ప్రేరకుఁడని యందువేమో! జీవుఁడు పరతంత్రుఁడుగాఁ దెలియఁబడుచున్నాఁడని యెఱుంగనగును.

శ్లో॥ వ్యాపారమింద్రియాణాం న కరిష్యేఽహమిత్యయం,
సంకల్ప్యాపి కరోత్యేవ ధూతా సిద్ధ ఇవాత్మనః, 9

తా॥ ఇంద్రియముల గమనమైన వ్యాపారమును నేను చేయునని సంకల్పించియుఁ భూతావేశము కలవానివలె నా పనిని జేసివేయును.

శ్లో॥ ఇంద్రియాధిష్ఠాతృదేవాన స్వతంత్రా యథా వయం,
ధర్మాధర్మాత్మకం కర్మ న స్వతంత్రం జడత్వతః. 10

తా॥ మనమేలాగుననో యట్లే యింద్రియాధికారులైన దేవతలును స్వతంత్రులుకారు, ధర్మాధర్మరూపమైన కర్మ జడము కనుక స్వతంత్రముకాదు.

శ్లో॥ తస్మాత్కేన ప్రేరితం సద్విషయాన్మనుతే, మనః,
కర్తుముచ్ఛ్వాస నిశ్వాసౌ ప్రాణః కేన ప్రణీయతే. 11

తా॥ కనుక దేనిచేతఁ బ్రేరేపింపఁబడిన విషయములను మనస్సంగీకరించును? ఉచ్ఛ్వాస నిశ్వాసములు చేయుటకుఁ బ్రాణమెవ్వరిచేతఁ బ్రేరేపింపఁబడును?

శ్లో॥ వాక్చక్షుశ్శ్రోత్రముఖ్యాని ప్రేరయేత్కరణాని కః
ఈశ్వరశ్చేత్కిమేకోఽసౌ బహవోఽమీత్యుదీర్యతామ్. 12

తా॥ వాక్కు, చూపు, శ్రవణేంద్రియము మొదలగు నింద్రియముల నెవఁడు ప్రేరేపించును? ఈశ్వరుఁడు ప్రేరేపించునందువా? ఈశ్వరులు బహుమంది కలరా? చెప్పుము.

శ్లో। ప్రవర్త్యానామనంతత్వాద్వైలక్షణ్యాచ్చ నైకతా,
నైకమత్యం బహుత్వే స్యాద్బహురాజకదేశవత్. 13

తా॥ ప్రేరేపింపఁబడువారు లెక్కలేనంతమందియగుటచేతను, యొకరికొకరు విభిన్నమార్గులగుటవలనను, యనేకులీశ్వరులుండవలెను, అధికారులనేకులగునపుఁడు బహురాజదేశమువలెనుండును. (చెడునని తా॥)

శ్లో॥ ఉక్తదోషనివృత్త్యర్థం గురుర్వచనమబ్రవీత్,
శ్రోత్రస్య శ్రోత్రమిత్యాది తదర్థస్తు విచార్యతే. 14

తా॥ ఈచెప్పిన యాక్షేపములను నివారించుటకై గురువు "శ్రోత్రస్య శ్రోత్రం" యిత్యాది వాక్యమును జెప్పుచున్నాఁడు, దాని యర్థమును ముందు వివరింతుము.

శ్లో॥ అంతర్యామ్యేక ఏవేశః స చ సర్వం నియచ్ఛతి,

అధీయంతే పృథివ్యాదౌ స్థితం వాజసనేయినః, 15

తా॥ ఒక్కఁడీయీశ్వరుఁడు మాత్రమే లోపలనుండి ప్రేరేపించును. అతఁడన్నిఁటిని ప్రేరేపించును. భూమి మొదలగు తావులనున్న వేగమును వాజసనేయశాఖవారు పఠించుచుందురు.

శ్లో॥ స్థిత్వా మనస్యాంతరోఽస్మాద్ జ్ఞాయతే మనసా న సః,
మన స్తస్య శరీరం స్యాన్నియచ్ఛత్యాంతరో మనః. 16

తా॥ మనస్సునందుండి యామనస్సునకు లోపలివాఁడై తెలిసికొనును, అతఁడు మనస్సుతోఁ దెలియఁడు. అతని శరీరము, మనస్సును, లోపలనుండి మనస్సును నతఁడు నియమించును. (మనస్సుతోఁగాక స్వయముగానే తెలియునని తా॥)

శ్లో॥ ఏవం శ్రుతః సనర్వేషు ప్రాణవాగాదివస్తుషు,
అంతఃప్రవిష్టః శాస్తాఽయమిత్రి స్మృత్యాంతరం జగౌ. 17

తా॥ ఇట్లు ప్రాణమందు, వాగాదులందు, లోపలఁ బ్రవేశించినవాఁడై యున్నాఁడని యీ శ్రుతిలోను, యింకొక శ్రుతియందు నన్నిఁటిని శాసించుననియుఁ జెప్పఁబడెను.

* శ్లో॥ సత్యం జ్ఞానమనంతం యద్బ్రహ్మ వేదేషు నర్ణితం,
తదేవ మాయా సంయోగాదీశ్వరత్వం ప్రపద్యతే. 18

తా॥ సత్యము, జ్ఞానము, అనంతమునైన యే బ్రహ్మము వేదములందు వర్ణింపఁబడెనో, యదియే మాయా సంయోగమువలన నీశ్వరుఁడనఁబడుచున్నది.

* "సత్యం జ్ఞానమనంతంబ్రహ్మ, యోవేదనిహితంగుహాయాంపరమేవ్యోమన్, సోశ్నుతే సర్వాన్కామాన్సహ, బ్రహ్మణావిపశ్చితేతి" అని శ్రుతియందుఁగలదు. సత్యమైనజ్ఞానమనంతత్వముఁగల బ్రహ్మము హృదయగుహాయందుఁగలదిగ వేదము వర్ణించెను. ఆ బ్రహ్మము సర్వకామఫలప్రదమైనది. అనఁగాఁ జీవన్ముక్తి నిచ్చునని భావము. మఱియుఁ బ్రహ్మపదార్థము సత్యస్వరూపముగను, జ్ఞానరూపముగను నెక్కించుటకు వీలులేనిదిగను నున్నదని మరియొక యర్థము. ఋ. సు. నర్మ.

శ్లో॥ మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం,

పరాస్య శక్తిర్వివిధా తా మాయా శక్తయోఽఖిలాః. 19

తా॥ మాయను ప్రకృతిగాఁ దెలియుఁడు మాయగలవాఁడు మహేశ్వరుఁడు అతని శక్తి పలువిధములు ఆ మాయాశక్తులనేకములుకలవు.

శ్లో॥ మాయాభిరీశో బహుధా భాతి సర్వేషు వస్తుషు,
శ్రోత్రశక్తి ముపాదాయ శ్రోత్రం సృష్ట్వాఽత్ర భాత్యసౌ. 20

తా॥ మాయలతో నీశ్వరుఁడనేకవిధముల సర్వవస్తువులందును ప్రకాశించును. శ్రోత్రశక్తి నవలంబించి, శ్రోత్రమును సృజించి, శ్రోత్రమం దీశ్వరుఁడు భాసించును.

శ్లో॥ యేన శబ్దః శ్రూయతే తచ్ఛ్రోత్రం శ్రోత్రత్వమస్య యత్,
తస్యేశశక్త్యా సృష్టత్వా చ్ఛ్రోత్రస్య శ్రోత్రమీశ్వరః. 21

తా॥ దేనితో శబ్దమును విందుమో యది శ్రోత్రము. దాని శ్రోత్రత్వమేదికలదో (వినికి) యది యీశ్వరునిశక్తిచేత సృజింపబడినందున నీశ్వరుఁడు శ్రోత్రమునకు శ్రోత్రమగును.

శ్లో॥ వ్యాకృతాఽవ్యాకృతాకారా యా శ్రోత్రస్య తయోరిదం,
శ్రోత్రం వ్యాకృత ఆకారః శక్తిరవ్యాకృతాభిధా. 22

తా॥ శ్రోత్రమునకు వ్యాకృతాకారము, యవ్యాకృతాకారము (అని రెండాకారములు కలవు.) ఆరెంటిలో వ్యాకృతాకారము శ్రోత్రము. అవ్యాకృతాకారము శ్రోత్రశక్తి.

శ్లో॥ తచ్ఛక్త్యుపహితత్వేన బ్రహ్మాపి శ్రోత్రముచ్యతే,
శృణో త్యకర్ణ ఇత్యుక్తం శ్రోత్రశక్తియుతత్వతః. 23

తా॥ ఆశ్రోత్రశక్తి యుపాధిగాఁగలదగుటచేత బ్రహ్మముకూడ శ్రోత్రమనఁబడుచున్నది. శ్రోత్రశక్తియున్నదగుటచేతఁ గర్ణములు లేకనే వినుచున్నదని చెప్పఁబడెను.

శ్లో॥ షష్ఠ్యంతం కరణం తస్య ప్రథమాంతం ప్రవర్తకం,
మనసో మన ఇత్యాదావయం న్యాయః సమీక్ష్యతామ్. 24

తా॥ (శ్రుతియందు [ఇంద్రియార్థకపదములలో) షష్ఠీవిభక్తియందున్న పదమును కరణము సాధనము (ఇంద్రియము) ని తెలియవలయును, ప్రథమాంతపదము (ఆయింద్రియమును) నడిపించునదియని తెలియఁదగును.

మనసః [షష్ఠి] మనః (ప్రథమ) యిత్యాదిత్రావులందీ న్యాయముచూచు కొనవలయును.

శ్లో॥ ఏకత్వేఽపీశ్వరస్యైతత్ తచ్ఛక్తీనాం బహుత్వతః,
విలక్షణానంతవస్తుప్రేరణం సంభవిష్యతి. 25

తా॥ ఈశ్వరుఁడొక్కఁడే యయ్యు నాతనిశక్తులనేకములు గనుకవివిధములైన యనంతవస్తువులను బ్రేరేపించుట సంభవింపఁగలదు.

శ్లో॥ అక్షాధిష్ఠాతృదేవేషు జీవేష్వక్షేషు చేశ్వరః,
అంతర్యామితయా స్థిత్వా నియచ్ఛతి యథా తథమ్. 26

తా॥ ఇంద్రియాధిష్ఠానదేవతల (సూర్య, అగ్ని, పృథివి మొదలైన) యందును, జీవులందును, యింద్రియములందును యీశ్వరుఁడంతర్యామిగానుండి దానిదానికిఁదగునట్లు ప్రేరేపించును.

శ్లో॥ శక్త్యా చిదాభాసవత్యాం స్థితా నియమనక్రియా,
తదధిష్ఠానచైతన్యే నియంతృత్వం ప్రకల్పితమ్. 27

తా॥ చిదాభాసునితోఁగూడినశక్తియందే నియమించు క్రియయున్న. శక్తికాధారమైన చైతన్యమందు నియమించు నధికారము కల్పింపఁబడినది. (అనఁగా నియంతసన్నిధిమాత్రమున శక్తియే నియమించుని తా॥)

శ్లో॥ నియంతృత్వోపాధినా యః పరమాత్మోపలక్షితః,
తమింద్రియనిరోధేన ధీరాః పశ్యంతి యోగినః. 28

తా॥ ఏ పరమాత్మనియంతగాఁ గనఁబడుచున్నాఁడో యాతనిని ంద్రియములనిరోధించి ధీరులగు యోగులు చూతురు,

శ్లో॥ అదర్శనే త్వహంకారతాదాత్మ్యం చితి కల్ప్యతాం,
తాదాత్మ్యాధ్యాసతో జీవో భూత్వాసౌ బంధమాప్నుయాత్.

తా॥ చిత్తునందహంకారతాదాత్మ్యమే కనఁబడకపోవుటకు హేతువు గల్పింపవలెను. తాదాత్మ్యాధ్యాసవలననే జీవుఁడై యతఁడుబంధము నును,

శ్లో॥ అధ్యాసవారికా బుద్ధిర్యేషాం ధీరాస్త ఈరితాః,
ంధానాత్మత్వా వపుస్త్యక్త్వా తే స్యుర్మరణవర్జితాః 30

తా॥ అధ్యాసమును నివారించునట్టి బుద్ధి యెవ్వరికిఁగలదో వారు ధీరులనఁబడుదురు. బంధమునుండి విడిచి, శరీరమును విడిచి, మరణములేనివారగుదురు.

శ్లో॥ ఐక్యభ్రాంతిర్బంధకృత్స్యాదహంకారచిదాత్మనోః,
తద్వివేకే కుతోబంధః శరీరం చాత్మనః కుతః. 31

తా॥ అహంకారము, చిదాత్మయు నొక్కటియే యను భ్రాంతిబంధమును గలిగించును, ఆరెంటిని వేఱువేఱ నెఱింగినప్పుడు బంధమెట్లు వచ్చును? ఆత్మకు శరీర మెట్లుండును?

శ్లో॥ దేహప్రాణవియోగః స్యాన్మరణే యస్య తౌ నహి,
తద్వియోగః కథం తస్య చిదేకరస వస్తునః, 32

తా॥ ఎవనికిఁ బ్రాణమును, దేహమునులేవో వానికివాటితో వియోగమెట్లు? మరణమందు దేహప్రాణములు విడిపోవును. (గదా!) చిత్తుయొక్కటే రసమైన వస్తువునకుఁ బ్రాణము, దేహము కూడ నెక్కడివి?

శ్లో॥ బంధో దేహో మృతిర్బోధమాత్రాచ్చేత్సంతి నో తదా,
సర్వే బుద్ధ్వా నిజాత్మానం కృతకృత్యాః కుతో నహి. 33

తా॥ బోధకలిగినంతమాత్రముచేతనే బంధము, దేహము, మరణములేకపోయినట్లయితే అపుడందఱును తమయాత్మనుఁ దెలిసికొని కృతార్థులేలకారు?

శ్లో॥ గురూపదేశరహితా ఆత్మానం బోద్ధుమక్షమాః,
చక్షుర్వాగాదయో, యస్మాన్న గచ్ఛంతి చిదాత్మని. 34

తా॥ చక్షుస్సుకాని, వాగాదీంద్రియములు కాని, చిదాత్మయందుఁ బ్రవర్తింపఁజాలవు. కనుక గురూపదేశము వినా నెవ్వరు నాత్మను దెలియఁజాలరు.

శ్లో॥ చక్షుర్న గచ్ఛేన్నీరూపే వాగవాచ్యం కథం వదేత్,
అవికల్పమసంకల్పం గృహీతుం న మనోఽర్హతి. 35

తా॥ రూపములేనిదానియందు చక్షుస్సు ప్రవేశింపలేదు. చెప్పరానిదానినెట్లు వాక్కు చెప్పును? వికల్పములేని దానిని, సంకల్పములేని దానిని మనస్సు గ్రహింపనేరదు.

యూాయం జానీథ మనసేతి చేత్,
...క్షేణ న విద్మో మనసా వయమ్. 36
...నప్పుడు మీా రెట్లు మనస్సుతోఁ దెలియఁగలరను
...లేని మనస్సుతోఁ మేము తెలియఁజాలము. [ఆ
...మును మనస్సుతోఁ దెలియుదుమని తా॥)

కథం బ్రూయాదవాచ్యమితి చేద్యథా,
...భిధావృత్త్యా తం ప్రకారం న వేద్మ్యహమ్. 37
...వాచ్యమును యాచార్యుఁడెట్లు చెప్పఁగలఁడు? అనఁగా—అది
...నెట్లదిబోధించునో యాప్రకారమే నెఱుఁగను.

...గుణక్రియాజాతిరూఢయః శబ్దహేతవః,
నాత్మన్యతమోఽమీాషాం తేనాత్మా నాభిధీయతే. 38
...హేతువులైన గుణక్రియాజాతిరూఢులను వాటియం దేదియు
...లేవు. అందుచేత నాత్మ (దేనిచేతను) చెప్పంబడదు.

...యూాయమాచార్యాచ్ఛ్రుతవంతః కథం త్వితి,
...చేచ్ఛృణుధ్వమాత్మానమతద్వ్యావృత్తితో వయమ్. 39
...మీారు మాత్రమాచార్యునివలన నెట్లువింటిరని
...అత్మను అతద్వ్యావృత్తిద్వారా వింటిమి. (అతత్—
... వ్యావృత్తితః (ఆత్మ) కాదని చెప్పుటవలన ...
...లను జూపుచు నిది యాత్మకాదు. ఇది యాత్మకాదని ...
...మని తా॥)

శ్లో॥ జ్ఞాతం చాజ్ఞాతమిత్యేవ జగద్ద్వేధావభాసతే,
తస్యోభయస్య వ్యావృత్త్యా పరమాత్మానమిష్యతే. 40
తా॥ తెలియఁబడినది; తెలియఁబడనిదియని ...
కర్త కనఁబడుచున్నది. ఆ రెండును కాదనుటవలన ...
...లుచున్నది.

శ్లో॥ ...వృత్తిర్విషయాకృత్యా యద్ఘటాద్యవభాసయేత్,
విదితం తద్యత్ర నో ధీస్తత్స్యాదవిదితం ఖలు. 41
తా॥ ...వృత్తియే ఘటాదికమును విషయముగాఁ ...

జేయునో యదివిదితము. ఎచట బుద్ధిగనునిలుపవో యట యవిదయగును.

శ్లో॥ జ్ఞాతాజ్ఞాతే సాక్షిభాస్యే స సాక్షీ భాసతే స్వయం,
జ్ఞాతాజ్ఞాతపరిత్యాగే సాక్షిశేషో వ్యాతిస్ఫుటః॥ 41

తా॥ జ్ఞాతమును, యజ్ఞాతమును సాక్షిచేత భాసింపఁజేయఁబడుచున్న వి. సాక్షిస్వయముగాఁ బ్రకాశించును. జ్ఞాతాజ్ఞాతములు పరిహరింపఁగా మిగిలినది సాక్షియగుట స్పష్టము.

శ్లో॥ వేద్మీతి యద్బలాదాత్థ న వేద్మీత్యపి యద్బలాత్,
తదన్యనిరపేక్షం సద్భాతీత్యస్మద్గురోర్వచః ॥ 43

తా॥ తెలిసికొనుచున్నానని దేనిబలమువలన ననుచున్నావో, తెలియకున్నానని దేనిబలమువలన ననుకొనుచున్నావో, యితరాపేక్ష లేనిదై భాసించునని మాగురువువచనము.

శ్లో॥ అజ్ఞాతజ్ఞాతయోః సాక్షీ బ్రహ్మేత్యేవంవిధా తు ధీః,
అజ్ఞానం నాశయత్యేవ న బ్రహ్మ స్ఫోరయత్యసౌ ॥ 44

తా॥ అజ్ఞాతజ్ఞాతములసాక్షి బ్రహ్మమనుబుద్ధి యజ్ఞానమును నశింపఁజేయును. కాని. బ్రహ్మమును స్ఫురింపఁజేయదు.

శ్లో॥ స్వతః స్ఫురణరూపేఽస్మిన్ కిమన్యత్స్ఫురణం భవేత్,
స్ఫోర్యత్వాభావతస్తస్య న మనోగమ్యతా భవేత్ ॥ 44

తా॥ స్వయం స్ఫురణరూపమైన దీనియందు స్ఫురణమింకొకటియేమియుండును? స్ఫురింపఁజేయఁదగినది కానందున నదిమనోగమ్యముకాదు.

శ్లో॥ అవాఙ్మనసగమ్యం తదాచార్యేణోపదిశ్యతే,
శిష్యేణ బుధ్యతే చేత్థం నకించిన్నోపపద్యతే ॥ 46

తా॥ వాఙ్మనస్సులచేతఁ దెలియఁదగని యాబ్రహ్మమాచార్యునిచేత నుపదేశింపఁబడుచున్నది. ఇట్లే శిష్యులచేత బోధింపుకొనఁబడుచున్నది మఱి నన్నియునుపపన్నములు. (ఉపపత్తి-సబబు)

శ్లో॥ యన్నాభిధీయతే వాచా వాగ్యేన ప్రేర్యతే సదా,
బ్రహ్మ విద్ధి తదేవ త్వం న త్విదం యదుపాసతే ॥ 47

తా॥ వాక్కుతో నేదిచెప్పఁబడదో, దేనిచేతవాక్కు ప్రేరేపింపఁబడు

చున్నదో, దానిని బ్రహ్మముగాఁ దెలియుము. దేని నుపాసించుచున్నారో యది బ్రహ్మము కానేరదు.

శ్లో॥ ఉపాసకస్తు సర్వజ్ఞ సర్వశక్త్యాది శబ్దతః ।
వాచ్యం స్వభిన్నం ధ్యాయంతి న ముఖ్యం బ్రహ్మ తద్భవేత్

తా॥ సర్వజ్ఞుఁడు, సర్వశక్తి యిత్యాది పదములచేఁ జెప్పఁబడిన రూపమునకు వేఱయిన (తనకు వేఱను) దానిని ధ్యానింతురు. ముఖ్యమైన బ్రహ్మమది కాదు.

శ్లో॥ స్ఫోర్యతే మనసా యన్న స్ఫోరకం మనసస్తు యత్,
తద్బ్రహ్మ విద్ధి న త్వేతద్యత్తు స్ఫోర్యముపాసతే॥

తా॥ మనస్సు దేనిని స్ఫురింపఁజేయఁజాలదో, మనస్సు నేది స్ఫురింపఁ జేయునో దానిని బ్రహ్మమని యెఱుంగుము. ఒకదానిచే స్ఫురింపఁబడిన దాని నుపాసింతురో యదిమాత్రము బ్రహ్మము కాదు.

శ్లో॥ భావనాజన్య వృత్త్యైవ స్ఫోర్యం ధ్యాయంత్యుపాసకాః,
ఉపాసకేన దృశ్యం తద్బ్రహ్మ ముఖ్యం కథం భవేత్॥

తా॥ భావనవలనఁ గలిగిన వృత్తిద్వారా స్ఫురించినదాని నుపాసకులు ధ్యానింతురు. ఉపాసకునిచేతఁ జూడఁదగినది ముఖ్యబ్రహ్మమెట్లగు

శ్లో॥ న దృశ్యతే చక్షుషాయచ్చక్షుషో భాసకం తు యత్,
తద్బ్రహ్మ విష్ణుమూర్త్యాదేర్న ముఖ్యబ్రహ్మతా స్తి హి॥

తా॥ చక్షురింద్రియముతో నేదిచూడఁబడదో, యేది చక్షుస్సును ప్రకాశింపఁజేయునోయది బ్రహ్మము. విష్ణువుయొక్క మూర్తి మొదలగు ముఖ్యమగు బ్రహ్మములుకావు.

శ్లో॥ న శ్రూయతే యచ్ఛ్రోత్రస్య సాక్షీ యద్బ్రహ్మ తద్భవేత్,
స్ఫోర్యతం ప్రణవనామాది న ముఖ్యబ్రహ్మ తామియాత్ ॥

తా॥ శ్రోత్రమునకేది వినంబడదో, శ్రోత్రమునకుసాక్షి యేదియోయది బ్రహ్మమగును. ప్రణవము, నామము, మొదలగునవి ముఖ్యమగు బ్రహ్మము కానేరదు.

శ్లో॥ న ప్రేర్యతే యత్ప్రాణేన ప్రాణస్య ప్రేరకం తు యత్ .
తద్బ్రహ్మ న తు హంసాఖ్యం ప్రాణాద్యుపాసితం॥

తా॥ ప్రాణముచేత నేది ప్రేరేపింపఁబడదో, ప్రాణమునకేని ప్రేరక మోయది బ్రహ్మము. ప్రాణముచేత ప్రేరేపింపఁబడిన "హంస" యను మంత్రము కాదు.

శ్లో॥ అన్యైరపీంద్రియైర్గమ్యం న యత్ప్రాంత్వాతు భాసకం,
బ్రహ్మ విద్ధి తదేవ త్వం న త్విదం యదుపాసతే॥ 54

తా॥ ఇతరేంద్రియములతోఁగూడ నేది తెలియంబడదో, నేదియింద్రియములను ప్రకాశింపించునోనది బ్రహ్మము. దేని నుపాసించు చున్నారో యదిమాత్రము కాదు.

శ్లో॥ సర్వప్రత్యయవేద్యం యత్సోపాధి బ్రహ్మవిద్యతే,
ఉపాసకాత్పృథగ్జ్ఞాతం తదేవోపాసతే జనాః॥ 55

తా॥ సకలవిజ్ఞానములచేతఁ దెలియఁదగిన దేదియో, యేదియుపాధితోఁగూడిన బ్రహ్మమో. ఉపాసకునికంటె నేదివేఱుగానున్నదో, దానినే సామాన్యజనులుపాసన సేతురు.

శ్లో॥ బ్రహ్మభాసమిదం రూపము పేక్ష్య నిదమాత్మకం,
ముఖ్యబ్రహ్మైవ సాక్ష్యాఖ్యం జ్ఞాత్వా స్వానుభవం వద.

తా॥ ఇదియని చూడబడినది బ్రహ్మభాసము (నిజముగాఁ బ్రహ్మము కాదు, బ్రహ్మ ప్రతిబింబమని తా॥) దీనిని విడిచి యిదియనఁబడని సాక్షియగునట్టి ముఖ్యబ్రహ్మమును దెలిసికొని స్వానుభవమును జెప్పుము. అని తాత్పర్యము

శ్లో॥ తత్కార్యాత్సుష్ఠు వేద బ్రహ్మాహమితి వక్షి చేత్,
అల్పం వేత్సి నసంపూర్ణం జ్ఞాతృజ్ఞేయ విభేదతః॥ 57

తా॥ నీదయవలన బాగుగాఁదెలిసితిని నేను బ్రహ్మమునని యంటివా? అల్పమునే యెఱిఁగితివి. (అనఁగా నోటితో నేదిచెప్పఁదగినదో నదియల్పమేయని తా॥) కాని, సంపూర్ణము నెఱుఁగలేదు. ఎట్లనిన — ఎఱిగితినని నీవుచెప్పినది జ్ఞాత; జ్ఞేయమునను భేదమునీవనిన దానిలోఁగలదు. కనుక, త్రిపుటి రహితమాత్మయని.

శ్లో॥ అఖండైకరసే తత్త్వే జ్ఞాతృత్వం ప్రత్యగాత్మనః,
దేహస్య బ్రహ్మతే త్యాపం ఖండనా దల్పవేదనమ్॥ 58

తా॥ అఖండమై యేకరసమగు తత్త్వమందుఁ బ్రిత్యగాత్మ జ్ఞాతయగు చున్నది. దేవుఁడు, బ్రహ్మమునని వేఱుపఱచు తెలిపియుల్పము.

శ్లో॥ మీమాంస్యమేవ తేఽథాపి భేదభ్రమనివృత్తయే,
మీమాంసిత్వా నిశ్చయం తే వదేత్యుక్తిస్తథాఽతత్॥ 5

తా॥ అప్పటికిని భేదభ్రిమపోవుటకై నీవు విచారింపవలసినది. విచారించి నీనిశ్చయమును జెప్పుము. అనియనఁగ నతఁడిట్లు చేసెను.

శ్లో॥ భేదభ్రిమో నివృత్తోఽద్య యథాశాస్త్రం విచారితః,
సువేదేతి న వేదేతి ద్వాభ్యాం హీనంతు శేషితమ్॥

తా॥ భేదముకలదను భ్రమ, యిపుడు శాస్త్రానుసారముగా విచారించినందునఁ బోయినది. బాగుగాఁదెలిసితిని; తెలియలేకపోతినను రెండును లేనిదై మిగిలి (శేషము) యుంచఁబడెను. (అదియే సాక్షి)

శ్లో॥ స్వప్రకాశంతమాత్మానం తథాత్వేనైవ వేద్మ్యహం,
నాన్యథాఽతో యథాశాస్త్రం బుద్ధం బ్రహ్మేతినిశ్చయః

తా॥ స్వప్రకాశమైన యాత్మను, యున్నదుండినట్లుగనే నేను తెలిసి చున్నాను. కనుక శాస్త్రము ననుసరించి యదితప్పుగాదు బ్రహ్మమని తెలియంబడెననునది నిశ్చయము.

శ్లో॥ సువేదేత్యక్షవిషయే న వేదేత్యప్యభాసితే,
వక్తుం యుక్తం స్వయం భాతే కథం తద్యుజ్యతే ద్వయమ్॥

తా॥ ఇంద్రియములకుఁ గోచరించినపుడు తెలిసినదని గోచరింపనపుడు తెలియలేదని స్వప్రకాశమైయుండఁగా నీరెండుమాటలు చెప్పుట యెట్లు తగును? (తగదని తా॥)

శ్లో॥ మధ్యేఽస్మాకం యేసఖా యోజ్ఞాతాజ్ఞాతత్వవర్జితం
బ్రహ్మేతి వేత్తి యోఽసౌ హి యథాశాస్త్రం విబుద్ధవాన్

తా॥ ఓ మిత్రులారా! మనయందెవ్వఁడు జ్ఞాతము, యజ్ఞాతమును నట్టివిలేకుండ బ్రహ్మమని తెలిసినాఁడో, వాఁడుశాస్త్రానుసారమైన బ్రహ్మమును దెలిసినవాఁడగును.

శ్లో॥ యన్మతేకం వస్తు యుచ్ఛ్రుతిప్రాప్తోద్ధపిలప్తినాం,
యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః॥

తా॥ లోకసిద్ధవస్తువేదియో, యేది బ్రహ్మమో యవి వేఱువేఱు. యాలోచనకది అందలేదో యది యందఁబడినదియో ఎవని యాలోచన యందినదయ్యెనో వానికది తెలియలేదు.

శ్లో॥ లోకే ఘటో మతో యేన స ఘటజ్ఞ ఇతీర్యతే,
యేన మన్త్రా మతం బ్రహ్మ న త్వా సా బ్రహ్మవిద్భవేత్

తా॥ ఎవని మనస్సునకు ఘటము లోకమందుఁ గుర్తించెనో వాడు ఘటము నెఱిఁగిన వాఁడనఁబడును. ఎవని మనస్సునకు బ్రహ్మముగో చినదయ్యెనో. (ఆగోచరించినది బ్రహ్మము కాదు గనుక) వాఁడు బ్రహ్మము నెఱుఁగడు.

శ్లో॥ మంతృమంతవ్యరూపేణ వివిధత్వం విజానతా,
అవిజ్ఞాతం బ్రహ్మతత్త్వమఖండైక రసాత్మకమ్॥

తా॥ మననము చేయువాఁడు మననము చేయఁబడినదను వివిధ ముల నెఱిఁగినవానికఖండైకరసమగు బ్రహ్మతత్త్వము తెలియఁబడ

శ్లో॥ వివిధత్వమవిజ్ఞాయ యదఖండత్వ వేదనం,
తద్బ్రవేద్బ్రహ్మవిజ్ఞానం ధీమద్భిర్బుధ్యతాం తథా॥

తా॥ వివిధమను భావమును గుర్తింపక నఖండభావమును గు డేదియో, యదియే బ్రహ్మవిజ్ఞానమని బుద్ధిమంతుల చేత నట్లు తె వలయును.

శ్లో॥ ఈదృశః ప్రతిబోధో య స్తేన చేద్విదితం తథా
మతం బ్రహ్మ భవేద్వి ద్యానమృతత్వం హి విందతే॥

తా॥ ఇట్టిబోధముతో నేది తెలియఁబడినదో, యట్లు బ్రహ్మవ యఁబడినదియో. తెలిసినవాఁడమృతుఁడగును. (ముక్తినొందునని

శ్లో॥ నిత్యానిత్యవివేకాదియుక్తేన మనసా పుమాన్
వేదితం లభతే వీర్యం విద్యయా విందతేఽమృతమ్॥

తా॥ ఇది నిత్యము: ఇదియనిత్యమని వివేకము మొదలైన (స తుష్టయసంపత్తి) నికలమనస్సుచేతఁ బురుషుఁడు తెలిసికొనుటకు ర్థ్యమును బొందును. విద్యచేత నమృతమును బొందును.

శ్లో॥ దేహే ప్రాణవియోగాఖ్యా మృతిరాత్మని కల్పితా,

అవిద్యరోగా విద్యయా తు భ్రాంతిః సావిని వర్తతే॥ 70

తా॥ ప్రాణమును విడుచుటయనెడు మరణము దేహమందున్న దానినాత్మయందవిద్యచేతఁ గల్పింపఁబడినది. విద్యచేత నాభ్రాంతి తొలగింపఁబడినది.

శ్లో॥ నైవ జన్మని సర్వస్మిన్విద్యాఽసౌ సులభాఽపి తు,
శిష్యలక్షణ సంపూర్ణజన్మన్యేవ హి లక్ష్యతే॥ 71

తా॥ అన్ని జన్మములందీ విద్యసులభముకాదు. శిష్యలక్షణములు సంపూర్ణముగానున్న జన్మమునందే కనఁబడుచున్నది.

శ్లో॥ ఈశ్వరానుగ్రహాచ్ఛాంతి దాంత్యాది గుణసంయుతం
జన్మ చేల్లభ్యతే తస్మిన్విద్యయా మోక్షమాప్నుయాత్॥ 72

తా॥ ఈశ్వరానుగ్రహమువలన శాంతిదాంతి మొదలగు గుణములు కల జన్మములభించిన నాజన్మమందు విద్యయను జ్ఞానముచేత మోక్షమును బొందును.

శ్లో॥ నావేది చేగిహాలస్యాద్వినష్టిర్మహాతీ భవేత్,
కదాచిజ్జన్మ పశ్వాది రూపం స్యాదితి వేత్తికః॥ 73

తా॥ ఈజన్మమునందొకవేళ మాంద్యగుణమువలన బోధపడకపోయినచోఁ గొప్పనష్టము కలుగును. మునుముందొకప్పుడు పశ్వాది జన్మమువచ్చునేమో! ఎవఁడెఱుఁగును?

శ్లో॥ తస్మాచ్ఛాస్త్రాధికారేణ యుక్తం విప్రాదిజన్మచేత్,
లభ్యమాలస్యరహితో విద్యాజాత్మాన మద్వయమ్॥ 74

తా॥ కనుక శాస్త్రముఁదెలియుశక్తికల బ్రాహ్మణాదిలక్షణముగలజన్మములభించునేని యాలస్యములేక సద్వయాత్మను తెలియవలయును.

శ్లో॥ నానాత్మత్వభ్రమోచ్ఛిత్త్యై తత్తద్దేహేష్వవస్థితం,
స్వాత్మత్వేనైవ నిశ్చిత్య ధీరాయాంతి కృతార్థతామ్॥ 75

తా॥ ఆత్మ లనేకములన్న భ్రమపోవుటకై యాదేహములందున్న దానిని తనయాత్మనుగా నిశ్చయించిధీరులు కృతార్థులగుదురు,

శ్లో॥ మోక్షమహా దృశ్యతే లోకో యేఽస్మాచ్ఛ్రేష్ఠ్యస్థితే ॥ పనే
న తేషాం జన్మమరణ విద్యారే కల్పించిత్యాదిః॥ 76

తా॥ లోకము మాయచేతఁ గనఁబడుచున్నది. దీనినుండి దాటిమెవరు పైగానుందురో వారికి జననమరణములు యెప్పుడుగాని, యెన్నటిగాని యుండనేరవు.

శ్లో॥ ఈశ్వరానుగ్రహాదేవ భవేదద్వైతవాసనా
నాన్యథేతి వివక్షిత్వా కాచిదాఖ్యాయికోచ్యతే॥ 7'

తా॥ ఈశ్వరానుగ్రహమువలననే యద్వైతవాసనకలుగును ఇంకొకవిధమునఁగలుగదు. అని యుద్దేశించియొకకథ చెప్పఁబడును,

శ్లో॥ దేవార్థమీశ్వరో యుద్ధే విజయం కురుతే సదా,
అజ్ఞాత్వాఽనుగ్రహం దేవా జయగర్వం ప్రపేదిరే॥ 7

తా॥ ఈశ్వరుఁడెల్లప్పుడును యుద్ధమందు దేవతల కొఱకు విజయమను గలిగించును. ఆయనుగ్రహమును దేవతలెఱుఁగక తాము జయిం-నామని గర్వమును బొందిరి.

శ్లో॥ జయః స్వకీయ ఇత్యేవం దేవాభిప్రాయమీశ్వరః
జ్ఞాత్వా దేవాన్ప్రబోధయితుం తేషాం ప్రాదుర్బభౌ పునః 7

తా॥ జయము తమదేయన్న దేవతలయభిప్రాయమును సర్వేశ్వరుఁగు యీశ్వరుఁడెఱిఁగి దేవతలను బోధించుటకు వారివద్ద ప్రత్యక్షుఁ య్యెను.

శ్లో॥ దేవాః సభాసదో దృష్ట్వా వపుశ్శైవమలౌకికం,
కిమేతదితి విజ్ఞాతుం ప్రేరయంత్యాగ్నిమంతికే॥ (

తా॥ సభలోనున్న దేవతలు యలౌకికమైన యీశ్వరస్వరూపము జూచి యిది యేమిటని తెలిసికొనుటకై, యతని సమీపమునకగ్నిహత్రునిఁబంపిరి.

శ్లో॥ సమాగతం పప్రచ్ఛేశః కో భవానితి పృష్టవాన్,
జాతవేదోఽగ్నినామాహమితి గర్వితవానసౌ.

తా॥ ఈశ్వరుఁడు తనవద్దకువచ్చిన యగ్నినిఁ నీవెవరని యడిగెఁ నేను జాతవేదుఁడనగు యగ్నినని గర్వముతో నగ్నిహోత్రుడు చెప్పెఁ

శ్లో॥ త్వయి కిం వీర్యమిత్యాహ గర్వభంక్తుం పరేశ్వరః
అగ్నిః సర్వం దహామీతి వాక్యం గర్వాదువోచత॥

తా॥ అతని (అగ్ని] గర్వమణంచవలయునని నీకేమిశక్తి కలదని యీశ్వరుఁడడిగెను. నేను సర్వమునుఁ గాల్చెదనను వాక్యమును గర్వముతో నగ్నిబలికెను.

శ్లో॥ స్వదత్తాం శక్తిమాహృత్య దహేతి తృణమిత్యముం
ఉవాచేశః సోఽపి దగ్ధుం న శశాకైవ తత్తృణమ్॥ 80

తా॥ తానిచ్చినశక్తిని దీసికొని యీగడ్డిపోచను దహింపుమని యీశ్వరుఁడు పలికెను. ఆయగ్ని దానిఁదహించుటకు సమర్థుఁడు కాకపోయెను.

శ్లో॥ అగ్నివద్వాయురప్యత్ర గర్వే భగ్నే నివృత్తవాన్
నిర్గర్వమింద్రం దృష్ట్వేశః పరీక్షాయై తిరోఽభవత్॥ 81

తా॥ అగ్నివలెవాయువు కూడవచ్చియిచట గర్వముభంగముకాఁగ నేవెళ్ళినవాఁడయ్యెను, ఈశ్వరుఁడు గర్వహీనుఁడైన యింద్రునిఁజూచి పరీక్షకొఱకునంతర్ధాన మొందెను,

శ్లో॥ ఇంద్ర ఈశప్రసాదార్థీ తస్థౌ ప్రార్థ్యం విలోకయన్,
అనుగ్రహీతుమింద్రం తముమారూపోఽభవద్ధరః॥ 82

తా॥ ఇంద్రుఁడీశ్వరానుగ్రహము కోరినవాఁడై వెదఁజూచుచునుండెను. ఈశ్వరుఁడా యింద్రుననుగ్రహించుటకు పార్వతీరూపము కలవాఁడయ్యెను.

శ్లో॥ దేవి దృష్టం పురా దేవైః కిం తద్బ్రూహీతి పృష్టవాన్
తద్బ్రహ్మానుగ్రహాత్తస్య జయోఽభూదిత్యువాచసా 83

తా॥ ఓ దేవీ! పూర్వము దేవతలచేతఁ జూడఁబడిన రూపమేమి? దానింజెప్పుమని యడిగెను. అదిబ్రహ్మము;దానియనుగ్రహమువలన నేమీ జయము కలిగెనని యామెపలికెను.

శ్లో॥ ఉత్కృష్టా అగ్నివాయ్వింద్రా ఈశసంభాషణాదమీ,
తేషామపీంద్రః పుణ్యాత్మాఽనుగ్రహాత్మాఽప్యధికో యతః 84

తా॥ కొలఁదిగాఁబలుకుటవలన నగ్ని, వాయువు, యింద్రుడు గొప్పవారు వారియందింద్రుఁడు పుణ్యాత్ముఁడు అతనియందీశ్వరుని కనుగ్రహమధికము (ఇంద్రుఁడందఱికంటె నధికుఁడు.]

శ్లో॥ ఈశానుగ్రహసిద్ధ్యర్థంబ్రహ్మోపాస్యం ముముక్షుభిః
తచ్ఛాధిదైవమాధ్యాత్మమధిభూతము పాస్యతాన్॥ 85

తా॥ ఈశ్వరానుగ్రహసిద్ధికొఱకు బ్రహ్మమును ముముక్షువులుపా సింతురు. ఆ బ్రహ్మమధిదైవము; అధ్యాత్మము; అధిభూతము (లని మూఁడు విధములు.) దాని నుపాసింపవలెను.

శ్లో॥ ఆవిర్భావతిరోభావౌ విద్యుద్వద్బ్రహ్మణి స్థితౌ,
తతో విద్యుదుపాధ్యైతద్బ్రహ్మ స్యాదధిదైవతమ్. 89

తా॥ కనఁబడుట, యంతర్ధానమొందుట, మెఱుపురూపమైన బ్రహ్మ మందుఁగలవు. కనుక, విద్యుత్తు (మెఱుపు) యుపాధిగాఁగల యీబ్రహ్మ మధిదైవతమగును.

శ్లో॥ మనోఽధ్యాత్మముపాధి స్యాత్స్మృతి సంకల్పసంయుతం,
తద్వన్నేతి బ్రహ్మ నామ తన్నామకముపాస్యతామ్. 90

తా॥ అధ్యాత్మమనునది మనస్సు స్మరణము, సంకల్పముదానియుపా ధి ఆమనస్సుతోఁగూడిన దానికి బ్రహ్మమను పేరు చెల్లను. అధ్యాత్మ నామముగలదాని నుపాసించవలెను.

శ్లో॥ యత్తైఃసంభజనీయం తద్బ్రహ్మవేత్తద్వనామకం,
తత్తైవోపాసితం బ్రహ్మ దద్యాదాచార్య సంపదమ్. 9

తా॥ వారలచేత సేవింపఁదగిన దేదియో యదివాటివలెననామకమైయ న్నది. అట్లే యుపాసనచేయఁబడిన బ్రహ్మమాచార్య సంపదనిచ్చును [వాని నందఱు గురువుగాఁ భావింతురని తా॥)

శ్లో॥ తదుపాసకమీశానుగృహీతం బ్రహ్మవేదినం,
వాంఛంతి విద్యాం బ్రూహీతి భక్తిమంతోఽఖిలా జనాః. 9

తా॥ ఆనామబ్రహ్మోపాసనఁ జేసినవాఁడీశ్వరానుగ్రహమును బొం దును. అట్టి బ్రహ్మవేత్తను భక్తులగు నందఱుజనులు విద్యను బోధింప మని కోరుదురు.

శ్లో॥ హే శిష్యబ్రహ్మవిద్యా తే కథితాత్యంతవిస్తరాత్,
శ్రోత్రస్య శ్రోత్రమిత్యాదేః తద్విద్యాసాధనం శృణు. 9

తా॥ ఓ శిష్యుఁడా! నీకు బ్రహ్మవిద్యను విస్తరించి చెప్పినాను. "శ్రో త్రస్య శ్రోత్రమిత్యాది" వాక్యములవలన (బోధించితిపస) నా విద్యకు సాధనము చెప్పెదవినుము.

శ్లో॥ వేదాః షడంగసహితాః అగ్నిహోత్రాది కర్మ చ,
కృచ్ఛ్రాదికం తపో దాంతి స్తైర్విద్యా ప్రతితిష్ఠతి. 9

తా॥ శిక్షాదియాఅంగములతోఁ గూడిన వేదములును, యగ్నిహోత్రాది కర్మయును, కృఛ్రచాంద్రాయణాదితపములును, యింద్రియ నిగ్రహము.— వీటిచేత విద్య కలుగుచున్నది.

శ్లో॥ యత్సత్యం బాధరహితం తద్విద్యాయతనం ఖలు,
సాధనైః సాధితా విద్యా సత్యేఽస్మిన్పర్యవస్యతి. 9

తా॥ నాశములేనిదై సత్యమగున దేదియో యదివిద్యాస్థానముకద సాధనములతో సాధించిన యావిద్య యీ సత్యస్వరూపమేయగును,

శ్లో॥ అగ్న్యతే సుష్ఠు యస్మి కిపదం తత్స్వర్గ ఉచ్యతే,
అనంతశ్శో నాశరాహిత్యాజ్జ్యేష్ఠః సర్వోత్తమత్వతః. 9

తా॥ ము క్తస్థానమేదియోర్జింపఁబడునో [ఈవిద్యచేత) యదిస్వర్గమున బడును. అది నాశములేనిదగుటచేత ననంతము [అంతములేనిది) అన్నిటికంటె నుత్తమము కనుక గొప్పది.

శ్లో॥ ముఖ్యాధికారిణః ప్రష్టుః శిష్యస్య బ్రహ్మబోధనం.
ససాధనం సదాచార్య ఏవమత్రోపదిష్టవాన్, 9

తా॥ ముఖ్యాధికారి (—అర్హతకల, లేక యోగ్యతనుండిన) యుయ ప్రశ్నించుచున్న శిష్యునకు సాధనములతోఁ గూడిన బ్రహ్మబోధన యోగ్యుఁడైన గురువు యీ యుపనిషత్తునం దుపదేశించెను.

శ్లో॥ విద్యామేతాం వేద యోఽసౌ పాప్మానం ప్రతిబంధకం,
అపహత్య విముక్త్యాఖ్యే స్వర్గేఽస్మిన్ప్రతితిష్ఠతి, 9:

తా॥ ఎవఁడీ విద్య నెఱుఁగునోవాఁడు ప్రతిబంధకముగానున్న పాపమును. బడగొట్టి విముక్తి యనెడు స్వర్గమునందుండును.

శ్లో॥ అవాఙ్మనసగమ్యత్వముపదేశశ్చ వేదనం.
అవిరోధేన తత్సర్వం విస్పష్టమిహ వర్ణితమ్, 9:

తా॥ వాక్కునకు, మనస్సునకును గోచరింపఁదనియు, నుపదేశము వేదనము (—తెలిసికొనుట] వీసినొక దానికొకటి విరోధములేకుండ సర్వము స్పష్టముగా వర్ణింపఁబడెను.

శ్లో॥ విద్యా తలవకారాణాం శాఖాయాం శ్రూయతే స్ఫుటం,
తద్వ్యాఖ్యానేన సంతుష్యాద్విద్యాతీర్థమహేశ్వరః. 100

ఇతి శ్రీ విద్యారణ్య విరచితే అనుభూతిప్రకాశే తలవకార విద్యా ప్రకాశో నామ ఏకోనవింశోఽధ్యాయః

తలవకారుల శాఖయందీవిద్య స్ఫుటముగాఁగలదు. దానిని నేను వ్యాఖ్యానించుటచేత విద్యలకుఁగురువైన మహేశ్వరుఁడు సంతోషించుఁగాక?

ఇట్లు శ్రీ విద్యారణ్య విరచితానుభూతి ప్రకాశమునందు
తలవకారులవిద్యా ప్రకాశమునకుఁ బంకుపల్లి
మల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదము
పందొమ్మిదవ ప్రకరణము,

ఓమ్ తత్ సత్

అనుభూతి ప్రకాశము.

వింశోధ్యాయము.

శ్లో॥ అధర్వణే తాపనీయే ఉత్తరస్మిన్ప్రజాపతిః,
దేవానబూబుధన్మంత్రరాజప్రణవమార్గతః. 1

తా॥ అధర్వణవేదమందుగల యుత్తరతాపనీయమనెడుపనిషత్తునం దుప్రజాపతి మంత్రరాజమగు ప్రణవముద్వారా దేవతలనుబోధించెను.

శ్లో॥ మంత్రరాజం పూర్వతాపనీయం శ్రుత్వా తదా ధియా,
ధ్యాయంతః సగుణం బ్రహ్మ దేవా ధీ శుద్ధిమాప్నువన్. 2

తా॥ పూర్వతాపినిలోఁ జెప్పిన మంత్రరాజమును విని యపుడు దేవలు బుద్ధితో సగుణ బ్రహ్మను ధ్యానించుచు బుద్ధి శుద్ధిని బొందిరి.

శ్లో॥ తత స్తే నిర్గుణం బ్రహ్మ పప్రిచ్ఛుశ్శుద్ధబుద్ధయః,
అణోరణీయాన్యః ప్రత్యజ్ ప్రణవేతంతదాపప్రిభో.

తా॥ తరువాత దేవతలు శుద్ధబుద్ధులై నిర్గుణ బ్రహ్మమును (తెలుమని) పరిశ్నించిరఁట! అణుప్రకంటె సణువైన యేపరిత్యగాత్మ ప్రణమందుఁగలదో, దాని నో ప్రభువా! (చెప్పుమని యడిగిరఁట)

శ్లో॥ పరమాణో ర్యోగి నేత్రగమ్యం రూపంయద స్తితత్,
ప్రతీచో నా స్త్యతః ప్రత్యజ్ఞణీయాన్పరమాణుతః.

తా॥ యోగినేత్రములకుఁ గోచరించిన పరమాణువుయొక్క రూపమేదియో, యారూపముకూడఁ బ్రత్యగాత్మకులేదు. కనుక ప్రత్యగాత్మ పరమాణువుకంటెను సూక్ష్మమైనది.

శ్లో॥ ఓంకారో వాచక స్తస్య ప్రతీకం వేతిహి శ్రుతం,
ఓంకారేణాత్మనోధ్యానం వదాస్మభ్యం సవి స్తరమ్.

తా॥ ఆప్రత్యగాత్మకు యోంకారము వాచకము. లేక ప్రతీకము (-అవయవము) అని శ్రుతియందుఁ జెప్పఁబడినది. ఓంకారముతో నాత్మను ధ్యానించుటను వి స్తరించి మాకుఁ జెప్పుము.

శ్లో॥ శ్రూయతామయమోంకారో నిశ్శేషజగదాత్మకః,
ఇతిధ్యాత్వాబ్రహ్మ సర్వమాత్మాబ్రహ్మేతి వైస్మరేత్. (

తా॥ వినుఁడు ఓంకారము సమ స్తజగత్స్వరూపమని ధ్యానించిన సర్వము బ్రహ్మమగును. ఆత్మ (-తాను) బ్రహ్మమని స్మరింపవలెను.

శ్లో॥ యదోంకారస్య సార్వాత్మ్యం ధ్యానార్థమేతన్నవస్తుతః,
యద్బ్రహ్మణస్తుసార్వాత్మ్యం వస్తుతోఽప్యేతదీక్ష్యతామ్. 7

తా॥ ఓంకారమునకుఁ జెప్పిన సర్వాత్మభావము ధ్యానము కొఱకే వా స్తవముకాదు. బ్రహ్మమునకుంగల సర్వాత్మభావము వా స్తవము, దానినేవా స్తవముగా నీయోంకారభావమునఁ జూడవలెను.

శ్లో॥ బహ్మ స్యాత్సచ్చిదానందరూపం సర్వేషు వస్తుషు,
విద్యంతే సచ్చిదానందాః ఇతిహ్యార్థ్యం ప్రసక్ష్యతే. 8

తా॥ బ్రహ్మము సచ్చిదానందరూపము. సత్తు, చిత్తు, యానందము నన్నివస్తువులందును గలవని యికమీఁద జెప్పెదము. (సత్తు—ఉన్నది.

చిత్తు-చైతన్యము. జ్ఞానము, ఆనందము-సుఖము, ప్రేమ.

శ్లో॥ దేహేంద్రియాదిసాక్షీ య ఆత్మాఽస్మిన్బ్రహ్మరూపతాం,
సచ్చిదానందరూపత్వాద సంసారిణి యుజ్యతే. 9

తా॥ దేహేంద్రియములకు సాక్షియై యేయాత్మకలదో. నది సచ్చిదానందరూపము కనుక, సంసారికాని యాయాత్మయందు బ్రహ్మరూపము చెప్ప తగియున్నది.

శ్లో॥ దేహాద్యుపాధి సంబంధాత్సంసారిత్వం చిదాత్మనః,
స్వతఃసోఽయమసంసారీ బ్రహ్మత్వం యుజ్యతే తతః. 10

తా॥ దేహాద్యుపాధిసంబంధమువలనఁ జితాత్మకు సంసారిత్వము కలిగినది. స్వయముగా నది యసంసారి కనుక బ్రహ్మత్వము దానికిం దగును.

శ్లో॥ ఓమిత్యుచ్చారయన్ధ్యాతా స్వాత్మానం బ్రహ్మణా సహ.
ఏకీకృత్య పునర్బ్రహ్మ ప్యేకీకుర్యాత్తథాత్మనః. 11

తా॥ "ఓం" అని యుచ్చరించుచు ధ్యానముచేయువాఁడు, తన్ను బ్రహ్మముతో నేకీభవింపఁజేసి బ్రహ్మమునుగూడ నట్లాత్మ (తన) తో నేకీభవింపఁ జేయవలెను.

శ్లో॥ తథా హంసఃసోఽహమితి వ్యతిహారోఽత్ర లక్ష్యతే,
విచింత్యాన్యోన్యతాదాత్మ్యం తథైవానుభవేదిదమ్. 12

తా॥ అట్లు "హంసః సోహం" అని మార్పుటయిందుఁ గనఁబడుచున్నది, అన్యోన్యతాదాత్మ్యమును చింతించి యట్లే యీ యాత్మననుభవింపవలయును.

శ్లో॥ బుద్ధిస్తథాకృతిం కృత్వా యావన్నైశ్చల్యమాప్నుయాత్,
యావద్భవేదనుభవో జరామరణవర్జితే. 13

తా॥ బుద్ధితదాకారమును గలిగించి యెంతలోనిశ్చలమగునో, యంతలోఁ జరామరణవర్జితమగు నాత్మయందనుభవము కలుగును.

శ్లో॥ చలితానుభవాద్బుద్ధిర్బహిశ్చేద్గంతుముద్యతా,
తదా బాహ్యనివృత్త్యర్థం కుర్యాదారోపసంహృతీ. 14

తా॥ అనుభవమునుండి బుద్ధి చలించినదై బయటికిఁ బోవ యత్నిం

చునపుడు బాహ్యమును నివర్తింపఁజేయుట కారోపసంహారములు చేయ
వలెను. (ఆరోపము—అనఁగాఁ దానపుడు ధ్యానించు నాత్మవస్తువు
నందప్పటికిఁ గోచరించునవస్తువసత్యమని భావించుట. ఉపసంహృతి—
అనఁగా నసత్యమని భావించు వస్తువు చిద్రూపమేయని భావించుట
వా, గోచరించిన బాహ్యవస్తువును చిదాత్మగనే భావించుటయని
యార్థము. ఈ భావమే ముందు శ్లోకమున వివరింపఁబడుచున్నయది.

శ్లో॥ స్థూలం సూక్ష్మం కారణం చ శరీరత్రయమాత్మని,
మాయయాఽఽరోపితం ధ్యాత్వా బోధాల్లీనమితి స్మరేత్

తా॥ స్థూల, సూక్ష్మ, కారణ శరీరములను మూఁటిని యాత్మయం
దు మాయవలన నారోపించినవిగాఁ ధ్యానించి, బోధవలన నవిలయమైన
నట్లు స్మరింపవలయును. అది యారోపము.

శ్లో॥ తదాఽప్యోంకారముచ్చార్య నాదాంతే నిర్వికల్పకం,
చిత్తం కృత్వా యథాశక్తి స్వాత్మతత్త్వే స్థిరో భవేత్.

తా॥ అపుడుకూడ నోంకారము నుచ్చరించి నాదము చివరను మన
స్సునందు వికల్పము లేకుండ నాత్మతత్వమును సాధ్యమైనంతవఱకు స్థిరప
పవలెను.

శ్లో॥ నిర్గతే తు పునశ్చిత్తేఽధిదైవాధ్యాత్మభేదతః,
యద్దేహత్రయమస్త్యే తదభేదేనైవ చింతయేత్.

తా॥ మరల మనస్సు చెదరినపుడధి దైవాధ్యాత్మభేదములచే
నే దేహత్రయము కలదో దాని నభేదముగాఁ జింతింపవలెను.

శ్లో॥ అండసూత్రావ్యాకృతాఖ్యా దేహాః స్యురధిదైవతం,
పిండలింగాజ్ఞానరూపమధ్యాత్మం వపుషాం త్రయమ్.

తా॥ అండము, సూత్రము, యవ్యాకృతము ననెడు దేహము లధి
దైవతము. పిండము, (స్థూలదేహము) లింగము (సూక్ష్మశరీరము)
జ్ఞానము (కారణశరీరము) యీమూఁడు దేహము లధ్యాత్మము.

శ్లో॥ స్థూలసూక్ష్మైక్యరూపత్వముభయత్ర కరిమాత్రిష్ఠు,
అస్తి సామ్యమభేదోఽతః ఉభయోరిహ చింత్యతామ్. 1

తా॥ అధ్యాత్మాధిదైవముల రెంటియందును సమముగా మూఁడు ని

రములందును స్థూలసూక్ష్మములకు సామ్యమున్నది. కనుక [illegible] ఐ
క్యమును భావించవలయును.

శ్లో॥ విరాడ్ఢిరణ్యగర్భేశా అధిదైవం హి దేహినః,
విశ్వశ్చ తైజసః ప్రాజ్ఞో హ్యధ్యాత్మమపి దేహినః, 20

తా॥ మూఁడు దేహములకునధి దేవతలు వరుసగా విరాట్టు; హిరణ్య గర్భుఁడు; ఈశుఁడు; అని అండమునందు. విశ్వుఁడు; తైజసుఁడు; ప్రాజ్ఞుఁడు, అని పిండమందుఁ దేవతలధ్యాత్మమనఁబడెను.

శ్లో॥ స్థూలసూక్ష్మానందభుజః క్రమాత్తే దేహినస్త్రయః,
ఏతత్సర్వం స్ఫుటీకర్తుం చతుష్పాత్త్వవివిచ్యతే. 21

తా॥ స్థూలసూక్ష్మకారణ శరీరముల ననుభవించుచున్న దేహాభిమాన దేవతలు ముగ్గురు వరుసగాఁ గలరు. ఈ విషయము స్పష్టపఱచుటకు చతుష్పాదాత్మ వివరింపఁబడును.

శ్లో॥ ఇంద్రియైర్విషయజ్ఞానం యత్తజ్జాగరితం భవేత్,
తత్రి స్థిత్వా జగత్స్థూలం వేత్త్యాత్మాతత్తదింద్రియైః. 22

తా॥ ఇంద్రియములద్వారా విషయములను దెలిసికొనుట జాగరమనఁబడును. జాగరమందుండి యాత్మ స్థూలమైన జగత్తును నాయా యింద్రియములతో దెలియుచున్నాఁడు.

శ్లో॥ శిరశ్చక్షుర్ముఖం ప్రాణో మధ్యం వస్తిస్తతోఽప్యధః,
ఇత్యంగసప్తకం వైశ్వానరోపాస్తిశ్రుతౌ శ్రుతమ్. 23

తా॥ శిరస్సు, చక్షుస్సు, ముఖము. ప్రాణము, మధ్యము, వస్తి, దానికిక్రింది భాగము, ఈయేడుభాగములు శరీరములోని యవయవములు [ఇట్లని] వైశ్వానరోపాసన చెప్పిన శ్రుతియందు చెప్పఁబడినది.

శ్లో॥ జ్ఞానకర్మేంద్రియప్రాణభేదాః పంచదశేరితాః,
చతుర్విధాంతః కరణం ముఖ్యాన్యేకోనవింశతిః. 24

తా॥ జ్ఞానేంద్రియములు, (5) కర్మేంద్రియములు (5) ప్రాణములు (5) పదియేను చెప్పఁబడెను. నాలుగువిధముల (మనస్సు, బుద్ధి, చిత్తము, యహంకారము) యంతఃకరణములు కలసి, ముఖ్యమైనవిగా, బందొమ్మిది చెప్పఁబడెను.

శ్లో॥ స్థూలమింద్రియగమ్యం యత్తదృశ్యం క్తే సా చతుర్విధం,
జాగరే జాగరస్వప్నసుప్తితుర్యాఖ్యభేదతః.

తా॥ ఇంద్రియములచేతఁ దెలియఁబడిన దేనిననుభవించుచున్నాఁడో దానిని నాలుగు విధములుగాఁ జేసి జాగర, స్వప్న, సుషుప్తి, తురీయమను యవస్థలననుభవించుచున్నాఁడు.

శ్లో॥ జాగరో వ్యవహారోఽక్షైః స్వప్నో మానసచిత్రకం,
తూష్ణీంస్థితిః సుషుప్తిః స్యాత్తృప్తత్వం తుర్యముచ్యతే.

తా॥ ఇంద్రియములతో వ్యవహారము జాగరమగును. మానసనము స్వప్నము. ఊరకొనిన (కదలని) స్థితి సుషుప్తి తృప్తి తురీయము.

శ్లో॥ అధ్యాత్మమధిదైవం చ విశ్వవైశ్వానరాభిదః,
ఈదృశః ప్రథమః పాదః ఆత్మనః స్యాచ్చతుష్పదః.

తా॥ అధ్యాత్మ, మధిదైవములు రెండును విశ్వ, వైశ్వానరులు. నాల్గుపాదములు. ఒక్కొక్కపాదమును యిట్లు నాలుగేసి పాదములుగలిగియుండును.

శ్లో॥ ఇంద్రియాణాముపరమే ధియాజాగరవాసనాం,
సూక్ష్మాం జానన్వాసనాత్మా సప్తాంగాదియుతో భవేత్.

తా॥ ఇంద్రియములు శాంతించినతరువాతఁ జాగరావస్థలోనివాసనసూక్ష్మమగు దానినిఁ దెలియుచున్న యాత్మయేడంగములతోఁ గూడిన వాసనాత్మయగును.

శ్లో॥ స్పష్టస్మృతిరవిస్పష్టస్మృతిరస్మృతిరిత్యపి,
స్వప్నభేదాః స్వప్నమధ్యే జాగ్రత్స్వప్నసుషుప్తయః.

తా॥ స్వప్నమధ్యమందును స్వప్నభేదములుమూఁడుకలవు. అవియేవనస్పష్టస్మరణము, స్పష్టముకాని స్మరణము, స్మరణములేకుండుట. ఇవిజాగ్రత్స్వప్నసుషుప్తులు. [ఇవిమూఁడు ముందుచెప్పఁబడుతుర్యము నందులో నాల్గుపాదములు.)

శ్లో॥ స్వప్నేఽపి తుర్యం తృప్తత్వం జాగ్రతీవానుభూయతే,
హిరణ్యగర్భోఽధిదైవ మధ్యాత్మం తైజసాభిధః.

తా॥ స్వప్నమందును తుర్యావస్థలోని తృప్తిజాగ్రత్తునందువలె నను

భవింపఁబడుచున్నది. హిరణ్యగర్భుఁ డధిదైవము. తైజసుఁడధ్యాత్మము

శ్లో॥ ద్వితీయః పాద ఏవస్యాఁదాత్మనోఽస్య చతుష్పదః,
ధియో లయే, సుషుప్తస్థఏకోఽభూత్ ద్వైతలోపనాత్. 31

తా॥ నాల్గుపాదముల యాత్మకు నిది రెండవపాదము. బుద్ధిలయమైన ప్పుడు ద్వైతము లోపించుటవలన సుషుప్త్యవస్థయందాత్మ యొక్కటి యేయుండెను.

శ్లో॥ ధీవృత్తిరూపాః ప్రజ్ఞాస్తా ఏకీభావముపాగతాః,
దుఃఖహాన్యానందమయో భుంక్తే బ్రహ్మసుఖం తదా. 32

తా॥బుద్ధివృత్తులరూపములైన యాప్రజ్ఞలేకత్వము నొందినవి. దుఃఖము నపహరించును. అపుఁడానందమయుఁడు బ్రహ్మసుఖము ననుభవించుచున్నాఁడు.

శ్లో॥ అవిద్యావృత్త్యవచ్ఛిన్నం చైతన్యం భోగసాధనం,
సుషుప్తౌ చతురాత్మత్వం జాగరాదివిభేదతః. 33

తా॥ అవిద్యావృత్తియందిమిడియున్న చైతన్యము సుషుప్తియందున్న భోగమునకు సాధనమైయున్నది. ఇట్లు జాగరాది భేదములవలన నాత్మ నాలుగువిధములు.

శ్లో॥ తంద్రామధ్యావయే ద్వాచా తదా స్యాత్సుప్తిజాగరః,
ధ్యానాభ్యాసస్తు, యస్తంద్ర్యాం సుప్తిః స్వప్నః సఉచ్యతే. 34

తా॥ తంద్రావస్థ, (నిద్రకు మధ్యనున్నది. స్వప్నమునకు ముందున్నది.) లోనోటితోఁ జదువును చెప్పును. తంద్రావస్థలోధ్యానాభ్యాసమేది కలదో యది సుప్తి స్వప్నము.

శ్లో॥ గాఢనిద్రఃసుప్తసుప్తిః సుప్తతుర్యం సుఖోద్భవః,
అధ్యాత్మం ప్రాజ్ఞ ఏవం స్యాదధిదైవం తథేశ్వరః. 35

తా॥ గాఢనిద్ర, సుప్తసుప్తి, సుప్తతుర్యము, సుఖము గలుగుటలు నాలుగుపాదములు. ఇది యధ్యాత్మము. ప్రాజ్ఞుఁడిట్లగును. అధిదైవమీశ్వరుఁడు.

శ్లో॥ తృతీయః పాద ఇత్యుక్తః ఆత్మనోఽస్య చతుష్పదః,
పాదత్రయమిదం మాయామాత్రం స్యాన్నతు తాత్వికమ్. 36

తా॥ చతుష్పాత్తగునాత్మకిదిమూఁడవపాదము. ఈమూఁడుపాదము
లును మాయామయములు. తాత్త్వికములు కానేరవు.

శ్లో॥ సుషుప్తి స్వప్ననామభ్యాం తత్త్వవిద్భిః తత్త్రియం,
తత్త్వావృతే సుప్తసుప్తం స్వప్నతా త్వన్యదర్శనాత్. 37

తా॥ ఈమూఁడు పాదములను సుషుప్తిస్వప్నమనుపేరుగాఁ దత్త్వవే
త్తచెప్పెను. తత్త్వముతో నిండినపుడు సుప్తసుప్తము. వేరుగాఁ గోచరిం
చినందున స్వప్నత్వము.

శ్లో॥ పాదత్రయేణావృతాఽసౌ చిదేకరసతాత్మనః,
అథ పాదశ్చతుర్థో యః చతురాత్మా స పూర్వవత్. 38

తా॥ ఆత్మయొక్క చిదేక రసత్వమీ మూఁడు పాదములతో మూఁత
వడియున్నది. ఇఁక నాల్గవపాదమేదియో, యాయాత్మ పూర్వమువలె
నాలుగు విధములు.

శ్లో॥ తురీయాఽవసితత్త్వం తు భవేత్పాదచతుష్టయే,
ఓతాఽనుజ్ఞాత్రనుజ్ఞావికల్పశబ్దైరుదీరితాః. 39

తా॥ నాలుగుపాదములందును తురీయము చివరకలదు. ఓత, యను
జ్ఞాత, యనుజ్ఞయవికల్పమను పదములతోఁ జెప్పఁబడినవి.

శ్లో॥ తురీయపాదగా భేదాస్తత్స్వరూపం వివిచ్యతే,
బ్రహ్మణో గురుశాస్త్రాభ్యాం బుద్ధ్వా సర్వాత్మతాం తతః. 40

తా॥ నాల్గవపాదమునందున్న భేదములివి. (వెనుకశ్లోకములోనివి.)
వాటి స్వరూపము చెప్పెదను. గురువువలన, శాస్త్రమువలనఁ బ్రహ్మ
ము సర్వస్వరూపమని తెలిసికొనిన తరువాత,

శ్లో॥ సర్వవస్తుష్వనుస్యూతం పశ్యన్నోతాభిధో భవేదయం,
ఇంద్రియాణి నిరుధ్యాహం బ్రహ్మేతి బ్రహ్మతాఽఽత్మని. 41

తా॥ అన్నివస్తువులందంటియే యున్నదానిని జూచుచు నతఁడోతయగు
గును. ఇంద్రియములను నిరోధించి నేను బ్రహ్మమునని తనయందు బ్ర
హ్మత్వము-(ముందుశ్లోకముతో నన్వయము)

శ్లో॥ యేనానుజ్ఞాయతే సోఽయమనుజ్ఞాతేతి కథ్యతే,
జ్ఞాతృత్వం తు సదాకృత్య చిదేకరస [illegible]. 42

తా॥ ఎవనిచేత ననుసంధానము చేయఁబడుచున్నదో యతఁడన
తయనఁబడును. జ్ఞాతృభావమును నిరాకరించి చిదేకరసము మిగిలియు
డుట. [ముందన్వయము)

శ్లో॥ అనుష్ఠేత్యుచ్యతే ముక్తిరపి కల్పఇతీర్యతే,
విద్వజ్జాగరణం స్వప్నసుప్తితుర్యాభిధా ఇమాః.

తా॥ అనుష్ఠయనఁబడును. ముక్తియే అవి కల్పమనఁబడును.
ద్వాంసునియొక్క జాగ్రత్స్వప్న సుషుప్తి తురీయావస్థలివ్యావి.

శ్లో॥ అవస్థాస్తిస్ర ఏతాసు మాయాలేశేన సంయుతాః,
నిశ్శేషమాయాహీనోయమవికల్పో భవత్యథ॥

తా॥ పైనవివరించిన నాల్గవస్థలలోని మూఁడవస్థలందు విద్వాంసుఁ
నుమాయాలేశముకలదు. నాల్గవదియగు ముక్తావస్థయందు నిశ్శేషము
మాయనశించినదగుటచే నదియవికల్ప మగుచున్నది.

*శ్లో॥ అతద్వ్యావృత్తిరూపేణ తస్యాదేశోఽత్ర వర్ణ్యతే,
జాగ్రత్స్వప్నాంతరాళాస్య విద్యావిద్యే సుషుప్తకమ్॥

తా॥ అది కానిదని నిషేధించుటద్వారా దానియుపదేశము. (అథ
యమాదేశోన స్థూలప్రజ్ఞం నసూక్ష్మప్రజ్ఞం నోభయతఃప్రజ్ఞం నప్రజ్ఞ
నాప్రజ్ఞం నప్రజ్ఞానఘన") ఇత్యాది శ్రుతియందతద్వ్యావృత్తివర్ణింఁ
బడినది. (న-తత్-అతత్=అదికానిది. దానియొక్క, వ్యావృత్తి-ని
ధించుట] జాగ్రదవస్థ, స్వప్నావస్థ, వాటియంతరాళము, విద్య, యవిద
సుషుప్తి:—

* అథాయమాదేశో నస్థూలప్రజ్ఞం నసూక్ష్మప్రజ్ఞం నోభయతఃప్ర
జ్ఞం నప్రజ్ఞం నాప్రజ్ఞం నప్రజ్ఞానఘన మదృష్టమ వ్యవహార్య మలక్ష
మలింగ మచింత్యమవ్యప దేశ్యమేకాత్మ్య ప్రత్యయసారం ప్రపంచోప
మంశాంతం శివమద్వైతం చతుర్థం మన్యంతే సఆత్మాసవిజ్ఞేయః" ఇ
మూలము— ప్రపంచవ్యావహారధర్మమును విచారించిన నేధర్మము మూ
లమో దానికిస్థూలముగను, సూక్ష్మముగను, యుభయత్ర ప్రజ్ఞలేద
ఎందును ప్రజ్ఞలేదు. ప్రాపంచికధర్మము సారహీనమని తలఁగెడు ధర్మ
మేదియో యాధర్మము యాత్మకు సంబంధించినట్టిదిగావున నయ్యవశా

తమైనది శివమైనది. అద్వైతమైనది కావున నాల్గవదిలేదు. దీనిసారమే యాత్మరూపమైనవిజ్ఞానమను యర్థము లిందుఁగలవు. ఎవనియాత్మశాంతమైశుభపరిధమై ద్వైతభావ రాహిత్యమైయున్నదో వానియందుసమస్త ప్రజ్ఞలుకలవని భావసారార్థము.

శ్లో॥ న స్థూలప్రజ్ఞమిత్యాద్యైః క్రమాత్షడ్భిర్ని వార్యతే,
న చక్షురాదిభిర్దృశ్యైఃనప్రాణై ర్వ్యవహారభాక్॥ 46

తా॥ నస్థూలప్రజ్ఞం ఇత్యాది శ్రుతివాక్యము లాఱింటితోఁ పైశ్లోకమునఁజెప్పినజాగ్రదాదు లాఱింటినినివారించు చున్నాఁడు. చక్షురింద్రియములచేతను, దృశ్యములచేతను ప్రాణములచేతను వ్యవహారము చేయలేదు

శ్లో॥ నాపి కర్మేంద్రియై ర్గ్రాహ్యం నానుమేయం చ లక్షణాత్,
న చింత్యం మనసా నైవ శబ్దైశ్చ వ్యపదిశ్యతే॥ 4

తా॥ కర్మేంద్రియములచేతఁ గూడ గ్రహింపఁబడదు. లక్షణవలనను మనస్సుతోను ఊహింపఁబడదు. మాటలతోఁ జెప్పఁబడదు.

శ్లో॥ స్వప్రకాశాత్మసారత్వాన్నాపి శక్యాస్య శూన్యతా,
స్థూలప్రజ్ఞాది రూపోయః ప్రపంచః స్వాత్మనఃపృథక్॥ 4

తా॥ తనంతఁదాను వెలుఁగునట్టి యాత్మసారముకనుక నదిలేదనలుఁటేదు. స్థూలప్రజ్ఞ మొదలగు రూపమగుప్రపంచము స్వాత్మకంటె వే

శ్లో॥ తత్కృతైర్బహువిక్షేపైః ఆత్మనో దుఃఖతేతిచేత్,
ప్రపంచః కల్పితస్తత్త్వబోధే నైవోపశామ్యతి॥

తా॥ ఆ ప్రపంచముచేసిన బహువిక్షేపములవలన నాత్మదుఃఖమఁ మందువేమో! కల్పితమైన ప్రపంచము తత్వముబోధించిన వెంటనేశ తించును. (అనఁగా. జ్ఞానికిప్రపంచ విక్షేపముండదని తా॥)

శ్లో॥ తతః శివందుఃఖహీనం సర్వవిక్షేపశాంతితః.
పాదం చతుర్థం మన్యంతే వస్త్వద్వైతమిహోచ్యతే॥

తా॥ సర్వవిక్షేపములు (మనస్సుచెదరి పలుతెఱఁగుల గుర్తించు శాంతించినందున నాల్గవపాదము దుఃఖములేనిద, సుఖరూపమునని తురు. ఇందద్వైతవస్తువు చెప్పఁబడుచున్నది.

శ్లో॥ మతిరేవ బుభుత్సూనాం న త్వద్వైతే చతుర్థతా,
యదద్వైతం స ఏవాత్మా జ్ఞేయో జిజ్ఞాసునా సహి॥

తా॥ (నాల్గవదని) బోధేచ్ఛగల (జిజ్ఞాసులకు) వారికేయాబుద్ధి కాని మద్వితీయ వస్తువునందు నాల్గవసంఖ్యలేదు. ఎట్లనిన— యేది యద్వైత వస్తువో యదియేయాత్మ తెలియఁగోరిన వాఁడు దానినే తెలిసుకొనెను.

శ్లో॥ తుర్యపాదే త్రియం త్యక్త్వా తుర్యే తుర్యోఽవబుధ్యతాం,
మాయిత్వాదీశ్వరోఽప్యత్ర గ్రస్తస్స్యాదవబోధతః॥ 52

తా॥ నాల్గవపాదములోని మూటినివిడిచి నాల్గవదానిం దెలియవలెను. దానియందీశ్వరుఁడు కూడ మాయకలవాఁడగుట వలన బోధవలన లయమగును. (అనఁగా ముక్తావస్థయం దీశ్వరుఁడను వాఁడుండడు)

శ్లో॥ ఇత్థంయోగవివేకౌ ద్వౌ ప్రథమే ఖండ ఈరితౌ,
చిత్తభ్రమణరూపస్య సంసారస్య ప్రశాంతయే॥ 53

తా॥ వివేకము యోగమను నీరెండు యోగములను ప్రథమఖండమందు చిత్తభ్రమణరూపమైన సంసారము నివృత్తిపొందుటకై చెప్పఁబడినవి.

శ్లో॥ యోగో వివేక ఇత్యుక్తౌ ప్రకారౌ శ్రుతిసమ్మతౌ
అసాధ్యః కస్యచిద్యోగః కస్యచిజ్ఞాన నిశ్చయః ॥ 54

తా॥ శ్రుతిలో సమ్మతమైనవి. యోగమనియు, వివేకమనియు వేర్వేరుగ చెప్పఁబడినవి. ఒకానొకనికి యోగము సాధ్యముకాదు. ఒకానొకనికి జ్ఞాననిశ్చయ మసాధ్యము.

శ్లో॥ ప్రకారౌ ద్వౌ తతః ప్రోక్తౌ సర్వానుగ్రహ కామ్యయా
ఆదౌ ద్వితీయఖండస్య సచ్చిదానంద తాత్మనః ॥ 55

తా॥ కనుకనే యిట్లురెండు ప్రకారములందఱి ననుగ్రహించుకోర్కెతోఁ జెప్పఁబడినవి, రెండవఖండ ప్రారంభమందాత్మకు సచ్చిదానంద రూపము (విమర్శింపఁబడుచున్నదని ముందుశ్లోకములోని క్రియ)

* శ్లో॥ వివిచ్యతే నిత్యసత్తా గమ్యతే హ్యనువృత్తితః,
వ్యభిచారో జాగరాదేఃయత్సదవ్యభిచారి తత్ ॥ 56

తా॥ విమర్శింపఁ బడుచున్నది. అన్నివస్తువులందనుసరించి నిత్యమైన సత్తకనఁబడుచున్నది. జాగరాదులు మారుచున్నందున వాటియందేది నిత్యసత్తగఁదెగి మార్పులేకయున్నదో సది అట్లుగాక జాగరాదులు మాఱుచున్నపుఁడేది మాఱకుండకనున్నదో యదిసత్తు

* "తంవాఏతమాత్మానం జాగ్రత్యసుప్త మనుషుప్తే జాగ్రితమసు

షుప్త సుషుప్తే జాగ్రితమ స్వప్నం తుర్యే జాగ్రితం స్వప్నమవ చారిణాం ప్రత్యేకైకరసం హ్యేవ చక్షుషో ద్రష్టా శ్రోత్రస్య ద్రష్టా వాచో ద్రష్టా మనసో ద్రష్టా బుద్ధేర్ద్రష్టా ప్రాణస్య ద్రష్టా తమసో ద్రష్టా సర్వస్య ద్రష్టా తతః సర్వస్మాదన్యో విలక్షణశ్చక్షుషః సాక్షీ శ్రోత్రస్య సాక్షీ వాచో మనసః సాక్షీ బుద్ధేః సాక్షీ ప్రాణస్య సాక్షీ తమసః సాక్షీ సర్వస్య సాక్షీ తతోఽవిక్రియో మహాచైతన్యోఽస్మాత్సర్వస్మాత్ప్రియతమః ఆనందఘనం హ్యేవమస్మాత్సర్వస్మాత్పురతః సువిభాతమేకరసమేవాజరమమృతమభయం బ్రహ్మైవ"

ఇందు సాక్షియే ప్రాణమును, శ్రోత్రమును, సర్వమును ద్రష్టయైయుండు ననియు, నా సాక్షియే యాత్మయనియు, నాయాత్మయే యానందఘనమనియు, నాయానందమునకుఁ జర లేదనియు నమృతమేయనియు వ్రాయబడినది. ఆత్మ జాగ్రత్తులో సుషుప్తిని సుషుప్తియందుఁ జాగ్రత్తునను భవించుచున్నదనియు, నట్లనుభవించు కాలములందు సాక్షియై ద్రష్టత్వము నాకరించు ననియుఁ గలదు. వేయేల? ఆత్మను స్వాధీన పఱచుకొనువాఁడు సమస్త చరాచరమును చూచునని గ్రహించుట లగ్గు, వానికిహపరములు కరతాలామలకములు గదా! అ. సు. శే

శ్లో॥ ఆనందైకరసం నిత్యమితి సత్వం వివేచితం।
చక్షుః శ్రోత్రాదయః సర్వే మదీయా ఇతి భాసితాః॥

తా॥ ఆనందమొకటియే రసముకలదని, నిత్యమని, యూసత్వ విమర్శింపఁబడెను. (నిర్ణయింపఁబడెను.) చక్షుస్సు, శ్రోత్రము, మొదలైనవి నావని భాసించియున్నవి.

శ్లో॥ భాతాఽసౌ చక్షురాదిభ్యో ద్రష్టాఽన్యశ్చేతనో భవేత్
ద్రష్టేతి దృష్టికర్తృత్వమహంకారేణ కల్పితమ్॥

తా॥ ఈ భాసించుచున్నది. చూచుచున్నది చక్షురాదీంద్రియములకంటె వేఱయిన చేతనవస్తువు. ద్రష్ట—చూచువాఁడు. అని దర్శనకర్తృత్వ మహంకారము చేతఁ గల్పింపఁబడినది.

శ్లో॥ దృఙ్మాత్రత్వేన సాక్ష్యాత్మా వికారరహితత్వతః।
ఆనందఘన ఆత్మాఽసౌ పరప్రేమాస్పదత్వతః॥

తా॥ వికారము లేని దగుటవలనను, స్వప్రకా... ...చేతను, యాత్మసాక్షియగును, అత్యంత ప్రేమాస్పద... ...యాత్మయానందఘనము (ప్రేమకొన్న యానందు...).

శ్లో॥ మా న భూవం సదా భూయాసమిత్యాత్మని ప్రేమ దృశ్యతే,
సచ్చిదానందైకరసో భాత్యసావాత్మపూర్వకః ...

తా॥ నేను లేకుండనుండ కుందునుగాక! నేనుచేసి... ...గాక! (అనఁగా నెల్లప్పుడు నుందుఁగాకని తా॥) ... ...యని సచ్చిదానందరసము గలిగియాత్మ... ...ముందు యిది భాసించుచున్నది.

శ్లో॥ సర్వేషు వ్యవహారేషు నిర్వికల్పం స్ఫురేత్పురః,
తమేవ భాంతమన్వేతి తద్భాసా భాస్యతే జగత్। 61

తా॥ అన్నివ్యవహారములందును యెదుట నిర్వికల్పము స్ఫురించును. ఆభాసించుచున్న సర్వము ననుసరించి యీయాత్మభాసించుచున్నది. ఆ యాత్మభాసనముచేతనే జగత్తుభాసింపఁ జేయఁబడుచున్నది.

శ్లో॥ ఇతి శ్రుత్యంతరే ప్రోక్తః పరమాత్మా పురః స్ఫురన్
అఖండైకరసః సోఽయం జరామరణ వర్జితః. 62

తా॥ ఎదుట స్ఫురించుచుఁ బరమాత్మయఖండైకరసము జరామర ణ వర్జితమని యింకొక శ్రుతియందుఁ జెప్పఁబడినది.

శ్లో॥ ఇత్యాత్మానం వివిచ్యాథ యుంజీత ప్రణవేన తం,
చతుర్ణాం జాగరాదీనాం ప్రత్యేకం చతురాత్మతా॥ 63

తా॥ ఇట్లాత్మను వివేకించి పిమ్మట ప్రణవముతోఁ గూర్పవలెను. జాగరము మొదలగు నాలుగవస్థలు యొకొక్కటినాలుగు భేదములు.

శ్లో॥ పూర్వముక్తా యథా తద్వదకారాదిషు కల్పయేత్,
ఆధారాదుత్థితో వాయుర్నాభిమాప్యత్కంఠగో బహిః 64

తా॥ పూర్వము చెప్పఁబడినవి యెట్లో, యట్లు (ప్రణవములోనున్న) అకారాదులలోఁ గల్పింపవలెను ఆధారచక్రమునుండి ఎయలుదేరిన వాయువు నాభినిపొంది, తరువాత హృదయమునను, పిమ్మట కంఠమును పొం దుచుండుటచే;——

శ్లో॥ నిర్గచ్ఛన్జనయేచ్ఛబ్దం సోఽపి స్థానైశ్చతుర్విధః,
సంజ్ఞాః పరేతి పశ్యంతీ మధ్యమా వైఖరీతి చ॥

తా॥ బయలు వెడలుచు ధ్వనిని బుట్టించును. ఆ ధ్వనియాయా స్థానలచేత నాలుగువిధములపేర్లు కలది, అవియేవన —పరా, పశ్యంతీ, మ మ, వైఖరీ, యని,

శ్లో॥ ఆగమోక్తా వైఖరీతు శ్రూయతే ముఖనిర్గతా,
వాచః పదాని చత్వారి త్రీణి గూఢాని విగ్రహే

తా॥ శ్రుతియందుఁజెప్పిన వైఖరి ముఖమునుండి బయలు దేరి బడుచున్నది వాక్కునకు నాలుగుస్థానములున్నవి. అందుమూఁడు మందుఁగూఢములై (బయటికిఁగానరాక) యున్నవి.

శ్లో॥ తుర్యం మర్త్యా వదంతీతి ప్రాహ మంత్రోఽప్యతి స్ఫుటం
వైఖర్యాద్యాః పరాంతాస్తు శబ్దభేదాః క్రమాదమీ॥

తా॥ "తురీయంవాచా మనుష్యావదంతి, త్రీణిపదాని హితాఁ యాం" అని శ్రుతియందు నాల్గవదైన వైఖరిని మనుష్యులు పలు న్నారని స్పష్టముగా మంత్రముచెప్పెను. వైఖరి, మొదలు పర, కును వరుసగా నివి శబ్దభేదములు.

శ్లో॥ స్థూలసూక్ష్మే బీజసాక్షిణావిత్యేవ శ్రుతీరితాః
నివృత్తిశ్చ ప్రతిష్ఠా చ విద్యా శాంతిశ్చ వై కళాః॥

తా॥ వైఖరి స్థూలము; మధ్యముసూక్ష్మము; పశ్యంతి బీజము సాక్షియని శ్రుతియందు చెప్పఁబడినది. నివృత్తి, ప్రతిష్ఠ, విద్య, యని కళలు.

శ్లో॥ అకారేఽస్మింశ్చతుర్భేదే జాగరం తు చతుర్విధం,
ధ్యాయేత్సామ్యం తయోరాప్తిరాదిత్వం చేతిచింతయేత్॥

తా॥ నాలుగువిధములైన యకారమందు నాలుగు విధగ జాగరమును ధ్యానించవలయును. అకారమునకుఁ జాగరమునకు యు, నాదిత్వము సమానములని సామ్యము చింతింగవలెను

శ్లో॥ జాగరేఽఖిలైర్వ్యాప్తిరస్తి వ్యాప్తోఽకారః కథాదిషు,
ఆదిత్యం లోకతః సిద్ధం జాగరాకారయోస్తథా॥

తా॥ ఇంద్రియములతోఁ జాగరమునకు వ్యాప్తియున్నది. 'క—ఖ—' మొదలగు యక్షరముల యందకారమునకు వ్యాప్తియున్నది. అక్షరము లందకారము మొదటిదని, యవస్థలందుఁ జాగరము మొదటిదని లోకు లందురు.

శ్లో॥ స్థూలసూక్ష్మత్వాదిసామ్యం లిఙ్గేభేదానాం క్రమాద్భవేత్,
ఫలం యథాగుణం ధ్యానే భవేత్సర్వత్ర కామినః. 71

తా॥ స్థూలత్వసూక్ష్మత్వములు మొదలగు ధర్మములవలన సామ్యమూరెంటియొక్క యితరభేదములవలన సిద్ధము. ధ్యానఫలము దాని గుణము ననుసరించి యంతటను కోర్కెకలవానికిఁ గలుగును. (ధ్యానమెంతటిదో ఫల మంతటిదని తా॥)

శ్లో॥ అకారం జాగరోఽప్యేతముకారే సంహరే త్తథా,
ఉకారం చ మకారే తమోంకారే నాదరూపిణి, 72

తా॥ జాగరముకూడ నీయకారమును ఉకారమందుపసంహరింపఁ జేయును. ఉకారమును మకారమందు, నామకారమును నాదరూపమైన యోంకారమందుపసంహరించును. (ఉపసంహారమనఁగా నంతమొందించుట యని యర్థము.]

శ్లో॥ అథ తుర్యం చతుర్భేదంఈశగ్రాసాదినామకం,
ధ్యాయేన్మహేశ్వరోఽమాయీ య స్తమోంతోగ్రసత్యయమ్.

తా॥ ఇఁక నాలుగుభేదములుకల నాల్గవది యీశగ్రాసమను మొదలగు పేర్లు కలది. దానిని మాయారహితుఁడైన యేమహేశ్వరుఁడుధ్యానించునో, యతని నీ యోంకారమావరించినదై గ్రమింగుచున్నది. (ఓంకారమునం దీశ్వరుఁ డిమిడియున్నాఁడని తా॥)

శ్లో॥ కాలాగ్నిసూర్యఃసంహారకాలే స్వైస్తీవ్రరశ్మిభిః,
తిరస్కుర్యాజ్జగ త్తత్తు తేజోద్భాతి యథా తథా. 74

తా॥ సంహారకాలమందుఁ దన తీవ్రకిరణములచేతఁ గాలాగ్నిసూర్యుఁడు జగత్తును కొలఁదిగాఁ భాసింపఁ జేయునట్లు తిరస్కరించును.

శ్లో॥ ఓతోఽయం సచ్చిదానందైర్నామరూపే జగద్గతే,
తిరస్కుర్యాత్తే తు తేజమాత్రే భాతః క్వచిత్క్వచిత్. 75

తా॥ జగత్తునందున్న నామరూపములను సచ్చిదానందములతోఁ గలసికొనినదై యీతుర్యము తిరస్కరించును. ఆ నామరూపము లక్కడక్కడ కొద్దికొద్దిగాఁ భాసించును.

శ్లో॥ యథా సూర్య స్తమః సర్వం ప్రకాశీకురుతే తథా,
అనుజ్ఞాతా జగత్సర్వం స్వాత్మమాత్రం కరోతి హి.

తా॥ సూర్యుఁడెట్లు చీఁకటి నంతటిని వెలుఁగుగాఁ జేయునో, యనుజ్ఞాత తన్మాత్రమే చేయును. [అనఁగాఁ దానే సర్వము నైయుండునని తా॥]

శ్లో॥ దాహ్యం దగ్ధ్వా యథా వహ్నిర్నిర్వ్యాపారోఽవశిష్యతే,
అనుజ్ఞైకరస స్తద్వచ్చిన్మాత్రః పరిశిష్యతే.

తా॥ దహింపఁజేయఁదగిన వస్తువును దహించి యగ్ని పనిలేక యెమిగిలియుండునో, యట్లనుజ్ఞయొకటే రసముగాఁగలిగిన చిన్మాత్రమే మిగిలియుండును.

శ్లో॥ అవాఙ్మనసగమ్యోఽయమవికల్పశ్చతుర్విధః,
తుర్యపాదం చతుర్భేదే నాదే సంచింతయేత్క్రమాత్.

తా॥ వాక్కునకు, మనస్సునకుఁ గోచరముకాని యీ యవికల్ప నాలుగువిధములుకలది. ఈతుర్యపాదమును నాల్గువిధములగు నాదమందు వరుసగాఁ జింతింపవలెను. [ధ్యానింపవలెను.]

శ్లో॥ సర్వస్య జగతో వస్తుతత్త్వం యన్నిర్వికల్పకం,
తదాత్మేతి సమాధాయ చిత్తం తస్మిన్నభేద్ధి తత్.

తా॥ జగత్తునకంతటికిని వాస్తవమైన తత్త్వము నిర్వికల్పమైన యది యాత్మయని, దానియందుఁ జిత్తమునిల్పిన నామనస్సునదియగును. (నిర్వికల్పమగునని తా॥]

శ్లో॥ అథవా మంత్రరాజే ధీః సమాధేయాత్మవాచని,
సర్వసంహారశక్త్యాద్యాః అర్థా ఉగ్రాదిశబ్దగాః.

తా॥ లేక, యాత్మను జెప్పునట్టి మంత్రరాజమందు [illegible] మిత్యాది నరసింహమంత్రమందు బుద్ధిని నిలుపవలయును. సంహారశక్త్యాదులగు పదార్థములు గ్రాది శబ్దములను [illegible]

(అస్మాయం [illegible] గలవని తా॥)

శ్లో॥ ఆత్మానం మంత్రరాజేన ధ్యాయన్ [illegible]
బ్రహ్మరూపో నృసింహస్స్యాత్ [illegible] [illegible]

తా॥ పురుషుఁడు తన్ను మంత్రరాజముచే [illegible]
చుచు బ్రహ్మరూపుఁడు నరసింహుఁడగును. [illegible]

శ్లో॥ వివేకయోగౌ సంప్రోక్తౌ ద్వితీయే [illegible]
ప్రణవే మంత్రరాజే చ ద్వివిధో యోగ [illegible] [illegible]

తా॥ రెండవఖండములో జ్ఞానము, యోగమును. [illegible]
డెను. మంత్రరాజమందుఁగూడ రెండువిధములు యోగము [illegible]
ను. ("ఉగ్రంవీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం నృసింహం
భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం." అని మంత్రరాజ
మందురు.)

శ్లో॥ తృతీయేమంత్రరాజస్య ప్రణవస్యాత్మనోఽపి చ;
ఏకీకారేణ యద్ధ్యానం తత్సమ్యగభిధీయతే. [illegible]

తా॥ మూఁడవఖండమందు మంత్రరాజము ప్రణవము; [illegible]
తాదాత్మ్యముతో నేధ్యానము కలదో, నది చక్కఁగాఁ జెప్పఁబడి
చున్నది.

శ్లో॥ పృథివ్యాద్యాత్మకోంకారః పాద ఉగ్రాదికోఽపి చ,
పరాపశ్యంత్యాదిరూపః సోఽయం విశ్వశ్చతుర్విధః. 8

తా॥ పృథివ్యాదిరూపమైన యోంకారము యుగ్రాది మంత్రరా
పాదము, పరాపశ్యంత్యాదిరూపము. విశ్వుఁడు. ఇది నాలుగువిధములు

శ్లో॥ తైజసప్రాజ్ఞతుర్యాశ్చ తథా ధ్యాత్వోపసంహరేత్,
అసౌ ప్రపంచహీనస్స్యాదవికల్పే స్థిరః పుమాన్. 8

తా॥ తైజస, ప్రాజ్ఞ, తుర్యులనట్లే ధ్యానించియుపసంహారముచేయ
వలెను. అవికల్పమందు స్థిరుఁడైన నీ పురుషుఁడుప్రపంచహీనుఁడగును

శ్లో॥ జ్ఞప్తిశ్చిన్మాత్రతోఽమృతో నిత్యో [illegible]తసంవిదవృత్తికః,
శుద్ధో భ్రాంతివి[illegible]నత్వాత్సంవిష్టోఽయమవిక్రియః. [illegible]

తా॥ జ్ఞానము చిన్మాత్రము. అమృతము, నిత్యము, లోకజ్ఞానవ

నివృత్తికలది. వృత్తి శూన్యము. భ్రాంతిలేనందువలన శుద్ధము. వికారము లేక యుండెను.

శ్లో॥ ప్రాణాయామేన నిర్విఘ్నోఽనుభవేదీదృశాత్మతాం,
ప్రాణాధీనా మనోవృత్తిః ప్రాణరోధేన శామ్యతి. 8

తా॥ ఈ విధమైన స్వరూపమును ప్రాణాయామముచేత నిర్విఘ్నముగా ననుభవించును. మనోవ్యాపారము ప్రాణాధీనమైయున్నది. ప్రాణమును నిరోధించినందున శాంతించును.

శ్లో॥ నిర్వికల్పధియా పశ్యేజ్జగత్స్వాత్మతయా తథా,
ధ్యానే ప్రపంచం సంత్యజ్య బ్రహ్మరూపేణ తిష్ఠతి. ౯

తా॥ నిర్వికల్పబుద్ధితోఁ బ్రపంచమును స్వాత్మస్వరూపముగాఁ జూవలెను. అట్లు ధ్యానమందుఁ బ్రపంచమును విడిచి బ్రహ్మరూపముతోనుండును.

శ్లో॥ అన్యో దేవోఽహమప్యన్య ఇతి ద్వైతస్య వాసనా,
దృఢా చేత్తాదృశీ దేవపూజోపాస్తిరథోచ్యతే.

తా॥ నేను వేరు; దేవుఁడు వేరను వాసన దృఢమై యున్నప్పుడట్టి పూజారూపమైన యుపాసన చెప్పఁబడుచున్నది.

శ్లో॥ యోఽస్మిన్ఖండే వర్ణితోఽసౌ సంకల్పః పూజ్యఇష్యతే,
షట్స్థానాని దేహేఽస్మిన్పూజాధారాః ప్రకీర్తితాః.

తా॥ ఈఖండమందే సంకల్పము వర్ణింపఁబడెనో యది పూజింపఁదగినదని యభిప్రాయము. ఈ దేహమునందాఱు స్థలములు పూజాకారములుగాఁ జెప్పఁబడినవి.

శ్లో॥ ఆధారనాభిహృదయభ్రూమధ్యద్వాదశాంతకాః,
షోడశాంతశ్చ తేష్వగ్నిబ్రహ్మాద్యాసర్చయేత్క్రమాత్.

తా॥ మూలాధారము, నాభి, హృదయము, భ్రూమధ్యము, ద్వాదశాంతము, షోడశాంతములని యాఱు. వాటియందగ్ని, బ్రహ్మాదులగు దేవతలను వరుసగాఁ బూజింపవలెను.

శ్లో॥ యశ్చతుర్భేద ఓతాద్యైః సోఽమృతో నిరుపాధికః,
ఉపాధీనాం బోధబాధాదవికల్పోఽవశేషణాత్.

తా॥ ఓతాదులతో నేవి నాల్గువిధములయ్యెనో (41 శ్లోకముఁజూడుము.) నగియమృతము, బోధవలన నుపాధులు నశించినందున నుపాధిశూన్యము. మిగిలియున్నందునవలన వికల్పరహితము.

శ్లో॥ సోఽవికల్పః సర్వమయ స్తస్మిన్సర్వాధిరోపణాత్,
యే జాగరాదయో భేదాః చత్వార స్తేఽత్ర కల్పితాః. 93

తా॥ దానియందే సర్వము కల్పింపఁబడినందున నాయవికల్పము సర్వరూపము. జాగరాదిభేదము లేవికలవో యా నాల్గును దానియందే కల్పింపఁబడినవి.

శ్లో॥ పరివారా మంత్రిరాజే మహాచక్రే ప్రకీర్తితాః,
పృథివ్యాద్యాః స ప్తస ప్త భేదా మాత్రా స్త్విహ శ్రుతాః. 94

తా॥ మంత్రిరాజ మహాచక్రమందుఁ బదునాలుగు పరివారదేవతలు చెప్పఁబడినవి. భేదములమాత్రిలిందు జెప్పఁబడెను. (నృసింహతాపిన్యుపనిషత్తునందీవిషయము గాననగును.)

శ్లో॥ పరివారేణ సంయుక్తం చతుస్సప్తాత్మకం ప్రభుం,
నృసింహమగ్నిరూపం తం మూలాధారే విచింతయేత్. 9!

తా॥ పరివారముతోఁ గూడియున్నట్టి నాలుగు, యేడు (11 పదునొకండు) స్వరూపములుకల ప్రభువైన యగ్నిరూపుఁడగు యానరసింహుని మూలాధారమందు ధ్యానించవలెను.

శ్లో॥ భూమ్యాదిభిః స ప్తవిధం స్థూలాద్యైశ్చ చతుర్విధం,
అకారరూపం బ్రహ్మాణమేతం నాభౌ విచింతయేత్. 9

తా॥ భూమి మొదలగు వాటితో నేఁడు విధములగువాఁడు. స్థూలదులతో నాలుగు విధములగువాఁడునగు అకార రూపమైన బ్రహ్మను నాభియందు ధ్యానింపవలెను. (84 వ శ్లోకమునందుఁ జెప్పఁబడియోంకారము, నుగ్రాదిపాదము, పరాపశ్యంత్యాదికము, విశ్వుఁడు తైజసుఁడు, ప్రాజ్ఞుఁడు, తుర్యుఁడు, యివి పృథివ్యాదిరూపములు.)

శ్లో॥ హృది విష్ణుముకారేణ భ్రూమధ్యే చ మకారతః,
రుద్రం నాదేన సర్వేశం ద్వాదశాంతేఽగ్నివత్స్మరేత్. !

తా॥ హృదయమందు కారముతో విష్ణువును, భ్రూమధ్యమందు మ

రముతో దుద్రుని, నాదముతో ద్వాదశాంతమందు సర్వేశ్వరుని,
స్మని వలె స్మరింపవలెను.

శ్లో॥ చతుస్సప్తాత్మకోఽమాయీ సర్వేశో హ్యనుపాధికః,
షోడశాంతే సుఖం ధ్యాయేచ్చతుస్సప్తాత్మలక్షితమ్.

తా॥ నాలుగు, యేడు రూపములుకలవాఁడు మాయలేనివాఁడు పాధిరహితుఁడు; సర్వేశ్వరుఁడు, అట్టి చతుస్సప్తాత్మకుని షోడశాంత దు సుఖముగా ధ్యానింపవలెను.

శ్లో॥ తేనానందామృతేనాధః స్థితాస్తాః పంచదేవతాః,
వ్యాప్తాశ్చతుర్విధాః స్థూలాదిభిరిత్యేవ చింతయేత్.

తా॥ ఆయానందామృతముచేత క్రిందనున్న యైదుదేవతలువ్యా యున్నవి. నాల్గువిధములైనవి లాదుస్థూలతోఁగూడినట్లుచింతింపవ

శ్లో॥ ఉపచారైరాగమోక్తైర్దేవాంస్తాన్మనసార్చయేత్,
బ్రహ్మాదిమూర్తిభేదేన తథైక్యేనాపి పూజయేత్.

తా॥ వేదోక్తోపచారములతో నాదేవతలను మనస్సుతోఁబూజిం ను. బ్రహ్మాదిమూర్తిభేదముతో నట్టిభేదములేకుండ బూజింపవలయ

శ్లో॥ భక్ష్యభోజ్యైర్లేహ్యచోష్యైరిత్యాద్యైరుపహారయేత్.
గురుశ్రుత్యుక్తమార్గేణపూజయిత్వా యథావిధి.

తా॥ భక్ష్యభోజ్యములతో నైవేద్యము చేయవలెను. గురువు ట్లు శ్రుతిలో జెప్పినట్లు యథావిధిగాఁ బూజింపవలెను.

శ్లో॥ మూర్తిం తేజసి సంహృత్య తేజశ్చాత్మని సంహరేత్,
సూత్రే విరాజం సంహృత్య సూత్రమవ్యాకృతే తత్.

తా॥ దేవతాకారమును తేజస్సులో నేకీభవింపఁజేసి యాతేజ త్మయందణంగవలెను. సూత్రాత్మయందు విరాట్పురుషుని దింపవలెను. ఆ సూత్రాత్మను యవ్యాకృతమందు లయింప వలయును.

శ్లో॥ అవికల్పే తత్ర చిత్తం సమాధాయ స్థిరో భవ,
పూజ్యపూజకయోస్త్యగవాసనా యస్య యతే.

తా॥ అవికల్పమందు మనస్సు నిలిపి స్థిరుఁడవు కమ్ము. అ

ఊహింపఁబడువాఁడు. పూజింపఁబడువాఁడును వాసుదేవుఁడగును.

శ్లో॥ చతుర్థఖండే యోగోఽస్య ధీవిశ్రాన్తిర్నిగద్యతే,
నాదస్తురీయ ఓంకారస్తస్యాంతే స్ఫురదద్వయమ్. 104

తా॥ నాల్గవఖండమందితనియొక్క యోగము బుద్ధివిశ్రాంతియని చెప్పఁబడుచున్నది. నాదము నాల్గవయోంకారము. దానియొక్క యంతమునందద్వైతబ్రహ్మము స్ఫురించుచున్నది.

శ్లో॥ మంత్రరాజేన సామ్యం త్రైః పాదైర్నత్వా ప్రసాదయేత్.
ప్రణవాత్మతయా ధ్యాత్వాఽహమిత్యాత్మతయా స్మరేత్.

తా॥ ఆ పాదములతో సామ్యమును మంత్రరాజముతో నమస్కరించి ప్రార్థింపవలెను. ప్రణవరూపముగాఁ ధ్యానించి, "అహం" –నేను, యని తన రూపముగా స్మరింపవలెను.

శ్లో॥ యావన్నిశ్చలతా తావత్స్థిత్వోర్ధ్వం చింతయేత్పునః,
కృత్స్నమంత్రేణ నత్వోమిత్యుచ్చార్యాంతే స్థిరో భవేత్, 106

తా॥ నిశ్చలత్వము కలుగువఱకు మీఁదుగాఁ జింతింపవలెను. మరల సర్వమంత్రముతోను నమస్కరించి "ఓం" యని యుచ్చరించియంతమందు స్థిరుఁడై యుండవలెను.

శ్లో॥ ధ్యాత్వోంకారం పునర్మంత్రాన్మహావాక్యాదనుస్మరేత్,
మంత్రేణ వా కేవలేన సింహేతి పదేన వా. 107

తా॥ ఓంకారమును ధ్యానించి మహావాక్యమంత్రముతో మరల స్మరింపవలెను. కేవలము మంత్రముతోఁగాని "నరసింహ" మను పదముతోఁగాని,—

శ్లో॥ సంస్మృత్యాఖండవాక్యార్థం యుంజీతోంకారమంత్రయోః,
సంస్తభ్య చిత్తే స్వాత్మానం గుణత్రయవివర్జితమ్. 108

తా॥ అఖండవాక్యార్థమును సంస్మరించి యోంకారమందు మంత్రమును గూర్చవలెను. మనస్సునందు స్వాత్మను గుణరహితముగా నిలిపి—

శ్లో॥ బ్రహ్మాదికానకారాద్యైః సంయోజ్యాత్మని సంహరేత్,
తేషాం తు కారణావిద్యాం బాధిత్వా తిష్ఠతోఽసతీమ్. 109

తా॥ బ్రహ్మాది దేవతలను యకారాదులతోఁ గూర్చియాత్మయందుప

సంహరింపవలెను. వాస్తవముగా లేనట్టివాటికిఁ గారణమయిన యవిద్యను బాధించినదానిసిగా—

శ్లో॥ కృత్వా చిద్భక్షితాం వీరః సంస్మరన్నిర్భయో భవేత్,
బ్రహ్మాదీన్మంత్రరాజస్య పాదైశ్చిద్రూపతాం నయేత్. 11(

తా॥ చేసి, చిత్తుచేత మ్రింగబడినదానిఁగా స్మరించుచు వీరుఁడు నిర్భయుఁడై యుండును. బ్రహ్మాదులను మంత్రరాజము యొక్క పాదములతోఁ జిద్రూపత్వమును బొందించవలెను.

శ్లో॥ అవిద్యావినివర్త్యేష నృసింహః స్వయముద్బభౌ,
యోగాంతరం పంచమేఽస్మిన్ షష్ఠే స్పష్టముదీర్యతే. 11

తా॥ ఈ నృసింహుఁడవిద్యను నివర్తించి స్వయముగా నుద్భవించెను ఇంకొక యోగమును పంచమమందును, నీయాఱవ ఖండమందును స్పష్టముగాఁ జెప్పఁబడుచున్నది.

శ్లో॥ అకారార్థం మంత్రరాజపదార్థైర్యోజయేత్క్రమాత్,
చతుర్మూర్త్యాత్మకై ర్యోగైరవికల్పాంతకైరపి. 1

తా॥ అకారముయొక్క యర్థమును నరసింహ మంత్రముయొక్క పదములు తొమ్మిదింటి యర్థములతోను, యవికల్పమంతముగాఁగల చతుర్మూర్తి యోగములతోను గూర్పవలెను. (అనఁగా నన్నిం నేకీభవింపఁజేసి ధ్యానింపవలెనని తా).

శ్లో॥ చతుర్దశభిరేకేనాప్యజస్రం ప్రయతో వసేత్,
ఉగ్రే వీరే మహావిష్ణావుజ్జ్వలే సర్వతోముఖే.

తా॥ పదునాలుగు విషయముల మొత్తముతోఁగాని, యందొకొక్క విషయముతోఁగాని, నిశ్చలుఁడై ధ్యానమందుండవలెను. ఉగ్రుఁడను, వీరుఁడను, మహావిష్ణువను, యుజ్జ్వలుఁడను, సర్వతోముఖుఁడ

శ్లో॥ నృసింహే భీషణే భద్రే మృత్యుమృత్యౌ న మద్యజా,
భాతి హింసాకరీ మాయా న పశ్యస్తి చిదాత్మని.

తా॥ నృసింహుఁడను, భీషణుఁడను, మృత్యుమృత్యువను, నాయందు హింసను గలిగించునది జన్మలేనిదియునగు మాయభాసింప చిదాత్మనగు నాయందు మాయ లేనేలేదు.

శ్లో॥ నమామీతి పదాద్బ్రహ్మభిన్నతామనుచింతయేత్,
ఈదృగ్యోగీ స్యాదకామః కామ్యమస్య నసంభవేత్. 115

తా॥ (మంత్రరాజములోనున్న) నమామియను పదమువలన బ్రహ్మ భేదమును ధ్యానింపవలెను. ఇట్టి యోగికి గామ్యముండదు. వాఁడకాముఁడగును. (అకారార్థమొకటి తొమ్మిది మంత్రరాజములోని పదములు. ఓతము, యనుజ్ఞాత, యనుజ్ఞ, యవికల్ప మను చతుస్సూక్ష్మయోగములు కలసి పదునాలుగని తెలియవలెను. (12 శ్లోకముఁజూఁడుడు) మఱియు, "ఆత్మైవనృసింహో దేవో బ్రహ్మభవతి, యఏవంవేదసోఽకామోనిష్కామ ఆప్తకామ ఆప్తకామోనతస్య ప్రాణాఉత్క్రామంత్యత్రైవసమవలీయంతే బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి." అని శ్రుతి ప్రమాణము.

శ్లో॥ నిష్కామోఽసౌ లౌకికానాం కామానాం వినివృత్తితః,
కామ్య ఆత్మాఽపి బోధాప్తః కిమన్యత్కామ్యతే పునః. 116

తా॥ లోకములోని కోర్కెలన్నియు నివర్తించినందువలన నితఁడు నిష్కాముఁడగును. ఆత్మ కోరఁబడినదైనను, బోధవలనఁ బొందఁబడినందున నింకేమి మరలఁ గోరును?

శ్లో॥ ఉత్క్రామంతి న తత్ప్రాణాః లీయంతే తు పరాత్మని,
బ్రహ్మాపి సన్పురాప్యేష బ్రహ్మాప్నోత్యవబోధతః. 117

తా॥ అతనిప్రాణములు [యజ్ఞానికివలె] ఉత్క్రమింపవు. పరమాత్మయందు లయమగును. పూర్వమందును బ్రహ్మముగానేయుండి, జ్ఞానమువలన బ్రహ్మమును బొందుచున్నాఁడు.

శ్లో॥ తథోంకారమకారం చ యోజ్యే మంత్రపదేష్వతః,
అస్మిన్ఖండే త్రయో యోగా ధీవిశ్రాంత్యై ప్రకీర్తితాః 11

తా॥ అట్లు 'అ' కారము 'ఓం' కారము, మంత్రపదములందుఁ గూర్పవలెను. (మంత్రపదములనఁగా 'ఉగ్రం, వీరం" యనునవి) ఇదియొకయోగము. మీఁదఁ జెప్పినవి రెండుయోగములు కలసి యీ ఖండమందు మూఁడు యోగములు చిత్తశాంతికొఱకుఁ జెప్పఁబడినవి.

శ్లో॥ షష్ఠే ఖండేఽథ విద్యాయాః సాధనాన్యఖిలాన్యపి,

వస్తు త్వనసాయిూని సంగృహ్యాం[illegible]

తా॥ ఈవిఖండమందు సకలవిద్యాసాధనములు [illegible] మైనవి స్పష్టముగా సంగ్రహింపఁబడెను

శ్లో॥ విషయాసంగ[illegible] యః [illegible]
విద్యేచ్ఛాం ప్రతిబధ్నాతి [illegible]

తా॥ విషయములందాసక్తి యనెడు [illegible] (రాక్షసునివంటిది.) కనుక జ్ఞానవిద్యయందిచ్ఛను [illegible] పుసఁ దానిని మొదట నివారింపవలసియున్నది.

శ్లో॥ రజస్తమోవృత్తయో యా లోభ [illegible]
క్రూరత్వాదను రాస్తే [illegible]

తా॥ రజస్తమస్సులయొక్క వ్యాపారములైన లోభము [illegible] హృదయమందు నెవికలవో యవి క్రూరములు. [illegible] లగును. సత్వగుణవ్యాపారములు చేసితలగును.

శ్లో॥ సత్వాత్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ.
ప్రమాదమోహౌ తమసో భవతో [illegible] చ.

తా॥ సత్వగుణమువలన జ్ఞానము పుట్టును. [illegible] ముపుట్టును. ప్రమాదము, మోహము, తమో[illegible] అజ్ఞానముకూడఁ దమోగుణమువలననే కలుగును.

శ్లో॥ అర్థాపుగ్రాదిశబ్దానాం [illegible]
సగుణాగుణభేదేన తద్ధ్యానాదను [illegible].

తా॥ ఏ రెండుచేసియర్థములు. [illegible] యుత్తరతాపనీయమను నుపనిష [illegible] ర్థము సగుణము. రెండవదిని[illegible] [illegible]లను జయింపును.

శ్లో॥ [illegible] రజస్తమో[illegible]
[illegible]దానందమాత్మానం ధ్యా[illegible]

తా॥ రజస్తమోవృత్తులను విడిచి [illegible]
[illegible]

శ్లో॥ తతో ధ్యాత్వా స్వయం దేవ [illegible]
పర్యా [illegible] సమాధిః ప్రజాయతే [illegible]. 125

తా॥ కనుక ధ్యానించువాఁడు ధ్యానించఁదగినది [illegible] నైపుణ్యోక్తమైన యాత్మస్వరూపము [illegible] లుగన అవికల్పము [illegible].

శ్లో॥ మంత్రార్థే ప్రణవం దీర్ఘముక్త్వా చి [illegible] విలాపయేత్
అమూర్తమద్వయం బ్రహ్మానుభవన్ స్వాత్మనే తదా. 126

తా॥ మంత్రార్థముస్మరించినప్పుడు దీర్ఘముగాఁ బ్రణవము నుచ్చరిం చి చిత్తమును విలయము చేయవలెను. మూర్తిలేనిదియు; అద్వితీయము నగు బ్రహ్మమునప్పుడనుభవించును.

* శ్లో॥ ఈదృక్సమాధివిఘ్నానాం శాంత్యై వృత్తిప్రసాదికం:
త్యక్త్వా చిత్తం సమాధాయ జీవన్ముక్తః సుఖీ భవేత్. 127

తా॥ సమాధివిఘ్నములైన ప్రవృత్తిప్రసాదికములను పరిత్యజించి, చిత్తమును సమాధానపఱచుకొని, యనఁగా [illegible] మొనరించుకొను ట రూపమున శాంతిఁజేసినవాడు జీవన్ముక్తుఁడై సుఖియగును.

* వి॥ "జ్యోతిరస్యసర్వస్యపురతః, సుభాతసువిభాత మద్వైతమచింత్యమలింగం స్వప్రకాశం పరమేవ బ్రహ్మాభవతి! తేదేవాః ప్రవ్రజితాయాలోకైషణాయాశ్చ సమాదనేభ్యోవ్యుత్థాయ నిరహంకారా నిరాగా నిష్పరిగ్రహాః అశిఖా, అయజ్ఞోపవీతా అంధా బధిరా ముగ్ధాః క్లీబా మూకా ఉన్మత్తా ఇవ పరివర్తమానాః శాంతా దాంతా ఉపరతా స్తితిక్షవః సమాహితా ఆత్మరతయ ఆత్మక్రీడా ఆత్మమిథునా ఆత్మానందాః ప్రణవమేవపరం బ్రహ్మాత్మప్రకాశం శూన్యం జానంతస్తత్రైవపరిసమాప్తాః.

స్వప్రకాశమానుఁడై వెలుఁగొందు యాత్మవేత్తకుఁ బ్రభాతప్రదోష కాలములు గాని ద్వైతముగాని, లింగముగాని గోచరింపవు. సర్వము న ద్వైతముగను, యచింత్యముగను, లింగరాహిత్యముగను గోచరించును. సర్వమును బ్రహ్మముగఁ జూచుచు, బ్రహ్మమేయగును. ఇట్టివానికి దే వతలతోఁగాని, లోకములతోఁగాని, దారపుత్రాదికములతోఁగాని బని యుండదు. నిరహంకారుఁడుగ నపరిగ్రహుఁడుగ, శిఖా, యజ్ఞోపవీత

రహితుఁడుగ నుండును. మఱియుఁ బధిరునివలెను, మూగవానివలెన పిచ్చివానివలెను సంచరించును, ఇట్టి పరివర్తనములు, శాంతునిగఁజాంతినిగ మార్చును. తద్వారా నాతఁడాత్మయందే విహరించును? ఆటలాడును. ఆనందమొందును. ప్రణవమును జపించును. సర్వమును శూన్యవగాదలంచుచు బ్రహ్మమయమనితలంచునని యీశ్రుతియందలిభావార్థము

ఈ శ్రుతియందు వ్రాయఁబడిన లక్షణములన్నియుఁ బరమహంసయగు సన్యాసికి వర్తించును. పరమహంసలలక్షణములివియేగదా! వాకిఁదేనితోడను, యెవరితోడను, దేశకాలాదులతోడనుపరియుండక పిచ్చివానివలె సంచరించుదురు. దేవతలందగ్రేసరుఁడైనవానికంటే నక్షుఁడగు బ్రహ్మమే ప్రకాశించును. ఇతఁడలిగెనా; భూమ్యాదిలోకములు బ్రద్దలగును. అనుగ్రహించెనా? నిత్యకల్యాణములతోఁ బచ్చనితోరణములతోఁ గలకలలాడునట్లు సేయును. వేయేల; సర్వము నాతని యధీనమనకతప్పదు, అ, సు. శర్మ.

శ్లో॥ అకారాదిపదం గేషు సంయోజ్యాసంగమద్వయం
మంత్రార్థమపి సంయోజ్య హ్యకారాదీనుపేక్షతే. 1

తా॥ అసంగాద్వయవస్తువును యకారాది యాఅంగములందుఁగూర్చి మంత్రార్థమునను సంధానముచేసి అకారాదులను విడిచిపెట్టును. (అ-ఉ-మ-నాద-బిందు-కళ-యాఅంగములనవచ్చును.)

శ్లో॥ ఖండేఽథ సప్తమే యోగాః పరివక్ష్యంతే పునస్త్రయః,
తేషామన్యతమేనాఽసౌ విద్వాన్కాలం నయేత్పుమాన్. 1

తా॥ ఏడవఖండమందు మూడు యోగములు చెప్పఁబడుచున్నవి. వాయందొకదానితో విద్వాంసుఁడగు పురుషుఁడు కాలమునుగడుపవలెను

శ్లో॥ అకారార్థమజత్వాద్యైశ్చింతయేద్బుద్ధిసాక్షిణం,
ఉత్కర్షాద్యైరుకారార్థం మంత్రదేవం విచింతయేత్. 1

తా॥ అకారమునకు నర్థమైన బ్రహ్మత్వాదులతో బుద్ధిసాక్షినిధ్యానింపవలెను. ఉత్కర్షాద్యర్థములుగల యుకారమునకు మంత్రదేవతను ధ్యానింపవలెను.

శ్లో॥ అనూద్య సాక్షిణం ప్రోక్తం మంత్రదేవత్వమస్య తత్,

ఉత్కృష్టత్వాదిభిః శబ్దైః పంచభిశ్చింతయేత్తథా. 131

తా॥ అకారముచే చెప్పఁబడినసాక్షిని యనువదించి 'ఉ' కారార్థములగు నుత్కృష్టాది పాదము లయిదింటితో నామంత్రదేవుని ధ్యానింపవలెను.

శ్లో॥ ఉక్తైః పంచభిర్దేవమనూద్య పరమాత్మతాం,
మహత్త్వాద్యైర్మకారార్థరూపం తస్య విచింతయేత్. 132

తా॥ తరువాత నైదు శబ్దముల కర్థములైన మహత్త్వాదులతో 'మ' కారార్థమైన యీ పరమాత్మని రూపము ననువదించి యతనిరూపమును ధ్యానించవలెను.

శ్లో॥ శరీరత్రయహీనో యః సచ్చిదానందలక్షణః,
స ఏవ భవతి ధ్యానాద్యోగోఽయం ప్రథమో భవేత్. 133

తా॥ స్థూలాదిశరీరములు మూఁడునులేనట్టి, సచ్చిదానందరూపమైనట్టివాఁడెవఁడో వాఁడే తాను యీ ధ్యానమువలననగును. ఇది మొదటి యోగము.

శ్లో॥ అన్యేన కస్త్వమిత్యేవం పృష్టాః సర్వేఽపి మానవాః,
అహమిత్యాహు రేతేషా మహమిత్యభిమానతః. 134

తా॥ ఎవరునీవు? అని యితరుఁడడుగగా మనుష్యులెల్లను 'అహం' —నేనని యందురు. ఎందుచేతనన—వీరియందుఁగల నేనను (ప్రత్యేక) యభిమానముండుటవలన.

శ్లో॥ అహంశబ్దే ప్రత్యగాత్మవాచిన్యాదేరకారతః,
ప్రథమే ప్రథమాద్వర్ణాదాత్మానమనుచింతయేత్. 135

తా॥ ప్రత్యగాత్మనుచెప్పునట్టి యహం శబ్దమునందాదినున్నట్టి వర్ణములలో మొదటిదైనట్టి యాత్మను యోంకారములోని మొదటివర్ణమందు ధ్యానింపవలయును.

శ్లో॥ బ్రహ్మణః సచ్చిదానందా వీక్ష్యంతే సర్వవస్తుషు,
తస్మాత్సర్వాత్మకం బ్రహ్మ మకారో బ్రహ్మశబ్దగః. 136

తా॥ బ్రహ్మముయొక్క సత్తు, చిత్తు, యానందమనునవియన్ని వస్తువులందును గనఁబడుచున్నవి. కనుక బ్రహ్మమను శబ్దమునందున్న 'మ' యను వర్ణమున కర్థము సర్వవస్తురూపమైన బ్రహ్మము.

శ్లో॥ మకారః ప్రణవస్యాంతే యస్తేన బ్రహ్మ చింతయేత్,
అత్మనో బ్రహ్మణైకత్వముకారేణ విచింతయేత్,

తా॥ "మ" కారము ప్రణవముయొక్క యంతమందుఁగలదు. నితో నెవఁడు బ్రహ్మమును జింతించునో వాఁడు, ప్రణవము వ న్న 'ఉ" కారముతోఁ దనకుబ్రహ్మముతో నేకత్వమునుధ్యానింపవ

శ్లో॥ ఆత్మా బ్రహ్మేతి వాక్యార్థే యోగోయం ప్రణవే శ్రుత
అర్థే తత్త్వమసీత్యస్య యోగోఽథ ప్రణవే భవేత్.

తా॥ "ఆత్మాబ్రహ్మ" మను వాక్యార్థమందును ప్రణవము యోగము వినఁబడును. [ఆత్మశబ్దములోని 'ఆ' కారము, బ్రహ ములోని "మ" కారము, ప్రణవములోని వర్ణములు. ఆ—ఉ- ఓం, దీర్ఘాకారముండినపుడు గుణసంధివలన రూపమొక్కటియే పూర్వమువలెనే ధ్యానముడనితో చేయవలెను.) ఈ యోగము మందు "తత్వమసి' యను మహావాక్యార్థమునగును. (తత్-ఆ త్వం-నీవు; అసి-యగుదువు. అని.) మహావాక్యము.

శ్లో॥ సర్వాత్మకం బ్రహ్మ యత్స్యాదుగ్రాదిపదభాషితం,
సంహారే జగదత్తృత్వాత్తస్యోకారార్థతోచితా.

తా॥ ఉగ్రాది (మంత్రరాజ) పదములతో సర్వాత్మకమైనయే ముతో చెప్పఁబడెనో, యద్దానికి సంహారకాలమందు జగత్తును చునది కనుక ఉకారార్థము చెప్పఁదగును.

శ్లో॥ సంహృతే జగతి బ్రహ్మ సతతం హ్యవతిష్ఠతే,
పునరుగ్రాదిశబ్దైస్తదఖండత్వేన సంస్మరేత్.

తా॥ జగత్తుసంహరింపఁబడియుండఁగా నెల్లప్పుడు బ్రహ్మము యుండును. మరలను గ్రాదిపదములతో నాబ్రహ్మమును యఖం మున స్మరింపవలెను. (నరసింహుఁడు సంహారకర్తయని తా॥)

శ్లో॥ సాక్షిణం మన ఆదీనామాత్మానం తు మకారతః,
ధ్యాత్వా బ్రహ్మత్వ సంప్రాప్త్యై దృష్టిసృష్టిమనుస్మరేత్

తా॥ మనస్సు మొదలగువానికి సాక్షియైనయాత్మను మకారమ ధ్యానించి బ్రహ్మత్వము తనకుంగలుగుటకు దృష్టిసృష్టిని స్మరింప

శ్లో॥ బ్రహ్మాత్మనోస్తు సమయో ...
ఫలం తు ప్రాగ్వదిద్వ్యా ...

తా॥ సమానులైన బ్రహ్మజీవుల ...
వలన ధ్యానింపవలెను. దీని ఫలము ...
ఉండగనగును. ఇట్లు మూడు యోగములు చెప్ప...

శ్లో॥ చత్వారో వ్యష్టమే ఖండే యోగా ...
ఓంకారనామా ప్రణవే నాదో య ...

తా॥ అష్టమఖండమందు నాలుగు యోగములు ...
యునవి కలవు (సమాధి ననియర్థము) ...
యా యోంకారనామ యోగము లచ్చట ...

శ్లో॥ ఓతానుజ్ఞాతానుజ్ఞాత్రైరవికల్ప ఇతీరితాః
భేదైర్యోగా విభిన్నాః స్యురభయం ...

తా॥ ఓత, యనుజ్ఞాత, యనుజ్ఞ, యవికల్పము, యను భేదములతో
వేర్వేఱుగా యోగములు చెప్పఁబడినవి. వాటిచేత భయరహితమైన
బ్రహ్మమగును.

శ్లో॥ ఓంకారమంత్రయోర్ధ్యేయం వస్తు యద్బహుధేరితం,
తత్తత్త్వం నవమే ఖండే విస్పష్టం ప్రవివిచ్యతే. 145

తా॥ ఓంకారమందు, మంత్రరాజమునందును ధ్యానింపఁదగినదిగా
ననేకవిధముల వస్తువు చెప్పఁబడెను. దాని తత్త్వము తొమ్మిదవ ఖండ
మందు స్పష్టముగా వివరింపఁబడుచున్నది.

శ్లో॥ య ఆత్మా ధ్యాతృదేహేషు యశ్చ ధ్యేయేషు భాసతే,
ఏక ఏవ స చిద్రూపో మాయయా భాత్యనేకవత్, 146

తా॥ ధ్యాతలయొక్క దేహములందు నేయాత్మ భాసించుచున్నదో,
యేయాత్మధ్యానము చేయఁదగిన వస్తువులందు భాసించుచున్నదో యది
యొక్క చిద్రూపమై మాయచేత ననేకవిధములుగా భాసించుచున్నది.

శ్లో॥ సుషుప్తౌ జీవచైతన్యమద్వయం బ్రహ్మ ... ప్రజేత్,
జగత్సర్వమవిద్యేతి సర్వైరప్యనుభూయతే. 147

తా॥ సుషుప్తియందద్వితీయ చైతన్యము బ్రహ్మ... ...

[illegible] రనుభవించుచున్నారు.

శ్లో॥ [illegible] మాయా వటబీజవత్,
శక్తి [illegible] జీవేశావపి నిర్మమే. 148

తా॥ [illegible] నిష్క్రియుండెను. మఱ్ఱివిత్తువలె (సృష్టికి [illegible] మాయయందుండి పిమ్మట యనేక రూపములనొంది జీవేశ్వ[illegible] [illegible].

శ్లో॥ కార్యోపాధిరయం జీవః కారణోపాధిరీశ్వరః,
[illegible] చిదాభాసౌ జీవేశావుదీరితౌ. 149

తా॥ [illegible] కార్యములుపాధి గాఁగలవాఁడు. కారణములుపా[illegible] [illegible]. ఈ యుపాధులరెంటియందేచిదాభాసలుకలవా[illegible] [illegible] మన్నవి.

శ్లో॥ నియంతేశో [illegible] తా తు జీవస్సోఽపి ద్విధా భవేత్,
సమష్టివ్యష్టిరిత్యా [illegible] యోః సర్వాభిమానవాన్. 15

తా॥ [illegible] ఈశ్వరుఁడు. అనుమతించువాఁడు జీవుఁడు. ఆజీవు[illegible] రెండువిధములు. సమష్టిజీవుఁడని, వ్యష్టిజీవుఁడని. వారిద్దఱిలో సర్వాభిమానముకలవాఁడు—

శ్లో॥ హిరణ్యగర్భః సూత్రాత్మా త్రిమూర్తిశ్చేదుదీర్యతే,
బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చ మూర్తయో గుణభేదతః. 15

తా॥ హిరణ్యగర్భుఁడని, సూత్రాత్మయని, త్రిమూర్తియని చెప్ప[illegible] [illegible]. గుణభేదమువలన బ్రహ్మయని, విష్ణువని, రుద్రుఁడని మూఁడు మూర్తులు, (ఆ హిరణ్యగర్భునకు—)

శ్లో॥ లింగోపాధిత్వతో జీవా అపీశాః సర్వవిత్త్వతః,
సమష్టిస్సముదాయాత్మా వ్యష్టిస్తు పృథగాత్మవాన్. 1

తా॥ లింగోపాధివలనఁ జీవులును, సర్వజ్ఞులగుటచేత నీశ్వరులున [illegible] సముదాయరూపుఁడు సమష్టియనఁబడును. వ్యష్టియనువాఁడు ప్రత్యే[illegible] ప్రత్యేకాత్మలు కలవాఁడు (దేహములు కలవాఁడు).

శ్లో॥ సమష్టిః సూత్రవజ్జ్ఞేయో బ్రహ్మాండాఖ్యవపుర్విరాట్,
దేవతిర్యఙ్మనుష్యాదిదేహో వ్యష్టిరితీర్యతే. 1

తా॥ సమష్ట్యాత్మ సూత్రమువంటిదని యెఱుఁగవలయును. అతఁ

బ్రహ్మాండమంతయుఁ దనశరీరము గాఁగలవాఁడు. దేవతలు, తిర్యగ్జంతువులు, మనుష్యులు, మొదలైనవారి శరీరములు వ్యష్టియనఁబడును.

శ్లో॥ పరః ప్రవిశ్య దేహేషు మాయయా పూషవత్ స్థితః,
ద్వైతస్య మాయికత్వేన తత్వమద్వైతమిష్యతామ్. 154

తా॥ పరమాత్మ దేహములందుఁ బ్రవేశించి మాయచేతఁగప్పఁబడినవాఁడువలె నుండెను. ద్వైతము మాయవలనఁ గలిగినందున తత్వము [అనఁగా పరమాత్మ) అద్వైతమని యంగీకరింపవలెను.

శ్లో॥ సన్మాత్రో నిత్య యిత్యాది శ్రుత్యా తత్తు స్ఫుటీకృతం,
అధర్వణే తు కైవల్యప్రముఖాః శ్రుతయః స్ఫుటాః. 155

తా॥సన్మాత్రుఁడు, నిత్యుఁడు, యిత్యాదులు శ్రుతిచేత నది స్పష్టపరుపఁబడినది. అధర్వణమందుఁ గైవల్యము మొదలగు శ్రుతులు స్పష్టములు.

శ్లో॥ శ్రుతిస్మృతీతిహాసానామభిప్రాయవిదవ్యయః,
శ్రుతివ్యాఖ్యానత స్తుష్యాద్విద్యాతీర్థమహేశ్వరః. 156

ఇతి శ్రీవిద్యారణ్యవిరచితే అనుభూతిప్రకాశే దేవవిద్యాఖ్యో
నృసింహతాపినీవివరణో నామ, వింశోధ్యాయః.

తా॥శ్రుతిస్మృతీతిహాసముల యభిప్రాయము నెఱింగినవాడును, నాశములేనివాఁడగు విద్యాతీర్థ మహేశ్వరుఁ డీశ్రుతివ్యాఖ్యానమువలన ప్రీతిఁ జెందుఁగాక! పాఠకుల ననుగ్రహించుఁగాక!

ఇట్లు శ్రీవిద్యారణ్యముని విరచితానుభూతి ప్రకాశమున దేవవిద్య యను నృసింహతాపినీయ వివరణమునకు బంకుపల్లి, మల్లయ్యశాస్త్రి కృతాంధ్రానువాదము. యిరువదియవ ప్రకరణము.

శ్రీ ఋగ్వేదాది చతుర్వేద వ్యాఖ్యాతలైన శ్రీవిద్యారణ్యమునిచేత విరచిత అనేకోపనిషదర్థ సంగ్రహరూపమైన ఈ యనుభూతిప్రకాశమను గ్రంథము సంపూర్ణము. ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

శ్రీపరదేవతార్పితమస్తు. శ్రీరస్తు.

ఓం శాంతిః శాంతిః శాంతిః

... స్వాములవారి గ్రంథ...